# క్రీస్తు వెలిగించిన
# రక్షణ దీపాలు

VLADSTUDIO



శ్రీమతి గ్రేస్ విజయ

# శ్రీ డాక్టర్ సుందర రావు, గ్రేస్ విజయ గారు 2018 ఆంధ్ర ప్రదేశ్‌లో

# కొన్ని సంఘాలలో దేవుని మహిమార్థం జరిగించిన సేవా పరిచర్య




పాస్టర్ పీటర్ గారి షాలోం బాప్టిస్ట్ చర్చిలో



గ్రేస్ విజయ గారి రిటైర్‌మెంట్





కృపానిధి సంఘంలో గ్రేస్ విజయ గారు



విలువైన విశ్వాసి వెణిగండ్ల
అరుణ ప్రసాద్ గారితో








పెనుయేల్ ప్రార్థన సెల్ అధినేత
పెర్సిస్ గారితో

మదర్స్ డే రోజు
గ్రేస్ విజయ గారు

73 పుట్టిన రోజు
గ్రేస్ విజయ గారు

గ్లోబల్ తెలుగు అధినేత
చిగురుపాటి గారితో విజయ గారు

# క్రీస్తు వెలిగించిన రక్షణ దీపాలు


# జయించిన వారి అద్భుత సాక్ష్యములు

ప్రథమ ముద్రణ
డిసెంబర్ **2018**

ప్రతులు
**1000 కాపీలు**

సంకలనం
**సిస్టర్. గ్రేస్ విజయ**
**విజయవాడ, అమెరికా**

# ముందు మాట



శ్రీమతి గ్రేస్ విజయ గారు ఎంతగానో ప్రయాసపడి అనేక అద్భుతమైన సాక్ష్యములను, అనేక ప్రాంతములలో నివసించు వారి దగ్గర నుంచి సేకరించి ఒక పుస్తక రూపంలో తీసుకొనివచ్చుట చాలా సంతోషము.

సాక్ష్యములకు ప్రత్యేకమైన స్థానం బైబిల్‌లో కలదు. మొదటిదిగా యోహాను **18 : 37-38** లో యేసుప్రభువు అన్నమాటలని గుర్తుచేసుకుందాము. సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని. ఇక్కడ సత్యమును గూర్చి మానవులకు సాక్ష్యమిచ్చుటకు ప్రభువైన యేసుక్రీస్తు పరలోక రాజ్యమును విడిచి భూలోకమునకు వచ్చారు.

రెండవదిగా ప్రకటన **12 : 11** వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు, వానిని జయించి ఉన్నారు. ఇక్కడ గొఱ్ఱెపిల్ల రక్తముతోపాటు సాతానును జయించుటకు వారిచ్చిన సాక్ష్యము కూడా ఉపయోగపడినట్లుగా మనకు అర్థం అవుచున్నది.

సాక్ష్యము అనేది సత్యములోనికి నడిపించేదిగా, సాతానును జయించేదిగా ఉన్నట్లుగా మనకు ఇక్కడ విశదమవుచున్నది.

రక్షించబడి ఎన్నో దేశాలలో నివసించే విశ్వాసుల వ్యక్తిగత సాక్ష్యాలను సేకరించుట చాలా కష్టతరం. ఇంత కష్టతరమైన పనిని శ్రీమతి గ్రేస్ విజయ గారు తన భుజస్కంధముల మీద వేసుకొని ఈ పనిని ప్రారంభించి ముగించినందుకు ఆమెను మరియు ఆమెకు

సహాకరించిన శ్రీ సుందర్ రావు గారిని, వారి సంతానమును దేవాధి దేవుడు నిర్గమ 20 : 6 లో చెప్పినట్లుగా వెయ్యి తరముల వరకు దీవించునుగాక. వారి ప్రయాసకు ఇహమందు దేవుని కృపా సత్యములో ప్రతి ఫలం సమృద్ధిగా కలుగునుగాక. ధీర్ఘాయుష్షును, కావలసిన శరీర సంబంధమైన బలమును దేవాదిదేవుడు వీరికి అనుగ్రహించును గాక.

ఈ పుస్తకములో ఉన్న సాక్ష్యాలను చదివి మీరు అందరు ఆత్మీయముగా మేలు పొందాలని నేను ఆశిస్తున్నాను. చదువు ప్రతి ఒక్కరిని దేవుడు ఆశీర్వదించును గాక.

ఇట్లు

ప్రభువునందు

మీ సహోదరుడు,

డాక్టర్॥ ఎ.మురళీ కృష్ణ ప్రసాద్,

బి.టెక్, ఎం.టెక్, పి.హెచ్.డి.

ప్రొఫెసర్, ఓయూ (రిటైర్డ్)

దైవమార్గం ఫౌండర్, హైదరాబాద్

# శుభాకాంక్షలు



"భూదిగంతముల నివాసులారా, నావైపు చూచి రక్షణ పొందుడి దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు" యెషయా 45:22. "ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును. యేసు క్రీస్తు అందరికి ప్రభువు". అపో.కా. 10:35-36 "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాస ముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" యోహాను 1:12.

పై వాక్యాలు అక్షరాలా సత్యమని ఈ పుస్తకంలోని సజీవ సాక్షులు ఋజువు చేస్తున్నారు. క్రీస్తు యొక్క దైవత్వాన్ని గుర్తించి, అంగీకరించి, పాటించి, చాటించే వీరందరూ దీపస్తంభాలపై నుండి ప్రకాశిస్తున్న దివ్వెలు, నీతి సూర్యుని అరుణోదయ దర్శనాన్ని పొంది, ఇతురులకు మార్గనిర్దేశం చేస్తున్న కాంతి రేఖలు.

అమెరికాలోని ముస్లిమ్ హాజిమ్ ఫరాజ్ నుండి ఇండియాలోని అగ్రజాతి హిందువు అయిన సుధాకర్ వరకు; విశ్వాసిగా పెంచబడి దేవునికి దూరమై తిరిగిచేరిన విజయమ్మ నుండి కన్నీటి ప్రార్థనతో క్యాన్సరును జయించిన కృపా సముద్రం వరకూ – వీరందరూ దేవుని పిల్లలై వారికి అనుగ్రహించబడిన అధికారాన్ని సద్వినియోగం చేసుకుంటున్నవారు.

వీరి విజయ గాథల ద్వారా మనమందరమూ ఆదరణ, హెచ్చరిక పొంది విశ్వాసంలో బలపడగలమనే తపనతో ప్రియసోదరి విజయగారు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి, సాక్ష్యాలను సమీకరించి, రక్షకుడైన యేసుక్రీస్తు పాదార్చన కోసం ఈ 43 వ రత్నహారాన్ని సిద్ధం చేశారు. నరావతారిగా మన ప్రభువు దివినుండి భువికి దిగివచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని 2018వ సంవత్సరం క్రిస్మస్ కానుకగా ఆయనకు జ్ఞానుల మాదిరిగా అలంకరించాలని ఆమె ప్రగాఢ వాంఛ.

రాబోయే దినాల్లో మరిన్ని మంచి రచనలు సోదరి గ్రేస్ విజయ గారి కలం నుండి వెలువడునట్లుగా ప్రభువు ఆమెను దీవించును గాక.

ప్రభువునందు ప్రియసోదరి

**కొత్తపల్లి జోయ్ మనోరమ,**

**ఎస్. ఆర్. నగర్, హైదరాబాద్.**

# మనసులో మాట



ప్రియ పాఠకులకు,
యేసయ్య దివ్య నామమున శుభాకాంక్షలు!

క్రీస్తు వెలిగించిన రక్షణ దీపాలు, ఆధ్యాత్మిక సాక్ష్యాల మరో సంపుటి మీ చేతుల్లో వుంది. సాక్ష్యాల పుస్తకాలు ప్రచురించటంలో సోదరి గ్రేస్ విజయ గారు వారికి వారే సాటి. సం॥రానికి ఓ పుస్తకాన్ని ప్రచురించటానికి నేను ఆపసోపాలు పడుతుంటాను. ఈ ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచురణలో సోదరిది అందెవేసిన చేయి. మన ప్రియతమ దైవజనులు డా॥ భాస్కర్ గారు నవ్వుతూ వ్యాఖ్యానించారు. 'మా సోదరి గ్రేస్ విజయ అట్లు వేసినంత సులభంగా పుస్తకాలు ప్రింట్ చేస్తున్నారు'. అవును ఆ మాట ఎంతైనా వాస్తవం!

పుస్తకాల ప్రచురణ వారి హృదయ స్పందన. వారి దర్శనం. దేవుడు వారికప్పగించిన పని. దేవుని పిలుపు మేరకు వారి జీవితాలను కొనసాగిస్తున్న ఈ దంపతులకు నా హృదయపూర్వక వందనాలు.

ఈ మధ్యనే అమెరికా దేశంలో అంగరంగ వైభవంగా వారి పిల్లలు వారి స్వర్ణోత్సవ వివాహ వేడుకలను జరుపుకున్నారు. దేవుడు వీరి జీవితాల్లో ప్రసాదించిన ప్రతి ఆశీర్వాదానికై ప్రియులను బట్టి ప్రభువును స్తుతిస్తున్నాము.

ఈ సారి వారు ఇండియా వచ్చినపుడు ఒకే సారి మూడు పుస్తకాలు ప్రింట్ చేయటం ఎంతో సంతోషంగా వుంది. డిటిపి చేయటానికి చక్కని సహాయకులు సోదరులు డేవిడ్ మైఖేల్ గారిని, ప్రింట్ చేయటానికి దేవుడు మమ్మలను సోదరి గ్రేస్ విజయ గారికి దేవుడు ప్రసాదించాడు. అయితే ఈ హడావుడిలో టైమ్ తీసుకుని జాగ్రత్తగా ప్రూఫ్ చూచి సహాయం చేసే వారు సోదరి గ్రేస్ విజయగారికి ఎంతో అవసరం.

ఆధ్యాత్మిక గ్రంధాలు, సాక్ష్యాల పుస్తకాల ప్రచురణలో అలుపెరుగని యోధురాలు సోదరి గ్రేస్ విజయగారికి, ప్రియులు సుందరరావు గారికి నా ప్రత్యేక వందనాలు మరోసారి తెలియజేస్తూ ..... దేవుడు ఈ అద్భుత మైన పరిచర్యను సార్వత్రిక సంఘ క్షేమాభివృద్ధి నిమిత్తమై వాడుకొనును గాక! దైవాశీస్సులు.

క్రీస్తునందు మీ ప్రియ సోదరుడు

**దేవసహాయం దండల**
స్పందన మాస పత్రిక
విజయవాడ 520004

# విషయసూచిక


| | |
|---|---|
| మనసులో మాట | 03 |
| మంచి మాట | 05 |
| సాక్షుల పరిచయం | |
| 1. నా జీవితంలో అర్ధ శతాబ్ద కాలం వివాహ జీవిత అనుభవాలతో నిండిన సాక్ష్య జీవితాన్నిచ్చి దేవుడు దీవించారు. గ్రేస్ విజయ టి.యస్ | 29 |
| 2. హానికరుడను హింసకు కారకుడనైన నన్ను క్షమించి రక్షించి క్రీస్తు సిలువ శక్తితో నన్నుసాక్షిగా నిలిపారు. హరీష్ రెడ్డి, హైదరాబాద్ | 40 |
| 3.నన్ను క్రీస్తు వెదకి రక్షించి హోసన్న మినిష్ట్రీలో సేవ చేయు ధన్యతనిచ్చారు అబ్రహాము గారు, గోరింట్ల / గుంటూరు హోసన్న సేవల అధినేత | 47 |
| 4. క్రీస్తు ప్రభువు నన్ను స్వస్థపరచి, శారీరక, ఆత్మీయ స్వస్థతనిచ్చి సజీవురాలిగా సంరక్షిస్తున్నారు. నాగిని హైదరాబాదు | 52 |
| 5. అతి సామాన్య కుటుంబంలో పుట్టి సైంటిస్టుగా ఎదిగి దేవుని చేతిలో పని ముట్టుగా నిలిచి సేవిస్తున్నాను జయరాజు, కర్నూలు | 58 |
| 6. అన్ని మతాలలో సత్యాన్ని అన్వేషించిన ఫలితంగా క్రీస్తే మార్గము సత్యం జీవమని నమ్మి సాక్షిగా జీవిస్తున్నాను. నిషా జడ్సన్, హైదరాబాద్ | 64 |
| 7. క్రీస్తుకు దూరంగా దురభ్యాసాలకు లోనైన నాకు ఆయనను సేవించే భాగ్యం ఇచ్చారు. జడ్సన్, హైదరాబాద్ | 70 |
| 8. వైవాహిక జీవితంలో16 సం. బిడ్డలు లేకపోయినా ప్రభువు నన్ను కనికరించి గర్భము తెరచి గొప్ప సాక్షిగా నిలిపారు. డాక్టర్ షీలా రామ్, హైదరాబాదు | 78 |
| 9. ఉన్నత స్థలాలలో నివసించుచున్న సృష్టికర్త -మురళి కృష్ణ ప్రసాద్ | 91 |
| 10. ఒకనాటి సినిమా గాయకుడు, మిమిక్రీ ఆర్టిస్టు నేడు క్రీస్తుకు సాక్షిగా జీవించు కృపనిచ్చారు. గంగాధర్ / సామ్యేల్, విజయవాడ | 95 |
| 11. క్రీస్తే నా జీవితంలో సర్వాధికారిగా నన్ను వెదకి రక్షించి ఆత్మల జాలరిగా మార్చారు. భవాని జగన్‌మోహన్, హైదరాబాద్ | 99 |
| 12. క్రీస్తు ప్రేమ నన్ను రక్షించి నమ్మకమైన ఆత్మ జాలరిగా నిలిపింది. పాల్ ఆంజనేయులు, నంద్యాల | 104 |
| 13. మారుమూల గ్రామంలో ఎన్నికలేని నన్ను క్రీస్తు నిజమైన దేవునిగా గుర్తించి ఆయనను సేవించే ధన్యతనిచ్చారు. మాగులూరి ఝూన్సీ క్రిష్ణయ్య | 112 |
| 14. నామాకార్థ క్రైస్తవునిగా దారి తప్పిన నన్ను సేవకు పిలిచిన నా రక్షకుడు స్తుతి పాత్రుడు. ఏలియా, డిచ్‌పల్లి నిజమాబాదు | 119 |

15. శ్రమల కాలంలో స్వర్ణకాంతులనిచ్చే క్రీస్తు నా రక్షకుడు
జయ అబ్రహాము, మద్రాస్ 124
16. అగ్ర జాతిలో జన్మించిన అహంకారముతో వ్యసనాల
బానిసగా వ్యర్థంగా జీవించిననూ క్రీస్తు నన్ను వెదకి రక్షించారు. సుధాకర్ బాబు 127
17. క్రీస్తు చిత్తానికి దూరమైన విశ్వాసిగా నా జీవితంలో కొరతలను
అనుభవించగా క్రీస్తు నన్ను క్షమించి జీవించారు. విజయమ్మ, విజయవాడ 133
18. క్రీస్తు ప్రభువునకు అందు బాటులో నున్న విశ్వానికి గొప్పతలాంతుల
నిచ్చి ఘనంగా వాడుకొంటున్నారు. డాక్టరు. జాన్ వెస్లీ, రాజమండ్రి 139
19. బాల్యం నుండి క్రీస్తు నన్ను నడిపించి గొప్ప రక్షణతో పాటు గొప్ప విశ్వాసుల
సహవాసంలో నడిచే భాగ్యమిచ్చారు. సత్యవతి, హైదరాబాదు 143
20. దేవుడు సమూయేలును పిలిచినట్లు ప్రవక్తగా నన్ను క్రీస్తు పిలిచి
నేటి వరకు సేవలో నిలిపారు. డేవిడ్ బ్రైనార్డ్, దోకిపర్రు 152
21. జీవము గల దేవుని సేవించు భాగ్యమిచ్చి నన్ను దీన స్థితి
నుండి లేపి సాక్షిగా నిలిపారు. శారా రెడ్డి కువైట్ / హైదరాబాదు 161
22. యేసే దేవుడని తెలుసుకున్నాను -లలితమ్మగారు 168
23. యేసును వెంబడించుట గొప్ప భాగ్యమని తెలిసి క్రీస్తు కొరకు
ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను సుబ్బయ్య నాయుడు, హైదరాబాదు 174
24. క్రీస్తు ఎరుగని కుటుంబం నుండి జన్మించిన క్రీస్తు తన సాక్షిగా
నన్ను నిలబెట్టారు. సునీత, ఏలూరు 178
25. ఎన్నికలేని నా జీవితానికి నా ప్రభువు విలువనిచ్చి
ఆయన సేవలో నిలుపుకున్నారు. కామేశ్వర రావు గారు, విశాఖపట్నం 182
26. బాల్యము నుండి నన్ను వెంబడించి నాతో మాట్లాడి అన్యురాలినైన నన్ను రక్షించి
నడిపించిన క్రీస్తు నా ప్రభువు పి. లలితావాణి, హైదరాబాద్, 187
27. నశించిన నన్ను వెదకి రక్షించి సాక్షిగా జీవించుటకు క్రీస్తు
కృపను అనుగ్రహించాడు వేణు బాబు, హైదరాబాద్ 191
28. అసాధ్యాలన్నీ సుసాధ్యం చేసి నా జీవితాన్ని ఉన్నత స్థితిలో ఉంచి
ప్రభువుకు నమ్మకమైన సాక్షిగా నిలిపారు. డాక్టర్ శకుంతల, హైదరాబాద్ 197
29. ఎన్నిక లేని గ్రామములో రైతు కుటుంబములో పుట్టి ప్రపంచం
గుర్తించే కాన్సరు డాక్టరుగా క్రీస్తు నన్ను నిలిపారు. చిన్నబాబు దవళగిరి 202
30. స్వస్థపర్చు దేవుడు, దర్శనమునిచ్చి స్వరంతో మాట్లాడే రక్షకుడు నా ప్రభువైన యేసు క్రీస్తునే
సదా సేవిస్తాను. డాక్టరు. కృపా సముద్రం 210
31. క్రీస్తును వెంబడించు గొప్ప భాగ్యమిచ్చి ఘనంగా వాడుకుంటున్న
క్రీస్తుకే మహిమ కలుగును గాక. రూఫస్ భీమనపల్లి,అమెరికా/ వర్జీనియా 214

32. భక్తి వాతావరణంలో పెరిగిన నేను సమయపాలనలో అనేకుల క్షేమము
కాంక్షించే ఉద్యోగిగా నా ప్రభువు దీవించారు విద్యా స్రవంతి, హైదరాబాదు 218
33. క్రీస్తే సర్వాధికారి, క్రీస్తే మోక్షాధికారి, క్రీస్తే మహోపకారి, క్రీస్తే నిజమైన రక్షకుడు
నన్ను వెదకి రక్షించి సాక్షిగా నిలిపాడు. తన్నీరు పురుషోత్తం చౌదరి, మాదారం 223
34. అవసరాలలో ఆదుకొనుట నా ఉద్యోగంలో ప్రత్యేక అవకాశం అని నమ్మి దేవుని
ప్రేమిస్తున్నాను. సుశీల్ రావు, హైదరాబాద్ 228
35. సత్యాన్వేషణలో సృష్టికర్తను కనుగొని నిజ విశ్వాసిగా సజీవుడైన క్రీస్తు
ఆత్మల జాలరిగా దీవించారు. రవి/డేవిడ్, కాకినాడ 232
36. క్రైస్తవుడిగా జన్మించిననూ స్నేహితుని ద్వారా క్రీస్తును స్వీకరించాను.
పరిచర్యలో గుర్తింపు పొందాను. ఎడ్వర్డ్ విలియం కుంటం, బెంగళూరు 238
37. అతి బలహీనుడనైన అవమానాలతో గడిపిన నన్ను క్రీస్తు రక్షించిన నాటి
నుండి గొప్ప సాక్షినయ్యాను. బ్రదర్ పాల్సన్ కొయ్యల గూడెం 245
38. క్రీస్తు నిజమైన దేవుడని నమ్ముటకు ఇస్లాము ఆచారాల నుండి విడిపించి
ఆయనకు సాక్షిగా నిలబెట్టారు. హజిమ్ ఫరాజ్, అమెరికా 249
39. దేవునికి అప్పగించుకొన్న జీవితాలను సమర్థవంతంగా వాడుకుంటాడని
నా జీవితంలో నేర్చుకున్నాను. ఆనంద్ పిళ్ళై, మద్రాస్ 252
40. దేవుని యందలి భక్తి జ్ఞానవగాహన తెలివినిస్తుందని నా జీవితం ద్వారా
సాక్ష్యమిస్తున్నాను రాజీవ్ చెల్లాదురై, మద్రాస్ 256
41. లేమి నుండి కలిమిని కలుగజేయు క్రీస్తు అసాధ్యాలను సుసాధ్యం చేసి రక్షించి సేవలో
నిలిపారు. మహేష్ పాల,హెస్సిబాజ్యోతి, హైదరాబాదు 261
42. ఎంత పాపినైననూ యేసుక్షమించి చేర్చుకొనునని తెలిసి కొని క్రీస్తుకు సాక్షిగా అభాగ్యుల
మధ్య సేవ చేయు కృపనిచ్చారు. ఆనీలో బర్ట్, అమెరికా 268
43. ద్వేషముపగతో పాపిగా జీవించిన నన్ను క్రీస్తు ప్రేమ ప్రభావితం చేయగా రక్షణను
స్వీకరించి క్రీస్తు సాక్షి నయ్యాను సత్యంపాల్, గాజువాక 273
44. విగ్రహారాధన భక్తి నుండి ప్రార్థించే క్రైస్తవ విశ్వాసిగా మార్చి సాక్ష్యమిచ్చి
క్రీస్తును సేవించు ధన్యత ఇచ్చారు సురేష్ పాల్ 279
45. క్రీస్తు పేరు ఇష్టపడని నా జీవితంలో స్నేహితురాలి ప్రేమ ద్వారా క్రీస్తు ప్రేమను
గ్రహించి క్రీస్తునే వెంబడించి ఆనందిస్తున్నాను మిటాలి బోస్, కాలిఫోర్నియా 282
46. యేసు క్రీస్తు సువార్త పిలుపు నా జీవితానికి మలుపు
చెన్నం గాంధీ 286

# సాక్ష్యాల పరిచయం

క్రీస్తే సర్వాధికారిగా పుస్తకరచనలతో ప్రభువునన్ను నా 60వ ఏట ఆరంభించిన పనిని అవిరామంగా అకుంఠిత దీక్షతో కొనసాగించు ధన్యతనిచ్చిన నా రక్షకునికే సదా స్తుతి మహిమలు కల్గుగాక. యిందులో పొందు పరచిన సాక్ష్యాను భవాలు ముందుగా నా ఆత్మీయ జీవితాన్ని మెరుగు పర్చి గొప్ప స్ఫూర్తి నిచ్చి జీవంతో నిండిన ధన్యత నిచ్చాయి. ప్రతి వ్యక్తి నాకు  అత్యంతప్రీతి పాత్రులు. కొందరి అనుమతితో వ్యక్తిగత పరిచయం కల్గియున్నాను. కొన్ని స్నేహితుల ద్వారా సేకరించాను, మరికొన్ని యుట్యూబ్ సహాయంతో విని వ్రాసి నంబర్లు లభిస్తే సంప్రదించాను. మరి కొందరిని సవినయంగా నన్ను మన్నించి అంగీకరించాలని పుస్తక రూపంగా అనుమతి కోరుకుంటున్నాను. యుట్యూబ్ ద్వారా ప్రచారమగుట యేనయ్య ధైర్యం నాకు కల్గింది. అనేకులు వినుట చదువుట ద్వారా దేవుని మహిమపర్చగలరు. దేవునికే స్తుతి మహిమ సదా కల్గును గాక. ఆమెన్.

1) గ్రేస్ విజయ గారు– అమెరికా ఫోన్ నెం. 001,484–332–4397,
ఇండియా ఫోన్ నెం. 8331024796

మొదటిగా నా కుటుంబ జీవితంలో 50 సుదీర్ఘ సంవత్సరాలు ప్రభువు రక్షించి కాపాడి నడిపించారు, బిడ్డలను ఉన్నత స్థితిలోనుంచారు. యింతగా దీవెన పొందుటకు అర్హత లేకపోయినను నన్ను ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తెచ్చారు. నానిండు కృతజ్ఞతతో, నా హృదయంలో నుండి పెల్లు బికిన జీవజలపు ఊటగా పరిశుద్ధాత్ముడు నడిపించిన నా సాక్ష్యము అనేకులకు ఆదర్శంగా నిలవాలని నా దీన ప్రార్థన.

2) హరీష్ రెడ్డి గారు – ఫోను 9182702679, 9502761651

సత్యాన్వేషణలో వేదాలసారాన్ని గ్రహిస్తూ హిందూ మత విశిష్టతను కాపాడుటకు క్రైస్తవులను ద్వేషించి హింసించే స్థాయికి ఎదిగారు. పెద నాన్నగారి పెంపకంతో ఉత్తర దేశానికి చేరి దుండగులతో చేయి కలిపి పాస్టర్లను హింసల పాలు చేయు తరుణంలో స్తెఫను వంటి నిబ్బరాన్ని చూపి పాట పాడి మరణాన్ని ఆహ్వానించిన హతసాక్షిగా ఉండుట కిష్టపడిన వ్యక్తి నాదృక్పథం మార్చారు. నేడు యేసు క్రీస్తుని అంగీకరించి లక్ష రూపాయలు సంపాదించగల్గిన ఇంజనీరు

ఉద్యోగాన్ని వదలి క్రీస్తు సేవలో శాంతి లక్ష్యం పరమార్థం గ్రహిస్తున్నారు.

3)అబ్రహాము గారు గోరంట్ల – గుంటూరు జిల్లా హొసన్నా పరిచర్యల అధినేత కన్నడ ప్రాంతంలో పెరిగి ఇంటరు వరకు చదివే రోజుల్లో ప్రభువు పిలుపునందుకొని ఒంటరిగా హొసన్న మినిస్ట్రీస్‌తో ఏ సన్నగారి ప్రార్థన నడిపింపు ఆయనను సేవకు నడిపించింది. గతంలో తల్లి గర్భంలో మరణ స్థితిలో నున్న పిండం కదలి బ్రతుకుటకు తల్లి స్నేహితురాలి ద్వారా పరిచయమయిన యేసును తలంచుటయే కారణం ఆమె ఆయనను సేవకు సమర్పించగా ప్రభువు చేయిపట్టి ఏనన్న గారి బాధ్యతలనందించి తోడుగా నున్నారు.

4) నాగిని – గొప్ప విద్యావంతురాలిగానున్న నాగిని జీవితములో రొమ్ము కేన్సర్ భయాన్ని కల్గించింది. పెద్ద సంస్థకు అధికారిణిగా నుండగా విద్యార్థులు క్రీస్తును పరిచయం చేయగా నీవు నిజ దేవుడవైతే నన్ను స్వస్థపర్చి నీ సేవలో తరించుభాగ్యమీయ మని ప్రార్థించగా ఆరోగ్యం లభించింది. దేవుని కొరకు ఘనమైన సాక్షిగా నిలిచింది.

5)జయరాజు – బాల్యంలో చాల ప్రశ్నలు ఉండగా అబద్ధాలాడుచూ లోకంలో జీవించేవారు. పరలోకం ఎలా వెళ్లగలము? పాప క్షమాపణ ఎట్లు పొందాలి?అని ఆలోచించేదాన్ని పేదరికం వల్ల చిన్న దీపం వెలుగులో చదువుకునేవారు. అన్నయ్య రక్షణ పొంది ఆయనకు సాక్ష్యం చెప్పాడు. మారు మనస్సు అనుభవం క్రమంగా పొందారు. సి.యస్.ఐ విశ్వాసంలో ఉండేవాడు. అనంతపూర్‌లో విద్యకై వెళ్లి అక్కడ సహవాసంతో భక్తి నేర్చుకొన్నాడు. యూత్‌క్యాంప్‌లో ఆత్మీయ నేత్రాలు తెరువ బడ్డాయి. బర్మా జోసెఫ్‌గారు అధ్యాత్మిక లోతుల్లోకి నడిపించగా అనేక దేశాలు దర్శించి సాక్షిగా జీవిస్తూ ఆత్మజాలరిగా ప్రభువు సేవలో నుండుట ధన్యమైన జీవితంగా స్తుతిస్తున్నాడు.

6)నిశా జడ్సన్ – హైదరాబాదు 9948483663

తమిళ యాజక కుటుంబంలో జన్మించింది. నాన్న గారు నాగరాజన్ డిఫెన్స్‌లో పని చేసేవారు. తిరుచునపల్లి తమిళ నాడు నుండి హైదరాబాదులో స్థిరపడ్డారు. వేదాలు శాస్త్రాలు అన్నీ క్షుణంగా చదివింది. గాయత్రీ మంత్రం క్రమంగా వల్లిస్తూ ఉండేవారు. నాన్న ఆమెలో ఆధ్యాత్మిక తపనను బట్టి ముస్లిం వారి గజల్స్ నేర్చుకోమన్నారు. దేవుడిని కనుగొనుటకు విగ్రహాలను వెదికి వేసారి

ముస్లిం దేవుడు మాట్లాడగలడని ముస్లింగా మారి రోజుకు 5 సార్లు నమాజు చేసింది బాగా విద్యనభ్యసించింది. క్రైస్తవ స్నేహితురాలి ద్వారా క్రీస్తు ప్రేమను రుచి చూచింది క్రీస్తును నమ్మి నాన్న ద్వారా ద్వేషింపబడి మరణం చవిచూచింది. సామవేదం ఎలీషాగారి హెచ్చరిక తర్వాత బాప్తీస్మం పొందారు. నాన్న మరణ స్థితిలో నుండగా ప్రార్థించగా ఆయన దర్శనం ద్వారా నాన్న మారారు. జడ్సన్ గారితో వివాహము జరిగింది. శ్రమలు, రోగాలలో దేవుడు రక్షించి పాటలు పాడే తలాంతు ద్వారా సేవలోనున్నారు.

7) జడ్సన్ గారు –

విగ్రహారాధన కుటుంబంలో జన్మించాడు. నాన్న పేరు అర్జున్ ఆయన గతం పేరు విజయ్ కుమార్. విశాఖలో బాల్యం గడిపాడు రాడి కల్ గుంపులో చేరి జైలు పాలయ్యాడు. ఒక రిట్రీటులో క్రీస్తును ఎరిగిన స్నేహితుల ద్వారా రక్షణ పొంది, దేవుని సేవలో ఉంటూ, నిషాను వివాహము చేసుకొని దైవ అనుగ్రహం పొందాడు.

8) డా. శీలా రామ్ – ఫోన్. నెం. 9440048789

డాక్టరు శీలా రామ్ డాక్టరు ప్రభాకర్, డాక్టరు వసంతమ్మ గార్ల ఏకైక కుమార్తె. అతి సున్నితంగా గారాబంగా పెరిగింది. ఉన్నత విద్య కొరకు దూర ప్రాంతాలకు పంపి అతి ఖరీదైన వనరులనందించేవారు. విద్యాభ్యాస సమయంలో భక్తిగల డాక్టరు రామ్‌తో వైభవంగా వివాహం జరిగించారు. వింతగా 16 సుదీర్ఘ సంవత్సరాలుగా బిడ్డలు కలుగలేదు. ఆమె మానసిక క్షోభ అతి వివరంగా సాక్ష్యంలో వివరించగా ఎందరో బిడ్డలు లేనివారు దైవచిత్తం గ్రహించుటలో మెళుకువలు పొందారు. అభిషేక్ అపూర్వ సంతతిగా నేడు అన్నిరంగాలలో నేర్పరిగా గొప్ప ఆనందం అందిస్తూ గొప్పసాక్షి కుటుంబంగా హైదరాబాదులో జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

9) ప్రొఫెసర్ మురళీ కృష్ణ ప్రసాద్‌గారు ఫోను – 9502761651

వీరిది అద్భుతసాక్ష్యము అనేక విలువైన సాక్ష్యాలను వెలికి తీసి ప్రపంచానికి యూట్యూబు ద్వారా పరిచయం చేస్తున్నారు. గొప్ప సంస్థకు అధినేత. అవిరామంగా క్రీస్తు పరిచర్యలో ఆర్థిక వనరులు, సమయం వెచ్చిస్తున్న గొప్ప వ్యక్తి తరానికొకరని చెప్పవచ్చు. 50 పైగా సాక్షులను పరిచయం చేసారు. నేను యూట్యూబు ద్వారా సేకరించిన సాక్ష్యాలలో దైవ మార్గంలో వీరి

ఉనికి ఆశ్చర్యం కల్గించగా శ్రద్ధగా విని వీరి సాక్ష్యము వ్రాసి ప్రచురించాను. వాట్సఅప్, ఇమెయిల్ ద్వారా సుపరిచితులుగా నుండగా 5వ తేది డిసెంబర్ 2018న మేము హెూటలులో నుండగా, దర్శించి వీరు ప్రోత్సహించే హరీష్ రెడ్డిగారితో కలిసి మమ్ములను పూలదండలతో సన్మానించి విజయవాడ చేరు వరకు ఆయన కారు ఇచ్చి మంచి సమరయుడయ్యారు. దేవుడు వీరిపరిచర్యను సదా దీవించాలని నాదీన ప్రార్థన.

10) గంగాధర్ గారు -

ప్రొఫెసర్ మురళీ కృష్ణ ప్రసాద్ గారి ద్వారా పరిచయము

వీరి జీవితం గత 40 సంవత్సరాలుగా గొంతు మార్చి మాట్లాడే మిమిక్రీ ఆర్టిస్టుగా ఎందరినో నవ్విస్తూ వీరి జీవితాన్ని గడిపారు కొన్ని సినిమాలలో నటించారు. హస్య చక్రవర్తిగా పేరు పొందారు క్రైస్తవులంటే యిష్టముండేది కాదు. ఆయన తల్లికి క్రీస్తు దర్శనంలో కన్పించగా నమ్మకం కల్గి కుమారునికి తెల్పారు, పిచ్చి పట్టిందన్నాడు. కారు ప్రమాదం అతని జీవితాన్ని మార్చింది ఒక భక్తురాలి ప్రార్థనా ఫలితంగా ఆయన మారుమనసు పొంది. గొప్ప శాంతి ఆనందంతో దేవుని సేవిస్తున్నారు.

11) భవానీ జగన్ మోహన్ గారు

ప్రొఫెసర్ మురళీ కృష్ణ ప్రసాద్ గారి ద్వారా పరిచయము

కృష్ణా జిల్లాలో హిందూ సంప్రదాయాలలో పెరిగి ఆడపిల్లను పెద్దగా చదివించక 10వ తరగతిలో ఆపేసారు. ఉద్యోగరీత్యా ఆమెకు పెండ్లయిన తర్వాత హైదరాబాదులో స్థిరపడింది. ఇంటి ప్రక్కనున్న క్రైస్తవుల ప్రార్థనలు ఆకర్షించగా క్రీస్తును నమ్మింది. భర్త అంగీకరించలేదు, మందిర సహవాసంలో "నడిపించు నానావ" పాటలో అహంను ప్రేమించానన్న మాట ద్వారా పశ్చాత్తాపపడి క్రీస్తును నమ్మింది. దర్శనాలు కన్పించాయి. రాబోవు శ్రమ ప్రభువు చూపేవారు. భర్తను రక్షించుకోగల్గి గొప్ప విశ్వాసిగా జీవిస్తుంది.

12) పాల్ ఆంజనేయులు గారు -

బాల్యం నుండి నంద్యాల కర్నూలు జిల్లాలో గడిపారు. క్రైస్తవులైన స్నేహితులను చాల ద్వేషించి బాధించేవాడు. తల్లికి కృష్ణుడు కుల దేవతగా పూజించేది. చదువుకొనే రోజుల్లో యవ్వనస్తుల మీటింగుకు క్రైస్తవ స్నేహితులు ఆహ్వానించగా వారి కోసం హాజరయ్యేవాడు. భర్తకు కులం పట్టింపు ఎక్కువ

భార్య సత్ప్రవర్తన, భక్తితో భర్తను రక్షణ లోనికి తెచ్చుకోన్న ధన్య జీవి. క్రీస్తును నమ్మిన తర్వాత అధివృద్ధి చూచారు బిడ్డ బాగా స్థిరపడ్డాడు. అనేక బంధువులను రక్షణాను భవానికి నడిపిన ఆత్మల జాలరిగా నిలిచి సేవలో తరిస్తున్నారు

13) మాగులూరి క్రిష్ణయ్యగారు

కృష్ణాజిల్లా తెన్నేరు వాస్తవ్యులు భూములు చాల ఉండేవి. వేదమంత్రాలు శ్లోకాలు వల్లె వేసేవాడు. సంతానం లేదని చాలా కాలము 10సం॥ బాధపడ్డారు. క్రైస్తవ మిషనరీ ఆస్పత్రిలో క్రీస్తును గూర్చి చెప్పగా పాప తర్వాత బాబు కల్గారు పాపకు డయబిటీస్ వ్యాధి కల్గింది. కోమాకి చేరి మరణించింది. ఆయన విశ్వాసాన్ని వీడలేదు.

14) ఏలియా గారు, డిచ్‌పల్లి, నిజామాబా.. -

నామకార్థ కుటుంబములో జన్మించారు. తల్లిదండ్రులు క్రీస్తును ప్రేమించే విశ్వాసులు. వారికి ఏడు మంది సంతానంలో 6వ వ్యక్తిగా జన్మించారు. ఆచార ప్రకారము చిలకరింపు బాప్తీస్మం పొందారు. ఉద్యోగరిత్యా ముఖ్య మంత్రికి బందోబస్తు పోలీసుగా నుండి కార్యక్రమాలు వీక్షిస్తూ లోకాశలకు తిరిగి పోయాడు. చర్చికి వెళ్లుట నిర్లక్షం చేసాడు. ఒకసారి అకస్మాత్తుగా అనారోగ్యం వాటిల్లగా వాంతులు విరోచనాల వల్ల నీర్స స్థితిలో ఆస్పత్రి చేరాడు. మరణ స్థితికి చేరాడు. అందరూ ఏడ్చు సమయంలో దు.ఖంతో ప్రార్థించగా దర్శనం లభించింది. నల్లని మేఘాలు శోధనలు తెల్లని వస్త్రాలు శుద్ధగా గ్రహించాడు. క్రీస్తు కొరకు సాక్షిగా జీవించాడు.

15) జయ అబ్రహాము :

క్రైస్తవ సంస్థలో విద్యాభ్యాసం చేయుట ఆమె భాగ్యమని భావించేది. ఆడపిల్లగా పుట్టినందుకు ఆనందించేది. క్రైస్తవ పాటలు పాడుట వాక్యం చదువుట యిష్టపడేది. 13సం॥ వయస్సులో ఆరోగ్యంతో ఉన్ననూ చర్మవ్యాధి వల్ల బాధపడినను క్రీస్తును నమ్మి ప్రార్థించింది. చర్మవ్యాధి 3 రోజులలో ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. మంచి ఉద్యోగిగా ఎం.ఫిల్ చదివి స్థిరపడింది. పనివారితో కలిసి ప్రార్థన చేయుట ఆనందపర్చేది. పెండ్లి సమయంలో ప్రార్థించి విశ్వాసిని పొంది సాక్షిగా జీవిస్తుంది. బోధకుని బోధ ఆకర్షించగా ఎన్నో ప్రశ్నల ద్వారా వేధించి తెలిసికున్న సత్యాలు, ప్రవచనాత్మకంగా బోధకుని పలుకులు తీవ్ర సంచలనం కల్గించాయి క్రీస్తును

రక్షకునిగా స్వీకరించాడు. కుటుంబం ద్వేషించింది, ఎం. ఎ చదివాడు. ప్రార్థన వాక్యం ద్వారా ఆత్మీయంగా బలపడి యింటివారి ద్వేషాన్ని బట్టి దూరంగా ఒంటరిగా శ్రమ పడి అంచెలంచెలుగా ఎదిగి స్థిరపడి నంద్యాలలో సంఘము నిర్మించి పరిచర్య కొనసాగించారు ఎ.మ్.డి.కె ప్రసాద్‌గారు ఇంజనీరు అయినా ఎందరినో సేవకు ప్రోత్సహిస్తున్నాడు. యూట్యూబు ద్వారా పరిచయస్తులలో సేవ కొనసాగిస్తున్నారు. యిటీవల అమెరికా దర్శించారు. అనేక ప్రాంతాలలో సేవచేసి సాక్షమిస్తున్నారు.

16) శ్రీ సుధాకర్ బాబుగారు –యిటీవల కీర్తి శేషులయ్యారు. నెల్లూరు ప్రాంతంలో కందుకూరులో జన్మించారు. అగ్రజాతిలో పుట్టాననే అహంకారము అధికంగా ఉండేది. మా జాతివారం పూజారులము పరిశుద్ధులమని తలంచేవాడు. హిందూగ్రంథాలు మేమే వ్రాసామని యితురులను చిన్న చూపు చూచేవాడు. నా మనో నేత్రాలు ప్రభువు తెరిచాక ఎంత పాపినో గ్రహించాడు సేవలో ఘనంగా వాడుకొన్నారు. మంచి ఎలక్ట్రానిక్స్ ఇంజనీరుగా చాల జీతం పొందినను త్రాగుడుకు బానిసై భార్య బిడ్డలను బాధించాడు. శ్యామల గారు పూజలు చేస్తూ తాళి కూడా లాగేసె స్థితికి దిగజారినను దయతో చూచింది. హెబ్రోను సంఘ విశ్వాసి తిమోతి క్రీస్తుకు పరిచయం చేసి ఆదరించి సంఘమునకు పరిచయం చేసాడు. ప్రభువు అయనను రక్షించి తిరిగి ఉద్యోగము చేయు యోగ్యతనిచ్చి గొప్ప సాక్షిగా నిలిపారు. ఘనమైన ఆత్మజాలరిగా నుండి ఆకస్మిక మరణంపొంది ప్రభుని చేరారు.

17) విజయమ్మగారు –

నా బాల్యమంతా మంచి క్రైస్తవ సంప్రదాయ కుటుంబంలో జన్మించి తోబుట్టువుల ప్రేమ, అమ్మ చక్కని సలహాలతో పెంచిన ప్రేమను అనుభవించాను. విద్యాభ్యాస కాలంలో హిందువుల అబ్బాయిని ప్రేమించి దైవ చిత్తానికి వ్యతిరేకినై బిడ్డలు లేక దు:ఖ పడ్డాను. తిరిగి పశ్చాత్తాపంతో దేవునిని చేరాను అద్భుతంగా నాకు గర్భఫలము నిచ్చి ఆశ్చర్య పర్చారు. నాపట్ల దేవుని కృపకు గొప్ప సాక్షిని అని చాల వినయంగా సాక్షము వివరించిన విజయమ్మ ధన్యురాలు.

18) జాన్ వెస్లీ గారు

మంచి సాంప్రదాయ క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. బైబిలు గూర్చి జ్ఞానావగాహన కుటుంబ ప్రార్థనా క్రమము, నీతి బోధలు, చాల గొప్పగా

అనుకరించారు. ఆయన తల్లికి గొప్ప బైబిలు జ్ఞానముండేది. వేదాంత విద్యనభ్యసించారు. గతంలో అవన్నీ పట్టించుకో లేదు. ఒక గొప్ప స్వప్నం నన్ను మెల్కోలిపింది. అంతా తెల్లని వస్త్రాలతో ఆనందగా ఎగిరిపోగా ఆయన నిస్సహాయంగా నిలిచిపోగా కేకలు వేసి పశ్చాత్తాపంతో క్రీస్తును ఆశ్రయించగా మారుమనస్సు కల్గింది. రుచిచూచి ఉత్తముడైన క్రీస్తు గూర్చి రోజంతా వాక్యధ్యానంలో లీనమయ్యారు. ప్రభువు గొప్పమటలు బోధించగా గొప్పపరిచర్యలో కొనసాగి అంతర్జాతీయంగా సేవిస్తున్నారు.

19) శ్రీమతి సత్యవతిగారు –

హిందూ సంప్రదాయాలతో పెరిగినను క్రీస్తు ఆమెను వెదకిరక్షించారు. భర్త కన్నా ఎక్కువగా బిడ్డల బాధ్యత వహించి ధైర్యంగా సమస్యలతో పోరాడి బిడ్డలకు గొప్ప విద్యాభ్యాసం గావించిన ధీరురాలు. సమీపంలో చలపతిరావుగారు గొప్పగా క్రీస్తును వర్ణించినను, పిన్ని మంచి ఇంజనీరుగా నుండినను నేనే క్రీస్తు ప్రేమను రుచిచూచి ఎరిగి సాక్షిగానున్నాను అని తెల్పారు.

20) డేవిడ్ బ్రైనార్డ్ –

సమూయేలును పిలిచిన రీతిగానే బాల్యంలో దేవుడు పిలుపు నందుకున్నారు. తల్లిదండ్రులు హిందువులు. పూజలు చేసారు నానమ్మ తన స్నేహితుల ప్రభావంతో ప్రభువును నమ్మింది. నాన్న నమ్మినను భయంవల్ల బయటపెట్టలేదు. మరొక హిందూ స్త్రీ ద్వారా అమ్మనాన్న రక్షణ పొంది బాప్తీస్మం తేసికొన్నారు. అతని తల్లి స్నేహితురాలు చదివిన భక్తుల చరిత్రల ద్వారా ప్రభావితమై ఒక భక్తుని పేరు డేవిడ్బ్రైనార్డ్గా అతనికి పేరు పెట్టారు. అతనికి దేవుని కొరకు జీవించాలని బాల్యం నుండి ఆశ ఉండేది. అతని పిన్నిగారింటికి వెళ్లగా బాల్యంలో దర్శనాలు పొందాడు. పరిచర్య కావాలా అని అడిగారు సమ్మతించి ప్రవచనాత్మక పరిచర్య బాల్యం నుండే కొనసాగించారు. నాటి నుండి నేటి వరకు విద్యావంతుడై ననూ దైవ పిలుపు మేరకు అనేక ప్రాంతాలలో ఉజ్జీవంతో కూడిన పరిచర్య కొనసాగిస్తూ అమెరికాలో డానూయేలు ప్రావానాసిలోతో వాక్యపరిచర్య చేసే ఆవకాశం పొందారు.

21) శారారెడ్డిగారు –

రాయల సీమలో ఉన్నతకులం, ఉన్నత స్థాయిలో నుండి బాల్యము వైభవంగా గడిపారు. వివాహం తర్వాత దుర్గారెడ్డిగారితో ఉద్యోగరీత్యా కువైట్ చేరుట.

తాతయ్య పోలీస్ ఆఫీసర్ పూజలు చేసేవారు. భాష రాదు. బాధల ఆరంభమై ఆర్ధికంగా చితికిపోయారు. స్నేహితుల ద్వారా క్రీస్తు రక్షించగలడని నమ్మి ఆరాధనలలో పాల్గొన్నారు. పెంతెకకోస్తు ఉజ్జీవము తాకింది. అత్తగారు త్రోసేసారు. ఆస్తి యివ్వలేదు బాధలు పెట్టారు. తండ్రి ఆదరిస్తే వదినలు తూలనాడారు. విగ్రహాలన్నీ విసిరిపడవేసి ప్రార్ధించేవారు. ప్రభువు దయ ఉంచి సూటిగా మాట్లాడి ధైర్యపర్చారు. భర్త కూడా నమ్మారు. కుమార్తె యిల్లువదలగా శ్రమల నెదుర్కున్నారు. వివాహం ప్రవచనాత్మకంగా జరుగుట దేవుని ఉచిత దయ. అకస్మిక అనారోగ్యంతో పడక చేరగా ప్రభు దర్శనం వాగ్ధానం బలపర్చింది. నేడు కువైట్‌లో, ఇండియాలో సేవలో తరిస్తు ఆత్మజాలరిగా ఆనందిస్తున్నారు.

22) లలితమ్మ గారు

పొలం పంట నీటి కొరత వలన చేతికి అందక ఆర్ధికంగా నష్టపోయి అప్పుల పాలై పుట్టింటికి వెళ్ళగా లలితమ్మ తల్లి క్రీస్తు ప్రభువు ఆపత్కాలంలో ఆదుకునే దేవుడని చెప్పగా విని ఆశ్చర్యపడింది. ఆస్తి మొత్తం కోల్పోయి ఆత్మహత్య గురించి ఆలోచిస్తుండగా ఆ రాత్రి దేవుని పిలుపు 3 సార్లు విని తిరిగి తన ఇంటికి వెళ్ళింది. అన్నపూర్ణమ్మ అనే విశ్వాసి, పాస్టరు దేవదత్తం గారు పరిచయమై ప్రార్ధన మందిరానికి ఆహ్వానించారు. యేసు రక్షకునిగా గుర్తించి విశ్వసించారు. కొంత కాలానికి భర్తగారు వరదలో మునిగి మరణించినా దేవుని విడిచిపెట్టలేదు. పోయిన ఆస్తి రెండు రెట్లు ఇచ్చి, ఆమె బిడ్డలను కాపాడి, రక్షించి, దీవించి హెచ్చించాడు.

23) సుబ్బయ్యనాయడు గారు –

బాల్యమంతా నెల్లూరులో గడిపారు రామాలయాలు స్థాపించి కార్యక్రమాల్లో లీనమయ్యారు. ఒక క్రైస్తవ సమావేశంలో భక్తుడు పీఠము మీద కూర్చొని చాల వివరంగా క్రీస్తును గూర్చి వివరించగా దు:ఖం ఆవరించి పశ్చాత్తాపంలో క్రీస్తుబిడ్డగా మారి క్రీస్తు గూర్చి సాక్షిగానున్నారు.

24) సునీత గారు, ఏలూరు –

హిందూ కుటుంబంలో జన్మించారు నా అనుభవాలన్నీ పాటలుగా రచించే తలాంతు ప్రభువును నమ్మాక పొందగల్గారు. 5 మందిలో ఆఖరిగా పుట్టి 14 సం॥ బాలుడు క్రీస్తు గూర్చి చెప్పి క్రీస్తు బిడ్డగా మార్చాడు సృష్టిని గూర్చి చాల

ప్రశ్నలుండేవి బైబీలులో మొదటి మాట నన్ను మార్చింది. సృష్టికర్తను నమ్మి వెంబడించసాగాను. కుటుంబం వ్యతిరేకించింది చిరు దీపం చీకటిని పారద్రోయ గలదు. ఆమె తల్లిదండ్రి కూడా క్రీస్తే దేవుడని నమ్మారు క్రీస్తే నిజమైన దేవుడని గ్రహించి ఆ నమ్మకం అందరికీ రావాలని ప్రార్థిస్తున్నారు ఆత్మల సంపాదనకై తపన కల్గి సేవలో కొనసాగు ధన్య స్త్రీగా నిలిచారు.

25) కామేశ్వర రావు గారు –

శ్రీమంతుల గృహంలో జన్మించారు. అగ్రహారాధి పతులుగా పూర్వీకులంతా గొప్పస్థితిలో నుండేవారు. అయినను శ్రమల పాలయి ఆస్తిని కోల్పోయి చెట్టు క్రింద బ్రతికే స్థితి వచ్చింది. తల్లికి రోగం వల్ల క్షీణించగా అన్ని దేవాలయాలు దర్శించాము. ఆత్మహత్య ప్రయత్నంలో ఒక క్రైస్తవుడు రక్షించి క్రీస్తు చెంతకు నడిపించాడు. బైబీలు నిచ్చాడు. హెబ్రోను సహవాసంలో బాప్తీస్మం తీసి కోగల్గాను. కులం నుండి వేరై రోజు కూలీ పని చేసి పోషించారు. ప్రార్థన ద్వారా స్వస్థత తల్లి పొందింది. సేవకై ఆది 12 ద్వారా మాట్లాడారు 35 సం॥లో 100 సంఘాలు స్థాపించారు. దర్శనాల ద్వారా సూటిగా మాట్లాడి ఆ రోజు ఏం బోధించాలో తెలియజేస్తూ నన్ను ఆత్మీయ లోతుల్లోకి నడిపిస్తున్నారు. క్రీస్తు సేవ చేయుట గొప్పభాగ్యమని భావిస్తారు.

26) లలితా వాణి, హైదరాబాదు –

పూజారి కుటుంబంలో జన్మించారు. భయంకర కలలు బాల్యంలో రాగా బాగా భయపడేదాన్ని. ఎవరో దయ్యాలు నన్ను వెంటాడుతున్న అనుభవాలుండేవి ఆరాధన సినిమాలో క్రీస్తు సిలువ గూర్చి చూచి అది కావాలని ఆశించింది. దగ్గరలోనున్న చర్చికి వెళ్లాలనే ఆశతో అన్నయ్య సహకారంతో ఒక చర్చి దర్శించాను. నమ్మకము కల్గింది. ఒంటరిగా నుండగా కడుపు నొప్పి తీవ్రంగా రాగా నిజమైన దేవుడవైతే స్వస్థతనీయమని ప్రార్థించగా అద్భుత స్వస్థత లభించింది. బైబిలు అద్భుతాలు నిజాలని నమ్మాను. నాకు హిందూ వివాహ మయిననూ నా విశ్వాసం గౌరవించేవారు. నా సంతానానికి క్రీస్తు గూర్చి వివరించాను. నా భర్త ప్రమాద స్థితిలో నేను నమ్మిన యేసు కాపాడారు.

27) వేణుబాబు గారు –

వేణుబాబు గారి సాక్ష్యం అద్భుత పుస్తకంగా ముద్రించారు. ఆయన విశేషాలన్నీ క్లుప్తంగా పొందు పరచబడింది. పాలకొల్లులో హిందూ

కుటుంబములో 8వ వ్యక్తిగా జన్మించారు 6 మంది అన్నలు, ఒక అక్క చెల్లి చాలా ఆప్యాయంగా
ఉండేవారు. తర్వాత హైదరాబాదులో స్థిరపడ్డారు. భార్య అనారోగ్యం బాధించేది ఖర్చు ఎక్కువగా ఉండేది. అన్ని పుస్తకాలు చదివే అలవాటులో బైబిలు చదివారు. ఆయన భార్యకు దేవతలపై నిరాశ కల్గింది. 90 సంవత్సరాల వృద్ధురాలు తలుపు తట్టి క్రీస్తు గూర్చి తెలిపింది భోజనం పెట్టి పంపింది అతని భార్య నమ్మింది. ప్రార్థన నేర్చుకొన్నది. భార్య భక్తి నిజాయితీ భర్తను ఆకరించింది. నాకుటుంబమంతా రక్షణకాధారమయింది. తలాంతులు కల్గి కుమారుడు శ్రావ్యంగా పాడుచూ సేవిస్తున్నారు. క్రీస్తుకొరకు సాక్షులుగా జీవిస్తున్నాము.

28) డాక్టరు శకుంతల –

క్రీస్తు విశ్వాసుల కుటుంబములో విలువలున్న తల్లిదండ్రులకు జన్మించి, భక్తసింగు గారి సహవాసంతో యూత్ సహవాసంలో ఎదిగి అంచలంచెలుగా అసాధ్యమైన అనుభవాలగుండా అత్యున్నత శిఖరాలనందుకున్న గొప్ప విశ్వాసి టి.వి రత్నం గారు నాతండ్రిగా ప్రభువు నిర్దేశించుట నా భాగ్యము ఆదర్శంగా నిలిచారు. యూత్ మిటింగులో మా స్కూలు లెక్కల టీచరు, ఈ పుస్తక రచయిత శ్రీమతి గ్రేస్ విజయ గారి సోదరుడు గంటా దేవానంద్ బాబు, దుబాయ్ వీరి ప్రసంగంలో ఒక్క వాక్యం నన్నుతాకింది.

కీర్తనలు 15.33 మనష్యుల ఎదుట ఒపుకొన్నచో పరలోకంలో చేరుకోగలనన్న వాగ్దానము రక్షణకు నడిపించింది. అబ్రహాము వాగ్దానము నమ్మాను. 10వ తరగతిలో లెక్కల్లో ఫెయిల్ అయినను రూల్సు మారిపోయి పాస్ అయ్యానని నెల రోజులలో క్రొత్తగా ప్రకటించగా వెంటనె కాలేజీలో చేరాను. గొప్ప అద్భుతము, తెలుగు మీడియం నుండి డాక్టరు కోర్సులో ఇంగ్లీషులో కొనసాగుట మరొక అద్భుతము.

29) డాక్టరు చినబాబు గారు – దవళగిరి కర్నాటకలో అతి చిన్న గ్రామము, 150 మంది వ్యక్తులు నివసించే ప్రాంతంలో జన్మించి ప్రపంచము పర్యటించిన గొప్ప డాక్టరుగా ప్రసిద్ధిగాంచిన చినబాబు గారి జీవిత గమనం అత్యంత ఆసక్తికరంగా, ఆశ్చర్యంగా నుండుననుటతో సందేహము లేదు. తల్లి ప్రార్థనల శక్తి, ఎంత గొప్పదో వీరి జీవితమే సాక్ష్యంగా నిలిచింది.

30) కృపాసముద్రము –

ఆమె పేరు వింతైనది. వింతైన అనుభవాలు క్రీస్తు ద్వారా పొందింది, విద్యావంతురాలై మంచి బలగము గల కుటుంబీకులతో ఆనందంగా గడిపే రోజుల్లో వ్యాధి గ్రస్తురాలయింది. నాలుగు రోజుల్లో క్రొత్త అనుభవాలనిస్తానని దేవుడి వాగ్ధానాలందుకొన్నది. ప్రభువా నీ సన్నిధి చేరుటకు సిద్ధమేనని ప్రార్థించింది. వైద్యపరీక్షలలో లింపోమా అని తేల్చారు. కీమో ఇస్తానన్నారు. కీమో ద్వారా మరింత నీరస స్థితికి చేరగా అద్భుత దర్శనాలనిచ్చి బ్రతికించారు. ప్రభువు కొరకు గొప్ప సాక్షిగా జీవిస్తున్నారు.

31) రూఫస్ గారు -

పరిశుద్ధాత్మ పరిచర్యలు అమెరికాలో వర్జీనియాలో కొనసాగిస్తూ కొన్ని కుటుంబాలకు కాపరిగా ఉన్నారు. బాల్యం నుండి విద్యాభ్యాసంపై ఆసక్తి దైవ సేవకై ప్రేరేపించబడి విలువైన జ్ఞానావగాహనతో ఎందరినో ఆకర్షించుకొని ఆత్మీయంగా బలపరుస్తున్నారు. యవ్వనంలో వివిధ పదవులను యిష్టంతో స్వీకరించి ప్రతిభ గల వ్యక్తిగా నిరూపించుకోగల్గారు. వేదాంత విద్య అతని తలాంతులకు జీవంపోసింది. 70 కుటుంబాలను ఆత్మీయంగా పోషిస్తూ అందరి ఆత్మీయ అవసరాలను గమనిస్తూ విజ్ఞాపన చేస్తారు.

32) డాక్టరు విద్యాస్రవంతి గారు -

దేవునిని సేవించుటలో గొప్ప క్రమం పాటిస్తూ నిత్యము దేవునికి ఆయన కార్యక్రమాలకు ప్రాధన్యతనిస్తూ ఆయన చిత్తము జరిగించువారిని ఘనపర్చును. ఈ గొప్ప సత్యం విద్యాస్రవంతిగారికి గ్రహించే ధన్యత నిచ్చారు. ఆమె తల్లిదండ్రులు ప్రముఖ విజయం గారు జియాలజీ ప్రొఫసరు గారు తల్లి చింతామణి గారు కాలేజీ ప్రిన్సిపాల్ గారు ఆమె విద్యాభ్యాసంలో అత్యున్నత శిఖరాలధిరోహించారు. పి. హెచ్.డి డిగ్రీ అధిక ప్రగతి సాధించి ఎన్నో సంస్థలకు అధినేతగా వారి కుటుంబము గొప్ప బాధ్యతలు నిర్వహిస్తూ అనేకులకు ఉపాధి కల్గిస్తూ , విద్యనందిస్తూనె ఉన్నారు.

33) తన్నీరు పురుషోత్తం చౌదరి.

హిందూ సాంప్రదాయలలో లీనమై పూజలు చేస్తు గడిపారు దేవాలయాలు నిర్మించేవారు 100 ఎకరాల పొలము పూర్వీకులకుండగా అంతా పాడు చేసి 40 ఎకరాలు ఉండగా వ్యసనాలకు గుర్తు అంతా పోగోట్టుకొన్నారు. ఒక

దర్శనంలో వృద్ధుడు 5 లేదా 6 నెలలలో స్వర్ణోత్సవం లభిస్తుందని చెప్పగా అప్పటి నుండి త్రాగుడుపై జయం కల్గింది. కుమ్మరి వాని యింట్లో దైవ ప్రార్థనలు జరుగుట గమనించగా వారు ఆహ్వానించారు. దర్శనంలో వెలిసే సిలువ చూచాడు. ప్రార్థనలు ఆరంభించి యింట్లోనే సేవకులను ఆహ్వానించారు రక్షణానుభవంపొందారు ఆత్మనింపుదలలో కోయలంబాడీవారి మద్య సేవ చేస్తూ చేశారు.

34) సుశీలరావ్ –

బాల్యం నుండి ఆశయాలు కల్గి జీవించేవాడు. దేవుని భక్తి సహాయపడింది. శోధనలు, పరీక్షలెన్నో ఎదుర్కున్నాడు. జర్నలిస్టుగా జీవించాలని తలంచాడు. ఎన్నో సమస్యలు పరిష్కరించుటలో దేవుడు అద్భుతంగా సహాయపడ్డారు. ఎన్నో శోధనలలో విజేతగా నిలిచారు. యోసేపు మాత్రమేకాదు. నేటితరంలో విశ్వాసం కాపాడు కొనేవారుంటారని వీరి జీవితం ద్వారా నిరూపించుకొన్నారు.

35) రవి, డేవిడ్ – రవి తల్లిదండ్రులు విగ్రహారాధికులు. రవి పెద్ద కుమారునిగా జన్మించాడు. నాన్న నాస్తికుడని చెప్పాలి. రవి చెంపలు వేసికొని విగ్రహాలముందు గుంజీలు తీస్తూ పూజలు చేసేవాడు. అనుకోనిరీతిగా క్రైస్తవ స్త్రీ క్రీస్తును పరిచయం చేసి బైబిలు చదువుకోమని బహుమతిగా అందించింది. బైబిలు ఆకర్షణీయంగా నుండగా చదువుటకారంభించారు. అంచనాలన్నీ తారుమారై టీచరు ప్రబోధం కూడా సహాయపడగా అమ్మ కూడా నమ్మింది. వారి నాన్న చాల హింసించి, కొట్టి తూలనాడుట, అమ్మ ఓర్పుతో సహించేది బిడ్డలంతా దు:ఖంలో వుండేవారు. ఏదోరీతిగా బ్రతుకుటకు ప్రభువు సహాయపడగా అందరూ స్థిరపడి దైవసేవ చేస్తూ అధిక దీవెనలుపొంది విస్తరించి కుటుంబాలతో దేవుని మహిమ పరుస్తున్నారు.

36) ఎడ్వర్డ్ విలియం గారు –

గొప్ప పేరున్న విశ్వాసి ఎడ్వర్డ్‌గారు నేడు. సి.బి.ఎఫ్‌లో ప్రతి రోజుదైవ సందేశాలను, కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తూ అద్భుత సాక్షాలను పరిచయం చేస్తున్నారు. వీరి సాక్షము చాల ఆసక్తి కరంగా ఉంటుంది. వీరు ఏలూరు వాస్తవ్యులు, మంచి తల్లిదండ్రులతో మంచి విద్యను అభ్యసించారు. ఇ.యు ఇ.జి.ఎస్ సంస్థలలో గణనీయమైన సేవలనందించారు. యవ్వనంలో శోధనలకు గురైననూ స్నేహితుని ప్రోత్సాహంతో క్రీస్తును రక్షకునిగా

స్వీకరించారు. సేవ చేసేతపనతో నుండగా నాన్నగారు ప్రోత్సహించారు. ఆత్మలజాలరిగా ఎన్నో శ్రమలు ఎదుర్కోని చివరకు దైవనడిపింపుతో స్థిరపడి ఎంతో గొప్ప సేవ చేస్తూ క్రీస్తును ప్రేమిస్తున్నారు.

37) పాల్సన్ గారు –

బాల్యంలో చాల అనారోగ్యంతో బాధపడ్డారు. మూర్ఛరోగం బాధించేది. టీచర్లు నిరుత్సాహపర్చేవారు. అందరూ చిన్న చూపు చూచేవారు గాని దేవుడి దృష్టి గొప్పగా అతనిపై పడి స్వస్థపరచి జ్ఞాన సంపద సమృద్ధిగానిచ్చారు. శ్రమలో చాల సార్లు ఆత్మహత్య ప్రయత్నాలలో దేవుడే రక్షించారు. ఒక మీటింగులో సందేశం ఇస్తున్న సేవకుడు అతనితో సూటిగా మాట్లాడి కర్తవ్యం బోధించారు. జ్ఞాన సంపదతో అనేకులనాశ్చర్యపర్చి 42 మెడల్స్ అందుకున్నారు. మానసిక రోగులకు కౌన్సిల్ చేయుటకు ప్రత్యక కోర్సు చేశారు. నేడు అనేక అభాగ్యులకు వెన్ను తట్టి తరచి గోప్పగా సేవ చేస్తూ ధన్యుడయ్యాడు.

39) ఆనంద్ పిళ్ళై గారు –

మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించి గొప్ప విద్యావంతుడై అద్భుత ప్రగతి సాధించి మద్రాసులో స్థిరపడగా మద్రాసి అని పిలిచేవారు. బైబిలు గూర్చి మంచి జ్ఞానావగాహన ఉండేది నయమాను స్వస్థతకు కారణమైన చిన్నారి ఆయన భార్య హృదయం దోచుకోగల్గింది. గొప్పగా ఆమె భక్తితో సాక్ష్యమిచ్చింది. అట్లే అందరూ గొప్పగా సాక్ష్యం చెప్పాలనే తపనతో జీవించాలని హెచ్చరిస్తూ వ్రాసిన సాక్ష్యము గుర్తించదగినది.

40) రాజీవ్ చెల్లాదురై –

మంచి కుటుంబంలో జన్మించారు కాని తల్లి అకాల మరణం చాలా బాధించింది. డబ్బుకు ఇబ్బంది పడి రోల్డు గోల్డ్ నగలు అమ్మి చదువుకున్నారు. వ్యసనాలకు బానిస అయ్యాను. తల్లి బైబిలు చదువుట నేర్పింది. బైబిలు పఠనం జీవితాన్ని మార్చి గొప్ప సాక్షిగా నిలిపింది.

41) మహేష్ పాల్ జ్యోతి

మంచి సంపన్నుల కుటుంబలో జన్మించారు. ముగ్గురు తోబుట్టువులలో ఒకరు ఇంజనీరు ఒకరు డాక్టరు, ఇంకొకరు లాయరుగా నిలువగా తండ్రి ఆశయం నెరవేర్చారు. భార్య క్రైస్తవ నమ్మకం వల్ల క్రీస్తును నమ్మారు. బిడ్డలతో

స్థిరపడ్డారు. ఎన్నో సమస్యలను ఎదుర్కొనగా దేవుడు అద్భుతాలు చేసి గొప్ప దేవుని సేవ కొరకు నిలిచి సాక్షిగా జీవిస్తున్నారు.

42) అనిలోబర్ట్ అమెరికా

బాల్యంలో తల్లిని కోల్పోయింది. తండ్రి నిర్లక్ష్య జీవితం బాధించింది. బాగా చదివి డబ్బు సంపాదించాలని ఆశించింది. విలాసాల మోజులో చెడు జీవితాన్ని చేపట్టి శరీరం పాడయి క్యాన్సరు వాధితో బాధపడి యేసును ఆశ్రయించగా స్వస్థత పొందింది. ఒక కళాకారుడిని వివాహం చేసుకొని క్రీస్తులో ఆనందిస్తుంది.

43) సత్యం పాల్ గారు - హిందువుగా జీవిస్తూ క్రైస్తవులను చాలా అసహ్యించుకునేవారు. బాధించి బైబిళ్ళు కాల్చేవారు. తండ్రి క్రీస్తును నమ్మారు. కారు ప్రమాదంలో చాలా తీవ్రంగా గాయపడి మంచం పట్టిన రోజులలో అమెరికాలో బాబు అకాల మరణం కృంగదీసింది. యేసు దర్శనమిచ్చి రక్షించగా దేవుని నమ్మి సాక్షిగా మారారు.

44) సురేష్ పాల్ - బాల్యం నుండి విగ్రహారాధనలో జీవించారు. పేకాటకు బానిసయ్యారు. బహిరంగ సువార్త వాక్యం ద్వారా వాక్యం విన్నారు. లోపలికి ఆహ్వానించగా విని నమ్మి రక్షణ స్వీకరించారు. సేవకు రమ్మన్న స్వరం అంగీకరించి దేవుని సంపూర్ణ సేవలో మంచి సాక్షిగా మారారు.

45) మిటాలి బోస్ పెర్సిస్ - మిటాలి అర్థం స్నేహం గనుక అందరితో స్నేహంగా గడిపేది. పుస్తకాలు బాగా చదివేది. దేవుడు మంచివారు అని వారి నాన్న బోధించేవాడు. స్నేహితులతో పిక్నిక్‌కు వెళ్ళగా ఇ.యు మీటింగులో రక్షణ పొందింది. గతంలో బైబిలు బహుమతిగా పొంది దానిని చదివి ఆత్మీయంగా బలపడింది. రచన చేయు తలాంతును పొంది మంచి సాక్షిగా క్రీస్తును మహిమ పర్చుచున్నది.

46. చెన్నం గాంధీగారు

తల్లిదండ్రులు చదివించలేక పాలేరు పనికి పెట్టగా కార్ల షెడ్‌లో పని నేర్చుకొనగా విజయవాడ ఆర్టిసిలో పని దొరికింది. ఏలూరులో మామగారి వద్ద ఉన్న చిన్న కుమారుడు చనిపోగా పెద్దమ్మ ప్రార్థన ద్వారా బాబు బ్రతికాడు యేసు దేవునిపై నమ్మకం కలిగింది. వాక్యం ద్వారా పట్టబడి మద్యం, సిగరేట్ మానివేసి కుటుంబమంతా చర్చి వెళ్లడం మొదలు పెట్టారు. అద్దె కట్టలేని

పరిస్థితిలో రావల్సిన 10 వేలు చేతికి అందగా స్థలం కొనుక్కున్నారు. జీతం పెరిగింది. ఒక సారి పాపంలో పడినా పశ్చాత్తాపంతో తిరిగి దేవుని సన్నిధిలో ఉంటూ ఇల్లు ఆస్తి పొందుకున్నారు. పరిచర్యలో బలంగా ముందుకు సాగుతున్నారు.

చివరిగా ప్రభువు కృపలో విలువైన సాక్ష్యాలు ప్రభువే నాకందించగా ప్రచురించు భాగ్యమిచ్చారు. వీరి సాక్ష్యాలు చదివినవారంతా ఆత్మీయంగా ఉజ్జీవింపబడాలని వారి త్యాగము, వారి పరిచర్య ప్రభువు కార్యాలపట్ల ఆసక్తి అందరి హృదయాలను రగిలించాలని నా దీనప్రార్థన. వ్యక్తిగతంగా సాక్ష్యాలు వ్రాయుటకు అనుమతి పొందుటకు కొందరి ఫోను నంబర్లు లోటయ్యాయి దయతో మన్నించి నా ప్రయాస ప్రభువునందు వ్యర్థం కాదని స్థిర మనస్సుతో వృద్ధాప్యంలో కొనసాగించు యీ సేవను అంగీకరించి ప్రార్థించగలరని నా విజ్ఞప్తి. ప్రభువు కృప సదా మనందరితో నుండుగాక.

సదా మీ సేవలో...
గ్రేస్ విజయ గారు

# 1. నా జీవితంలో అర్ధ శతాబ్ధ కాలం వివాహ జీవిత అనుభవాలతో నిండిన సాక్ష్య జీవితాన్నిచ్చి దేవుని మహిమార్థం దీవించారు.




**గ్రేస్ విజయ టి.యస్, విజయవాడ/ అమెరికా**

**"ప్రభువా యెహోవా నన్ను ఇంతగా హెచ్చించుటకు నేనేపాటివాడను? నా కుటుంబము ఏపాటిది? నీ దీవెన నొంది నా కుటుంబము నిత్యము ఆశీర్వదించబడును గాక"** 2 సమూ 7:18, 29

పరిచయం : ప్రభువు పాదాలకు వినయంగా నమస్కరించి నా యీక్లుప్త సాక్ష్యాన్ని మీకందించే భాగ్యం కలిగించిన నా రక్షకునికి స్తుతి మహిమ కలుగును గాక. జగత్తు పునాది వేయబడకముందే తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్త ప్రకారమైన దయాసంకల్పం చొప్పున తన కోసం నిర్ణయించుకొని ప్రేమచేత క్రీస్తులో నన్ను ఏర్పరచుకొన్నాడని నేను ధృఢంగా నమ్ముచున్నాను.

బాల్యమంతా భక్తి గల తల్లిదండ్రులైన గంటా సంతోషమ్మ గారు, గంటా జాన్ జాన్ గారి తొమ్మిది మంది సంతానంలో 5వ సంతానంగా జన్మించాను. మా నాన్న గారు కృష్ణా జిల్లాలో కుగ్రామమైన దావులూరులో జన్మించి ముగ్గురు సంతతిలో ఇద్దరు విద్యావిహీనులైననూ ఆఖరి వ్యక్తిగా ప్రేమ అనురాగంతో విలువలున్న అనుభవంతో బి.ఎ. బి.యడ్ చదివి ప్రధాన ఉపాధ్యాయునిగా ఉయ్యూరు, సామార్లకోట, అవని గడ్డ ప్రాంతంలో సి.బి.యం సంఘంలో నిలిచి పొందారు. మా తల్లి పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు సమీపాన చెరుకువాడ వాస్తవ్యురాలు కానుకొలను ఇంటి పేరుతో పాస్టరు గారి కుమార్తెగా భక్తిలో పెరినందున నా బాల్యం విద్యా రంగంలో ఉండినందున సమృద్ధి గల జ్ఞానవగాహనతో సంపూర్ణ భక్తి సంపదతో మేమంతా విభిన్న తలాంతులతో క్రీస్తు కొరకు జీవించగలుగుచున్నాము. అమ్మ ఒడి, బడి, గుడి ప్రభావంతో నమ్మకమైన సాక్షిగా జీవించు ధన్యత కలిగింది. నాన్న గారి సామర్థ్యము అమ్మ సౌశీల్యతతో చైతన్యవంతులముగా రాణించగలిగాము.

మానసిక వికాసం కలిగించే విద్య, సమర్పణ గల భక్తి జీవితాన్ని నేర్చుకోగలిగాము. గాసిప్పులతో గడుపుట కన్నా గాస్పేల్ బావాలతో పెరిగాము. సమర్థతతో పాటు నిబ్బరంగా జీవించుట నేర్చుకున్నాము. ఇంటిలో తోబుట్టువుల సహచర్యంలో జీవిత మెళకువలను తెలిసికున్నాను. మా తల్లిదండ్రులు కృష్ణా జిల్లాలో గండి గుంటలో ఉండగా అన్నయ్యలు జన్మించారు. ఉయ్యూరు స్కూల్లో పని చేయు రోజులలో సి.బి.యం ఆసుపత్రిలో నేను జన్మించిన 8వ తరగతి వరకు ఉయ్యూరులోన చదివి ఆ తరువాత 9వ తరగతి ఒంగోలులో హాస్టలులో చదివి తరువాత 10వ తరగతి విజయవాడ బిషప్ అజరయ్య స్కూలులో చదివాను యస్.యస్.ఎల్.సి తరువాత ఎ.సి. కాలేజి గుంటూరులో డిగ్రీ పూర్తి చేశాను. బి.యి.డి పూర్తి అవ్వగానే సెయింట్ ఆంథొని ఆర్.సి.యం గర్ల్స్ స్కూల్లో 1996 నుండి 2001 వరకు ఉద్యోగం చేశాను. విద్యా సంస్థలు క్రైస్తవుల ఆధిపత్యంలో ఉండేవి కావున ఆధ్యాత్మికతతో నిండిన పునాది వల్ల ఎందరో నాటికి నేటికి స్నేహితులను పొందు ధన్యత దేవుడే నాకిచ్చారు.

**వివాహ వ్యవస్థ ఆరంభము :**

నాతోబుట్టువులలో ఒక అన్నయ్య బాల్యంలోనే మరణించగా 8 మందిమి కలిసి ప్రేమతో సండేస్కూలుకు వెళ్తూ బంధువుల ప్రేమ అండదండలతో నిండైన జీవితాన్ని అనుభవించిన విలువైన జ్ఞాపకాలు మరువలేను. సరిగ్గా 1968 సం॥ మే 29వ తేదిన పెద్దన్నయ్య గంటా పీటరు సింగు గారు వదిన ఎలిజబెత్‌గారి ఆధ్వర్యాన కనుగొన్న వ్యక్తి శ్రీ సుందర్ రావు గారిని వివాహ మాడిన తరువాత విజయవాడలోనే నేటివరకు జీవనాన్ని గడిపాము. స్థానిక కాలేజి లెక్షరరుగా పని చేస్తూ సమయ పాలన క్రమశిక్షణ ఆర్థికపరంగా శ్రద్ధ వహించిన భర్త పర్యవేక్షణలో మా ముగ్గురు బిడ్డలకు మంచి శిక్షణ ఇవ్వగలిగాము. పుస్తకపఠనమందు అధిక ఆసక్తి కలిగి కథలలో సారాంశాన్ని డైరీలలో వ్రాసుకొని అవసరానికి సంభాషణలో వినియోగించేదానిని సంఘ నీతి, పాప భీతి, దైవ ప్రీతి నాలో నిలిచి నా బిడ్డలలో కూడా ఆ అనుభవాలు అనుసరించుటకు పాటు పడ్డాను. నా జీవితాశయాలలో మూడు ముఖ్యమైనవి చేయుటకు పని ఉండాలి. ప్రేమించుటకు వ్యక్తులు కావాలి. జీవించుటకు ప్రత్యేక ఆశయం గురి కావాలి. క్రైస్తవ విశ్వాసంలో క్రీస్తుకు సాక్షిగా జీవిస్తూ నిత్యత్వం చేరాలనే గురితో ఆస్తులు అంతస్థుల కన్నా అనుబంధాలు, ఆప్యాయతలు మిన్న అనే సత్యాన్ని కోరుకునే దాన్ని. లోక జ్ఞానం కన్నా ఆధ్యాత్మిక జ్ఞానం హృదయ సంస్కారం అవసరమని గ్రహించాను. జీవితం దేవుడిస్తే జీవించడం మనం నిర్వహించాలి. నా బిడ్డలకు శిక్షణ రక్షణ పరిచర్య తగిన పోషణతో నిత్యావసరాలు అందిస్తూ నైతిక విలువలతో చైతన్య వంతులను చేయాలనే తపనతోనే గడిపాను. నా జీవిత గమనంలో హాయిగా ఆహ్లాదంగా గడిపిన రోజుల కన్నా బాధలు, భాద్యతలు, అవమానాలు, అవహేళనలు, అపజయాలు, అపనిందలు, అపోహలు, ఆవేదనలు, పొరపాట్లు విమర్శలనే మెట్లను అధిరోహిస్తూ కొంత విజయాన్ని సాధించగలిగానని దేవుని స్తుతిస్తాను. కాలికి దెబ్బ తగిలితే నడక నేర్చుకోగలము, బ్రతుకు నేర్చుకోవాలంటే మానసిక గాయాలే వనరులు అని నమ్మాను.

**క్రీస్తుతో నా రక్షణానుభవం:**

విద్యాభ్యాసం, ఉద్యోగం ఈ అనుభవాల కన్నా వివాహ బంధంలో ఒడిదుడుకులను ఒంటరిగా తట్టుకొనుటకు శక్తి చాలేది కాదు. భక్తి గల అత్త మామలు తల్లిదండ్రులకు దూరంగా బాధ్యతలు నిర్వహిస్తూ ముగ్గురు బిడ్డలు సిజేరియన్ ఆపరేషన్ల బాధలతో విరామం లేక ఆదరణతో గడిపే దినాలు వ్యక్తులు కరువైనపుడు నిరాశ ఒంటరితనం దు:ఖం నన్ను తీవ్రంగా బాధించేవి. బాధ్యతలు బరువులు మోస్తున్నాను గాని అనందంతో త్రుళ్ళిపడే ఘడియలకై తపనతో నా పుట్టింటిలో తోబుట్టువుల మధ్య కష్ట సుఖాలు పంచుకున్న రోజులలో అమ్మనాన్నల భక్తి పెంపకం చాలక అసహనంతో గడిపే రోజులలో భక్తితో క్రీస్తు ప్రేమలో సాగిపోతున్న తమ్ముడు దేవానంద బాబు అక్కా నీకు రక్షణ స్థిరత లేదు ఆనందంతో క్రీస్తు ప్రేమలో తేలియాడే అనుభవముంటే నీలో దిగులు చేరదు కదా అని హెచ్చరించేవాడు. స్థిరత లేదు. రక్షణ లేదు అనే మాటలు నన్ను తీవ్రంగా ఆలోచింపచేశాయి. అమ్మ నాన్నల భక్తిని గమనించి ఉపేక్షించాను. గాని సంప్రదించలేదు. విజయవాడలో మా ఇల్లు చేరిన తరువాత ఉపవాసంతో ప్రార్థన చేశాను. నాకు రక్షణానుభవం కావాలి నిజమైన ఆనందం కావాలని ఏడ్చాను. రెండు రోజులు ప్రార్థించగా దర్శనంతో క్రీస్తు సన్నిధి దూతలు కనిపించి నా నోట పాటనుంచారు.

సండేస్కూలు మిషనరీ కనిపించి చిన్న చీటి అందించగా వాగ్ధానం అన్న మాట చదివి వెంటనే వాగ్ధానములన్ని నావే ప్రతి అధ్యాయం, వరుస వచనం దేవుని ప్రేమ దీవెనలే అన్న కోరస్ గట్టిగా పాడసాగాను. నా చిన్ననాటి స్నేహితురాలు సాత్వికము యవ్వనంలో సైతాను శక్తులతో పీడించబడి కొన్ని సం॥ మంచంపై ఉండి రక్షణ పొంది క్రీస్తును దర్శించి స్వస్థతనిచ్చిన గొప్ప సాక్షి నాకు దర్శనంలో కనిపించింది. ఒక నీటివాగును దాటించగా ఇద్దరము పాట పాడాము అదే రక్షణ అని గ్రహించాను. నా బలహీనతలు క్రీస్తు దగ్గర పశ్చాత్తాపంతో రెండు రోజులుగా చేసిన ప్రార్థన ఫలితంగా సంతోషం నాలో ఉప్పొంగింది. నాటి నుండి నేటి వరకు రక్షణానందంలో దాగి ఉండి నన్ను క్రీస్తు ప్రేమ నుండి దూరం చేయక పరిశుద్ధాత్మ నాకు లభించు కృప పొందాను.

హల్లెలూయ. నేను ఎదుర్కొన్న బాధలు, శోధనలు, వేదనలు చివరకు మరణం కూడా క్రీస్తు ప్రేమ నుండి వేరు చేయలేదు. క్రీస్తు బిడ్డ భయపడి దిగులు పడరాదని అభయమిచ్చాడు. నాలో ఉన్న సృజనాత్మక శక్తులు బైబిలు పఠనం ప్రార్థన సహవాసం ద్వారా పదును పెట్టుకోగలిగాను. మానవత్వంతో పాటు దైవత్వం మేలుకొనగా ప్రతి చోట సాక్షిగా ఉండాలనిపించేది. ఆత్మ ఫలాలు ఫలించాలనే తపన కల్గేది. నేను బహిరంగ కూడికలకు వెళ్ళుటకు వీలు పడేది కాదు. నా విద్యార్థిని తల్లిదండ్రుల పరిచయం వల్ల వారింట్లో ఉన్న కొన్ని వందల పుస్తకాలు ఆధ్యాత్మిక చైతన్యం కలిగించే భక్తుల జీవిత గాధలు, నన్ను ఆధ్యాత్మిక ఔన్నత్యానికి నడిపించాయి. నాకున్న కొంత సొమ్ముతో ఎన్నో పుస్తకాలు కొని నా పరిసర ప్రాంతంలో ఉన్న హిందూ కుటుంబాలకు స్కూలు టీచర్లకు, విధ్యార్థులకు తెలిసిన వారికి పంచిపెట్టేదానిని.

నరమాంస భక్షకుల మధ్య సేవ చేసిన జాన్ పేటన్ పుస్తకాలు, భక్తసింగు గారి రచనలు, బిల్లీ గ్రహం గారి రచనలు, వాచ్‌మేన్ గారు మొదలగు భక్తుల పుస్తకాలు క్షుణ్ణంగా చదివి తెలిసిన వారికి వివరించేదాన్ని. ఈ రీతిగా నాలో అణువణువున మంచి ఆలోచనల సంపదను దాచుకొని ప్రభువులో దాగుకొని ప్రభువులో ఆనందించేదాన్ని అబ్రహములింకను అమ్మగారు స్కూలుకు వెళ్ళి నా బిడ్డ ఎలా చదువుచున్నాడు? అని అడుగక నా బిడ్డ సమాజంలో తప్పు చేయడానికి భయపడే వ్యక్తిగా తీర్చి దిద్దాలి. తోటి వారిని, పని వారిని, పెద్దలను మర్యాదగా చూడాలని కోరుతున్నాను అని చెప్పింది. నా ఆ భావాలు పని చేయసాగాయి గనుక నా విధ్యార్థినులను మానసిక వికాసం కోసం పాఠాలతో పాటు ఆధ్యాత్మికతను పెంచే ప్రయత్నం చేసేదాన్ని. నా ఇంటి ప్రక్కన విధ్యార్థిని విజయ అక్క అమ్మను పెద్దమ్మను కూర్చోబెట్టి నేను చదివిన మంచి విషయాలు పంచుకొని వారి కొరకు ప్రార్థించేదాన్ని.

కడుపు నిండాలని ఆశించే లోకాశల తపనలో మనసు మారవచ్చు గాని మారుమనసు నిండిన మనిషి మారిపోతారు. క్రమంగా స్కూలు పిల్లలతో, టీచర్లతో ఇంటి దగ్గర వారితో ఆధ్యాత్మిక అంకురమై నేడు స్కూల్లో ప్రార్థన గుంపు లేర్పడి క్రమంగా ప్రార్థనలు ఇంటి వద్ద నుండి హిందు మతస్తులకు

విశ్వాసులను పరిచయం చేయగా వారంతా కృపానిధి సంఘ స్థాపకులై 200 మంది సభ్యులున్న సంఘ సభ్యులలో క్రీస్తు ప్రేమలో ఆనందిస్తున్నారు.

కొందరు విశ్వాసులంతా కూడి ప్రార్థించుట వలన ప్రభువు గొప్ప దర్శనాలను ఇస్తూ స్వరంతో మాట్లాడి నీటి బాప్తిస్మమునకు గుర్తులు చూపించి ధైర్యంగా స్వీకరించు ధన్యతనిచ్చారు. కృపానిధి సంఘము గాంధీనగరులో క్రీస్తును వెంబడిస్తున్న కేరళ పాస్టరుగారు కీ.శే. జాకబ్‌సన్ గారు సతీమణి ఆప్యాయతతో కూడిన ప్రార్థనల ద్వారా నేడు నిర్విఘ్నంగా కొనసాగుతుంది.

**పుట్టినింటి, మెట్టినింటి వారితో అనుబంధాలు :**

నా భర్త కుటుంబీకుల బాధ్యతలను స్వీకరించి అత్త మామల ప్రార్థనల దీవెనల ఫలితంగా అమ్మ నాన్నల ప్రార్థన తోడుండగా ఆ నలుగురి మరణాలు ప్రభువునందు మంచి సహవాసం సహకారంతో బాధ్యత పంచుకోగలిగాను. నా భర్త అన్న గారి పిల్లలతో పరిచయాలు ఆడపడచుల కుటుంబములతో ఆప్యాయతలు పంచుకుంటూ నా తోబుట్టువుల నిరంతర ప్రేమానురాగాల పరంపరలతో నాటి నుండి నేటి వరకు విలువైన జ్ఞాపకాలతో ప్రభువు నా బిడ్డలు దేవుని దయతో అందరి ప్రేమ గల అనుబంధాలతో జీవించుట ప్రభువు ప్రత్యేక కృప దీవెనగా భావించి స్తుతిస్తాను.

**అమెరికాలో దేవుడు నాటిన వృక్షాలుగా మా కుటుంబీకులను దీవించారు:**

నా విధ్యార్థులు, నా బిడ్డలు, నా సమీపంలోని వారు సంస్కార వంతులుగా ఉండాలి మంచిని పెంచాలి. ప్రగతి పథంలో పయనిస్తూ ఉన్నత స్థాయికి చేరాలి. అదే నా ఆశయంగా జీవిస్తూ రోజు ఎదుగుతూ రోజు నేర్చుకుంటూ రోజు ఆత్మీయ బలాన్ని పెంచుకొంటూ రోజు ఆశావాదంతో ఎవరినైనా ప్రేమించాలి అనే ఆలోచనలలో క్రీస్తు ప్రేమలో సాగిపోయాను. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి దేవుడు నన్ను నా కుటుంబాన్ని నడిపించాడు. నా పెద్ద కుమారుడు డేవిడ్ రవి కుమార్ పునెలో ప్రింటింగ్ ఇంజనీరింగు పూర్తి చేసుకోగలగాడు. ఢిల్లీలో ఉద్యోగిగా ఉండగా మరొక కంప్యూటరు

ఇంజనీరు కవితతో వివాహము జరిగించాము. వారికిద్దరు కుమారులు ప్రణయ్ ఫిలిప్పు, ప్రకేత్ పాల్. మాకు ఏకైక పుత్రిక బ్యూలా హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజిలో కోర్సు పూర్తి అవ్వగానే నిజామాబాద్ వాస్తవ్యులు తెలుగువారు అమెరికాలో స్థిరపడిన డాక్టరు హేమంత్ గారితో వివాహము దైవ నిర్ణయం కాగా సిటిజెన్‌గా ఉన్న అల్లుడి వల్ల మేము అమెరికాలో స్థిరపడు ధన్యత ప్రభువిచ్చారు. కుమార్తె బ్యూలా స్నేహితుల సహకారంతో పెద్దబాబు కోడలు ఇంజనీర్లుగా అమెరికాలో ప్రవేశం కలుగుట, తరువాత చిన్న బాబు సామ్యూల్ కుమార్ సి.యం.సి వెల్లూరులో డాక్టరుగా మంచి పేరు పొంది అమెరికా ప్రవేశించగా అందరము అమెరికాలో స్థిరపడ్డాము. అమెరికాలో చాలా కోర్సులు చదివిన బాబుతోటి అమెరికా అమ్మాయి లెస్సీతో వివాహం జరుగుట వారికి ఇద్దరు పిల్లలు ఇస్బెల్లా, నాటలీలు దేవుడిచ్చిన గొప్ప బహుమానం. అమెరికాలో బ్యూలా క్యాన్సరు డాక్టరుగా భర్త రిహేబ్ డాక్టరుగా స్థిరపడి వృద్ధులమైన మా బాధ్యతలు స్వీకరించగా చిన్న బాబు గృహాన్ని దర్శిస్తూ, పెద్దబాబు కుటుంబంలో అనుబంధంలో ప్రేమతో వర్ధిల్లుట దేవుని దయ.

కొన్ని విషాద ఘట్టాలు మమ్ములను దు:ఖ సాగరంలోని నెట్టివేసిననూ దేవుని అద్భుత హస్తాలు మమ్ములను ఆదుకున్నాయి. బాధలు తప్పవు ధైర్యం తెచ్చుకో అన్న పుస్తకం నన్ను క్రీస్తు ప్రేమ నుండి ఎడబాపక నిలబెట్టింది. రాలిపోయే ఆకు జీవితం శాశ్వతం కాదని నేర్పుతుంది.

సరిగ్గా 20 సంIIలో నా కుమార్తె గర్భవతిగా నుండగా సహాయార్థం నేను భర్తతో అమెరికా చేరాము. పెద్దబాబు కుటుంబము & చిన్నబాబు కూడా వచ్చారు. సోనాలి షీబా పుట్టిన రెండేళ్ళకు సోహన్ సైమన్ మాకు చాలా ఆనందాన్ని ఇచ్చారు. దేవుని ప్రేమతో ఆనందంగా కృతజ్ఞతతో సాగిపోతూ బైబిలు వాగ్దానాలన్నీ స్వతంత్రించుకొనుచున్నాము.

"నది తీరమందు తోటవలెను, యెహోవా నాటిన అగరు చెట్లవలెనుందురు" సంఖ్యా 2:6

అగరు చెట్లు, గంధపు చెట్లు సువాసనగా దేవుని పరిమళాల్ని మనమూ వెదజల్లాలని కోరి మమ్ములను అమెరికాలో స్థిరపరిచారు. మరొక వాగ్దానము

"నీ సంతతి మీద నా ఆత్మను కుమ్మరింతును నీకు పుట్టిన వారిని ఆశీర్వదించెదను. నీటి కాలువల యొద్ద నాటబడిన నిరవంజి చెట్లు గడ్డిలో ఎదుగునట్లు వారు ఎదుగుదురు". యెషయా 44:3, 4

"యెహోవా మందిరములో నాటబడినవారై దేవుని ఆవరణములో వర్ధిల్లుదురు" కీర్తనలు 92:12

అమెరికా అనే నీటి ఓర నాటబడిన చెట్టుగా ఫలించిన నా కుటుంబంలో చేదు అనుభవాలు చేరాయి.

"బుక్కావాని తైలంలో చచ్చిన ఈగలు పడుట చేత అది చెడు వాసన కొట్టును, జ్ఞానం ఘనతను తేలగొట్టును" ప్రసంగి 10:1

నాలో బలహీనతలనే ఈగలను తోలుకుంటూ సరి చేసుకొని బ్రతికే ధన్యత ఇచ్చారు. నా పెద్దబాబు డేవిడ్ రవి ఉద్యోగంలో అపశృతి ఎదుర్కొని ప్రమాదంలో 2010 సెప్టెంబరు నాలుగవ తేదిన అకస్మిక మరణము పొందుట. భార్య బిడ్డలను, మా కుటుంబీకులందరిని దు:ఖ సంద్రంలో ముంచి వేయగా ప్రభువు అందరికి జ్ఞానావగాహన ఇచ్చి, తగ్గింపునిచ్చి, దైవధ్యానంలో పూర్తిగా లీనమగుచూ, పరలోక ధ్యానంలో మునిగిపోవు ధన్యతతో యేసుకు మేము దగ్గరయ్యాము. ప్రతి బాష్ప బిందువును దేవుడు తుడిచివేశాడు. వెన్న వంటి సున్నిత హృదయాలు మాకిచ్చి స్థిరపరచి ప్రభువు ప్రేమలో బలపరిచారు. క్రీస్తువైపు చూచి నూతన బలం పొందాము.

**పుస్తక రచన అనుభవం, ప్రార్థనా సెల్ సహవాసానుభవాలు :**

మా బిడ్డల ఉన్నత విద్య సంస్కారవంతులను చేసి మనోవికాసంతో ఉత్తమ డాక్టర్లుగా అమెరికాలో మంచి సేవ చేయు నేర్పరులుగా స్థిరపరచుట ప్రభువు ఉచిత దయగా భావించి స్తుతిస్తున్నాము. గతంలో డైరీలలో వ్రాసిన ఉత్తమ భావాలన్నీ, అనుభవాన్నీ పుస్తక రూపంలో మార్చుకొని ప్రవచనాల ఆధారంగా నాకు 60 వ యేట షష్టి పూర్తి వయసులో ఆరంభించిన పుస్తక రచన ప్రవాహము 13 సుధీర్ఘ సంవత్సరాలలో 43 పుస్తకాలుగా యు.ఇ.సి.ఎఫ్ వెబ్‌సైట్‌లో దాచబడ్డాయి. యునైటెడ్ ఎవాంజిలికల్ క్రిష్టియన్ ఫెలోషిప్ సహవాసంలో న్యూ జెర్సి అమెరికాలో గత దశాబ్ధ పైగా నివసిస్తూ వారి

ప్రేమాభిమానాలు గౌరవాన్ని పొందుతూ ఆనందిస్తున్నాము. నెనొక బాబును ఈ లోకంలో పోగొట్టుకున్ననూ ప్రభువు ప్రేమించి ఇచ్చిన కుమారులు, కుమార్తెలు ఎందరో అత్యధిక ఆప్యాయతానురాగాలు పంచిస్తూ ఆదరిస్తున్నారు.

ఎందరో భక్తుల జీవిత గాధలు తెలుగులోకి అనువదించుట భాగ్యంగా భావిస్తూ అనేక మంది వేల సంఖ్యలో సాక్ష్యాల సేకరణ నా జీవితం లక్ష్యంగా ప్రభువు నాకు ఉన్నతమైన పని ఇచ్చారు. ఆధ్యాత్మిక సత్యాల కదంబమాల మొదలు జయించువారి అద్భుత సాక్ష్యాలు, బంగారు పరిగె 1000 ఆత్మీయ మెళకువల వరకు నా విరామ సమయాన్ని ప్రభువు మహిమార్థం వినియోగించు ధన్యతనిచ్చారు.

మా ప్రార్థన సెల్, పెనుయేలు సహవాసము, జయ ప్రార్థనా గుంపు, యేసయ్య ప్రార్థనా గుంపు జయశీల ప్రార్థనా సహవాసం వీరితో నాకు సన్నిహిత అనుబంధంతో వారి ప్రార్థనలలో ఏకీభవిస్తూ అందరు విశ్వాసులతో సన్నిహిత బంధం పెంచుకుంటూ ఉదయం సాయంత్రం వాక్య పరిచర్య ప్రార్థన సహవాసంతో గడుపుట దేవుని అనాధి సంకల్పంలో భాగమై ఎందరో భక్తుల పరిచర్యలో ప్రార్థనలు వారి దీవెనలతో నా జీవితాన్ని కొనసాగిస్తున్నాను.

ప్రభువు మహా కృపను బట్టి 9 సం॥ క్రితం అమెరికా నుండి ఒక బృందం ఇశ్రాయేలు దేశం, ప్రకటనలో ఏడు సంఘాలను దర్శించు అవకాశ మిచ్చారు. నేను నా భర్త ఆ ప్రాంతాలు దర్శించి తరించాము. రెండు పుస్తకాలను రచించాము. నా భర్త వ్రాసిన లెగస్సి ఆఫ్ గాడ్స్ పీపుల్ గుర్తింపు పొందగా డాక్టరేటు పట్టాను పొందారు. పాస్టరుగా అభిషేకించారు. ప్రభువు దయ వల్ల రోగగ్రస్తుడైన సమయంలో క్రీస్తు పరలోక దర్శనం ఇచ్చి ధైర్య పరచగా పుస్తక రచనతో పాటు నా కుమారుడు డేవిడ్ రవి జ్ఞాపకార్థము రెండు సంఘాలు స్థాపించి దైవ పరిచర్య కొనసాగిస్తూ ప్రభుని ప్రేమించుట మాకు ప్రభువిచ్చిన భాగ్యంగా తలంచి ఘనపర్చుచున్నాము.

**గోల్డెన్ జూబ్లీ వివాహ వేడుక :**

ప్రభువు దీనమైన గతం కలిగిన సామాన్యులమైన, ఎన్నికలేని మా జీవితాలను ఆశీర్వదించి ఎన్నో ఒడుదుడుకులను క్షమించి, శాశ్వతమైన

ప్రేమతో ప్రేమించి 50 సుధీర్ఘ సంవత్సరాలు సజీవంగా ఉంచిన కృపకై నిండు మనస్సుతో కృతజ్ఞత చెల్లించి సాక్ష్యాలు పంచుకున్నాము. నా కుమార్తె బ్యూలా అల్లుడు హేమంత్ న్యూ జెర్సీలో 300 మంది సభ్యులను ఆహ్వానించి ఘనంగా వేడుకలను నిర్వహించగా పెద్దబాబు రవి, సామ్యేల్ కుటుంబములు సహకరించారు. తల్లిదండ్రులను గౌరవించు ధన్యతను వారు పొందారు. గొప్ప విశ్వాసులంతా ఆనందించి అభినందించారు. దేవుని ఉపకారములలో కల్తీలేని మంచితనముంది. పరిమితి లేని సమృద్ధి ఉంది. విసుగు లేని కృప ఉంది. మార్పు లేని ప్రేమ, దాపరికం లేని అనుగ్రహముంది. ఏమి లేనపుడు ఎట్లున్నామో అన్ని ఉన్నప్పుడు కూడా దేవుని బలిష్టమైన చేతి క్రింద మా జీవితాలు బాల్యం నుండి మమ్ములను మా హృదయాలనాదరించిన ప్రతి వ్యక్తికి మా హృదయపూర్వక నమః సుమాంజలినర్పిస్తున్నాము.

దేవునికే సదా స్తుతి, మహిమ, ఘనత కలుగును గాక. ఆమెన్

వైవాహిక జీవితములో
**సునాద [జూబిలీ] వత్సరము** లోనికి
ప్రభువైన యేసు క్రీస్తు దయలో అడిగిడుతున్న
ఆత్మీయ సన్నిహితులైన **శ్రీ సుందరావు విజయగ్రేస్ టి. యస్ గార్లకు** ఇదే
నా శుభాబివందనములు.

గంటా వారి కుటుంబంలో ఆడపడుచుగా పుట్టి, త్సాప్పుడి వారింట కోడలిగా
అడుగిడి సుందరావు గారి జీవితములో విజయ ఘంటాను మ్రోగిస్తూ
దేవుని కృపలో వర్థిల్లుతూ దాంపత్య జీవితములో 49 వత్సరముల
జీవిత మైళ్లు రాయిని అధికమించి 50 వ వత్సరములోనికి సునాదము
చేస్తూ కలములో సిరాగా సుందరరావు గారితో కలిసి క్రీస్తునాధుని
కొలువులో మరుగైయున్న, మట్టిలో మాణిక్యములుగా ఉన్న క్రీస్తునాధుని పరిచర్యలో
వాడబడుతున్నవారి జీవితాలను వెలుగులోనికి తెస్తూ, ఈ లోకానికి పరిచయం చేస్తూ
చాపక్రింద నీరుల క్రీస్తు యేసు ప్రభువుని సేవలో మీ జీవితాలను ఖర్చు చేస్తూ దేవుడు
అనుగ్రహించిన సంతానానికి తల్లిదండ్రులుగా, ఆత్మీయతతో వారిని పెంచి ఆత్మీయ
తల్లిదండ్రులుగా, సర్కారి కొలువులో విధ్యను నేర్పే గురువులుగా, ఒకరి జీవితములో నొకరు
సహాభాగస్తూలుగా ఉంటూ ఎన్నో ఎన్నో బాధ్యతలను నిర్వర్తిస్తూ సాగుచున్న మీ
దాంపత్య జీవితంలో ఇంకా ఇంకా ఎన్నో ఎన్నేన్నో ఆనందదాయకమైన
వైవాహిక జీవితములో మమతానురాగాలుగా, ప్రేమాభిమానములుగా,
తోడునీడగా ఒకరికొకరు అండదండలుగా ఉంటూ ఒక ఆదర్శమైన, మాదిరికరమైన
స్పూర్తిదాయకంగా ముందు ముందు తరాలకు ఉండాలని ప్రభుయేసునాథుని
పరిచర్యలో మీ జీవితం ధన్యకరంగా ఉండాలనీ ఆత్మస్వరూపియైన ఆదియు
అంతమునైయున్న ఆత్మనాథుని హృదయ వేదనను అందిపుచ్చుకొని నశించుచున్న
ఆత్మల సంపాదనల కొరకై ఆరాటపడుతూ, ఆవేదన చెందుతూ ఆక్రోసిస్తున్న
ఆయాదేశాలలో, ప్రాంతాలలో ఉన్న ఆత్మల సంపాదకుల యొక్క జీవితాలను
అక్షరరూపంలో వెలికితీస్తూ, సుందరరావు గారి చేతిలో
కలములాగా, అక్షరమైన సుందరరావు గారి జీవితాన్ని సుందర రూపముగా మార్చుట
కొరకు అచ్చులుగా, పొల్లులుగా, మీరిరువురు ఈ ప్రపంచానికి
క్రైస్తవ వాఙ్మయం ద్వారా అందించుచున్న సేవా అసామానమైన,
అనంతమైనదిగా ఉండాలనీ ఆశీస్తూ, అభినందిస్తూ
"వైవాహిక సునాద (జూబిలి) వత్సరపు"
శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ దేవాది దేవుడు మీకు
ఇంకా ఆయు ఆరోగ్యలను ప్రసాదించాలని ప్రార్థిస్తున్న...
మీ ఆత్మీయురాలు

అటూరి సరస్వతి

# 2. హానికరుడను, హింసకు కారకుడనైన నన్ను క్షమించి రక్షించి క్రీస్తు సిలువ శక్తితో నన్నుసాక్షిగా నిలిపారు.

**హరీష్ రెడ్డి**, హైదరాబాద్



నమ్మి బాప్తీస్మము పొందిన వాడు రక్షింపబడును. నమ్మనివానికి శిక్ష విధించబడును. నా నామమున దయ్యములను వెళ్ల గోట్టుదురు, క్రొత్త భాషలు మాట్లాడుదురు. రోగుల మీద చేతులుంచినపుడు వారు స్వస్థతపొందుదురని వారితో చెప్పెను. మార్కు 15:16

పరిచయము – ప్రభువు దివ్యనామములో మీకు నా శుభములు. సాక్ష్యము చాల విలువైనది, మన జీవితం యితరులకు మార్చేదిగా ఉండాలన్న గొప్ప ఆశయాన్ని క్రీస్తును నమ్మిన నాకు ప్రభువు నేర్పించారు. ఒకప్పుడు క్రైస్తవులను ద్వేషించి, బహుగా హింసించిన గుంపులోనున్న నేను క్రీస్తు తన రక్తము ద్వారా కడిగి ప్రక్షాళన చేసి శ్రమల కొలిమిలో నుండి విడిపించి సమ్మకమైన సేవచేయుటకు సిద్ధపర్చారు గతంలో సౌలు రాజగుట, మోషే నాయకుడుగా అగుట, సౌలు పౌలుగా మారుట, గమనించిన నా జీవితంలో గణనీయమైన స్పందన కల్గించగా నా క్లుప్త జీవితాన్ని వివరించుట కాశిస్తున్నాను. 1 సమూ 9.1-3 ఆధారంగా కీషు బెన్యామీనీయుడు భాగ్యవంతుడు, సౌలు సుందరుడు. గోప్పవ్యాపారి గార్ధభములను వెదకుటకు వెళ్లునపుడు బహుఘనుడగు దైవజనుడు సమూయేలు వద్ద విచారణకై వచ్చాడు. గతంలో ఆ ప్రజలు దేవుని వద్ద విచారణ చేస్తూ ఆయనే రాజుగా నుండగా లోకాశలలో మానవుడు రాజుగా కావాలని కోరిక కల్గుట దేవుడు సౌలుకు క్రొత్త మనస్సు నిచ్చుట గ్రహిస్తాము. మోషే జీవితంలో నీ చేతిలో ఏమున్నది అనగా. నిర్గ 4:2లో కర్ర అనగా నేలపై పడవేయగా పాముగా మారింది. రొమ్మున ఉంచుకొమనగా కుష్టుకల్గింది తీసివేయగా బాగయైనది.

హృదయములోని బలహీనతలను దేవుడు సరిచేసి వాడుకున్నాడు హృదయము ఘోరమైన వ్యాధిగలది

మార్కు 7:21లో హృదయంలో 13 పాపాల వివరణ ఉంది దురాలోచనలు, జారత్వము, దొంగతనము, నరహత్య, వ్యభిచారము, లోభములు, చెడు తనములు, కృత్రిమములు, కామ వికారము, మత్సరము, దేవదూషణ, అహంభావము అవివేకము, వీటిని వదులుకొని క్రీస్తు అందించు రక్షణ ద్వారా నూతన హృదయం లభించగా నీటి బాప్తీసం, పరిశుద్ధాత్మ అభిషేకముతో దేవుని బిడ్డలం కాగలము. క్రొత్త నిబంధనలో సౌలు పౌలుగా మారుటకు స్తెఫను మరణము కీలక పాత్రగా నిలిచింది. నా రక్షణకు స్తెఫను వంటి పాస్టరు గారి పాట వారి నిబ్బరము శ్రమలో ఆనందించిన రీతి నా జీవితానికి మలుపు నిచ్చింది. నా జీవితం, నా ఉనికి యితరుల రక్షణకు ఆధారము కావాలన్నదే నా తపనయైయున్నది.

నా జీవిత వివరాలు :

మా పూర్వీకుల ప్రాంతము కడప పులి వెందుల. తాతగారు తాతారెడ్డిగారు నాన్నగారి పేరు నర్సారెడ్డిగారు. బాంబులు వాడుట కడపవారికి అలవాటుగా నుండేది. మా తల్లికి ఎనిమిది మంది అక్కలుండేవారు, నాన్నగారికి 5 మంది అన్నదమ్ములు, ముగ్గురు చెల్లెళ్లుండేవారు. బలగమున్న కుటుంబంలో విగ్రహారాధనలోనే బాల్యం గడిపాను. నా తల్లి అక్క అయిన పెద్దమ్మ నన్ను దత్తత తీసికొనగా కలకత్తాలో బెంగాలు ప్రాంతంలో పెరిగాను. ఖరగ్‌పూర్ ప్రాంతంలో తాతగారు పెదనాన్న వేదాలు నేర్పించేవారు. స్థానిక ప్రజలకు అమ్మగారి నాన్న బాంబులు కట్టులు నేర్పించేవారు. యింట్లో నిండుగా విగ్రహాలుండేవి.మా ఆరాధ్య దైవము కాళీదేవత గనుక ఆ దేవత రక్త బలి కోరేది అనే నమ్మిక

ఉండేది వెంకటేశ్వరుడిని కూడా నమ్మాము. రామాయణం, ఎన్నో వేదాలు చదివితే ఏమి లాభము ఏదో నేర్చుకోవాలి కద అని పూర్వీకులు హెచ్చరించేవారు రామాయణం విధేయత నేర్పిందనేవారు లక్ష్మణుడు అన్న పాద రక్షలు మోసేవాడు దేవునికి అప కీర్తి తేరాదని చెప్పేవారు నా బాల్యంలో ఏడవ తరగతిలోని క్రైస్తవులను ద్వేషిస్తూ రేడికల్ అన్నట్లు జీవిస్తూ 10వ

తరగతి నాటికి పాఠ్య పుస్తకాలతో పాటు గన్ సంచిలో ఉండేది. క్రైస్తవులను బట్టలు తీయించి బాధించేవాడిని నాతోటి వారితో కలిసి మూడు చర్చితలుపులు మూయించి వేసాను. ఏనాడూ క్రైస్తవుల మత గ్రంథం జోలికి పోలేదు.

2. క్రీస్తును గూర్చిన తలంపుల ఆరంభము

నేను క్రైస్తవులను హింసించే రోజుల్లో ఒక పాస్టరు గారిని కర్రకు కట్టి చంపాలనే ప్రయత్నంలో క్రింద మంటను పెట్టి ఆనందించే సమయంలో ఆయన భార్య బిడ్డలు దీనస్థితిలో ఏడ్చుట బిడ్డల గోడు గమనించలేదు. అది బరంపూరు ప్రాంతము మొత్తము 22 మంది హింసించే రాక్షసానందము. పాస్టరు గార్ని ముందుగా బరబరా యీడ్చుకు వచ్చి బాధిస్తున్న సమయంలో ఆయన బెరుకు బెదురు, భయంలేని స్థితిలో ధైర్యంగా క్రీస్తూను గూర్చి పాట పాడాడు. ఆ పాట పాడుచు తన కళ్లల్లో కాంతి నిబ్బరాన్ని చూచి అవాక్కయ్యాను. నేటికి ఆ పాట నా చేతిలోనే ఉంచుకుంటాను. ఆ పాట అర్థము హిందీ నుండి తెలుగులోనికి మార్చుకున్నాను. నా బాల్యం నుండి బెంగాల్‌లో నుండుట వల్ల తెలుగు నాకు రాదు. చాల కాలం తర్వాత కడప బంధువు వల్ల ఇల్లు చేరగా ఉత్తరము చదవలేని స్థితిలో నన్ను గద్దించారు, తెలుగు నేర్చుకోలేని సిగ్గులేని స్థితి ఏమిరా? అన్నారు. ఆ తర్వాత తెలుగు నేర్చుకోగల్గి నేడు నా రక్షకుని గూర్చి తెలుగులో ప్రసంగించుట తెలుగు బైబీలు చదువుట వాడుటకు ప్రభువు కృప చూపారు.

ఆ రోజు ఆ పాస్టరు పాటలోని అర్థం నా జీవితాన్ని పూర్తిగా తల్ల క్రిందలు చేసింది. ఒక క్రైస్తవునికి ఆ ధీమా ఎలా కల్గింది? మరణాన్ని సంతోషంగా ఆహ్వానిస్తున్నా డేంటి? 1996 సంవత్సరములో సంఘటన నా హృదయాన్ని కదిలించిన మాట లేమనగా, త్రోవలో ముళ్లున్నా ఆగకు, సాగిపో మరణము సమిపించినా అధైర్యపడకు కేవలము సిలువ వైపు చూడు. ఆ మాటల అర్థముకై వెదికాను. ఆహింసా కాండను. ఆపివేసాను. ఆలోచనలో పడ్డాను ఆ రోజుల్లో బ్రదరన్ మిషన్ పాస్టరు గారు మరి కొందరు క్రీస్తును గూర్చి తెల్పారు. గిద్దలూరు పాస్టరుగారు 1996వ సంవత్సరంలో పరిశుద్ధ గ్రంథమిచ్చారు. నన్ను ఆత్మీయ లోతుల్లోనికి నడిపించారు నన్ను మెదటిగా ప్రభావితం చేసిన దైవవాక్యము కీర్తనలు 115 తర్వాత కీర్తనలు 135, మరియు

పది ఆజ్ఞల వివరాలు దాని అంతరార్థం ద్వారా గ్రహించాను గతంలో శవాలపై స్మశానంలో పూజలు చేసిన మూర్ఖుడిని దక్షిణ ఉత్తర దేశాలన్నీ పుణ్యక్షేత్రాలు దర్శించిననూ నిజమైన శాంతి అభించలేదు. క్రీస్తును గూర్చి తెలిసి కోనుటకు అంచెలంచెలుగా సోపాన రీతిగా గ్రహించు అవకాశము కల్గింది క్రీస్తు సిలువ వివరాలు స్తెఫను, సౌలు పౌలుగా మారిన సంఘటనలు ధ్యానించాను పాత నిబంధనలో సౌలు పేరు, బెన్యామీను గోత్రము ఒకటీ గల వారి జీవితాలను గమనించాను. ముఖ్యంగా సౌలు పౌలుగా మారిన వ్యక్తి వివరాలన్నీ అపొస్తలుల కార్యాలు 9వ అధ్యాయంలో లిఖితమయ్యాయి క్రైస్తవులను హింసించుటకు అనుమతి పోందిన సౌలు 5 అడుగుల 7 అంగుళాల ఎత్తుకల్గి 97 కేజీల బరువుతో జ్ఞానవంతుడై 5 ఖండాలు ధర్మశాస్త్రాలన్నీ నేర్చుకోన్నాడు గమలియేలు గురువుగా నుండేవాడు. దేవుని ఉనికి తెలిసిన వాడు. ఆ రోజుల్లో హింస ఎక్కువై. అందరి మరణమును సమ్మతిస్తున్న సౌలు స్తెఫనును హింసించిన ఘట్టం నేను మరువలేను. స్తెఫను చూపు పైనున్న క్రీస్తుపై ఉంది. స్తెఫను సమిపంలో కేవలము పురుషుల సంఖ్య 15వేల రెండు వందల పదమూడు మందని చరిత్ర తెలుపుచుండగా అన్ని రాళ్లు అతని శరీరాన్ని గాయపర్చాయి. ముఖంలో బెదిరిన ఘట్టాలు లేవు. చెరగని మంద హాసాన్ని సౌలు చూచాడు. నిరీక్షణ కల్గిన వాడిగా నిలిచాడు.

చారిత్రాత్మక సత్యాలను గమనిస్తే స్తెఫనులో అంతటి ధీమా ఎలా కల్గింది? సిలువలో సహనం చూపి శ్రమల కోర్చిన క్రీస్తు బాధ కద ఆక్రీస్తు గూర్చి క్రీస్తు ఖురానులో మహమద్ మరియను గూర్చి క్రీస్తు తల్లిగా 25 సార్లు వ్రాయబడింది. క్రీస్తు 5 సంవత్సరాల బాలుడిగా నుండగా మట్టిలో చిన్న పక్షిని చేసి ఊపిరి ఊదగానె జీవంతో ఎగిరిందన్న అద్భుతగాధ యుందన్నారు. మనము మట్టి వారమే మట్టివారికి తన రూపమిచ్చి ఊపిరి పోసారు. క్రీస్తు మోసిన సిలువ బరువు 150 కేజీలు ఆయన సిలువ వేయబడిన సమయంలో ఆయన వయస్సు 33 1/2 సం॥ ఎత్తు 5 అడుగులు 11 అంగుళాలు. బరువు 85 కేజీలు. ఆయనపై ప్రయోగింపబడిన గాయాల సంఖ్య 5,405 కాగా, లోతైన గాయాల సంఖ్య 150, 17 గంటలు మంచి నీరు కూడా త్రాగలేదు 350 మంది సైనికులు 50 మంది గుర్రపు రౌతులు వచ్చి సిలువ

ఎత్తించారు బండల గుండా ఈడ్చారు. ఆ రాత్రి ఆ స్థితిలోనె ఉండి బాధించారు ఆ క్రీస్తు మానవాళి రక్షణకై సిలువ బాధ ద్వారా శ్రమించాడు. సౌలు పౌలుగా మారుటకు స్తెఫను మరణము అతని నిరీక్షణకు కారణమయింది.

అయితే నీ జీవితం నా జీవితము ఎంత మంది రక్షణకు ఆధారమవుతుందని సాక్ష్యమివ్వగలమో ఆలోచిస్తున్నామా? నేను క్రీస్తును అంగీకరించిననూ అతిసన్నిహితంగా గ్రహింపులో లేని రోజుల్లో మరణపడక చేరాను. విద్య రంగంలో గణనీయంగా ప్రగతి సాధించి ఇంజనీరుగా మెకానికల్ ఇంజనీరుగా ప్రావీణ్యత పొంది ఉద్యోగి నయ్యాను. కాని నా అనారోగ్యము వల్ల మరణం చేరిన సంధర్భంలో డాక్టరు శవమయ్యానని డిక్లేరు చేయగా గోప్ప వెలుగును చూచాను క్రీస్తు నేనే వెలుగునన్నారు. సృష్టిలో వెలుగు కమ్మని పలుకగా కల్గింది ఆయన రూపం ఆనాడు చూడలేదు గాని నేడు నేను చూచే ప్రతి వ్యక్తిలో క్రీస్తు తన రూపంలో చేసినందున ఆయననే చూడగల్గు ఆత్మీయ నేత్రాలనిచ్చారు. మా నాన్న క్రీస్తును నమ్మానని పిండము పెట్టి నా పేరు ఉచ్చరించే వారుకాదు. అందరూ వెలివేసారు నానమ్మ మరణిస్తుందని చెప్పి నాకు వివాహం నా 16వ యేటనే చేసేసారు. నాకిద్దరు కుమారులు కల్గారు. చిన్న వయస్సులో బిడ్డలు కల్గి పెద్ద బాబు ఇంజనీరుగా నేడు ఉద్యోగిగా నుండి ఒక డాక్టరును వివాహమాడాడు. బాబు చదువు కుంటున్నాడు. నేను చూచిన వెలుగు తర్వాత నీటి బాప్తీస్మం ద్వారా క్రైస్తవుడనయ్యాను 2002 వ సంవత్సరం వరకు శ్రమల కొలిమిలో ప్రభువు నన్ను పరీక్షించారు.

4. శ్రమానుభవాలు, సేవ పిలుపు :

నా పెద్ద బాబుకు ఏక్సిడెంటు వల్ల మరణాపాయస్థితిని ఎదుర్కోనవలసి వచ్చింది. నిరాశతో చిన్నబాబు 10 తరగతిలో అపజయం వచ్చిందని ఆత్మహత్యా ప్రయత్నం చేసాడు రెండు సందర్భాల్లో దేవుడే రక్షించాడు ఇక నాకు కూడా ఆత్మీయలోతుల్లో లేనందున ఆగస్టు 15, 2002 వ సంవత్సరము నాటికి నా ఉద్యోగము కొన్ని శోధనల వల్ల పోయింది ఆర్థిక లేమి ఆవరించింది. తినుటకు ఆహారము లేదు. ఆదరించేవారు కరువయ్యారు.మేమెదుర్కున్న శ్రమలు కష్టాలు గమనించినవారంతా నేను గతంలో క్రైస్తవులను హింసించిన పాపము వెంటాడిందన్నారు. ఎన్ని కృపావరాలు పోందిననూ, పాపక్రియల

ఫలముంటుంది. దావీదు చేసిన పాపం వల్ల బిడ్డను పోగొట్టుకోలేదా? ఆయన చిత్తము గ్రహించలేని అసహాయత నిరాశలో అందరమూ బేగాన్ మందు త్రాగి చనిపోవాలని నిర్ణయించుకున్నాము. దీనస్థితిలో నేనేమి చేసాను ప్రభువా అని అడిగాను. నా బిడ్డలు ఆ మందు తీసి వేసారు మరణము తప్పింది గాని, నేనైనా ఒంటరిగా ఆత్మహత్యా ప్రయత్నం చేయాలని త్రాడు మెడకు వేసికోదలచాను. నాలుక బయటకు వచ్చి భయంకర రూపమగునని ఊహించాను. అది కూడా ఆశ్చర్యంగా తప్పిపోయింది. నన్ను సాక్షిగా మార్చిన దేవుడే నా మరణాన్ని మూడుసార్లు తప్పించారు. మూడవసారి రైలు క్రింద పడి మరణించదలచాను. రైలును సమిపించాను రైలు క్రింద పడి శరీరంముక్కలయితే నా భార్య బిడ్డలు చూచి సహించగలరా అని ఆలోచన కల్గింది. ఆక్షణంలో ప్రభువే నా తలను తప్పించారు. కొన్ని సార్లు ఒంటరిగా అడవి ప్రాంతాలకు వెళ్లి రాత్రంగా తిరిగి వచ్చిన సందర్భంలో ఆ ఒంటరి తనంలో యేసు నన్ను యాకోబూ అని పిలిచారు, ఆ తర్వాత ఇశ్రాయేలు అని కూడా సంభోధించారు.

అది 15వ తేది ఆగస్టు 2002వ సంవత్సరం నాకు రోజుల్లో బైబీలు పేర్లు గాని వాక్యం గాని తెలియదు. ఆ తర్వాత యెషయ 41 వ అధ్యాయము 43 అధ్యాయంలో వాగ్ధానాల ద్వారా నా విశ్వాసాన్ని స్థిర పరిచారు. ఎంతో నిబ్బరంతో యిల్లు చేరాను. నా భార్య చాల ఏడ్చింది. నన్ను నా పిల్లలను వదిలి చనిపోదలిచారా? నిన్ను నమ్మి చేయి పట్టుకంటే అన్యాయం చేస్తారా అని అన్నది. అనాధలుగా మారే వారమే కద అంది. ఆ రోజు నేను నా గదికి వెళ్లి 7 రోజులు ఉపవాసముండి ప్రార్థిస్తూ బైబిలు పఠిస్తూ గడిపాను ఆ రోజుల్లో ఆదికాండము మొదలు ప్రకటన వరకు ముగించగల్గాను. సరిగ్గా 3 రోజులు గడిచిన వెంటనె నేను కోల్పోయిన ఉద్యోగము గవర్నమెంటు వారు నాకందించిన వార్త పొందాను. ఏడవ రోజు వెలుగు మరోకసారి కన్పించింది. మెల్లనిస్వరం విన్పించింది. బాబూ, నీకేమి కావాలి? ప్రభువా నీవేకావాలి అని జవాబిచ్చాను. నా ప్రభుని ఎంతో శ్రద్ధగా కనుగోన్నాను గనుక ప్రేమించసాగాను. ఆయన నా జీవితానికి చాలు అని కోరుకున్నాను. ఆ తర్వాత 2008 వ సంవత్సరములో తిరిగి చాల గొప్ప ఉద్యోగములో చేరాను. దావీదు సమస్తము

తిరిగి సంపాదించుకున్నాడనట్లు నాకు అన్నీ తిరిగి యిచ్చిన దేవుని స్తుతించి ఘనపర్చాను. ఉద్యోగం వదిలి సేవచేయగలనా అని అడిగాడు. ఆలోచించాను. ముందుగా మంచి ఉద్యోగములో చేరిన తర్వాత సేవకు నిర్ణయించుకోని నేడు హైదరాబాదు ప్రాంతంలో సంపూర్ణ సేవకై సమర్పించు కున్నాను. బాప్తీస్మ అనుభవం తర్వాత ఖాళీ చేసికొన్న హృదయంలో ఏడుదయ్యాలు తర్వాత 23 దయ్యాలు తొందరపేట్టాయి గాని ప్రార్థన ద్వారా జయించగల్గాను. 2008 అక్టోబర్ 7వ తేదీ నేను చిన్న వయస్సులో తాత నయ్యాను గతంలో బాధ పెట్టిన ప్రజల మధ్య సేవ చేస్తు దేవుని ప్రకటిస్తున్న స్థితిని బట్టి దేవుని స్తుతిస్తూ ఘనపర్చుచు అనేకులకు క్రీస్తును నమ్మిన విశ్వాసులుగా రాడికల్స్, పూజారులు రక్షణ పోందు ఫలితాలు ప్రభువిస్తున్నారు. మన జీవితాలు దీప స్తంభాలుగా కాంతిలో వెలిగాలి.

ప్రభువును సేవించే హైదరాబాద్ ఎ.ఎవ్.డి.కె ప్రసాద్‌గారు. నంద్యాల సేవకులు పాల్ వీరాంజనేయులుగారి ప్రోత్సాహంతో యుట్యూబ్‌లో సాక్ష్యమునందిస్తూ కల్వరిటివిలో, అమెరికాలో మాటివిలో, సియోను ప్రార్థనా టీములో సాక్ష్యం పంచుకోనే ధన్యతచ్చారు.

నేను మరణించినా ప్రేమించే విశ్వాసులుంటారనే నిరీక్షణ ధైర్యాన్నిస్తుంది. బాధంచిన నాన్నకు పక్షవాతంరాగా నన్ను చేరారు. 9 నెలలు నడిచారు అద్భుతంగా ప్రభువు ప్రేమిస్తున్నారు. ఆమెన్.


# 3. కర్ణాటకలో మారుమూల గ్రామంలో జన్మించిన నన్ను క్రీస్తు వెదకి రక్షించి హోసన్న మినిస్ట్రిలో సేవ చేయు ధన్యతనిచ్చారు

**అబ్రహాము గారు, గోరంట్ల / గుంటూరు**

**హోసన్న సేవల అధినేత**

"నీవు నా ఇంటికి అధికారివై యుండవలెను" ఆది 41:40

యేసన్న గారి తదనంతరం గుంటూరు జిల్లా గోరింట్లలో ఉన్న హోసన్న మినిస్ట్రీస్‌కు అధినేతగా ఉన్నారు.



పరిచయం : ప్రభువు గొప్ప మహాత్యము గలవాడు, అధిక స్తోత్రమునకు అర్హుడు నా జీవితాంతము ఆయనకు కృతజ్ఞతతో స్తుతిగానాలు చేస్తాను. నేను కర్ణాటక రాష్ట్రంలో విగ్రహారాధన చేసే కుటుంబంలో జన్మించాను. నా తల్లిదండ్రులు సామాన్య జీవితం జీవించేవారు. వారి సంతానం 6 మందిలో ఒకరు పుట్టిన వెంటనే మరొకరు పుట్టగా మొదటివాడు చనిపోవుట ముగ్గురు పుట్టి చనిపోవుట ఆ క్రమంలో జరిగిన రోజులలో నన్ను నా తల్లి గర్భవతిగా నుండగా కడుపులో పిండములో కదలిక లేనందున ఆసుపత్రిలో ఉండగా గతంలో నా తల్లి అనుభవాలను బట్టి ఆమె మరణించిన బిడ్డ మరణించిన బాధ ఎదుర్కొన వలసి వస్తుందని మా నాన్న గారు చాలా దు:ఖ పడ్డారు. డాక్టర్లు పెద్ద ప్రాణానికి ప్రమాదం సంభవించునని తెలుపగా చిన్న బిడ్డల తల్లి మరణిస్తే నా గతి ఏమి అని చాలా దు:ఖపడుట చూచిన ఆ ఆసుపత్రిలో ఉన్న అమ్మ వాళ్ళ నాన్న గారు అనగా మా తాతగారు క్రీస్తు బోధలు విని విశ్వసించి ప్రార్థన చేసుకునేవారంటా. తనకు తెలిసిన విశ్వాసాన్ని ఇతరులకు పంచుకొనే లోపే నా తల్లి వినేది కాని క్రీస్తును వెంబడించలేదు. మా తల్లి అనేక విగ్రహాలను ఆరాధించినందున ఎవరు తనకు తగిన సహాయం ఆదరణ ఇవ్వనందున ఆసుపత్రిలో ఆపత్కాల

సమయంలో దు:ఖంతో ప్రార్థించిదట నా తండ్రి నమ్మిన దేవుడా నన్ను కనికరించి నా బిడ్డను బ్రతికిస్తే, నా బిడ్డను నీ సేవకు సమర్పిస్తానని మ్రొక్కి కనిపెట్టగా అకస్మాత్తుగా అమె గర్భంలో ఉన్న నేను బ్రతికాను హల్లెలూయ.

జగత్తు పునాది వేయబడకముందే ప్రతి వ్యక్తిని ఒక గొప్ప సంకల్పంతో సృష్టించే సృష్టికర్త అభిష్టాన్ని అందరూ గుర్తించలేదు. అది గుర్తించి ఆ దేవునిని ఆశ్రయించు వారికి దాచిన మేలు ఎంతో గొప్పదని నా జీవితమే గొప్ప సాక్ష్యమని చెప్పగలను. పుట్టుట క్రమంలో జరిగిననూ బాల్యంలో చాలా బలహీనంగా ఉండేవాడినట, అనారోగ్యంతో బాధపడేవాడిని నా తల్లి బాల్యం నుండి నన్ను దేవుని కృప వల్ల పొందానని కృతజ్ఞతతో దేవునిని సేవిస్తూ ఉండేది. నన్ను కూడ ప్రోత్సహిస్తూ బాబు నీవు బ్రతికితే దేవుని సేవించాలని మ్రొక్కుకున్నాను గనుక నీవు చర్చికి వెళ్ళాలి. వాక్యం చదవాలి, ప్రార్థన చేయాలి. పెద్దయ్యాక దేవుని సేవకు అంకితమవ్వాలి. నీవు చనిపోయి బ్రతికావు గనుక నీ బాధ్యత మర్చిపోరాదని హెచ్చరించేది. నాకు ఏమి తెలియని స్థితిలో బలవంతంగా చిలకరింపు బాప్తీస్మం ఇప్పించింది. నాకు గుళ్ళు గోపురాలు తిరుగుట, బొట్టు పెట్టుకొని పూజలు చేయుట ఇష్టంగా ఉండేది.

నా ఆరోగ్యం సరిగా లేకపోవుట వల్ల నీరసంగా ఉంటూ నిరుత్సాహంగా కాలం గడిపే రోజులలో ఎవరి మాట విననని నా తల్లి బాధపడేది. సోమరి వాడు ఏ పని చేయడు అని తృణీకరించేవారు. మనసులో వేదనగా ఉండేది. ఉజ్జీవంగా ఉండలేక నిర్జీవ స్థితిలోనే ఉండేవాడిని నేను ఇంటరు చదివే రోజులలో నా జీవితానికి మలుపు ఏర్పడింది. మరణించాలనే కోరిక కలిగింది గాని నన్ను సృష్టించిన దేవుడు నేను ఆయనను వెదకకపోయినా ఆయనే నన్ను వెదికారు.

క్రీస్తు దర్శనం కలుగుట :

ఒక సారి ఒక క్రైస్తవుని బోధ వల్ల క్రీస్తు పట్ల నమ్మకము నిరీక్షణ కలిగింది. ఆ రోజు నుండి నా స్థితి పరిస్థితి తారు మారైంది. ఒక రాత్రి ప్రార్థించి పండుకున్న తరువాత యేసన్నగారు దర్శనంలో కనిపించారు. ఒక రోజు యేసన్న గారు మా ప్రాంతం వచ్చి వాక్యం చెప్పారు. నా భవిష్యత్తు గురించి ఆలోచించగా దర్శనంలో యేసన్న గారు కనిపించారు. ఆయన నన్ను

వెంబడించమని చెప్పారు. దర్శనంలో ఆయనను వెంబడించుట అనగా సేవ చేయుటకు పిలిచారా? సేవ చేయుట ఒక బ్రతుకేనా? ఎన్నటికీ సేవ చేయరాదని తలంచాను కాని ఆయనతో సేవ చేస్తున్నట్లుగా దేవుడు దర్శనంలో చూపించారు. నాలో కలవరం అధికమగుట వల్ల యేసన్న గారిని కలిసి మాట్లాడ దలిచాను. ఆయన మూడు రోజుల పరిచర్య కొరకు వచ్చారు. మరుసటి రోజు తిరిగి గుంటూరు వెళ్ళిపోతారు గనుక ఆ రాత్రి ఆయనను కలిశాను. ఏంబాబు! ఎందుకొచ్చావు? ఏం చెప్పదలిచావు అని అడిగారు. అయ్యా! రాత్రి మీరు దర్శనంలో కనిపించారు, నేను మీరు పిలువగానే వెంబడించినట్లు చూచానండి అని చెప్పాను. అది జూన్ నెల 15వ తేదిన సంభవించింది. నేను ఇంటరు చదువుతున్నాను నేను సేవ చేయాలని ఆశ కలిగి యున్నాను అని చెప్పాను. బాబు నీకు 18 సం॥ వయసు రావాలి. సేవ సులువు కాదు, వెంటనే నన్ను వెంబడించవద్దు గాని స్థానిక పాస్టరు గారి వద్ద ఒక సం॥ ఆత్మీయ విషయాలు తెలిసికొని ప్రార్థన, ఆరాధన చేయు వేళలో తర్ఫీదు పొందినచో నేను నిన్ను నా దగ్గరకు ఆహ్వానించి నా సేవలో సహకరించునట్లు ఏర్పాట్లు చేస్తాను అన్నారు. నేను ఆ మాటలతో సమ్మతించలేకపోయాను. నేను సేవలో దేవునిచే వాడబడాలంటే యేసన్న గారు నన్ను వెంటనే పిలవాలి. దేవుడే మార్గము సరాళం చేస్తే యేసన్న గారు నన్ను వెంటనే పిలుస్తారు. నేను వెంటనే లీనం కావాలన్న కాంక్ష అధికంగా ఉండేది.

ఉదయాన్నే మరలా యేసన్న గారి గదికి చేరాను సంవత్సరమంతా గడుపుట కన్నా మీతో వస్తానని తెలిపాను. సరే రేపు నీవు ఒంటరిగా గుంటూరులో గోరింట్లాకు రా అన్నాడు. సరిగ్గా నేను కోరుకున్నట్లే జరిగింది. గనుక మా స్వకీయులందరికీ స్నేహితులకు చెప్పగా వారు కాస్త నిరుత్సాహ పరిచారు. నా సంకల్పం ధృఢమైనది గనుక ఆ తరువాత రోజు ఒంటరిగా ప్రయాణమై బస్సు ఎక్కి వెళ్ళాను. నీవు నన్ను వెంబడిస్తావు నేను నీకు అప్పగించిన పని జాగ్రత్తగా చేస్తే నేను ఈ మందిరము పై అధికారమిస్తాను. నా సన్నిధిని నిలిచే భాగ్యమిస్తాను. నీ ద్వారా నేను మహిమను పొందుతాను అనే వాగ్ధానం గుంటూరులో నాకివ్వబడిన గదిలో ఉండగా సినిమా రీలులాగా వాక్యాలు చూచాను. నిజానికి మా ఊరు నుండి బస్సు ఎక్కిన తరువాత చాలా దిగులు బెంగ ఆవరించింది. వెనక్కి వెళ్ళిపోవాలా అనిపించింది. అబ్రహాము

వలె ఎప్పుడు తెలియని ప్రాంతానికి దేవుని పిలుపు అందుకొని వెళ్ళుట కాస్త ఆందోళన కలిగించింది. నాకు దినచర్య వ్రాసే అలవాటు ఉంది. కావునా దేవుడు తెలియచేసిన మాటలు శ్రద్ధగా వ్రాసుకున్నాను. నేను గుంటూరు చేరిన తరువాత యేసన్న గారి సోదరి మేరిని కలువగా నాకు నీ విషయం ఏమి చెప్ప లేదు. ఆయన రెండు రోజుల తరువాత వస్తారు నీకు ఒక గది చూపిస్తాను అక్కడ నీవు బస చేయాలి అని సూచించింది. నేను ఆ గదిలో చేరి ప్రార్థించి కనిపెట్టాను. దైవ సేవకులకు పరిచర్య చేస్తే జన్మ తరిస్తుంది. వారి పాద ధూళి తగిలితే చాలు వారి చేతులపై నీరు పోస్తే ధన్యత అని పూర్తిగా నమ్మి యేసన్న గారిని చేరాను.

ఆ తరువాత రెండు రోజులకు యేసన్న గారు వచ్చారు. ఆయనతో మాట్లాడాను. కన్నడ అరవ భాషలు ఆయనకు తెలుసు నాకు తెలుగు సరిగా రాదు, భాష తెలియని ప్రాంతము తెలియని వ్యక్తుల వద్ద జీవించాలంటే కాస్త భయం కలిగింది. బాబు సేవ చేయుటకు వచ్చావు శ్రద్ధగా చేయాలి, తెల్లని వన్ని పాలు కాదు, తెల్లని వస్త్రములు ధరించినవారు నిజానికి భక్తులు కాలేదు అన్నారు. నేను గుంటూరులోని శారదా కాలనీలో మెట్ట మీద ఒంటరిగా ఉండుటకు సిద్ధపడ్డాను. ప్రతి రోజు పోరాటమే నేను ఒంటరిగా మోకరించి ప్రార్థించుకునే వేళలో సినిమా టైటిల్స్ లాగా వాక్యాలు మదిలో వచ్చేవి. డైరీలు వ్రాసుకున్నాను. నన్ను అధికారిగా నియమిస్తానన్న మాట నాకర్థం కాలేదు. ఏదో రీతిగా శ్రమించి యేసన్నగారి ఆదరణ పొందాలి. శక్తికి మించి పని చేయాలని దృఢంగా నిశ్చయించుకున్నాను. యేసన్న గారి దగ్గర గడుపుట చాలా భయం కలిగించేది గనుక జాగ్రత్తగా జీవించాలని నిర్ణయించుకున్నాను. ఆయనకు కోపం చిరాకు కలిగించే పని చేయరాదు. ఆయన కోపం నేను తట్టు కోవాలి కదా అని తలంచేవాడిని. నన్ను చాలా ప్రేమగా చూచేవారు, ఆయా ప్రాంతాలకు సేవకు పంపేవారు. నాకు భాష తెలియనందున నెమ్మదిగా నేర్చుకొని సమర్థవంతంగా సేవ కొనసాగిస్తున్నాను. దేవుని సేవ చేయుటలో తృప్తి ఆనందం పొందాను. వేర్వేరు రాష్ట్రాలలో ఆయన పేరున నిర్వహించ బడే సంస్థలలో సేవ చేస్తూ 15 సం॥కు పైగా అవిరామ కృషి చేస్తూ అకుంఠిత దీక్షతో భక్తి గల పరిచర్య చేయుటకు నేను నమ్మిన దేవుడు నన్ను సేవకు పిలిచిన దేవుని మహిమపర్చాలని అహర్నిశలు కృషి చేస్తూ దైవ సేవలో పూర్తిగా

లీనమయ్యాను. నేను దేవుని సేవలో 15స॥ పరిచర్య కార్యక్రమాలు క్రమంగా జరుగుచూ ఉండేవి. ఒక రోజు ప్రార్ధనలో ఉండగా నాకు గతంలో గోడ మీద చూపించిన మాట చూపించారు. దేవుని వాగ్ధానం నిత్యము నిలిచేదని నమ్మదగిన దేవుడు మాట తప్పని వాడని అబద్ధమాడజాలని దేవుడు మరువనివాడు శాశ్వత ప్రేమతో ప్రేమించే దేవుడు.

“నా మార్గములలో నడచుచూ నేను నీకప్పగించిన దానిని భద్రముగా గైకొనిన యెడల నీవు నా మందిరము మీద అధికారివై నా ఆవరణములను కాపాడువాడవాడవగుదు మరియు ఇక్క నిలువబడు వారికి కలిగినట్లు నా సన్నిధి నిలుచు భాగ్యం నీకిత్తును నీ ద్వారా నేను మహిమ పొందెదదను” జెకర్యా 3:7 నాకు ఆశ్చర్యంతో పాటు పరమానందం కలిగింది. ఎంత గొప్ప అనుభవం నాలాటి సామాన్యునికిచ్చారని దేవుని స్తుతించాను.

ఇంటరు పూర్తయిన తరువాత 18వ యేట నాకిచ్చిన వాగ్దానము 15 సం॥ తరువాత మరలా స్థిరపరిచారు. ఈ ఆశీర్వాదాలు ఎవరో ఇస్తే తీసుకొనేవి కాదు. అది ఎవరో పంచితే అందుకొనేది కాదు. తొలకరి వాన దీవెనలతో కప్పిన రీతిగా నాకు దీవెనలచ్చినారు. నాలో క్రీస్తు ప్రేమను భక్తి గల జీవితాన్ని దేవుడు సమర్ధవంతంగా వాడుకొను రీతిని బట్టి నన్ను హీనపరచి నిందించిన స్వకీయులు, బంధువులు, గ్రామస్తులంతా చేయెత్తి నమస్కరిస్తూ గౌరవ మర్యాదలందించుట చాలా ఆశ్చర్యం, ఆనందం కలిగించింది. వారంతా నా ముందు తల వంచి మా కోసం దేవుని ప్రార్థించు అని ప్రాధేయపడేవారు. నా ముందే శిరస్సు వంచి తగ్గించుకునే పరిస్థితి దేవుడే కలిగించారు. యేసన్న గారితో సేవ కాలుతున్న రాళ్ళ మధ్య ఉన్నట్లే అని తలంచిన నేను వాగ్ధానం ప్రకారం యేసన్న గారి మన్నన, ప్రేమ పొందాను. ఆయన అనారోగ్యంగా ఉన్న సమయంలో నన్ను చేరదీసి హోసన్న సేవా భారాన్ని వహించాలని నాకప్పగించి ప్రార్థించారు. జెకర్యాలో వాగ్ధానం నెరవేరింది. నేడు బాధ్యత గల పరిచర్య కొనసాగించుచు ధన్యతనిచ్చారు. నా కొరకు ప్రార్థించడి.

దేవుని కృప మీకందరికీ తోడుగా ఉండును గాక. ఆమెన్

# 4. క్రీస్తు ప్రభువు నన్ను స్వస్థపరచి, శారీరక, ఆత్మీయ స్వస్థతనిచ్చి సజీవురాలిగా సంరక్షిస్తున్నారు.

**నాగిని, హైదరాబాదు**

"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే". నిర్గమ 15:26



పరిచయము - ప్రభువు నందు మీ అందరికి వందనములు. నా పేరు నాగిని దేవుడు నాకు ఇచ్చిన పేరు బెత్సెదా బేతేల్ నాకు దేవుడు మంచి విద్యనిచ్చి సంతోషమిచ్చారు. ఉన్నత విద్య యం.ఫిల్ సైకాలజీ చదివి ఒక కాలేజికి ప్రిన్సిపాల్గా ఉన్నత స్థితిలో నుండేదానిని. హైందవ కుటుంబంలో జన్మించాను. నాకు 40 సంవత్సరాల వయసు వచ్చు వరకు క్రీస్తు అంటే ఎవరో తెలియని స్థితిలో ఉన్నాను. బాగా చదువుకున్నాననే అహంకారము నాలో ఉండేది. ఎవరిని లక్ష్యపెట్టెదానిని కాదు. క్రైస్తవులంటే నాకు అయిష్టంగా ఉండేది. కోపంగా కూడా ఉండేది. క్రైస్తవులు మత ప్రచారం చేస్తారని తక్కువ భావంతో గడిపాను. గర్భములో పిండముగా ఉండగానే ప్రతి వ్యక్తిని ఏ పనికి రాగలమో ఏరీతిగా ఆయనను మహిమ పర్చాలో నిర్ణయించేదిసృష్టికర్త అయినా దేవుడే కదా. నన్ను క్రీస్తు తన పరిచర్య కొరకు నిర్ణయించారని నాకు తెలియలేదు. నాకు క్యాన్సరు వ్యాధి వచ్చినందున నా పరిస్థితి చాలా దీన స్థితికి చేరింది. నేను మరణిస్తానా? నాకు ఈ వ్యాధి నుండి విడుదల లభిస్తుందా? నన్నెవరైనా రక్షించగలరా? అని చాలా దు:ఖించాను. నాకు ఆపరేషన్ జరిగింది. నాకు తెలిసిన క్రైస్తవులు స్టూడెంట్స్ క్రీస్తును గురించి వివరించడానికి ప్రయత్నించే వారు. నేను ఇంట్లో లేనని పంపివేయడం జరిగింది. నా జీవితంలో మొదటిగా క్రీస్తును గురించి విను

ధన్యత నాకు ఆపరేషన్ జరిగి ఆసుపత్రిలో ఉండగా పడకలో ఎదురుగా ఉన్న టీవిలో క్రీస్తు సందేశం ప్రసారం అవుచుండగా వినగలిగాను. ఆ వాక్యం నన్ను తాకింది. క్రీస్తు హృదయంలో సత్యాన్ని నిలుపుకొనుటకు అదే ఆరంభము. ఈ లోకంలో ఉన్న వాని కంటే మీలో ఉన్న దేవుడు గొప్పవాడనియు దేవుడు గొప్ప శక్తి గలవాడని మంచి దేవుడని తెల్పారు. ఆ తరువాత నన్ను దర్శించుటకు వచ్చిన క్రైస్థవ విధ్యార్థిని ప్రశ్నించాను అదే సందేశం తెలిపి స్వస్థతనిచ్చే సమర్థుడని చెప్పి చాలా ధైర్యం చెప్పాడు. ఆత్మను సంరక్షించగలడని కూడా తెలిపాడు. ఆ రాత్రి క్రీస్తును తలంచుకున్నాను. నాకు డాక్టర్లు క్యాన్సరు నివారణకై కిమోథెరపీ చేయాలని తెలిపారు. ఆ రాత్రి ప్రభువు దర్శనంలో నన్ను ధైర్యపరచి స్వస్థతనిస్తాను. నాలుగు కిమోలకే వ్యాధి నయమగునని అభయమిచ్చారు. ఆ సమయంలో పూర్తిగా క్రీస్తు మాటలను నమ్మి డాక్టరు గారితో చెప్పాను. నాకు స్వస్థత లభిస్తుంది గనుక నాకు డిశ్చార్జి చేయండి అని అడిగాను. ఆ రాత్రి దేవుడు చెప్పాడని తెలిపాను. డాక్టర్లు నా మాటకు సమ్మతించలేదు. మేము చెప్పినన్ని కిమోలు ఎక్కించాలి లేదా మరణిస్తావని బెదిరించారు.

నా విశ్వాస జీవితం 2 సంవత్సరాలు కొనసాగింది. దేవునితో సన్నిహిత సంబంధాన్ని కోరుకున్నాను. ఎక్కువగా ప్రార్థనలో బైబిలు వాక్య ధ్యానంలో సమయం గడిపేదానిని. దేవునితో ఎక్కువ సమయం గడిపితే ఆత్మీయ సత్యాలను నేర్చుకొనగలనని అనుభవం ద్వారా నేర్చుకున్నాను. సహజంగా లోకాశలకు సమయమిస్తే ఫలితం శూన్యం. ప్రతి రాత్రి దేవుని వాక్యాన్ని ఆహారంగా తీసుకున్నప్పుడు గొప్ప అద్భుత కార్యములు బయలు పర్చేవాడు. భవిష్యత్తులో చేయు కార్యాలు ప్రభువు వివరిస్తారని తెలిసికున్నాను దేవుని స్వరము వినుట, దర్శనాలు చూచుట కంటికి కనబడని విషయాలు ఆత్మీయ నేత్రాలతో చూచే అనుభవాలు ఇస్తాడు. ఉపవాసం ఉంటే మరింత శక్తివంతంగా బోధిస్తారని గ్రహించాలి. ఎన్నికలేని నన్ను యేసు ప్రభువు ఎన్నుకున్నారని

గ్రహించాలి. గొప్ప దేవుడు సిలువలో చూపిన ప్రేమ గ్రహించగలిగాను. క్రీస్తు సిలువలో రక్షణ కార్యము జరిగిందని తలంచగలము. ఆ తరువాత సంభవించిన పునరుత్తాన బలం ద్వారా క్రైస్తవ జీవిత సత్యం దాగి ఉంటుంది. క్రీస్తును ప్రేమించే కొలది సిలువ శక్తి అర్థము కాగలదు. మనము చేతులతో చేసిన పాపాలకు ప్రతి ఫలముగా సిలువలో చేతులకు మేకులు కొట్టించుకున్నారు. కాళ్ళతో చేసిన పాపాలకు కాళ్ళకు మేకులు దిగగొట్టారు. కడుపులో విషం దాచుకుంటారని మాటను బట్టి కడుపులో ప్రక్కన బల్లెంతో గాయపర్చబడిన క్రీస్తు ప్రేమను వర్ణించగలమా?

క్రీస్తును రక్షకునిగా అంగీకరించాలంటే క్రీస్తు త్యాగాన్ని అంగీకరించి పాపములకై పశ్చాత్తాపముతో క్రీస్తును వేడుకొనగా పునరుత్తాన శక్తిని ఆశ్రయించి దినదినము క్రీస్తులో ఎదుగుట. ఆయన ప్రేమలో కొనసాగుట దేవుని చిత్తము. క్యాన్సరు వంటి రోగాలను స్వస్థపరచుట విశ్వాస జీవితంలో చూడగలమని తెలిసికొన్నాను. మన శరీరాలే దేవుని ఆలయమని ఎరుగరా అని పరిశుద్ధ పౌలు తెలిపారు కదా! ఆ క్రీస్తే జీవపు ఊట ఆ జీవ జలాలను ప్రతి రోజు స్వీకరిస్తే పరలోక రాజ్యం మన వినికిడిలో గ్రహించి అనుభవించ గలము. మన ఆత్మలోనే పరలోక రాజ్యముందని తెలిసికోగలము. ప్రతి దినము వాక్యం ద్వారా దేవునిని సమీపించి ఆయన స్వరం వినాలి.

దైవ వాక్యంలో అమూల్య సంపదలుంటాయి. మన అపరాధములచేత చచ్చిన వారమైయున్నపుడు సైతం మన యెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడ బ్రతికించెను. ఎఫేసి 2:5-8

మీరు విశ్వాసం ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు దేవుని వరమే. దేవుని వరము నాకు ఇచ్చి నిరీక్షణనిచ్చారు. మరొక వాక్యం నాకు ఆదరణ కలిగించింది. పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్థనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారము వంటి క్షయ వస్తువుల చేత

మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత విమోచింపబడితిరని మీరు ఎరుగరా? ఎన్ని కొనాలన్నా డబ్బుతో కొంటాము. పేరు ప్రతిష్టలు కావాలనుకుంటాము. అవన్నీ తాత్కాలికమే శాశ్వతమైనది దేవుని కృప. క్రీస్తు ఇచ్చిన రెండు ఆజ్ఞలలో రెండవది తోటివారిని ప్రేమించాలి. క్షమించాలి. ప్రేమించుటకు మనకు విశాల హృదయం కావాలి. క్రియాపూర్వకమైన విశ్వాసం అవసరం. మాటలతో చెప్పుట చేతలలో చూపుటకు తేడా ఉంది. మన జీవితంలో ప్రజలు దేవునిని చూడాలి. భార్య భర్తను, భర్త భార్యను ప్రేమించాలి. క్షమించాలి. పిల్లలు తల్లిదండ్రులను, తల్లిదండ్రులు పిల్లలను క్షమించి ప్రేమించాలి. మనం దేవునినే ధరించాలి. దేవునినే ఘనపర్చాలి. ఆత్మీయంగా సహాయపడిన ఆత్మీయ తల్లిదండ్రులను ప్రేమించాలి, ఘనపర్చాలి. ధీర్ఘాయువు కావాలంటే తల్లిదండ్రులను ఘనపర్చాలి. సన్మానించాలి. వారు మనల్ని పట్టించుకోకపోయినా ప్రేమించి ప్రార్థించాలి. ప్రేమను పూర్తిగా కనబర్చాలి. ఆ రీతిగా పరిశుద్ధాత్ముడే విశ్వాసులందరిని నడిపిస్తాడు. చాలా సందేశాలను టి.వి ద్వారా విని బలపడుతూ వాక్య ధ్యానంలో కాలం గడుపుతూ విశ్వాసాన్ని కొనసాగిస్తున్నాను. క్రీస్తుతో పయనం సన్నిహితంగా ఉన్నప్పుడు ఆయన ప్రత్యక్షతను అనుగ్రహిస్తాడు. ఆ ప్రత్యక్షతలో జ్ఞానము వివేకము ఆత్మీయ వరాలన్ని దయచేస్తాడు. భాషలలో మాట్లాడు వరము. భాషలను అర్థం చేసుకొను వరము ఇస్తాడని అనుభవం ద్వారా తెలిసికున్నాను. రాత్రి 1 నుండి 2 గంటల వరకు వాక్యం ధ్యానించే సమయంలో దేవుని ప్రత్యక్షతలను అనుభవించగల్గు చున్నాను. ఒకసారి ఆత్మీయ వరాలను అనుగ్రహించినపుడు అవి తిరిగి తీసుకోరు. మనల్ని ప్రేమించలేని వారిని కూడ ప్రేమించడం విశ్వాసీ కర్తవ్యం కీర్తనలు 131వ అధ్యాయం అంతా ఆయన కృప నిరంతరముండునని భక్తుడు తెలిపాడు. నన్ను క్రీస్తు రక్షించాలని 12 సంవత్సరాలుగా అనేకుల ద్వారా హెచ్చరించినా నిర్లక్ష్యంగానే జీవించాను. యేసు నన్ను వెంబడించి వెదకి

రక్షించారు. అగాపే ప్రేమతో అవధులు లేని ప్రేమతో అంతము వరకు ప్రేమించే క్రీస్తు ప్రేమ శాశ్వతమైనది. లోకంలో అన్ని ప్రేమలు అశాశ్వతమైనవని గ్రహించాలి. మనలో ఆఖరి ఊపిరి ఉన్నంతవరకు క్రీస్తు ప్రేమ మనతోనే ఉంటుంది. మనుష్యులను స్నేహాన్ని లోకాన్ని ప్రేమించి వాటికి ప్రాధాన్యత ఇవ్వరాదు. వ్యాపారము డబ్బు బలగము మారిపోయేవే గనుక మారని దేవుని వాగ్ధానాలు ఎన్ని డబ్బులిచ్చినా లభించవని గ్రహించి ఆశ్రయించాలి. లోకం మనలో ఉంటే దేవుని స్వరాన్ని వినలేము. ఆయన స్వరం విన్నప్పుడు లోబడాలి. దేవుని మహిమను ఘనపర్చుచూ మిగిలినవన్నీ వదులుకోవాలి. క్రీస్తు ప్రేమను రుచి చూచిన తరువాత ప్రతి అనుభవం వ్యర్థంగా తోస్తుంది. సైతాను మంచిది గా చూపి భ్రమ కలిగిస్తాడు. ఏశావు తాత్కాలిక సుఖం కొరకు జేష్టత్వాన్ని వదులుకున్నాడు. అలా కాక క్రీస్తు పునరుత్థాన శక్తిమంతులమై జీవించుటకు ఇష్టపడాలి. క్రీస్తు ప్రేమ నుండి ఏది వేరు చేయలేదు. దేవుని స్వరాన్ని వింటూ ఆయన ప్రత్యక్షతను పొందిన అనుభవాన్ని ఇతరులతో పంచుకోవాలి. మన జీవితము మాదిరిగా నిలవాలి. దీవెనకరంగా జీవించాలి. మనలో రోగాలు సమసిపోగల శక్తిని దేవుడే ఇస్తాడు. ఇశ్రాయేలీయుల వలె సణుగుడు ద్వారా అసహనం ద్వారా దేవుని దీవెనలకు దూరం కారాదు. మోసం చేయని దేవుని ఆశ్రయించి సదా సేవించాలి. మనకు సదాకాలం తోడుగా నీడగా ఉండి నిత్యం కాపుదల నిచ్చి నడిపిస్తాడు. యేసుతో నిత్యం నడుస్తూ జీవిస్తున్నపుడు అనుదినం అద్భుతాలను చూడగలము. ఆయన చిత్తం చేయుటకు సదా సంసిద్ధులమై యుండాలి. నా జీవిత లక్ష్యం అసహాయ స్థితిలో ఉన్న స్త్రీలకు ప్రత్యక్ష ప్రార్థనలు చేసి విచ్ఛిన్న కుటుంబాలకు ఆదరణ కలిగించు భారము కల్గి సేవలో ఉంటూ దేవునికి సాక్షిగా ఉన్నాను.

దేవుడు నన్ను క్యాన్సరు వ్యాధి నుండి స్వస్థపరచినప్పటి నుండి ఏ మందులను వాడుటలేదు. ప్రభువే నాకు సర్వమై నడిపిస్తున్నాడు.

నా సాక్ష్యము అనేకులకు మేలుకరంగా ఉండి దీవెనలు పొందాలని హిందువుల జీవితాలలో క్రీస్తును తృణీకరించక సజీవుడైన క్రీస్తును ఆలోచన చెప్పే క్రీస్తును వెంబడించాలని నా నిరంతర ప్రార్థన. క్రీస్తును ద్వేషించిన నా వ్యాధి ద్వారా క్రీస్తు నాకు రక్షకుడయ్యాడు. అసాధ్యమైన రోగాలన్ని తొలగించాడు. అన్ని సాధ్యము చేయగల ఏకైక దేవుడు క్రీస్తేనని ధైర్యంగా సాక్షమిస్తూ క్రీస్తు ప్రేమలో నిలిచి జీవించు ధన్యతనిచ్చారు.

ప్రియ చదువరీ, ఈ లోక ప్రేమలన్నీ వ్యర్థమని నమ్మి క్రీస్తును స్వీకరించు సాక్షిగా జీవించు నిత్యత్వంలో అందరము చేరాలని నా ప్రార్థన. ఆమెన్.

# 5. అతి సామాన్య కుటుంబంలో పుట్టి సైంటిస్టుగా ఎదిగి దేవుని చేతిలో పని ముట్టుగా నిలిచి సేవిస్తున్నాను

**సహో. జయరాజు, కర్నూలు**

**“ఆ దినమున యెహోవా నామమును బట్టి ఆయనకు ప్రార్థన చేయు వారందరును రక్షింపబడుదురు”.** 1పేతురు 1:6, 7



ప్రభువు నామమునకు సదా మహిమ కలుగును గాక!

నా పేరు జయరాజు, కర్నూలు జిల్లా, ఆలూరు తాలుకా, హట్టి చెలవల అనే కుగ్రామంలో జన్మించాను. నామకార్థ క్రైస్తవుల కుటుంబంలో, సి.యస్.ఐ చర్చికి క్రమంగా వెళ్ళుచూ కుటుంబ ప్రార్థన క్రమాన్ని ఆచరించేవాడిని. నా కుటంబ భక్తి, ఆరాధనలలో సమాధానం, శాంతి లభించలేదని భావించేవాడిని. మా తల్లిదండ్రులకు ఐదుగురం సంతానంలో నలుగురు కుమారులు, ఒక కుమార్తెలతో నా బాల్యం గడిపాను. నేను మూడవ కుమారునిగా జన్మించాను. ఒక అన్నయ్య కర్నూలులో, మరొకరు కడపలో రక్షింపబడి దేవుని సేవించుట నాకెంతో ఆనందం కలిగిస్తుంది. నేను తమ్ముడు, చెల్లి సంఘ కార్యక్రమంలో పాల్గొనేవారము. నాకు ప్రతి సంవత్సరం గాబ్రియేలు దూతగా నాటకంలో పాత్ర ఇచ్చేవారు. మరియ దగ్గర. యోసేపు దగ్గర, గొల్లల వద్ద భయపడకు అని చెప్పే మాటలు వల్లించేవాడిని. వేరే పాత్ర ఇస్తే బాగుండునని తలంచేవాడిని. భవిష్యత్తులో దూతగా వ్యవహరిస్తాడని హేళనగా పలికేవారు.

నాకు కొద్ది రోజులు ఆనందంగా గడిచిన తరువాత ఏదో ఊహించలేని నిరాశ వెలితి అసంతృప్తితో నలిగిపోయేవాడిని. నాకు తెలిసిన సెవెన్తేడే సంఘ సభ్యునితో కలిశాను. శనివారం ఆరాధించాలని చెప్పగా ఆరంభించి నిరాశ చెందాను. నాలో ఉన్న ప్రశ్నలు ఏవనగా

1) పరలోకానికి ఎట్లు వెళ్ళగలను

2) పాప క్షమాపణ ఎట్లు పొందగలను

3) నాలో శాంతి సమాధానం సదాకాలం ఎలా నిలిచి ఉండగలవు

నాకు సినిమాలంటే ఇష్టం లేదు గానీ చిన్న చిన్న అబద్ధాలు చెప్పడము మోసం చేయడము పరిపాటీ

ఒక సారి మా చిన్నాయన గారు సరదాగా సినిమాకు తీసుకొని వెళ్లారు. రాముడు భీముడు సినిమాలో గదతో వస్తుంటే నన్ను కొడతాడనే భయంతో ఇంటికి పరుగెత్తి వచ్చేశాను. 9వ తరగతి చదివే రోజులే గానీ ప్రార్థన అంటే ఆశ ఉండేది. మా నాన్నమ్మ స్కూలుకు నన్ను తీసుకొని వెళ్ళేది. నాకు రక్షణ లేనప్పటికీ దేవుడు ప్రార్థన ఆలకిస్తాడనే విశ్వాసం ఉండేది. బాగా కొట్టి పాఠాలు చెప్పే టీచరు క్రొత్తగా వచ్చారు. నన్ను కొట్టిన రోజు ఆయనకు బదిలీ కావాలని ప్రార్థించాను. జవాబు రాలేదు గానీ శ్రద్ధగా చదువుటకారంభించాను. 10వ తరగతిలో కాంపోజిట్ లెక్కల వల్ల మార్కులు బాగా రానందున రెండవ శ్రేణిలో పాసయ్యాను. చాలా గట్టిగా ఏడ్చాను. మా అన్నయ్యలకు మొదటి శ్రేణి వచ్చింది. ఎదురింటి అబ్బాయికి కూడ మొదటి శ్రేణి వచ్చినందుకు బాధ పడ్డాను. అసలే మా ఇల్లు చిన్నది చిన్న దీపం దీపం క్రింద కూర్చుని చదువుకొనేవాడిని. ఈ రీతిగా నా బాల్యం గడిచిపోయింది.

మా రెండవ అన్నయ్య బి.టెక్ చదివాడు. సెలవులకు ఇంటికి వచ్చినపుడు సినిమాల గురించి సందడిగా మాట్లాడేవాడు. కానీ రక్షింపబడ్డాను అని చెప్పేవాడు. అదేంటి వింత మాట యేసు ప్రభువును నమ్మడమే ఆయన పాపాలు క్షమించి జీవితాన్ని మార్చగలరు. మనలను ఆత్మ సంబంధమైన వ్యక్తిగా మార్చి పరలోక రాజ్యంలో చోటిస్తారు. గొప్ప శాంతి సంతోషం ఉంటుంది అన్నాడు. చాలా ఆశ్చర్యం కలిగింది. ఆ తరువాత అన్నయ్య మాటలను మర్చిపోలేక ధ్యానిస్తూ ప్రార్థిస్తూ నిద్రపోవాలనిపించి ప్రార్థన చేయు సమయంలో నా పాపపు తీవ్రత భయం కలిగించింది. సినిమాలు చూడక పోయినా నా చిన్న చిన్న పాపాలు గుర్తుకు వచ్చాయి. పచారీ ఖర్చులలో చిల్లర మిగుల్చుకొనుట, చిన్న అబద్ధాలు కన్నీటితో ఒప్పుకొని యేసు నా ముందు సిలువలో నా ముందు సిలువలో రక్తం కారుస్తున్న దృశ్యం తలంచాను.

ప్రభువా నీ రక్తంలో నన్ను కడుగు శుద్ధికరించు అని కన్నీటితో ప్రార్థన చేశాను. వింతైన ఆనందము నా హృదయంలో ఉప్పొంగింది. నా జీవితంలో క్రొత్త దనం ఉంచింది. దేవుని వాక్యం చదివి ధ్యానించాలన్న ఆశ పెరిగింది. పాపమంటే అయిష్టత కలిగింది. పరిశుద్ధతపై ఇష్టం కలిగింది. దేవునిపై ప్రేమ పెరిగింది. సాతాను పట్ల ద్వేషం కలిగింది. ఇదే మారుమనసు అనుభవంగా గ్రహించాను. కేవలము నీవు కావాలి ప్రభువా నేను పాపిని అనే మాట చాలు. ఈ సామాన్యమైన ప్రార్థనా జీవితాన్ని నిత్యత్వం కొరకు మార్చేసింది. నదివలె సమాదానం హృదయంలోకి దూసుకొని వచ్చింది. దేవుని శాంతి హృదయంలో మేలు కొల్పింది. దేవునితో గొప్ప ఆత్మీయమైన సంబంధం సహవాసం కలిగి యుండగలమని నమ్మాము. ఆ రోజులలో రక్షణ సంఘ సభ్యుల పరిచయం వల్ల ఆ సహవాసానికి ఆహ్వానించారు. 3 కిలో మీటర్ల దూరం వెళ్ళి సహవాసంలో పాలు పొందుట రోజు జరిగే వాక్య పరిచర్యలో పాల్గొనుట మంచిదా, లేదా ఒక్క ఆదివారం ఆరాధన శ్రేష్టమని ఆలోచించాను.

కొందరు యవ్వనస్థులను కలిసి జీవముతో ప్రార్థన చేస్తూ ఆరాధన సి.యస్.ఐ చర్చివారు అంగీకరించనందున కొండ ప్రాంతాన్ని ఎన్నుకొని ప్రార్థనలు చేయగా ఎన్నో జవాబులు పొందాము. నా తల్లి కూడ చిరాకు పడేది. పెళ్ళిళ్ళు ఎవరు చేస్తారని సి.యస్.ఐ పెద్దలు బెదిరించారు. మేము భక్తి భావంతో ఇతరులకు ప్రేమ చూపి సహాయపడేవారం. ముస్లిములు మరణిస్తే రాత్రంతా పాటలు పాడి ప్రార్థించి ఉదయం మైకులు కట్టి సైకిలుపై తీసుకెళ్ళి భూస్థాపితం చేయడం ఆ ఊరితో అందరికీ గౌరవం ప్రేమ కలిగింది. కష్టాలలో ఆదుకునే గుంపుగా గుర్తింపు కలిగింది. వీరే నిజమైన దేవుని బిడ్డలు అన్నారు. కర్నూలు నుండి సువార్త బోధించుటకు కొందరు విశ్వాసులు కూడా చేరేవారు. వ్యతిరేకులు కొందరు కొండకు వెళ్ళు దారిలో మమ్ములను చంపాలని ప్రయత్నించారు. అమ్మకు కూడ చెప్పారు. ఆ రాత్రి బాంబులు కత్తులతో ఎదురయి చీకటిలో నన్ను గుర్తుపట్టలేక పోయారు. ఒక వ్యక్తిని ఎందుకు చంపాలి అని అడుగగా వెను తిరిగి వెళ్ళారు. క్రీస్తును వెంబడించుటకు ఇంత వెల చెల్లించాలని తలంచలేదు. మరణమైనా పర్వాలేదని ధైర్యంగా ప్రార్థించగా

దేవుడే రక్షించాడు. ఆ రోజులలో పెద్దన్నయ్య వివాహం అయింది. క్రిస్మస్ కాలంలో అందరు ఇంటిలో ఉండగా కుటుంబ ప్రార్థన సమయంలో నేనే బాధ్యత వహించి పాటలు పాడి వాక్య పరిచర్య ఆరంభించగా ఎవరు ఆటంకం చేయలేదు. ఉజ్జీవంతో ఆరాధనలు కొనసాగేవి నేను ఆ రోజులలో అనంతపూర్‌లో డిగ్రీ కాలేజిలో చేరాను. ఆలూరులో మందిరానికి వెళ్ళి గొప్పగా పాటలు పాడి ఆరాధనలో ఉత్సాహంతో పాల్గొనేవాడిని. నా బాధ్యత ఆ మందిరంలో గదిని శుభ్రపరచుట ఊడ్చుట కార్పెట్ పరచుట, చెప్పుల స్టాండు సర్దుట ఆ తరువాత సంవత్సరం కూరగాయలు తెచ్చుట ఫోను దగ్గర ఉండి అవసరాలు గమనించుట ఆ రోజులలో దేవుడు ఆత్మీయంగా సిద్ధపరచి తర్ఫీదునిచ్చాడు. దేవుడు కోరిన వ్యక్తులను పదును పెడతాడు. మన శక్తిని పరిపక్వం చేస్తాడు. మనకప్పగించ బడిన పనిని నెరవేర్చు సామర్థ్యత నిస్తాడు. ప్రభువు నేను యం.యస్.సి చదివే ధన్యత ఇచ్చాడు. నా రక్షణానందం పరిపూర్ణమవుటకు మంచి సహవాసం వెదకి వెళ్ళాను. చాలా శ్రద్ధగా ప్రార్థనలలో పాల్గొని విశ్వాసులముగా విధ్యార్థులం కలిసి రాత్రి అంతా ప్రార్థించేవారము. మా వ్యక్తిగత అవసరాల కొరకు కాక తిరుపతిలో ఆత్మలను రక్షించి గొప్ప ఉజ్జీవం కలిగించాలని ప్రార్థించాము. మా క్లాస్ వాళ్ళు కొందరు అమెరికా, జపాన్, యూరప్‌లలో స్థిరపడ్డారు. నేను స్వదేశంలో సేవ చేయు కృపను ఇచ్చారు. దేవుడు కొంత మందిని కొన్ని స్థానాల కొరకు వాడుకుంటాడు. ఎన్ని ఆటంకాలు కలిగినా వర్షం వచ్చినా ఆరాధనలకు మానక వెళ్ళినపుడు దేవుడు దీవెనలతో దీవించి మొదటి వ్యక్తిగా నిలిపి ఆశ్చర్యం కలిగించాడు. నా శ్రద్ధ శ్రమ ఎవరు గుర్తించకపోయినా పర్వాలేదని నా ప్రభువు గమనించి దీవిస్తాడని నమ్మకంతో ప్రభువునే ఆశ్రయించాను. మా టీము వారంతా తిరుపతి దేవుని దర్శనం కొరకు వెళ్ళేవారు. నా మట్టుకు నేను ధ్యానంలో ఉండి పూజ చేయక లోపలనే కనిపెట్టి నాతోటి అన్యులైన విధ్యార్థులు అధికారులు నేను క్రీస్తును నమ్మి వారితో ఏకీభవించలేదని ఫేయిల్ చేస్తారని చెప్పేవారు. కానీ నేను నమ్మిన దేవుడు ఉన్నత స్థలంలో సింహాసీనుడై న్యాయం చేశాడు. నిన్ను ముట్టినవాడు నా కనుగుడ్డును ముట్టినట్లు. నీకు విరోధముగా రూపించ

బడిన ఏ ఆయుధము వర్ధిల్లదు. ఆ విధంగా దేవుని దయ వల్ల నాకు గోల్డు మెడలు వచ్చింది. ఆ రోజులలో రాష్ట్ర గవర్నరు కృష్ణ కాంత్ గారిచే ఆసియాలో రెండవ అతి పెద్ద ఆడిటోరియంలో బంగారు పథకం అందుకున్న సమయంలో దేవుని పట్ల కృతజ్ఞతతో నా కంటి నిండా నీళ్ళు నిలిచాయి. అతి చిన్న గ్రామంలో అతి పేద స్థితిని గడిపిన నాకు దేవుడిచ్చిన ఆధిక్యత కొరకు వినయంతో ఆరాధించి స్తుతించాను. మా నాన్నకు బిడ్డల ఫోటో పేపరులో రావాలని కోరిక ఉండేది. ఎన్నికలేని నా జీవితంలో నా ఫోటో పేపరులో పడుటను బట్టి నా గతం ఆలోచిస్తే కరెంటు లేని ఇల్లు కిరసనాయిలు దీపం, చెప్పులు లేని కాళ్ళు అరిగిపోయిన పెన్నులు చిరిగిన నోట్సులు గుర్తుకు రాగా కన్నీరు కార్చాను.

మన ప్రార్థనలలో నీవే నా ప్రయత్నాలను సఫలం చేయువాడవు. నీవు నాకు కావాలి అని తీర్మానం చేస్తే దేవుడు అద్భుతం చేస్తాడు. మా వదిన తన తల్లి ఆఢంబరంగా ఉండేవారు. క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన తరువాత తగ్గింపు కలిగి జీవించారు. దేవుని బిడ్డలు పరిశుద్ధులు, విశ్వాసులు వచ్చు మందిరాలు వారి ప్రార్థన, వారి వాక్యానుభవాలు నన్ను చాలా ప్రభావితం చేశాయి. మా వదిన తల్లి ఖరీదైన విగ్రహాలను మూట కట్టి పని అమ్మాయితో తుంగభద్ర నదిలో పడవేయమంది. ఆమెది పెద్ద కుటుంబం నేను ఆమెతో చెప్పిన మాటలు శ్రద్ధగా వినేది. ఆమె భర్త బొట్టు తీయవద్దు బాప్తిస్మం తీసుకోమన్నారు. ధైర్యంగా బాప్తిస్మం తీసుకొని ఆరాధనలో పాల్గొని బొట్టు తీసివేసింది. ఆమె భర్త కోపంతో ఉగ్రుడై ఆమె ముఖం చూడదలచలేదు. అందరం సంతోషించే సమయంలో కంగారుగా భయంతో ఉండవలసి వచ్చింది క్రీస్తును నమ్మిన అన్యుల జీవితంలో క్రయము చెల్లించి సమాధానం కోల్పోతాము కుటుంబంలో విభజన వస్తుంది. రెండు గుంపులుగా మారుతారు. క్రీస్తును నమ్మినవారు, నమ్మని వారు కుటంబంలో కట్టబడాలి కానీ విభజన ఎందుకు దేవుడు కరుణా సంపన్నుడు గనుక కొన్ని సార్లు అలా అనుమతిస్తాడు. భోజనం చేయలేదంటే మామయ్య గారిని బ్రతిమిలాడాను. సరేనన్నారు, భార్య చేసిన టీ కూడ త్రాగలేదు. నా సువార్త వలన ఇద్దరిలో నిరాదరణ భరించుచున్నారని

బాధ కలిగింది. క్రైస్తవ్యము చాలా క్రయం చెల్లించాలి బొట్టు లేని భార్యను సహించుటకు కొంత కాలం పట్టింది. మా అందరి పట్టుదల ప్రార్థనల ఫలితంగా మామగారు రక్షణ పొందారు. నా రక్షణ తరువాత మా అమ్మ, చెల్లి, అన్న, వదిన, పిల్లలు, వదిన తల్లిదండ్రులు అన్యులుగా ఉండి రక్షిపంబడ్డారు. రక్షణను, భద్రతను కాపాడుట ద్వారా ఒకని ప్రవర్తన సువార్త ప్రకటించుట అన్యులు క్రీస్తును నమ్ముటకు దోహదం కాగలదు. మన నోరు ఎక్కువ చేష్టలు ఎక్కువ, ఆశలు ఎక్కువ, కోరికలు ఎక్కువ, స్వార్థం ఎక్కువ, ఈర్ష్య, కక్ష, ద్వేషము అన్ని ఎక్కువగా ఉంటే ఇతరులను క్రీస్తులోనికి నడిపించలేమని నమ్మాలి. కుటంబంలో సభ్యులంతా మన ద్వారా రక్షణలోనికి రాకపోతే స్వపరీక్ష అవసరం. నీ సాక్ష్య లోపం సరి దిద్దుకోవాలి. నా విద్యాభ్యాసం బాగా జరిగింది. డాక్టరేటు పి.హెచ్.డి పూర్తి చేశాను. 1994 వ సంవత్సరంలో ఒంగోలులో యూత్ క్యాంపుకు వెళ్ళాను. నా కొరకు ప్రార్థించి యూత్ క్యాంపు నడిపించమని పంపారు. బర్మా జోసప్ గారు నాకు గొప్ప స్ఫూర్తినిచ్చారు. 5 సంవత్సరాలు గణనీయమైన సేవ చేశాను. ఆత్మ సంబంధమైన పురికొల్పు నిచ్చారు. జి.టి గారు, ఫిలిప్ గారు, తిమోతి గారితో పాటు బోధ చేయుటకు అవకాశమిచ్చారు. ఈ రీతిగా 12 రాష్ట్రాలలో, ఆయా దేశాలైన జపాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా, అమెరికా దర్శించు ధన్యతనిచ్చారు.

అనామకుడిగా పేద పల్లెటూరిలో జన్మించి నామకార్థ కుటుంబంలో ఆచారాలతో నెమ్మది లేని నా జీవితంలో క్రీస్తు నాకు రక్షణనిచ్చి బాప్తిస్మం ద్వారా క్రీస్తు కొరకు బలమైన సాక్షిగా నిలిపారు. అఖండ విజయాలనిచ్చి గొప్ప విధ్యావంతుడిని చేసి, గొప్ప సాక్షిగా ఆత్మల జాలరిగా మార్చి స్వకీయుల రక్షణ కొరకు నన్ను ఉపయోగించుకున్న నా ప్రియ రక్షకునికి పాధాభివందనం చేసి ఆరాధిస్తున్నాను. క్రీస్తు కొరకు సాక్షులుగా జీవించి ధన్యులుగా మారాలని నా ప్రార్థన ఆమెన్.

# 6. అన్ని మతాలలో సత్యాన్ని అన్వేషించిన ఫలితంగా క్రీస్తే మార్గము సత్యం జీవమని నమ్మి సాక్షిగా జీవిస్తున్నాను.

**నిషా జడ్సన్, హైదరాబాద్**

"గర్భములో పిండముగా ఉండగా నా రక్షకుడగు క్రీస్తు నాకు రూపమిచ్చాడు, పుట్టకమునుపే నన్ను ఎరిగియున్నాడు". 1యిర్మియా 1:5 ప్రభువు నామములో అందరికి వందనాలు!




నా పేరు నిషా జడ్సన్, తమిళ యాజక కుటుంబంలో జన్మించాను. కీర్తనలు 100:3 మనము ఆయన ప్రజలము ఆయన మేపు గొఱ్ఱెలము. ప్రవక్తగా నేను నిన్ను సిద్ధపరచానని వాగ్దానమిచ్చారు. మా నాన్నగారి పేరు నాగ రాజన్ గారు. డిఫెన్స్‌లో కమేండరుగా పని చేసేవారు. నా తల్లి పేరు రుక్మిణి దేవి ఆమె ప్రభువును నమ్మి ప్రభువు చెంతకు చేరింది. మేము నివసించే ప్రాంతం తమిళనాడులో తిరునపల్లి. ఆ తరువాత హైదరాబాదులో స్థిరపడ్డాము. హిందూ సాంప్రదాయాలలో జీవించేవారము. కీర్తనలు 115:4-8 ప్రకారం విగ్రహాలు మాట్లాడలేవని తరువాత గ్రహించాను.

నా బాల్యంలో రకరకాల పూజలు చేసేదాన్ని ఒంటరిగా ప్రత్యేక పూజలు చేసేదాన్ని. శ్లోకాలు వల్లిస్తూ, నైవేద్యాలు విగ్రహాలకు అర్పిస్తూ దేవుళ్ళను మాట్లాడమని అడిగేదానిని చాలాసార్లు ఏడ్చేదాన్ని నా భక్తి చాలదని ఉపవాసాలు చేసేదాన్ని. పూనకం పట్టినవారు మాట్లాడుతారని చెప్పారు. పుణ్య గ్రంథాలు శ్రద్ధగా చదివేదానిని భాగవతం, రామాయణంలో విషయాలు గ్రహించాను. బైబిలులో లిఖించబడిన సృష్టి వివరాలు నాకెవరు తెలుపలేదు. అసలు మాట్లాడే దేవుడున్నాడా? లేడా అని అనుమానం కలిగేది. సృష్టినంతా అనుభవిస్తూ దానిని సృష్టించిన సృష్టికర్త ఎవరైయుంటారోనని ఊహించేదాన్ని.

పిల్ల గ్రుడ్డు నుండి రావడం సంతాన ఉత్పత్తికి కారణాలు కనుగొనేదాన్ని. పిచ్చిగా ఆలోచించడం మానుకోమని తల్లిదండ్రులు హెచ్చరించేవారు. నా తల్లిదండ్రులిద్దరు ఉద్యోగం చేసేవారు. పూజారుల వంశంలో నుండి అమ్మ నాన్న గారు గాయత్రి మంత్రాలు చదివేవారు. నాన్న భక్తితో జీవిస్తూ త్రాగుడుకు బానిసయ్యారు. అమ్మా ఎంత కాలము ఈ దేవుళ్ళను పూజిస్తావు ముస్లిం దేవుడి గజల్స్ నేర్చుకో అన్నారు. రోజు ఉదయం అల్లా అక్బర్ అల్లా అని అరిచేవారు దాని అర్థం తెలుసుకోవాలని మసీదు దగ్గరకు వెళ్ళి నెల రోజులు వివరాలు తెలుసుకున్నాను. అల్లా మనతో మాట్లాడతాడా అని అడిగాను దానికి వారు ముస్లింగా మారితేనే మాట్లాడతాడని చెప్పారు. దర్గను దర్శిస్తే ముస్లింగా ఎలా మారాలో తెల్పుతారు అని చెప్పాడు. హైదరాబాదులో కోటి సెంటరు ముస్లింగా మార్చగలరని చెప్పగా ఆ దేవుడు నాతో మాట్లాడతాడని ఆశించాను. నేను వెంటనే వెళ్ళి వారిని ఆశ్రయించగా ఏవో మంత్రాలు వల్లించి నీ పాపాలు అల్లా క్షమించాడు నీవిక అల్లాకు కుమార్తెవు ముస్లిం ఆచారాలు చేయాలన్నారు. నా పేరు మార్చారు. ఒక పుస్తకము ఇచ్చారు. రోజు 5 సార్లు నమాజు చేయాలన్నారు. మక్కాకు సం॥ ఒకసారి దర్శనం కొరకు వెళ్ళాలని చెప్పారు. ఉర్దు బాష నేర్చుకొని కురాన్ సంపాదించి శ్రద్ధగా పఠనం చేయ సాగాను. యీ రీతిగా 6 నెలలు గడిపాను.

చివరకు చెప్పిన సత్యం నన్ను నిరూత్సాహ పరచింది. అల్లా ఎవరికి కనబడడు, మాట్లాడడు గాని అల్లా ఉన్నాడని నమ్మాలి అన్నాడు. ఆ రోజులలో డిగ్రీ పూర్తి అయింది. పి.జి కోర్సులో చేరాను. నాతో ఉండే ఒక అమ్మాయి క్రీస్తును గురించి చాలా వ్యతిరేకంగా ఉంటూ దూషించేది. క్రీస్తును గురించి వినడం వల్ల ఆయన సృష్టికర్త మాట్లాడే దేవుడని తెలుసుకోగలిగాను. మరొక క్రైస్తవ స్నేహితురాలి పరిచయం వల్ల వారు ఆరాధించే స్థలం దగ్గరకు నన్ను తీసుకొని వెళ్ళింది. ఈ దేవుడు మాట్లాడితే ఆయననే వెంబడించాలని ఆశతో కనుగొని ఆయననే సేవించాలన్న ఆశతో ఆరాధనలో పాల్గొన్నాను. నా పట్ల దేవునికి ఆసక్తి ఉన్నది కాబట్టి క్రీస్తును కనుగొను ఆశ కలిగించి నడిపించారు. ఆ క్రైస్తవులంతా ప్రార్థన సమయంలో గొఱ్ఱెలవలె వంగి మోకరించారు. నేను

గోడకు ఆనుకుని కూర్చున్నాను. ఆలోచనలో తీవ్రంగా ఉన్నప్పుడు మంచి పాటలు శ్రావ్యంగా పాడారు. నాకు ఆ స్థలం నుండి లేచి వెళ్ళాలనిపించింది. అకస్మికంగా నా కాళ్ళు పని చేయడం లేదు నడవలేని నిస్సహాయురాల నయ్యాను. విపరీతంగా భయం ఆవరించింది. నాకు ఒక స్వరం వినిపించింది "లేచి ఆరంభించాలి" ఆ స్థలంలో పూజ వస్తువులు లేవు కాని వింతగా అనిపించింది. అది పెంతెకోస్తు సంఘం గనుక ఆత్మతో సత్యముతో జీవంతో ఆరాధించుట దురాత్మలు వేగంగా పడిపోవుట గమనించాను. ఏదో అతీతమైన శక్తి ఉన్నదని గ్రహించాను. గతంలో లేని క్రొత్త అనుభవం కలిగింది. నాలో వణుకుట ఆరంభమయింది. నా ప్రక్కనే ఉన్న ఆంటీ నా పరిస్థితి గమనించింది. అమ్మా ఈ స్థలంలో దేవుని సన్నిధి ఉంది నీవు యేసయ్యా హల్లెలూయా అని పలుకు అని చెప్పింది. యేసయ్యా అని మూడు సార్లు చెప్పాను. ఆ క్షణంలో కాళ్ళ క్రింద భూమి ఉన్నట్లు లేదు. కళ్ళు మూతలు పడ్డాయి. క్రిందపడిపోయాను. నా కొరకు అందరు ప్రార్థిస్తున్నారు. భక్తి పరవశులై ఏకమనస్సుతో దేవుని ఆరాధిస్తూ ప్రార్థిస్తూ దేవుని సన్నిధి సంపూర్ణంగా అనుభవిస్తూ పరమానందభరితులుగా ఉండుట చూచి నేను కూడా ఆనందించాను.

వెంటనే ఒక బైబిలు కొనుక్కొని చదవడం ఆరంభించాను నన్ను వేధించిన ప్రశ్నలకు జవాబు స్పష్టంగా లభించింది. ఆది 1:1లో భూమిని ఆకాశాన్ని సృష్టించిన విధానాన్ని బట్టి సరైన జవాబు లభించింది. యేసే నిజమైన దేవుడని రూఢిగా నమ్మాను. వాక్యధ్యానంలో ఆనందించసాగాను. తల్లి గర్భములో ఎముకలు ఎదుగు రీతి లేత గడ్డిగా చిగురించు విధము గ్రహించి నాలో ఉన్న మూడు ప్రధాన ప్రశ్నలకు పొందిన సమాధానమును బట్టి చాలా తృప్తి పొంది ఆనందించాను. సకల సృష్టిని మానవుని సృష్టించిన సృష్టికర్తను కనుగొన్నాను. క్రమంగా చర్చికి వెళ్ళడం ఆరంభించాను. వాక్యం వినుట ద్వారా విశ్వాసం అధికమయింది. కానీ క్రీస్తుతో సంబంధం లేదని తెలుసుకున్నాను. ఆ రోజులలో సామవేదం ఎలీషా గారు మా ఇంటికి వచ్చారు. దేవునికి మనకు పాపాలు అడ్డుగా ఉన్నాయి జన్మ కర్మపాపాలుంటాయి. క్రీస్తు పాపాలు క్షమించినట్లు స్థిరత కావాలని తెలిపాడు. పరలోకవారసులమనే

నిశ్చయత కావాలి. క్రీస్తు మరణించి తిరిగి లేచి తిరిగి రానైయున్నాడని తెలిపి సువార్తను బోధించారు. నా పాపాల కొరకు నేను మరణించాలి కదా? క్రీస్తు ఎందుకు మరణించాడని ఉపవాసము ఉండి ప్రార్థన చేశాను. రెండు రోజులు గడిచాయి నీరసం ఆవరించింది ప్రభువా నీతలంపులు నాకు బోధించుడి అని ప్రార్థన చేశాను. మరి రెండు రోజులు ఉపవాసముండి ప్రార్థన చేశాను. నాలుగవ రోజు క్రీస్తు నాకుదర్శనమిచ్చాడు. తలలో గాయాల వల్ల రక్త కారుచుండగా ముక్కలైన శరీరంతో కనిపించారు, చాలా భయంకర దృశ్యమును చూచి బాధతో ఏడ్చాను. నా తలంపుల కొరకు తలలో గాయాలు, కాళ్ళలో చేతులలో మేకులు కొట్టారని గ్రహించాను. ప్రభువా నిన్ను నీవు గాయపర్చబడినపుడు నా పాపాలు ఎలా తొలగిపోతాయి అని ప్రశ్నించాను. ప్రేమ, కరుణ వాత్సల్యం కలిగిన క్రీస్తు మధుర స్వరంతో నాతో మాట్లాడారు. అమ్మా, నీవు చేసిన అప్పును మీ నాన్న తీర్చినచో అది చెల్లిపోతుంది కదా, నేను నీ తండ్రిని కాదా అన్నాడు. ప్రభువా నీవే నా దేవుడవు అని ఒప్పుకున్నాను. నేను చాలా మంచి దానిని అని భ్రమపడేదాన్ని నా పాపాలు చూపించి అగాధంలో పడేసినట్లు చూపించారు. నా అనుభవ సాక్ష్యం సంఘంలో చెప్పి చాలా ఆనందించాను. నేను బాప్తిస్మమునకు సిద్ధంగా ఉన్నానని సంఘ కాపరి గ్రహించి నీటి బాప్తిస్మమిచ్చారు. నా అనుభవాన్ని మా నాన్న గారితో చెప్పగానే మండిపడ్డారు. నీవు ఆ క్రైస్తవుల గుంపులో కలిసి పోయావా? నీవు నా కుమార్తెవు కాదు ఇక మీదట నాకు నీ ముఖం చూపించకు అన్నారు. సరిగ్గా నాలుగు నెలలు నాతో మాట్లాడలేదు. నన్ను హిందు మతం స్వీకరించాలని మాంత్రికుల దగ్గరకు తీసుకొని వెళ్ళారు. చేతబడి ప్రయోగాలు చేయగా నాకేమి హాని కలుగలేదు. నేనెట్లు జీవించాలో బోధించారు. నన్ను క్రీస్తు ప్రేమ ధ్వజముగా నిలిపారు. నా మేనత్త దగ్గరకు పంపగా గూఢచారిగా నన్ను గమనిస్తూ ఉండేది. నాకు యేసు పిచ్చి పట్టిందని మానసికంగా బాధించారు. నాకు నగలు పెట్టి బొట్టు, పూలు పెట్టుకోవాలని నిర్బంధం చేశారు. నేను ధైర్యంగా జవాబిచ్చాను. నేను యవ్వనంలో పూజలు చేసి మాట్లాడే దేవుని కొరకు కనిపెట్టగా జవాబు రాలేదు. ముస్లింగా మారాను మాట్లాడే దేవుని కనుగొన

లేదు. కానీ మీరు 40 రోజులు చేతబడి చేసినా నేను సజీవంగా ఉన్నాను. నా క్రీస్తు నిజమైన దేవుడు. సజీవుడు మాట్లాడే దేవుడు శక్తిమంతుడు ఆయనను వదిలిపెట్టను అని జవాబిచ్చాను. నా నమ్మకము స్థిరమైనదిగా గ్రహించి ఒక పని అమ్మాయిని తోడుగా పంపి యేసునే నమ్ముకో అని హైదరాబాదు పంపారు. చర్చికి వెళ్ళటకు సమ్మతించారు. చేతబడి ప్రభావాలు నన్ను తాకలేదు. యేసు ప్రేమను వర్ణించుటకు ఏ మానవునికి సాధ్యం కాదు. ఆ క్రీస్తు ప్రేమ కల్వరి గిరిలో సార్థకమైనది, సర్వ శక్తి గల దేవునిని ఎదుర్కొన గల శక్తి సాతాను క్షుద్ర శక్తులకు లేదు అని నా అనుభవం ద్వారా తెలుసుకున్నాను. నాన్నగారితో క్రీస్తు శక్తిగలవాడు నమ్మండని చెప్పగా నాకు సాయిబాబా ఉన్నాడు ఆయనే నిజమైన దేవుడు అన్నాడు. క్రీస్తు మార్గం, జీవం సత్యమని చెప్పాను. మేనేజరును ప్యూను అనరు మేనేజరే అంటారు దేవునిని దేవుడని ఒప్పుకొని ఆయనను ఘనపర్చాలి అన్నాను. యేసు దగ్గర నుండి తీవ్ర ప్రయత్నం చేసి మాంత్రికుడు శక్తిమంతుడని ఆయన దగ్గరకు తీసుకొని వెళ్ళినప్పుడు దేవుని శక్తిని చూచి మాంత్రికుడు పారిపోయాడు. మా నాన్న నా గురించి చాలా బాధ పడేవాడు చివరకు మా నాన్న చాలా బలహీనమయ్యారు కోమాలోకి చేరారు, మరణం తప్పదని చివరకు ఇంటికి పంపారు. నేను క్రీస్తును నమ్మినందు వల్ల మా గతంలో సేవించిన దేవుళ్ల ఆగ్రహం వల్ల మా నాన్నకు ఈ స్థితి కలిగిందని నన్ను నిందించసాగారు. నేను చాలా ధైర్యంగా క్రీస్తు పట్ల నా నమ్మకాన్ని బయట పెట్టాను. క్రీస్తు లాజరును బ్రతికించాడు ఆయనే మరణం గెలిచి లేచాడు నాన్నను బ్రతికించగలడు నేను నమ్ముతున్నాను. కోమాలో ఉన్న నాన్న గురించి 7 రోజులు పట్టుదలతో ప్రార్థన చేశాను. ఒకరోజు అకస్మాత్తుగా ఉదయం తన పడక నుండి లేచి కూర్చున్నాడు. ఇంటిలో వారంతా ఆశ్చర్యపడ్డారు. ఆయన ధైర్యంగా క్రీస్తును గురించి ధైర్యమిచ్చారు.

"అమ్మా, నేను పాపినని నీవు నమ్మిన క్రీస్తు నాకు కనిపించి నన్ను ముట్టారు. ఆయనే నిజమైన దేవుడు" ఆ మాటలు విన్న మా స్వకీయులంతా క్రీస్తు స్వస్థపరచు దేవుడని గొప్ప దేవుడనినమ్మారు. మా తల్లి కూడ క్రీస్తే రక్షకుడని నమ్మింది. ఆమె మరణించింది గాని క్రైస్తవ విశ్వాసిగా మరణించుట

నాకు ఆనందం కలిగింది. నేను క్రీస్తు సేవలో ప్రేమలో కొనసాగుచుండగా క్రీస్తు తన సేవ చేయమని సూటిగా నాతో మాట్లాడారు. నా ప్రేమను గురించి సాక్షిగా ప్రకటించాలని చెప్పగా నాకు వాక్య పరిచర్య తెలియదన్నాను. కాని ఉపవాసం ద్వారా ప్రార్థన చేయగా పరలోక దర్శనాలు చూపారు. క్రీస్తే బోధించుట నేర్పించారు. మొదట ఆసుపత్రిలో వారికి బోధించి ప్రార్థన చేయుట ఆరంభించాను. వారికి క్రీస్తును గురించి తెలిపి నా సాక్ష్యం వివరించేదాన్ని.

నాకు వివాహ సమయంలో జడ్సన్ గారు మా నాన్న గారిని సంప్రదించి ప్రభువు చిత్తమయమితే వివాహం జరింపించమని అడిగారు. కేవలం కులాలకు అతీతంగా విశ్వాసులంగా వివాహం చేసుకొని ఇద్దరము ఏక మనస్సుతో సేవ ఆరంభించి కొనసాగిస్తున్నాము. అండమాను దీవులలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాము. నాలుగు భాషలు మాట్లాడేవారి మధ్య సేవ కొనసాగించాము. నాకు ఇద్దర బిడ్డలు కలిగారు పాప పుట్టినపుడు కత్తెర లోపల ఉంచి కుట్లు వేశారు. తరువాత 2 నెలలకు మరలా ఆపరేషన్ చేసి కత్తెర బయటకు తీశారు. చాలా ప్రమాదం నుండి బయట పడ్డాను. ఎన్నో సమస్యల గుండా అద్భుతంగా నడిపించారు. శ్రమల ద్వారా గొప్ప సేవలో మెళకువలు నేర్చుకున్నాను. క్రీస్తు గొప్ప సాక్షులుగా నాటి నుండి నేటి వరకు నడిపిస్తున్నారు. నేడు హైదరాబాదులో సేవ ఆరంభించి కొనసాగిస్తున్నాము. నాకు పాటలు పాడే వరం ఇచ్చి గొప్పగా దీవించారు. నాకు ప్రాణమున్నంత వరకు క్రీస్తును మహిమపరచి ఆయన కొరకు జీవిస్తాను. ఆమెన్

దేవుడు మిమ్మలను ఆశీర్వదించును గాక.

# 7. క్రీస్తుకు దూరంగా దురభ్యాసాలకు లోనయిన నన్ను ప్రేమతో వెదకి రక్షించి ఉన్నత స్థితిలో ఉంచి ఆయనను సేవించే భాగ్యం ఇచ్చారు.

**జడ్సన్, హైదరాబాద్**




ప్రభువు నామమునకు సదా మహిమ కలుగును గాక! నా పేరు జడ్సన్ క్రీస్తును కనుగొనుటకు పూర్వము విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. ఆచారాలు చేయుటలో క్రమం పాటించే తల్లిదండ్రులను లక్ష్యపెట్టక బాల్యం నుండి రాడికల్ గుంపులో చేరి దురభ్యాసాలకు లోనై తల్లిదండ్రులను చాలా విసిగించేవాడిని. నా తల్లిదండ్రులు నాకు విజయ కుమార్ అని పేరు పెట్టారు. మా నాన్న పేరు అర్జున్ గారు. మేము విశాఖ పట్నంలో నివసించేవారము. 10వ తరగతి తరువాత కాలేజిలో చేరు వరకు క్రైస్తవులతో నాకు పరిచయాలు లేవు. సరైన మంచి స్నేహితులు ఉండనందున వారి సహచర్యలలో వారితో పాటు సెంట్రల్ జైలు పాలయ్యాను. తల్లిదండ్రులు చాలా అవమానంతో కోపోద్రేకులై ద్వేషించేవారు. కోర్టుల చుట్టు తిరిగాను. లోలోపల చాలా దు:ఖపడేవాడిని. వరంగల్‌లో రాడికల్ గుంపువారుండేవారు. వారితో స్నేహం చేశాను. మానసికంగా చాలా ఒత్తిడికి గురయ్యాను. ప్రముఖ లాయరుగారైన రవిశాస్త్రీగారు బెయిలు ఇప్పించి నన్ను ఇంటికి పంపారు. అయిననూ మా ఊరువారికి సమస్యగా మారాను. నన్ను మరలా పోలిసువారు పట్టుకుంటారనే భయంతో నాతో ఉన్న స్నేహితులంతా నాకు దూరమయ్యారు. అమ్మ నాన్న నా దుష్ట ప్రవర్తనను బట్టి విసిగిపోయి ఇంటిలో ఉండవద్దు వదలి పోమన్నారు. తల్లిదండ్రులు విడిచిననూ నిన్ను విడువను ఆదుకొని నడిపిస్తాను కన్నీరు తుడుస్తానన్న దేవుని వాగ్దానం గూర్చి నాకారోజుల్లో తెలియలేదు.

మా అమ్మ కృష్ణుడిని పూజిస్తూ రోజు ధ్యానం చేసేది. మా తల్లిదండ్రులు ముక్కోటి దేవతలను కొలిచి అన్య ఆచారాలు పాటించేవారు.

క్రమంగా ఇ.యు, ఇ.జి.ఎఫ్ అనే యవ్వనస్థుల కార్యక్రమాలకు హాజరు అయ్యేవారు. చక్కని పాటలు పాడేవారు. దేవుని వాక్యం బోధించుటకు దూర ప్రాంతాల నుండి బోధకులు మంచి సుభోదలు వివరించేవారు. వారి ప్రభావం వల్ల కొందరు చెడు సహవాసాలను విడిచి క్రీస్తును నమ్ముకున్నారు. వారి ప్రవర్తనలో గొప్ప మార్పు కలిగింది. వారు నాకు గతంలో స్నేహితులైనందున నాలో మార్పు రావాలన్న ప్రేమతో ఆసక్తితో క్రీస్తును గురించి వివరించి చెప్పేవారు. నాకు ఇష్టం లేదు చెప్పవద్దని చిరాకు పడేవాడిని. వారు నన్ను వదిలిపెట్టలేదు. నన్ను ఇ.యు. ప్రార్ధనా సహవాసాలకు ఆహ్వానించారు.

నా స్నేహితులను సంతోష పెట్టుటకై క్రైస్తవుల ప్రార్ధనా సమావేశానికి వెళ్ళుటకు సమ్మతించాను. అది రిట్రీటు సమయం గనుక సందడిగా ఉంది. ఆహ్వానించబడిన దైవజనుడు మంచి బోధకుడని చెప్పారు. పాల్ దేవకుమార్ గారు నన్ను పలుకరించి నాతో మాట్లాడి నా తలపై చేతులుంచి చాలా మంచి పాటలతో ప్రార్థన చేశారు. నాకు ఆయన ప్రార్థన చాలా నచ్చింది. గాని మరలా క్రీస్తును నమ్మాలని సిద్ధపడలేదు గాని ఆయన నన్ను వదిలిపెట్టలేదు. లంచ్ సమయంలో ఆయన నన్ను పిలిచాడు. నాకు చిరాకు కలిగింది. ఆయన ఉండే గదికి నన్ను తీసుకొని వెళ్ళారు. క్రీస్తును గురించి చిలా విషయాలు వివరించి క్రీస్తును రక్షకునిగా అంగీకరిస్తే పాపం పట్ల జయం. నిత్య జీవం లభిస్తాయని వివరించారు. ఎన్ని మాటలు చెప్పినా క్రీస్తును నమ్మవద్దని నిశ్చయించు కొన్నాను. ఆయన వాక్యం చెప్పి ముగించి కళ్ళు మూసి ప్రార్థన చేశారు. ఆ దైవజనుడు ఆత్మ పూర్ణుడై నాతో సూటీగా మాట్లాడారు. ప్రతి మాట నా హృదయాన్ని తాకింది. ప్రియ తమ్ముడా, నీ జీవితము ఏ స్థితిలో ఉ న్నదో నీవు గ్రహించావా? ఎంత పాపపు స్థితిలోనికి దిగజారిపోతావో తెలిసికున్నావా? ఎంత పాపినైన క్షమించి క్రీస్తు ప్రేమించి ఆదుకోగలరని నమ్మగలవా? నీ జీవితాన్ని విలువైన గౌరవనీయమైన జీవితముగా మార్చగలడని నమ్ముతావా? ఈ మాటలు నన్ను కదిలించాయి. పశ్చాత్తాప హృదయంతో గట్టిగా ఏడ్చాను. నా పాత రోత అసహ్యకరమైన జీవితం నా తల్లిదండ్రులు ద్వేషించి ఇల్లు వదిలి పొమ్మన్న నిరాదరణ జ్ఞాపకం వచ్చి దు:ఖపడి ప్రార్థన

చేశాను. ఆ రోజు 3 గంటల సమయంలో 1991వ సం॥ సెప్టెంబరు 26వ తేది నా జీవితంలో క్రీస్తు ప్రవేశించారు. సిగ్గుపడకుండా 200 మంది విధ్యార్థుల సమక్షంలో నా చేతిని ఎత్తి సమ్మతిని తెలిపాను. క్రీస్తును నా స్వంత రక్షకునిగా బహిరంగంగా స్వీకరించాను. నా చేయి ఎత్తి నా సమ్మతిని తెలియజేసిన స్థితిని గమనించి ఆ దైవజనుడు నన్ను దగ్గరకు పిలిచాడు. క్రీస్తును నమ్మిన వారి సహవాసంలో క్రమంగా పాల్గొని దేవునిని నమ్మకంగా ప్రేమించి వెంబడించాలని హెచ్చరించారు. ఆ రోజుల్లో ప్రతి మంగళవారము ఇ.యు. కార్యక్రమాలు జరుగుచున్నవని నన్ను తప్పక రమ్మని ఆహ్వానించారు. కొంత కాలము ఆ సహవాసంలో పాల్గొని బైబిలు ఎట్లు చదవాలో ప్రార్థన ఏ రీతిగా క్రమంగా చేయాలో సహవాసం ద్వారా తెలిసికొని ఆనందంగా విశ్వాస యాత్రను కొనసాగించాను. ఆ రోజుల్లో యువతి యువకుల కొరకు ఆత్మీయ పాఠాలు నేర్పుటకు కస్టమ్స్ ఆఫీసరుగా పని చేయుచున్న జూలియస్ గారు బోధ చేయగా క్రీస్తు ప్రేమతో సాగిపోయాను. అనుకోని రీతిగా ఆయన బెంగళూరు బదిలీ కాగా నన్ను తోటి విశ్వాసులకు అప్పగించి నేను ఆత్మీయంగా వెనుకంజ వేయక క్రీస్తు భక్తి సాగిపోవాలని కోరారు.

ఉద్యోగపరంగా ఎం.ఎ హిందీలో పూర్తి చేశాను. కాని ప్రభువు నన్ను సేవకు రమ్మన్న విషయం నన్ను ప్రేరేపించగా ఉపవాసముండి ప్రార్థన చేశాను. నా జీవితం పట్ల ఆయన చిత్తం బయలు పర్చమని దీనంగా వేడుకున్నాను. కనీసం 6 నెలలు ప్రార్థన చేశాను, ఒక రోజు ఆది వారం డైలీ బ్రెడ్ పుస్తకంలో అనుదిన ధ్యానంలో ఉన్న వాక్యం నన్ను సేవకు రమ్మని ప్రోత్సాహమిచ్చింది.

“మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి వెళ్లి సువార్తను ప్రకటించుడి” మార్కు 16:15 మాట ఆధారంగా నేను సేవకు సిద్ధపడిపోయి తోటి విశ్వాసులతో నా భావాలు పంచుకున్నాను. ఆ స్థానిక సంఘ పాస్టరు గారు బాబు నీకు వివాహమయిందా? లేనిచో సేవలోకి రావాలంటే చాలా క్లిష్ట పరిస్థితులెదుర్కోవాలి. ఆ మాటలతో నాకు నిరుత్సాహం కలిగింది. కలవరంగా ఉండి ఆ తరువాత ఆదివారం చర్చిలో ప్రభువు చిత్తము ఆ రోజు ప్రసంగం ద్వారా నిర్ణయించుకోవాలని తలంచాను. ఆశతో నిర్ధారించుకొనుటకై ఎదురు

చూస్తూ ఉండగా సూటిగా పాస్టరు గారు మాటల ద్వారా బాబు నీవు దేవుని సేవలో జీవించాలి అన్నారు పరమానందం కలిగింది. ఆ తరువాత కూడా భోజన మూర్తి గారి ప్రార్థనా కూటాలలో మరింత స్పష్టంగా నిరూపించుకున్నాను నన్ను అప్రయోజకునిగా సేవ అని అంటున్నానని ఇల్లు విడిచి వెళ్ళిపోమన్నారు. నేను మతం మారానని అమ్మ కూడ నన్ను నిరాకరించింది. కేవలం దేవుని వాగ్ధానాలను నమ్మి దేవుని వాక్యమే నన్ను బ్రతికించింది. బాధలో నాకు తగిన ఓదార్పునిచ్చింది. ప్రతిచోట సాక్షిగా ఉండాలి. ప్రపంచానికి క్రీస్తే నిజ దేవుడని చాటాలనే ఆరాటము ప్రేమ నన్ను బలవంతం చేయసాగింది. ఇక స్వకీయుల ప్రేమహీనత నిరాదరణను సహించలేక ఇల్లు వదలి వచ్చేసి ఒక క్రైస్తవ సంస్థను వెదకి వెళ్ళి నా పరిస్థితిని వివరించి ఆశ్రయం కోరాను. నా రక్షణానుభవాన్ని పంచుకున్నాను. కనీసం మూడు సం॥లు నన్ను సేవలో ఉపయోగించుకొని కూడా నీ సాక్ష్యం రాడికల్స్ గతంగా ఉంది. సరైన మారుమనస్సు లేదనే నెపంతో నన్ను పంపివేశారు. చాలా దు:ఖ భారంతో కొన్ని బట్టలు తీసుకొని తిరిగి అన్నయ్యల ఇంటికి వచ్చాను. మెట్ల దగ్గర నిల్చుని యేడ్చాను. ప్రభువా నా పరిస్థితి ఏమిటి? ఏమి చేయాలి? ఆపత్కాల సమయంలో ఆదుకొని ఆదరించే దేవుని మాటలను ప్రసంగీకుని ద్వారా విని దేవుడే నాకు అభయ మిస్తున్నారని తలంచి ప్రార్థించి నా ప్రాణమా నాలో నీవు ఎలా కృంగి యున్నావు. యెహోవా యందు ఇంకను నిరీక్షణ యుంచుము. దావీదు మాటలను జ్ఞాపకం తెచ్చుకొని దేవుని కొరకు జీవించాలని ఎన్ని శ్రమలు, బాధలు నిరాదరణలు ఎదురైనా పౌలు చేసిన సేవానుభవాలు నాకు స్ఫూర్తినిచ్చాయి. బైబిలు కాలేజిలో చేరి మరికొన్ని మెళకువలతో సేవ ఆరంభించాలని దృఢ నిర్ణయం చేసుకు న్నాను. ప్రభువు ప్రేమను బట్టి కొందరు విశ్వాసుల ప్రేమ సహకారమం దించారు. ఒక విశ్వాసీ బైబిలు కాలేజి ప్రవేశానికి టికెట్ కొనిచ్చాడు. బైబిలు హౌస్‌ను చూపించాడు. నాగాలాండులో సేవ చేయు విశ్వాసిని కలుసుకున్నాను, నన్ను ప్రేమించక ముందు నన్ను అన్ని కోణాలలో పరీక్షించేవారుండేవారు. సరే బాబు నీవు ఒక నాతోపాటు ఉండాలి ఆ తరువాత సహాయపడగలను అన్నారు. చాలా బిజీగా ఉన్నాను అన్నాడు నన్ను అన్ని విషయాలలో విశ్వాసాన్ని

గమనించుటకు వ్యక్తులను నియమించాడు. ప్రభువు నాతో ఉండి అన్ని పరీక్షలలో నుండి నన్ను గెలిపించి మంచి సాక్ష్యము ఇచ్చే రీతిగా దీవించారు. ఏదో రీతిగా కాలేజిలో సీటు పొందాను. గానీ నిత్యావసరాలు ఏది నాకు లభించేది కాదు. కనీసం సబ్బును కూడ నోచుకోలేదు. ఎవరు చూడని సమయంలో చిన్న చిన్న సబ్బు ముక్కలు ఏరుకొని బట్టలు ఉదుకొని స్నానం చేసేవాడిని చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాను. స్థానికంగా ప్రార్థన కూడికలలో భక్తి గీతాలు పాడేవాడిని. తెలిసినవారు నన్ను ఆహ్వానించి కొంత సొమ్ము చేతిలో పెట్టేవారు. నెలకు మూడు రోజులు కాలేజి నుండి బయటకు వెళ్ళుటకు ఆహ్వానించేవారు. అవసరాలు తీర్చబడుతున్నవి.

నాతో పాటు చదివే 50 మంది విధ్యార్థులలో 50 మంది నాగాలాండుకు చెందినవారు. ఒక దైవజనుడు మాకు పాఠాలు చెప్పు సంధర్భంలో మీలో ఎవరైనా మంగోలియా వెళ్లగలరా? అని ప్రశ్నించాడు. మంగోలియా రష్యా చైనా మధ్య ఉంటుంది. అక్కడ బౌద్ధ మతస్తులు ఉంటారు. రెండవదిగా అండమాను నికోబారు దీవులకు ఆహ్వానముందని తెలిపారు. ఆ ప్రాంతానికి వెళ్ళుటకు ఇష్టమైతే రెకమెండు చేస్తామని తెలిపారు. ఖర్చులు భరిస్తామని తెలిపారు. ఎవరి సంస్థలో పని చేయాలనిపించలేదు. గత అనుభవాలు నాకు చేదుగా ఉండి బాధన వేధన కలిగించినందున వెళ్ళాలనిపించలేదు. దేవుని హస్తము నాకు తోడుగా ఉన్నందున బైబిలు కోర్సు పూర్తి చేసుకున్నాను. ఆ తరువాత నేను ఏమి చేయాలి? ఎటు వెళ్ళాలి అని ఆలోచించి దేవుని చిత్తం కొరకు ప్రార్థించాను. అనుకోని రీతిగా చిత్తూరులో నాతో పాటు చదివిన స్నేహితుని కలిశాను. ప్రభువును ప్రార్థించినందుకు చిత్తూరు ప్రార్థన కూటములకు ప్రవేశం లభించింది. ఆ ఉజ్జీవ సభలకు స్పీకరుగా కన్యాకుమారీ నుండి వచ్చిన దైవజనుడు మీలో ఎవరైనా విదేశాలలో దేవుని సేవ చేయగలరా అని ప్రశ్నించి వెళ్ళేవారికి ఆర్థిక సహాయం చేస్తానన్నారు. నా ప్రార్థనకు ప్రభువు జవాబిచ్చాడు ఆ రీతిగా అండమాను దీవులకు చేరాను. దేవుని చిత్తం స్పష్టంగా ఉందా అని ప్రశ్నించి కేవలం చార్జీలకు డబ్బులు ఇచ్చి పంపారు. డబ్బులు అదనంగా అవసరమే గాని నాకు ఇవ్వలేదు. ఒక షిప్పులో 7 అంతస్థులు

ఉంటాయి. ఎ.సి. కూడ ఉంది 3000 రూ ఇచ్చి టికెట్టు కొనిచ్చి పంపాడు. అండమాను ప్రాంతాలకు ప్రయాణము చేయు కాలము కనీసం మూడు రోజులు పట్టేది. దేవుని వాగ్ధానాలను నమ్మాను.

నీవు నా సొత్తు జలములలో దాటునపుడు నీతో ఉంటాను. ఎన్ని కష్టాలు వచ్చినా నేను నీకు తోడుగా ఉంటాను అన్న వాడ్ధానం మరువలేదు. 1995 వ సం॥లో అండమానులో చాలా కష్టాలు బాధలు ఎదుర్కొన్నాను.నన్ను చేర్చుకున్న విశ్వాసీ బాబు ఎందుకు ఈ బాధలు అనుభవిస్తావు తిరిగి వెళ్లిపో అన్నాడు. ప్రభువా నీ సేవ చేయాలని ఇన్ని కష్టాలు పడుతున్నాను. నన్ను వీరంతా కుక్కను తరిమినట్లు తరుముచున్నారు నీవు నా పట్ల దయచూపు అని ఏడ్చి ప్రార్థించాను. వెంటనే నాపై ఒక వ్యక్తి జాలిపడి చిన్న స్థలం చూపించాడు. ఒక విశ్వాసీ నాకు చూపిన స్థలం ప్రక్కన గొప్ప భవనం నిర్మించుచుండగా ఒక ధనవంతుడు గవర్నరు గారిని అనుమతి అడిగి పెద్ద భవన నిర్మాణంలో సామానుంచిన స్థలంలో నాలుగు గోడలు గల ఖాళీ స్థలము నేనుండుటకు చూపించాడు. తలుపులు కూడా లేవు అక్కడ చీకటిగా ఉండగా ఒక క్రొవ్వొత్తి 5 రూపాయలు పెట్టి కొన్నాను. ఒక విశ్వాసీ నేను మద్రాసులో ఉండగా ప్రేమతో సేవకై వాడుకోమని 1000 రూపాయలు ఇచ్చాడు. ఒక బకెట్టు మగ్గు కొన్నాను. ఖర్చులకు వాడుకున్నాను. డబ్బులు అయిపోయాయి. నేను ఎలా జీవించాలి ప్రభువా అని ప్రార్థించాను. ప్రభువు తనను నమ్మిన బిడ్డలను విడువడు ఎడబాయడు గనుక ప్రతి సమయంలో ఆదుకునేవాడు. పెంతెకోస్తు సంఘం వారు చిన్న మందిరాన్ని నిర్మించుకొనుట గమనించి ఆ వరండాలో కూర్చున్నాను ఆ సంఘ పెద్ద నన్ను పలుకరించగా నా పరిస్థితి చెప్పాను. వాక్యం బోధించగలవా అని అడిగి 100 రూపాయలు కానుకగా ఇచ్చారు. దేవుని స్తుతించాను. ఆ సమీపంలో 750 రూపాయలు గల చిన్న ఇల్లు అద్దెకు లభించింది. ఏ రీతిగా అద్దె చెల్లించాలో తెలియలేదు ప్రార్థించాను. సువార్త పత్రికలు పంచుచు, పాటలు పాడుచూ శుభ్రంగా బట్టలు ధరించి వీధిలో సేవ ఆరంభించాను. రెండు నెలలు సువార్త చేసి తిరిగి రానందున రెండు నెలల అద్దె 1500 వెంటనే ఇవ్వాలని తిట్టసాగింది. నాకు చాలా దు:ఖం

కలిగింది. నన్ను సేవ చేయమని చెప్పిన దేవుడు కష్టాలను ఎదుర్కొనుట అనుభవాలతో దు:ఖ పర్చుచున్నారని చాలా ఏడ్చాను. జాలి కృప గల దేవుడు నీవు వెంటనే పోస్టాఫీసుకు వెళ్ళి సంప్రదించు అనే స్వరం విన్నాను. కాకుల సహాయంతో ఏలియాను పోషించిన దేవుడు నన్ను పోషించలేడా? దేవునికి అసాధ్యమైన దేమైనా కలదా? అసాధ్యాలను సుసాధ్యము చేయగలవాడు. అవసరాలలో ఆదుకునే దేవుడు ఆపత్కాలములో తన పర్ణశాలలో దాచు దేవుడు కునుకక కాపాడే దేవుడున్నాడు. గొప్ప నిరీక్షణతో పోస్టు మాస్టరును సంప్రదించి నా పేరున ఉత్తరము గాని, మని ఆర్డరు గాని వచ్చిందా అని అడుగగా నా పేరున ఉన్నదని చేతికిచ్చారు. అది ఉర్దు బాషలో రాసిన చెక్ 12 వేల రూపాయలు పంపిన వ్యక్తి పేరు లేదు గాని వివరాలు ఉన్నవి. ఇది వేరే దేశస్థులు పంపారని తెలిపాడు. అందు వివరాలు చాలా అద్భుతంగా ఆశ్చర్యం కల్గించింది. దేవుని కార్యాలు మానవులకు అర్థం కావు. రవి జెకర్యా గారి సహవాసంలో కొందరు విదేశంలో సేవ చేస్తున్న సేవకుల పేర్లు చిటీలలో వ్రాసి తీయగా నా పేరు తగిలింది. ప్రభువు అత్యవసర పరిస్థితులలో నాకై డబ్బు సిద్ధపరిచారు. వెంటనే ఇంటి అద్దె చెల్లించాను. నేను క్రమమైన జీవితానికి అలవాటయిన వంటనే నాకు భక్తి గల భార్య లభించాలని తోడుగా సేవ చేసే విశ్వాసీ కొరకు ప్రార్థించాను. నా రంగు నలుపు నాకు కూడ చిన్న చిన్న కోరికలు ఉండేవి. నాకు పెండ్లి కాదని కొందరు అనేవారు. ఈమేయిల్ ద్వారా సంప్రదించగా విశ్వాసులైన తమిళ పోలిసు కమీషనర్ గారి అమ్మాయి నిషా అడ్రసు లభించగా పరస్పరము మా సాక్ష్యాలను పంచుకోగలిగాము. భారత దేశానికి చెందిన విశ్వాసి భర్తగా కావాలని కులాల పట్టింపు లేదన్నది. వెంటనే 7 పేజిల వివరాలు సాక్ష్యం పంపింది. జగత్తు పునాది వేయబడకముందే తన సంకల్పంలో మమ్ములను జత చేసినందున పరిశుద్ధ వివాహము దేవుని కృపలో దీవెనలతో జరిగింది. 6 సంII అండమానులో సేవ చేసిన తరువాత తిరిగి ఆంధ్రా విజయవాడ చేరాను. నా భార్యకు కానుపు సిజేరియన్ అయినందున ప్రమాద వశాత్తు కడుపులో కత్తెర ఉంచినందున చాలా బాధపడింది. తిరిగి ఆపరేషన్ చేసి తీశారు. మరొక సారి గడ్డ వల్ల ఆపరేషన్ చేశారు. 6 నెలల

శ్రమ అనుభవించింది. ఎన్నో శ్రమలు నిందలు కష్టాల నుండి దేవుడు తప్పించి నేడు హైదరాబాదులో ప్రత్యేక సేవ ఇచ్చి అద్భుత రీతిగా వాడుకొనుచున్నారు. ఇద్దరు అమ్మాయిలు ప్రభువు కొరకు జీవించాలని ఆశిస్తున్నాము. అజ్ఞానంగా జీవించక జీవం కలిగి జీవించుటకు ప్రభువే సహాయం చేస్తున్నారు. నా భార్య నిషాకు పాటలు వ్రాసి పాడే తలాంతునిచ్చారు. దేవుని కొరకు జీవిస్తున్నాము.

చివరిగా పౌలువలె కష్టాలు భరించినను మమ్ములను ఆత్మ జాలరులనుగా నిలిపారు. ప్రభువు దీవెన సదాకాలము ఉండును గాక.

ఈ సాక్ష్యం చదివిన వారిని దేవుడు దీవించును గాక.

# 8. వైవాహిక జీవితంలో పదహారు సంవత్సరాలుగా డాక్టరుగా బిడ్డలు లేకపోయినా ప్రభువు నన్ను కనికరించి గర్భము తెరచి నాకుటుంబాన్ని దీవించి గొప్ప సాక్షిగా నిలిపారు.

నీ దేవుడైన యెహోవానగు నేను భయపడకుము. నేను నీకు సహాయము చెసెదనని చెప్పుచూ నీ కుడి చేతిని పట్టుకొనుచున్నాను. యెష 41:13

**డాక్టర్ షీలా రామ్, హైదరాబాదు**



పరిచయము - ప్రభువు గొప్ప దేవుడు నా జీవితంలో అద్భుతం చేసి నా భర్త నేను మా బాబు సజీవ సాక్షులుగా జీవించు ధన్యతనిచ్చారు. ఏ రీతిగా స్తుతించాలో తెలియకపోయినా ప్రతి చోట నమ్మకమైన సాక్షులుగా నిలిపారు. ఆయనకే సదా స్తుతి కలుగును గాక.

నా సజీవ సాక్ష్యాన్ని డ్యూక్ జయరాజు గారు చేసిన ఇంటర్వ్యూలో అసంకల్పితంగా నా హృదయం నుండి పలికిన మాటలకు అక్షర రూపంలో ఈ పుస్తకంలో పొందుపరచిన నాకుటుంబ సాక్ష్యము గనుక ఇది దేవుని వలన జరిగిన సంభవంగా స్తుతిస్తున్నాను.

నా బాల్యం విజయవాడ దగ్గర మధిరలో గడిపాను. మా తల్లిదండ్రులు ఇద్దరు మంచి డాక్టర్లుగా పని చేసి గొప్ప పేరు పొందారు. వారికి ముగ్గురము నేను తమ్ముడు దానియేల్, జాన్ అతి గారాభంగా గొప్పగా అత్యంత ప్రేమాను రాగాలు అందుకొని పెరిగాము. మా నాన్నగారు కాను కొలను ప్రభాకర్ రావుగారు గవర్నమెంటు డాక్టరుగా, అమ్మ సమీప గ్రామాలలో పేద ప్రజలకు గొప్ప డాక్టరుగా సేవ చేస్తూ సేవా దృక్పథంతో ఉండగా సరైన విద్య అందాలని నన్ను నా తమ్ముడిని మంచి క్రైస్తవ సంస్థలలో హస్టలులో నుంచి చదివించేవారు. పెద్ద తమ్ముడు మానసిక అంగ వైకల్యం వల్ల పని వారి పర్య వేక్షణలో అతి శ్రద్ధతో పెంచేవారు. రక్షణ అనుభవం లోతైన నడిపింపు రాలేదు గాని

అప్పుడపుడు అవసరాల కోసం క్రమం తప్పకుండా ప్రార్థించుకొనేవారము. ప్రత్యేక వసతులతో నన్ను నా తమ్ముడిని అడిగినది ఇచ్చి సంతోషపెట్టెవారు. లోటులేని లగ్జరిలతోనే పెరిగాము. అంత మంచి తల్లిదండ్రులకు బిడ్డలమైనందుకు నేను తమ్ముడు సదా దేవుని స్తుతిస్తూ నేడు కృతజ్ఞతతో జీవిస్తున్నాము.

2. మెడికల్ కాలేజి విద్య క్రీస్తులో రక్షణ

నాకు ఆంధ్రాలో చదువుట కన్నా మంచి కాలేజిలో మద్రాసులో చాలా ఫీజు కట్టి డాక్టరు కోర్సులో చేర్పించారు. సరిగ్గా మూడవ సంవత్సరం చదువులో ఉండగా మా నాన్నగారి అకాల మరణము నన్ను మా తమ్ముడిని, అమ్మను దు:ఖ సాగరంలో ముంచింది. నా జీవితం అయోమయ స్థితికి చేరింది. ఈ దు:ఖ భారాన్ని ఏ విధంగా తీసివేసికోగలనో అర్థము కాని స్థితిలో అవసరాలకు వాడే దైవ వాక్యం, ప్రార్థన నాకు ఆదరణ ఇస్తాయన్న చిన్న ఆశతో మా తండ్రి లేకున్నా పరలోకపు తండ్రి నెమ్మదినిస్తాడని ప్రార్థించి బైబిలు తెరచి చూడగా 54వ అధ్యాయం నా ముందు నిలిచింది. దేవుడే సూటిగా గాయపడిన నా హృదయానికి ఊరటనిచ్చి ఆదరిస్తున్నాడని మొదటిగా మనసారా ధ్యానించాను. ఇక నాకు ఆత్మీయ తండ్రి లభించాడన్న ఆనందం కలిగింది. నా పరిస్థితులన్ని నిరాశ పూరితంగా అస్థవ్యస్థంగా సవాళ్ళతో నిండియుండగా ఏది ఏమైనా సంభవించినా తండ్రితో చెప్పుకోగలనన్న వింత ధైర్యం, అభయం కలిగింది. నా గురించి చింతించే దేవుడున్నాడు. నా కొరకు శ్రద్ధ వహిస్తాడు నేను రోజు మాట్లాడుకోగలను అన్న దృఢ నిశ్చయత నిర్ణయం కలిగింది. 1988వ సంవత్సరంలో 20వ యేట పడక గదిలో కన్నీటితో ప్రార్థించాను. ఇంత కాలము విశ్వాసంతో నమ్మకంగా ప్రార్థించలేదని క్షమించమని పశ్చాత్తాపంతో నా బలహీనతలు తెలియక తెలిసి చేసిన పాపాలు క్షమించి నన్ను స్వంత బిడ్డగా చేర్చుకోవాలని ప్రార్థించాను. ప్రభువు తన బిడ్డను ఏరీతిగా బలపర్చు కోవాలో సరిగ్గా తెలుసు గనుక నా హృదయం తెరచి అడిగినపుడే మార్గం చూపించి ఆత్మీయంగా బలపర్చారు.

నేను చదివే కాలేజి క్రైస్తవ సంస్థ కాదు గాని, క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా కొందరు విశ్వాసుల బృందము, కాలేజి విధ్యార్థినుల రక్షణ భారము

గలవారై బైబిలు స్టడీ ఆరంభించారు. ఫ్రెండ్స్ మిషనరి ప్రేయర్ బ్యాండు మీషనరీలు వచ్చి బైబిలులోని సత్యాలు బోధించి రక్షణ అనుభవానికి సోపానాలు, రక్షణ అవసరత సవివరంగా బోధించగా ఆసక్తితో వారితో కాలం గడిపి వాక్యంలో అమూల్య నిధులు వాడుట తెలుసుకున్నాను. రక్షణానందంలో వారి సహచర్యంలో నా దిగులు దిగమింగుకోగలిగాను.

3. వివాహము : బిడ్డలు లేని జీవితము :

మా అమ్మ మా నాన్న గారి అకాల మరణంతో ఒంటరిగా ఉన్న నాకు వివాహ ప్రయత్నాలు చేయుటకారంభించింది. నా భర్త కె.యస్. రామ్ గారు క్రైస్తవ కుటుంబంలో క్రీస్తును నమ్మిన వ్యక్తి గనుక మంచి భక్తి గల డాక్టరును వివాహము చేసుకొనుటకు నా తల్లి ఆశిస్తుందని తెలిసి నేను రాముగారిని కలిశాను. మా మాటల్లో క్రీస్తుకే ప్రథమ స్థానమిచ్చాము. మాది పూర్తిగా అరేంజ్ చేయబడిన వివాహము పెద్దల అనుమతితో జతపర్చబడాలని వ్యక్తిగత ప్రార్థనలో భక్తి గలవాడు, ఉన్నత ఆశయాలు గలవాడు కావాలని కోరుకున్నాను. ప్రభువు తండ్రి లేని వారికి తండ్రిగా ఉండి జవాబిస్తాడు గనుక నా మనవి అంగీకరించాడు. నా భర్త మొదటిగా పెళ్ళి చూపులకు ఫిబ్రవరి 14వ తేదిన వచ్చాడు అదే రోజు సంశయం లేకుండా ఒకరినొకరము ఇష్టపడ్డాము. అది దేవుని సంకల్పమే. నా భర్తగారు వారి తల్లిదండ్రులతో సంప్రదించి సమ్మతి తెలిపారు. నేను కూడ మా అమ్మతో సరేనని చెప్పాను. ఫిబ్రవరి 28వ తేది 1989వ సంవత్సరంలో ఎంగేజ్‌మెంటు జరిగింది. అదే సంవత్సరం మార్చి 27న మాకు వివాహము నిర్ణయించి ఘనంగా మా అమ్మగారు చేశారు. పెళ్ళయిన తరువాత పిజి కోర్సు విశాఖలో నా భర్త తన చదువు కొనసాగించాడు. నేను కూడ మూడవ సంవత్సరంలో ఉండగా వివాహం అయింది. నా భర్త తన కాలేజిలో ఇవాంజిలికల్ యూనియన్ సహవాసంలో ఎదిగిపోయినందున నాకు ఆత్మీయ విషయలెన్నో తెలిపేవారు. సాధారణంగా వివాహం అయిన తరువాత బిడ్డలు కావాలన్న ఆశ అందరిలో ఉంటుంది. మా తల్లి, అత్త మామలు మాకు పిల్లలు కలిగితే చూడాలని ఆడుకోవాలని ఆశపడేవారు. మా చదువుల వల్ల మొదటి మూడు సంవత్సరాలు చదువులో గడిపాము. నెలకొకసారి కలిసికొనేవారము. ఆ తరువాత నా భర్తకు విదేశంలో ఉద్యోగం లభించింది.

నేను కూడ ఆయనతో వెళ్లి పిల్లల డాక్టరుగా కోర్సులో చేరాను. మా తల్లి గైనకాలజిస్టుగా చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాలలో 20 లేదా 23 సంవత్స రాల నుండి బిడ్డలు లేనివారికి బిడ్డలు కలిగే రీతిగా వైద్యం ఇచ్చేవారు. సిజెరియన్ కానుపులు అవలీలగా చేయుట కొన్ని వేల తల్లులకు ఆనందం కల్గించిన మా తల్లి నా కొరకు ప్రార్థించి దు:ఖపడేది. నా బిడ్డ కూడ డాక్టరు ఆమె గర్భము ఫలించలేదని ప్రార్థించేది. ఇస్సాకు జీవితంలో ఇదే అనుభవం కలిగింది.

ఇస్సాకు భార్య గొడ్రాలు గనుక అతడు ఆమె విషయమై యెహోవాను వేడుకున్నాడు. యెహోవా అతని ప్రార్థన వినెను గనుక రిబ్కా గర్భవతి ఆయెను.
ఆది 25:21

దేవుడు నా భర్త తల్లి, బంధువులు, క్రొత్తగా క్రీస్తును నమ్ముకున్న వారంతా ప్రార్థించారు. ఎందరో తెలిసిన విశ్వాసుల ప్రార్థనలు దేవుడు విన్నాడు గనుక అందరూ మాకు ఒక బిడ్డకు తల్లిగా ఉండాలని వేచి ఉండేవారు. మా ఇద్దరిని పలుకరించిన వారు మీకు వివాహమయి ఎంత కాలమయింది మీకు ఇంకా పిల్లలు కలుగలేదా అని అడిగేవారు. చాలా గాయపడేవారము.

ఆ తరువాత పిల్లలకై ట్రీటుమెంటు ఆరంభించాము. నాకు హార్మోన్లు సరిగా లేవని తేలింది. గర్భసంచి కూడ సమస్యగానే ఉంది. గొప్ప పేరున్న డాక్టర్ల ద్వార కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఖరీదైన ట్రీట్‌మెంట్‌తో వైద్యం చేయించుకున్నాము. సంతానం కొరకు చేయని ప్రయత్నం లేదు. ప్రార్థించుట మానలేదు. నిరీక్షణ కల్గియుండేవారము.

ఆశలన్నీ అడియాశలయ్యాయి. నిరుత్సాహాము కలిగేది. పెండ్లయిన 8 సంవత్సరాలు విదేశాలలో ఉండి ఇండియాకు తిరిగి వచ్చాము. మా తల్లి హైదరాబాదులో, విజయవాడలో, బెంగళూర్‌లో వైద్యం చేయించినా మార్పు కలుగలేదు. రెండు సంవత్సరాలుగా తీవ్ర ప్రయత్నాలు చేసి విఫలమయ్యాము ఆశ చావక ఇంకా మా తల్లి హైదరాబాద్‌లో మరోసారి వైద్యంకై ప్రముఖ ఆసుపత్రిలో ఒక ఉదయం 4:30 ని॥లకు అందరితో పాటు ఒక డాక్టరుగా వేచియున్న వేళలో ఐ.వి.యఫ్ వైద్యం కొరకు కనిపెట్టుచున్నప్పుడు కాస్త తగ్గించుకొని తల వంచుకొని కనిపెట్టుట బాధ కల్గించిననూ దేవుని చిత్తానికి లోబడి నా బాధ, శ్రమకు ఎప్పుడు అంతముందయ్యా, అని అడిగాను. ఆ క్షణం తలపైకి ఎత్తి చూడగా ఒక ప్రేమతో ఉన్న ఫోటోతో పాటు ఒక మాట

నన్ను విపరీతంగా ఆకర్షించింది. అది నా ఆలోచన దృక్పథాన్ని మార్చింది. ప్రకృతికి అపజయమెదురైతే మేమున్నాము ఇక్కడ. నేను అది చదివినపుడు ఒక తలంపు కల్గింది. దేవుడే ఓడిపోతే మేమున్నాము. నేను క్రైస్తవ విశ్వాసిగా ప్రకృతిని ఆరాధించను గాని సృష్టికర్తనే సేవిస్తాను. ప్రకృతిని సృష్టించిన దేవుడు సహజ పద్ధతులను సృజించిన దేవునిని నమ్ముతున్నాను. జీవమిచ్చుటకు తీసుకొనుటకు నా దేవునికే కలదని భావం కలిగింది. నా శరీరమంతా హార్మోనులతో నిండిన భావం కలిగింది. వెంటనే భర్తతో చెప్పాను. నాకు వైద్యం అవసరంలేదు ఇద్దరము దేవుని ప్రార్థించాము. క్రీస్తును నమ్మి భార్య భర్తల జీవితంలో చేసిన ప్రమాణాలను అనుసరిస్తూ నిబంధన నెరవేర్చుకొనుచూ కలిమిలో లేమిలో కష్టాలలో నష్టాలలో లోటులలో తోడుంటారు.

ఇక మా ప్రయత్నాలు మానుకొనిన తరువాత మా అత్తమామలు బంధువులు, తెలిసినవారు బిడ్డల కొరకు ప్రశ్నించగా అది మా చేతిలో పని కాదు కదా, దేవుడు మాత్రమే గర్భం తెరచు సమర్థుడు మానవ ప్రయత్నాలు వ్యర్థం అన్నాను. నేను నా భర్త ప్రార్థన చేసుకొని ధైర్యంతో, నిబ్బరంతో ప్రశాంత తో జీవించుటకు అలవాటు చేసికోగలిగాము.

అంజూరపు చెట్లు పూయకుండినను ద్రాక్షచెట్లు ఫలింపకపోయినను ఒలీవచెట్లు కాపులేకయుండినను చేనిలోని పైరు పంటకు రాకపోయినను గొఱ్ఱలు దొడ్డిలో లేకపోయినను సాలలో పశువులు లేకపోయినను, నేను యెహోవాయందు ఆనందించెదను నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషించెదను. హబక్కూకు 3:17

ఈ వాక్యం ఆదారంగా మా మనస్సులను నిబ్బరపరచుకున్నాము. దేవునిని స్తుతించుట నేర్చుకున్నాము. మా కాలాన్ని దేవునిలో ఆనందంగా గడుపుతున్నాము. నేను స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలలో పని చేయుట నిమగ్న మయ్యాను. బిడ్డలు లేరనే మాటను వాయిదా వేయగలిగాను. ఆపరేషన్ మోబిలైజేషన్, క్రిష్టియన్ బ్రాడ్ కాస్టింగ్ నెట్‌వర్క్ విభిన్న కార్పోరెట్ ఆసుపత్రు లలో వైద్య వృత్తి కొనసాగిస్తూ మెడికల్ క్యాంపులలో చురుగ్గా పాల్గొనే దానను. వాలంటరీ సేవలు చాలా ఆనందం కలిగించేవి. వివిధ విశ్వాసుల బృందాలతో పరిచయాలు, మంచి ప్రార్థన సమావేశాలు, చాలా ఊరటనిచ్చి ఆత్మీయంగా అభివృద్ధి సాధించుకోగలిగాము. ముఖ్యంగా ఎవాంలికల్ మెడికల్ ఫెలోషిప్‌లో

ప్రముఖ పాత్ర వహిస్తూ బైబిలు స్టడీలో పాల్గొని మంచి విలువలు గల క్రైస్తవ విలువలు గల డాక్టర్లుగా తీర్చిదిద్దబడుటకు ప్రయత్నించేదానిని.
హైదరాబాదులో ఉన్న ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజిలలో విధ్యార్థినులతో సువార్త బోధలు ప్రార్థనలు నాకు ఆహ్లాదాన్ని కలిగించగా దేవుని స్తుతించాను. నా గురించి ఆలోచనలతో తల్లి ఒంటరి జీవితంలో చాలా దిగులు పడేది. ఆరోగ్యం నిర్లక్ష్యం చేయగా తన 63వ యేట 2004వ సంవత్సరం డయాబేటిస్, రక్తపోటుతో బాధపడి మరణించగా నాకు నా తమ్ముడికి తీవ్రమైన గాయమైంది. నా వివాహము ఘనంగా అమ్మ నిర్వహించింది. బిడ్డలు కలగాలని చూడాలని చాలా కనిపెట్టింది. మా ఇద్దరికి తల్లిదండ్రులు దూరమైన బాధలో దేవుని ప్రేమ ఆదరణ మాకు ఆధారమయింది. మా పెద్ద తమ్ముడు మాట్లడలేడు, తన పని తాను చేసుకోలేని అసహాయుడు, అతని బాధ్యత నేను తీసుకోవల్సి వచ్చింది. తమ్ముడు జానీ భార్య రేచల్ ఇంజనీరుగా అమెరికాలో వర్జీనియాలో స్థిరపడ్డారు. నా తల్లి నా పెద్ద తమ్ముడు డానీ కొరకు గొప్ప ప్రణాళిక సిద్ధపర్చింది.

మా తల్లి మరణము 2004 ఫిబ్రవరిలో మా తల్లి మరణించగా అదే సంవత్సరం నవంబరులో నెలసరి ఆగిపోయింది. నెలసరి క్రమం కొరకు మందులు వాడేదాన్ని ఈ విషయమై నా స్నేహితురాలితో అడుగగా ఎందుకైనా మంచిది గర్భ పరీక్ష చేయించుకో అని సలహా ఇచ్చింది. ఆమె మాటలు స్ఫూర్తినిచ్చి నందున ఆ పరీక్ష చేయించుకున్నాను. దేవునికే మహిమ కలుగును గాక, వివాహమయిన సుధీర్ఘ 16 సంవత్సరాలకు దేవుడు గర్భఫలం ఇచ్చాడు. మా అమ్మ చనిపోయిన తరువాత దేవుడు మమ్ములను జ్ఞాపకం చేసుకున్నాడు. అనుకోని కార్యాలను సుసాధ్యం చేయగల దేవుని హస్తము నాపై ఉందని గ్రహించాను. ఈ వార్తకు పరమానందభరితురాలనై నా స్నేహితులకు, బంధువులకు, ఆత్మీయులకు, విశ్వాసులకు నా కొరకు ప్రార్థించిన పాస్టర్లకు నేను పరిచర్య చేసిన ప్రార్థనా గుంపులతో సభ్యులతో చెప్పుకొనగా ఆశ్చర్యపడి దేవుని స్తుతించారు. అందరూ సుఖ ప్రసూతి కొరకు ప్రార్థించసాగారు అంతా సవ్యంగా ఉందని ఆనందించే తరుణములో సాతాను శోధన ఎదుర్కొన్నాను. సాతాను ఆనందము దొంగిలించుట మనస్సాక్షిని చంపుట దేవుడిచ్చు ఆశీర్వాదమును నాశనం చేయాలని చూస్తాడు కాని దేవుడు జయమిస్తాడు. మూడవ నెలలో ఉండగా రక్త స్రావము సంభవించింది. ఆగకుండా రక్త

స్రావం కలుగుట ప్రమాదమని గుర్తించాను. మనసులో ప్రార్థించుకొని పండుకొనగా ఉదయం కల్లా దేవుడు స్వస్థపరిచాడు. బాధ తగ్గి నెమ్మది కలిగింది ప్రభువు తలుపు తీయగా మూయలేరు, తలుపు మూయగా ఎవరు తెరువలేరు మన కాలగతులు దేవుని ఆధీనంలో ఉంటాయి. నన్ను తల్లిగా దీవించదలచిన నా రక్షకుడు ఆపద కలిగించగలడా? ఆయన అబద్దమాడుటకు నరుడు కాదు నేను నమ్మిన ప్రభువు నమ్మదగిన దేవుడు. ఆ ఉదయం నా స్నేహితురాలితో జరిగిన విషయం చెప్పి బిగ్గరగా ఏడ్చాను. తరువాత డాక్టరును సంప్రదించగా స్కాన్ చేశారు. నాకు సంభ వించిన రక్త స్రావంలో పెద్ద గడ్డలు చూచాను. డాక్టరుగా నా ఆందోళన వర్ణించలేను. నేను ప్రభువుతో మాట్లాడాను నాకు పుట్టబోయే బిడ్డను తీసుకోదలిస్తే నాకు ఎందుకు గర్భమిచ్చి సంతోష పెట్టావు. గతంలో అందరికి నా కొరకు ప్రార్థిచమని కోరాను. ప్రార్థన ఒక్కటే విశ్వాసికి మంచి ఆయుధము, అండ, ఆదరణ, స్కాను తీసిన వ్యక్తి నాతో చెప్పిన మాట ఆశ్చర్యం కలిగించింది. మరొక అద్భుతాన్ని ఎదుర్కొన్నాను. గర్భస్రావమయిన ఆధారాలు స్కేలులో కనబడలేదు అని చెప్పి నా గర్భంపై పిండంకు జీవమున్నదండి గుండె చప్పుడు వినిపిస్తుందన్నారు. నా గుండెలో కృతజ్ఞతా భావం ప్రభువు పట్ల ఉప్పొంగింది.

చివరకు నన్ను బెడ్‌పై విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇచ్చారు. తరువాత మరొక శోధన నా సెర్వికు్స వదులుగా ఉన్నందున ఆపరేషన్ చేయవల్సి వచ్చింది. నాకు అపుడు 35 సంవత్సరాలు హైరిస్క్ ప్రెగ్నెన్సీ అన్నారు. అదనపు పరీక్షలు చేయించుకోవల్సి వచ్చింది. ఒక పరీక్షలో పుట్టబోయే బిడ్డ మానసిక అంగవైకల్యం రావచ్చునని నన్ను భయక్రాంతుల్ని చేశారు. మా అందరి ప్రార్థనలు తీవ్రం చేశాము. పట్టుదల ప్రార్థన ఎడతెగని ప్రార్థన కొనసాగించాము. దేవుని కట్టడలు నేర్చుకొనుటకు శ్రమ నొందుట నాకు మేలాయెను. నీ వాక్యం నన్ను బ్రతికించింది బాధలో నాకు నెమ్మది కలిగించింది. కొందరు స్నేహితులు నాకు సలహ ఇచ్చినదేమనగా నీకు ఇప్పటికే 35 సం॥ ఎన్నో పరీక్షలు చేయించుకున్నావు, మానసికంగా అలసిపోయావు, నాకు సరైన బిడ్డ పుట్టకుంటే సహించగలవా, గర్భస్రావం చేయించుకో అన్నారు. నా భర్త నాకు అండగా ఉంటూ అభయమిచ్చేవారు, అందుకు నేను కృతజ్ఞత కల్గి యుంటాను. శీలా, నీవు ఈ ప్రయత్నం చేయవద్దు దేవుడి చిత్తమెలా ఉంటే

అదే మనస్ఫూర్తిగా అంగీకరిద్దాం, కలిసి ప్రార్థించుకుందామన్నారు నా భర్త. వినయంగా దేవుని సహాయం అడిగి ఊరట చెందాము, ధైర్యంగా కనిపెట్టి ప్రార్థనలోనే గడిపి నెమ్మది పొందాలని నిర్ణయించుకున్నాము.
ఆ తరువాత 2 వారాలు గడిచాయి. స్కానింగు చేయించుకొనగా అంతా మంచిగానే ఉందన్నారు. ప్రభువు మా ప్రార్థనలు విన్నారని విశ్వాసం కలిగింది. అల్ట్రా సౌండు స్కానింగులో అంతా చక్కగా ఉందన్నారు. దేవునికే మహిమ కలుగును గాక. ఇక 7వ నెల గర్భవతిగా ఉండగా బిడ్డ ఎలా పుడతాడో అన్న భయం ఆవరించింది. అన్ని అవయవాలు సరిగా ఉన్నాయా అనే పరీక్షలు 2 సార్లు చేయించాను. రిపోర్టు మంచిగానే వచ్చింది. హైదరాబాద్ ఫెర్నాండెస్ ఆసుపత్రిలో చెక్ అప్ కోసం వెళ్ళాను. గతంలో 8 సంవత్సరాలుగా వైద్యం చేసిన మెడికల్ టీమును సంప్రతించాను. ఒకవేళ ఉందుగానే సిజెరియన్ చేయించుకొని అనుకున్న తేది కన్నా ముందుగానే బిడ్డకు క్షేమంగా పుట్టుక ఇవ్వగలనా అని అడిగాను. నా ప్రసవ సమయం ఆగష్టు అని తెలుసు నేను డాక్టర్లను సంప్రదించిన తేది జూన్ 22వ తేది. నేను ఇంటికి వెళ్ళి నిద్రపోయాను 23వ తేది మరోసారి రక్త స్రావమయింది. సమస్యలు, శోధనలు, ఆందోళనలలో నేను ఉక్కిరి బిక్కిరి అయ్యాను. ప్రభువు నా పట్ల దయచేపి సంరక్షించగలరనే దృఢ విశ్వాసం నాలో కలవరాన్ని అణిచిపెట్టింది. నా కడుపులో గందరగోళం ఆరంభమయింది. మెలికలు తిరుగుతుంగా నేను ఏమిచేయలేని అసహాయురాలనయ్యాను.

నా భర్త నన్ను తన చేతులతో మోసుకొని కారులో పెట్టి వెంటనే ఫెర్నండెస్ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. సరిగ్గా 7 నిమిషాలలో చేరాము. సిజెరియన్ ఆపరేషన్‌కు సిద్ధం చేశారు. మగ పిల్లవాడిని పొందామనే ఆనందం కలిగింది. చాలా తక్కువ బరువుతో పుట్టాడు. 1.5 కె.జి ఉన్నాడు. ఆ పరిస్థితిలో 72 గంటలు గమనించాలి. చాలా బలహీన స్థితిలో ఇన్‌టెన్సివ్ కేర్ తప్పక కావాలన్నారు. పరీక్షలకు అంతం లేదా దేవా అని దు:ఖంతో ప్రార్థించాను. బాబుకు ఊపిరి సరిగా రానందున నెల రోజులు ఆసుపత్రిలో గడిపాను. నాకు ప్రభువు సన్నిధి మాత్రమే తోడుగా ఉండేది. ప్రార్థన నాకు ఊరట నిచ్చేది. ఎందరో ప్రార్థిస్తూ ధైర్యం చెప్పేవారు. విశ్వాసుల అండ బహు ధైర్యం కలిగించేది. కంటిలో తేడా ఉందన్నారు. కాలానికి ముందుగా పుట్టుట వల్ల

లోపాలు వచ్చాయి. బాబుకు ఆపరేషను చేయాలన్నారు ఎన్నో మిషన్లు పెట్టారు అద్భుత రీతిగా అన్ని పరీఓలలో విజేతగా నిలిచి దిగ్విజయంతో ఇల్లు చేరాడు. వింతైన అద్భుతాన్ని ఎదుర్కొన్నాము. ఆ బిడ్డ సుఖంగా ఉండి బరువు పెరుగుట ఆరోగ్యంగా జీవించే రీతిని బట్టి చాలా ఆశ్చర్యంగా ఉండగా ప్రతి క్షణం స్తుతించేవారము. నా భర్త బంధువులకు క్రీస్తును గురించి అంతగా తెలియదు. ఈ అద్భుతాన్ని చూస్తు మా ప్రార్థనల వలన క్రీస్తు చెతంకు నడిపించిన రీతిని బట్టి నేను నాభర్త ఎంతో ఆనందించి దేవుని స్తుతించాము.

నా పరీక్ష సమయంలో ప్రభువు బిడ్డకు ఇచ్చిన వాగ్దానం ఒక ప్రవచనాత్మక సందేశం నాకు మిక్కుటమైన ఆయాసం నిరాశ మనోవ్యాధి అత్యధిక ధైర్యం కలిగించింది.

అట్టి సంగతులు ఎవరు చూచిరి? ఒక జనమును కనుటకు ఒకనాటి ప్రసవవేదన చాలునా? ఒక్క నిమిషములో ఒక జనము జన్మించునా? సీయోనునకు ప్రసవవేదన కలుగగానే ఆమె బిడ్డలను కనెను. యెషయా 66:7

ఇంకొక సారి నెల రోజులు యన్.ఐ.సి.యులో ఉండగా భక్తుడు వాక్య భాగం ఇచ్చాడు.

యెహోవా అను నేను దానిని కాపుచేయుచున్నాను ప్రతినిమిషమున నేను దానికి నీరు కట్టుచున్నాను ఎవడును దానిమీదికి రాకుండునట్లు దివారాత్రము దాని కాపాడుచున్నాను. యెషయా 27:3

ఇశ్రాయేలును కాపాడువాడు కునకడు నిద్రపోడు, కీర్తనలు 121

నా కష్టమందు బాధలందు ఆదరణతో పాటు సహ విశ్వాసుల అభయవాక్కులు బైబిలు వాగ్దానాలందించుట నా విశ్వాసాన్ని రెట్టింపు చేశాయి. నా ప్రార్థన జీవితము బాగా పదును పెట్టబడింది. సువర్ణము అగ్ని వలన పుటము వేయబడిన రీతిగా మరింత కాంతివంతమైన విశ్వాస జీవితం నేడు కొనసాగిస్తున్నాను. నా భర్త కుటుంబాలతో నా బాబు మొదటి బిడ్డగా నిలిచి అందరిని ఆనందపరిచాడు. బాబు పుట్టిన తరువాత మూడవ నెలలో బాబును చర్చికి అంకితం చేశాము. బాబు పేరు అభిషేక్ అనగా పరిశుద్ధాత్మ కుమ్మరింపు నేడు 13వ సంవత్సరము 8వ తరతగతి చదువుతున్నాడు. చాలా చురుకైనవాడు జ్ఞానం చాలా మెండుగా ఉంది. దేవుని వరంగా పుట్టినవాడు, ఆ బాబును బట్టి నేను నా భర్త ఎంతగానే ఆనందిస్తాము. దేవుని స్తుతించి బాబును భక్తిలో

పెంచగలుగుతున్నాము. అభిషేక్ తన తలాంతులను చర్చిలో చదివే స్కూలులో స్టేజిపై ప్రదర్శనలు స్పిచ్ ఇవ్వడంలో నేర్పరిగా ఉంటున్నాడు.
దానిని బట్టి అతిశయించక వినయంతో తగ్గింపుతో అందరం భక్తితో దేవుని స్తుతించి జీవిస్తున్నాము. చాలా మంది నన్ను సందించి తల్లిదండ్రులుగా మారాలని పిల్లలు కోరే దంపతులు ఎన్నో పద్ధతులు ఉపయోగించిననూ తగిన సత్ఫలితాలు రాక నిరాశలో ఉన్న వారికి మీరిచ్చే సందేశం ఏమని ప్రశ్నించగా నా అద్భుత సాక్ష్యాన్ని వినాలని ఆశిస్తారు. వారందరికి నేనిచ్చే అనుభవ పూర్వకమైన సందేశమేమనగా దేవుడు జతపర్చిన పురుషుడిని స్త్రీలను బట్టి ప్రత్యేక ప్రణాళిక ఉంటుంది. ఆ దేవుని మంచి ఉద్దేశ్యాలను నెరవేర్చుచు ఆ దేవునికే ఘనతనిచ్చి మహిమపర్చాలి. నా గతం ఆలోచిస్తే అద్భుతంగా ఉన& అనుదిన జీవితంలో ఆశ్చర్య కార్యాలను బట్టి దేవునికే సదా మహిమ చెల్లిస్తాను. నేనయితే క్రైస్తవ కుటుంబంలోనే పుట్టి భక్తి వాతావారణంలో ప్రార్థన వాక్యం సహవాసంలో తెలిసిన దాన్నే గాని నా భర్త హిందూ కుటుంబంలో రామ్ అనే పేరుతో క్రైస్తవుడయిన ఏకైక విశ్వాసిగా ఉన్నారు. మమ్ములను ఆయన చిత్తంలో జతపర్చారు. వివాహ జీవితంలో భర్త ప్రేమ, ఆదరణ గ్రహింపు లేకపోతే నేను 16 సంవత్సరాలుగా ఎన్నో నిందలు అవమానాలు, గొడ్రాలిననే భావం బాధిస్తుండగా నా భర్త సహకారంతో అన్ని భరించగలిగాను.

ఆత్మీయ పాఠాలు నాకెన్నో నేర్పించి మంచి స్నేహితుడిగా ఆత్మీయుడిగా నాకు అండగా నిలిచే కృప ఆ దేవుడే అందించారు. నా భర్త ప్రభావము భక్తి జీవితంలో అధికంగా ఉండి ఇద్దరము దేవుని అడుగుటలో తడబడక చేసిన ప్రార్థన ఫలితమని నమ్ముతాము. నాకు కల్గిన మానసిక బాధలలో నా కుటుంబ బాధ్యతలు డాక్టరుగా వృత్తి ధర్మం, నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేవి. అసాధ్యమైన పరిస్థితులుగా నా మెదడును తినివేస్తున్నాయనిపించేది. ఊరకుండి నా రక్షణ కొరకు కనిపెట్టుడి అనే వాగ్ధానము నాకు ఊరటను శాంతిని అందించింది. బలహీన పరిస్థితుల్లో దేవుని బలాన్ని మాత్రమే ఆపేక్షించి ఆశ్రయించుట నేర్చుకోగలిగాను. మన చింత యావత్తు ఆయనపై వేయాలి. అప్పుడాయన తన సంకల్పం చొప్పున తన చిత్తములో సమస్తాన్ని సక్రమంగా సవ్యంగా ప్రారంభించి ముగించగలడని నమ్మాలి. శ్రమలో గాఢమైన దు:ఖం గుండెల్లో దాచుకొని కన్నీటిని అదుపులో ఉంచుకొనుట ఎంత ఒత్తిడికి గురి చేస్తుందో

అనుభవించాను. కఠినమైన మాటల కత్తిపోట్లు నా హృదయాన్ని గాయపర్చగా భరించుటకు కొన్ని సార్లు శక్తి చాలేది కాదు. నిరీక్షణతో కనిపెట్టే కాలము కష్టతరము. అట్టి సమయాల్లో విశ్వాసుల సహాయం వారి ఆదరణ అందించే అమూల్య సంపద బైబిలులో సమయోచింతంగా చెప్పబడిన దేవుని వాక్కులు వాగ్దానాలే నాకు కొండంతా ధైర్యాన్ని అభయాన్ని శాంతిని అందించాయి. గొప్ప ప్రోత్సాహము అందుకో గలిగాను. విశ్వాస్యత కాపాడుకున్నాను. దేవుడు సృష్టిలో ఆదాము హవ్వలను చేసి ఫలించుడి అని దీవించిన రీతిగా ప్రతి జంట ఫలించాలనే కోరుకుంటారు. బిడ్డలు లేని దంపతులకు నేనిచ్చే ఏకైక సలమా మనగా ప్రార్థన,

ఎంత గొప్ప పోరాటమో అంత గొప్ప విజయము దేవుడిస్తాడు. ప్రార్థన విశ్వాసంతో కనిపెట్టాలి. నిరాశకు గురి కాక నిరీక్షణతో జీవించాలి. వైద్య పరంగా రిపోర్టులపై ఏకాగ్రతతో కనిపెట్టుట ఇతరుల నిందలు మాటలు సలహాలు పాటించుట అనవసరం. గ్రుడ్డిగా దేనిని పాటించకూడదు. దేవుని నడిపింపు కై ఆధారపడాలి. నీ జీవితంలో దేవుడు ఏమి చెప్పగలడో శ్రద్ధగా వినాలి. పాటించాలి. విశ్వాసము సడలిపోయరాదు.

ఎడతెగక ప్రార్థించాలి. విసుగక ప్రార్థించాలి. లూకా 18:1

నేను నా స్వంత మెడికల్ క్లినిక్ నిర్వహిస్తున్నాను. విభిన్న ఆస్పత్రులకు విసిటింగ్ డాక్టరుగా వెళ్తున్నాను. దేవుడు అందించిన ఆలోచనలతో సమర్థవంతంగా ఎవరి సంప్రదింపులు గాని అధికారాలు గాని పాటించే అవసరం లేకుండా చక్కగా నిర్వహించుట నేర్చుకున్నాను. క్లినిక్ ఆరంభించుటకు నాకు తెలిసిన డాక్టర్లను స్నేహితులను సంప్రదించాను స్వంత క్లినిక్ కష్టమే కదా అన్నారు. క్రీస్తు నా పట్ట సమర్థవంతంగా నడిపించు కృప నిస్తాడన్న నమ్మకాన్ని నా స్నేహితులకు వివరించాను. దేవుడు నాకు తగిన వైద్య జ్ఞానంతో పాటు తలాంతులను ఇచ్చాడు. ధైర్యంగా ప్రార్థనలతో ఆరంభించిన నా క్లినిక్ వైద్యంతో పాటు ఆధ్యాత్మిక సత్యాలు అందించుట నా కర్తవ్యమని తలంచాను. నా క్లినిక్ ద్వారాలు పేదవారికి, విశ్వాసులకు, ఉచితంగా వైద్య సహకారాన్ని అందించగలుగుచూ ఆనందించుచున్నాను. డాక్టర్లు ఎవరైనా తగిన విద్య వనరులు ఇచ్చిన దేవుని మహిమ కొరకు చేయాలి. నేను ఎవరికి వైద్యం చేసినా వారికి మొదటిగా ప్రార్థించి వైద్యం చేస్తాను. మిషన్ ఆసుపత్రిలో క్రీస్తు

ప్రేమతో వైద్యం చేయుట మెళకువలన్ని ఆరవ ప్రాతంలో తమిళనాడు ఒడ్డాచత్రం ప్రాంతంలో నేర్చుకున్నాను. రోగిని రోగిగా కాక ప్రత్యేక దేవుని సృష్టిగా స్వీకరించుట తెలిసికోగలిగాను. రోగుల కొరకు ఏ రీతిగా ప్రార్థించాలో గమనించి తెలిసికున్నాను. చాలా మంది రోగులు నన్ను మరలా దర్శించినపుడు డాక్టరమ్మగారు వేరే డాక్టరు వేరే మందులు ఇచ్చారు అవి వాడిన తగ్గలేదు. మీ చేత్తో ఇచ్చిన మందు అద్భుతంగా పని చేసింది. ఆ ప్రశ్నకు జవాబుగా అమ్మ, క్రీస్తు ప్రభువుకు ప్రార్థించి ఇచ్చిన మందుకు అద్భుత శక్తి అభిస్తుందని నా నమ్మకము. అన్నాను. దేవుని స్వస్థతనిచ్చేది నేను కాదు అని తెలిపాను. నేను ఉదయం కాని సాయంత్రం గాని క్లినిక్ తలుపులు తెలరచిన వెంటనే ముందుగా ప్రార్థిస్తాను. ఆ తరువాత ప్రతి రోగి కొరకు ప్రార్థించి వైద్యం ఆరంభిస్తాను. నేటికి నా బాబు జన్మించక ముందు సరిగా 14 సంవత్సరాలుగా క్లినిక్ నిర్వహిస్తున్నాను. దేవుడిచ్చిన సొమ్ము స్వంత కుటుంబ సంక్షేమంతో పాటు ఇతరుల అవసరాలకై వినియోగించుట దేవుని అభిలాషగా గ్రహించి చేస్తున్నాను. నా క్లినిక్‌లో నా పరిచర్యను చాలా ఆనందంతో సంతృప్తిగా పని చేస్తున్నాను, మంచి అభివృద్ధినిచ్చి దీవిస్తున్నారు.

నాకొక క్లినిక్ ఉందని ప్రటించలేదు. దేవుని పేర జరిగే పరిచర్య గుర్తించి తెలిసికొని నమ్మకంతో చేరిన రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. నాకు ఆనందం కల్గిస్తుంది. దేవుడే నా క్లినిక్ నడిపిస్తున్నాడని అందరి నమ్మకం. దేవుని చిత్తాన్ని నమ్మి ఆయన నడిపింపుకు సహకరించి మహిమపర్చుట నా విధిగా భావిస్తాను. నా జీవితంలో నాకు తోడుగా నిలిచిన నా భర్త ద్వారా నాకు సజీవ సాక్షిగా నిలిచిన ఏకైక కుమారుడు అభిషేక్ ద్వారా అందించిన నా సాక్ష్య అనుభవం అనేకులకు విశ్వాసం పెంపొందించి దేవుని హత్తుకొని జీవించుటకు ఆయన అందరికి దాచిన నిత్య జీవాన్ని అందుకొని నిత్యము స్తుతించి ఆయనను సేవించాలని నా దీన ప్రార్థన. ఆమెన్.

ముగింపు : నా పరిచర్యను దేవుడు దీవించి అదనముగా నా తల్లి ఆరంభించిన మానసిక వికలాంగుల పోషణ పరిచర్య సేవా సదనము, మధిరలో కొనసాగించుట దేవుని సంకల్పం. మా తల్లి డాక్టరు వసంతమ్మ, నా తమ్ముడు డానీ పుటుకతో అవయవ లోపంతో జ్ఞానంలేని వాడిగా నాలుగు పదులు పైగా జీవించి ప్రభుని చేరాడు. బాల్యంలో ఎందరో డాక్టర్లను సంప్రదించాము.

మా తల్లి ముగ్గురు పనివారిని పోషిస్తూ డానీ సంరక్షణ కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించేది. మా మేనత్త అవివాహితగా తన తోబుట్టువులను ప్రేమిస్తూ మా నాన్న గారి చదువుకు బాధ్యత వహించేది. చివరి కాలంలో నా తమ్ముడి బాధ్యత అమ్మ చనిపోయిన తరువాత కనిపెట్టి చూచిన ఆప్యాయతకు విలువ కట్టలేను. 100కు సంవత్సరాలు దీర్ఘాయువునిచ్చి దీవించిన ఆదర్శ మహిళ మిస్ కమలా మణి గారు అమ్మ తమ్ముడు వంటి అభాగ్యుల సంరక్షణకై స్కూలు ఆరంభించగా నేడు హస్టలులో కొందరు ఆటోలు వ్యానుల ద్వారా బయట నుండి వచ్చే విద్యార్థులతో పాటు 60 మందికి ఉచిత భోజనం, అందమైన యునిఫామ్‌లు అందిస్తూ మంచి ట్రైనింగుతో ప్రేమగా సేవించే అధ్యాపకులతో నేడు మధిరలో నిర్విఘ్నంగా నిర్వహించే బాధ్యత స్వీకరించి ఆనందిస్తున్నాను. ఈ పరిచర్యలో నా తమ్ముడు జానీ సహకారముంది. మా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చు ధన్యత దేవుడిచ్చారు. దేవునికే మహిమ కలుగును గాక. హల్లెలూయ. ఆమెన్

# 9. ఉన్నత స్థలాలలో నివసించుచున్న సృష్టికర్త నన్ను రక్షించి ఉన్నత స్థానంలో నిలబెట్టారు.

**అడుసుమల్లి మురళి కృష్ణ ప్రసాద్**

**"భూదిగంతముల వరకు మీరు నాకు సాక్షులై యుందురు". అపొ 10:36**

ప్రభువు దివ్య నామములో మీకు శుభములు



పరిచయం : ప్రభువు దివ్య నామములో మీకు శుభములు. దేవునికే సదా స్తుతి మహిమ కలుగును గాక.

భూది గంతాలలో మారుమూల ప్రాంతాలలో ఉన్న మా కుటుంబాన్ని గుర్తించి నన్ను రక్షించి గొప్ప సాక్షిగా నిలిపి అనేక ఆత్మల భారమిచ్చి ఉన్నత విద్యతో దీవించారు. నా తల్లి ప్రార్థన ఎంతో బలమైనది. ఆమె ఎన్నో చేదు అనుభవాలను చవి చూచి కన్నీటితో ప్రార్థించి నన్ను నా తోబుట్టువులను గొప్ప స్థితిలో చూచింది. ఆంధ్ర ప్రదేశ్‌లో కృష్ణా జిల్లాలో ఒక మారుమూల గ్రామంలో జన్మించాను. మా తల్లిదండ్రులకు 10 మంది సంతానం కలిగారు. హైందవ కుటుంబంలో జన్మించాను. వ్యవసాయం చేయు నాన్న దురభ్యాసం దరికి రాకుండా జీవించిననూ మా పెద్ద అన్నయ్య 1960లో తన స్నేహితుల ద్వారా పేకాట సిగరెట్లు నేర్చుకున్నాడు. మా కుటుంబంలో మూడు తరాలుగా ఆడ పిల్లలు లేరు. అందువల్ల 10 కాన్పులు కనిపెట్టిననూ అందరూ దక్కలేదు. పెద్దన్న మాత్రము మా నాన్న దెబ్బలు తిట్లు భరించలేక ఇల్లు వదలి పారిపోయేవాడు. చనిపోయిన వారిని జ్ఞాపకం చేసి బండి వద్ద ఉన్నాడని చెప్పేది. అమ్మ నాన్నను బ్రతిమిలాడి తెమ్మని చెప్పేది. మేము వెళ్ళి చూస్తే ఎటో వెళ్ళిపోయాడని చెప్పారు. 10, 15 రోజుల తరువాత వచ్చాడు. ఇంట్లో 70 రూ॥ తీసుకొని పేకాట కొరకు అన్నయ్య వెళ్ళిపోయాడు. సంక్రాంత్రి పండుగ రోజు గనుక భయపడి వచ్చాడు.గడ్డివాము తెచ్చి ఇంటి ముందు పెట్టాడు. అమ్మా అన్నాడు అమ్మ నాన్న బాధపడుతున్నారని 22 సంవత్సరాల వయసులో పురుగుల మందు త్రాగి చనిపోయాడు. మా ఇంటిలో ఒక టీచరు అద్దెకు వచ్చింది ఆమెకు తోడుగా అన్నయ్య కుమార్తె

యవ్వనస్తురాలిని తోడుగా ఉంచింది. ఒక ఇంటిలో మేముండేవారము చిన్న అన్నయ్య ఆ అమ్మాయి ప్రేమలో పడ్డాడు. మా అమ్మ గమనించి ప్రశ్నించింది. బాబూ, అన్నను పోగొట్టుకున్నాము నీవు పట్నం అమ్మాయితో వ్యవహారం సరి కాదు. పల్లెటూరు అమ్మాయి ఇంటి పనులు చేసే అమ్మాయి కోడలుగా రావాలని నా ఆశ. వాళ్ళను నిరాశ పర్చలేక ప్రేమ కోసం ఇల్లు వదలి వెళ్ళిపోయి కొన్ని రోజులు కనబడలేదు. అన్ని ప్రాంతాలు వెదికించాము. పల్లెటూరులో చేపలు పట్టే మావులు ఉండేవి. మందు త్రాగి చనిపోయాడని శవం చూచాక తెలిసింది. దేవుడు నాకింతే జీవితం ఇచ్చాడు అని వ్రాయబడి ఉంది. ఆ సమయంలో చెట్టు కొమ్మలు ఎండిపోవుట గమనించి భూత వైద్యులను, మాంత్రికులను పిలిపించి విరుగుడు కోరాము. 1016 రూపాయలు ఒకరు, 501 మరొకరు తీసుకొని మంత్రాలు వల్లించారు గానీ ఏమి ఫలితం లేదు. ఆ తరువాత 3, 4, 5, 6, 7 ఐదు మంది జ్వరము అనారోగ్యాలతో మరణించి మా అమ్మకు తీవ్ర పరితాపం కలిగించారు. నేను 8 మంది తరువాత జన్మించాను. నా తరువాత ఇద్దరు తమ్ముళ్ళు మిగిలాము. మా ముగ్గురి ఆరోగ్యం, ఆయుష్షు కొరకు తపించేది. ఎప్పుడు పెద్దవారము అవుతామోనని దిగులు పడేది. పెద్దన్న మరణ సమయంలో నా వయసు 6 సంవత్సరాలు. ఈ సంఘటన 1962 సం॥లో జరిగింది.

మా అమ్మ 2009 సం॥ వరకు బ్రతికింది. దేవునికే సదా మహిమ కలుగును గాక. ఆ రోజు మొదలు ప్రతి ఉదయమున లేచి 4 గం॥ నుండి 5 గం॥ వరకు మేము ముగ్గురం దీవించబడాలని కన్నీటితో ప్రార్థన చేసింది. నేను 10వ తరగతిలో ఉన్నప్పుడు అమ్మ చర్చికి రమ్మని పిలిచింది. ఆమె మాట వినేవాడిని కాదు గాని ఆమె ప్రేమ వలన ఆమె వెంట వెళ్ళాను. అమ్మ ప్రార్థన వలన చాలా గొప్ప విద్యను దేవుడు దయచేశాడు. ఇంటరు చదివి ఇంజనీరింగు కాలేజిలో చేరాను. మా అమ్మ ఉదయం ప్రార్థించుటకు గల కారణం మా నాన్న లేవకముందే రహస్యంగా ప్రార్థన చేసుకునేది. దేవుడు మమ్ములను దీవించాలనే పట్టుదలతో చేసిన ప్రార్థన వలన నా తరువాత తమ్ముడు కూడ బాగా చదివి ఉన్నత స్థానంలో పదవులు పదవులు స్వీకరించి మంచి జీవితాలు పొందు ధన్యతకు అమ్మ ప్రార్థన పునాది వంటిది.

అమ్మకు రక్త స్రావము అనే రోగము వలన చాలా బాధపడిన విషయం అందరికి

తెలిసింది. మా పిన్ని మా అమ్మను చూడటానికి వచ్చి ఆమె స్థితి గమనించింది. ఆమె క్రీస్తును రక్షకునిగా నమ్మిన వ్యక్తి క్రీస్తు ఆత్మలను రక్షిస్తారు దేవుడు స్వస్థత ఇస్తాడని మా అమ్మతో చెపుతూ అక్క నీవు చాలా దేవతలను పూజించావు కద క్రీస్తును నమ్మి ప్రార్థించ వచ్చుకద ఆయన కనికరం చూపి స్వస్థత ఇస్తాడు అని సలహా ఇచ్చింది. ఆమె ఉపాధ్యాయినిగా పని చేసేది. అమ్మ పిన్ని మాటలు నమ్మింది విగ్రహాలు తీసివేస్తాను అన్నది. సరే నేను సెలవు పెట్టి 5 రోజులు మీ కొరకు ప్రార్థన చేస్తాను అని అభయమిచ్చింది. దేవుని కరుణ ఉంటే బ్రతుకుతావు. లేదా పరలోకం చేరగలవు ధైర్యంగా ఉండు అని చెప్పిన మా పిన్ని మాటలు శ్రద్ధగా విని కనిపెట్టింది. దేవుని దయ ప్రసన్నత మా కుటుంబాన్ని ఆవరించింది. అమ్మ నమ్మకము గురించి నాన్నకు తెలియచేయగా ముందుగా కలవరపడ్డాడు. తరువాత 2-3 నెలలు బ్రతుకుతుందని తెలిసి ఆటంకపర్చుట వ్యర్థమని తలంచి సమ్మతి తెలిపారు. పిన్ని ఒక పాస్టరు గారిని తీసుకొని వచ్చింది. వారు రక్షణ స్వస్థత కొరకు ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8గం॥ వరకు ప్రార్థన చేసేవారు. ఒక రోజు ఉదయం 5 గం॥లకు రక్త స్రావం గల స్థలాన్ని హస్తము తాకుట అమ్మ గమనించింది. ఆ క్షణమే ఆమె రోగము ఆమెను వదలింది. బైబిలులో రక్త స్రావం గల రోగి క్రీస్తు చెంగును ముట్టిన వెంటనే స్వస్థత పొందినదని పాస్టరు గారు చెప్పినది విని మరింత విశ్వాసంతో ప్రభువును సేవించుటకు నిర్ణయించుకొన్నది. కన్నీటితో తన పాపాలకు క్షమాపణ కోరింది. ఆమె రక్షణాను భవంతో పాటు గొప్ప అద్భుత స్వస్థతను పొంది పరమానంద భరితురాలైనది.

ఒక తమ్ముడు వ్యాపారంలో బాగా రాణిస్తున్నాడు. మరొక తమ్ముడు చార్టెడ్ అకౌంటెంటుగా దక్షిణ భారత అసోషియేషన్‌లో ప్రముఖ పాత్ర వహిస్తున్నాడు. నా విద్యాభ్యాస సమయంలో రక్షణ, స్వస్థత లభించింది. నేను ఇంజనీరింగు చదివే రోజులలో కడుపునొప్పి తీవ్రంగా వచ్చింది. మందుల వల్ల బాగు అవలేదు నొప్పి భరించలేక ఆత్మహత్యయత్నం చేయదలిచాను గానీ ఇప్పటికే 7 మంది మరణించారు తీవ్ర గాయాలతో పడిఉన్న అమ్మకు మరింత బాధ కలిగించ గలదని భయపడి మానుకున్నాను. అమ్మ ప్రార్థించినందుకే ఇంజనీరింగు సీటు వచ్చిందని గాఢ నమ్మకం కలిగినందున అమ్మ నమ్మిన దేవుడు నా నొప్పిని తీసివేయగలడని ఆశ కలిగింది.

ఒక రోజు పాస్టరుగారు ఆరాధించే సమయంలో అమ్మతో దైవ మందిరానికి వెళ్ళగా మంచి పాటలు ఆరాధనలో అందరూ శ్రద్ధగా ఏకీభవించుట గమనించాను. క్రీస్తు అందరి పాపాల కొరకు రక్తం చిందించి మరణించాడని నమ్మిన వారికి రక్షణ ఇచ్చి పరలోకంలో చేరుస్తాడని తెలిపారు. మన పాపములు చేతితో చేసినందుకు చేతులలో మేకులు, కాళ్ళతో చేసిన వాటి కొరకు కాళ్ళలో మేకులు, తలంపులతో చేసిన వాటికొరకు తలలో ముండ్ల కిరీటం శ్రమను భరించాడని చెబుతుండగా నా హృదయం స్పందించసాగింది. ఆ సహవాసంలో కొందరు హిందువుల కుటుంబాలు అగ్ర కులస్థుల సాక్ష్యాలు విన్నాను. కొందరు హిందువులుగా ప్రభువును నమ్మినవారి అనుభవాలను బట్టి నాకు సలహాఇచ్చారు బాబూ, నీవు బైబిలు బాగా చదువుకో, ప్రార్థన చేసుకో బైబిలులో 66 పుస్తకాలలో నిర్గమ కాండం 2వ అధ్యాయంలో మోషేగారి అనుభవాలు శ్రద్ధగా చదివాను. నరహంతకుడైన మోషేను గొప్ప నాయకుడుగా అభిషేకించిన తీరు బాగా ఆకర్షించింది. క్రీస్తు నన్ను కూడ ప్రేమిస్తున్నాడు అమ్మను ప్రేమించి స్వస్థ పరిచారు. సంఘంలో చాలా మంది విగ్రహారాధికులు నిర్మల మనస్సుతో ఏకాగ్రతతో భక్తితో ప్రార్థన చేస్తూనే ఉన్నారు. నాకు స్వస్థత కావాలి. రక్షణ కూడా కావాలనే ఆశ కలిగింది. పాస్టరు గారి సువార్త ఫలితంగా వారి నడిపింపుతో పశ్చాత్తాపంతో రక్షణ పొందుటకు చేయు సమర్పణ కన్నీటి ప్రార్థన చేశాను. పరమానందభరితుడనై మోకాళ్ళపై నుండి లేచి దేవుని స్తుతించాను.

బి.ఇ. మూడవ సంవత్సరంలో మంచి మార్కుల కొరకు ప్రార్థన చేశాను డిస్టింక్షన్ వచ్చింది. బి.ఇ., యం.ఇ, పి.హెచ్.డి చదివాను. మెకానికల్ ఇంజనీరుగా ఉండి ఆ తరువాత ప్రొఫెసరుగా చాలా కాలము పని చేసి రిటైర్డ్ అయ్యాను. నాకు మంచి సహకారి అయిన భార్యను, బిడ్డలను ఇచ్చాడు. ప్రభువు కొరకు గొప్ప సాక్షిగా మారాను. ఆత్మల భారంతో అనేక ప్రాంతాలలో మీటింగులు నిర్వహిస్తున్నాను. గొప్ప విశ్వాసుల సాక్ష్యాలు మీటింగులలో వినిపించుట వలన ఎంతో మంది ఆత్మీయ మేలులు పొందుచున్నారు. హైదరాబాదులో సంఘాలు స్థాపించి ఆయన సేవలో తృప్తి ఆనందం పొందుచున్నాను. అందరూ ప్రభువును సేవించాలని కోరుచున్నాను. ఆమెన్.

# 10. ఒకనాటి సినిమా గాయకుడు, మిమిక్రీ ఆర్టిస్టు నేడు క్రీస్తుకు సాక్షిగా జీవించు కృపనిచ్చారు.

**గంగాధర్ / సామ్యేల్, విజయవాడ**

"నేను దేవుని బలిపీఠము యొద్దకు నాకు ఆనంద సంతోషములు కలుగజేయు దేవుని యొద్దకు చేరుదును దేవా నా దేవా సితారా వాయించుచు నీకు కృతాజ్ఞతా స్తుతులు చెల్లించెదను" కీర్తనలు 43:4

పరిచయం :



ప్రభువు నామంలో అందరికి వందనాలు, నా జీవితంలో చాలా కాలం సినిమా ప్రపంచంలో పాటలు పాడుటతో పాటు, ప్రముఖ మిమిక్రి ఆర్టిస్టుగా గత 40 సం॥లుగా గంగాధర్ మిమిక్రి ఆర్టిస్టు సిడి వినని ఆంధ్రులుండరు, ప్రతి వ్యక్తిని మిమిక్రి ద్వారా హాస్యంతో అందరిని నవ్వించేవాడిని. నా శ్రమలలో అద్భుతంగా క్రీస్తు నా జీవితాన్ని మార్చారు. నా స్వరం విన్నవారు నా సాక్ష్యం స్వయంగా విని ఆశ్చర్య చకితులగుట నా భాగ్యము. నా అసలు పేరు సత్యనారాయణ. నా తలాంతు గుర్తించి సినిమా డైరెక్టరుగా జంబలకిడి పంబ అనే సినిమా ప్రముఖ హాస్యనటులతో పాటు నేను నటించాను. డైరెక్టరుగా గుర్తింపు పొందాను. పాఠశాలలో విద్యార్థులంతా వివిధ రకాలుగా మాట్లాడు రీతి మిమిక్రీ చేసి ఈ హాస్యముతో వివిధ వేడుకలలో వివాహ సందర్భాలలో ఒక టీముతో ప్రదర్శనలు ఇచ్చి లక్షలు సంపాదించాను. ఇతరులను ఆనందింపచేయగలిగిన నాలో నిజమైన ఆనందం లేదని ఆలోచించేవాడిని నిజమైన దేవుడుంటే కనబడి మాట్లాడాలని స్థిరమైన అభిప్రాయంతో ఉండేవాడిని క్రైస్తవుల దేవుడని ప్రార్థించే క్రీస్తును ఇష్టపడేవాడిని కాదు.

నా తల్లి క్రీస్తును నమ్మిన సాక్ష్యము :

ఒక రోజు నా తల్లి నన్ను చూస్తూ ఏడుస్తూ బాబు నేను నిజమైన దేవునిని కనుగొన్నాను. ఒక రోజు తెల్లవారుజామున క్రీస్తు దర్శనం కలిగింది. ఆయన నాతో మాట్లాడారు. నాకు నమ్మకం కలిగింది అని చెప్పినపుడు నా తల్లికి పిచ్చి పట్టిందని తూలనాడాను. ఉన్నత కులంలో పుట్టిన నేను క్రీస్తును ఎలా నమ్మాలి. అమ్మ ఎందుకు నమ్మింది? నా విశ్వాసాన్ని మార్చాలని నా తల్లి క్రీస్తును గూర్చి ఎరిగిన సత్యాలన్ని చెప్పిననూ నాలో ఏమి చలనం కలుగలేదు. నా మొండి నిర్ణయంతోనే ఉండిపోయాను. మా తల్లి నా కొరకు రోజు కన్నీటితో ప్రార్థించేది. క్రైస్తవులు సభలలో మాట్లాడే మాటలన్నీ మిమిక్రి చేసి చూపించి ఎగతాళి చేసి ఆనందించేవాడిని. అమ్మ నా స్థితి చూచి బాధపడేది. నాకు 1942లో పూజలు చేసే భక్తి గల స్త్రీతో వివాహం అయింది. ఒకసారి నేను తునిలో నా ప్రోగ్రాములో బృంద కళాకారులతో కలిసి ఆనందం గా పాటలు పాడిననూ అందరు సంతోషించలేదని గ్రహించి హాస్యపు మాటల ద్వారా నవ్వించగలిగాను. ఆ తరువాత ఎక్కువ మిమిక్రితో లీనమయ్యాను. ఒకసారి పూజారి మాటలతో ఒక దేవుడు మాట్లాడతాడని చెప్పగా ఆ ఫోటోను గౌరవిస్తూ కళ్ళకద్దుకొని ముందుగా పూజించి ఆ తరువాత నా కార్యక్రమము నిర్వహించుకొనేవాడిని. దేవుని మీద మొదటిగా 3 పాటలు పాడేవాడిని. ఈ రీతిగా నా భక్తి జీవితం కొనసాగింది.

కారు ప్రమాదం సంభవించుట :

1996వ సం॥లో నా జీవితంలో విషాదం ఎదుర్కొన్నాను. సెప్టెంబరు నెలలో ఒక ఉదయం 2 గంటల సమయంలో మా వ్యానులో 23 మంది కళాకారులతో ఆలమూరు సమీపంలో కార్యక్రమం నిర్వహించాలనుకున్నాను. మేమంతా ప్రయాణిస్తున్న వ్యాను ఆయిల్ ట్యాంకు వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. మా వ్యాను బోల్తా పడింది. అందరికి స్వల్ప గాయాలు అయ్యాయి గాని నాకు గేరు రాడ్ గుండెలో దిగబడింది. ఎముకలు విరిగాయి. రక్తపు మడుగులో నుండి మరణమునకు చేరువయ్యాను. వెంటనే కాకినాడ ఆసుపత్రికి తరలించారు. డాక్టరు పరీక్షించి బ్రతుకుట అసాధ్యం అనే స్థితిలో ఉండగా మా తల్లికి వార్త తెలియచేయగా ఏడుస్తూ కొందరు విశ్వాసులను వెంట బెట్టుకొని

ఆసుపత్రి చేరింది. డాక్టర్లు ఆసుపత్రి నుండి హైదరాబాదుకు చేరిస్తే బాగు పడవచ్చు అని సలహా ఇచ్చారు. మా తల్లి అక్కడే ఉంచి వైద్యం చేయమన్నది. నాకు తగిలిన గాయాల వల్ల ఊపిరి ఆడడం లేదు. డాక్టర్ల మాటలు నిరుత్సాహాన్ని కలిగించాయి. నాకు క్రైస్తవులంటే ఇష్టం లేనందున వారు ప్రార్థన చేస్తుండగా చిరాకు కలిగేది. నాకు ఇష్టమైన దేవుని ఫోటో నా తల్లి తీసేసింది. నేను దానిని తీసుకొని ప్రార్థించి నన్ను బ్రతికించమని గోజాడాను. జవాబు రాలేదు. ఏ దేవుడైనా కనిపిస్తాడా అని నిరీక్షించి ప్రార్థించి నిరాశ చెందాను. నాలో బాధ పెరిగింది. నేను బ్రతుకుతానన్న ఆశ నశించింది. ఒక రోజు ఒక వృద్ధురాలు క్రైస్తవ విశ్వాసి నన్ను చేరింది. చాలా వినయంగా దీనంగా మాట్లాడుతూ బాబు నేను గొప్పగా ప్రార్థించలేను గాని నీ కొరకు ప్రార్థించనా అని అడిగింది. నాకు ఆమె ముఖంలో వింత తేజస్సు కనిపించింది. ఆమె పలికిన ఒక్కొక్క మాట నాలో మార్పును కలిగించింది.

“ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణ శాంతి గలవానిగాచేయుదువు” యెషయా 26:3 అనే వాగ్దానం నా పట్ల నెరవేరింది. నాలో గొప్ప నెమ్మది కలుగుట ఆరంభమైంది. నాకు దు:ఖం కలుగుట వల్ల వేదనతో కన్నీరు కార్చాను. ఆ క్షణంలో బైబిలు చదవాలన్న ఆసక్తి కలుగుట వల్ల ఆమెను ఒక బైబిలు ఇమ్మని అడిగాను. అమె ఇచ్చింది. మా తల్లి నాలో మార్పు గమనించి ఆశ్చర్యపడింది. వెంటనే గోడమీద వేరే దేవుని ఫోటో తొలగించాను. నా ఊపిరి తిత్తులలో కొంత మార్పు కలిగింది. ఊపిరి తీసుకొనుట ఆరంభించాను. అదే నాలో మార్పుకు ఆరంభమని తెలిసింది.

దైవ దర్శనం కలుగుట :

ఆ రాత్రి రెండు గంటల సేపు బైబిలు చదివాను దర్శనంలో బైబిలు కనిపించి తెరువబడుట చూచాను. కళ్ళు తెరచి చూడగా నాలో చాలా శాంతి గల భావన దైవ శక్తి ఆవరించింది. దేవుడా నాతో మాట్లాడు అని గోడవైపు చూచి ఏడుస్తూ ప్రార్థన చేశాను. మా తల్లి క్రీస్తు నామంలో ప్రార్థించిన రీతిని బట్టి జ్ఞాపకం చేసుకున్నాను. ఆ క్షణంలో అద్భుతమైన వెలుగు నన్ను కమ్మింది. ఆ వెలుగులో రెండు తెల్లని ఆకారాలు కనిపించాయి. దేవ దూతల దర్శనం

కావచ్చును. వెంటనే గోడ నుండి రెండు బంగారు చేతులు లేచాయి. అవి మెల్లగా నా గుండెను చేరి ఆప్యాయంగా తాకాయి. గొప్ప గంభీరమైన స్వరం విన్నాను. భయపడకు నేను నీకు తోడై యున్నాను. ఈ అనుభవాలకు ఆధారము కేవలం నా తల్లి చేసిన కన్నీటి ప్రార్థనా ఫలితమని నమ్మాను. ఆ ప్రార్థన వల్ల నాకు రక్షణ స్వస్థత లభించింది. గతంలో 40 సం॥లు ఇతరులను ఆనందింప చేశాను. గాని నాలో నిజమైన ఆనందం లేదు. చెప్పశక్యము గాని గొప్ప ఆనందం దైవ సన్నిధి, ప్రభావ శక్తిని అనుభవించాను. నేను రక్షించబడిన స్థిరత నాకు కలిగింది. నేను పొందిన ఈ రక్షణ ఆనందం అందరికి పంచాలనే ఆశ కలిగింది. నన్ను బలమైన సాక్షిగా మార్చారు. క్రైస్తవ సహవాసం లభించింది. బాప్తిస్మ అనుభవం పొందాను. దేవుడు గొప్ప శక్తితో నన్ను నింపాడు. నా సాక్ష్యం ప్రతి చోట వివరించుటకు ఆరంభించాను. నేను పొందిన రక్షణ శాంతి, ఆనందము నా సాక్ష్యం విన్నవారు చదివిన వారు పొందుకోవాలని నేను నమ్మిన క్రీస్తును ప్రార్థిస్తున్నాను. దేవుని దీవెన, ప్రేమ సదా మనతో ఉండును గాక. ఆమెన్.

# 11. క్రీస్తే నా జీవితంలో సర్వాధికారిగా నన్ను వెదకి రక్షించి ఆత్మల జాలరిగా మార్చారు.

**భవాని జగన్‌మోహన్, హైదరాబాద్**

"నా వెంబడి రండి నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులుగా చేతునని వారితో చెప్పెను." అపొ 4:19

పరిచయం :

ప్రభువు నామంలో అందరికి వందనములు

నాపేరు భవాని ఎలమంచిలి. కృష్ణా జిల్లా వల్లూరిపాలెంలో సాంప్రదాయాలతో నిండిన భక్తి గల జీవితం గడిపే కుటుంబంలో జన్మించాను. అనాది కాలం నుండి నోములు, వ్రతాలు చేసేవారము. ఆడ పిల్లలమని పూర్తిగా భక్తిలో మునిగిపోయే రీతిగా పెంచారు. మా ఊరిలో హైస్కూలు వరకు విద్యాభ్యాసం చేసి ముగించాను. 1974లో జగన్‌మోహన్ గారితో హిందూ సంప్రదాయంలో వివాహం జరిగింది. హైదరాబాదులో ఉద్యోగం చేసేవారు అమీర్‌పేట్‌లో జీవితం కొనసాగింది. పూజలతో లీనమయ్యేదానిని. పౌర్ణమినాడు 366 వత్తులు చేసి దీపారాధన చేసేదాన్ని దైవ ధ్యానంలో భక్తి గాధలు చదువుకునేదాన్ని. 1982లో పూజలు చేసేవారు మాకు దగ్గరగా నివసించేవారు. మా ఇంటికి సమీపంలో క్రైస్తవ కుటుంబం ఉండేది. అద్భుతాలు చేసిన క్రీస్తును గురించి చెప్పేవారు. హస్త సాముద్రికము పట్ల ఆసక్తిని బట్టి వారి మతంలో ఏదో శక్తి ఉంది వారు ప్రార్థించే విధానమేమిటో అని తెలుసుకోవాలనే ఆశతో ఆమెను సంప్రదించాను. ఆమె ప్రార్థన చేసే సమయంలో గమనించగా తలపై కొంగు వేసుకొని తల వంచి విగ్రహాలు లేని చోట ఒక సమీప వ్యక్తితో మాట్లాడినట్లు ప్రార్థించుట నన్ను ఆశ్చర్యపరచింది. మరొక గృహంలో ప్రార్థనా సమావేశం ఉందని ఆహ్వానించగా వెళ్ళాను. ప్రార్థన పూర్తి అయిన తరువాత ఆరాధన తరువాత పాస్టరు గారికి స్నేహితురాలు కానుకను రహస్యముగా ఇచ్చింది. ఆరతి పళ్లెంలో కానుక ఇస్తే దీవించేవారిని చూశాను గానీ రహస్యంగా కానుక

ఇస్తే ఆశీర్వదించడం ఆశ్చర్యం కలిగించింది. వారంతా అర్థవంతంగా పాటలు పాడారు. రుచి చూచి యెరిగితిని యెహోవా ఉత్తముడనియు, ఎందుకో నన్నింతగా నీవు ప్రేమించితివో దేవా, అందుకో నా దీన స్తుతి పాత్ర హల్లెలూయ యేసయ్యా, లెక్కించలేని స్తోత్రముల్ వంటి పాటలు నా హృదయాన్ని ఆనందింప చేశాయి. ఆది కాండంలో హేబెలు కయీను దేవునికి కానుకలు సమర్పించుట హేబెలు బలిని దేవుని బలిని లక్ష్యపెట్టాడు. కయీను బలిని ఉపేక్షించుట చూచాను. పాపము వీడి నీతిగా జీవించుట అర్పణలను అంగీకరించుటలో తేడా ఇవ్వదని గ్రహించగలిగాను. ఆ రోజు వారు పాడిన పాటలలో అర్థము నా హృదయాన్ని తాకింది. నాలో ఆలోచనలు రేకెత్తించింది. మాసిలామని గారు రాసిన గీతాలలో సుప్రసిద్ధ గీతం నడిపించు నానావ నడిసంద్రమున దేవా అనే పాటలో ఆత్మార్పణ చేయకయే ఆశించితి నీ చెలిమి, అహమును ప్రేమించుచునే అరసితి నీ కలిమి. ఆత్మార్పణ చేయాలని ఆ పాట ద్వారా గ్రహించాను. ఆ రాత్రి నిద్ర పట్టలేదు, నా అర్పణను దేవుడు అంగీకరించలేదని భావించాను. తరువాత రోజు కూడ నెమ్మది లేదు.

ఆ రోజు తలుపులన్నీ వేసుకొని మోకరించి నా పాపాలన్నీ క్రమంగా ఒప్పుకున్నాను. నాకు కన్నీరు ఆగలేదు. ఆడ పిల్లలు కన్నీరు పెట్టరాదు అనే ఆలోచనలో ఉండేదాన్ని కానీ ఆ రోజు అసంకల్పితంగా చాలా దు:ఖ భారంతో ప్రార్థించాను. ఆ తరువాత నా హృదయ భారమంతా తొలిగిపోయింది. దేవుని గొప్పతనాన్ని తలుస్తూ ఆయన గుణములను పొగడుతూ వర్ణించుచూ ఆరాధిస్తూ తెలియకనే క్రొత్త పదాలు పరిశుద్ధాత్ముడు అందించగా స్తుతించాను. ఆ రోజే ప్రభువు నన్ను దర్శించారు. ఒక మహా సముద్రం ఆపైగా సూర్యుడు కనిపించగా మరొక వ్యక్తి సమీపంలో గాలం వేస్తున్నాడు. మొదట నాకు అర్థం కాలేదు. వెంటనే బైబిలు తెరచి చూడాలనే ప్రేరణ కలిగింది. మత్తయి 4:18-20లో సందేశమని నాకు అర్థమయింది. క్రీస్తు గలలియ సముద్ర తీరాన వెళ్తూ జాలరులను చూచి పిలిచి నన్ను వెంబడించండి మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేయుదును. వెంబడించండి అనే మాట నాతో చెప్పినట్లుగా నమ్మాను. యేసయ్యా నన్ను అంగీకరించి ఆయనను వెంబడించాలని సూటీగా

చెప్పారని గ్రహించి సంతోషించాను. మీరు ఆయనను చూడకపోయిననూ ఆయన ప్రేమించుచున్నారు. ఇప్పుడు ఆయనను కన్నులారా చూడకయు విశ్వసించుచు మీ విశ్వాసమునకు ఫలమును అనగా ఆత్మ రక్షణను పొందుచూ చెప్పనాశక్య మైన మహిమయుక్తమైన సంతోషం గలవారై ఆనందిస్తున్నారు. నాలో నిండిన ఆనందాన్ని అందరికి ప్రకటించాలన్న ఆపేక్ష కలిగింది. నా భర్త నాకు కొన్ని షరతులు పెట్టారు. క్రమంగా బైబిలు చదువుకుంటూ ప్రేమధార రేడియో సందేశాలన్నీ రోజు విని ఆత్మీయంగా మేలు పొందేదాన్ని. నా స్నేహితురాలితో ప్రార్థన సమావేశాలకు వెళ్ళి క్రీస్తును ప్రేమించే విశ్వాసుల సహవాసంలో పాల్గొనేదాన్ని. ఒకసారి ప్రార్థన నుండి వస్తూ ఉండగా యెహోవా పరిశుద్ధుడు పరిశుద్ధుడు అనే మాట పదే పదే వినిపించింది. ఆ మాటను నా నోటితో ఉచ్చరించుటకు ఆరంభించాను. ప్రభువు నాకు భవిష్యత్తులో జరిగే విషయాలు తెలియజేసేవారు.

ఆ రోజుల్లో శాంతి నగర్ మౌలాలిలో నివసించేవారము ఒక రోజు కలలో మా భర్త నాన్న గారికి అస్వస్థత కలిగిందనే స్థితిని ప్రభువు నాకు చూపారు. రెండు సార్లు వచ్చినందున ఈ వార్త నా భర్తతో చెప్పాను. ఆ రోజు సాయంత్రమే టెలిగ్రామ్ వచ్చింది. నేను దేవునిని స్వస్థత కొరకు ప్రార్థించాను. పాడైన గుడారము బాగవును దేవుడు వాగ్ధానమిచ్చాడు. అద్భుతంగా మామగారికి స్వస్థత లభించింది. అనేక సమస్యలకు పరిష్కారం ప్రభువు చూపించాడు. నా భర్త హృదయంలో కాస్త మార్పు కలిగింది. నా భర్తకు దేవుని నమ్మండని సువార్త చెప్పగా పాపినని గ్రహించి ప్రార్థించారు. దేవుని బిడ్డల సహవాసంలో ఆయన పూర్తిగా మార్పు చెందగా నేను నా భర్త నీటి బాప్తిస్మము తీసుకున్నాము. నా బిడ్డలకు క్రీస్తు మంచి దేవుడని ప్రార్థించేదానిని. పాప వెంటనే నమ్మి ప్రార్థన చేయడం ఆరంభించింది. బాబు దేవుడు ఎక్కడ ఉంటాడు అని ప్రశ్నించేవాడు. మన హృదయంలో దేవుడు కొలువుంటాడని చెప్పాను. బాబు అల్లరి తగ్గించి మంచి అలవాట్లు నేర్చుకొనేవాడు. పాప రక్షణానుభవం సంపాదించుకున్నది. నేను మూడు సంవత్సరాలుగా ఒంటరిగా విశ్వాసిగా ఉండగా భర్త నమ్మిన తరువాత ఇద్దరము కలిసి ఆరాధనలో పాల్గొని

ఆనందించేవారము. మా కుటుంబమంతా దేవునిని ప్రేమించుట పూజలు మానుట అత్తమామలు గమనించారు. మా అత్త మామలు మా విశ్వాసాన్ని పూర్తిగా వ్యతిరేకించేవారు. మా తండ్రి నిందించలేదు. నేను నా భర్త కలిసి బాప్తిస్మ సాక్ష్యము ఇచ్చుట ద్వారా అనేకులు ఆనందించి అభినందించారు. మేము ఆత్మల జాలరులుగా జీవించాలని పూర్తిగా తెలుసుకున్నాము. మేము విశ్వాస సహిత ప్రార్థనలు చేయుట ద్వారా స్వస్థత లభించింది. అనేకులు రక్షణలోకి వచ్చేవారు. అనేకుల మధ్య మంచి సాక్షులుగా స్థిరపడిన రోజుల్లో నా భర్తకు అనారోగ్యము కలిగింది. మూడు నెలలు బాధపడిన తరువాత స్వస్థత పొందారు. స్వంత ఇంటి నిర్మాణంలో దేవుడు అద్భుతంగా సహాయం చేశాడు. మా మామయ్యకు సువార్త చెప్పగా అంగీకరించాడు. క్రైస్తవ పద్ధతిలో సమాధి చేశాము.

మా అత్తగారు పక్షవాతంతో మంచంలో ఉండగా 9 సంవత్సరాలు ఓర్పుతో సపర్యలు చేశాను. నా ఓర్పును గమనించిన మా అత్త క్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. ప్రభువులో నిద్రించగా క్రైస్తవ పద్ధతిలో సమాధి చేశాము. నా బిడ్డలకు ఉన్నత విద్యను ఇచ్చి దీవించారు. ఘనంగా వివాహాలు జరిగించాము. దేవుడు మమ్ములను దీవించి అనేకులకు ఆశీర్వాదకరంగా, ఆదర్శంగా నిలిపాడు. మా విశ్వాసమును చూచి క్రైస్తవులను చిన్న చూపు చూచే స్వకీయులు మమ్ములను ద్వేషించి అసహ్యించుకొనేవారు. నాకుమార్తె అల్లుడు దేవుని పరిచర్యలో ఆనందిస్తున్నారు. బాబు ఉద్యోగం చేస్తూ సంఘ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నాడు. సండే స్కూలు, యవ్వనస్థుల కూడికలలో తమ సమయాన్ని వెచ్చిస్తూ దేవుని సేవ చేయుట ఆనందం కలిగిస్తుంది. నాకు అనారోగ్యం కలిగినపుడు దేవుడు చాలా పాఠాలు నేర్పించాడు. నీ కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట నాకు మేలాయెను. నీ వాక్యము నన్ను బ్రతికించెను బాధలో నాకు నెమ్మదినిచ్చెను. కృపా సత్య దయా సత్య సంపూర్ణుడా నీకే వందనమయ్యా అని కీర్తిస్తూ ఆరాధిస్తూ నా శ్రమను సహించేదాన్ని దేవునికే మహిమ కలుగును గాక.

ఒకసారి గర్భసంచి తీసివేయు ఆపరేషన్ జరిగింది. పేగులలో వ్యాధి

వల్ల కడుపు ఆపరేషన్ కూడ చేశారు. అన్ని శ్రమలలో దేవుని హస్తాన్ని చూడగలిగాను. ఆయనే ఆదరించి ప్రేమించి స్వస్థపరిచారు. అనేక దర్శనాలు ఇచ్చి ఆత్మీయంగా బలపర్చారు. అపనమ్మకము రానీయలేదు. నిరాశకు గురి కాలేదు. మా తల్లిదండ్రులు నా విశ్వాసాన్ని గుర్తించి క్రీస్తును నమ్మారు. 2010వ సం।లో మహిమలో ప్రవేశించారు. వృద్ధులైనవారు దేవుని నమ్ముటను బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించాను. మా మేన కోడలు అమెరికాలో ఉండగా సమస్యలలో ప్రార్థన కోరినపుడు దేవుడిచ్చిన జయాన్ని బట్టి క్రీస్తును నమ్మింది. నిర్జీవ క్రియలకు దూరంగా జీవిస్తూ సదా దేవుని సేవిస్తూ నమ్మకంగా సాక్షులుగా జీవించునట్లు మా కొరకు ప్రార్థించండి.

అందరికి దేవుని దయ తోడుగా ఉండును గాక. ఆమెన్

# 12. క్రీస్తు ప్రేమ నన్ను రక్షించి తన సేవలో స్థిరపరచి నమ్మకమైన ఆత్మ జాలరిగా నిలిపింది.

**పాల్ ఆంజనేయులు, నంద్యాల, కర్నూలు జిల్లా**

"నా సన్నిధి నీకు తోడుగా వచ్చును" నిర్గమ 33:14



పరిచయం : ప్రభువైన యేసు క్రీస్తు నామంలో మీకు వందనాలు, నా పేరు రావిళ్ళ పాల్ వీరాంజనేయులు నా బాల్యమంతా కర్నూలు జిల్లాలోని నంద్యాల లో గడిపాను. నేడు నంద్యాలలో సంఘ కాపరిగా మందిరము నిర్మించుకొని సేవలోనే గుడుపుతున్నాను. నేను 1994 చివరి మాసం డిసెంబరులో క్రీస్తును నమ్ముకున్నాను. నా యీ సాక్ష్యమును ప్రకటించుటకు దైవజనులు అదుసుమల్లి ప్రసాదు గారి ప్రోత్సాహమును బట్టి వారికి కృతజ్ఞతలు.

బాల్యము, క్రీస్తులో పరిచయం :

1972వ సం॥ జనవరి 21వ తేదిన ఆళ్ళగడ్డలో జన్మించాను. మా తల్లిదండ్రుల పేర్లు రామయ్యగారు, రత్నమ్మ గారు. వారికి పెద్ద కుమారునిగా నేను పుట్టాను. నాకు ముగ్గురు జన్మించి మరణించారు. హిందూ ఆచారాలతోనే గడిపాను. నా తల్లిదండ్రుల కుల దైవం రాముడు గాని కోతి చనిపోగా గుడి కట్టించారు. ఆంజనేయ భక్తి చేయు తల్లిదండ్రులు ఆ పేరు పెట్టారు. నాకు ఒక చెల్లి, తమ్ముడు ఉన్నారు. నాకు క్రీస్తును గురించి ఎవరు తెలపలేదు. తెలుపుటకు ప్రయత్నించిన వారు కరపత్రాలు ఇవ్వగా చింపి వారి ముఖంపై పడేసేవారము. వారి పట్ల ద్వేష భావం ఉన్నందుకు వారిని తృణీకరించి అవమాన పరిచేవాడిని. యేసు ప్రభువు వేరే మతానిక, కులానికి చెందిన దేవుడని తలంచి చిన్న చూపు చూచేవాడిని. నాకు స్నేహితులు ప్రేమతో సువార్త అందించగా పేపర్లు చించి వారి ముఖంపై కొట్టాను వారి బదులు మాట్లాడక

దూరం వెళ్ళి నా కొరకు ప్రార్థన చేసినట్లు నాకు జ్ఞాపకం ఉంది. అయితే క్రైస్తవులకు కోపముండదా? సహనశీలురుగా జీవించే ఓర్పును బట్టి ఆశ్చర్యపడేవాడిని. సరిగ్గా నేను డిగ్రీ చదివే రోజులలో నా డెస్కులో కూర్చున్న రవి అనే స్నేహితుడిని సూటిగా ప్రశ్నించాను. నీ కులమేది? నీ పేరేమి? క్రైస్తవుడని చెప్పగానే నా ప్రక్కన కూర్చోరాదని నిషేదించాను. రవి సహనంతో క్రీస్తును గురించి చెప్పేవాడు. అక్ష్యపెట్టేవాడిని కాదు. డిగ్రీ పూర్తి చేసుకున్న తరువాత ఒక జూనియర్ కాలేజి హాస్టలు వార్డనుగా ఉద్యోగంలో చేరాను. ఆ రోజులలో వార్త పత్రికలలో మహారాష్ట్రలో 1993వ సం॥లో సెప్టెంబరులో జరిగిన భూకంపం కలిగిన వార్త అందరిని భయభ్రాంతులకు గురి చేసింది. మరణించిన వారిపట్ల బాధ కలిగింది. ఆ కాలేజిలో పని చేస్తున్న క్రైస్తవ విశ్వాసీగా ఉన్న స్వర్ణలత మేడమ్‌గారునాతో మాట్లాడి క్రీస్తు రెండవ రాకడ సమీపంగా ఉంది. రాకడ సూచనలు సంభవిస్తున్నాయి అన్నారు. మీరు క్రైస్తవుల మాటలు నాతో చెప్పరాదని సూటీగా చెప్పేశాను. ఆమె భర్తగారు చాలా గొప్ప విశ్వాసీ బ్యాంకులో పని చేసేవారు. ఆయన గతంలో ప్రముఖ వ్యక్తి జలగం వెంగళరావు బంధువని చెప్పారు. భారత దేశంలో ఇటువంటి వారే మత మార్పిడి చేసి పాడు చేస్తున్నారని తలంచాను. ఆయన జయసూర్య గారు ఆఫీసులో పని చేస్తున్న మరొకరు వెణు గోపాళ రెడ్డిని పరిచయం చేశాడు. ఆయన కూడ హిందూ మతం నుండి క్రైస్తవుడిగా మారాడు. ఆయన క్రీస్తే ఏకైక రక్షకుడని మానవాళి కోసం మరణించాడని తెలిపాడు. తిరిగి లేచి మనతో మాట్లాడే సజీవుడని తెలిపాడు. ఈ సువార్తతో నన్ను కూడ క్రైస్తవునిగా మార్చాలని చూస్తున్నారా? నాకు క్రీస్తును నమ్ముటకు ఇష్టం లేదని పంపివేశాను. వేణుగోపాల్ రెడ్డి తండ్రి గారు కొండా రెడ్డి గారు కూడా నన్ను కలిసారు. ఆయన వయసు 75 సం॥పైగా ఉంటుంది. చాలా అందమైన రూపమే కాదు. మాటలు చాలా ఇంపుగా ఉండుటను బట్టి ఆయన మాటలు శ్రద్ధగా విన్నాను. అయ్యా, మీరు హిందూ మతం వదిలి పరాయి మతం గురించి వివరించుట చాలా బాధ కలుగుతుందని మనసులో మాట తెలిపాను. నాకు చాలా బాధగా సిగ్గుగా ఉందని తెలిపాను. ఆయన సూటీగా చెప్పారు, బాబు, నేను రామాయణం, భాగవతం, సకల ఉపనిషత్తులు చదివాను వాటిని గ్రహించగా బైబిలులోని సత్యాలలో ఉన్న సారమును బట్టి క్రీస్తే రక్షకుడని నమ్మాను అని

చెప్పారు. నేను సంధిగ్ధంతో ప్రశ్నించిన ప్రశ్నలకు బైబిలు నుండి చాలా వివరంగా స్పష్టంగా జవాబిచ్చారు. నాకు తిరిగి ప్రశ్నించే అవకాశం ఉండేది కాదు. నేనడిగే ప్రశ్నలలో కొన్ని సృష్టి ఎలా ప్రారంభమైంది? ఎలా ముగుస్తుంది. మానవుని సృష్టి వెనుక దేవుని ఉద్యేశం ఏమిటి? మనిషి ఎందుకు పుట్టలి? ఎందుకు మరణించాలి? మరణించాక ఏమగును. ఎందరో పండితులను సంప్రదించేవాడిని. ఎవరూ సరైన జవాబు ఇవ్వలేదు బైబిలు నుండి వీరు జవాబులు ఇవ్వగలిగినపుడు నేను నమ్మిన మత గ్రంథాల నుండి తగిన జవాబును ఎందుకు పొందలేక పోయాను. బైబిలులో ఎన్నో వివరాలు దాగి ఉండగా నా మత గ్రంథాలలో సారాంశంలో తగిన జవాబు దొరుకలేదని బాధ, కోపం కలిగింది. ఈ రీతిగా వీరందరిలో మంచి సహవాసంలో ప్రశ్నలు జవాబులు సువార్త వివరణలు సంభాషణ రూపంలో ఒకటిన్నర సంవత్సరంగా కొనసాగింది. వేణు గోపాల్ రెడ్డి గారి తండ్రి వృద్ధుడు ఒక రోజు మరణించా డన్న వార్త విన్నాను. ఆయన మరణించిన మూడు రోజుల తరువాత ఆ ఇంటికి వెళ్ళి చూచిన దృశ్యము నన్ను చాలా ఆశ్చర్య పరచింది. వేణు గోపాల రెడ్డి ఇంటిపై నిండి దిగివస్తూ ఏదో పాటలు పాడుకుంటూ చిటికలు వేస్తూ ఆనందంగా కనిపించారు. తండ్రి చనిపోయి 3 రోజులైనా కాలేదు ఏడ్చుట లేదు గాని పాటలు పాడసాగాడు. ఆయన తండ్రి మరణము ఆయనకు దు:ఖము కలిగించలేదా? మా కుటంబాలలో ఎవరైనా మరణిస్తే పుట్టెడు దు:ఖముతో నవ్వు దూరమయి బాధతోనే మునిగిపోయి ఉంటాము కాదా అని తలంచి ధైర్యం చేసి ప్రశ్నించాను. నా తండ్రి క్రీస్తును నమ్మాడు గనుక ఆయన ఆత్మ క్రీస్తు దగ్గరకు చేరింది. నిత్య జీవానికి వారసులమనే నిరీక్షణ మాకుంది. క్రీస్తును నమ్మిన వారంతా మహిమలో ప్రవేశించి ఆనందిస్తారన్నారు. చనిపోయిన తండ్రిగారి జ్ఞాపకార్థంగా ప్రార్థనా సమావేశానికి వెళ్ళాను. అర్థవంతమైన పాటలు పాడారు. శృంగార నగరమది నా ఆత్మ చూచుచున్నది అందాల నగరం నాకున్నది, అంతము కాదు సమాధి, కన్నీరులేవు, కష్టాలు లేవు, ఆనందగాన తరంగాలుంటాయి. యేసుకే స్తుతి హారతులు శ్రావ్యంగా పాటలు పాడారు. గెస్టు స్పీకరుగారు ప్రసంగించారు. ఆయన కూడా హిందూ మంతం నుండి క్రీస్తును నమ్మినవారే. ఆయన పేరు రంగా రెడ్డి గారు. ఆయన ప్రముఖ అంత రిక్ష సైన్సుపరంగా శాస్త్రవేత్త తెలిపారు. ఆయన అనుభవ

సాక్ష్యం వివరించగా చాలా సంతోషపడ్డాను. ఒక సారి ఆయన కుమార్తె మరణించగా డాక్టర్లు డెత్ సర్టిఫికేటు ఇచ్చారు. మరణం తరువాత టాక్సీలో ఆ పాపను ఇంటికి తేవాలని ఆయన బయటకు వెళ్ళిన తరుణంలో ఆయన భార్య క్రీస్తు శక్తిని నమ్మిన విశ్వాసీ దు:ఖ భారంతో ప్రార్ధించిందట. చనిపోయిన వారిని బ్రతికించే శక్తి గల క్రీస్తు ప్రభువు ఆమె ప్రార్ధన ఆలకించి జవాబుగా ఆయన కుమార్తెకు జీవమిచ్చారు. ఆ పాప లేచి కూర్చుని ఉందట ఆయన భార్యతో ఆ పాప బ్రతికి ఉండుట చూచి ముందుగా ఆశ్చర్యపడి ఆ తరువాత డాక్టర్ల దగ్గరకు పరుగున వెళ్ళి డాక్టరు డాక్టరు గారు నా బిడ్డ బ్రతికి ఉండగానే మరణించిందని డెత్ సర్టిఫికెట్ ఎందుకిచ్చారు? అని అడిగాడట అయ్యా, మా ఆసుపత్రి చరిత్రలోనే ఆశ్చర్యపడు సంఘటనగా చూస్తున్నామండి ఆమె చనిపోయినది వాస్తవమే గానీ బ్రతుకుట మాకు కూడ ఆశ్చర్యము కల్గిస్తుందని తెలిపారటఆయన తన బిడ్డ చనిపోయి బ్రతుకుటకు యేసు నామమంలో ఆయన భార్య చేసిన ప్రార్ధన ఫలితమని రూఢిగా నమ్మి తక్షణము క్రీస్తును నమ్మి క్రైస్తవ విశ్వాసంతో అనుచరుడయ్యాడు. ఆ తరువాత క్రీస్తు బోధకుడయ్యాడు. క్రీస్తును గూర్చిన సువార్తను తెలిపి క్రీస్తు మానవునిగా జన్మించి సుబోధలు చేసి మరణించి తిరిగిలేచాడని తెలిపి ఆయనను నమ్మిన వారికి నిత్య జీవం ఉచితంగా లభిస్తుందని పాపములు ఒప్పుకొని క్రీస్తు బిడ్డగా వివరంగా బోధించారంటా నిజమైన సర్వశక్తి గల దేవుడు క్రీస్తేనని తెలిపి మరణము గూర్చి గొప్ప సత్యాలన్ని సవివరంగా తెలిపినపుడు ఆసక్తితో విన్నాను. ఆయన ముగింపులో ఒక ప్రశ్న నాముందుంచాడు. ఓ యవ్వనుడా మనకు మరణం ఎపుడు సంభవిస్తుందో తెలియదు. చనిపోతే ఏమగునో ఎక్కడికి ఆత్మ వెళ్తుందో తెలుసా? మనలో పాపం ఉంటే పరలోకం చేరలేమని కూడా తెలిపారు. హిందూ ఆచారంలో మరొక జన్మ ఉందని ఈ జన్మలో మంచి చేస్తే మొక జన్మలో మనిషిగా పుట్టగలను అయితే నాలో ఏ మంచి లేదనే గ్రహింపు కలిగింది. ఇతర మతస్థులను సహించలేక దూషించి కించపరిచేవాడిని. నాలో ఏ మంచి లేదని గ్రహించాను. నేను మరణిస్తే దేవుని చేరలేనని నమ్మాను. నా జీవితంలో పాపలతోనే ఆనందంగా గడిపేవాడిని. పాపిని తెలిసిన తరువాత నాలో పశ్చాత్తాపము దు:ఖము బాధ ఆవరించాయి. ప్రార్ధన చేయుట తెలిసికొని నా పాప స్థితిని వినయంతో ఒప్పుకొని క్రీస్తును క్షమాపణ వేడుకున్నాను. ఆ

క్షణంలో వింతైన ఆనందం నాలో కలిగింది. అదే మారుమనస్సు అనుభవమని నమ్మాను. నా పరిస్థితిని గమనించిన వేణుగోపాల రెడ్డి గారు ఆ స్థానిక సంఘ విశ్వాసులకు నన్ను పరిచయం చేశారు. బైబిలు ఎలా చదివి అర్థం చేసుకోవాలో వివరంగా తెలిపారు. ప్రార్థన చేయుట నేర్చుకున్నాను. సహవాసంలో వింతైన ఆనందం ఉందని తెలిసికోగలిగాను.

"వాక్య ధ్యానం, ప్రార్థనా సహవాసం, రొట్టె విరచుట, అనుభవంలో ఆది క్రైస్తవులు ఎడ తెగక ఉండేవారని నమ్మాను " అపో 2:42

నమ్మి బాప్తిస్మం పొందాలని బైబిలు సూటీగా బోధిస్తుంది గనుక 1994వ సం॥ డిసెంబరు 14వ తేది నాకు రంగారెడ్డి గారు బాప్తీస్మమిచ్చారు. నీతో ఉద్యోగిగా ఉండి క్రీస్తును గురించి మొదటిగా వివరించిన స్వర్ణలత గారి భర్త నంద్యాలలో మందిరాన్ని స్థాపించగా వారితో కలిసి సేవలో సహకరించుటకు ఆరంభించాను. క్రీస్తు ప్రేమలో సాగిపోతూ స్వకీయుల రక్షణ భారం కలిగినందున మా నాన్న గారిని చర్చికి రమ్మని ఆహ్వానించాను. మా చెల్లికి వివాహమయి నంద్యాలలోనే కాపురముంటుంది. చూడాలని వచ్చిన నాన్నగారు రిక్షాలో ఉండగా ఆకస్మత్తుగా రిక్షాలోనే మరణించారు. చాలా దు:ఖంతో అంత్య క్రియలు జరుపవలసి వచ్చింది. నా స్వకీయులంతా హిందూ ఆచారాలలో ఉన్నారు. నేను పెద్ద కుమారునిగా తల కొరివి పెట్టి దహన సంస్కారాలు ఆచరించవలసి ఉండగా నాకు చాలా కలవరం కలిగింది.

క్రీస్తును నమ్మిన విశ్వాసీగా హిందూ ఆచారాలు ఏ విధంగా పాటించగలను? చాలా దు:ఖంతో ప్రార్థించాను. నా బంధువులు తండ్రి దహన బలికి చొక్కా విప్పాలని ఆచార క్రమాలు ఆరంభించమని నిర్భందించుటకు ఆరంభించారు. కనీసం చదువుకోని అమ్మ నన్ను అర్థం చేసుకుంది. అమ్మ మాటను బట్టి మా బంధువులు నన్ను బలవంత పెట్టలేదు. పెద్ద బాబు ఈ పనులు చేయడు చిన్నబాబు చేస్తాడు అని నన్ను తప్పించింది. నా ప్రార్థనల ఫలితంగా అమ్మ చేసిన నిర్ణయాన్ని బట్టి చాలా సంతోషించి దేవుని స్తుతించాను. రాత్రంతా ప్రభువును ప్రార్థించినందున నా తల్లి నన్ను ఆచారము నుండి తప్పించుట నా జీవితంలో ఎదుర్కొన్న అద్భుతాలలో ప్రధానమైనదిగా తలంచి దేవునిని ఘనపరిచాను. కొంత కాలానికి అమ్మ కూడా అనారోగ్య పరిస్థితులలో ఆసుపత్రిలో ఉండగా క్రీస్తును నమ్మిన విశ్వాసులు సువార్త ప్రకటించి కరపత్రాలు

పంచి ప్రార్థన చేయగా మా తల్లి కూడా ఆశ్చర్య రీతిగా ప్రభువును నమ్మింది. ఈ అనుభవం నన్ను చాలా ఆనందపరిచింది. ప్రార్థనా సహవాసంలో పాల్గొనుట ఆరంభించిన రోజులలో 1996 సం॥ ఫిబ్రవరి 16వ తేదిన ప్రార్థనా సమావేశాలలో భక్తి గల దైవ సేవకుడు నన్ను పలుకరించి ప్రవచనాత్మకంగా నాపై దేవుని అభిషేకముంది గనుక క్రీస్తు సేవ చేయాలని తెలిపారు.

దేవుని గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను ప్రకటించువాడనుగాను, అపొస్తలుడుగాను, విశ్వాస విషయంలో అన్యజనులకు బోధకుడుగాను నియమించబడితిని" తిమోతి 2:7

ఈ వాక్యం ద్వారా ప్రభువు సూటీగా నాతో మాట్లాడారని నామ్మాను. గాని నాన్న లేరు ఇంటి పోషణ భారం నా మీద ఉన్నది. ఎలా సాధ్యం. వెంటనే వెంటనే సేవ చేయుటకు అంగీకరించలేకపోయాను. ఆ రోజులలో నా వివాహం గురించి ఒక విశ్వాసీని నాకు భార్యగా ఇచ్చారు. ఆమె కూడ విశ్వాసీగా ఉండుటను బట్టి ఇంటి వారు తృణీకరించిన అనుభవం ఎదురైంది. నా సేవలో సహాయపడుతూ ముందుకు నడిపిస్తుంది. అనుకూలవతిగా ఉండుట దేవుని కృపగా భావించి స్తుతించాను. స్వయంగా మందిరం నిర్మించుకొనుటకు దేవుడు కృపనిచ్చాడు. భారతీయులంతా క్రీస్తును నమ్మాలనే ఆశయం కలిగి ఉన్నాను. గతంలో ఒ.యం. వారు నిర్వహించిన మీటింగులో విదేశీ సేవకుల ద్వారా సేవకు పిలుపు ఉన్న మాట చెప్పుట మర్చిపోయాను. ఒకసారి ప్రార్థనలో ఉండగా క్రీస్తు స్వరం ద్వారా పిలిచారు. సేవ చేయాలి అన్నారు ఉపవాసం ఉండి ప్రార్థన చేశాను. ఆ తరువాత సేవ కొరకు ఒక సం॥ తర్ఫీదు పొందాను. నా తమ్ముడికి వివాహం అయింది. నేను మా ఇంటి వారు యెహోవాను సేవిస్తూ పరిచర్యలో ముందుకు సాగుతున్నాము. గొప్ప క్రైస్తవ విలువలు గల సేవ ప్రభువిచ్చినందున నమ్మకంగా అనేక ప్రాంతాలలో సేవ చేస్తూ క్రీస్తును ఘనపరుస్తున్నాము.

అందరిని దేవుడు దీవించును గాక.

# 13. మారుమూల గ్రామంలో ఎన్నికలేని నన్ను క్రీస్తు నిజమైన దేవుడని తెలిసికొని ఆయనను సేవించే ధన్యతనిచ్చారు.

**మాగులూరి ఝాన్సీ / క్రిష్ణయ్య**

"యేసు – నేనే మార్గమును, సత్యమును, జీవమును నా ద్వారా తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు." యోహాను 14:6

పరిచయం :



ప్రభువు నామంలో అందరికి శుభములు

క్రీస్తే నిజమైన దేవుడని గ్రహించే భాగ్యమునిచ్చి నిజమైన శాంతినందించిన ప్రభువును స్తుతించుట, మహిమ పరచుట మహా భాగ్యమని తలస్తూ నా అనుభవాన్ని మీకు తెలియజేస్తున్నాను. మేము కృష్ణ జిల్లాలో మారుమూల ప్రాంతంలోజీవించే రోజుల్లో భూములు సరిగా పండనందున ఆహారము సమృద్ధిగా అందుకోలేని స్థితిలో నిరాశలో దేవుడే లేడనే స్థితికి చేరాము. ఆ రోజులలో క్రిస్టమస్ పండుగ జరిపే క్రైస్తవులు చక్కని పాటలు పాడి ఆరాధించే సమయంలో ఆ పాటలకు ఆకర్షించబడిన మా నాన్న ఈ దేవుడైనా నా స్థితిని మార్చగలడా అని మనస్సులో తలంచారంట. ఆ క్షణంలో తెల్లని వస్త్రములు ధరించి క్రీస్తు ప్రత్యక్షమయ్యారంట. దేవుడు నాకు సహాయం చేస్తే క్రీస్తును నమ్ముతానని నిర్ణయించుకున్నారంటా. ఆ రోజులలో మరణించాలనే ఆరాటం ఉండేది. ఏ రోజు అయితే క్రీస్తును స్మరించారో ఆ క్షణంలోనే ఆశ కలిగి మరణం గురించి మర్చిపోయారు. జీవితంపై నిరీక్షణ కలిగింది. భార్య బిడ్డలను పోషించాలనే నిర్ణయంతో మా అమ్మను మమ్ములను తీసుకొని బంధువుల ఆర్థిక సహాయంతో సోడాలు తయారు చేయు మిషను కొనుక్కొని వేరే ప్రాంతం వెళ్ళి జీవించాము. మా బంధువులు విగ్రహారాధన చేసేవారు. మా తల్లి మరణించింది. చాలా శ్రద్ధగా యాజకుల వలె వల్లించే నేర్పు ఉండేది. నాకు

క్రిష్ణయ్య గారితో వివాహం జరిగింది. 10 సం॥ అయినా సంతానం కలుగలేదు. గొడ్రాలని నిందించారు. నా భర్తకు రెండవ వివాహం చేయాలని తలంచారు. నేను కూడ నిరాశలో రెండవ వివాహానికి ప్రోత్సహించాను కాని చాలా దు:ఖపడ్డాను.

ప్రభువు నన్ను దర్శించుట: ఒక సారి మా స్నేహితులు ఆస్పత్రిలో ఉండగా చూచుటకు వెళ్ళాను. అది క్రైస్తవుల మిషనరీ ఆసుపత్రి ప్రతి గదిలో క్రీస్తు పటం, సిలువ ఉంచారు. అది చూచిన నా హృదయం స్పందించింది. వెంటనే ప్రభువుకు ప్రార్థించి బిడ్డలు లేని స్థితిని చెప్పుకోవాలనే ఆశ కలిగింది. నాకు క్రీస్తు గురించి తెలియదు. క్రైస్తవులు నమ్మిన దేవుడని నాన్న చెప్పేవారు. నాన్న కొంత కాలమే నమ్మి తిరిగి పూజలు చేసేవారు గనుక ఆ దేవుని గురించి శ్రద్ధగా యోచించలేదు. నా గుండెల్లో భారమును బట్టి అతి శ్రద్ధతో యేసును ప్రార్థించిన తరువాత కృప గల దేవుడు కనికరించి నాకు గర్భఫలాన్నిచ్చాడు. ఆ రోజు నుండి క్రీస్తును ఎలా ప్రార్థించాలో తెలియని స్థితిలో ఒక గదిలో క్రీస్తు పటమును ఉంచి చాప మీద కూర్చుని ఏది అడిగిననూ ఆ ప్రభువు నా మనవి ఆలకించేవాడు. నేను క్రీస్తును ప్రేమిస్తున్న సంగతి ఇరుగు పొరుగు వారికి తెలిసినందున క్రీస్తును నమ్మిన స్త్రీ నన్ను సమీపించి మన ప్రాంతంలో క్రైస్తవ సభలు నిర్వహిస్తున్నారు. నీవు వస్తే ఇద్దరము కలిసి ఆరాధనలో పాల్గొందాము అని చెప్పింది. నేను వెంటనే సమ్మతించి ముందుగా హాజరయ్యాను. వేదికపై పాస్టరుగారు నడిపించుచుండగా శ్రావ్యంగా దేవుని స్తుతిస్తూ ఆరాధిస్తూ పాడిన పాటలు నాకు ఇష్టంగా ఉండి లీనమయి ఆరాధించాను. దేవుని సన్నిధి అనుభవించాను. నా జీవితంలో బలహీనతలు నాకు జ్ఞాపకం వచ్చాయి. నవలలు చదివి కాలక్షేపం చేసేదానిని. ఇతరులను విమర్శించేదానిని, చెడ్డ మాటలు పలికేదానిని నిరాశతో ఉండేదానిని, నా పొరపాట్లు గ్రహించి క్రీస్తును ప్రార్థించాను. పశ్చాత్తాప ప్రార్థన రక్షణార్థమైన మారుమనస్సు అనుభవం కలిగించుచున్న సత్యం నా పట్ల ఋజువయింది. గొప్ప రక్షణ, ఆనందం, నెమ్మది, శాంతి నా హృదయం నిండా చేరింది. ఇదే

మారుమనస్సు అని గ్రహించి నమ్మి బాప్తిస్మం పొందాలని వాక్యం ద్వారా గ్రహించాను. నా తోబుట్టువుల వ్యాధి బాధలలో యేసు నామంలో ప్రార్థన చేయగా స్వస్థత లభించింది. పెద్ద తమ్ముడు తలనొప్పితో బాధపడుతుండగా ప్రార్థించగా స్వస్థత పొందాడు. వదిన తమ్ముడు కూడా నా జీవితంలో మార్పును గమనించి వారు, వారి బిడ్డలు కూడ రక్షణను పొంది క్రీస్తు ప్రేమతో స్థిరపడి ఆత్మీయంగా వర్ధిల్లుట జరిగింది. దేవుని దయ నా భర్త రక్షణకై 17 సుదీర్ఘ సంవత్సరాలుగా ప్రార్థన చేశాను. ఆ రోజుల్లో కాకినాడలో ఉజ్జీవ సభలు జరుగు సమయంలో నా భర్త రక్షణ పొంది నీటి బాప్తిస్మము తీసికున్నారు. నా కుమార్తె ఇంటరు వరకు చదివే రోజుల్లో రక్షణ పొందింది. నా కూతురు నాకు వివాహమైన 10 సం॥ల తరువాత జన్మించింది. పుట్టినప్పటి నుండి మధుమేహ వ్యాధితో బాధపడేది. ఇన్సులిన్ ఇంజక్షన్ వాడేది. ఆ స్థితిలో ప్రభువు పిలుపునందుకొని పరలోకం చేరింది. నా మనస్సులో నెమ్మది కలుగుటకు కారణం నరకము నుండి తప్పించబడి నిత్య రాజ్యంలో బాధలు లేని ప్రాంతానికి చేర్చబడింది. అల్పకాల శ్రమలు అనుభవించిన తరువాత నిత్య రాజ్యం నేను నా భర్త చేరునపుడు ఆమెను చూడగలననే నిరీక్షణ చూచి అనేకులు ఆశ్చర్యపడి రక్షణ పొంది దేవుని ప్రేమలో కొనసాగుటను బట్టి దేవుని స్తుతిస్తాను. నాలోని విశ్వాస జీవితం క్రీస్తును సదా స్మరించుటను బట్టి అత్త మామలు చాలా బాధించి విమర్శించేవారు. నా అక్క మేనత్త రక్షణకై ప్రార్థించాను. వారు మరణం తరువాత నరక పాత్రులు కాగలరనే బాధతో భారంతో రక్షణ ఇవ్వమని పెనుగులాడి కన్నీటితో ప్రార్థించాను. పరిహాసంగా మాట్లాడిన స్వకీయులంతా నా ప్రార్థన ద్వారా మారుమనస్సు పొంది కుల గర్వమును విడనాడి సంఘస్తులతో కలిసి ప్రేమతో భోజనం చేయు అనుభవంలోకి వచ్చారు. కేవలం దేవుని కృప ద్వారానే రక్షణ లభించింది. నేను ఎల్లప్పుడు ఆనందంగా ఉండే దానిని. నీ ఆనందానికి రహస్యమేమని అందరూ నన్ను అడిగేవారు. నా ప్రభువు గొప్పవాడు ఆయనే నా సంతోషం సమాధానము నెమ్మది ఇస్తారని చెప్పగానే నా తోటివారు మాకు కూడా యీ అనుభవం కావాలని కోరేవారు. వారిని కూడా ప్రార్థన సభలకు తీసుకొని వెళ్ళినపుడు వాక్యం వినుట ద్వారా

విశ్వాసం కలిగినందున క్రీస్తు బిడ్డలుగా మారి రక్షణలో నిలిచి దేవుని ఆరాధిస్తున్నారు. మా బావ గారు నన్ను నా భర్తను వ్యతిరేకిస్తూ మతం మారామని నిందించేవారు. చివరి రోజుల్లో మరణ భయం ఆవరించగా ప్రార్ధన కోరి రక్షణ పొంది మరణించి ప్రభువు సన్నిధి చేరుటను బట్టి దేవుని స్తుతించి ఘనపరుస్తున్నాను. క్రీస్తే సత్యం, జీవం మార్గం అని గ్రహించు ధన్యతనిచ్చిన నా ప్రియ రక్షకుడు కీర్తనీయుడు నిజానికి వెలుగైన క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన వారంతా వెలుగు గూర్చి సాక్ష్యమిచ్చుట మన కర్తవ్యం. నేను వెదుకలేదు ప్రభువే నన్ను వెదకి రక్షించాడు. క్రీస్తే నిజమైన దేవుడని అందరి ఆత్మీయ నేత్రాలు తెరువబడి క్రీస్తును నమ్మాలని నా దీన ప్రార్ధన. నిత్యత్వంలో మనమంతా చేరాలి. ఇహ లోకంలో ఆత్మీయ మేలు పొందాలి. ఈ సాక్ష్యం అనేకులకు స్ఫూర్తినివ్వాలని నా ప్రార్ధన. ఆమెన్!

# క్రీస్తు ప్రభువు శక్తిగలవాడని తెలిసికొని నిరీక్షణ కల్గిన విశ్వాసిగా మారి క్రీస్తును సేవించు ధన్యత పొందాను.

**మాగులూరి క్రిష్ణయ్య గారు**

"యేసు క్రీస్తు అందరికి ప్రభువు." అపొ 10:36

ఈ సాక్ష్యాన్ని పరిచయం చేసిన మురళి కృష్ణ ప్రసాద్ గారు గొప్ప విశ్వాసి దేవునికే మహిమ కలుగును గాక.

పరిచయం :



ప్రభువు నామంలో అందరికి శుభములు

నేను నమ్మిన సజీవుడైన క్రీస్తుకు సమస్త మహిమ ఘనత కలుగును గాక. నా పేరు క్రిష్ణయ్య మాది కృష్ణా జిల్లా తెన్నీరులో పూర్వీకులంతా జీవించారు ఆదిలాబాదు వలస వెళ్ళి దండెపల్లిలో భూములు కొని స్థిరపడ్డాము. విపరీతంగా పూజలు చేసేవారము. వేద మంత్రాలు శ్లోకాలు నేర్చుకున్నాను. సమీపంలో తిరుపతి గుడి ఉండేది. 1964వ సం॥లో నా మేనమామ గారి కూతురు ఝాన్సీని వివాహం చేసుకున్నాను. ఆమె చాలా మంచి గృహిణి కానీ మాకు 10 సం॥లు గడిచిననూ సంతానం కలుగలేదు. చాలా బాధపడేవారము. బంధువులు సన్నిహితులు నా భార్య గొడ్రాలని రెండవ వివాహం ద్వారా సంతానం పొందాలని ఉచిత సలహా ఇచ్చారు. కానీ నేను అలా చేయలేదు. నా భార్య తెన్నీరు వెళ్ళినపుడు క్రైస్తవుల మిషనరీ ఆసుపత్రికి వెళ్ళినపుడు సిలువను చూచి దేవునికి సంతానం గురించి ప్రార్థన చేయగా కలిగారు. వారి ఆరాధన లకు వెళ్ళి క్రీస్తే నిజ దేవుడని నమ్మింది. ఆ నమ్మకము బలమై ఒక్క నెలలో గర్భం దాల్చింది. ఆడ బిడ్డ చిత్ర లేఖ పుట్టుక మాకు ఎంతో ఆనందం కలిగించింది. ఆ తరువాత బాబు పరమేశ్వర్ పుట్టాడు. బాల్యంలోనే డయాబెటిస్

వ్యాధి వచ్చి చాలా బాధపడేది. శ్రద్ధగా చదివి ఇంటరు వరకు కొనసాగించింది. ఒక రోజు కోమాలోకి చేరి మరణించింది. ప్రభువు సన్నిధికి చేరింది. ఆమె కాకినాడ సువార్త సభలలో క్రీస్తును రక్షకునిగా స్వీకరించింది. నా భార్య కుమార్తె మాత్రమే దేవుని నమ్మారు. నేను చాలా కాలము క్రీస్తును అంగీకరించలేదు. నా మతం కాదనే గర్వం నాలో ఉండేది. నా భార్య, పాప జ్ఞాపకార్థ స్తుతి కూడిక ఏర్పరచింది. వంటలు చేయించే బాధ్యత నాకు కలిగింది. మా అగ్ర కులస్థులకు మంచి వంటకం క్రైస్తవులకు మరొక వంటకం చేయించగా మా కులస్తులు రానందువల్ల మంచి వంటకాలు క్రైస్తవులకు వడ్డించాము. వారు ప్రార్థనలు చేసి మమ్ములను గౌరవించుటను బట్టి నా అభిప్రాయం వెంటనే మార్చుకున్నాను. వారు నా రక్షణ కొరకు కన్నీటితో ప్రార్థించుట నా హృదయాన్ని కరిగించింది. వీరు నమ్మిన దేవుడు గొప్ప దేవుడు వీరంతా ప్రేమను కనపర్చి మాతో పాటు కన్నీరు కార్చే కనికరం గలవారని తలంచాను. నా మనస్సు క్రీస్తు ప్రేమ పట్ల ఆసక్తి కనబర్చింది. నా నిరంతర ప్రార్థనల ఫలితంగా నాలో రక్షణానుభవం కలుగుట ద్వారా నా పాపములకు పశ్చత్తాప పడినా లోపల గర్వము, నిర్లక్ష్యము వ్యతిరేకతలు క్రీస్తు సముఖంలో ఒప్పుకొని వింతైన శాంతిని ఆనందాన్ని పొందాను. నేను భార్య బిడ్డలతో కలిసి ఆరాధనలో పాల్గొనేవారము. నా భార్యలోని శాంతి నిబ్బరము నెమ్మది క్రీస్తులో నిరీక్షణ ఎల్లప్పుడు నన్ను ఆశ్చర్యపరిచేది. గతంలో మొండివాడిగా, కోపిష్టిగా జీవించేవాడిని. చిరాకు వల్ల బస్సు డ్రైవరును కొట్టగా 70 బస్సులు నిలిచిపోయిన సంఘటనలున్నాయి. అట్టి స్థితి నుండి దేవుడు మార్చి దీనుడిగా నిలిపారు. పేద వారిని ప్రేమించుట వారితో భోజనం చేయుట. సంఘ కార్యక్రమాలలో శ్రద్ధ వహించుట మంచి ఆసక్తిని కనబర్చుచున్నాను. ఈ మార్పు ప్రభువు మాత్రమే చేయగలడు. క్రీస్తును వెంబడించిన తరువాత నా జీవితం వర్థిల్లింది. భూములు సంపాదించాము. బాబుకు విద్య వివాహము మనుమ సంతతినిచ్చి ఆశీర్వదించారు. ఈ గొప్ప దేవునిని నమ్మినపుడు ఇహ లోకంలో నెమ్మదితో పాటు పరలోకంలో స్థానం పొంది నిత్యము దేవుని స్తుతించి ఆరాధించే ధన్యతనిస్తారు. నా భార్య సహనంతో తన తోబుట్టువులను, మా తల్లిగారిని రక్షణలోకి నడిపించింది. నిరంతరం

అనేకులను రక్షించాలనే భారంతో ఉపవాస ప్రార్థనలు చేసేది. ప్రార్థన వాక్యం సహవాసం చాలా అవసరమని ఇద్దరము నీటి బాప్తిస్మం పొందాక సంపూర్ణంగా గ్రహించాము. నేడు పాప పేర మంచి సంఘము నిర్మించాము. ఆయన సేవ చేస్తూ అనేకులను క్రీస్తులోనికి నడిపించు భాగ్యమిచ్చారు. మా కొరకు ప్రార్థించండి.

ఈ సాక్ష్యం చిదివిన వారిని దేవుడు దీవించును గాక. ఆమెన్.

# 14. నామకార్థ క్రైస్తవునిగా దారి తప్పిన నన్ను శ్రమ ద్వారా తిరిగి క్రీస్తును చేర్చి సేవకు పిలిచిన నా రక్షకుడు స్తుతి పాత్రుడు.

**ఏలియా, డిచ్‌పల్లి నిజమాబాదు**



మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధే యులై ఆయన కట్టడ లన్నిటిని అనుసరించి నడచినయెడల, నిన్ను స్వస్థపర్చు యెహోవాను నేనే. నిర్గ 15:26

పరిచయము – ప్రభువు నామమమునకు సదా మహిమ, ఘనత, ప్రభావము కలుగును గాక. నేను నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. అమ్మ నాన్న క్రీస్తును ప్రేమించే విశ్వాసులు వారికి ఏడు మంది సంతానంలో 6వ వ్యక్తిగా జన్మించాను. క్రైస్తవ్యము సరిగా పాటించని రోజుల్లో మా కుటుంబలో భక్తితో క్రీస్తును సేవించేవారము. ఆచారం ప్రకారం చిలకరింపు బాప్తిస్మం ఇచ్చారు. నాకు క్రీస్తు పట్ల ఏమి అవగాహన లేదు. ప్రభువు నన్ను కాల క్రమంలో రక్షణనిచ్చి నీటి బాప్తిస్మం తీసుకునే కృపను ఇచ్చారు. నిజామాబాదులో ఉన్న డిచ్‌పల్లిలో నేను ఏడవ బెటాలియన్ ఆంధ్ర ప్రదేశ్‌లో పోలిస్‌గా నియమించబడ్డాను. 1981లో నీటి బాప్తిస్మం తరువాత క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా చర్చి నిర్మాణం ఆరంభించాను.

2. రక్షణానుభవం సేవా పిలుపు :

సరిగా 1993వ సంవత్సరంలో నాకు స్పెషల్ పోలీసు ఆదేశాను సారంగా సెక్యూరిటి గార్డుగా ఆనాటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి గారికి అంగ రక్షక భటునిగా నియమించారు. రవింధ్ర భారతి అనే ఆడిటోరియంలో సన్మానం జరిగింది. సకల మర్యాదలతో ఉచితంగా ఆ సభలో పాల్గొనే అవకాశం లభించింది. ఆనాటి సాంస్కృతిక కార్యక్రమాలు యువకునిగా ఉన్న నన్ను ఆకర్షించాయి. ఇక థియేటర్ల చుటు తిరుగుతూ లోకాశలతో

నిండిపోయాను. రోజు కార్యక్రమాలపై మోజు పెరిగింది. చర్చి కార్యక్రమాలు వెనుక బడ్డాయి. చర్చికి వెళ్ళుటకు ఆసక్తి పూర్తిగా పోయింది. మూడు నెలల తరువాత నా ఉద్యోగ రీత్యా పని ముగించి నా ఇంటి దగ్గర భార్య ఇ ద్దరు పిల్లలతో ఆనందంగా కాలం గడుపుటకు మంచి భోజనం చేసి నిద్రకుపక్రమించాను మధ్య రాత్రి నాకు విపరీతమైన కడుపునొప్పి ఆరంభమయింది. విరోచనాలు మొదలయ్యాయి. వాంతులు కలిగాయి. చాలా నీరసమయ్యాను డిహైడ్రేషన్ వల్ల నీరసమైపోయి అపస్మారక స్థితికి చేరాను. ఆ రోజుల్లో మొబైల్ ఫోనుగాని అంబులెన్సు సహకారాలేమి లేనందున నా భార్య మా ప్రక్క వారి సహాయంతో ఒక మిషను ఆసుపత్రికి ఎమర్జెన్సిలో తీసుకొని వెళ్ళారు. రెండు రోజులు చాలా భయంకర స్థితిలో ఉండగా డాక్టర్లు ప్రాణంపై ఆశ వదిలి పెట్టారు. నాకీ వాక్యం చాలా సంధర్భానుసారంగా నప్పింది. నీ ఆవరణములో ఒక దినము గడుపుట వెయ్యి దిన ములకంటె శ్రేష్ఠము. భక్తిహీనుల గుడారములలో నివసించుటకంటె నా దేవుని మందిర ద్వారమునొద్ద నుండుట నాకిష్టము. కీర్తనలు 84:10

దేవుడు నన్ను కనిపెట్టి చూస్తూ నా జీవితాన్ని తన సేవ కొరకు సిద్ధపరచుటకు నాకు శ్రమ రోగము సిద్ధపర్చి ఆయన నాకు ప్రత్యక్షమై కర్తవ్యాన్ని బోధించి నేడు ఘనమైన సేవ చేయు కృపనిచ్చారు. ఆయన కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట మేలాయెను. నా పడకపై అసహాయ స్థితిలోనే ఉన్నాను. నా ప్రియమైన భార్య బిడ్డలు బంధువులు నా చుట్టు చేరి ఏడుస్తున్నారు. భయంకర పాపినైన నన్ను ప్రభువును దర్శించి ఆ రాత్రి నా మురికి మలిన వస్త్రాలను ఉ తికి తెల్లగా మార్చి ఎండలో ఆరవేస్తున్నట్లుగా దర్శనంలో స్పష్టంగా చూచాను. అకస్మాత్తుగా ఆకాశంలో చిక్కని చీకటి మేఘం ఆవరించుట చూచాను. తుఫాను వచ్చు సూచనలు కన్పించగా నేను అసంకల్పితంగా అరుస్తున్నాను. నా భార్యను పిలిచి బయట నా తెల్లని బట్టలు తడిచిపోతాయి వెంటనే ఆరిన నా బట్టలు తీసుకొని రా అని అరుస్తున్నాను. ప్రభువు ఆత్మ ద్వారా ఆ దర్శన భావం నాకు తెలియచేశారు. బట్టలు ఉతుకుట రక్షణానుభవం అనియు ఆ నల్లని మేఘాలు చుట్టు ముట్టిన శోధన రోగాలని అర్థమయింది. నేను అరుస్తున్న వైనం విని

నా భార్య గాఢ నిద్ర నుండి మేల్కొని ఏమండి ఏమి అరుస్తున్నారు. అని ప్రశ్నించింది. బయటి నా వస్త్రములు తెచ్చి లోపల పెట్టాలని అడుగుతున్నాను. నాకు ప్రమాద స్థితి వాటిల్లిందని ఆమె చాలా భయపడింది. ఆమె చాలా భయపడింది. సంధర్భం లేకుండా అరచుట ఆమెకు ఆంధోళన కలిగించింది. నా భార్యకు నాకు కలిగిన దర్శనాన్ని గూర్చి వివరించాను. ఆమె నా జీవితం ముగిస్తూ అ సంధర్భంగా మాట్లాడుచున్నట్లు భావించింది. నా దర్శనాన్ని విని బాగా ప్రార్ధన చేసుకోండి అని సలహా ఇచ్చింది. పశ్చాత్తాప హృదయంతో నా ఆత్మీయ జీవితంలో వెనుక బడిన రీతిని బట్టి దు:ఖంతో ప్రభువును క్షమాపణ కోరాను.

నీ వాక్యము నన్ను బ్రదికించి యున్నది నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది. కీర్తనలు 119:50

నీ విశ్వాస్యత తరతరములుండును. నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగానున్నది. కీర్తనలు 119:90

దూత దగ్గర నిలిచియున్నవారిని పిలిచిఇతని మైలబట్టలు తీసివేయుడని ఆజ్ఞాపించినేను నీ దోషమును పరిహరించి ప్రశస్తమైన వస్త్రములతో నిన్ను అలంకరించుచున్నాను అని సెలవిచ్చెను. అతని తలమీద తెల్లని పాగా పెట్టించుడని నేను మనవిచేయగా వారు అతని తలమీద తెల్లని పాగాపెట్టి వస్త్రములతో అతనిని అలంకరించిరి యెహోవా దూత దగ్గర నిలు చుండెను. అప్పుడు యెహోవా దూత యెహోషువకు ఈలాగు ఆజ్ఞ ఇచ్చెను. సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగానా మార్గములలొ నడుచుచు నేను నీ కప్పగించిన దానిని భద్రముగా గైకొనిన యెడల, నీవు నా మందిరముమీద అధికారివై నా ఆవరణ ములను కాపాడువాడవగుదువు

జెకర్యా 3:4-7

ఈ వాక్యం ద్వారా ప్రభువు పని చేయాలని నన్ను క్షమించారని నమ్మి దేవుని స్తుతించి సేవలో నిమగ్నమగుటకు నిర్ణయించుకున్నాను.

దేవుని నమ్మకత్వమును నమ్మి నన్ను దీవించిన రీతిని బట్టి నన్ను మరణము నుండి తప్పించిన కృపను బట్టి ప్రభువును మహిమపర్చి ఘనపర్చుటకై ఒక

సంఘమును నిర్మించాలని నిశ్చయించుకున్నాను.
2012లో నా కుటుంబం విదేశాలకు బ్రిటన్ వెళ్ళు అవకాశం పొందాను. లండన్ మొదలగు ప్రదేశాలలో క్రీస్తు సువార్త ప్రకటిస్తునే ఉన్నాను.
2014లో పవిత్ర దేశాల సందర్శన చేయు అద్భుత అవకాశాన్ని ప్రభువు ఇచ్చారు. క్రీస్తు పుట్టిన స్థలము ఆయా ప్రాంతాలలో సేవ చేసి యేసు మరణించిన స్థలము, తిరిగి లేచిన స్థలము, ఆయా ప్రాంతాలు రాబోవు స్థలాన్ని చూచి దేవుని స్తుతించాను. దేశమంతట తిరిగి నమ్మకంగా సువార్త ప్రకటించాలని ఆశ కలిగి సువార్త అందని వారికి సువార్త అందించి తపనతో సేవ చేయగల్గుచున్నాను. మారుమూల గ్రామ ప్రజలు క్రీస్తు గురించి తెలియక నశించు ఆత్మలను రక్షించి పరలోక రాజ్య వారసులను చేయాలని దీక్షతో గ్రామాలలో సేవ చేయగలుగుతున్నాను.

బహు వినయంతో దేవుని సేవించాలన్న పిలుపును అందుకొని ఆయన ద్రాక్షతోటలో పని చేయగలుగుతున్నాను. సేవకులలో అతి స్వల్పమైనవాడినని తగ్గించుకొని చేయు సేవ సత్ఫలితాలను ఇస్తుంది.

సేవా ఫలితాలు :

సేవలో విశ్వాసులు తోడుగా ఉండగా టైటస్ పాస్టరుగారు ప్రెసిడెంటుగా ఉండగా నేను సెక్రటరీగా రాములు గారు కోశాధికారిగా ఉన్నారు. చర్చి నిర్మాణానికి పునాదులు నిర్మించగలిగాము.
1983 నుండి సువార్త సేవలో లీనమయ్యాము. నాతో పని చేసే ధర్మ నాయక్ నూతన నిబంధనను అందచేశారు. వారి కుటుంబమంతా క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ఎంతో దైవిక జ్ఞానంతో ప్రభువు సేవ చేస్తున్నారు. ప్రతి చోట నన్ను సాక్షిగా నిలిపి నా సేవను ఫలింపచేస్తున్నారు.
1984లో నేను పని చేసిన ప్రాంతంలోనే సేవ చేయుటకు వెళ్లగా మా ఇంటి ప్రక్క వారికి క్రీస్తు గురించి ప్రకటించేవాడిని వెంకటస్వామి వారి కుటుంబము ప్రార్థనకు ఇష్టపడి వాక్యం విని రక్షణ పొంది బాప్తిస్మం నీటి ద్వారా పొంది క్రీస్తు ప్రేమలో నిలిచారు. దేవునికే స్తుతి మహిమ కగులును గాక.
వారి అల్లుడు కూడ క్రీస్తును నమ్మి ఐ.యి.హెచ్.సి మిషను ఆర్గనైజేషనులో

పని చేస్తున్నారు.

1985 నుండి 1992 వరకు ఉద్యోగ రీత్యా అనేక ప్రాంతాలలో పని చేయవల్సి వచ్చింది. 1992వ సంవత్సరం నా జీవితంలో అద్భుతమైనది. నర్మెట్ట అను వరంగల్ జిల్లాలో ఒక ప్రాంతంలో కళ్యాణపు చంద్రమౌళిగారుండేవారు వారికి సువార్త బోధించగా క్రీస్తును నమ్మారు.

1983లో ఒక యవ్వనస్థుడు నేరం చేసి జైలు దగ్గర కలిసినపుడు సువార్త బోధించాను. అతను క్రీస్తును నమ్మి థియాలజిలో మాస్టర్ కోర్సు చేసి సేవ చేస్తున్నాడు. వాల్సన్‌గా మారాడు. లక్కెపల్లి సేవలో అనేకులు రక్షణ పొందారు. ఈ రీతిగా ప్రభువుని సేవిస్తూ సాగిపోతున్నారు. ఎన్నికలేని నన్ను క్రీస్తు ప్రేమించి రక్షించి అనేకులు రక్షణ పొందుటకు నన్ను వినియోగించుకుంటున్నారు. క్రీస్తు అందరికీ ఉపకారి. మనమంతా సాక్షులుగా జీవించాలని నా ప్రార్థన. ఆమెన్

# 15. శ్రమల కాలంలో స్వర్ణకాంతులనిచ్చే క్రీస్తు నా రక్షకుడు

**జయ అబ్రహాము, మద్రాస్**

"నేను నీ కట్టడలను నేర్చుకొఉనట్లు శ్రమనొందుట నాకు మేలాయెను".

కీర్తనలు 119:71



పరిచయము – ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు జయ నా చిన్న జీవితంలో గొప్పగా దేవునిని ప్రేమించే అవకాశాలన్నీ ఇచ్చిన నా రక్షకునికే స్తుతి మహిమ కలుగునుగాక మద్రాస్ క్రైస్తవ కళాశాలలో విద్యాభ్యాసం ముగించాను. నా కుటుంబంలో 7వ వ్యక్తిగా జన్మించాను చాలా లావుగా 10 పౌనుల బరువుతో పుట్టాను నేటికిని బలంగావున్నాను నేను ఆడపిల్లగా పుట్టినందుకు చాలా ఆనందిస్తున్నాను. చాల మంది మా పిల్ల ఆడపిల్లగా పుట్టినందుకు కన్నా అడవిలో మ్రానుగా పుట్టడం మేలని తలస్తారు సామాన్యమైన జీవితాన్ని జీవించాను విద్యలో జీవిత విధానంలో చాల తెలివిగాను ఉండేదాన్ని.

మొదటి తరగతి మగ పిల్లలతోకలిసిన స్కూళ్లలో చదివినను 6వ తరగతి నుంచి గర్ల్స్ స్కూలులోనే చేర్పించారు అది క్రైస్తవుల సంస్థ నేను క్రీస్తును గూర్చి గతంలో ఏమి తెలియని స్థితిలో గడిపాను స్కూల్లో క్రమంగా వారానికి 2 సార్లు క్రైస్తవ పాటలు పాడుట బైబిలు వాక్యాలు చదువుట కార్యక్రమాలు ఉండేవి నాకు 13 సంవత్సరాల వయసులో శరీరములో చర్మవ్యాధి వచ్చినందున చాల బాధ పడేదాన్ని క్రీస్తు స్వస్థపరుస్తాడని విన్నాను గనుక దేవుని దగ్గర ప్రార్థించాను. నాకు స్వస్థత లభిస్తే దేవా, నిన్నే నేను ఆశ్రయించ

గలనని నిబంధన చేసుకున్నాను నా ప్రార్ధనలనాలకించారు ప్రభువు సరిగ్గా మూడు రోజులలో నా చర్మ వ్యాధిని స్వస్థపరిచారు, నాకు జ్ఞాపకశక్తి చాల బాగావుండేది. నా 12వ యేటనుండి 21 సంవత్సరాల వరకు బైబిలు చదువుటకు ఆసక్తి చుపించుట వల్ల చాలా హింసలకు, ఆటంకాలు ఎదుర్కొన్నాను. నేను సంఘ ఆరాధనలకు వెళ్లి ఎంతో నెమ్మది పొందెదాన్ని ఒకే చర్చిలో ఆరాధనలకు 27 సంవత్సరాలు వెళ్లి ఆత్మీయ మేలు పొందాను నేను ప్రతి పరీక్షలో విజయములు సాధించకపోయేదానిని ఇంటర్వ్యూలలో కూడా జయకరంగా ముగించకపోయేదానిని అపజయాలు నిరుత్సాహాలు ఎదుర్కొన్నాను. ఆరోజుల్లో మానాన్నగారు అనారోగ్యంతో బాధలో నిరుత్సాహంగా ఉండగా రెండు సంవత్సరాలు ఆప్యాయంగా సేవలందించాను నాలో విజ్ఞానాన్ని గుర్తించి నాన్న క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు. మరణ సమయంలో క్రీస్తును నమ్ముట నాకు నెమ్మదినిచ్చింది నా విద్య ఎం.ఫిల్ ముగించగా హాలురులో జనరల్ మేనేజరుగా ఉద్యోగం వచ్చింది ఆపనికి ముందు చాలా దీనమైన ఉద్యగాలెన్నో చేయవలసి వచ్చింది వారంలో మూడు రోజులు రెస్ట్ రూములు శుభ్రపరిచేదాన్ని చాలా బరువు మోయవలసి వచ్చేది నా సంస్థలో 66 మంది పని వారుండేవారు.

నేను పని చేసే స్థలంలో ప్రార్థించుటకు అవకాశం కల్పించుకున్నాను. ఇద్దరు లేదా ముగ్గురు కలిసి ప్రార్థిస్తే నేనుంటాను అన్న క్రీస్తు మాటలను నమ్మాను. లాకర్‌లో కొద్ది మందిమి చేరి ప్రార్థన చేసుకొనేవారము. నేను చేస్తున్న పనిని గమనించిన అధికారి అమ్మా, జయ నా గదిలో ప్రార్థన చేసుకోవచ్చు కదా అని అన్నారు. పనివారు చేయవలసిన పనులన్నీ చేసేదాన్ని ఏ రకమైన పనులు చెప్పినా శ్రద్ధగా చేసేదాన్ని. దేవుడు ప్రతి పనిలో నాకు సహాయకుడుగా ఉండేవారు. నాకు యుక్తవయసులోనే వివాహమయింది. నన్ను అర్థం చేసుకోగల భర్త లభించాడు. చాలా సంబంధాలు వచ్చినా దేవుని

నమ్మిన వ్యక్తి కావాలని ప్రార్థించాను. పెళ్ళి ఒక్క రోజే కాని అతనితో జీవితమంతా గడపాలని ఆలోచించేదాన్ని.


నేను కష్టించి పని చేయడం ద్వారా నా కాళ్ళు అరిగిపోయాయి. నేను పల్లెటూరులో ప్రజలకోసమే సేవ చేయాలనే ఆశయము కలిగి ఉండేదాన్ని దేవుని రాజ్యం నీతిని వెదకాలి అన్ని ఆయనే ఇస్తాడు అన్న వాక్యాన్ని చాల నమ్మాను నలుగురితో కలిసి ప్రార్థించడం చాలా ఇష్టపడేదాన్ని. వచ్చిన కుటుంబాల పట్ల ప్రార్థించే భారం ఉండేది నాకున్న దాన్ని దేవునికిస్తే దానిని అభివృద్ధి చేస్తాడని నమ్మాను క్రొత్త మార్గాలు ప్రభువే తెరిచాడు ఓపెన్ హవుస్ కొరకు ప్రార్థించగా దేవుడు మంచి విశాలమైన స్థలమునిచ్చారు నాకు తెలిసిన జ్ఞానము వ్యక్తులను ప్రేమించాలి ముందుగా దేవుని ప్రార్థించాలి మనము సంపూర్ణ కాల కాపరులుగా ఇతరులను సంరక్షించాలి క్రొత్త వారితో పరిచయాలు పెంచుకోవాలి మన ఆశీర్వాదాలు మంచివైతే దేవుని దీవెన తప్పక నిలుస్తుంది దేవుని ప్రేమించి సేవించి దేవుడిచ్చిన జీవితాన్ని ఆయన మహిమార్థం అందరం జీవించాలి. ఆమెన్

# 16. అగ్ర జాతిలో జన్మించిన అహంకారముతో వ్యసనాల బానిసగా వ్యర్థంగా జీవించిననూ క్రీస్తు నన్ను వెదకి రక్షించారు.

**సుధాకర్ బాబు, కందుకూరు, నెల్లూరు జిల్లా**

"యేసు క్రీస్తు అందరికి ప్రభువు" అపో. 10:36

పరిచయం :



ప్రభువైన యేసు క్రీస్తు నామంలో మీకు శుభములు, ప్రభువుకే సదా మహిమ కలుగును గాక. నా పేరు సుధాకర్ బాబు నేను నెల్లూరు ప్రాంతంలో కందుకూరులో జన్మించాను. భక్తి భావంతో నోములు, వ్రతాలు పూజలు చేసే కుటుంబంలో జన్మించాను. అగ్రజాతిలో పుట్టాననే అహంకారముతో జీవించాను. పూజలు చేస్తూ స్వకీయులంతా అదే పద్ధతిలో బ్రతికాము. మా జాతివారమే పరిశుద్ధమైన వారమని అతిశయముండేది. హిందూ గ్రంధాలు వ్రాసినది మేమే కదా అని శూద్రులంతా అపవిత్రులుగా భావించేవారము. క్రైస్తవులు విగ్రహాలు లేకుండా ఏవో పాటలు పాడుతూ మాటలు చెప్పి ప్రార్థించుట వేరే మతస్తుల ఆచారమని నిరసించే వాడను. గతంలో ఆదాము చేసిన పాపం వల్ల సర్వ మానవాళికి పాపం సంక్రమించిందని ఆదాము మనో నేత్రము మూసుకొని పోయిందని సృష్టికర్త ఆ పాపం పరిహరించుటకై మానవ రూపంలో జన్మించి రక్షకునిగా మరణించి తిరిగి లేచిన దైవమని ఆ తరువాత నాకు 45 సం॥ గడిచిన తరువాత తెలిసింది. మాకు అనేక దేవతలుండేవారు గనుక వేరే జాతి వారికి క్రీస్తు ఒక అవతారమని గతంలో నమ్మాను. క్రీస్తును నమ్మిన తరువాత బైబిలులో 10 ఆజ్ఞలలో నేను తప్ప వేరే దేవుడు మీకుండరాదు అని ఉంది, విగ్రహారాధన పాపము. దేవుని రూపాన్ని మానవులు తయారు చేసి పూజించుట ఎంత అవివేకము తరువాత

తెలిసికోగలిగాను. ఆజ్ఞ అతిక్రమమే పాపము. తప్పు మార్గంలో జీవిస్తూ నడిపించే జాతి నుండి నేను వచ్చాను. ఈ యుగ సంబంధమైన దేవత అందరి మనో నేత్రాలకు అంధత్వమును కల్గిస్తుందని బైబిలు స్పష్టీకరిస్తుంది. ఆదాము సంతతిగా పాపంలో నుండి వచ్చి కొనసాగిస్తున్న పాప స్థితిని అనేకులు గుర్తించలేక పోతున్నారు. సృష్టికర్త క్రీస్తుగా వచ్చి ఏమి చేయుటకై నరావతారిగా వచ్చారో ఏమాత్రం గ్రహించలేని అజ్ఞానిని అయ్యాను. నేను 70 సం॥ గల వయస్సు గల వాడినే గాని 45 సం॥ వరకు నాకు క్రీస్తు గురించి తెలియదు. యేసులో ఉన్న ఔన్నత్యాన్ని పరమార్థక రహస్యాలను గురించి అవగాహన లేదు. నేను సత్యం గ్రహించకుండా నాశనం చేయుటకు సాతాను పలు శోధనలకు, బాధలకు గురి చేసింది. నన్ను తన వశం చేసుకోవాలని చూచింది. దేవునికి నా పట్ల జగత్తు పునాది వేయబడక ముందే ప్రత్యేక ప్రణాళికను నేను గ్రహించక ముందే సాతానుకు దేవునికి పోరాటముండేది. నా ఆత్మను దేవుడే సంరక్షించాడు. నేను దేవునిని గుర్తించాలని సదా చేతులు చాచి యున్నారని తెలిసికోలేక పోయాను. కన్నీటితో నాకొరకు కనిపెట్టుకొని ఉన్నారని తెలిసిన తరువాత చాలా దు:ఖ పడ్డాను.

“నశించిన దానిని వెదకి రక్షించుటకు ఈ లోకానికి వచ్చారు” లూకా 19:10
పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగి నదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమునై యున్నది” 1తిమోతి 1:15

నా ఉద్యోగము వ్యసనాలకు బానిసగా జీవించుట :

నా జీవితంలో ఉన్నత ఉద్యోగిగా ఎలక్ట్రిక్ ఇంజనీరుగా సమర్థవంతమైన ఆఫీసరుగా ఉండేవాడిని. ఉత్తమ స్థితిలో అధిక జీతంతో తోటి ఆఫీసర్ల మధ్య నా క్రింద ఉద్యోగుల మధ్య విలాస జీవితానికి బానిసనై త్రాగుడుకు లోనయ్యాను. దురభ్యాసాలన్ని చేరువయ్యాయి. త్రాగుబోతుల సహవాసంతో నా వ్యక్తిత్వమంతా మారిపోయింది. మత్తులోనే జీవించసాగాను. నా యుక్త వయసులో కందుకూరి గ్రామంలో అధిక పూజలు చేసే పూజారి వంశంలో శ్యామల నాకు భార్యగా లభించింది. తెల్లవారే సరికి సుప్రభాతము పూజలు వ్రతాలతో గడిపే విగ్రహారా ధికురాలు. ఎంతో సంపాదించేవాడిని గాని నిజమైన శాంతి, సంతోషము

నాలో ఉండేది కాదు. నా పరిస్థితిని చూచి నన్ను అసహ్యించుకొనిన దూరమయిన స్వకీయులను బట్టి బాధపడేవాడిని కాదు. బాల్యంలో కృష్ణా జిల్లా మచిలీపట్నంలో మా బంధువులు నా జాతకం చూడగా బాల్యంలోనే మరణిస్తానని చెప్పిన మేనమామ ఒక వారంలోనే మరణించాడు. ఆయన మరణ స్థితి ఆయనకే తెలియలేదు. పుట్టుక, మరణం గురించి ఏ మానవుడైన తెలుపగలడా? బైబిలు గ్రంథము మరణాన్ని గురించి వివరంగా తెలిపింది. దావీదు మహారాజు కీర్తనలలో "నా కాలగతులన్నీ నీ వశంలో ఉన్నాయి" నా బ్రతుకు దినముల సంఖ్య దేవునికే తెలుసు గనుక అన్య నమ్మకాలను బట్టి నా కొరకు నవగ్రహ పూజలు చేస్తూనే ఉండేవారు. నా భార్య కూడా జాతకాల పై నమ్మకాన్ని బట్టి నవగ్రహ పూజలు, జపాలు, హోమాలు చేయించేది. త్రాగుడు వలన డబ్బు ఖర్చు చేసి రోడ్డుపై పడిపోవుట, మురికి బట్టలతో కంపు కొట్టె స్థితిలో ఇంటికి చేరగా నా భార్య బిడ్డలు బాధపడేవారు. భయపడేవారు. పిల్లలు, భార్య భోజనం చేశారో లేదో పట్టించుకొనేవాడిని కాదు, వాడి యోగ క్షేమాలు చూడలేకపోయేవాడిని. ఇంటిలో వస్తువులు అమ్మిన డబ్బుతో త్రాగేవాడిని. చివరకు నా భార్య మెడలో తాళి కూడా లాక్కునే ప్రయత్నం చేశాను. నా భార్యను కొట్టిననూ సహనంతో భరించేది. నేను కొట్టిన దెబ్బలకు నా భార్య ఏనాడో మరణించేది కానీ ఈ దినాలలో క్రీస్తును నమ్మిన సాక్షిగా నేను ఆమెను నిలబెట్టుటకై దేవుడే ఆమెను బ్రతికించాడు. నా బిడ్డలు అనాథ లైపోతారనే భయంతో నా భార్య ఆత్మహత్యకు పాల్పడలేదు. నా మనసాక్షి లోపించింది. వారి బాధలు అర్థం కాలేదు.

నా ప్రమోషను క్రీస్తుతో పరిచయం :

నా ఉద్యోగము వదలలేదు, ప్రమోషన్ వచ్చి అనంతపూర్ గుంతకల్లుకు బదిలీ చేశారు. బాల్యమంతా నెల్లూరు జిల్లాలోనే గడిపాను. లంచాలు బాగా వచ్చేవి. కొన్ని లక్షలు సంపాదించిన తరువాత తిరిగి మా ప్రాంతం చేరాలని తలంచాను. 1990 వ సం॥ నా సామానుతో గుంతకల్లు లారిలో ప్రయాణమయ్యాను. నాతో ప్రయాణించిన డ్రైవరు హిందూ మతం నుండి క్రైస్తవుడనయ్యానని చెప్పాడు. అతని పేరు తిమోతి. గుంతకల్లులో హెబ్రోను సంఘంలో

ఆత్మీయంగా బలపడిన విశ్వాసీ, క్రీస్తును ప్రేమించే విశ్వాసి, ఆత్మల భారం గలవాడు. క్రీస్తు కొరకు ప్రతి చోట సాక్షిగా ఉండాలని తపన గలవాడు. నేను తిమోతికి ఆఫీసరు గారిని గనుక కాస్త భయపడుతూనే సాక్ష్యం చెప్పి క్రీస్తును గురించి సువార్త వివరంగా తెలిపాడు. లారీ బద్వేలు దగ్గర ఆగింది. వివరంగా బోధించినా లక్ష్య పెట్టలేదు. ఎందరో విశ్వాసులు క్రీస్తును నమ్మారు. మీరు నమ్మాలి ఈ దురభ్యాసం నుండి విడుదల పొందాలని తెలిపాడు. నాలో గర్వం అహంకారం ఉండుట వల్ల అతని మాట వినలేదు. నీవు యాజకులైన అగ్ర జాతీయులకు బోధిస్తావా అని ఎదురు తిరిగాను. మా పూర్వీకులలో రంభ, ఊర్వశి, మేనకల మధ్య త్రాగేవారుండేవారు అని చెప్పాను. నా బలహీనతలు క్రొత్త ప్రంతంవారు తెలిసికొని చిన్న చూపు చూడసాగారు. నా భార్య మాత్రం పూజలు చేస్తూనే ఉండేది. ఒకసారి త్రాగి క్రింద పడిపోయాను. నేను పెద్ద ఇంజనీరుగా ఉండి త్రాగి మురికిలో పడినపుడు నా ఫోటో తీసి దిన పత్రిక మొదటి పేజిలో ప్రచురించారు. “మత్తులో పడిన ఇంజనీరు సుధాకర్ బాబు” పేపరు వార్తను చూచి ఆఫీసర్లు నన్ను ఉద్యోగం నుండి సస్పెండు చేశారు. నేను జిల్లా కాని జిల్లాలో జీతం లేని స్థితిలో చాలా బాధలు పడ్డాను. నాకు సహాయం చేసేవారు లేరు. భార్య పిల్లలం పస్తులుండేవారము. ఆ రోజులలో డ్రైవరు తిమోతి నన్ను ప్రేమతో ఆదరించి గాబ్రియేలు గారు నంద్యాల వాస్తవ్యులు, సంఘ కాపరి గుంతకల్ సహవాసంలో ఉంటూ కొందరు విశ్వాసులతో కలిసి నా కుటుంబ రక్షణ కొరకు చాలా భారంగా ప్రార్థించేవారు. వారి కన్నీటి ప్రార్థనలు ఫలించాయి. నన్ను చూచి అందరు అసహ్యించుకొని తప్పించుకొనేవారు. వారి కన్నీటి ప్రార్థనలు ఫలించాయి. నా పరిస్థితి చాలా దీనంగా దిగజారింది. రోడ్డుపై భోజనాలు పెడుతున్నప్పుడు వెళ్ళి భోజనం చేసేవాడిని. ఎంగిలి బీడిలు, సిగరేట్లు త్రాగేవాడిని, బికారినయ్యాను.

1993వ సం॥లో నా పరిస్థితి ఆత్మహత్య చేసుకునే స్థాయికి చేరింది. సాతాను నాలో నిరాశను గమనించి మాట్లాడసాగింది. నీ వాళ్ళంతా నిన్ను చూచి అసహ్యించుకొని దూరమయ్యారు కదా నీ గతి ఇక మరణమే చనిపో, పిల్లలకు రాక్షసుడిలా కనబడగా భయపడి ఏడ్చేవారు. నా భార్యను కొట్టినపుడు

పిల్లలు చాలా బాధపడేవారు. చివరకు రైలు క్రింద పడాలని ప్రయత్నించగా ఏదో ఒక శక్తి నన్ను వెనక్కు లాగింది. తిమోతి గారి సంఘస్థుల ప్రార్థనా శక్తి వల్ల మరణం సంభవించలేదు. ఒకసారి త్రాగి పడిపోయిన నన్ను తిమోతి గారు కొందరు విశ్వాసులు తీసుకొని హెబ్రోనుకు వచ్చారు. ఎన్నో సార్లు చర్చికి రమ్మని ఆహ్వానిస్తే నిరాకరించాను గాని ఆ రోజు యాదృచ్ఛికంగా లోపలికి వెళ్ళాను. అకస్మాత్తుగా నేను మోకరించాను. పాస్టరు గారైన గాబ్రియేలు గారు నన్ను ఒక్కొక్క మాటను పలుకుమని చెప్పి పశ్చాత్తాప ప్రార్థన చేయించారు. అకస్మత్తుగా నా కన్నీరు ప్రవాహంగా మారింది. నాతో ఎదో ఒక స్వరం స్పష్టంగా మాట్లాడింది. నేను నీకు అండగా ఉంటాను. ఆదాము పాప స్థితి వల్లనే నీవి స్థితికి చేరావు. నేను పాపులను రక్షించుటకు ఈ లోకానికి వచ్చాను. గతంలో 1990లో గుంతకల్లులో బద్వేలులో చెప్పిన వివరాలు గుర్తుకు వచ్చాయి. బాగా ఆలోచించాను. గతంలో ఎన్నో పూజలు చేసిననూ ఏ దేవుళు ్ళ నాతో మాట్లాడలేదు, ఈ యేసు ఎవరు అని తెలిసికొనగోరాను. బైబిలు సత్యాలు తెలిసికొనుటకారంభించాను. నాలుగు వేదాలు ఉపనిషత్తులు తెలుసు గనుక పరీక్షించి పరిశీలించగా సృష్టికర్త రక్షకుడుగా వచ్చాడని దేవుని ఆత్మ కుమారునిగా జన్మించి సత్యం రూపంలో వచ్చిన క్రీస్తే మూలము. ఒకరి అజ్ఞానం నరకానికి దారి తీస్తుంది. చతుర్వేదాలలో కన్యక గర్భమున రక్షకుని జన్మము పశువుల శాలలో జన్మించుట సిలువ దారి రక్త ప్రోక్షణ వివరాలు ఉ న్నాయని నమ్మాను.

"పరిశుద్ధాత్మ ద్వారా మరియ కన్యక గనుక ఆమె ద్వారా క్రీస్తు పుట్టి మనలను పాపం నుండి రక్షించి మోక్షమిస్తారని ధృఢంగా నమ్మిన తరువాత నా మనోనేత్రము వెలిగించబడింది. క్రీస్తు నాతో మాట్లాడిన మాటలను బట్టి నా పాపాల కొరకు ఆయన శిక్ష భరించాడని గ్రహించి నా పాపాలు ఒప్పుకొని 1994లో నా భార్య బాప్తిస్మం తీసుకున్నది. నేను, నా బిడ్డలు 1995లో బాప్మిస్మం పొందాము.

క్రీస్తు నన్ను క్షమించి కరుణించి సరిగ్గా 15 రోజులలో నా ఉన్నత ఇంజనీరు ఉద్యోగాన్ని హెూదాను నాకందించారు. 10 సం॥ దిగ్విజయంగా

ఉద్యోగం చేసి 2005 సం॥లో రిటైర్డు అయ్యాను. నేను పోగొట్టుకున్న గౌరవ మర్యాదలు తిరిగి పొందాను. నన్ను అస్యహించుకున్న స్వకీయులు తిరిగి నన్ను గౌరవించడం ఆరంభించారు. నా బిడ్డలకు ఉన్నత విధ్యాభ్యాసం చేయు ధన్యతనిచ్చారు. కుమారుడు సాఫ్ట్‌వేరు ఇంజనీరుగా బెంగళూరులో స్థిరపడ్డారు, ప్రాజెక్టు పని మీద 2 సం॥ లండను వెళ్ళాడు. కుమార్తె భర్తగారు మంచి ఉ ద్యోగిగా బెంగళూరులో ఉన్నారు. నేను నా ఇంటివారు యెహోవాను సేవిస్తున్నామని యెహోషువ వలె ధైర్యంగా చెప్పగలను. కర్ణాటక, ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాలలో క్రీస్తు కొరకు బహిరంగ సాక్ష్యం ప్రకటించు సాహసము కలిగియున్నాను. ఎన్నికలేని గర్వంతో నిండిన నన్ను క్రీస్తు వెదకి రక్షించారు. జిగట గల ఊబి నుండి లేవనెత్తారు. నన్ను తన బిడ్డగా చేసుకొని గౌరవమిచ్చి సాక్షిగా నిలిపారు. అందరు ప్రభువును నమ్మి క్రీస్తుకు సాక్షులం కావాలనేది నా ప్రార్థన. ఆమెన్.

# 17. క్రీస్తు చిత్తానికి దూరమైన విశ్వాసిగా నా జీవితంలో కొరతలను అనుభవించగా క్రీస్తు నన్ను క్షమించి జీవించారు.

**విజయమ్మ, విజయవాడ**

"మొదట నా రాజ్యమును నీతిని వెదకుడి, అప్పుడవన్నియు మీకనుగ్రహించబడును" మత్తయి 6:33-34

పరిచయం :



ప్రభువు దివ్య పాదములకు నమస్కరించి నా సాక్ష్యమును వివరించుచున్నాను. నేను నమ్మిన క్రీస్తు చింతలన్ని తీర్చువాడు. నాకు నా తల్లిదండ్రులకు అనేక మేలులు చేశాడు. కొన్నిసార్లు భక్తిగా ఉంటూ ఆయన శక్తిని ఆశ్రయించక దూరమైన మమ్ములను ప్రేమించి క్షమించారు. అధిక జ్ఞానమునకు మించిన ఆయన కృప, ప్రేమను కొలువలేము నా పట్ల గత ఇరవై అయిదు సంవత్సరాలుగా అపార ప్రేమ దయను నాపై చూపించారు. అన్ని నామముల కంటె పై నామము దేవుని నామము. నేను నమ్మిన దేవుడు నీటిని రాశిగా నింపాడు. చెకుముకి రాయి నుండి నీరు రప్పించాడు. సింహపు బోనులో దానియేలును రక్షించాడు. ఆయన నాకిచ్చిన ఆశీర్వాదం కొరకు స్తుతులు చెల్లిస్తున్నాను.

1. బాల్యము : నా గత జీవితం నా తల్లి దండ్రులకు ఎనిమిది మంది సంతానములో నేనే ప్రథమ పుత్రికగా జన్మించాను. నలుగురు చెల్లెల్లు ముగ్గురు తమ్ముళ్ళు ఉన్నారు. ప్రథమముగా తల్లిదండ్రులను చేసిన సంతోషముతో నన్ను చాలా ప్రేమతో చూచేవారు. ఎక్కువ ప్రేమను పొందాను. నాన్న ప్రేమ కనబడేది కాదు, మా ప్రక్క వీధిలో సదా పూజలు ఊరేగింపు ఉత్సవాలను చూడటానికి ఉత్సాహంగా పరుగెత్తి చూచేదానిని. నా తల్లి భక్తి గల క్రైస్తవ విశ్వాసిగా చాలా మంచి ఉపదేశాలను చెప్పుతునే ఉండేది. ఆ రోజుల్లో గ్రహించుట చేత కాలేదు గాని కాస్త జ్ఞానవగాహన కలిగాక గ్రహించగలిగాను.

అమ్మ మాటలు ముత్యాల మాటలు క్రీస్తు ఏకైక దేవుడు విగ్రహారాధన పాపమని బాల్యం నుండి అవగాహన కలిపించింది. అమ్మ చెప్పిన సందేశాలలో కీర్తనలు 115లో విగ్రహాలు ఎట్టివి? కనులుండి చూడవు, చెవులుండి వినవు అవి మనుష్యుల చేతి పనులని స్పష్టంగా తెలిపిందని చెప్పింది. వాటిని నమ్మువారు అట్టివారే అని ఉంది. నేను బైబిలు చదివి గ్రహించే రోజులలో నా మెదడులో కొన్ని బైబిలు వాక్యాలు నిలిచిపోయాయి. వారంలో మూడు సార్లు క్రమంగా చర్చికి వెళ్ళేవారము. బుధ, శుక్ర, శని ఆదివారం ఆరాధనలలో పాల్గొనేవారము. అమ్మ నేర్పిన మంచి అలవాటులలో చర్చి క్రమం గొప్పది. మన అన్ని అవసరాలు తీర్చగల సమర్థుడు, సమకూర్చువాడు ప్రభువు మాత్రమేనని ధృఢమైన నమ్మకం కలిగించింది. నాకు ఎన్ని చెప్పినా నాలో మొండితనం ఉండడం వల్ల ఏది చేయవద్దు అంటే అదే చేయాలనిపించేది. కాలేజికి వెళ్ళే రోజులలో అన్య కుటంబంలోని వ్యక్తితో ప్రేమలో పడ్డాను. అన్యజనులతో వివాహం తల్లిదండ్రులకు దు:ఖం కలిగించగా చాలా బాధ కలిగి వ్యతిరేకించారు. మా నాన్నగారు నన్ను కొట్టినా పడ్డాను. అమ్మా నాతో వారంతా విగ్రహారాదన చేస్తారు నిన్ను కూడ చేయమంటారు చేస్తావా అని అడిగింది. నేను మాట్లాడలేదు, క్రీస్తు న్యాయవంతుడు తనను ప్రేమించి సేవించాలని సదా కోరుకుంటాడు. కొన్ని సత్యాలు తెలిసికొనుటకు శ్రమనొందుట మేలాయెను. దావీదు చెప్పారు.

2. ప్రమాదములను ఎదుర్కొనుట :

నేను నా విద్యాభ్యాసం నిమిత్తము విజయవాడ నుండి ఏలూరు ప్రయాణం చేసేదాన్ని. ఒకసారి రైలు కదిలే సమయంలో ఎక్కి క్రింద పడినందున విపరీతంగా గాయపడ్డాను. ఆ సమయంలో సి.ఆర్. రెడ్డి కాలేజిలో చదివే అతను నన్ను లేపి ప్రక్కన కూర్చోబెట్టాడు. నేను నడువలేని స్థితిలో ఉన్నానని నన్ను ఆసుపత్రిలో చేర్పించాడు. నా తుంటి విరిగినందున 2 నెలలు బెడ్ మీద ఉండవలసి వచ్చింది. మా తల్లి చెల్లెల్లు ప్రేమతో ఆదరించి పరిచర్య చేశారు. నా నిర్ణయం ద్వారా మా తండ్రికి కోపం తగ్గలేదు. నేను హిందువుల

అబ్బాయిని వివాహం చేసుకునే నిర్ణయం మార్చుకోలేదు. నేను విగ్రహారాధన చేసే వ్యక్తిని ఎంచుకున్నందుకు నాకు ఈ శిక్ష అని తెలిసికున్నాను.

వివాహము – నా జీవితంలో మార్పు :

నేను వివాహం చేసుకొని నా భర్తతో అత్త మామలతో చాలా సున్నితంగా చాలా ఆప్యాయంగా చూపించి ఆదరించేవారు. నా భర్త కూడ ఇంటికి పెద్దవాడు బాధ్యత కలిగినవాడు వారితో కలిసి నేను కూడ వారిని కష్టపెట్టలేక విగ్రహారాధన లో పాల్గోనేదాన్ని. వారిపై ప్రేమ నన్ను ఈ స్థితికి దిగజార్చింది. వేరే దేవుడు ఉండరాదని ఉన్నను ఆజ్ఞను అతిక్రమించాను. మేము కొన్ని సంవత్సరాలు విశాఖ పట్నంలో ఉన్నాము. నా చెల్లెల్లకు వివాహాలు జరిగాయి. వారికి సంతానం కలిగింది కానీ నాకు ప్రభువు గర్భం తెరువలేదు. నా తప్పును గ్రహించి అత్త మామలతో సూటీగా చెప్పాను. ఇక నుండి విగ్రహాలకు పూజ చేయను అని చెప్పాను. నేను ఉద్యోగ రీత్యా లెక్చరరుగా పని చేసేదాన్ని నా తోటివారు ఇరుగు పొరుగువారంతా నా స్థితి గమనించి గొడ్రాలుగా ఉన్నానని చిన్న చూపు చూస్తూ సూటి పోటి మాటలతో బాధించుటకు ఆరంభించారు. నేను తిరిగి ప్రభువు పాదాలు ఆశ్రయించి కన్నీటితో ప్రార్థన చేసేదాన్ని వాక్యం చదువుటకు శ్రద్ధ వహించాను. ఎంత పాపినైన క్షమించి కనికరించే దేవుడని నమ్మిన క్రైస్తవ కుటుంబంలో జన్మించినందున వాక్యం ద్వారా దేవుడు మాట్లాడునని తెలిసినందున యోబు 33:23 నరులకు యుక్తమైనది ఏదో దానిని వారికి తెలియజేయుటకు వేలాది దూతలతో ఘనుడగు ఒకడు వారికి మధ్యవర్తియై యుండిన యెడల దేవుడు వారి యందు కరుణ చూపి పాతాళంలోనికి దిగి వెళ్ళకుండా వారిని విడిపించును. ప్రాయశ్చిత్తము దొరికెనని సెలవిచ్చెను. వాడు దేవునిని బ్రతిమాలుకొనిన యెడల ఆయన వారిని కటాక్షించును. నా తల్లిదండ్రుల అభ్యర్ధన ప్రేమను తిరస్కరించాను. దానికి ప్రతిఫలము నాకు బిడ్డలు కలుగుట లేదని పశ్చాత్తాపంతో కుమిలిపోయేదాన్ని విశాఖ పట్నంలో వైద్య పరీక్షలు చాలా చేయించారు. 12 సంవత్సరాలు గడిచాయి. ఒకసారి 3 నెలల గర్భం ధరించాను కాని గర్భస్రావమయింది. అమ్మ మాత్రం నీకు దేవుడు బిడ్డలను ఇస్తాడు అని ధైర్యపరిచేది. నా కొరకు

ప్రార్థన చేసేది. నాకు బిడ్డలు కలుగాలని తీవ్రంగా ప్రార్థిచసాగాను. నా భర్త కిషోర్ ఆంజనేయ గుడికి వెళ్ళి పూజ చేయమని చెప్పేవాడు. అనేక వైద్య పరీక్షలు చేసినా మా తల్లి మాత్రం గర్భఫలం దేవుడిచ్చే బహుమానం డాక్టర్లు ఏమి చేయలేరమ్మా అని చెప్పేది. నా ముగురు తోటి కోడళ్ళు, చెల్లెల్లు, తమ్ముళ్ళకు పిల్లలు ఉండి నాకు లేకపోవుట చాలా దు:ఖం కలిగేది. దేవుని బ్రతిమిలాడి ప్రార్థిస్తే కనికరిస్తాడని నిరీక్షణతో కనిపెట్టసాగాను. బొప్పాయి కాయలో గింజలను అవి కొన్ని వేల కాయలను పండిస్తాయి. అయితే నా జీవితం నిష్ఫలం కావాలా? ఎండిన ఆకులను చూసినపుడు నా జీవితం ఇలా ఉందా? అని బాధపడేదాన్ని. నేను చూచిన సాక్ష్యాలలో ఒక స్త్రీ తన అవసరాల కొరకు చెంగు పట్టి అడుక్కున్న భావాన్ని చూశాను. నేను కూడ బిక్షగత్తెవలె చెంగు పట్టి ప్రార్థిస్తూ జవాబు పొందాలని ఆశించాను. క్రీస్తును నమ్మిన వారిని విగ్రహారాధన చేయు వారికి బిడ్డలను ఇచ్చే దేవుడు నాకెందుకు ఇవ్వలేక పోతున్నారనే బాధ, బెంగ నన్ను బాధించేది. చింతలన్ని తీర్చి సేద తీర్చు దేవుడు ఉపకారాలు చేయగలడని నమ్మి విడువక ఎడతెగక పట్టుదలతో ప్రార్థన చేస్తున్నాను. వృత్తి రీత్యా డిగ్రి కాలేజిలో లెక్చరరుగా స్థిరపడ్డాను.

చివరకు హైదరబాదులో ఉద్యోగిగా ఉండగా గతంలో నాతో పని చేసిన ఆనీ అనే స్నేహితురాలు నన్ను దర్శించి నాలో ఉత్సాహం లేదని చాలా డల్‌గా ఉన్నానని తెలిపారు. ఒకప్పుడు నీరీక్షణ ఉండేది ఇపుడు అది కోల్పోయాను సంతోషం కూడ లేదన్నాను. నీవు చేసిన ప్రార్థనలు గుట్టలుగా దేవుని సన్నిధిలో పడిఉన్నాయి గనుక తప్పకుండా జవాబును పొందుతావు. ఆశ వదులుకోవద్దు అని చెల్లి భారంగా ప్రార్థన చేసి వెళ్ళిపోయారు. నాకు 23వ సం॥లో వివాహం అయితే 38 సం॥లో అడుగుపెట్టిన నాకు ప్రభువు జవాబు ఇవ్వగలడా? ఈ పరిస్థితులలో నిబ్బరంగా ఉండగలనా? సెప్టెంబరులో ప్రార్థన చేసి వెళ్ళారు, అక్టోబరులో నెల తప్పుట గర్భము ఉన్నట్లు పరీక్షలలో తేలింది. గతంలో ముత్యాల గర్భం వల్ల బాధను ఎదుర్కొన్నాను. నిరుత్సాహ పడ్డాను గనుక వెంటనే ధైర్యంగా నమ్మి లేక పోయాను. నన్ను దర్శించిన నా తమ్ముడు చాలా ధైర్యపరచి దేవుడే నీకు గర్భము ఇచ్చారు. నిన్ను కనికరించారు

ఉద్యోగం మాని తగిన విశ్రాంతి తీసుకో నా భర్త కిషోర్ హిందూ ఆచారాలను మానుకొని బైబిలు చదువుటకారంభించి ప్రార్థన చేయుట నన్ను చాలా ఆశ్చర్యానికి గురి చేసింది. కొందరు 16 సం॥ల తరువాత గర్భం వచ్చినందుకు అంగవైకల్యం బిడ్డకు కలుగవచ్చు గర్భం తీసేసుకో అని సలహా ఇచ్చారు. డాక్టరుగారు సరిగ్గా పరిశీలించగా బాగానే ఉందని అభయమిచ్చారు. అమ్మ సంతోషంతో నన్ను చేరి చాలా ఆనందించింది. డాక్టరు మాయ చిన్నగా ఉంది గనుక గర్భ స్రావం కలుగవచ్చు అన్నారు, అంగవైకల్యం ఉంటే గర్భస్రావం తప్పదన్నారు. నేను చాలా ఏడ్చేదానిని. హైదరాబాదులో మంచి ఆసుపత్రిలో ఆధునిక సౌకర్యాలతో చికిత్స లభించింది. రోజు ఖరీదైన ఇంజక్షన్లు వాడాలన్నారు. నాకెట్టి చికిత్స వద్దు దేవుడే నాకు సహాయం చేస్తాను అన్నాడు. అమ్మ కూడ దేవుడే గర్భం ఇచ్చారు ఏ చికిత్సకు లోబడవద్దని సలహా ఇచ్చి ధైర్యం కలిగించేది. అమ్మ వాళ్ళు హైదరాబాదు వద్దు విజయవాడలో మా దగ్గర ఉండు అని తీసికొని వచ్చి డాక్టర్లకు చూపించగా గతంలో చూచిన అనుమతితో వచ్చావా? ఎందుకు వచ్చావు నీ గర్భంలో కదలికలు ఎలా ఉన్నాయి? ఎన్ని సార్లు బిడ్డ తిరుగుతున్నాడో రికార్డు కావాలి? 20 సార్ల కన్నా ఎక్కువ తిరుగరాదని చెప్పారు. అంతే కాందు నీ బిడ్డ ముక్కు లేకుండా కూడ పుట్టవచ్చు అపనమ్మకం కలిగించారు.

నా భర్తకున్న విశ్వాసం నన్ను ఆశ్చర్యపర్చింది. విజ్జి, నీవు బాల్యం నుండి నమ్మిన యేసు కాపాడలేడా? అన్నాడు. నాకే చాలా నమ్మకముంది నీవెందుకు అల్ప విశ్వాసిగా ఉంటావని చాలా ధైర్యం చెప్పారు. విజయవాడ వేడికి తట్టుకోలేక రక్తపోటు ఉండేది. డాక్టర్లు సిజేరియన్ ఆపరేషన్ చేయుటకు నిర్ణయించారు. ఆబిడ్డ సాధారణ ఆరోగ్యంతో అన్ని అవయవాలతో పుట్టిననచో అదే గొప్ప భాగ్యము. ఆపరేషను పూర్తి చేసిన డాక్టరు నన్ను పలుకరించి బాబు అన్ని అవయవాలతో మంచిగా పుట్టాడమ్మా అని చెప్పారు. కృతజ్ఞతతో ఆయన నామాన్ని ఘనపర్చుచూ స్తుతించాను. నేను నమ్మిన దేవుడు అసాధ్యాలను సుసాధ్యం చేయగల దేవుడు. చాలా ఆశ్చర్యమే అని డాక్టర్లు తెలిపారు. పుట్టిన పిల్లలు ఏడుస్తారు గాని నా బాబు ఏడువలేదని తెలిపారు.

గొంతులో రంధ్రం ఉండవచ్చు అన్నారు. ఏ లోపం లేని బాబును పొందాను. నా భర్తలో చలా మార్పు వచ్చింది. నాతో పాటు చర్చికి వస్తున్నాడు. వాక్యం చదివి ప్రార్థన శక్తి ద్వారా భక్తితో ఉంటున్నారు నేను అజాగ్రత్త వల్ల అన్యుడిని వివాహం చేసుకున్నందుకు కష్టాలు అనుభవించిననూ దావీదు 51 కీర్తనలో ప్రార్థించినట్లు హిమము కంటె తెల్లగా నా పాపమును పరిహరించి కనికరించి రక్షించారు. ఈ శ్రమ ద్వారా నా భర్త బాబులను రక్షించుకొని యెహోషువ వలె నేను నా ఇంటివారు యెహోవాను సేవిస్తామనే మాట చెప్ప గల ధన్యత ఇచ్చారు.

స్త్రీల సమాజంలో మాట నన్ను ఆకర్షించింది. ఏది అవసరమో దానిని చేసి తృప్తి పర్చగలదేవుడు అసాధ్యాలను సుసాధ్యం చేస్తాడు. చింతలు తీర్చి సేద నిస్తాడు. నా జీవితంలో బిడ్డలు లేని నాకు బిడ్డనిచ్చి కనికరించిన రీతిని బట్టి చదివిన వారికి నా జీవితం స్ఫూర్తిగా ఉండి, క్రీస్తు క్షమించి హృదయవాంఛలు తీర్చగలడనియు, ఆలస్యాలన్ని ఆశీర్వాదాలుగా మార్చగల డని చెప్పగలను. మనమంతా నిత్యత్వంలో జీవించుటకు విశ్వాస జీవితాన్ని భక్తితో కొనసాగించాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్

# 18. క్రీస్తు ప్రభువునకు అందు బాటులో నున్న విశ్వాసానికి గొప్పతలాంతుల నిచ్చి ఘనంగా వాడుకొని సాక్షిగా నిలుపు సమర్థత నిస్తారని నా జీవితమే సాక్ష్యమైయున్నది.

నేను ఎవరిని పంపెదను మా నిమత్తము ఎవడుపోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను చిత్తగించుము. నేనున్నాను. నన్ను పంపుమన్నాను

యెషయా 6.8

డాక్టరు. జాన్ వెస్లీ, రాజమండ్రి



పరిచయము – ప్రభువునకే సదా మహిమ కల్గుగాక భక్తిగల దైవ సేవకులైన తల్లిదండ్రులకు జన్మించాను వారి ఉద్యోగాలు వదిలి పెట్టి ప్రభువు సేవకు పిలిచినందున సంపూర్ణ సేవలో నుండేవారు. భక్తగల వాతావరణములో మమ్ములను పెంచారు ఎల్లపుడూ కుటుంబ ప్రారనా క్రమము సండే స్కూలు, క్రమంగా ఆరాధనకు వెళ్లి వాక్యంను వినుట యీరీతిగా పాపము నకతీతంగా జీవించేవారము. సర్వసాధారణంగా ప్రతి విశ్వాసికి రక్షణ స్దిరతకావాలి. అది నాకు కుటుంబ ప్రార్థనలలో వాక్యబోధనాంశాలు నోట్సు వ్రాసికొని ధ్యానం చేయుట పరిపాటి. నా తల్లి తరుచుగా మాకు బోధించే సత్యాలలో యేసయ్యరాకడకై మనసు సంసిద్దంగా వుండాలి, యితరులను సిద్దపరచాలి. నేను తమ్ముడు చెల్లి వున్నపుడు ముగ్గరికి ఆధ్యాత్మిక విలువలను నేర్పించుటకు చాల శ్రద్ద తీసి కొనేవారు.

నా తల్లి కి బైబీలు జ్ఞానము చాల అధికంగా వుండేది దానితో పాటు వేదాంత విద్యను హిందూస్ధాన్ బైబిలు కాలేజీలో చదివింది. తాను తెలిసికున్న విషయాలన్నీ చాల శ్రద్దతో మాకు నేర్పుటకు చాల ప్రయత్నించేది. ఎన్నోసార్లు బైబీలు స్టడీలో రెండవ రాకడ విషయాలు, అమ్మా చెప్పేమాటలు చాల తేలిగ్గా తీసి కొని పట్టించుకో లేదు. కాని ఒక రోజు అమ్మా మాటలు విని ప్రార్థన తర్వాత నిద్రకు పక్రమించిన వేళలో స్వప్నం నా జీవితానికి మలుపు కల్గించింది

దేవుడు చెప్పదలచిన విషయాలు దైవజనుల ద్వారా, తల్లిదండ్రుల ద్వారా బైబిలు ద్వారానే లభ్యమవుతాయని నాకు గ్రహింపు కల్గింది

రాత్రి స్వప్న వివరాలు –

క్రైస్తవులముగా బాల్యం నుండి క్రీస్తు, జీవితం మరణం పునరుత్తానము రెండువరాకడ నిరీక్షణ మొదలగు విషయాలు కొంత వరకైనా అవగాహన కల్గి యున్నందున రాకడను గూర్చిన స్వప్నం నా కన్నులు తెరిపించింది క్రీస్తు తెల్లని వస్త్రదారణ కల్గిన వాడై ప్రకాశవంతంగా ధవళ సింహాసనాసీనుడై యుండుట చూచాను నా ముందుగా నా తల్లి తండ్రి, యింకా తెలిసిన విశ్వాసులంతా తరలి వెళ్తున్నారు వారివలె ఎగిరి వెళ్లాలని విశ్వ ప్రయత్నం చేసాను. వారివలె వెళ్ల లేని అసహాయతతో కేకలు వేయసాగాను. నా వస్త్రాలను నేను గమనిస్తే మురికిగా నున్నాయి. హఠాత్తుగా మెళకువ వచ్చింది నా మనస్సు కుదుట పడి కలవరము తగ్గి శాంతించింది. హమ్మయ్య యిది కలయే కద వాస్తవము కాదని కొండంత దైర్యము కల్గింది. గతంలో అమ్మ పోద్బలం వల్ల ప్రార్ధించే అలవాటుండేది కాని ఆరోజు గొప్ప ప్రార్ధన భారంతో ప్రార్ధించాను. ఆక్షణము మోకరించి వినయంతో, పశ్చాత్తాపంతో గ్రహింపుతో ప్రార్దించ సాగాను దేవుడు నన్ను దర్శించి పరిస్థితి తెల్చి నా పాపస్థితి మురికిగా నున్నదని, దేవుని చేరు యోగ్యత పొందాలన్న తపనతో ప్రభువా, నీ సన్నిధికి వచ్చాను నేను పాపినని గ్రహించాను.

నా జీవితాన్ని పూర్తిగా మార్చి యోగ్యునిగా మార్చు దేవా అని ప్రార్ధించగానే దేవుడు నా ప్రార్ధన విని నాలో వింతైన శాంతి సమాధానాలనిచ్చిన ప్రభుని సన్నిధి అను భవించాను యిదే రక్షణానుభవం అని బాగా అర్ధమయింది చాల ఆనందము కల్గింది గంటల కొలది ప్రార్ధించాలన్న వాంఛ కల్గింది వాక్యం చదువుట ఆరంభిస్తే ఉదయము 4 లేదా 5 గంటలు సమయమయ్యేది రుచిచూచి ఎరిగితిని యెహెూవా ఉత్తముడనియు అన్న పాట భావం పూర్తిగా అర్ధమయింది జుంటి తేనే ధారల కంటె మధురమైనదీ బైబీలు గంధములో వాక్యాలు అని స్వయంగ తెలిసికోగల్గాను. వాక్యం చదువుట మాత్రమే కాదు వాక్య ప్రకారము జీవించుటలో మెళుకువలన్నీ సంపాదించుకోగల్గాను. నా తల్లిదండ్రులు ఉద్యోగాలను వదులుకొని సంపూర్ణ సేవ చేయుటలో ఎన్నో కష్ట నష్టాలు ఎదుర్కొనుట మేము కూడా గమనించేవారము. ఒక వేళ ఒక

వ్యక్తి సేవలో లీనమయితే సమర్పణా జీవితము ఎంత కష్టతరమో నా తల్లి దండ్రుల జీవితమే గోప్ప సాక్ష్యముగా నాముందు కన్పించి చెవుందని తలంచేవాడిని మా తల్లి దండ్రులను సంతోష పెట్టాలంటే నేను ఉన్నత విద్య నభ్యసించాలి, మంచి ఉద్యోగినై డబ్బులు సంపాదించాలి. వారు ఘనమైన దేవుని సేవ చేయుటకు యిబ్బంది పడకుండా ఆర్ధిక సహాయమందించాలి. యిదే నాకు ధ్యేయంగా కన్పించేది. నాకా రోజుల్లో దేవునికి నా పట్ల ప్రత్యేక ప్రణాళిక ఏమై యుంటుందో అని చాల స్పష్టంగా తెలిసి కోవాలని కోరుకోని ప్రార్ధించాను. హగ్గయి 2.23 నేను నిన్ను ఏర్పరచుకొనియున్నాను గనుక ఆదినముక నేను నిన్ను తీసికొని ముద్రయుంగరముగా చేతును.

ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు యీ అమూల్యమైన వాక్కుల వివరాలు అనేక ప్రసంగాలలో విన్న వాక్య భాగముగా విన్నాను గనుక యీ సత్యమును నమ్మి మరింత తీవ్రంగా ప్రార్థించుట కారంభించాను. ఎందరో దైవసేవకు అంకితమై దేవుని ఆదేశాను సారంగా సేవను కొనసాగిస్తూనే వున్నారు కద నేను సేవ చేయుట అవసరమా అని తలంచే రోజుల్లో దేవుని సన్నిధి నన్ను వదిలి పెట్టలేదు. సేవలో లీనమవ్వాలన్న ఆజ్ఞ నన్ను తీవ్రంగా వెంటాడింది. ఆరోజుల్లో మా నాన్న గారికి తీవ్రమైన గుండె పోటు వచ్చింది. ఆస్పత్రిలో నుంచగా చాల దు.ఖం కల్గింది.

అది 2001 వ సంవత్సరము నాకు సరిగ్గా 19 వ సంవత్సరం యవ్వనంలో నున్నాను. ఒంటిరిగా ఏడుస్తూ ఆస్పత్రి వెనుక గోడకు చేరి దు.ఖ భారంతో ప్రార్ధించాను చాల ప్రాణా పాయ స్థితిలో నున్న నాన్న పరిస్థితి చూచి ప్రభువా, నా తండ్రి తల్లి గొప్ప ఆత్మజాలరులుగా 300పై గా సంఘము గల సేవను చేయు సమయంలో వారిని కోల్పోవుటకు సిద్దంగా లేము. ఆయన సేవ చేయాలి. ఆయన ప్రాణమునకు బదులుగా నా ప్రాణము తీసికో దేవా అని దీనంగా ప్రార్ధించాను. బాబూ నీవునీ ప్రాణము పోయే వరకు నాకు నమ్మకంగా సేవ చేయాలి. నీ ప్రాణం వద్దు నీవే కావాలని స్పష్టంగా తెల్పారు. ఆ ఒక్క మాట నా జీవితాన్ని పూర్తిగా మార్చింది. ఈ జాన్ వెస్లీ నీ కొరకే జీవిస్తాడు ప్రభువా. నా జీవితము నీకే అంకితమయ్యా అని ఆకటిక నేలపై మోకరించి ఏకాంతంగా నన్ను నేను సమర్పించుకున్నాను. ఆరోజు మొదలు నేటి వరకు ఆయన సేవా భారం కల్గి సేవ కోనసాగిస్తున్నాను. దేవుని ప్రత్యేక

గుణగణాలలో గొప్పదైన అంశమే మనగా అతి సామాన్యులనే ఎన్నుకొని అసాధారణ అద్భుత కార్యాలన్నీ నిర్మహించు శక్తి మంతుడు ప్రభువేనని నమ్మాను. సేవలో నాన్నతో సహకరిస్తూ ఎన్నో గొప్ప అనుభవాలను నేర్చుకొన్నాను. నాన్నకు సంపూర్ణ ఆరోగ్యం లభించుట ఒక అద్భుతము క్రీస్తు సువార్త ప్రకటించు పాదాలు అతి సుందరమైనవి. ఆయన పిలుపు అమూల్య పెన్నిధని ఆ సేవలో ఆనందంతో పాటు మాధుర్యాన్ని అనుభవిస్తున్నాను. కోన్ని లక్షల మందికి విలువైన బైబీలు సత్యాలు బోధించు ధన్యత గోప్ప ప్రత్యేక పరిచర్యనిచ్చారు నేను క్రీస్తు ప్రేమకు ప్రధాన ప్రత్యక సాక్షిని. నేను తమ్ముడు, చెల్లి నేడు విశ్వాసులను వివాహమాడి సంపూర్ణ కుటుంబాలుగా సంపూర్ణ సేవలో అనేకులకు ఆదర్శంగా జీవించే గోప్ప భాగ్య మిచ్చారు. దేవునికే సదా ఘనత మహిమ చెల్లుగాక హల్లెలూయ ఆమెన్

# 19. బాల్యం నుండి క్రీస్తు నన్ను నడిపించి గొప్ప రక్షణతో పాటు గొప్ప విశ్వాసుల సహవాసంలో నడిచే భాగ్యమిచ్చారు.

**నీ తమ్ముడు చనిపోయి బ్రతికెను, తప్పిపోయి దొరికెను అని అతనితో చెప్పెను.**
**లూకా 15.32**

**సత్యవతి, హైదరాబాదు**



పరిచయము – ప్రభువు కృప అందరితో నిలిచి ఉండాలని నా ప్రార్థన. నా జీవిత సాక్ష్యాన్ని పుస్తకం పొందుపరచుటకు ధన్యతనిచ్చిన ప్రభువుకు కృతజ్ఞత సమర్పిస్తున్నాను. నా బాల్యం, నా విద్యాభ్యాసం, నా ఉద్యోగము, నా వివాహము నా బిడ్డలు వారి రక్షణ, విద్యాభ్యాసం ఇవన్ని దైవ కృపలో అంచెలంచెలుగా వివరించాలని నా అభిలాష.

**నా బాల్యము, విద్య, క్రీస్తుతో పరిచయం:**

నా బాల్యము హిందూ సాంప్రదాయాలు గల కుటుంబంలో పుట్టాను తండ్రి రాజరామోహన రావుగారు, తల్లి సుభద్ర దేవి గారు. మా తల్లి మమ్ములను ప్రేమతో పెంచారు. ఆంధ్రప్రదేశ్‌లో నూజివీడు ప్రాంతంలో గొల్లపల్లి గ్రామంలో నేను తమ్ముడు మా తల్లిదండ్రులకు సంతానము.

నేను ప్రథమ పుత్రికగా ఉండి ఆరోగ్యంగా గడిపే రోజులలో మా తమ్ముడు బాల్యం నుండి అనారోగ్యంతో బాధపడేవాడు. తరచుగా జ్వరం వచ్చేది. మా తల్లిదండ్రులకు ఆందోళనగా ఉండేది. మా ఇంటి ప్రక్కనే క్రైస్తవుల కుటుంబం ఉండేది. సేవా భావాలతో మంచి క్రైస్తవులుగా ఉంటూ మాతో సన్నిహితంగానే ఉండేవారు. ఆ రోజుల్లో చలపతిరావుగారు పోస్టాఫీసులో పనిచేస్తూ దైవ సేవలో ఉంటూ పరిశుద్ధాత్మ నింపుదలతో రోగుల కొరకు ప్రార్థించేవారని విన్నాము. మా తమ్ముడి స్వస్థత కొరకు ప్రక్కింటి వేదామృతం గారి సహకారంతో ఆయనను పిలిపించి ప్రార్థించగా అద్భుతంగా స్వస్థత

లభించింది. వారి కుమారుడు పాస్టర్ నెల్సన్ గారు భార్య హేమలత గారు నేడు హైదరాబాద్‌లో చాలా విలువైన దైవ సేవలో లీనమయ్యారు. మా తల్లిని పాపయమ్మగారని పిలిచి ఆప్యాయంగా పలుకరించేవారు. ఆ ప్రేమతో చేసిన ప్రార్థన వల్ల తమ్ముడి స్వస్థత చూచిన తరువాత మేమంతా క్రీస్తునే నమ్మాము. చలపతిరావు గారి నమ్మికలో నీటి బాప్తిస్మం కాక పరిశుద్ధాత్మ బాప్తిస్మం అనుసరించుట కొందరికి అభ్యంతరంగా ఉండేది కాని వారి భక్తి ప్రార్థన ఆత్మ శక్తి చాలా అధికంగా ఉండుట చూచాము. ఆ సహవాసంలో ఎంతో నెమ్మది శాంతి ఉండేది. ఎల్లప్పుడు ప్రార్థన కూటాల్ని జరిపేవారు. మా ఇంట్లో కూడా ప్రార్థనా కూటాలు క్రమంగా జరుపుకునేవారము. మాకు పాడి పంటలు సమృద్ధిగా ఉండేవి. మా ఇంటికి దగ్గరగా 5 లేదా 6 కుటుంబాలు క్రీస్తును అనుసరించేవారున్నారు. మొదట మా నాన్నగారు క్రీస్తు పట్ల ఆసక్తి చూపేవారు పొగాకు తోట వేసి అప్పుల పాలగుటకు నష్టాలెన్నో ఎదురయ్యాయి ఆయన విశ్వాసం సన్నగిల్లింది కాని మా తల్లి ఆనాటి నుండి ఈ నాటి వరకు ఎంతో ఆసక్తితో క్రీస్తును ప్రేమిస్తూ వెంబడిస్తూ ప్రార్థనలలో ఏకీభవిస్తూ గడుపుతున్నది. నేను 10వ తరగతి మంచి మార్కులతో పాస్ అయ్యాను. పాలిటెక్నిక్ కోర్సులో సీటు లభించగా మా పిన్ని అమ్మమ్మ ఉన్న హైదరాబాదులో చదువుకై వారిని చేరాను.

మా పిన్ని ఇంజనీరుగా మంచి సంస్థలో ఉద్యోగము చేసేది. విగ్రహారాధన బాగా చేసేది. అమ్మమ్మ పిన్ని నన్ను కూడ విగ్రహారాధన చేయడానికి ప్రోత్సహించేవారు. నేను క్రీస్తు పట్ల విశ్వాసాన్ని దూరం చేసుకోలేదు. పూజ యొక్క ఫలహారాలు తినేదానిని కాదు. సుగుణమ్మ గారి అబ్బాయి ప్రకాష్ గారు జాషువా డానియేలు గారి సహవాసానికి నన్ను తీసుకొని వెళ్ళారు. చాలా మంచి వాక్య బోధన ప్రార్థన ద్వారా ఆత్మీయంగా ఎదిగాను. మా పిన్ని ఇల్లు మారగానే ఆ సహవాసానికి దూరమాయ్యాను. క్రొత్త ఇంట్లో పని చేసే మేరి అనే అమ్మాయి మరొక క్రైస్తవ కుటుంబానికి నన్ను పరిచయం చేసింది. ప్రసాద్ రావుగారు ఎ.జి. ఆఫీసులో ఆడిటర్‌గా పని చేసేవారు. వారు క్రీస్తు విశ్వాసిగా నా జీవితానికి చాలా సహాకరించి నేను క్రీస్తు ప్రేమలో అభివృద్ధి అగుటకు దోహద మయ్యారు. ప్రసాద్ రావుగారు గతంలో హిందూ మతస్తుడిగా ఉండి క్రీస్తును నమ్ముకొని ఆయనను సేవిస్తూ అందరికి సహాకారిగా

ఉండేవాడు. ఆంజనేయ భక్తుడుగా ఉండగా యేసు కనిపించి నేనే దేవుడనని చెప్పారంటా. సేవ చేయమన్నారట. దేవుని సేవ నమ్మకంగా చేస్తున్నారు. నా తల్లి భక్తిగా ఉంటు ద్వారా నీటి బాప్తిస్మం ఆవశ్యకత గ్రహించి గోరంట్లలో హోసన్న సహవాసంలో నా తల్లి బాప్తిస్మం తీసుకొని క్రీస్తు ప్రేమలో సరైన పద్ధతిలో ప్రార్థన వాక్య ధ్యానం సహవాసంలో ఎడతెగక లీనమయి ఆనందంగా ఉండేది. నా వివాహము ఆటంకమని బాప్తిస్మం తీసుకోలేదు. నా తమ్ముడు విగ్రహారాధనలోనే గడిపేవాడు. నా చదువు ప్రతిభ చూపు రీతిగా కొనసాగుట నా ప్రభువు సహాయమేనని నమ్మి స్తుతిస్తూ ఉంటాను. సాతాను ఏదో రీతిగా విశ్వాసులను విశ్వాసం నుండి తొలగిపోయే లోకాశలను చూపించుట పరిపాటి కద! సహవాసం లేని స్థలంలో ఆత్మీయంగా వెనుకకు జారిపోయే ప్రమాద ముందని నేను పెద్దనాన్నగారింట్లో ఉండగా లోపల ప్రార్థన చేసుకునేదాన్ని ఆచారాల్లో పట్టుదల సడలింది. తిరిగి పిన్ని గారింటికి చచేరిన తరువాత దగ్గర ఉన్న ప్రసాదరావు గారింట్లో సహావాసం ద్వారా క్రీస్తును తిరిగి వెంబడిస్తు ప్రార్థనలలో క్రమంగా పాల్గొనసాగాను. మా పెద్దనాన్న గారి అమ్మాయి వాళ్ళ ఊరయిన రాజంపేటకు నన్ను తీసుకొని వెళ్ళింది. ఆమె భర్తకు బంధువైన వ్యక్తి ఒకరు కువైట్‌లో ఉద్యోగి అని చెప్పి కట్నం కోరడం లేదని చెప్పి నాకు చదువు పూర్తయిన వెంటనే వివాహము చేశారు. నా భర్తకు తిరుపతి వెంటేశ్వర్లు అంటే భక్తి ఎక్కువ పూజలు చేయుచూ నన్ను కూడ చేయమని నిర్భందించేవారు. ఆయన క్రీస్తును నమ్మిన మతస్తుల పట్ల ద్వేష భావము ఉండేది. నా మనసు నిండా క్రీస్తును నింపుకొని ప్రార్థన చేసుకొనేదానిని.

మా పిన్నికి పూజలు ఇష్టమయినందున నా భర్తకు సహకరించేది. అందరు కలిసి విగ్రహ పూజ తీవ్రంగా చేసేవారు. నాకు 1983వ సంవత్సరంలో వివాహమయింది. భర్త కువైట్ వెళ్ళాడు గాని త్వరలోనే తిరిగి వచ్చాడు. 1984వ సం॥లో పెద్దబాబు, 1986వ సం॥లో రెండవ బాబు పుట్టారు. పెద్ద బాబు పుట్టినపుడు సరైన ఆరోగ్యం ఉండేది కాదు. విరోచనాల వలన నీరసంగా ఉండేవాడు. నాకు మంచి ఉద్యోగం వచ్చినందున సంపాదించి బాబును సంరక్షించుకొనేదానిని. వీసా సరిగా లేక నా భర్త ఇండియాకు వచ్చే శాడు. నా ఉద్యోగం వల్లనే క్వార్టర్స్ ఇచ్చారు. అమ్మ పిల్లలను సంరక్షించేది. అమ్మ విశ్వాస జీవితం సడలలేదు. నా తమ్ముడు విగ్రహారాధన లోనే వివాహం

చేసుకుని స్థిరపడ్డాడు. మా పిన్నికి మంచి ఉద్యోగం వచ్చినందున విశాఖకు వెళ్ళిపోయింది. నన్ను దీపం వెలిగించమని చెప్పేవారు అది తప్పని తెలుసు గాని చేసేదాన్ని. నా భర్త నన్ను చాలా సాధించేవారు. నీవు విగ్రహారాధన నాతో కలిసి చేయనందున ఉద్యోగం పోయింది, స్థిరత లేక ఉన్నానని విసుక్కునేవారు. హైదరాబాదు ప్రాంతం చేరి పిల్లలను మంచి స్కూలులో చేర్పించాను. పెద్ద బాబుకు ఆరోగ్యం సరిగ్గా లేదు గనుక యేసు పిలుచుచున్నాడు పథకంలో పిల్లలను చేర్చాను. వారు క్రమంగా ప్రార్థించేవారు. అమ్మ మాత్రము దేవునిని సేవిస్తూ ప్రతి మీటింగుకు హాజరయ్యేది. యేసు పిలుచుచున్నాడు మీటింగులకు అమ్మ వచ్చి మీటింగుకు వెళ్ళమనేది నేను వెళ్ళి వాక్యం విని దేవునిని వెంబడించుటకు ఆరంభించాను. నా బాబు అనారోగ్యం వల్ల ఉద్యోగంలో వెనుకంజ వేశాను. నేను మరొక వ్యక్తి ప్రమోషనులో ఉండేవారము అయితే నేను భర్తతో కువైట్ వెళ్తానని భ్రమపడి నా ప్రమోషనును ఆపివేశారు. నేను క్రీస్తు ప్రేమను అనుభించిన తరువాత అగరుబత్తి విగ్రహారాధన చేసినందుకు నేను నష్టము పొందానని గ్రహించి పశ్చాత్తాపపడి ప్రార్థించుకున్నాను. అమ్మ నా కోసం ప్రార్థన చేస్తూనే ఉండేది.

నా భర్తకు తగిన ఉద్యోగముండేది కానందున నేను దాచిన సొమ్ము మరియు పిన్నిని అడిగి 10,000 రూపాయలు తీసుకుని వాడుకున్నారు. నగలు కూడ ఇచ్చాను. ఆ రోజుల్లో 1000 గజాల స్థలం మా పిన్ని 35000 లకు కొన్నది, నన్ను కూడ కొనుక్కో అని హెచ్చరించింది. డబ్బులన్ని తగలేశావు స్థలంపై పెడితే కాస్త స్థిరాస్థి మిగిలియుండేది. లోకస్తుల ఆలోచనలు ఈ రీతిగా నిరుత్సాహాన్ని కల్గిస్తాయి గనుక మనం దేవుని రాజ్యాన్ని నీతిని వెదకితే సమస్తం ఇవ్వగల దేవునిని స్తుతించగలమని నెమ్మదిగా తెలిసికో గలిగాను. నేను దేవుని కృప వలన జ్ఞానంతో ఇంజనీరింగు కాలేజిలో ల్యాబ్‌లో ఎలక్ట్రానిక్ డిపార్ట్‌మెంట్‌లో ల్యాబ్ అసిస్టెంట్‌గా నా పనులు నేర్పుతో నిర్వహించేదానిని. అంచెలంచెలుగా ప్రభువు హస్తాన్ని చూడగలిగాను. ప్రార్థన జీవితంలో స్థిరపడ్డాను. నేను గతంలో చదివినది తెలుగు మీడియం అయినందున నేను పాలిటెక్నిక్ కాలేజిలో ఇంగ్లీషులో చదువలేక మొదటి సంవత్సరం అపజయం పాలయ్యాను. బాగా ప్రార్థించి కనిపెట్టి మరలా పరీక్షలు వ్రాయగా అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు పొందాను. దేవుని స్తుతించాను. ఉద్యోగంలో

బాగా రాణించినా ప్రమోషను ఇచ్చేవారు కాదు. బాబు ఆరోగ్యం సరిగా లేదు, భర్త ఉద్యోగం సరిగా ఉండేది కాదు. ఈ శోధనల ద్వారా బాబుకు కలిగిన ఎలర్జి కొరకు యేసు పిలుచుచున్నాడు ప్రార్థనలలో ఏకీభవించేదానిని. ఇంతలో నా భర్త కువైట్ నుండి వచ్చారు. ప్రార్థనలు ఇష్టముండేది కాదు. భక్తుల దర్శనాలు, ప్రార్థనలు బలపర్చాయి. భక్తసింగు గారిని దర్శించి నా కుటుంబంలో ప్రార్థిచమని కోరేదాన్ని. నా భర్తకు తెలియకుండ రెస్ట్ రూంలో ప్రార్థించేదాన్ని, పిల్లలతో ప్రార్థన కూడికలకు వెళ్ళేదానిని. నేను మరొక అద్భుతం ఎదుర్కొన్నాను. పిల్లలు పుట్టకుండా ఆపరేషను చేయించుకున్నాను. స్టెల్లా దినకరన్ గారు నీకు మరొక బిడ్డ కలుగుతారన్నారు. నాకు గర్భం కలిగిందని చూచి ఆశ్చర్యపడ్డాను. కొందరి సలహాను బట్టి గర్భ స్రావం చేయించుకున్నాను. పెద్ద బాబుకు కామెర్లు వచ్చాయి. ఈ శ్రమకు కారణము నేను చేసిన తప్పుగా గ్రహించి పశ్చాత్తాప పడ్డాను. వెంటనే బాబు బాగుపడ్డాడు. మా బావ గారు టైల్స్ మార్కెటింగులో వ్యాపారంలో చేరమని నా భర్తను పిలిచాడు. నేను నా భర్తతో నలుగురితో కలిసి ప్రార్థనలకు వెళ్ళాము. పెద్దబాబు విశ్వాసంలో భక్తిలో ఎదిగాడు. ఇంజనీరుగా పి.హెచ్.డి చదివే ధన్యత దేవుడిచ్చారు. పిన్ని ఇంటి ప్రక్కన ఉన్న ప్రసాద్ రావుగారు ఆత్మీయంగా బలపర్చి బాప్తిస్మం అంటె రైలు ఎక్కుటకు టికెట్ వలె అని విదేశాలకు వీసా అవసరమైనట్లు పరలోక ప్రవేశానికి బాప్తిస్మం అవసరం. ఆయన బ్రతికి యున్నపుడే నేను బాబు బాప్తిస్మం తీసుకునే ధన్యత దేవుడిచ్చారు. అందును బట్టి దేవుని స్తుతించాము.

**సేవా సాక్ష్యానుభవాలు :**

నా మరిది కూతురు శ్రావణి 5వ తరగతి నుండి 7 వ తరగతి వరకు నా దగ్గరుండి చదివింది. అమ్మాయికి దేవుని గూర్చి చెప్పి చర్చికి తీసుకొని వెళ్ళె దానిని. చదివి ఒకరిని ప్రేమించి వివాహం చేసుకుంది బాబు పుట్టాడు. తరువాత నన్ను సంప్రదించి బాల్యంలో నాకు మంచి దేవుడిని పరిచయం చేశావు నా కొరకు ప్రార్థించు అని అడిగింది. గతంలో ఆర్థికంగా చదువులో సహాయపడ్డాను. మా మరిది కువైట్‌లో ఉండగా ఉద్యోగం పోతే ఆర్థికంగా సహాయం చేశాను. మా బందులమ్మాయికి బైబిలు కొనిచ్చాను. ఆమెను వివాహమాడాడు. వారు గొప్ప స్థితిలోకి వచ్చాక లోకస్తులు గనుక నన్ను చాలా కించపరిచారు. ఇబ్బంది

పెట్టినా సహించి దేవుని స్తుతించాను. నిన్ను తలగా ఉంచుతాను గాని తోకగా చేయను. వారు నిన్ను ఏలరు నీవే వారిని ఏలుదువు అనేకులకు అప్పిస్తావు గాని అప్పు చేయవు. ద్వితి 15:16
వాగ్ధానము చేసిన దేవుడు నెరవేర్చాడు. 2002 జనవరి 16న నేను పెద్దబాబు నవీన్ రక్షణ తరువాత నీటి బాప్తిస్మం తీసుకున్నాము. చిన్న బాబు ఆత్మహత్య యత్నంలో చదువులో భారంగా ఉండగా కన్నీటితో బిడ్డ కోసం ప్రార్ధించాను. దేవుని కోసం బిడ్డలను పెంచాలని ప్రార్ధించేదానిని బొట్టు పూర్తిగా తీసి వేశాను. 2006 బొట్టు తీసివేయుటకు ప్రభువు జయమిచ్చారు. చిన్న బాబు రక్షించబడి 2007 జనవరి 16న రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నాడు. నా భర్త పూర్తిగా మారలేదు. విమర్శించేవారు. అన్ని శోధనలలో జయం కొరకు ప్రార్ధించగా అన్ని విషయాలలో ధైర్యం ఇచ్చారు. ఈ రీతిగా నన్ను నడిపించారు. ప్రతి దినం క్రీస్తు స్వారూప్యంలో ఎదుగుతూ నమ్మకమైన పాత్రగా వాడబడాలని సర్వ శక్తిమంతుడైన మహిమ గల దేవుని కొరకు వాడబడాలని ప్రార్ధిస్తున్నాను. శోధనలు జయించాలంటే ఉపవాస ప్రార్ధన అవసరమని తలంచి ఆరంభించాను. ఎవరితో మాట్లాడేదాన్ని కాదు. ఉద్యోగం, ప్రార్ధన, ఇల్లు ప్రభావం వల్ల వాక్యం ద్వారా ప్రభువు మాట్లాడేవారు.
ఇదే మీకు సూచన మీరు పండించు పంట మీరు భుజిస్తారు, ద్రాక్షతోట ఫలం అనుభవిస్తారు. ఆ వాగ్ధాన ఫలంగా ఎంతో కాలంగా కని పెట్టిన ప్రమోషన్ లభించింది. మూడు ఇంక్రిమెంట్‌లు కలిపారు. ఏనాడు ఉద్యోగంలో మాట రాలేదు. నాకు ఉద్యోగంలో క్రొత్త విషయాలు నేర్చుకోవలసి వచ్చేది. చాలా తెలివిగా నేర్పుతో నేర్చుకోగలిగాను.

**పెద్దబాబు వివాహము :**

బాబు రక్షణలో నిలిచి ఎదుగుతూ ఎంతో జ్ఞానంతో పి.హెచ్.డి చేసి ప్రగతి సాధించిన రోజుల్లో క్రీస్తును నమ్మిన చౌదరి కుటుంబీకులలో కుటుంబమంతా విశ్వాసులగుట నాకు ఆనందంకలిగించింది. నా తమ్ముడి భార్య బంధువులంతా హిందూ మతంలోనే ఉన్నారు. నా దగ్గరి బంధువులు క్రీస్తును నమ్మనివారంతా క్రైస్తవ మతంలో ఉంది ఎవరిని పెండ్లి చేస్తుందో చూద్దాం అని సవాలు చేసేవారు. వారిని సిగ్గుపర్చునట్లు మంచి విశ్వాసం

గల కోడలు లభించుట ప్రార్థన ఫలితమే. పెద్దబాబు ఇంజనీరింగు కాలేజిలో ప్రొఫెసరుగా చేరాడు. భార్యతో విశ్వాసంలో జీవిస్తున్నారు. చిన్నబాబు విద్యలో ఉండగా నిరూత్సాహంతో ఉండేవాడు. ప్రార్థనలో మాంత్రికుల శక్తి ప్రభావం ఉందని తెలిసింది. ఇష్టాగోష్ఠి చేయువారే గోతి తవ్వువారు దానిలోనే పడతారని చెప్పారు. ఫ్రెండ్‌షిప్ రోజున మేము అనుమాన పడిన స్నేహితుడి అమ్మాయి స్కూటరు ప్రమాదంలో మరణించింది, మా బాబు చదివే రోజులలో ఏదో శబ్దాలు వస్తున్నాయని తెలిపేవాడు. శత్రువుల నాశనం చూడగలవన్నారు. అదే జరిగింది. మా పిల్లలతో బెదరింపు మాటలు పిచ్చిగా విమర్శించే మాటలు చెప్పుట ఆశ్చర్యం కలిగించింది. ఇది చేతబడి ప్రభావమని నమ్మి ప్రార్థించాము అన్ని శోధనలు ఉపవాస ప్రార్థనతో సమసిపోయాయి. చిన్న బాబులో మార్పు వల్ల శ్రద్ధగా చదివి నేడు ఇంజనీరుగా ఉండి యం.టెక్ చదివి రక్షణ పొందుట దేవుని మహాకృప.

**రక్షణ స్థిరత, గృహ నిర్మాణము :**

నా బాల్యంలో గ్రామ్ ఫోను ద్వారా క్రీస్తు చరిత్రను అద్భుతాలను వినే అవకాశం కలిగింది. ఆ అనుభవాలను మరువలేను. ముఖ్యంగా తప్పిపోయిన కుమారుడి కథలో చిన్న కుమారుడు తండ్రికి విరోధముగా చేసిన తప్పులను క్షమించిన అనుభవం గౌరవించిన రీతి నాకు చాలా ఆశ్చర్యం ఆనందం కలిగించింది. నా రక్షణ స్థిరత నాకు తెలియజేయుము అని ప్రార్థించగా ఆ క్షమను జ్ఞాపకం చేశారు. నా భర్తను వ్యాపారం చేసుకోవాలని లక్ష రూపాయలు బంధువులు ఇచ్చారు గతంలో నాకున్న నగలు డబ్బు నా భర్తకు  అందించారు. తరువాత నేను వారికి వారి అవసరతలో 2 లక్షల రూపాయలు ఇచ్చాను.

ఒక ఇల్లు కట్టుకోవాలనే ఆశతో 35 వేల రూపాయలతో మా స్టాఫ్ అంతా కలిసికొనే స్థలంలో 300 గజాలు కొన్నాము. దానితో అపార్టుమెంటుగా కట్టించుకొని మూడు అంతస్తులలో రెండు అద్దెకు ఇచ్చి ఒక అంతస్థులో మేము అందరం కలిసి నివసించే ధన్యత ఇచ్చారు. దాతృత్వంతో సహాయం చేసిన అనుభవం తిరిగి నేను దీవించబడుటకు ప్రభువే నాకు సహాయం చేశారు. అన్ని సమయాల్లో అన్ని పరిస్థితులలో దేవునికే ఘనత మహిమ చెల్లించగలను. నా భర్త క్రైస్తవ పద్ధతిలో గృహ ప్రవేశం జరిగించుటకు సహకరించారు. నాకు అనారోగ్యం సంభవించగా 40 రోజులు మందులు

వాడాను. అయిననూ ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. క్రొత్త ఇంటికి సమీపంలో నిర్మించబడిన ట్రినిటి చర్చికి వెళ్ళు టకు ప్రారంభించాము. 2తిమోతి 4:6 ద్వారా సువార్త పని చేయాలని ప్రభువు సెలవిచ్చారు. సంపూర్ణంగా దేవుని పని చేయాలని సెలవిచ్చారు. నాకు భర్త సహకారము లేదు నాకు తగన సమర్థత లేదని చేయలేనని ప్రభువుతో చెప్పాను. ప్రార్థన ధారాళంగా చేయలేకపోయేదాన్ని. నా కొరకు చక్కని తర్ఫీదునిచ్చి నన్ను విశ్వాస యోధురాలుగా చేయనెంచి నా రక్షకుడు సమీపంలో ఎస్తేరు గ్రూపు ఏర్పరచగా క్రమంగా వెళ్లి ఆత్మీయంగా బాగా బలపడి సమర్థవంతంగా సేవ చేయాలని తపనతో ఆసక్తితో ముందంజ వేస్తూ క్రీస్తు పరిచర్యలో నమ్మకంగా సాగిపోతున్నాను.

ప్రభువే తగిన నేర్పునిస్తున్నారు. సువార్త సేవ చేయుటకు ఎన్నో మెళకులను నేర్పగా చిత్తం ప్రభువా నేను స్థిరముగా ఉన్నాను సమ్మతించి సేవలో సాగిపోతున్నాను. వ్యక్తిగత సువార్త సేవ చేయాలన్నారు. ఏ రీతిగా చేయాలో నేర్పించారు. నాకు శాంతి సిస్టరు నైపుణ్యంతో మరి కొన్ని మెళకువలు నైపుణ్యత, శోధనలు జయించు రీతి వ్యతిరేకతలో సమస్యలు ఎలా తట్టుకోవాలి విజయం ఎలా సాధించాలి ఆమె అనుభవాల ద్వారా నేర్పించారు. ఎందరికో విచ్చిన్న కుటుంబాలు సరి చేయుటకు ప్రార్థించుట సాతాను శక్తులు, చేతబడులచే పీడించబడినవారిని విడుదల కలిగించుట చిట్టెమ్మ ఆంటీగారు మరి కొందరు విశ్వాస వీరవనితలతో కలిసి అనాథలను దర్శించుట, ఆదరించుట, ఇంటింటికి వెల్లి వారి అవసరాల్లో సహాయపడుట పేదవారికి ఆర్థిక సహాయమందించుట ఈ రీతిగా సేవా కార్యక్రమాలలో పాలు పొందుచూ సేవలో ఆనందించి దేవుని ఘనపర్చు భాగ్యము పొందుచున్నాను. శాంతిగారు నేను జతపనివారిగా కలిసి సేవ చేయగలుగుచున్నాము సేవ చేయాలని తెలిపి వనరులందించి వ్యక్తులను సమకూర్చి చెప్పిన వాగ్ధానము నెరవేర్చు ధన్యత ఇస్తున్నారు. మరో సోదరి సుగమ్యగారు నేను హస్టలులో ఉన్న విధ్యార్థులను సమకూర్చి వాక్యం బోధించి ఆత్మీయంగా బలపర్చేవారము. రద్దీగా ఉండే స్థలాలలో బస్‌స్టాపు, లైబ్రరీలు, రైల్వేష్టేషన్లలో కరపత్రాలు పుస్తకాలు పెట్టేవారము. ఒక బాలుడు కాళ్లు లేకపోయినా కిటికి గుండా కరపత్రాలు అందించుట నాకు స్ఫూర్తిని కలిగించింది. నేటికి ఈ పరిచర్య కొనసాగిస్తున్నాను.

అన్ని సమయాల్లో దేవుని స్తుతించుట ఇష్టంగా ఉండేది. సుగమ్య గారి బంధువు ప్రిస్కిల్ల జోషిగారు సియోను ప్రార్థన సెల్ అమెరికాలో ఆరంభించగా నేను కూడ వారితో ఏకీభవిస్తున్నాను.

**నాన్న గారి రక్షణ :**

నా తల్లి నా బాల్యం నుండి క్రీస్తును వెంబడిస్తూ నేటికి దేవుని ప్రేమలో కొనసాగుట ప్రభుని అపార దయగా భావించి స్తుతిస్తున్నాను. నాన్న గారికి 92వ యేట తమ్ముడు వేరే ఊరు వెళ్ళగా నా ద్గరకు హైదరాబాదుకు వచ్చారు ఆ తరువాత నా సలహా మేరకు క్రీస్తును నమ్మాలనే కోరికతో రెవ. జోసప్ కిషోర్ గారిని పిలిపించి పశ్చాత్తాప ప్రార్థన చేయించాను. చాలా పశ్చాత్తాపంతో అందరిని క్షమించమని కోరారు. ఒక స్నేహితునికి డబ్బు ఇవ్వవల్సియుండగా కవరులో పెట్టి ఉంచారు. మరణం తరువాత మా తమ్ముడి భార్య గమనించి పేరును బట్టి వారికి అందచేశారు. గొప్ప నిజాయితిపరుడని అందరూ సాక్ష్యమిచ్చారు. ఆయన రక్షణ పొందుటకు దేవుడు నన్ను వాడుకొనుట ప్రభువు కృపయే. నన్ను అనేక అనుభవాల గుండా నడిపించి స్థిర విశ్వాసిగా నిలిపారు. చివరిగా ఈ సాక్ష్యము వ్రాయు సంధర్భంలో ప్రభువు సూటీగా మాట్లాడి బలపర్చారు. మీరే నాకు సాక్షులు, నేను తప్ప వేరే దేవుడు లేడని తెలిపాడు. క్రీస్తే నిజమైన దేవుడు నిత్య జీవ ప్రధాత, ఎన్నో సార్లు తప్పిపోయిన నన్ను క్షమించి కౌగిలిలో చేర్చుకొని ఆదరించిన గొప్ప ప్రభువు సాతాను బంధాల నుండి విడిపించిన సమర్థుడు. అన్నిరకాలుగా నన్ను నా కుటంబాన్ని భద్రపరుస్తున్నాడు. దేవునికే మహిమ కలుగును గాక!

ఆయనే నిజమైన రక్షకుడు ఆయన ద్వారానే రక్షణ మార్గం జీవం, ఈ సాక్ష్యం చదివిన వారు క్రీస్తును తెలుసికొని రక్షణ పొందాలని నా ఆశ. ఆమెన్

# ౨౦. దేవుడు సమూయేలును పిలిచి ప్రవక్తగా సిద్ధపరచిన రీతిగా బాల్యం నుండి నన్ను క్రీస్తు పిలిచి నేటి వరకు సేవలో నిలిపారు.

**డేవిడ్ బ్రైనార్డ్, డోకిపర్రు/ కృష్ణా జిల్లా**

"మా ద్వారా ప్రతి స్థలమందు క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనబరచుచు ఆయనయందు ఎల్లప్పుడు మిమ్మును విజయోత్సాహముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము" 2 కొరింథీ 2:14



పరిచయం : ప్రభువు కృప సమాధానము మనందరితో సదాకాలము తోడుగా ఉండుగాక. ప్రతి వ్యక్తి క్రీస్తును నమ్మిన విశ్వాసీగా ఉన్నారంటే అనాది కాలములో ఆయన దివ్య సంకల్పంచే నిర్ణయించబడి ప్రత్యేక పాత్రగా విలువైన పరిచర్యలో నిలిపి కృప ద్వారా వాడుకొనుట నేను ఊహించని అసాధ్యమైన పాత్రగా నన్ను ఎన్నుకొని, పరిచర్యలో నిలిపి ఆయనను మహిమపర్చుటను బట్టి కృతజ్ఞతతో సదా స్తుతిస్తున్నాను. వర్ణించతరము కాని అసాధ్యాలను సుసాధ్యం చేయు దేవుని నమ్మాను.

బాల్యంలో దేవుని గురించి తెలిసికొనుట:

నా తల్లిదండ్రులు హిందూ సాంప్రదాయంలో పూజలు బాగా చేసేవారు. వారితో మా నాన్న గారి నాన్నమ్మగారు ఆ గ్రామంలో క్రీస్తు విశ్వాసుల పరిచయంతో క్రీస్తు ప్రేమను రుచి చూచి తెలిసికొని గొప్ప విశ్వాసులుగా ఎన్నో అవరోధాలను, అవమానాలను ఎదుర్కొని క్రీస్తు కొరకు సాక్షిగా నిలబడుట దేవుని కృపయే. మా నాన్నగారు ఆమె భక్తిని గుర్తించి దేవుడు ఈల వేసి పిలిచిన రీతిగా క్రీస్తును నమ్ముట మా కుటుంబానికి దేవుడిచ్చిన భాగ్యమని తలంచి దేవుని స్తుతిస్తాను. నాన్న గారు త్యాగపూరిత భక్తితో దేవుని సేవించుట నాకు క్రీస్తు పరిచారకునిగా జీవించు ధన్యతనిచ్చింది. మా స్వకీయులకు క్రీస్తు

ప్రేమ అపారశక్తి తెలియనందున మా నాన్న దేవునిని తెలిసికొనిననూ బహిరంగంగా క్రీస్తును ఒప్పుకొని సాక్షిగా జీవించలేక పోయారు. మా అమ్మ నాన్నలు హిందూ పద్ధతిలోనే వివాహం చేసుకున్నారు. దేవుని కృపను బట్టి మా తల్లి బంధువులలో కొందరు క్రీస్తును నమ్మారు. దేవుడు వాడుకొన దలచినచో యోనాను వెంబడించి చేపకడుపులోనుండగా పశ్చాత్తాపంతో ప్రార్థించగా తిరిగి ప్రభువు సేవ చేయించుకొనుటకు సంకల్పించిన రీతిగా మా అమ్మ నాన్నల ద్వారా నన్ను గొప్ప పరిచారకునిగా సమాజానికి అందించుటకు దేవుని చిత్తమయింది. చౌదరీ హిందువుల నుండి రెడ్డి జనాంగమగు మా కందరికి క్రీస్తు ప్రేమను గురించి వివరించి సువార్త బోధించుటకు వచ్చిన విశ్వాసీ ద్వారా అమ్మ నాన్న దేవుని భక్తితో స్థిరపడ్డారు. ప్రార్థన వాక్యం సహవాసంలో పరమానందమనుభవిస్తూ మా స్వగ్రామమైన కృష్ణా జిల్లాలో డోకిపర్రు అనే ప్రాంతంలో 1979 సం॥లో నీటి బాప్తీస్మం తీసుకున్నారు. సమర్పణ జీవితంలో సాగిపోయారు.

తల్లిదండ్రుల సంతానంలో నా ప్రత్యేకత :

క్రీస్తును వెంబడించినంత మాత్రాన శ్రమలు తప్పవు మానవుడు శ్రమలు పొందకుండా దైవ మానవుడెట్లు కాగలడు? భయపడరాదు దిగులు పడరాదు సదాకాలము తోడుంటాననే వాగ్ధానము నమ్మారు. మా తల్లిదండ్రుల మొదటి సంతానం మరణించాడు. ఆ తరువాత పాప పుట్టింది. ఆమె బ్రతికే ఉన్నది. ఆ రోజులలో నేను గర్భంలో ఉన్నప్పుడు నాకు పేరు పెట్టాలని తండ్రి వైపు బంధువుల పేరు తల్లి వైపు బంధువుల పేరు పెటాలా అని చర్చలు జరిగాయి. ఆ ప్రాంతంలో మంచి విశ్వాసులుండేవారు. మా తల్లిదండ్రులు ప్రార్థించి దేవా, నీవు చెప్పిన పేరు పెడతామని ప్రార్థించి కనిపెట్టారు. ఆ తరువాత నేను పుట్టాను. మా తల్లి స్నేహితురాలు ఆమె చదివిన జీవిత చరిత్రల పుస్తకాలలో డేవిడ్ బ్రైనార్డ్ గారిది ప్రభావితం చేయగా అలాంటి భక్తుడను కావాలని ఆశించి ఆ పేరు నాకు పెట్టమని సలహా ఇచ్చింది. పల్లెటూరు వారికి దావీదు, యోసేపు పేర్లు అర్థం అవుతాయి గాని నా పేరు తెలియక ఎగతాళి చేస్తారని తలంచినను ధైర్యంగా ఆ పేరే పెట్టారు. నాలో బాల్యం నుండి దేవుని కొరకు జీవించాలనే

ఆశ ఉండేది. చిన్నప్పుడు వచ్చి రాని మాటలతో ప్రార్థన చేసేవాడిని. మా ఊరివారు నన్ను సమీపించి బాబు మా కోసం ప్రార్థన చేయి అని అడిగేవారు. పంచదార పెడితే నేను ప్రార్థిస్తాను అనే వాడినట. పంచదార అని పలుకలేక చంపదార అని పలికేవాడినట. ఇప్పటికీ అందరు చెప్పుకొని నవ్వుకుంటారు. నేను నాలుగవ తరగతిలో ఉన్నప్పుడు మా పిన్నిగారింటికి వెళ్ళాము. మా పిన్ని క్రీస్తును నమ్మిన విశ్వాసీగా ఉన్నందున ప్రార్థనలు బాగా జరుగుతుండేవి. బాల్యంలోనే దైవచింతన ఉండేది. దేవుని చూడాలని ఆయన నాతో మాట్లాడాలని నాకు చాలా కోరిక ఉండేది. ఆలోచనలో వచ్చిన వెంటనే మనసులో ప్రార్థించానునీవు కనబడు నాతో మాట్లాడు దేవా అని ప్రార్థించాను. ఓర్పు లేక ఇంకా కనబడలేదని బాధ పడ్డాను. ఆ రోజులలో చిన్న పిల్లల ప్రార్థన పవిత్రంగా ఉండేది గనుక నా ప్రార్థన ఆలకించి దేవుని గొప్ప కాంతి నా నుదిటిపై పడింది. ఆ క్షణంలో నేను బ్రతికి ఉన్నానా? మరణించానా అనే ఆలోచన కలిగింది. నేను ఎక్కడ ఉన్నానో ఆలోచించే సరికి నా తల క్రింద రాయి ఉంది. ఎదురుగా రాయితో నిర్మించిన మెట్లు కనింపించాయి. పై నుండి క్రిందకు చాలా మంది ఎక్కుతూ, దిగుతున్నట్లు కనిపించారు. వారంతా దివ్య కాంతితో మెరిసిపోతున్నారు. వారందరిలో నుండి ఒక సుందర వ్యక్తి కనిపించాడు. ప్రకటనలో వర్ణన సరిపోతుందని గ్రహించాను. తల వెంట్రుకలు కూడా ప్రత్యేకత గలవిగా ఉన్నాయి. అతి మృధువైన మధుర స్వరంతో నా పేరు పెట్టి పిలిచాడు.

పరిచర్య ప్రారంభించుట :

డేవిడ్ నీకు పరిశుద్ధాత్మ కావాలా? అని అడిగారు. నేను సమ్మతించాను. పాపకూపంలో పడకుండా జాగ్రత్తగా ఉంటావా? అని ప్రశ్న వేశారు. మూడవది అసూయ పడకుండా ఇతరులది దేనిని ఆశించకుండా ఉంటావా అని అడిగారు. ఆయన మాట భాష విభిన్నంగా ఉంది. అది అర్థం కాని అన్య భాషగా తోచింది. పరిశుద్ధాత్మ దేవునిగా తరువాత గ్రహించసాగాను. ఆయన నోటినుండి వచ్చిన మాటలన్ని కలబోసి తెల్లని పావురంగా మారింది. దానిని చేతితో నా తలపై ఉంచారు. ఆ పావురాలు నా తలలో లీనమైపోయింది. హన్నా ప్రార్థించగా

పుట్టిన సమూయేలుతో మాట్లాడిన దేవుడు నాల్గవ తరగతి చదివే వయసులో నాతో ప్రవచనాత్మకంగా మాట్లాడారు.

డేవిడ్ నీవు భవిషత్తులో అనేకులకు సహకారిగా ఉంటావు. అనేక ప్రాంతాలలో నా మాటలు చెప్పు సాక్షిగా ప్రవక్తగా జీవిస్తావు. ఆ క్షణంలో అతి శక్తి గల బలంతో నేను నింపబడ్డాను. ఆ అనుభవం గురించి సాధారణ మాటలలో చెప్పలేను. విస్ఫోటన శక్తి గల దేవుని పరిశుద్ధాత్మ శక్తి నన్ను తాకింది. వెను వెంటనే అప్రయత్నంగా నా నోటి నుండి పెంతెకోస్తు పండుగ సమయంలో అపో 2వ అధ్యాంలో శిష్యులు క్రీస్తు మరణం తరువాత శక్తి పొందుతారనే వాగ్ధానం కొరకు కనిపెట్టగా అగ్ని నాలుకలు విభజింపబడి వారిపై వ్రాలగా అన్య భాషలు మాట్లాడిన వివరణ ఆధారంగా నా మాట మారింది. నేను ఏమి మాట్లాడుతున్నానో నాకే తెలుస్తుంది. ఆ సమీపంలో ఉన్న ఒక స్త్రీకి దురాత్మ ఆవరించగా నేను ప్రవచనాత్మాకంగా మాట్లాడిన మాట ఆమెకు అర్థమయి దురాత్మ ఆమెను విడిచిపోయిందని గ్రహించారు. నాలో ఆమాట ఏవిధంగా వెలువడిందో నాకు తెలియలేదు. నాలో ఆత్మానుభవం చాలాసేపు నిలిచి ఉంది. ఇది గమనించిన విశ్వాసులు చాలా ఆశ్చర్యపడ్డారు. నాకు ఈ రీతిగా ఆత్మ నింపుదల ప్రవచనం గూర్చిన మాటలు మా ఊరిలో ఏనాడు అనుభవం కాలేదు. మా తల్లి దండ్రులు కూడా చాలా ఆశ్చర్య పడ్డారు. మా ఊరిలో సంఘ క్రమమయితే ఉన్నది గాని దైవ శక్తి ఉనికి తాకిడి అనుభవం లేదు. నాకు మా పిన్ని ఊరు నచ్చింది. తరచుగా వచ్చి ఇట్టి అనుభవం పొందాలని కోరిక ఉండేది. తిరిగి మా ఊరికి వచ్చి మామూలుగా జీవించసాగాము.

అద్భుత పరిచర్య ప్రవచనాలు ఆరంభము :

కొంత కాలము గడిచిన తరువాత మా పిన్ని గారి ఊరిలో నా ద్వారా ప్రవచనం అందుకున్న దుర్మాగతల స్త్రీకి బిడ్డ కలిగింది. నా ద్వారా దేవుని వాగ్ధానం నెరవేరినందుకు నాకు బట్టలు కొని మా ఊరికి వచ్చి నాకు ఇచ్చారు. నేను ఎవరితో ఈ విషయం చెప్పలేదు. గతంలో జరిగిన నా అనుభవాన్ని మా అక్కతో చెప్పాను. ఆమె మా తల్లిదండ్రులకు చెప్పింది. వారు మా సంఘ కాపరికి తెలిపారు. ఏడు శనివారాలు ఆయనతో కలిసి ప్రార్థించి ఆత్మీయ

శక్తిని పొందాలని ఆశ ఉన్నదని గొప్ప అనుభవాలు చూడాలని కోరుకున్నాడు. తిరిగి ఆయనతో కలిసి ఒక గంట ప్రార్థించగానే గతంలో పరిశుద్ధాత్మ దేవుడు వెలుగుతో వచ్చినట్లు తిరిగి అనుభవించాను. అలాంటి గొప్ప వెలుగు, ఆత్మీయ శక్తి, ప్రభువు సన్నిధి నన్ను ఆవరించింది. ఆ సమయంలో ప్రవచనాత్మకంగా ప్రభువు నాద్వారా మాట్లాడుటకు ఆరంభమయింది. నేను పుట్టినప్పుడు తల్లిదండ్రుల భక్తితో పాటు ప్రభువు నాతో ప్రవచనాత్మకంగా నా కొరకు సిద్ధపరచిన ప్రవచనం వాగ్ధానం స్పష్టంగా ఆరంభమయిందని సంపూర్ణంగా నమ్మాను. దేవుడు మాట ఇచ్చి నెరవేర్చువాడు. ఆ ప్రభువు నా ద్వారా మాట్లాడుటను గురించి మేము ఉన్న ప్రాంతంలో అందరికి తెలియుట వల్ల చాలా మంది 100కు పైగా సంఘంలో చేరారు.

బుధవారం, శనివారం క్రమంగా ప్రార్థనలు జరిగేవి. నాలో ప్రభువు ఆత్మ పని చేయగా ప్రవచనం చెప్పుట ఒక క్రమమైన బాగంగా మారింది. చిన్న పిల్లవాడికి భ్రమపడే ఆత్మ ద్వారా ఎన్నో మాటలు వస్తున్నాయి. అందరూ వస్తున్నారని చాలా విమర్శలు వస్తాయనే భయంతో అమ్మ పూర్తిగా నమ్మక ఆత్మ నడిపింపా కాదా అని పరిక్షించ దలచింది. సమస్తం దేవుడే బయలుపరచినచో అది దేవుడి ఆత్మ అని నమ్మాలని ఆశించింది. క్రొత్త వారిని పిలిపించి వారి గురించి ప్రార్థించినపుడు ఆశ్చర్య కరమైన సంఘటనలు జరిగిన సమయంలో అమ్మ నన్ను పూర్తిగా నమ్మింది. చాలా శ్రద్ధగా ప్రార్థించి ఆరాధనలో పొల్గొనేది. నేను 7వ తరగతిలో ఉండగానే పరిసర ప్రాంతాల వారు నన్ను ప్రార్థనలకు ఆహ్వానించేవారు. ఒకసారి ఉయ్యూరు సమీపంలో ఉన్న కాటూరు గ్రామానికి వెళ్ళాము. ఆ ప్రాంతానికి చెందిన దైవ సేవకుని ఇంటికి వెళ్ళాము. ఆయనకు ఇద్దరు మగ పిల్లలు ఉండేవారు ఒక బిడ్డకు మతి స్థిమితం లేనందున పాస్టరు గారు చాలా బాధపడేవారు. నన్ను ప్రార్థించమని కోరగా ప్రభువు ఆత్మ నాపై రాగా ప్రవచనం చెప్పాను. మీ మతి లేని అబ్బాయికి వివాహం జరుగుతుంది. అతనికి కుమారుడు కలుగును. అతడు మీ పరిచర్యను కొనసాగిస్తాడు. ఈ వివరాలు భవిష్యత్తులో జరుగుతాయని చెప్పగా ఇది సాధ్యమేనా అని తలంచారు. వృద్ధాప్యంలో శారా

గర్భవతియై ఇస్సాకును పొందలేదా? దేవునికి సాధ్యం కాని పనులు ఉండవు కదా? ఆ మాట చొప్పుననే మతిలేని ఆ పాస్టరు కుమారునికి వివాహం జరిగి కుమారుడు పుట్టాడు. నేడు సేవ కొనసాగిస్తుండగా ఆశ్చర్యం కలిగి దేవుని స్తుతిస్తున్నాము. సంఘంలో సభ్యులను ఆధ్యాత్మికంగా విశ్వాసంలో బలపర్చుటను బట్టి స్థానిక పాస్టరుగారు సంఘ పెద్దలు మా కుటుంబాన్ని చర్చికి రాకూడదని నిర్బంధించారు. ఎంతో కాలంగా నమ్మిన సంఘం గనుక సభ్యులకు దూరంగా ఎలా ఉండాలో తెలియక మేము చాలా చింతించాము. మేము మాత్రం చర్చికి వెళ్ళడం మానలేదు. ఈ రీతిగా ఒక సం॥ గడిచింది. ప్రభువు నాతో ప్రవచనాత్మకంగా చెప్పినదేమనగా మీరు స్థానిక సంఘం నుండి వేరయి ప్రత్యేక సంఘం ఆరంభించండి, నేను మీకు తోడుగా ఉండి నడిపిస్తానన్నాడు. మేము వెంటనే రాలేకపోయాము గాని ప్రార్థనలో భారంగా మొఱ్ఱపెట్టాము.

సంఘ పరిచర్య మా కుటుంబ సభ్యులమే ఆరంభించాము :

ఆయా ప్రాంతాల నుండి ఆహ్వానమందుకొని వెళ్ళి ప్రవచనాత్మకంగా సందేశాలందించే రోజులలో గుడివాడ వెళ్ళవలసి వచ్చింది. పాస్టరు గారు మెట్లు దిగి వస్తూ నన్ను చూచి మా నాన్న గారితో చెప్పినదేమనగా దేవుడు మీ బాబుకు చెప్పిన రీతిగా వేరే సంఘం ఏర్పరచుకొనండి ఆ బాబు చెప్పినది చేయుడని సూటీగా చెప్పాడు. ఆయనకు మా పరిస్థితి తెలియదు దేవుని ఆత్మ అందరిలో ఏక రీతిగా పని చేయగలదు. మంచి నడిపింపు ఆత్మ గలవారి ఆలోచనలన్నీ ఏకీభావం కలిగి ఉంటాయి. ఆయన ద్వారా దేవుడు బయలుపరచిన సత్యాన్ని బట్టి ప్రత్యేక సంఘంగా ఆరాధనలు ప్రారంభించుట దేవుని చిత్తమని ఋజువుల ద్వారా స్థిరపడ్డాము.

ప్రభువు నన్ను మరొకసారి దర్శించి యెహోవా యీరే ప్రార్థన మందిరం పేరు పెట్టమని సహవాసం ఆరంభించండని బంగారు అక్షరాలతో ఆకాశంలో చూపించాడు. అదే పేరుతో నేను నాన్నగారు కలిసి ఆయన సేవకై ప్రతిష్ఠించబడ్డాము. కేవలం 8వ తరతగతి చదివే రోజుల్లోనే ప్రసంగం చెప్పుటకు సిద్ధమయ్యాను. 1 సమూ 1వ అధ్యాయంలో హన్నాకు బిడ్డలు లేనందున

దు:ఖపడి ప్రార్థించింది. ఆమెకు సమూయేలు పుట్టగానే దేవుని సేవకు అంకితం చేసింది. దేవుని నామంలో ప్రారింథంచి మొదటి సారిగా వేదికపై నిలిచి వాక్య పరిచర్య చేసాను. అందరూ ఆశ్చర్యపడ్డారు. నా విద్యాభ్యాసం కొనసాగిస్తూ నాన్నతో కలిసి సంఘ పరిచర్యలో పాల్గొని క్రమములో దేవుని ఆరాధన జరిగించాము. నా చదువు చక్కగా కొనసాగించాను. గుడివాడలోనే పరిచర్య ఆరంభించాను. అద్భుత సాక్ష్యాలు దర్శనాలు దేవుడిచ్చేవారు. ప్రవచనాలు నెరవేర్చుట ద్వారా సేవలో అభివృద్ధి ప్రోత్సాహం ఉండేది. ఒకసారి ఒక వ్యక్తికి ప్రమాద వశాత్తు నడుము పడిపోయింది. ప్రభువు ఆ వ్యక్తికి స్వస్థత ఇస్తారని తెలిపాడు. ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. వారెవరో నాకు తెలియకపోయినా ప్రభువు నడిపించిన స్థలాలలో సేవ చేశాను. ప్రభువును ఒక మాట అడిగాను ప్రభువా ఎందరో గొప్ప సేవకులున్న ఈ ప్రాంతంలో నన్ను సేవ చేయమంటు న్నారని అడిగాను. దేవుడు ఒక దర్శనం ద్వారా మాట్లాడారు. ఒక కట్ట ట్యూబులైట్లను వెలిగించమన్నారు. కాంతి సరిగా రాలేదు. కత్తులను చూపించారు వాటికి పదును లేదు. కొందరు విశ్వాసులు ఆ స్థితిలో ఉన్నారు. ఆత్మీయంగా దిగజారిపోయి వెనుకబడినవారు నిన్ను వెదకి వస్తారు.

స్వస్థతలు చేతబడి ప్రభావాల నుండి విడుదల :

వారికి ఆత్మీయంగా మెళకువలను తెలిపి ఉజ్జీవంతో చైతన్య వంతులను చేయాలని పని అప్పగించారు. నడుము విరిగి బాగుపడిన వ్యక్తిని తన ఇంటిలోనే ప్రార్థన కూడిక పెట్టాలని కోరారు. అక్కడ సేవ ఆరంభమయింది. మా స్వస్థలం డోకి పర్రులో దేవుని మాట చొప్పున సేవ ఆరంభించగా విస్తరించింది. ఆలయ నిర్మాణం ఆరంభించాము ఆ రోజులలో మా వద్ద 1 లక్ష యాభై వేలు మాత్రమే ఉన్నవి కానీ దేవాలయం పూర్తి అగుటకు 12 లక్షల సొమ్ము కావాలి. ఎంతో శ్రద్ధతో ప్రార్థన చేశాము. కొంత కాలము పని ఆగుట తిరిగి కొనసాగుట ఆటుపోటుల మధ్య సమయోచితంగా లభించిన సొమ్ముతో బహు సుందరమైన పెద్ద ఆలయాన్ని నిర్మించుటకు దేవుడు సహాయం చేశాడు. అద్భుతంగా మందిర నిర్మాణము దేవుని నడిపింపుతో ముగించాము. చాలా విమర్శలు పోరాటాలు ఎదుర్కొన్నాము. అసూయతో

మా నాన్నను హింసించి కొట్టారు. దీనంగా ప్రార్థన చేయగా మమ్ములను హింసించిన వారికి దేవుడు ప్రతిపలమిచ్చాడు. శ్రమ పెట్టిన వారికి సంభవిచిన బాధ కీడు కొరకు ప్రార్థించాము. దేవుడు వారిలో పశ్చాత్తాపము కలిగించగా మీరు నమ్మిన దేవుడు గొప్పవాడని ఒప్పుకున్నారు. యేసు క్రీస్తే నిజమైన దేవుడన్నారు. మరొకసారి కపట సహోదరులు సన్బలటు, టోబియా వలె మాకు చాలా శత్రువులు ఎదురయ్యారు నాన్నకు చేతబడి చేయగా అదృష్ట ప్రభావం వల్ల మతి స్థిమితం కొల్పోయారు. విపరీతమైన తలనొప్పి ఉండేది చనిపోతానని నిరాశతో మాట్లాడారు. అమ్మకు కూడా పక్షవాతం వలె ఒక ప్రక్క బలహీనత కలిగింది. చాలా దు:ఖంతో ప్రార్థించాము. ఒక చిన్న పిల్లవాడి మాటల ద్వారా మా నాన్నకు చేతబడి చేశారని తెలిసింది. నాకు చాలా బాధ కలిగి ప్రార్థించాను. ఎలుగెత్తి మొఱ్ఱపెడుతూ కేకలు వేసి ప్రార్థించి అడిగాను. ప్రభువా నీవు నన్ను ఎన్నుకున్నావు ఎన్నో రీతులుగా ప్రవచనాత్మకంగా వాడుకుంటున్నావు అయితే నాన్నకు చేతబడి చేసినట్లు చూపించలేదని అడిగాను ఒక పిల్లవాడి ద్వారా తెలిసింది నాకెందుకు చెప్పలేదయ్యా అని అడిగాను ఏడ్చాను. వెంటనే ప్రభువు నన్ను ఆదరించి ఇంటి ముందున్న వేప చెట్టు చూపించి మొదలులో త్రవ్వమన్నాడు పలుగుపట్టి త్రవ్వగా చేతబడి వస్తువులు కనిపించాయి. నా ప్రక్కన ఉన్న వ్యక్తి వాటిని తాకగానే మంట వచ్చి కాలింది. ఒక మట్టి పాత్రలో నీరు పోసి ఆ మంట చల్లారాక పట్టుకున్నాము. ఆ వస్తువులన్నీ దహించి నామరూపం లేకుండా జాగ్రత్తపడ్డాము.

ఈ చేతబడి ప్రభావము అద్భుతంగా సమసిపోయిన వెంటనే నాన్నకు సంపూర్ణ స్వస్థత లభించింది. హల్లెలూయా

సవాళ్లు శ్రమతో కూడిన పరిచర్యను ప్రభువిచ్చారు. విజయవాడ నుండి కాథలిక్కు మతంకు చెందిన తంగరాజు, ఆంథోనమ్మ ఆసుపత్రిలో పని చేసేవారు వారి కుమారుడు మతి స్థిమితం లేకుండా తిరిగేవాడు ఎందరో డాక్టర్లను సంప్రదించారు లక్ష రూపాయలు వెచ్చించి ప్రార్థనలు జరిపారంటా లాభం లేకపోయింది. ఎవరో తెలిసిన వ్యక్తుల ద్వారా డోకిపర్రులో ఒక బాబుకు గొప్ప వరాలున్నవి బాగుచేస్తాడనే మాట విని నన్ను వెదకుచూ వచ్చారు. నేను

ప్రార్థించిన వెంటనే ప్రభువు సూటీగా తెలిపాడు చాలా బలమైన చేతబడి చేశారు ఆ బాబు కొరకు బలంగా ప్రార్థనలు చేయగా అతనిలో నుండి స్టీలు సామాను శబ్ధం వినిపించింది. వెంటనే వాంతి చేశాడు నేను ప్రభువు మాట చొప్పన ఆ బాబుపై చేయి పెట్టి ప్రార్థించగా వెంటనే అతనిలో దయ్యము మాట్లాడింది. నా పైకి దుష్ట శక్తిని పంపారు నన్ను ప్రార్థన ద్వారా పంపివేశారేమి? నన్ను బంధించి నిర్బంధించి ప్రార్థన ద్వారా పంపివేస్తారా అని మాట్లాడింది. బాబుకు 10వ తరగతిలో మార్కులు ఎక్కువ వచ్చాయని వాళ్ళ పెద్ద నాన్న అసూయచేత వాళ్ళు ఊరు తీసుకొని వెళ్ళి చేతబడి చేశానని, మతిలేని వానిగా మార్చానని ఒప్పుకున్నారు. ఈ అద్భుతం తరువాత అదే ఇంట్లో ప్రార్థనలు ప్రారంభించాము.

విజయవాడలో సేవ ఆరంభము :

ఆ ఇంటి పైన ఆరాధన ఆరంభమయిన తరువాత కొందరు సమకూడినందున క్రమంగా విజయవాడలో పరిచర్య నేటికి కొనసాగుట దేవుని కృప రూపాయి ఖర్చు లేకుండా పరిచర్య కొనసాగుట దేవుని కృపగా భావించి దేవుని స్తుతించాము. ప్రభువు వాక్య పరిచర్యలో ఏమి చెప్పాలో ప్రభువు నాకు వివరంగా బోధిస్తారు. ఎందరో ఎన్నో సమస్యలతో వస్తారు. పెండ్లికానివారు, ఆస్థిపరంగా సమస్యలు, అనారోగ్య సమస్యలు, ఆందోళనతో ప్రార్థనలు కోరగా ప్రభువు అద్భుతమైన విడుదలనిచ్చారు. ప్రభువును నమ్మినందుకు చాలా శ్రమలు నిరాదరణ ఎదురయ్యాయి. గతంలో నేను పుట్టిన 20 రోజులలో మా అక్క రోగంతో చనిపోగా బంధువులు రాలేదు. క్రీస్తును నమ్ముకున్నందుకు నిందించారు. పాస్టరుగారు సమాధి చేశారు. అక్కకు వివాహమయి 5 సం॥ బిడ్డలు లేకపోయినందుకు ప్రార్థించగా బిడ్డలు కలిగారు. మా కులంలో క్రీస్తును నమ్మిన స్త్రీని నాకు భార్యగా ఇచ్చారు. నేడు అందరం ప్రభువు సేవలో కొనసాగుచూ అద్భుతాలు చూస్తున్నాము. మా కొరకు ప్రార్థించండి. ఆమెన్

# 21. జీవము గల దేవుని సేవించు భాగ్యమిచ్చిన నన్ను దీన స్థితి నుండి లేపి సాక్షిగా నిలిపారు.

**శారా రెడ్డి కువైట్ / హైదరాబాదు**

"నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమ నొంది యుండుట నాకు మేలాయెను". కీర్తనలు 119:71



పరిచయము – ఎంత కృపామయుడవు యేసయ్యా నాకై ప్రాణమిచ్చావు. బండలాంటి నా హృదయాన్ని ఎండిన నా జీవితాన్ని చిగురింపజేసావు. కన్నతల్లి మరచినా మరవని దేవుడవు, లోకమే నాకు దూరమైనా నన్ను మరువలేదు విడువలేదు. నలిగిన నా జీవితాన్ని ఉద్ధరించిన ప్రేమామయుడవు, నా సాక్ష్యాన్ని వివరించు ధన్యతనిచ్చావు వందనాలు ప్రభూ. నా బాల్యమంతా రాయలసీమలో గడిపాను. కడప ప్రాంతంలో జీవించే రోజులలో దుర్గారెడ్డి గారితో 1990లో వివాహం జరిగింది. ఉద్యోగం నిమిత్తం ఆ ప్రాంతం బిడ్డలతో చేరాను. 1993లో ఆ ప్రాంతంలో నివసించాము. ముచ్చటగా 7 సం॥లు ఆనందంగా జీవించాము. ఉన్నత స్థితిలో పుట్టింటివారుండేవారు. తాతయ్య బాల్యంలోనే మరణించారు. నాన్న పోలీసు ఆఫీసర్‌గా డి.యస్.పిగా పని చేసేవారు. పేదలను చాలా ప్రేమగా చూచేవారు. ఆరు మండలాలకు మునసబుగా ఉండి వారి అవసరాలలో ఆదుకుంటూ వారికి గృహాలు కట్టించి ఆదుకునేవారు. ఆడవారు బయట ప్రపంచం చూచేవారు కాదు. నా వివాహం తరువాత పూజలు చేయుటకై పెద్ద విగ్రహాలను కువైట్ పంపేవారు. నాకు పెద్ద పూజ గది ఉండేది. ఆ ప్రాంతాలలో ఉండే హిందువులంతా పూజలు చేయుటకు మా ఇంటికి వచ్చేవారు ఉదయాన్నే లేచి పూజలు ఆరంభించేవారు శుక్రవారము వ్రతాలు చేసేవారు.

మేము చేసే వ్యాపారాలు తలక్రిందులయ్యాయి. బండ్లు ఓడలయ్యాయి అన్న రీతిగా ఆర్థికంగా మా స్థితి అంతకంతకు దిగజారిపోగా చాలా బలహీన స్థితిలో కృంగిపోయాము. దేవుడు తనన్ను సృష్టించిన వారిని దగ్గరగా చేర్చుటకై శ్రమలు వచ్చాయని నిజం తెలుసుకున్నాను. అతి ధనవంతులముగా జీవించిన మేము అతి పేద స్థితికి చేరాము. నా దీన స్థితిని గమనించిన ఒక కేరళ స్నేహితురాలు యేసు ప్రభువు మంచి దేవుడని చెప్పింది. నా భర్త ఇతర దేవుడిని నమ్మితే సమ్మతించరని చెప్పాను. నా భర్త పనికి వెళ్ళిన తరువాత క్రీస్తు ప్రార్థించే రీతి బోధించుచూ మా స్థితి గతి మారాలని ప్రార్థించుచూ ధైర్యం చెప్పి ఆదరించేది. నన్ను సంఘ ప్రార్థనలకు పంపమని నా భర్తను ప్రాధేయపడి అడిగింది. 3 రోజులు అవిరామంగా ప్రార్థించింది. రెండు రోజులు అడిగినా నా భర్త అంగీకరించలేదు. కానాను స్త్రీ వలె గోజాడి అడిగిన తరువాత నా భర్త అంగీకరించారు. చివరకు తమిళం, మళయాళంలో ఆరాధన జరిగే ప్రార్థనా సమావేశాలకు పాల్గొనే అవకాశం కలిగింది. నాకు రెండు భాషలు తెలిసినందున వారితో ఏకీభవించుటకు ఆరంభించాను. క్రొత్త వారిని నిలబెట్టి నా కోసం నా అవసరాల కొరకు విశ్వాసంలో స్థిరపడాలని ప్రార్థించారు. నా కుటుంబ జీవితంలో సమస్యలకై సంఘ ప్రార్థన చేయుటకు ఒక కాగితం మీద ప్రార్థన మనవులు వ్రాసి ఇమ్మని పాస్టరు గారు తెలిపారు. నా ఆర్థిక ఇబ్బందుల గురించి తెలిపాను. మేముండే ఇల్లు చాలా చిన్నది. రెండు రూముల అద్దె కూడ కట్టలేక పోతున్నాము. ఆ ఇల్లు మరొకరికి అద్దెకు ఇస్తే డబ్బు పొందవచ్చునన్న ఆశ కలిగింది. చిన్న గదిలో మేము సర్దుకొని కొంత భాగం అద్దెకు ఇచ్చాము. అద్దెకు వచ్చిన అడ్వాన్సుతో ఆర్థికంగా సహాయం లభించిందని ఆనందించాము. చర్చిలో సమస్యలకు ప్రార్థించిన వెంటనే మొదటి కార్యం జరిగినందుకు నమ్మకము కలిగింది. నాకు యేసు నామంలో ప్రార్థించుట తెలియదు. నా భర్త కూడ యేసును నమ్ముటకు వినుటకు శ్రద్ధ

చూపాడు. జాన్‌గారు నా భర్తతో సంప్రదించి చర్చికి ఆహ్వానించారు. ఒక రోజు కుటుంబమంతా కలిసి ప్రార్థన మందిరానికి వెళ్ళాము. మా ఇంట్లో జరిగే విగ్రహారాధన పూర్తిగా మానివేసి విగ్రహాలు పడేయాలని చెప్పారు. ఒక్కసారి ప్రార్థనకు వస్తే విగ్రహాలు పడేయాలా అని నా భర్తకు కోపం వచ్చింది. ఇక నీవు కూడ ప్రార్థనలకు వెళ్ళకు అని తెలిపారు. వేరే దైవజనుడు పలుకరించి ధైర్యం చెప్పి సంపూర్ణ రాత్రి ప్రార్థనకు ఆహ్వానించాడు.

ప్రభువు పరిశుద్ధాత్మ ద్వారా తాకుట:

క్రీస్తును మేము ఎన్నుకొనలేదు గాని ఆయనే మమ్ములను ఎన్నుకొని తన సొత్తుగా చేసుకొని ఆయన ప్రేమకు సాక్షులుగా జీవించాలని ఆశించారు గనుక వారు పాడిన పాటలు మమ్ములను ఆకర్షించాయి. అందరూ స్తుతి ఆరాధన చేస్తుండగా శిష్యులపై కుమ్మరించబడిన పరిశుద్ధాత్మ మాపై వేంచేసింది. క్రీస్తు వాక్య శక్తి రెండంచుల ఖడ్గం గనుక మా హృదయాలను దూసుకొని పోగా ఆత్మలో ప్రార్థించసాగాము. నాకు నా భర్తకు క్రొత్త అనుభవం. బాప్తిస్మం కావాల్సిన వారు చేతులెత్తండని తెలిపారు. నేను నా భర్త దైవ ప్రేరణతో చేతులెత్తి సమ్మతించాము. ఒక తేదిని తెలిపారు అదే రోజున బాప్తిస్మం తీసుకొని సంఘ సభ్యులమయ్యాము. మా స్వకీయులంతా మమ్ములను ద్వేషించగలరని తెలుసు గాని దేవుని ప్రేమ శక్తి గలది. శ్రమను ఎదుర్కొనే ధైర్యాన్ని శక్తిని దేవుడిస్తాడు. బంగారు నగలతో అలంకరించుకోవద్దన్నారు. నేను బొట్టు తీసివేయడం ఇండియాలో భర్త మరణించిన తరువాత చేస్తారు గనుక మా బంధువులంతా బెదరించారు. మన హిందూ సంప్రదాయాలు మంట కలుపుతున్నారని నిందించారు. ప్రభువా మీరే మమ్ములను బలపరచి స్థిరపరచి ఆదరించాలని ఆయన సంపూర్ణ చిత్తమునకు అప్పగించుకొని భారంతో ప్రార్థించాము. ఆత్మ నింపుదల ఉండగా కష్టాలు శ్రమలు వెంటాడాయి

భయంకరమైన వేదనలలో నలిగిపోయాము. ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు స్వంత బంధువులే ఆస్తులన్నీ స్వాధీనం చేసుకున్నారు. కుటుంబమంతా బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాము. నేను నా భర్త మూడవ అంతస్థు నుండి దూకి చనిపోతే పిల్లలను ఎవరైనా పోషించగలరు అనుకున్నాము. ఇండియాలో ఉన్న స్థిరాస్థులు అమ్మి అప్పులు తీర్చవచ్చును అని ప్రయత్నించి చూడాలని తలంచి మరణించే ప్రయత్నం విరమించాము క్రమంగా ఆరాధనలలో పాల్గొనేవారము. ప్రభువు బిడ్డలైన విశ్వాసులంతా కలిసి పెంతెకోస్తు సంఘము స్థాపించారు. ప్రభావతిగారు, డేవిడ్ గారు, జయరాజు గారు నాయకత్వం వహించారు. ఎలా ప్రార్థించాలో చక్కగా నేర్పించి కష్టాల్లో ప్రేమతో ఆదరించేవారు. దేవుని ప్రజలు హిందువులతో స్నేహంగా ఉంటే శ్రమలు తప్పవని విమర్శించేవారు. బోజనం లేని రోజులలో పిల్లలను పార్కుకు తీసుకొని వెళ్ళి పంపు దగ్గర నీటితో వారి కడుపు నింపేవారము. నా భర్త తల్లిదండ్రులను కొంత ఆస్తి ఇవ్వమని అడుగగా అభ్యర్థనను త్రోసి వేశారు. ఊరి పెద్దల ముందు మాకీ ఆస్తి వద్దు అని వదులుకుంటే కొంత సొమ్ము ఇస్తామని తెలిపారు కానీ నిరాశ ఎదురయింది. తిరిగి ఉద్యోగంలో చేరక పోతే ఆధారముండదని తెలిసి తిరిగి దుబాయి వచ్చేశారు. నమ్మించి మోసం చేసి సంతకాలు పెట్టించుకొని డబ్బులు ఇవ్వకుండానే పంపివేశారు. మేము చాలా బాధపడ్డాము. సంఘ పెద్ద అయినా జయరాజు గారు మా దీన స్తితి అత్తగారికి వివరించినా ప్రయోజనం లేకపోయింది. బిడ్డల కొరకైనా కొంత డబ్బు ఇవ్వాలని ఇండియా వెళ్ళాను కానీ గడపలో కూడా అడుగు పెట్టకుండా త్రోసివేశారు. నా బట్టలు పారవేసి అంటరాని మతం తీసుకున్నావు, మాకు నీకు సంబంధం లేదని మాటలతో బాధించి తృణీకరించారు. ఆధారమని తలంచగా వారు వద్దంటే ఎక్కడికి వెళ్లాలో దిక్కుతోచలేదు. నా స్థితిని గమనించిన ఎదురింటి స్త్రీ నన్ను చూచి జాలిపడింది. ఏ స్త్రీ అయినా అత్తగారింట్లో అడుగు

పెట్టాక పుట్టింటికి వెళ్లాలని నిరాదరణతో కృంగిన నన్ను చూచి నాతో పాటు కన్నీరు కార్చింది. వెంటనే మా నాన్న గారికి ఫోను చేసి చెప్పింది. గొప్ప కులంలోని వారికి గొప్ప ఇంటి వారికి వెంటనే మా నాన్న వచ్చి పుట్టింటికి తీసుకొని వెళ్లారు. మా ఇంటి కోడళ్లు నన్ను చూచి మూతి త్రిప్పుకొని నిరసన వ్యక్తం చేశారు. మీకు కోడళ్ళు కొడుకులు ముఖ్యమా కూతురు ముఖ్యమా అని అడుగగా నాకు కూతురే ముఖ్యమని తెలిపాడు. వారు ఇల్లు వదలి వెళ్లిపోయారు. నా వల్ల వారు ఇల్లు వదిలి వెళ్ళారనే బాధ కలిగింది. మా కులస్థులంతా తక్కువ జాతి వారిలో చేరిపోయానని చాలా ద్వేషించారు.

జనులు మిమ్ములను చూచి హింసించి మీమీద చెడ్డ మాటలెల్ల పలుకునపుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి పరలోకమందు మీ ఫలం అధికమగును ఈ వాక్యం ధ్యానించి ఊరట పొందాను. కన్నతల్లిదండ్రుల ప్రేమ షరతులు లేనిది గనుక అమ్మా నీవు నా దగ్గరనే ఉండు అన్నారు కానీ కొన్ని రోజుల తరువాత టికెట్లు కొని పంపారు. నేను సహవాస ప్రార్థనలలో క్రమం పాటిస్తున్న రోజులలో ఒక స్త్రీ ద్వారా నా గురించి అనేక విషయాలు ప్రవచనాత్మకంగా చెప్పినపుడు దేవుని స్తుతించాను. అమ్మా, డబ్బు లేకపోతే స్వంత వారే సరిగ్గా చూడరని తెలుసుకున్నావు కదా!

శాశ్వత ప్రేమతో ప్రేమించు దేవుడు శారా రెడ్డి గారికి దేవుని సందేశం చెప్పాలని నన్ను పిలిపించగా కారులో ఇంటికి వచ్చి ప్రార్థనా మందిరానికి నన్ను చేర్చారు. అమ్మా నీవు పోగొట్టుకొన్నవన్నీ ప్రభువు నీకిస్తానని వాగ్దానమిస్తున్నారు.

నీ మీద సిగ్గుపడువారందరు సిగ్గుపడి విస్మయమొందెదదరు. నీతో వాదించువారు మాయమై నశించి పోవుదురు. భయపడకుము నేను నీకు సహాయము చేసేదను. అవమానము నెదుర్కొన్నావు. రెట్టింపు ఘనతనిస్తాను. ఈ మాటలు చెప్పిన తరువాత నా భర్తను బిడ్డలను పిలిచి ప్రత్యేకంగా వారికి ప్రవచనం చెప్పారు. ప్రతి వారిని దీవిస్తానన్నారు. నాలో పాపం దాగి ఉందని

సూచించారు. బాప్తిస్మం పొందిన తరువాత ఏమి పాపముందని భారంతో ప్రార్థించాను. నా ఇంట్లో దాగిన విగ్రహాలను గురించి బయలుపర్చారు. విగ్రహాలు అన్నీ పడవేసాను. నాకు తెలిసిన వారు చూచి బాధపడ్డారు. నా కుటుంబమంతా మంచి విశ్వాసంతో కన్నీటి ప్రార్థనలతో ప్రతి రోజు కనిపెట్టి ప్రార్థించేవారము. నిద్ర కూడ పోకుండా ప్రార్థించుట అలవాటయింది. గొప్ప నెమ్మది శాంతి లభించేది. డేవిడ్ అయ్యగారు ఆరాధన స్తుతి ప్రార్థనలు పాటలు వాక్య ధ్యానంలో మెళకువలన్నీ క్రమంగా నేర్పించేవారు. ఆర్థికంగా నా కుటుంబానికి డబ్బులు కావాలి గనుక డబ్బున్న వారి పిల్లలకు కేర్ టేకర్‌గా పని చేయుటకు నిర్ణయించుకున్నాను. ప్రతి అవసరం కొరకు దేవునిని అడుగుట నేర్చుకున్నాను. పని చేస్తున్న వారి ఇంట్లో ఇచ్చిన రొట్టెలు ఇంటికి తెచ్చుకొనేదాన్ని నా పుట్టింట్లో ఘనంగా జీవించిన నేను విదేశంలో తిండికి గతిలేని స్థితిలో పని చేస్తూ బ్రతుకుట చూచిన ప్రార్థనా బృందంలో పెద్దలు కన్నీరు కార్చారు. వారు నా కొరకు నా కుటుంబం కొరకు భారంతో ప్రార్థించి ఆదరించారు. పిల్లలకు భోజనం సమకూర్చగలిగిననూ విధ్యాభ్యాసం కొరకు ఫీజులు కట్టుటకు శ్రమపడవలసి రాగా మరలా ప్రార్థించాను.

నా దీన ప్రార్థనల ఫలితంగా స్కాలర్‌షిప్ లభించింది. పెంతెకోస్తు సంఘంలో 12 సంవత్సరాలు క్రీస్తు ప్రేమలో కొనసాగు ధన్యతనిచ్చారు. పాటలు పాడే క్వయర్‌లో పాల్గొనమని పాస్టరు గారు సంఘ పెద్దలు కోరారు గానీ నా భర్త సమ్మతింపలేదు. ఆరాధనలో పాల్గొని ఇల్లు చేరేదాన్ని. కుమార్తె ఇండియాలో హాస్టలులో చదువుతుంది. అమ్మాయికి జుట్టు ఎక్కువగా ఉన్నందుకు కత్తిరించాలన్నారు. బ్యూటి పార్లర్‌కు వెళ్ళి తిరిగి రాలేదు. అక్క కంగారు పడింది. చంద్రగిరి నుండి తిరుపతికి ఆడపడచు ఇంటికి కాలినడకన వచ్చి గేటు దగ్గర ఉదయాన్నే కనిపించిందని తెలిపారు. పాప దగ్గర నిధి ఉందని పాపను చంపితే దానిని స్వాధీనపర్చు కోగలమని కొందరు మాంత్రికుల

ద్వారా కుట్ర సంభవించింది. నా కుమార్తెకు మానసిక స్థితి సరిగా లేనందున కడప ఆసుపత్రిలో చేర్పించారు. మరణము తప్పదని అందరూ భయపడ్డారు. నాకు తెలిసిన దైవజనుని పాప కొరకు ప్రార్థించమని అడిగినందున ప్రార్థించినందుకు స్వస్థత లభించింది.

ఆ రోజులలో మా నాన్న గారు మరణించారు చాలా బాధ కలిగింది. నేను ఇండియాకు వెళ్ళి పాపను కువైట్ తెచ్చుకున్నాను. ఆ రోజుల్లో స్టీవెన్ పాల్గారు మీటింగులు నిర్వహించగా నూనె రాసి ప్రార్థించారు. ప్రవచనం ద్వారా ఆమెకు వివాహం జరిపించండని తెలిపారు. స్పష్టంగా ఫలాన స్థలంలో ఉన్న యువకుడు వివాహం చేసుకుంటాడని తెలిపాడు. వేద నాయకంగారి ఉజ్జీవ సభలకు వచ్చిన యువకుడు కడప ప్రాంతానికి చెందినవాడు. విశ్వాసం ద్వారా మా కుటుంబంలో అమ్మాయి తేజ వివాహం కొరకు పరిచయం చేశారు. అబ్బాయి భక్తిగల వాడు గనుక దైవ చిత్తం కనుగొనుటకు సమయం కావాలని ప్రార్థించు చున్నాడట. ప్రతి యవ్వనస్తుడు ఇదే పద్ధతిలో దేవుని చిత్తం కనుగొంటే ఎంతో శాంతి సమాధానం సుఖమైన వివాహ జీవితం లభిస్తుందని నా నమ్మిక. నా కుమార్తె వివాహం కొరకు సమ్మతించినట్లు తెలిపారట. దేవుని అద్భుత కార్యాలు వర్ణించలేము. నాకు అల్లుడుగా దేవుడు చూపిన విశ్వాసీ బెంగళూర్లో అద్భుత కుమార్ సంఘంలో విశ్వాసీగా ఉండగా దేవుని పిలుపు మేరకు ఉద్యోగం వదలి సమర్పించుకొని దేవుని సేవలో కొనసాగుతున్నాడు. 5 రోజులలో వివాహం ఇండియాలో నిర్వహించాము. ఎంతో ఘనంగా వివాహం చేసే ధన్యతను దేవుడిచ్చారు. ఆర్థిక స్థితి మెరుగుపడింది.

అకస్మిక అనారోగ్యం సంభవించుట:

ఎంతో ఆనందంగా గడిపే రోజులలో నా శరీరమంతా నిర్జీవ స్థితికి చేరింది. శరీరానికి స్పర్శ లేదు. ఆసుపత్రిలో చేర్పించారు. ఆ రోజుల్లో నా భర్త

ఇండియాలోనే ఉన్నారు. ఎందరో వచ్చి పరమార్శించేవారు. ఆ రోజుల్లో అక్క కుమారుని వివాహానికి మద్రాసు చేరిన బంధువులకు నా స్థితి గురించి తెలియగానే కువైట్ రావాలని ప్రయత్నించారు. ఎమర్జెన్సీ ఆపరేషన్ చేయాలని డాక్టర్లు తెలిపారు. పడకపై భారంతో ప్రార్థించే దాన్ని ఆ రోజుల్లో గొప్ప వెలుగు కనిపించింది. నేను బలమైన సాక్షిగా జీవించాలని ప్రభువు తెలిపారు. ఆపరేషన్ అయిన తరువాత సాక్షిగా నిలిచాను.

దేవుని ప్రవచనం లభించుట:

నా స్వస్థత ముందు నా బలహీనత నీరసమని తలంచాను. నన్ను ఇండియా పంపాలని తలంచారు. బ్రతికిస్తే నీ సేవ చేస్తాను ప్రభువా అని ప్రార్థించాను. కాళ్ళు సుత్తితో కొట్టేవారు. కేరళకు చెందిన జాన్‌పాల్ సేవకుడు నన్ను ఉద్దేశించి దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడు, రాణిగా చేస్తాడు. రెండు నెలల్లో అన్ని రకాలుగా విడుదల లభిస్తుంది. నీ బర్త షాపులు రెంటుకు ఇచ్చేసి నా సేవ చేయాలి. నేను మీ కుటుంబాన్ని ఎన్నుకున్నానని తెలిపారు.

ప్రభువు ఆదేశాలననుసరించి చాలా శోధనలు ఎదురయ్యాయి. క్రీస్తు స్వయంగా నాతో మాట్లాడారు ఎంతో ఆనందం కలిగింది.

నా కుమార్తె శారా నేను నిన్ను చూస్తున్నాను, నా సిలువవైపు చూడు నా బాటలో నడవాలి. ఆ తరువాత నేను చెప్పవల్సిన వాక్యం, పాడవల్సిన పాట దేవుడే చూపించారు. అనేక ప్రాంతాలలో సాక్ష్యమిస్తూ సువార్త సేవ చేయు ధన్యతనిస్తున్నారు. మేము ఆరంభించిన సంఘం విస్తరించింది. శాఖోప శాఖలుగా విశాలపర్చబడిన సంఘాలలో అనేక మంది విశ్వాసులు ప్రభుని ఆరాధిస్తున్నారు. ప్రియ చదువరీ క్రీస్తే నమ్మదగిన దేవుడు ప్రతి ఒక్కరు క్రీస్తును రక్షకునిగా అంగీకరించాలి. క్రీస్తు కొరకు సాక్షిగా జీవించాలి. ఇతరుల ఆత్మ రక్షణ కొరకు ఆత్మ జాలరిగా సేవ చేయాలి.

లోతైన భక్తి జీవితంలో ఆత్మీయ అభివృద్ధి ప్రవచనానుభవాలు స్వస్థతలు

లబిస్తాయి. మీరే అనుభవంతో తెలిసికొనగలరు. అనేక సేవకుల భక్తుల జీవితాలు మనకు చక్కని స్ఫూర్తిని ఇవ్వగలవు. ఇతరుల అవసరాలలో పాల్గొనాలి ఎవరికైనా శ్రమ కలిగితే ప్రార్ధన చేయాలి. అవసరమైతే ఆదుకోవాలి. అందరితో సమాధానంతో మెలగాలి. దేవుడిచ్చిన తలాంతులను గుర్తించి దేవుని చిత్తాన్ని ఎరిగి ఆయన సేవ కొరకు వినియోగించాలి. ఈ లోక బంధాలన్ని అశాశ్వతాలే మనలను సృష్టించిన దేవునిని సంతోషపెట్టాలంటే ఆయన కొరకు జీవించి ఆయన రాజ్య వ్యాప్తి కొరకు శ్రమపడాలి. అదే మన పుట్టుకకు అర్ధమని తెలిసికోవాలి. ప్రభువు దీవెన మీతో మీ బంధువులతో, స్వకీయులతో సదా కాలము ఉండాలని నా ప్రార్ధన. నా సేవకై ప్రార్ధించండి. అందరము దేవుని జతపనివారమే దేవుని కృప అందరికి తోడై నడిపించును గాక. ఆమెన్

# 22. యేసే దేవుడని తెలుసుకున్నాను

**లలితమ్మ గారు**

పరిచయం :



నా పేరు లలితమ్మ పేదర్ల, గుడివాడ సమీపంలో ఉన్న పెంజెంద్ర అనే పల్లెటూరులో బొప్పన సీత రామయ్య, చంద్రావతి దంపతులకు జన్మించాను. మా తండ్రి రైతు నన్ను 5వ తరగతి వరకు చదివించాడు. తరువాత నా 11వ సంవత్సరంలో పేదర్ల వెంకటేశ్వర రావు గారితో వివాహం జరిగింది. నాకు 5 మంది సంతానం కలిగారు. వారి పేర్లు 1. విజయ, 2. రామారావు, 3. జగన్, 4. గీతలత, 5. చంద్ర శేఖర్ వివాహం అయిన తరువాత పటమట లంకలో కాపురమున్నాము. అంతా చాలా సంతోషంగా ఆనందంగా ఉన్నాము. కొన్ని సంవత్సరాలకు నా భర్త గారు 10 ఎకరాలు పరిటాల అనే గ్రామంలో పొలం కొని వ్యవసాయం నిమిత్తము అక్కడకు కాపురం చేయడానికి వెళ్ళాము. రెండు సంవత్సరాలు పంట బాగానే పండింది. వరుసగా మూడు సంవత్సరాలు పంట చేతికి వచ్చే సమయంలో నీళ్ళు లేక ఎండిపోవడం వలన పంటను కోల్పోయాము. మాకు తినడానికి ఆహారం లేక పశువులకు మేత లేక పొలాలకు పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలయ్యాము ఆ పరిస్థితులలో మా కుటుంబం శ్రమలకు సతమతమయ్యాము.

నిరాశలో ఉన్న నేను పుట్టింటికి పెంజెంద్ర వెళ్ళాను. నా స్థితి చూచి నా తల్లి నాతో ఒక మాట చెప్పింది. ఆపత్కాలంలో ఆదుకునేవాడు దేవుడు యేసు క్రీస్తు ప్రభువు అని నాకు చెప్పినపుడు నేను నివ్వెరపడి నీకు ఎవరు చెప్పారు అని అడిగాను. అపుడు ఆమె కొందరు కారులో వచ్చి అమ్మా నీకు యేసు ప్రభువు గురించి చెబుతాము వింటారా అని అడిగితే వింటాము అని వారిని ఆహ్వానించి కూర్చోవడానికి చాప వేశాను. వారు వచ్చి పాటలు పాడి యేసు ప్రభువు చెప్పి క్రొత్త నిబంధన ఇచ్చి వెళ్ళారని చెప్పింది. నేను అందరితో

పాటు యేసు ప్రభువును పూజించేదానిని అపుడు నాకు పెద్ద అవగాహన లేదు. రోజులు గడుస్తున్న కొలది మా కుటుంబంలో ఆర్థిక భారాలు పెరిగాయి. ఉన్న ఆస్తి మొత్తం కోల్పోయాము. మనశ్శాంతి లేక నేను మరణిస్తే నా పిల్లలు అని ఆలోచిస్తున్న సమయంలో ఆ రోజు రాత్రి బేబి అని మూడు సార్లు దేవుడు పిలిచాడు అని గ్రహించాను. ఆ మాటలు విన్న తరువాత చెప్పలేనంత ధైర్యం వచ్చింది. కుటుంబంతో పటమటలంక వచ్చేశాము.

నా పెద్ద కుమార్తె విజయకు టైఫాయిడ్ జ్వరం వచ్చి 21 రోజులు లంకణాలు పడినది. రెండవ సారి టైఫాయిడ్ జ్వరం వచ్చి చావు బ్రతుకుల మధ్య ఉన్నది. దానితో పాటు మైగ్రెన్ తలనొప్పి చాలా అనారోగ్యానికి గురై బలహీనురాలయింది. ఎటు తోచని పరిస్థితిలో ఉన్నాము. నా భర్త నా పెద్ద కుమార్తె తీవ్ర వేదన పడేవారు. అన్నపూర్ణమ్మ గారికి నా భర్త జొన్న గడ్డి చేను దగ్గర చేను కోసేటప్పుడు పరిచయమయ్యారు. నా భర్త కుటుంబ బాగోగులు అన్ని ఆమెతో చర్చించినపుడు అన్నపూర్ణమ్మ మా ఇంటికి వచ్చి ప్రార్థన చేసి దేవుని మందిరమునకు మా అమ్మాయిని తీసుకు వెళ్ళినది.

ఇవాంజిలికల్ ప్రేయర్ ఫెలోషిప్ పాస్టర్ దేవ దత్తంగారికి మా కుటుంబం పరిచయం చేశారు. అప్పుడప్పుడు వచ్చి దేవ దత్తంగారు గృహ దర్శనం చేసి మా కుటుంబం కొరకు ప్రార్థించేవారు. నా భర్తకు ఈ విషయం తెలిసినపుడు దేవదత్తం గారిని రావద్దని చెప్పి ఊరంతా ఏమనుకుంటారు? మనం మతంలో దిగాము అనుకుంటారు. మన పిల్లలకు వివాహం అవుతుందా అని అన్నపూర్ణమ్మను కూడ ఇంటికి రావద్దని చెప్పారు. నా భర్త ఆమెను అన్న మాటలకు మేము క్షమాపణ చెప్పాము. అన్నపూర్ణమ్మ మా ఇంటికి వచ్చి నెమ్మదిగా కొంచెం కొంచెం తెలియజేస్తుండేది. నా భర్త అన్న పూర్ణమ్మను ఏమన్నా పట్టించుకునేది కాదు. మేము దేవుని మందిరమునకు వెళ్ళడం మొదలు పెట్టాము.

ఒక రోజు నా భర్తగారు కృష్ణానదిలో గేదెలకు మేత కొరకు వెళ్ళారు. ఆ రోజు నీరు ఉద్రికతతో రావడంతో శోక సముద్రంలో మునిగిపోయాము. నా జీవితంలో మరో తుఫాను ఎదురయింది. మా బంధువులు అన్యులు

కాబట్టి మతంలో చేరింది కాబట్టి భర్త మరణించాడని ఊరిలో ఉన్న బంధువులంతా దూషించారు. అయినా మాకు ధైర్యం క్షిణించలేదు. దేవున్ని బట్టి ఆత్మ ధైర్యం కలిగియున్నాము. దేవుని సంఘమంతా మమ్ములను బలపరచి దేవదత్తం అన్న, లూసి వదిన, కస్తూరి అక్క, అచ్చమాంబ అక్క, రాజేశ్వరమ్మ, లంకమామ్మ, వెంకాయమ్మ, వీరంతా వచ్చి పరమార్శిస్తూ దేవుని వాక్యం ద్వారా మమ్ములను బలపరచి మా కొరకు ప్రార్థిస్తూ మా వెన్నంటే ఉన్నారు.

ఇన్ని కష్టాలలో, శ్రమలలో, ఆపదలలో దేవుని మీద ఆనుకోవడం నేర్చుకున్నాను. యేసే దేవుడని తెలిసికొని విశ్వాసం కలిగి బాప్తిస్మం తీసుకున్నాను. నా పాత జీవితం భిన్నమైన జీవన సరళి కలిగి క్రైస్తవ్యంలో ఉన్నదని గ్రహించాను. దేవుడు సృష్టికర్త అని, యేసు క్రీస్తు రక్షకుడు అని తెలుసుకున్నాను. పరలోకం, నరకం ఉందని ఇలా మానవునికి అవసరమైన సత్యాలు బైబిలు మహా గ్రంథం ద్వారా గ్రహించాను. విశ్వాసం కలిగి జీవించాను

దేవుని మీద విశ్వాసం ఉంచి జీవించాను. దేవుడు ఎన్నో మేలులు చేశాడు. నా బిడ్డలను కాచి కాపాడాడు. కోల్పోయిన ఆస్తిఅంతటిని రెండింతలు పొందుకున్నాను. నా బిడ్డలను దీవించి, ఆశీర్వదించి ఎంతో ఉన్నతంగా ఉంచిన దేవునికి స్తోత్రం కలుగును గాక. నేను శ్రమలలో ఉన్నపుడు కృంగిన వేళలో దేవునికి మొఱ్ఱ పెట్టినపుడు నన్ను ఆదుకున్నాడు. నా తల పైకి ఎత్తాడు.

ఇపుడు నా వయసు 78 సం॥లు విశ్వాసంతో జీవిస్తున్నాను. నాకు ఇప్పటికి గుర్తు ఉన్న సత్యం దేవుడు సృష్టికర్త, యేసు రక్షకుడు పాప పరిహారి నా జీవితంలో చేసిన అద్భుత కార్యములు మీ జీవితంలో కూడ దేవుడు చేస్తాడు. యేసు క్రీస్తు అందరికి ప్రభువు. ఈ లోకము అశాశ్వతమైనది. శాశ్వతమైన రాజ్యం కొరకు వెదకండి. ఈ సాక్ష్యం చదివిన మిమ్మును దేవుడు దీవించును గాక. ఆమెన్

# 23. యేసును వెంబడించుట గొప్ప భాగ్యమని తెలిసి క్రీస్తు కొరకు ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను

**సుబ్బయ్య నాయుడు, హైదరాబాదు**

"భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురు" అపొ 1:8

పరిచయం :



ప్రభువుకు స్తుతి స్తోత్రము చెల్లిస్తున్నాను నా ఆత్మ దివ్య స్వరూపుడైన క్రీస్తుకే సంపూర్ణంగా సమర్పించి ఆయనకే సదా వందనాలు చెల్లిస్తున్నాను. నా బాల్యం నెల్లూరులోని ప్రశాంతి నగర్‌లో గడిచింది. క్రీస్తు ఉన్నవాడు, అనువాడు రారాజుగా రానైయున్న ఆయననే సదా కీర్తిస్తూ ఆరాధిస్తున్నాను. నాలుగు సంవత్సరాల క్రితం క్రీస్తును అంగీకరించాను. బహు చేరువగా సాక్షిగా నిలిపి నన్ను ప్రభువు సేవలో వాడుకొనుచున్నారు. గతంలో నెల్లూరు 7వ వీధిలో రామాలయం స్థాపించి పూజలు చేసేవాడిని. బి.జె.పి అనుభవాలలో నేటి వరకు కొనసాగుచున్నాను. క్రైస్తవులు బి.జె.పి పార్టిలో ఉండరాదని నియమమేమి లేదని నా అభిప్రాయం. పవిత్రంగా జీవిస్తూ నా జీవితాన్ని ఆయనకు సమర్పించాను. మా నాన్నగారు నెల్లూరుకు సమీపంగా ఉన్న గ్రామంలో వ్యవసాయం చేసేవారు. నేను కాంట్రాక్టు పనులు చేసేవాడిని. ఆ గ్రామంలో క్రైస్తవులు లేరు. నేను క్రీస్తును గురించి వినలేదు వారి ఆరాధనలలో పాల్గొనలేదు. గతంలో కామ, క్రోధ, మద మత్సరాలు లేనవివాడు పరిశు ద్ధుడగును దేవునిగా ఉండేవారికి గొప్ప లక్షణాలు ఉండాలి. జనన మరణాలకు అతీతుడై యుండాలి. మోక్షము ప్రసాదించువాడై యుండాలి. అన్ని మతాలను అన్వేషించి క్రీస్తును గురించి కూడ వెదికాను. క్రీస్తులో మాత్రమే ఆ దివ్య లక్షణాలు కనిపించాయి. అందరు ఏక కంఠంతో ఏకాగ్రతతో పాడే పాటలు చాలా ఆకర్షణీయంగా ఉండగా నా హృదయం నిండా తెలియని భక్తి భావం కలిగింది. ఒక వ్యక్తి పద్మాసనం వేసుకొని శ్రావ్యంగా పాటలు నడిపించాడు.

ఒక క్షణం నా హృదయంలో ప్రకంపనలు ఆరంభమయ్యాయి. ఆ పాటల భావం నాలో కదిలింపు కలిగించగా మౌనంగా గమనించసాగాను. ఒక్కొక్కరు లేచి నేను ప్రభువును స్వంత రక్షకునిగా అంగీకరించానని చెప్పారు. ఈ రీతిగా 3 రోజులు మీటింగులు కొనసాగాయి. వారిలో కొందరి రక్షణ అనుభవ సాక్ష్యాలు విన్నాను. నేను కూడా ఏదైనా చెప్పాలా అని ఆలోచించాను నేనేమి చెప్పాలో అర్థం కాలేదు. ఆ సమావేశంలో కాలేజి లెక్చరరు గారు లేచి దైవ సందేశాన్ని అందించారు. ఆయన కెమిష్ట్రి లెక్చరరు శ్రీ డేవిడ్ రాజు కుమార్ గారు. ఆయన మాటలలో యేసే స్వయంగా నాతో మాట్లాడుతున్నారా? అన్న భావన కలిగింది. నాలో తెలియని రీతిగా దు:ఖం ఆవరించింది. పశ్చాత్తాప భావంతో నాలో పాపాలు జ్ఞాపకం వచ్చాయి. యేసు ప్రభువు నా హృదయం వింతగా మార్చారు. చెప్పలేని సంతోషం ఆవరించింది. 1999వ సం॥లో వినయంగా మోకరించి దేవుని స్తుతించాను. పరలోక ఆనందం ఆవరించింది. పరము నందు దూతలతో యేసు ప్రభువు దిగి వచ్చి నా పట్ల ఆనందిస్తున్న భావన కలిగింది. నా గుండెల్లో దాగిన చెడు పూర్తిగా కరిగిపోయింది. చెప్ప శక్యం కాని ఆనందభరితుడనై విశ్వాసంతో క్రీస్తు సేవ చేయు తపన ఆరంభమయింది. డిగ్రీ కోర్సులో చేరాను.

యవ్వన కాలంలో క్రీస్తు బిడ్డగా మారాను. భారత దేశంలో అనేక స్థలాలలో క్రీస్తు సేవ చేస్తున్న వారిని గురించి వినుట వలన ఆసక్తి కలిగి సేవ చేయాలని నిర్ణయాలు ఆరంభమయ్యాయి. బాగా ప్రార్థన చేసేవాడిని. ఆ రాత్రి క్రీస్తు నా ప్రార్థనలు విని నా భార్యను దర్శించాడు. ప్రియమైన కృష్ణవేణి నా దగ్గరకు రా అమ్మ జనన మరణాలు నా ఆధీనంలో ఉన్నాయి. నా భార్య ఆయనను వెదకనప్పటికీ కనిపించి తెలిపాడు. ఆయన ఆకృతి చాలా కాంతివంతంగా ఉందని తెలిపింది. క్రీస్తు మృత్యుం జయుడు ఆయన పవిత్ర రక్తము ద్వారా రక్షింపబడగలనని అర్థమయింది. అకస్మాత్తుగా నోరు తెరచి పలికిన స్వరం విన్నాను. దేవుడి దగ్గర పాపులమని ఒప్పుకోవాలి. నేను సదా పూజించే సాయి బాబతో మాట్లాడాను గానీ ఆయన జవాబు ఇవ్వలేదు గానీ క్రీస్తు నాతో మాట్లాడారు. యోబు గ్రంథంలో మాటాడిన సత్యాలు తరువాత

గ్రహించాను. నక్షత్రాలు, ఉరుములు పుట్టించగలవా? సృష్టించే శక్తి గలదా? ఉరములు మెరుపులు దేవుడు తప్ప ఎవరు పుట్టించగలరు.
అని ఆలోచించగా ఆ ఉదయాన్నే గొప్ప మార్పు నాలో కలిగింది. నాకు తెలిసిన ఒక క్రైస్తవుడుండేవాడు. ఆయనను వెదకుచూ బయలుదేరాను. నా బ్రతుకు మారింది. నా చూపు మారింది. పసి పిల్లల వంటి మనస్సు వచ్చింది. నా దృక్పథంలో మార్పు వచ్చిన రీతి నాకే ఆశ్చర్యం కలిగించింది. రోడ్డుపై వ్యక్తులను చూస్తుండగా అగ్ని మంటలకు ఆహుతి అగుట కొరకు పయనిస్తున్న తీరు నన్ను భయపెట్టింది. కన్నీరు కార్చాను ప్రభువు అతి సన్నిహితంగా నాతో మాట్లాడుటకారంభించారు. నాకేదో పిచ్చి పట్టిందని భ్రమ కలిగింది. అక్కతో సంప్రదించి పిచ్చి ఆసుపత్రికి వెళ్ళాలన్నారు. ఆ తరువాత ఒక క్రైస్తవ స్త్రీని కలిశాను. రోడ్డు మీద కనిపించిన వారినందరిని కాపాడు దేవా అని ప్రార్థించాను. మార్తమ్మను 7 సం॥ క్రితం చూచాను. యేసే నాతో యోహాను సువార్త చదివి వినిపించారు. గతంలో వివేకానంద గారు చికాగోలో ప్రసంగం కనిపించింది. జీవాత్మ పరమాత్మను కలిపేది ప్రభువే అని కన్నీటితో ప్రార్థించాను. నా గోడు వినిన స్వకీయులు కిటికి గుండా చూచిన వారు ఆశ్చర్యపడ్డారు.


నాతో ప్రభువు మాట్లాడిన అమూల్యమైన మాటలలో 8 విభిన్న ప్రార్థనలు నేర్పుట నాకు ఆశ్చర్యం కలిగించింది. దేవునిని మాత్రమే వెంబడించు ధన్యత లభించింది. నా కండ్లు మండుతున్నట్లుంది. ఆకలి మరచిపోయాను. నాకు సైగ చేసి వచ్చి అన్నం తినమని నా భార్య చెప్పింది. నా బిడ్డలు నన్ను గమనించారు. నేను ఆదివారం చర్చికి వెళ్ళి దేవుని ఆరాధించాలని తలంచి వెళ్ళగానే నా అనుభవ సాక్ష్యం వివరించమని పాస్టరు గారు అడిగారు. ఆ సంఘస్తులలో క్రైస్తవులు కొందరు వెంటనె చెప్పి గొడవలకు గురి కారాదని హెచ్చరించి సందేహాలు తెల్పారు. నెనొక చిన్న ప్రార్థన చేసుకున్నాను. ఒంటరిగా ప్రార్థన చేసుకొనగా ఆ రోజు ట్రాక్టరు ప్రమాదంలో ఒక వ్యక్తి క్రింద పడి గాయపడగా నన్ను యేసు నామంలో ప్రార్థించమని అడిగారు. ప్రభువు మాటకు లోబడి ఆవ్యక్తి కొరకు వినయంగా నీలో జీవపు ఊట ప్రవహించు గాక అని ప్రార్థన చేయగా అద్భుత స్వస్థత లభించింది. దేవునికి కృతజ్ఞత తెలిపాను.

పాప క్షమాపణ కొరకు ఎలా ప్రార్థించాలో కాగితంపై రాసి ప్రార్థించుకో అని చెప్పాను. నేను పని మీద హైదరాబాదు వెళ్ళాను నా భార్య నన్ను హెచ్చరించుటకు ఆరంభించింది. ప్రభువు మాట్లాడిననూ నా భార్య లోబడనందున ఆత్మహత్య యత్నం చేస్తూ నా మనస్సు బాగా లేదు, నా భర్త మంచివాడే నేను మరణించదలిచాను ఈ రీతిగా వ్రాసి చస్తానని తెలిపింది. స్వకీయుల నిందలు భరించరానివిగా ఉండేవి. నాకు ఆ పరిస్థితిలో నా భార్యకు యోహాను సువార్త చదువుకో అని సలహా ఇచ్చాను. ఆమె కాస్త ప్రశాంతంగా ఉంది గొప్ప వెలుగు కనిపించింది. దేవుని స్వరం విన్నది. నా ప్రార్థన అనంతరం గతంలో ప్రసాదం పెడ్తానని నా బిడ్డలు ఎదురు చూచేవారు. నేను ప్రార్థిస్తాను కండ్లు మూసుకోమని చెప్పాను. మహా దేవుడవైన యేసయ్యా వీరిని నీ రక్తంలో కడుగు అని ప్రార్థిన చేసి ఆమెన్ అన్నాను. నా భార్య బిడ్డలపై పరిశుద్ధాత్మ ఆవరించగా వణుకుట ప్రారంభించారు. నా బిడ్డలు కూడ దర్శనంలో గొప్ప వెలుగు చక్రాన్ని చూచారు. ఆ స్థలంలో నిలిచిన నలుగురికి విభిన్న దర్శనాలు లభించాయి. ఆ క్షణంలో దావీదు మందసం ముందు నిలిచి పరవశంలో ఆనందంతో దేవుని స్తుతిస్తూ నాట్యమాడిన అనుభూతి కలిగింది.

గొప్ప మహాత్యము జరిగించిన రీతిని బట్టి నా తల్లి నా భార్య అక్క నా బిడ్డలు అంతా రక్షింపబడ్డారు. ఏ మనిషిని మరొక మనిషి మార్చలేడు, దేవుడే మార్చాలి. నాకిచ్చిన గొప్ప రక్షణను బట్టి యెహోషువ వలె నేను నా ఇంటివారు యెహోవాను సేవించెదమని ధైర్యంగా చెప్పగలను. క్రీస్తు చాలా సార్లు దర్శించి పరలోకాన్ని చూపించారు. ఎన్నో వేల మందికి సాక్ష్యమిచ్చి క్రీస్తే రక్షకుడని చెప్పు భాగ్యం పొందుచున్నారు. అనేక మంది రక్షానుభవం కలిగి ప్రభువుతో ఆనందిస్తున్నారు. ప్రతి చోట నీ సాక్షిగా ప్రభువా నేనుండునట్లు ఆత్మాభిషేకమునిమ్ము అని పాడ గలను. మీరు కూడ అట్టి ధన్యత పొందాలని నా ప్రార్థన ఆమెన్.

# 24. క్రీస్తును ఎరుగని కుటుంబం నుండి జన్మించిన క్రీస్తు తన సాక్షిగా నన్ను నిలబెట్టారు.

**సునీత, ఏలూరు**



"నీవు సజీవుడవగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను". మత్తయి 16:16

పరిచయము – ప్రభువు నామములో వందనాలు. నా పేరు సునీత ఏలూరు ప్రాంతంలో నా బాల్యం గడిచింది. హిందూ కుటుంబంలో జన్మించిన నేను నశించి నరకానికి పోనీయక రక్షించి కాపాడి తన సాక్షిగా జీవింపచేశారు. నన్ను సజీవ సాక్షిగా నిలిపారు. నా శేష జీవితాన్ని క్రీస్తుకే అంకితం చేస్తున్నాను.

నా చిన్న అనుభవాలను పాట ద్వారా తెలియజేస్తాను. కారు చీకటి అనే కడలిలో నుండి ఆయన కాంతిలో నన్ను నడిపించాడు, నా జీవితం క్రీస్తుకే అంకితం సృష్టించిన సజీవుడగు దేవునిని మరచి సృష్టిని పూజించే కుటుంబంలో జన్మించాను మా తల్లిదండ్రుల 5 గురి సంతానంలో ఆఖరుగా జన్మించాను. ప్రతి వ్యక్తి గర్భంలో రూపు ఏర్పడక ముందే తన జీవితంలో ఏమి చేయనైయున్నారో ముందుగా ప్రణాళిక ఉంటుంది గనుక తన చిత్తంలో నన్ను కూడ సిద్ధపరిచారని నా దృఢ నమ్మిక నేను తలంచకపోయిననూ నన్ను బాగుగా ఎరిగిన దేవుడు యేసు ప్రభువని ఆలస్యంగా గ్రహించాను. నాకు దేవుని గురించి అవగాహన లేక విగ్రహారాధన చేసే రోజులలో మాకు సన్నిహితంగా ఉండే 14 సం॥ బాలుడు నన్ను హెచ్చరించి సజీవుడైన క్రీస్తును పరిచయం చేశాడు. నేను మా సోదరి ఇంటిలో ఉండగా యవ్వనస్థుడు అక్కడికి వచ్చాడు నీ విగ్రమాలు నీకు రక్షణ ఇచ్చి నీ కోసం మరణించారా? యేసు క్రీస్తు

ప్రేమామయుడు అందరి పాపాలు క్షమించువాడు సిలువలో తన విలువైన రక్తము మన కొరకు కార్చారని నమ్మగలవా? ఆ దేవుళ్ళంతా మాట్లాడగలరా మనం మరణించాకా నిత్య జీవం ఇవ్వగలరా అని అడిగాడు. అసలే నాది హిందూ మతము కాగా పూజలంటే చాలా ప్రీతిగా ఉంటూ కార్తిక మాసంలో 3 గంటలకు స్నానం చేసివ్రతాలు చేశాను, నవరాత్రి సమయంలో పూజలు చేసేదాన్ని చివరి రోజు అన్న నైవేద్యాలు అర్పించి మాఇంట్లో ఎక్కువ పూజలు ప్రక్క ఇంటివారు కూడ వచ్చేవారు. అంతా వేడుకగా జరిపేవారము. ఇంత తీవ్రంగా పూజలు చేసే నాకు అతని మాటలు చాలా ఆగ్రహాన్ని కలిగించాయి. నాకు విధ్యాభ్యాసం సమయంలో క్రైస్తవులు స్నేహితులుండేవారు. వారి కాథలిక్ మతంలో తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామంలో అని చెప్పగా నేను కూడ అలా చేసే దాన్ని. ఆ మంత్రాలు తెలియదు. తెలిసికోవాలన్న తపన ఆసక్తి ఉండేది కాదు. నా పరిజ్ఞానంలో ఎన్నో వేదాలు, పురాణాలు చదివిన అనుభవంలో ప్రాణం పెట్టిన దైవాలు ఎవరు కనబడలేదు. నా దృష్టిలో లేరని ఆలోచించ సాగాను. నాతో సంప్రదించిన యవ్వనస్థుడి మాటల్లో క్రీస్తును గురించిన మాటలు నాతో సంచలనాన్ని కలిగించాయి. అతను నమ్మిన క్రీస్తు సృష్టికర్త అన్నాడు. రెండవదిగా జీవం గల దేవుడన్నాడు, మూడవదిగా రోషం గల దేవుడన్నాడు. వాగ్ధానం చేసి నెరవేర్చువాడని నమ్మకంగా చెప్పాడు. ఆశ గల ప్రాణాన్ని తృప్తి పరిచే దేవుడన్నాడు. బైబిలు మొదటి అధ్యాయంలో చూపినపుడు సృష్టి కలగక ముందే ఉనికి కలిగినవాడని దేవుడు సృష్టికర్త అనిపించింది. రెండవది జీవం గల దేవుడు ఎట్లనగా నేను పూజించే దేవుళు ్ళ మానవులు చేసినవి అవి నోరుండి మాట్లాడవు, చెవులుండి వినవు, కళు ్ళండి చూడవు మట్టిలో వినాయకుని చేసి పూజలు చేస్తూ మనమే నిమజ్జనం చేస్తున్నాము తన ఊపిరి పోసి జీవమిచ్చిన దేవుడు క్రీస్తే అని నమ్మాను.
చనిపోయిన లాజరును బ్రతికించిన దేవుడు మరణం జయించిన సజీవుడని

నమ్మాను. మూడవదిగా రోషం గల దేవుడు గనుక నేను మొదట నమ్మలేదు మా ఇంటికి రావద్దు అని అతనితో చెప్పాను. నా స్నేహితురాలికి నాకు మనసులు కలువక అపార్థాలకు గురయ్యాము, నేనెంతో వేదనలో ఉన్నాను. ఆ సమయంలో ఆ కుర్రాడు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవుని పూజించాను తరువాత క్రీస్తును పూజించాలనే ఆశ కలిగింది వెంటనే బైబిలు చదువుటకారంభించాను. దానిలో అర్థం గ్రహించాలని ఆలోచించాను, ఆ తరువాత చర్చికి వెళ్లాను. నాటి నుండి నేటి వరకు 42 సం॥ల వయసులో క్రీస్తునే వెంబడిస్తున్నాను. నేను పూజలు మానివేసి ఎక్కువ సమయం బైబిలు ధ్యానించుటలో గడుపుట ద్వారా ఇంట్లో వారు ద్వేషించారు. బైబిలు వాక్యం అద్దం వంటిది, రెండంచుల ఖడ్గం వంటిది, వ్యక్తులను మార్చగలదు. నేను అన్య దేవుతలను పూజించరాదని తెలిసికొని దేవుని ఆరాధిస్తూ జీవిస్తున్నాను. దేవుడు వాక్యం ద్వారా మాట్లాడడం ప్రారంభించాడు. ఆత్మీయంగా నన్ను నడిపిస్తున్నాడని గ్రహించగలిగాను. నేను బైబిలు చదువుట చూచి మా అన్నయ్య నన్ను చెంప మీద కొట్టి బాధించాడు. తిరిగి బైబిలు చదువుటకారంభించాను. నా కుటంబమంతా వ్యతిరేకించిన సమయంలో నీ కృప నాకు చాలును వాక్యం ధైర్యం కలిగించింది. నాకు అనారోగ్యం కలిగి విపరీతమైన వాంతులు కలిగాయి. నన్ను దుర్గమాత గుడికి తీసుకొని వెళ్ళారు పూనకం వచ్చిన ఆమె నన్ను చూచి నిన్ను చంపుతాను నాకు పూజలు చేయకపోతే అని బెదరించింది. నీవు నన్నేమి చేయలేవు నా హృదయాన్ని మార్చలేవు నేను సజీవుడైన క్రీస్తునే నమ్మాను అని సవాలు చేశాను. ప్రభువు ఇచ్చిన జీవంతో నేటికి ఆరోగ్యంగానే ఉన్నాను. శక్తి లేని విగ్రహాలు నన్ను చంపలేకపోయాయి. జీవం గల దేవుని సన్నిధి మనతో ఉన్నంత కాలము ఏ శక్తి కూడ కదిలించలేదు. మంచి వాక్య పరిచర్య అందించే సంఘ సభ్యురాలిగా చేరి నీటి బాప్తిస్మం అనుభవం పొంది వాక్యం ప్రార్థన సహవాసం రొట్టె విరచుట అనుభవంలో

ఆత్మీయంగా అభివృద్ధి చెందుతున్నాను. నా కుటుంబస్థుల కొరకు ప్రార్థించుకారంభించాను. వారంతా నాతో పాటు పరలోక రాజ్య వారసులు కావాలని తపించాను. ఒక దీపం చీకటి గదిలో ఉంచితే అది గదిని తేజోవంతం చేయగలదు కదా నీవు నీ ఇంటివారు రక్షణ పొందెదరు అన్న వాగ్ధానం మా తల్లిదండ్రులు క్రీస్తును అంగీకరించారు. ఒకరు 2001 రక్షింపబడి మరొకరు 2015లో రక్షించబడ్డారు. పరలోకం చేరు భ్యాగం పొందారు. నా దీన ప్రార్థనలకు జవాబు లభించింది. నా ఆశ నెరవేర్చి నన్ను సంతోషపరిచారు. నాతోబుట్టువులు బంధువులు రక్షించబడాలని ప్రార్థిస్తూనే ఉన్నాను. వారి రక్షణ కొరకు నన్ను ఎన్నుకున్నారని నా నమ్మకం. ఎన్నిక లేని నన్ను వెదకి రక్షించి నిత్యజీవాన్ని ఇచ్చి నిరీక్షణను కలుగజేశారు. ఎందరు వ్యతికతిరేకించిననూ నాకు క్రీస్తు ఇచ్చిన దృఢ విశ్వాసాన్ని బట్టి క్రీస్తు కొరకు నమ్మకమైన సాక్షిగా నిలిపి అనేకులకు నిత్య జీవ మార్గం లభించే రీతిగా క్రీస్తు చెంతకు నడిపించు ధన్యతని స్తున్నారు. ప్రియ చదువరీ యేసే నిజమైన రక్షకుడని నమ్మి రక్షణపొందుము. ఇదే నా దీన ప్రార్థన ఆమెన్.

# 25. ఎన్నికలేని నా జీవితానికి నా ప్రభువు విలువనిచ్చి ఆయన సేవలో నిలుపుకున్నారు.

**కామేశ్వర రావు గారు, విశాఖపట్నం**

"నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడు చేయును"
యెహాను 14:12

పరిచయం :

ప్రభువు దివ్య పాదములకు నమస్కరించి నా సాక్ష్యమును మీకందించు భాగ్యమిచ్చిన క్రీస్తుకే సదా మహిమ కలుగును గాక.

దేవుడే నన్ను వెదకి రక్షించి తన ప్రియ బిడ్డగా మార్చారు. నా బాల్యం విశాఖ పట్నం దగ్గర విజయ నగరంలో గడిచింది. శ్రీమంతుల గృహంలోనే 400 ఎకరాల అగ్రహారానికి అధిపతులుగా మా పూర్వీకులు జీవించారు. కాల గమనంలో ఆస్తిని కొల్పోయాము. అగ్రకులంలో హిందువుగా జన్మించాను తల్లిదండ్రులు గవర్నమెంటు ఉద్యోగం చేసేవారు. ఒక రోజున నివసిస్తున్న ఇంటిని కోల్పోయి చెట్టు క్రిందకు చేరాము. శ్రమల పరం పరగా నా తల్లికి క్యాన్సరు వ్యాధి వచ్చింది. తండ్రి కూడ పక్షవాతం బారిన పడ్డాడు. మమ్ములను ఆదుకునేవారు లేకపోయారు. మాకేమాత్రము భవిష్యత్తు కనిపించలేదు. 1999 వ సం॥లో 9వ తరగతి చదివేవాడిని అమ్మను బాగు చేయించుకోవాలని హైదరాబాదు తీసుకెళ్ళాము. దూరపు బంధువుల ఇంట్లో అమ్మను ఉంచాము. ఎవరు ఆపదలో ఆదుకునేవారు కాదు. ఆదుకుంటారని ఆశతో ఎదురుచూచే వాడిని తెలిసిన దేవాలయాలు తిరిగి పూజలు చేశాను.

చాలాసార్లు ఆకాశం వైపు చేతులెత్తి కనబడని దేవునికి ప్రార్థన చేసేవాడిని. జవాబు దొరుకుతుందని ఆశతో కనిపెట్టేవాడిని కానీ జవాబు దొరకనందున బంధువులు సహాయపడలేదని కొట్టేవాడిని నా తల్లిదండ్రులు మరణించక ముందే ఈ శ్రమలు చూడలేక ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను. హైదరాబాదులో హుస్సేన్ సాగర్‌లో దూకి మరణించాలనుకున్నాను. జగత్తు పునాదికి ముందే నన్ను దేవుడి సంకల్పంలో నిర్ణయించిన జీవితం కాబట్టినేను

మరణించుట దేవునికి ఇష్టం లేదు గనుక నన్ను బ్రతికించుటకు ఒక క్రైస్తవ విశ్వాసీని నా దగ్గరకు పంపారు. నేను మరణించుటకు నీటిలో దూకిన వెంటనే నన్ను రక్షించి ఆదరించారు. ఆయన చూపిన ప్రేమను మరువలేను. ఆయనలో దేవుని ప్రేమను కనుగొన్నాను. పరిశుద్ధ గ్రంథం నుండి ధైర్యం కలిగించే మాటలు వినిపించగా చాలా ఊరట కలిగింది. ఆయన తన ఉనికిని తెలుపుచూ ఆయన అడ్రస్ ఇచ్చారు. తరువాత కలువమని చెప్పారు. నా జీవితంలో అన్ని దేవుళ్ళను పూజించి అడిగిన అక్కరలు వృథా అయ్యాయి. నేనెందుకు క్రీస్తును గురించి ఆలోచించలేదని తలంచాను. మొదటిసారిగా నేను యేసు ప్రభువును తలంచుకొని ప్రార్థించాను. చాలా దు:ఖం బాధతో రాత్రంతా కన్నీరు కార్చాను. నాకు దర్శనం కలిగింది. నా పాపాలు నాకు జ్ఞాపకం వచ్చాయి. నేను తల్లిదండ్రుల ఆరోగ్యం కొరకు అనేక దేవుళ్ళను వేడుకొనుటకు బదులుగా నా పాపముల భారము గురించి విపరీతంగా పశ్చాత్తాపంతో నలిగిపోయాను. నా పాపాలన్నీ క్షమించమని క్రీస్తును వేడుకున్నాను. ఆ క్షణంలో తెల్లని వస్త్రములతో ప్రభువైన క్రీస్తు దర్శించారు. ఆయన చేతిలో ఒక పసిబిడ్డ వలె కాపాడుచూ ఆ దేవుని కాపుదలలో ఉన్న అభయం కలిగింది.

నేను బ్రతకాలన్న ఆశ కలిగింది. నన్ను నీటి నుండి కాపాడిన విశ్వాసిని సంప్రదించగా వారి సంఘంలో విశ్వాసులకు సంఘ కాపరికి పరిచయం చేశాడు. నా కోసం వారు చాలా ప్రేమ చూపి 15 రోజులుగా సంరక్షించి బైబిలు బోధించారు. హెబ్రోను విశ్వాసులంతా వాక్యము, ప్రార్థన సహవాసము వీధి ప్రసంగాల ద్వారా కరపత్రాలు పంచుట సాక్ష్యాలు వివరించుట పరిపాటి. నేను అతి త్వరలో విశ్వాసీగా నిరూపించుకొని నీటి బాప్తిస్మం పొంది వీధి ప్రసంగాలలో సాక్ష్యమును పంచుకొనుకారంభించాను. నేను క్రైస్తవుడనయ్యానని నా బంధువులలో కొందరు గమనించారు. కులంలో నుండి విడిపోయి క్రీస్తు విశ్వాసులతో జీవిస్తునందుకు బాధతో కుల భ్రష్టుడనని నిందించారు. నా తల్లి నన్ను ధైర్యపరచింది. నేను మరొక బంధువులతో ధైర్యం పెంచుకొని వారి ఇంటికి వెళ్ళాను. మా తల్లి అనారోగ్యంతో ఉంది నా చెల్లికి వివాహం కాలేదు. ఒంటరిగా మిగిలిపోయాము. మా బంధువులకు వేము

భారమయ్యామని వెళ్ళగొట్టారు. క్రీస్తును నమ్మిన విశ్వాసీ నన్ను రక్షించిన విశ్వాసీ ఇంటికి చేరగా మందిరములో నన్ను ఉండనిచ్చారు. ఒక వారం గడిచిన తరువాత తిరిగి విజయ నగరం చేరాము. మా తల్లి ఆరోగ్యం క్షీణించగా విశాఖ పట్నంలో కె.హెచ్ ఆసుపత్రిలో చేర్పించాము. వైద్యం కొరకు 3000 కావాలని తెలిపారు. మూడు రూపాయలు కూడ నా దగ్గర లేవు. దగ్గరలో రోజు కూలిగా పని చేసి ఆకలి తీర్చుకోవాలని ఆశించాను. పని చేయడం వల్ల వచ్చిన డబ్బుతో ఇడ్లీలు కొని ఇంటికి తీసుకొని వెళ్ళగా అందరం తినేవారము. నా తల్లితో పని చేసిన స్నేహితులు నా తల్లిని దర్శించి ఆమె దీన పరిస్థితిని బట్టి వారి వద్ద ఉన్న డబ్బులు ఖర్చులకై వాడుకోమ్మని ప్రేమతో ఆదరించారు. మొత్తం మూడు వేల రూపాయలు అయింది. యేసు నాతో ఉండి అమ్మ స్నేహితుల సహాయం ద్వారా క్రీస్తే గొప్ప స్వస్థత ఇచ్చినందున అమ్మ ఆనందించింది. దేవుడు చేసిన మేలులను బట్టి స్తుతించాను. మా బంధువులు మమ్ములను దూషించి ద్వేషించి బాధపెట్టేవారు. నన్ను నాశనం అవుతావు అని శాపనార్థాలు పెట్టేవారు. నేను మాత్రం నిందలలో ఇరుకులలో, ఇబ్బందులలో దేవునిని వెంబడించసాగాను. చదువు కొరకు తీవ్రంగా ప్రార్థన చేసేవాడిని.

అది 1983లో ఆదికాండం 12వ అద్యాయం ద్వారా దేవుని వెంబడించి సేవ చేయాలని సూటీగా మాట్లాడారు. అమాయకంగా ప్రభువు చిత్తం గురించి వారితో చెప్పాను. మత పిచ్చితో మాట్లాడుతున్నానని తలంచి సేవకు వెళితే నా కొడుకు మరణించాడు అనుకుంటానని తెలిపింది. ఆ రోజులలో చెల్లి వివాహం అయింది. నాతోబుట్టువులు లోకానికి భయపడి నన్ను నిందించారు గాని నేను నమ్మిన క్రీస్తును మరింత శ్రద్ధగా ప్రేమించి వెంబడించాను. ఆ రోజుల్లో క్రీస్తును మొదటిగా చూపిన దర్శనంలో క్రీస్తు చేతిలో ఉన్న పసివాడి వలె సంరక్షించిన తీరు నాకు క్రీస్తు అభయమిచ్చిన అనుభవం నాకు కొండంత ధైర్యం ఇచ్చింది. గొప్పగా దీవెనలందుకొని విధ్యాబ్యాసాన్ని అవిరామంగా కొనసాగించసాగాను. మొదటి బి.ఎ, యం.ఎ తరువాత లాయరు కోర్సు చదివాను. నా జీవితంలో మంచి భార్యను

ఎంచుకొనుటలో దేవుని దీవెనను స్పష్టంగా గుర్తించాను. ప్రతి చోట క్రీస్తుకు సాక్షిగా ఉండి ఆయన నా పట్ల చేసిన ఉపకారములకు వివరించసాగాను. ప్రతి ఊరు వెళ్ళి నా సాక్ష్యం తెలుపుచూ దైవ వాక్యమును వివరించుటకు ఆరంభించాను. నేను చేస్తున్న నమ్మకమైన సేవను దేవుని అనుగ్రహం ద్వారా అనేకులు గుర్తించారు. అనేక సంఘాల నుండి ఆహ్వానం అభించేది. పరిచర్యలో ఉండగా ప్రభువు మరలా సూటీగా మాట్లాడారు. నా కొరకు అనేక మందిరాలు నిర్మించాలని తెలిపారు. ఈ రీతిగా ప్రభువు మాటలకు లోబడి చేస్తున్న పరిచర్యకు గణనీయమైన ఫలితాలుండేవి. అనేకులు రక్షణానుభవం పొందుటతో పాటు అద్భుత స్వస్థతలు పొందేవారు. ఈ రీతిగా దేవుని మహిమ పర్చుచూ సేవ కొనసాగిస్తూ, ఆయన ప్రేమలో ఆనందిస్తూ నా సేవానుభవంలో 35 సం॥లలో 1000 సంఘాలు స్థాపించే గొప్ప ధన్యత ఇచ్చిన ప్రభువు కీర్తణీయుడు.

నా పట్ల ప్రత్యేక ఉద్దేశ్యం కలిగి ఉన్న ప్రభువు దయతో అనేకులకు బైబిలు ట్రైనింగ్ ఇప్పించగలిగాను. వివిధ దేశాలలో ఆహ్వానం అందగా కువైట్ వంటి దేశంలో ఘనంగా వాడుకున్నారు. నాకు ప్రభువు దయ వల్ల ఇద్దరు బిడ్డలను ఇచ్చాడు. ఎన్నికలేని నాకు చెన్నైలో ఉద్యోగం లభించింది. నా సేవా కార్యక్రమాలలో మంచి క్రమాన్ని పాటించాను. ప్రభువు మా సేవ పట్ల ఆసక్తి కలిగి చక్కని హెచ్చరికలతో పాటు ప్రోత్సాహానిచ్చేవాడు. అందరి పట్ల నమ్మకంగా ప్రవర్తించాలి. నోరు తెరచి ఎవరిని ఆర్థిక సహాయం అడుగరాదని సూచించారు. నా బిడ్డల చదువులలో ఇబ్బందిగా ఉన్నప్పుడు ముందుగా దేవుని అడిగి తరువాత స్కూలు అధికారులను సంప్రదించగా తగిన సహాయం లభించేది. బాబు నేడు ఉన్నత విద్యను అందుకున్నాడు. కుమార్తె డాక్టరు కోర్సులో చేరింది. ఇది కేవలం ప్రభువు నాపై చూపిన అపారమైన కృప అని నానమ్మకం. ప్రభువు నా పట్ల చేసిన గొప్ప కార్యాలను బట్టి నిండు కృతజ్ఞతతో ఆయన సేవను మంరింత శ్రద్ధతో కొనసాగించసాగాను. నా జీవితమంతా ఆయన ప్రేమను ప్రచురించాలనేది నా తపన. క్రీస్తును నమ్మినందుకు నిందలను, బాధలను భరించి స్వకీయుల నిరాదరణకు గురైన నాకు విశ్వాసుల ప్రేమ గుర్తింపు

ఆప్యాయత చాలా శాంతిని కలిగించేవి.

నాకిష్టమైన వాక్య భాగము యోహాను 12:3

"అద్వితీయ సత్య దేవునిని యెరుగుటయే నిత్య జీవము" యోహాను సువార్తలో అమూల్యమైన సంపదను గుర్తించేవాడిని. సాధారణంగా ఎవరైనా మనకు తెలిసిన వారిని ఎరిగియుంటేనే నమ్మగలము. అలాగే మనం నమ్మిన దేవుని బట్టి జీవితంలో మార్పు పొందాలి.

"దేవునియందు భయభక్తులు కలిగి ఆయన సన్నిధిని భయపడువారు క్షేమముగా ఉందురు. నా జీవితంలో క్రీస్తు క్షేమము చూస్తూనే ఉన్నాను. యోహాను సువార్తలో యోహాను జీవితంలో క్రీస్తును ఎరుగుట ఆయన సాక్ష్యమిచ్చిన విధానము ఆయన జీవితం చాలా అభినందనీయము. ఆ తరువాత అధ్యాయంలో మరియ యేసును ఎరిగియుండుట.

4వ అధ్యాయంలో సమరయ స్త్రీ యేసును ఎరుగుట మార్గదర్శకాలు,

5వ అద్యాయంలో 38 సం॥ వ్యక్తి క్రీస్తును అంగీకరించుట, స్వస్థత పొందుట 6వ అధ్యాయంలో వ్యభిచారంతో పట్టబడిన స్త్రీ క్రీస్తు ప్రేమ, క్షమ ద్వారా క్రీస్తును ఎరుగుట. గొఱ్ఱెలు ఆయన స్వరం వినుట, క్రీస్తు ఆదరణ వాక్యాలు 14వ అధ్యాయంలో ఉండగా 15వ అధ్యాయంలో ద్రాక్షవల్లి తీగెలు ప్రత్యేకమైనది. మనము కారణ జన్మలము. మన జీవితానికి పరిపూర్ణత గ్రహించుకోవాలి. దేవునికి మనపట్ల ప్రేమ ఉంది. ఆయనను తిరిగి ప్రేమించి సేవించాలి. నా జీవితాన్ని మార్చి మంచి విశ్వాసిగా, సేవకునిగా మార్చిన క్రీస్తుకు కృతజ్ఞత చెల్లిస్తున్నాను. దేవుడు అందరిని దీవించును గాక.

# 26. బాల్యము నుండి నన్ను వెంబడించి నాతో మాట్లాడి అన్యురాలినైన నన్ను రక్షించి నడిపించిన క్రీస్తు నా ప్రభువు

**పి. లలితావాణి, హైదరాబాద్,**

అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతని తప్పించెదను.

కీర్తనలు 91.14



పరిచయము : సకల ఆశీర్వాదమునకు ఆధారమైన క్రీస్తుకే సదా మహిమకలుగాక. నా బాల్యమంతా కర్నూలు ప్రాంతములో తోటుపాడు అనే గ్రామములో గడిపాను. మేమంతా యాజక కుటుంబము అనగా పూజారి కుటుంబములో జన్మించి సదా పూజలతో గడిపేవారం వేదాలు శాస్త్రాల జ్ఞానంతో జీవించాము క్రీస్తు గూర్చి నాకు తెలియదు. దయ్యాలంటే నాకు బాల్యములో చాలా భయంగా ఉండేది. ఒకసారి బాల్యంలో నాకు భయంకల వచ్చింది చాలా కలవరపడ్డాను ఆకలలో కొన్ని దయ్యాలు నన్ను బెదిరించి వెంబడించుట చూచాను అయ్యో నేనెటు వెళ్లాలి అని గట్టిగా ఏడ్చాను. అంతలో గొప్ప వెలుగు కన్పించింది. నేను అనే స్వరము విన్పించింది.

నేనే వెలుగైయున్నాను. అన్యజనులకు కూడా వెలుగునైయున్నాను. నిన్ను వెలిగించుటకై వచ్చాను. నేను అప్పటికే చీకటిలో నడుస్తూ బావిలో పడిపోయాను అంతలో ఎవరో వచ్చి నన్ను కాపాడారు. నన్నెవరు రక్షించారు అని గమనించాలని చుట్టూచూచాను. మరోకసారి స్వరము వినిపించింది. అమ్మా నేనే నిన్ను కాపాడాను. ఈ మాట ఎవరు చెప్పారు అర్థము చేసికోలేకపోయాను. అప్పటికి క్రీస్తు ఎవరో నాకు తెలియదు. కాని పదవ తరగతిలోనుండగా ఆరాధన సినిమాను చూచాను. అప్పుడే క్రీస్తు జీవితం నాకు చాల నచ్చింది. క్రీస్తు సిలువను సంపాదించుకొని మెడలో ధరించుకోవాలనే కోరిక తీవ్రంగా ఉండేది. క్రీస్తు సిలువకు ఆకర్షించబడి

చిన్న సిలువను డాలరుగా మెడలో నుంచాలని ఆ తర్వాత తిరుణాలకు వెళ్లి అంతా వెదికాను. క్రైస్తవులను గూర్చి క్రీస్తును గూర్చి ఆలోచించాసాగాను బాగా తెలిసి కోవాలనిపించింది. హైదరాబాదు అన్నయ్యాతో వెళ్లాలనిపించింది. అన్నయ్యను అడిగాను, సమ్మతించినన్ను సమీపములో నున్న సామ్యులు గారిచర్చికి తీసికొని వెళ్లారు. ఆయన సందేశము నన్ను చాల ఆకర్శించింది. ప్రభువును గూర్చిన అవగాహన కల్గింది. నిజమైన దేవుడు యేసేనని నమ్మాను. ఆయన సందేశంలో మనము తల్లి గర్భములో నుండగానే రూపొందించారని, మనము చేయవలిసినదంతా దేవుని నిర్ణయంలోనె జరుగుతుందనియు నన్ను బాల్యంలో రక్షించింది యేసే ననియు, స్వరంతో మాట్లాడి నేనే వెలుగు నని తెల్పినవారు క్రీస్తేనని భావించాను. ఆ పాస్టరుగారు నా ఆసక్తి గమనించి క్రొత్తనిబంధన గ్రంథాన్ని బహుమతిగా యిచ్చారు ఆసక్తిగా చదువుట కారంభించాను. ఆ తర్వాత హైదారాబాదు నుండి మావూరు తిరిగి వచ్చాను. క్రీస్తు రోగులను బాగుచేయును అద్భుతాలను గూర్చి చదివాను చనిపోయిన వారిని సహితము లేపి బ్రతికించుట చాల ఆశ్చర్యము కల్గించింది. ఇవన్నీ నిజంగా జరిగిన సంఘటన కాదా అనిపించింది. వాస్తవంగా నిజ జీవితంలో జరుగుతాయా అని ఆలోచించాను.

ఒకసారి వివాహమయ్యాక పుట్టింటికి వెళ్లిన సందర్భంలో యింట్లో ఎవరూ లేని సమయంలో కడుపులో నొప్పి ఆరంభమయింది. అదిచాల తీవ్రమయింది వాంతులు విపరీతంగా రాగా అలిసిపోయాను. ఆ నొప్పి 24 గంటల నొప్పి అంటారని ఆపరేషన్ అవసరమని ఎవరో అపెండిసైటిస్ అన్నారని తెలిసి యుండుటను బట్టి ఆ సమయంలో నాకు స్వస్తత ఎలా లభిస్తుంది. అని చాల ఆంధోళన కల్గింది. ఆ పరిస్థితులలో బైబీలులో నేను చదివిన క్రీస్తు చేసిన అద్భుతాలన్నీ జ్ఞాపకం వచ్చాయి. వెంటనె యేసును స్మరించి, నీవే నిజమైన దేవుడవైతే నాకు బలహీనతలో నెమ్మది కావాలని ప్రార్థించాను. అద్భుతంగా దేవుడు నేను ప్రార్థించగా సంపూర్ణ స్వస్థతనిచ్చారు. వెంటనే నేను బైబీలులో చదివిన అద్భుతాలన్నీ నిజాలని నిజంగా నమ్మాను. క్రీస్తే సజీవుడు, రక్షకుడు స్వస్థపర్చువాడని నేను నాకు దగ్గరగా నున్న వారందరికీ

సాక్ష్యము చెప్పుట కారంభించాను. చర్చికి వెళ్లి సంఘ సభ్యులే శ్రద్ధగా చదువుటను బట్టి నమ్మి రక్షించిన దేవునికి సాక్షిగా బాప్తిస్మము పొందాలని గ్రహించి నా తల్లికి చెప్పాను. వివాహము కావాలి కద తీసికోరాదని తెల్పింది. నా అన్న తమ్ముడు యిద్దరూ నా మాటలు నమ్మారు. చర్చికి వచ్చి ఆత్మీయంగా బలపడ్డారు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించి బాప్తిస్మం తీసికొన్నారు. నేను కనిపెట్టి ప్రార్థించేదాన్ని ఆ తర్వాత వివాహము హిందూ పద్ధతిలోనె నిర్వహించారు తప్పలేదు అత్తగారింట్లో విగ్రహాలు ఆరాధించేవారు నేను అత్త గారితో క్రీస్తు రక్షకుడని నేను నమ్మానని సాక్ష్యం చెప్పాను.
అమ్మ యిన్ని విగ్రహాలను వదిలి క్రీస్తును ఏరీతిగా నమ్మగలను అని ప్రశ్నించారు. ఆమె చాల మంచి మనస్సు గల స్త్రీ గనుక నా నమ్మకాన్ని మన్నించి నన్ను ఆటంక పర్చలేదు. అంతేకాదు ఎక్కడ ఉజ్జీవకూటాలు జరిగిననూ నన్ను తీసికోని వెళ్లేవారు. నా బిడ్డలకు క్రీస్తు గురించి చెప్పిననూ అడ్డు చెప్పేవారు కాదు సమ్మతించేవారు. నా ప్రవర్తన నానిజాయితి నా యధార్థత, నిర్మలమైన ప్రేమ ఆమెను ఆకర్షించేవి. ప్రతి విశ్వాసి కూడా ప్రతి చోట క్రీస్తు స్వభావాన్ని ప్రదర్శించాలి.

మీ సత్క్రియలు ప్రదర్శించాలని ఉప్పుగా వెలుగుగా జీవించాలని క్రీస్తు బోధలు నాకు ఆదర్శంగా ఉండేవి. ఓ స్త్రీ, నీ ప్రవర్తన ద్వారా నీ భర్తను రక్షించుకొందువేమో అన్న పౌలుగారు చెప్పినట్లు నా భర్త నెమ్మదిగా క్రీస్తును నమ్మారు. విగ్రహారాధన పూర్తిగా మాని వేసారు. మా అత్తగారు కూడా క్రీస్తు మంచి దేవుడని నమ్మట ద్వారా శాంతి లభిస్తుందని అనుభవం ద్వారా తెలిసి కొని మారు మనస్సు పొందారు. నేను నా కుటుంబము కలసి కుటుంబ ప్రార్థన జరుపుకొనేవారము ఆ రోజుల్లో ఆర్.ఆర్.కె. మూర్తి గారు యాజక కుటుంబము నుండి క్రీస్తును నమ్మి గొప్పగా దైవ వాక్యము బోధించి అనేకులకు ఆదర్శంగా ఉండేవారు. వారితో పరిచయము సులువుగా జరిగింది. యాజక వర్గంలోని వారే గనుక మమ్మలను ఆత్మీయంగా బలపరిచి మంచి సలహాలిచ్చేవారు నా భర్తకు విశాఖ పట్నం బదిలీ అయింది. బ్యాంకు మేనేజరుగా పని చేసేవారు ప్రయాణంలో గొప్ప ప్రమాదమెదుర్కొన్నాము. ఆ

సమయంలో భారంతో ప్రార్థించాము గొప్ప అద్భుతం జరిగింది. మరణము తప్పించుట యెహోవా వశమనే పెద్ద అక్షరాలు ఎదురుగా కన్పించగా ఆశ్చర్యపడ్డాము. అది దేవుడే మాకు కనపర్చారని నమ్మి అంత గొప్ప దేవుడు మా పక్షంగా ఉండి రక్షించి మరణము నుండి నిజముగా తప్పించారని దేవుని స్తుతించి ఘనపర్చాము ప్రమాదము జరిగిన స్థలము రాజమండ్రిలో మా బంధువులంతా రక్షణ లేనివారిగనె ఉండగా నేను నా భర్త కన్నీటి తో ప్రార్థించుట ద్వారా నా భర్త అన్నగారు మొదటిగా రక్షణ పొందారు. నేను రోజూ దైవ వాక్యమును మంచి సందేశాలన్నీ వాట్సప్ ద్వారా అందరికీ అన్ని ప్రాంతాలకు అందించుటలో దైవ పరిచర్య చేయవచ్చుననే ఆలోచన దేవుడే యిచ్చారు. వినుటవలన  విశ్వాసము కల్గును గనుక విను అవకాశాన్ని కల్గించుట దైవచిత్తము. అందరూ రక్షించబడాలనీ తపన ఆత్మలభారము మాకిచ్చారు. ఎంతో గొప్పరక్షణ నిచ్చివింతైన జనముగా మమ్ములను మార్చారు. మాకీచ్చిన గొప్ప రక్షణకై క్రీస్తుకే సదా వందనాలు చెలిస్తూ ఆయన చూపిన ప్రేమకు ప్రతిగా సాక్షిగా జీవిస్తున్నాను. విగ్రహాలను పూజించున్న నన్ను వెదకి రక్షించిన ఆయన దయకై స్తుతిస్తూ యీ సాక్షము చదువుతున్నపుడు మీతో ప్రభువు ఉండుగాక ఆమెన్.

# 27. నశించిన నన్ను వెదకి రక్షించి సాక్షిగా జీవించుటకు క్రీస్తు కృపను అనుగ్రహించాడు.

**వేణు బాబు, హైదరాబాద్**

"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు లోకమునకు వచ్చెను." లూకా 19:10

పరిచయం :

ప్రభువు నామంలో అందరికి శుభములు

నేను ఆంధ్ర ప్రదేశ్‌లో పాలకొల్లు దగ్గర కవిటంలో వెంకటేశ్వర రావు సుబ్బ లక్ష్మి గారికి ఎనిమిది సంతానం గల కుటుంబంలో ఏడవ వాడిగా జన్మించాను. నాకు ఒక్క అక్క, చెల్లి, 6 మంది అన్న దమ్ములుగా ఆప్యాయతతో పెరిగాము. విగ్రహారాధికులుగానే జీవించాము. కొంత కాలము గుంటూరులో గడిపాము. చివరకు 1960లో హైదరాబాద్‌లో స్థిరపడ్డాము. నేను డిగ్రీ బియస్సి వరకు చదివాను. సృష్టికర్తను గూర్చిన జ్ఞానము లేదు. పూజారుల వంశంలో అగ్ర కులంలో జన్మించుటను బట్టి వేదాలలో జ్ఞానమున్ననూ ఆచారంగానే పూజలు చేశాము. సృష్టికర్తను గురించి నిజమైన జ్ఞానము గలవారే పూజారుల వంశంలో జన్మిస్తారని తెలుసు. నా వివాహము మా మేనత్త కుమార్తెతో జరిగింది. ఇద్దరు కుమారులు జన్మించారు.

1975వ సం॥లో ఒకరు 1977లో ఒకరు జన్మించారు. బాల్యంలో బిడ్డలిద్దరు చాలా బలహీనంగా ఉండేవారు. అనారోగ్యం తో ఉండుట వల్ల నా భార్య పుట్టింటికి వెళ్ళే సమయంలో బిడ్డల బరువు కన్నా మందుల బరువు ఎక్కువగా ఉండేది. నా భార్య అన్ని దేవతలను మ్రొక్కేది. 1979లో మామగారు తణుకులో చనిపోయారు. రెండవ అన్నయ్య దగ్గరకు వెళ్ళాము. నా బావ మరుదులు కర్మకాండ చేసి పిండాలు కాకులకు పెట్టారు. ఆచార పరంగా కాకులు పిండాన్ని తింటేనె గాని భోజనం చేయని పరిస్థితి కాకులు తిననందు వల్ల నా పిల్లలు ఆకలికి కావు కావు మని అరిచారు. చనిపోయిన వ్యక్తికి ఏది ఇష్టమో అది చేయాలని ఆయన యేసు క్రీస్తును ప్రేమించేవారు గనుక బైబిలు

తెమ్మన్నారు. ఆయన బైబిలు నియమాలు పాటించేవారు. బైబిలు చదివారు. కొందరు గోవును దానం చేయాలి అన్నారు. కాకులన్నీ ఎగిరిపోయాయి ఆ క్షణంలో నా భార్యకు ఆచారాల పట్ల నీరసం కలిగింది. చనిపోయిన వారి కొరకు ఆచారాలు అవసరమా? అన్న ఆలోచన కలిగింది. వరలక్ష్మి వ్రతం చేసుకున్నది. దగ్గరలో క్రైస్తవులు ఉన్నారా? అని ఆలోచించగా మా ఇంటికి ఒక వృద్ధురాలు వచ్చింది. తలుపు తట్టిన వెంటనే తలుపు తీయగానే 90 సం।7 గల ముసలామె మాసిన వస్త్రములతో దీన స్థితిలో ఉన్న ఆమె క్రీస్తున విశ్వాసి. నా భార్యకు ఆ రోజులలో 28 సం॥లు ఉండేవి. ఆమె వెంటనే తలుపులు వేసి లోపలికి వెళ్ళింది. ఆమెను ఆహ్వానించగానికి ఇష్టపడలేదు. మరలా తలుపు తీసి చూచె సరికి ఆ వృద్ధురాలు బయటనే కూర్చొని ఉంది. ఆమెపై జాలి పడి భోజనం పెట్టింది. అమ్మ నేను చాలా దూరం నుండి వచ్చాను క్రీస్తు నామంలో ప్రార్థన చేస్తాను అని చెప్పి క్రీస్తును గురించి కొన్ని మాటలు తెల్పి ప్రార్థించింది. ఇక రోజు వచ్చి ప్రార్థన చేస్తూ ఉండేది. నా భార్య ఆమెకు త్రాగడానికి పాలు ఇచ్చేది. ఆమె కరపత్రము ఇచ్చి వెళ్ళేది కాని ఇష్టం లేక పారవేసేది.

ఒక రోజు ఆమె గిద్యోను బైబిలు తెచ్చి ఇచ్చింది. అమ్మా ఈ పుస్తకంలో మాటలు చదివి వినిపించనా చదవమని చెప్పగా మార్కు 5వ అధ్యాయం రక్తస్రావం గల స్త్రీ స్వస్థత గురించి చదివింది. రక్తస్రావం గల స్త్రీ యేసును ముట్టినపుడు బాగుపడలేదు ఆయన ప్రభావం వెళ్ళి ఆమెను తాకింది. ప్రభువు స్త్రీలంటే ప్రేమ, గౌరవం అని తెలిపింది. గతంలో నా భార్య 12 సం॥ల వయసులో ధ్వజ స్తభము దగ్గరకు స్వాముల వారు వచ్చినపుడు మేలు జరుగుటకు బదులుగా ఆ స్తంభము పడిపోయిందట ఆ సమయంలో ఎన్నో విమర్శలు వచ్చాయి. ఎవరో పాపులు ముట్టారని చెప్పారు. విగ్రహ ప్రతిష్ట ఆగిపోయింది. అసలు దైవత్వం ఏది? బైబిలులో సమాధానం గలదానివై వెళ్ళు అనే మాట హృదయాన్ని తాకింది. యేసులో దైవాత్మ ఉందని నమ్మింది. ఆ వృద్ధురాలు సలహా మేరకు పశ్చాత్తాపంతో ప్రార్థించుట నేర్చుకుంది. దేవా, నేను పాపిని నన్ను కరుణించుమని సుంకరివలె ప్రార్థన చేసింది. ఆమెకు

దేవుని కృప వల్ల విశ్వాసం కలిగి క్రీస్తును ప్రార్థించుట, వాక్యం చదువుట ఆరంభించింది. క్రీస్తును నేను నమ్ముతాను వెంబడిస్తానని నన్ను అడిగింది. నీ ఇష్టం అన్నాను. మాకు సమీపంలో క్రీస్తును నమ్మినవారు ఆరాధనలు చేయుచుండగా నాకు ఎవరు తోడు లేరు నా భర్త తోడుగా రావాలని ప్రార్థించిందట. వృద్ధురాలు రావడం మానివేసింది. నా భార్య ఆమె రానందుకు బాధపడేది. గతంలో విగ్రహాలు అలమారలో పెట్టి పూజించినట్లు క్రీస్తుపటాన్ని ఆ విధంగా దీపం పెట్టి ఆరాధించి ప్రార్థన చేసి క్రొవొత్తి కూడ వెలిగించేది. ప్రభువు నా భార్యను ప్రేమించి సూటీగా దర్శించాడు. నా కుమారీ, ఆకాశం నా సింహాసనం, భూమి నా పాద పీఠము నేను సజీవుడను విగ్రహాన్ని కాదు. నేను లోకమునకు వెలుగైయున్నాను, నీవు రోజు వెలిగించే క్రొవొత్తి ఏపాటిది? నేను నా స్వరక్తమిచ్చి నిన్ను కొన్నాను. నేను నీ ప్రార్థనలు వింటాను అని స్పష్టంగా తెలిపారంటా. అంత గొప్ప దేవుడు ఆమెతో మాట్లాడాడు అన్న సంతోషం ఆరాధన కృతజ్ఞతగా తను మంచి వస్త్రాలు ధరించుట , పూలు పెట్టుకొనుట పూర్తిగా మానివేసింది. విరక్తి జీవితం ఆరంభించింది. ప్రభువే ఆమె జీవితాన్ని మార్చివేశారు.

నా జీవితంలో మార్పు :

నేను నా భార్య జీవితాన్ని గమనించాను. ఆహారం కొరకు కోడిపిల్లను చంపుట నా మనస్సు చాలా బాధపడింది. నాకు ఆ రోజుల్లో గుండెపోటు వచ్చినందున తీవ్రంగా బాధతో నరకం అనుభవించాను. కోలుకున్న తరువాత ఒకసారి సినిమాకు వెళ్ళి ఇంటికి వచ్చాను. గుండె నొప్పి పూర్తిగా తగ్గలేదు. నీవు బైబిలు చదివితే క్రీస్తు నిన్ను స్వస్థపరచగలడు అని చెప్పింది. ఆమె మాటను నమ్మి నేను కూడ ప్రార్థించాను. క్రీస్తును నమ్ముటకారంభించాను. నా గుండె నొప్పిని తగ్గించి నన్ను స్వస్థపరచు దేవా అని ప్రార్థించగా నాకు నెమ్మది లభించింది. మా ఇంటికి దగ్గరలో బ్రాహ్మణ వంశం నుండి క్రీస్తును నమ్మిన విశ్వాసులు ప్రార్థనా సమావేశాన్ని నిర్వహిస్తున్నారని విన్న నా భార్య నన్ను కూడ రమ్మని అడిగింది. ఆ ప్రాంతానికి వచ్చిన విశ్వాసీ మా మామ గారి స్నేహితుడు. ఆ రోజు నేను కూడ ప్రార్థనలో పాల్గొన్నాను. ఆ రోజు నేను

వెళ్లకుంటే గొప్ప అవకాశాన్ని పోగొట్టుకునేవాడిని చాలా బాధపడవలసి వచ్చేది. ఆ రోజు కడపలో మిషనరీ దొరలు దైవజనులు శ్యామ్ బర్గ్‌గారు ప్రార్థించారు. నా ఊపిరితిత్తులు పాడయ్యాయి అన్నారు. ఆయన అనుభవ సాక్ష్యంతో క్రీస్తు స్వస్థత శక్తితో బాగయితే నమ్ముతానని కనిపెట్టి ప్రార్థించగా 3 నెలలో బాగయ్యాను క్రీస్తును నమ్మితే ఉన్న ఊరివారు వెలివేస్తారని ముగ్గురు కుమారులను దేవునికి నిబంధన చేసి రహస్యంగా క్రీస్తును వెంబడించుటకు తీర్మానించుకున్నాను. వంశపారం పర్యంగా వచ్చే వ్యాధి వలన ఆపరేషన్ అవసరమయింది. ఈ వ్యాధి బాగయితే నేను నీ సేవ చేస్తానని వాగ్దానం చేశాను. క్రీస్తును నమ్మినందున చనిపోతే క్రీస్తుతో ఉంటానని అందరితో సాక్ష్యమిచ్చాను. నా భార్య నమ్మిన క్రీస్తును నేను కూడ నమ్మాలని తపన దేవుని ఆత్మ ద్వారా నాలో కలిగింది. నేను అద్భుతంగా స్వస్థత పొందాను. నా భార్య విశ్వాసం నాలో కలిగినందున బైబిలు చెప్పిన సత్యాన్ని అవలంభిస్తూ రక్షణ తరువాత నమ్మి బాప్తిస్మం పొందుట పాస్టరు గారిని చేరి బాప్తిస్మం కొరకు నేను నాభార్య అంగీకరించాము. సరిగ్గా 1980 సం॥ మార్చి 30వ తేది బాప్తిస్మం పొంది ఆనందించాము.

నేను నా భార్యతో కలిసి బాప్తిస్మం తీసుకున్న తరువాత 17 సం॥లుగా డాక్టర్లను సంప్రదించలేదు. ప్రభువు సూటీగా మాట్లాడేవారు. నా పేరు అసలు తెలియని ప్రజలు ఎందరో ఉన్నారు వారికి నా ప్రేమను తెలియజేయాలని ప్రభువు తన స్వరంతో స్పష్టంగా మాట్లాడారు. వారంతా నిత్య జీవానికి వారసులు కావాలని దేవుని సంపూర్ణ చిత్తమని గ్రహించి ప్రతిచోట దేవుని సాక్షులుగా అందరము జీవించుట అవసరమని నమ్మాము. పెంతెకోస్తు అనుభవంతో వారు మాట్లాడిన అన్యభాషలు ఆత్మ భాషలను మేము ఇద్దరము పొందాము. సువార్త బోధించే ఆత్మ వరము ప్రభువు నాకు ప్రసాదించారు. మాకున్న ఆస్తి వెండి బంగారము అమ్మి ఆ సొమ్ముతో బహిరంగ సభలు ఏర్పాటు చేశాము. దేవుడిరీతిగా విగ్రహాలను పూజించే పూజారులను క్రీస్తు అనుచరులుగా మార్చివేశాడు. బ్రాహ్మణ వంశంలో జన్మించి ఎన్నో సంవత్సరాలుగా క్రీస్తును నమ్మిన ఆర్.ఆర్.కె మూర్తి గారితో పరిచయాలు కలిగాయి. మా వివాహము

వారే జరిపించారు. వారితో కలిసి సువార్త సభలలో వాక్య పరిచర్య చేశాను. 1980-90 సం॥లలో కనీసం 50 ప్రాంతాలలో సువార్త కూడికను నిర్వహించగలిగాము. డబ్బు లేనప్పుడు దేవునిని వేడుకున్నాము. ప్రభువు కర్తవ్యం భోధించి నడిపించేవారు. ఆయన చెప్పింది నేర్చుకున్నాము. మోతి నగర్‌లో స్వంత గృహాన్ని నిర్మించుకున్నాము. మేము దేవుని సేవను ప్రారంభించాము. దైవజనుడు దైవప్రసాద్ గారు ఆరాధన నడిపించేవారు. మూడు వంతులు సేవకు ఇచ్చి ఒక వంతు ఉంచుకొని జీవించుటకు నేర్చుకున్నాము. అట్టి సేవను దేవుడు కోరాడు. కొన్ని సార్లు బలహీన స్థితి ఆవరించగా వాగ్ధానం నెరవేర్చుమని ప్రభువును వేడుకున్నాను. నీకు ఏహాని, శ్రమగాని దరి చేరదని వాగ్ధానమిచ్చి ధైర్యపరిచారు. నాటి నుండి నేటి వరకు తోడుగా ఉన్నారు. నా ఉద్యోగం వదిలి సేవ చేయమని తెలిపారు. నా భార్య సమ్మతించగా సేవను ప్రాంభించాము. ప్రభువు ఉపమాన రీతిగా స్పష్టంగా బోధించేవారు. ఒకసారి గ్రుడ్డివాడు అగాధంలో నడుస్తుండగా చేయి పట్టి ప్రభువు నడిపించుట చూచాను. నాకు రక్షణ మార్గం సిద్ధపరిచానన్నారు. గ్రుడ్డివాడిని రక్షించిన వ్యక్తి ప్రభువేనని తెలియచేశారు.

ప్రభువు ప్రేమను కనుగొన్నాను. మరొక దర్శనంలో చేప సముద్రంలో సగం మాత్రమే మునిగి ఉండుట చూచాను. దీని అర్థం వాక్యం పూర్తిగా అర్థం చేసుకోలేనివారుగా సగమే గ్రహిస్తున్నారని తెలిపారు. పూర్తిగా నీటిలో మునిగిన అనుభవం కావాలి. చేప నీటిలో సరిగా జీవించగలదు గనుక విశ్వాసీ వాక్యంలో లీనమవ్వాలి. నేను సువార్త బోధించేటపుడు ఈ విషయాలు బోధించేవాడిని. ఒక పాత్రను పొయ్యి మీద ఖాళిగా ఉంచలేము గాని నీరు ఉంటే అవి వేడి అవుతాయి నీరు వేడితేనే ఉపయోగం అలాగే వాక్యం మనలో పని చేస్తేనే ఉపయోగం అని తెలిపేవాడిని. కొన్ని విషయాలు తెలియజేయటానికి భయపడేవాడిని. 1993 నుండి 2000 వరకు టి.వి.లో ప్రకటించుటకు దానికి అగు ఖర్చులకై ఇల్లు అద్దెకు ఇచ్చి దాని ద్వారా వచ్చు డబ్బుతో టి.వి కార్యక్రమాల ద్వారా సువార్త అందరికి అందాలని ప్రయాసపడుతున్నాను. మాకు పరిచర్య చేయుటకు రెండు సంఘాలు ఉన్నాయి. సంఘ సభ్యుల

ప్రేమాభిమానాలున్నాయి.

గతంలో అమాయకంగా ఉన్న నా భార్య క్రీస్తును నమ్మిన తరువాత దేవుని యందలి భయభక్తులు కలిగియుండుట వలన జ్ఞానానికి మూలమగు ను అనే వాగ్ధానం నెరవేరునట్లు జ్ఞానాత్మ వివేకంతో మాట్లాడు ధన్యత ఇచ్చారు. ఆమె సంప్రదింపులు ప్రార్థనలు అనేకులకు ఆదర్శంగాను, ఆశీర్వాదకరంగా ఉండేవి. నా కుమారునికి శ్రావ్యంగా పాటలు పాడే వరం ఉంది. ప్రవచనాత్మకంగా ఉత్తమురాలైన నా భార్య 2007 సం॥లో తాను ప్రేమించిన దేవుని సన్నిధి చేరింది. నా భార్యను గురించి అనేకులు ఘనమైన సాక్ష్యమిచ్చారు. ప్రభువు నేను నా ఇంటివారు. యెహోవాను సేవించే ధన్యత ఇచ్చి దీవించారు. ఎన్నిక లేని నన్ను ఆయనకు ఇష్టమైన సాక్షిగా నేడు జీవింపచేస్తున్నారు. అనేక గ్రామాలలో సేవ చేయాలని ఒక వ్యాను కొనాలని నా ఆశ. నా కొరకు ప్రార్థన చేయండి. ఈ సాక్ష్యం చదువు మీరంతా దీవెనలు పొందాలని నా ప్రార్థన. ఆమెన్.

# 28. అసాధ్యాలన్నీ సుసాధ్యం చేసి నా జీవితాన్ని ఉన్నత స్థితిలో ఉంచి ప్రభువుకు నమ్మకమైన సాక్షిగా నిలిపారు

**డాక్టర్ శకుంతల, హైదరాబాద్**

"యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా నున్నదా?". ఆది 18:14



పరిచయము - ప్రభువు కృప వల్ల నేను నా సాక్ష్యము వెల్లడిచేయు ధన్యత ఇచ్చిన నా రక్షకునికి కృతజ్ఞాతాస్తుతులు చెల్లించుచున్నాను. నా పేరు శకుంతల మా నాన్నగారు హైందవులుగా ఉండి క్రీస్తును రక్షకునిగా అంగీకరించి భక్తసింగ్ గారు స్థాపించిన హెబ్రోను సహవాసంలో సభ్యుడుగా మంచి విశ్వాసిగా జీవించారు. మంచి భక్తి గల జీవితం యుక్త వయసు నుండి ఈనాటి వరకు 96 సం॥ల వయసు ముదిమి వరకు క్రీస్తుకు సాక్షిగా జీవిస్తూనే ఉన్నారు. బాల్యంలో మమ్ములను క్రీస్తు ప్రేమలో పెంచారు.

ఆయన పేరు టి.వి. రత్నం గారు క్రీస్తును నమ్మి బాప్తిస్మం తీసుకొని వాక్యం ప్రార్థన సహవాసంలో ఉండుట మాకు ఆదర్శంగా ఉండేది.

నా రక్షణ అనుభవం నడిపింపు:

నా బాల్యం నుండి సంఘంలో సండే స్కూలులో వాక్యం కంఠత పెట్టుట ప్రార్థించుట క్రమంలో జీవిస్తూ యవంలో ఉండగా యవ్వనస్థులకు ఏర్పాటు చేయబడిన ప్రత్యే కూటములకు మమ్ములను ప్రోత్సహించగా యూత్ మీటింగ్‌కు వెళ్ళాను. నేను 10వ తరగతి వరకు ఆర్.సి.యం స్కూల్ సెయింట్ ఆంథొనిలో చదివినపుడు మాకు గ్రేస్ టీచర్ ఉపాధ్యాయినిగా ఉండేవారు. వారి పోదరుడు బాబు గంటా యవ్వనంలో క్రీస్తును నమ్మిన యవ్వనస్థులకు

మంచి హెచ్చరికలు మెళకువలు నెర్పేవారు. ఒక సారి యూత్ మీటింగ్‌లో బాబు గంటా గారు ప్రసంగించగా విన్నాను. మత్తయి 10:32 వాక్య ధ్యానం నా హృదయనికి తాకింది.

“మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోక మందున్న నా తండ్రియెదుట నేనును ఎరుగనందును”. మత్తయి 10:32 ఈ వాక్యం నన్ను రక్షణానుభవానికి నడిపించింది. ఆ నాటి నుండి నేటి వరకు అదే రక్షణానందంలో నిలిచి యున్నాను. నేను 10వ తరగతి వ్రాయగానే తప్పకుండా ఉత్తీర్ణురాలనవుతానని ఆ నిరీక్షణతో దగ్గరలో ఉన్న కాలేజిలో మా తల్లిదండ్రులు సీటు సంపాదించారు కానీ గణితంలో మార్కులు తక్కువగా వచ్చాయి. రిజల్ట్ చూచి కృంగి పోయాను. మా తల్లి ప్రేమ గొప్పది నన్ను చాలా ఓదార్చింది. ప్రభువును కన్నీటితో ప్రార్థించగా నాకు ఒక వాగ్దానమిచ్చారు. దేవుడు అబ్రహాముతో చేసిన వాగ్ధానం

“నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును నిశ్చయముగా నిన్ను విస్తరింపజేతును అని చెప్పెను. ఆ మాట నమ్మి అతడు ఓర్పుతో సహించి ఆ వాగ్దానఫలము పొందెను”. హెబ్రీ 6:14-15

ఊహ తెలియని రోజు నుండి ఈ వాగ్ధానం కొరకు ప్రార్థించేదాన్ని నాతోటి వారు కాలేజిలో చేరుతుండగా నేను దు:ఖంలో భాధను సహించుట కష్టమయింది. అబ్రహాము శారాలకు సంతానం అసాధ్యమైన తరుణంలో బాగు చేసిన దేవుడు నాకెట్టి సహాయం చేయగలడో అని ఆశతో ప్రార్థించాను. నెల రోజులు నిరీక్షణతో కన్నీటితో మొఱ్ఱపెట్టాను. శారాకు బిడ్డనిచ్చి ఆశ్చర్య పరచిన దేవుడు నాకు మేలు చేయగలడని నమ్మాను. ప్రార్థనలకు జవాబిచ్చు నా రక్షకుడు రిజల్ట్ వచ్చిన ఒక నెల తరువాత చూడగా మార్కులు పాస్ అయినట్లు తెలిపి పరీక్ష వ్రాయనవసరం లేదని తెలిపారు. అది నా కొరకు

దేవుడు చేసిన నిర్ణయమని నమ్మి ఆనందంతో దేవుని స్తుతించి ఘనపర్చాను. ఇంటరులో చేరాను తెలుగు మీడియం చదివిన నేను ఇంటరులో పాస్ అయ్యాను మెడికల్ ఎంట్రెన్స్‌లో సీటు పొందుట అద్భుతమే. నాకు డాక్టరు చదువాలన్న కోరికను బట్టి అప్లికేషన్ తీసుకొను సమయంలో మరలా ఇదే స్థలంలో చదివే ధన్యత కావాలని దేవుని ప్రార్థించాను. నేను చేసిన ప్రతి ప్రార్థనకు స్పష్టంగా జవాబు పొందు కృపనిచ్చారు. సమర్థవంతంగా డాక్టరు కోర్సు పూర్తి చేశాను. గైనకాలజిలో డిప్లొమా డిగ్రీ పొందాను. గవర్నమెంట్ ఆసుపత్రిలో డాక్టరుగా చేరాను. అనేక ప్రాంతాలలో ఉద్యోగం చేయవలసి వచ్చింది. నేను నా రక్షకుని సన్నిధి ఏ నాడు దూరం చేసుకోలేదు. బాగా ప్రార్థించేదాన్ని, ప్రతి చోట సాక్షిగా ఉండేదాన్ని ప్రతి ఆసుపత్రిలో ఇన్‌చార్జిగా నన్ను ఉంచేవారు. నా క్రింద పని చేయు ఉద్యోగస్థులలో కొందరు అసూయపడేవారు. అంతే కాదు ఆడదాని పెత్తానంలో పని చేయవల్సి వస్తుందని సణిగేవారు. ఇబ్బంది కలిగించేవారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పని చేయు రోజులలో ఎన్నో అడ్డంకులు విమర్శలనెదుర్కొనగా భారంతో ప్రార్థించాను. ప్రభుత్వం వారి నుండి హెచ్చరికలు వచ్చాయి. ఆఫీసర్లను బాధించరాదని హెచ్చరికలు పంపారు 6 నెలలు అదనముగా ఉంచారు. అద్భుత రీతిగా మరొక డాక్టర్ యం.డి చదివి ప్రొఫేసరుగా పని చేయుచుండగా నన్ను వివాహము చేసుకున్నారు. మాకొక కుమార్తె కలిగింది. భక్తిలోనే పెంచాము, ఇంజనీరింగు విద్య కారుణ్య దినకరన్ గారి సంస్థలో చదివే భాగ్యం లభించింది. నేడు మెల్‌బోర్న్‌లో ఉన్నత విద్యను కొనసాగిస్తుంది. ఎన్నో శ్రమలు శోధనలు ఎదుర్కొన్ననూ మోకరించి ప్రార్థించేదాన్ని కీర్తనలు 145లో ఆయనకు నిజముగా మొఱ్ఱపెట్టువారికి దేవుడు అతి సమీపంగా ఉంటాడు. పసిపిల్ల వలె ప్రతి విషయాన్ని అడిగి పొందుకొనుట నాకు దినచర్యగా మారింది. నా ప్రతి ప్రార్థనను ప్రభువు ఆలకించి తగిన జవాబు ఇచ్చేవాడు. పని చేసిన ప్రతి

స్థలంలో దేవుడు నన్ను దీవించాడు. నాకు అబ్రహాము జీవితం, దావీదు జీవితం చాలా ఆదర్శంగా నిలిచింది. వారి విశ్వాసము నమ్మకం నాకు ఆదర్శంగా ఉండేది. ఆది 18, 19 అధ్యాయాలను ధ్యానించేదాన్ని నేను హిందువు బిడ్డగా కాకుండా క్రైస్తవ బిడ్డగానే నా కూతురును చదివించాను. మేమంతా క్రైస్తవులుగానే ఉండి చదవాలని ప్రార్థించాను. అనేక ఆత్మలను సంపాదించాలనే ఆకాంక్షతో జీవించాను, నేటికి జీవిస్తున్నాను. బైబిలు కోర్సులు కూడా చేశాను. యం.టి.హెచ్ పూర్తి చేశాను. వాక్య పరిచర్య చేయుటలో మెళకువలను పొందాను. ధైవ వాక్య పరిచర్య చేయుటలో మెళకువలను పొందాను. దైవ వాక్య ధ్యానం అత్యంత తృప్తిని కలిగించేది. కన్నీటితో ప్రార్థించుట వల్ల దేవుడు కనికరించి త్వరగా జవాబు ఇస్తాడని తెలుసుకున్నాను. నా రక్త సంబంధులను రక్షించి మంచి జీవితాలనిచ్చారు. అన్ని శ్రమలలో విజయమిచ్చారు. నిన్ను విడువను ఎడబాయను అన్నారు. ఎల్లప్పుడు ఆనందించాలని నేర్పించారు. శత్రువుల ముందు భోజనం పెట్టు అనుభవాలు ఎన్నో దయ చేశారు. నా తోటివారు రక్షణ పొందాలని సదా ప్రార్థించేదాన్ని అందరూ క్రమంగా కుటుంబ ప్రార్థనలు చేసుకోవాలని, క్రమంగా చర్చికి వెళ్ళాలని మంచి క్రైస్తవులుగా జీవించాలని కోరి ప్రార్థించేదాన్ని. వారంతా దైవ జ్ఞానం కలిగి ఉండాలని, అందరూ రక్షణ పొందాలని ప్రార్థించేదాన్ని. కీర్తన 73లో ఉన్నట్లు ఆకాశమందు నీవు తప్ప నాకెవరున్నారు, తరచుగా ధ్యానించే దాన్ని నాకున్న కష్టాలలో దేవుని ప్రార్థించగా వివేకమిచ్చారు. దేవుని ఎరుగని వారంతా కాలు జారే స్థలంలో ఉన్నారు. నీవు మంచిగా దేవుని చేతిలో ఆదరించబడుతున్నావమ్మా అని ఒక ఆంటీ గారు చెప్పారు. అన్ని ప్రార్థనలకు జవాబు పొందగలిగాను. ఆత్మను పొందుటకు ఆపేక్షించాలన్న వాక్యం నన్ను బలపర్చింది. భక్తసింగ్ గారి ప్రసంగాలలో ప్రతి వాగ్ధానం నమ్మాలని తెలిపారు. ఆత్మ మాట్లాడినపుడు ఆ స్వరం విని గొప్ప కార్యాలు

చేయగలమని ఎల్లపుడు దైవ వాక్యం వింటూ మంచి సాక్షిగా జీవించాలని ఆశ కల్గి యున్నాను.

ఒక సారి క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు పదవ తరగతిలో పాస్ చేసిన సంఘటనను గుర్తుకు చేశారు. ప్రతి దినము ఏయే పనులు చేయాలో ఎలా చేయాలో నేర్పించి నెరవేర్చేవారు. ఆయన చిత్తంపై ఆధారపడుట నేర్పారు. నా కన్నులలో ప్రభువు దర్శనం చూడాలని నాకు ఎంతో ఆశ ఉంది. నా తండ్రి వారంతా నీతి న్యాయములు జరిగించాలని నా ప్రార్థన.

నా యొద్ద నివసించునట్లు నమ్మకమైన వారిని నేను కనిపెట్టుచున్నాను. నిర్దోష మార్గమందు నడచువారు నాకు పరిచారకులగురు. ఈ మాట అబ్రహాము వల్ల నెరవేరింది. నమ్మకమైన వారిని కనిపెట్టుచున్నానని ప్రభువు తెలిపారు. నిందారహితముగా ప్రతి వ్యక్తి జీవించాలని దేవుని కోరిక అయియున్నది. అబ్రహాము నమ్మకమైన వాడని సాక్ష్యం పొందాడు.

నాకిష్టమైన పాట భావం నాకు ప్రియమైనది. నా జీవిత వారధియైయున్నది నీ చిత్తము సదా నెరవేర్చుట నా హృదయ తపనయైయున్నది.


నోవహు కూడా నీతిమంతుడుగా జీవించాడు. ఇంటి ముందు ఓడ ఎందుకు కడుతున్నావని అపహస్యం చేశారు. అయిననూ దేవుని మాట నమ్మి కట్టాడు. దేవోక్తి లేనిచో జనులు తిరుగుబాటు చేయుదురు.

నిత్యం దేవునినే చూడాలి లోకంవైపు చూస్తే ప్రార్థన సాగదు. బైబిలు వాగ్ధానాలను నమ్మాలి. అపుడే మనము ఆశీర్వదించబడి మన తరాలు దీవేనలు పొందుకుంటారు. నమ్మకత్వం అనేది నిబంధన చేసుకోవాలి. నేను నా జీవితంలో పొందిన ప్రార్థనా విజయాలు మీరు పొందాలని నా జీవిత ఆశయైయున్నది. ఎందరో నిరాశను ఎదుర్కొంటున్నారు. అసాధ్యాలు సుసాధ్యం చేయగల దేవునిని ఆశ్రయించాలి. కనిపెట్టి ప్రార్థించి దీవెనలు పొందాలి. వాక్య శక్తితో జీవించాలని నా నిరంతర ప్రార్థన. అందరం నిత్యత్వంలో గడపాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్

# 29. ఎన్నిక లేని గ్రామములో రైతు కుటుంబములో పుట్టి ప్రపంచం గుర్తించే కాన్సరు డాక్టరుగా క్రీస్తు నన్ను నిలిపారు.

**చిన్నబాబు దళివగిరి కర్నాటక**

"శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమిస్తున్నాను గనుక విడువక నీ యెడల కృప చూపు చున్నాను". యిర్మియా31.3



పరిచయము: క్రీస్తుప్రభుని మహాకృప మన అందిరితోనుండుగాక నా సాక్ష్యము ద్వారా దేవుడే మహిమ పర్చబడాలని నా ఆకాంక్ష. నా బాల్యామంతా అతి చిన్న పల్లెటూరిలో గడిపాను. కర్ణాటక లోని దవళగిరి అనే ఊరిలో 150 మంది మత్రమె నివసించేందుకు గ్రామములో చిన్న స్కూలు ఉండేది. నా ప్రాధమిక విద్యను ఆప్రాంతంలోనె ఆరంభించాను మట్టి రోడ్డు గల ప్రాంతం తాటియాకుల యిల్లు ప్రార్థించే తల్లి గల నేను గొప్ప ఐశ్వర్యవంతుడిగా తృప్తిగా జీవించాను. ఆగతం నుండి నేడు ప్రపంచము గుర్తించే గొప్ప ఆపరేషన్లు చేయగల కాన్సరు డాక్టరుగా, మాస్టర్ పీస్‌గా నన్ను బండరాయిని అందమైన శిల్పంగా మలచిన హస్తాలు స్తుతికి యోగ్యాలు. దేవుని చేతిలో నుంచిన చిన్న రోట్టెలు దీవించుటకు విరిచి ప్రార్థించి 5000 మందికి తృప్తి కల్గించిన క్రీస్తు నన్ను గుర్తించారు బాల్యంలో నాయింటిలో పేదస్దితిలో అమ్మ పెట్టిన ఆహారం భుజంచి మూడుకిలోమీటర్లు నడిచి స్కూలు చేరేవాడిని నాలాంటి అనామకుడిని ప్రముఖ డాక్టరుగా రాణించిన స్థాయికి దేవుని హస్తం చేర్చుటను బట్టి పౌలు వ్రాసిన మాటను నమ్ముతాను. ఎఫిసి 2.10 –

దేవుడు ముందుగా సిద్దపరిచిన సత్క్రియలు చేయటకై మనము క్రీస్తు యేసు

నందు సృష్టించబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము

మనం ఎలా జీవిస్తామో మనలో ఎట్టితలాంతులను దాచి ఉంచాడో, దానిని గుర్తించి సఫలత సాధించు స్థాయికి నడిపించే దేవుడికే తెలుసు. మనలోని ప్రతిభను వాడుకొనే అవగాహన, జ్ఞానమునందించేది దేవునియందని భయ భక్తులను బట్టి యేననియు, కేవలము తల్లి కన్నీటి ప్రార్థన, ఆమె యధార్థ జీవితము దేవుని మహిమ పర్చుట మాత్రమే ధ్యేయంగానున్న ఆమె గొప్ప ఆశయమేనని నా నమ్మకము. మా ఊరిలో పుట్టిన వారెవరికీ నావలె సదవకాశా లేమి కలుగలేదు. నన్నుకున్న ప్రభువు కీర్తనీయుడు. నేను నడిచి స్కూలుకు వెళ్లివచ్చి యింటి దగ్గర అమ్మ నాన్న పొలము పనిలో నిమగ్నమయివుండగా సహాయపడేవాడిని.

2010వ సంవత్సరంలో నాయిల్లు అతి పేదస్దితిలో వుండేది. చాల వినయంతో ఆరంభించిన నా జీవితము గడ్డి కోసి పశువులను పెంచి, ధాన్యం పండించే కుటుంబంలో నా తల్లి దండ్రులకు సహాయపడేవాడిని. నేనీ ఉన్నత స్థితిలో ఘనత నందుకొను స్థాయికి తెచ్చిన నా రక్షకుడు యేసు తర్వాత నా తల్లి కన్నీటి ప్రార్థనతో పాటు ఆ పల్లెటూరిలో నాలో ప్రతిభను మొదటిగా గుర్తించి ప్రోత్సహించిన నా పల్లెటూరి పంతులుగారు అని సాక్ష్యమివ్వ గలను. నా తల్లి హిందు స్త్రీగా నుంటూ క్రీస్తును నమ్మిన విశ్వాసుల ద్వారా సువార్త విని రక్షింపబడి సాక్షిగా మారి సువార్త పని చేయు మిషనెరీగా గణనీయంగా ఆ ఊరివారి రక్షణకై ప్రార్దించి సాక్ష్యమిచ్చి సువార్త బోధించిన గొప్ప బోధకురాలు. డిగ్రీ లేని మిషనెరీ అందరి మంచిని కోరే ఉత్తమ ఆదర్శ మహిళగా గుర్తింపు పొందింది. మొదటి సువార్తికురాలుగా తన బిడ్డలు గొప్పవారు ఐశ్వర్యంతో జీకించాలని కాక దేవుని మహిమ పర్చాలని ఆశించిన స్త్రీ. ఆ రోజుల్లో రాజీవ్ గాంధీ గారు ప్రతి గ్రామంలో విద్యావంతులు కావాలి, లేవాలనే సదుద్దేశంతో నవోదయ స్కూళ్లు స్థాపించారు. ఆయన ప్రధాన మంత్రిగా చేసి వున్న రోజుల్లో

తీసికున్న నిర్ణయం నాకోరకే దేవుడు స్థిరపరిచాడని నమ్మి స్తుతించి దేవుని ఘనపరుస్తాను నన్ను ఒక ఉత్తమ వ్యక్తిగా తీర్చి దిద్దుటకు మూడు రకాల శక్తులు సహకరించాయి. దేవుని కృప, తల్లి ప్రార్థన, పంతులుగారి గుర్తించు ప్రోత్సాహము నవోదయా స్కూలు నిర్ణయాలను చేసిన గవర్న మెంటు అని నా నమ్మిక. గవర్ణమెంటు నిర్ణయాలను కదిలించి నాకు ఉపకారం చేయుటకు దేవుడే నిర్ణయించారు. యివన్నీ గొప్ప శక్తినిచ్చాయి. ప్రతిభ సాధనానికి వనరులుగా తోడ్పడ్డాయి. ప్రతి వ్యక్తిని కూడా నావలె ఉన్నత స్థాయికి తేగల సర్వ శక్తిమంతుడని ఆ దేవుని అపార శక్తిని ఆశ్రయించి అతి వినయంతో దేవుని చిత్తానికిలోబడాలి అవిరామ కృషి, అకుంఠిత దీక్షా ఫలితాలే ప్రగతికి వెన్నెముకగా నిలుస్తాయి. ఒకరిని ఉన్నత స్థాయిలో నిలబడుటకు తగిన వనరులు వ్యక్తులు అన్నీ సమకూర్చు సమర్థత సృష్టికర్తకే గలదని నమ్మాలి నా డాక్టరు వృత్తి నాలో తృప్తి ఆనందం గమనించి ఎందరో ప్రశ్నిస్తారు. మనలో దాగిన ఆనందం దేవుడిస్తేనే లభిస్తుందని ధైర్యంగా సాక్ష్యము చెప్పగలను.

కేవలము క్రైస్తవ విలువలు, సుబోధలు ప్రార్దనా జీవితము వాక్యపఠనము మాత్రమె విజయ పరంపరలనందుకోగలదు. విద్య, డబ్బు హెూదాపొందుట ప్రాముఖ్యము కాదు గాని యితరులలో మంచిని చూస్తూ, మంచిని పెంచుచూ, యితరుల క్షేమాన్ని కోరే ఉత్తమ ఆదర్శాలు మనిషి గుర్తింపు, ఘనత నిస్తాయని నమ్మాలి కేవలము డాక్టరుగా యితరుల కొరకు శ్రమించే డాక్టరుకు మంచి పేరు లభిస్తుందని నా నమ్మిక నా తల్లి కోరి ప్రార్దించినట్లు నేను కాన్సరు డాక్టరుగా నుంచినందుకు దేవునిని ఘనపర్చి మహిమ పర్చుచున్నాను. నేను నామకార్ధ క్రైస్తవునిగా డాక్టరు కోర్సుతో మొదటి సంవత్సరంలో అన్నీ ఉచితంగా లభించిన ఫలితంగా చదువుకొనే అవకాశాలు లభించాయి. క్రీస్తును నమ్మిన విశ్వాసుల సహవాసం ద్వారా క్రీస్తును స్వీయ రక్షకునిగా స్వీకరించి క్రీస్తు ప్రేమలో కొనసాగాను క్రీస్తే నాకు అండగా నిలిచారు

పి.జి చదవాలనే ఆశకల్గింది గానీ నా కుటుంబ పరిస్థితులనుబట్టి వెంటనె ఉద్యోగములోచేరి డబ్బు సంపాదించా లనే ఉచిత సలహాలు ఎందరో అందించారు. కర్నాటకలో నాకు మంచి ఉద్యోగము యిస్తామని అభయమిచ్చారు. ముఖ్యమంత్రిలో ముఖాముఖిగా ఇంటర్వ్యూ జరిగింది ప్రముఖ పొలిటికల్ వ్యక్తులను గూర్చి ప్రశ్నించారు. నాకు ఆరంగముతో పరిచయం తక్కువ గనుక వారి ప్రశ్నలకు జవాబు సరిగా యివ్వనందున నన్ను అపజయము పొందిన వ్యక్తిగా నిర్ణయించారు. ఉద్యోగమా ఉన్నత విద్య కావాలా అని దేవుని ప్రార్థించాను. అపొస్తలులో చెప్పిన మాట అపొ 1.18 భూదిగంతముల వరకు నాకు సాక్షులైయుందరు ఈవాక్యం ద్వారా నీతోసూటిగా మాట్లాడిన ప్రభుని వెంబడించాలని ఆశించాను. నాతోటివారు అన్నమాట ఏదనగా అందరమూ ఉద్యోగం చేసి డబ్బులు పంచుకుందాము. కాని నా బలము నా జ్ఞానము నా సర్వమూ ప్రభువే నన్ను నన్ను విదేశాలకు వెళ్లాలనే ప్రభువు తెల్పారు. యు.కె వెళ్లాలనే ఆఫర్ వెంటనె వచ్చింది.

విదేశాలలో నా ప్రతిభకు పదును పెట్టుకొని పనిలో నిపుణత పొందిన తర్వాత నా దేశానికి తిరిగి వచ్చి స్వకీయులకు సేవ చేయాలనే నా నిర్ణయము గనుక ప్రభుని ప్రార్థించి వినయంగా అడిగాను ఒక్క అవకాశము కల్గించండి ప్రభువా అని ప్రార్థించగా కామినేని ఆస్పత్రిలో కాన్సరు డాక్టరుగా నా వృత్తిని ఆరంభించాను విదేశాలకు వెళ్లినను తిరిగి వచ్చి స్థానికంగా నేను కోరిన ప్రాంతంలోనె సేవ కొనసాగించుచున్నాను. సొసైటిలో కొన్ని రాజీపడి జీవించే తరుణాలుండేవి. మద్యం త్రాగమని బలవంతం చేసేవారు నా నెటవర్కు అంతా క్రీస్తే, ఆయనకు సాక్షిగా జీవించుట తప్ప మరే విషయాలలో రాజీపడలేదు. త్రాగలేదు. నా విలువలు నా ఆశయాలనెన్నడూ దూరం చేసికోలేదు. యోసేపు, దానియెలు, షడ్రక్ అబెద్నెగోలు మరణమునకైనా సిద్ధపడి దేవుని కోరకు సమాజంలో సాక్షులుగా స్థిరపడ్డారు గనుక నేను కూడా క్రీస్తు కోరకు అన్ని

శోధనలను జయించాలని దృఢ సంకల్పము కల్గి నాటినుండి నేటివరకు విశ్వాసాన్ని కాపాడుకొని నాముందుంచబడిన పందెములో ఓపిగ్గా పరుగెత్తి విజేతను కాగల్గాను క్రీస్తుకు బలమైన సాక్షిగానె జీవించుచు అమ్మ ప్రార్థనల ఫలితంగా మహిమ పర్చుచున్నాను నేను చేరిన సంస్థలో నమ్మకంగా పనిచేయుట కారంభించాను నాకు దేవుడిచ్చిన జ్ఞానాన్ని ఒక ప్రత్యేక సంస్థను CLINSYNC (క్లిన్సింనీక్) స్థాపించాను. విదేశాలలో కూడ యిది ఆరంభించాను. ఈ సంస్థ ఆదర్శాలన్నీ క్రీస్తు అనే పునాదిపైననె ఆధారము కల్గియున్నాయి. చాలమంది ఆసక్తితో చేరి, కలిసి పని చేస్తున్నారు అమెరికాలో న్యూయార్కు బఫెలో కూడా వచ్చాను. అక్కడ నేను చూచిన బోర్టుపై వ్రాయబడ్డ వాక్యాలకు చాల ఆకర్షింపబడ్డాను.

Perfection is our goal, excellence is our responsibility గమ్యము చేరుటకు పరిపూర్ణత కావాలి, అత్యంత సమర్దతతో ముగించుట మా బాధ్యత ఏ పని చేయువారైనా దీనిని ఆదర్శంగా ఉంచుకొనగలిగితే అపజయము దరికిరాదు. ఏ పనిలోనైనా ప్రతిభలో పరిపూర్ణత సాధించుటకు దేవుని నడిపింపు మాత్రమే సహాయపడునని దృఢంగా నమ్మాను నేను ఎంత విద్య నేర్చుకొన్ననూ నా ఖర్చు గవర్నమెంటు భరించేది. నాకున్న రిసోర్స్, మూల బలము క్రీస్తే. నానెట్వర్క్ యేసే అదే నా మూలాధారము దుబాయి, వియత్నాములో ఆరంభమై మాడవ ప్రాంతం అమెరికాలో స్థాపించిన సంస్థలో కోరుకున్న వారు చేసే పని చేస్తున్నారు గొప్పగా ప్రగతి గణనీయంగా కన్పించక పోయినా యిష్టపడి కలిసి పని చేసే వారుంటున్నారు.

మా సంస్థ ఆశయము

1) Aligning with God and prosper

దేవుని ఆశయాల కనుగుణంగా కృషి చేయుట

2) Enhancement of skills and receiving timely wisdom from

holy spirit మనలోని శక్తి సామర్థ్యాలన్నీ సమయానుకూలంగా పరిశుద్ధాత్ముని ద్వారా పొందుట

3) Prayer ప్రార్థన ద్వారా కొనసాగుట

More prayer more power, less prayer less power

ఎంత ఎక్కువగా ప్రార్థిస్తే అంత శక్తిని పొందగలము

ఎంత తక్కువగా ప్రార్థిస్తే అంత తక్కువగా శక్తి లభిస్తుంది

అసలు ప్రార్థన లేనిచో శక్తి శూన్యము నేను పని చేయు ఆస్పత్రిలో రోగులపై చేయి పెట్టి ఆపరేషను నిర్వహించు సమయంలో ప్రార్థించేవాడిని. ఒకసారి చాల పెద్ద ఆపరేషన్ చేయవలసిన సమయంలో ఒక స్త్రీకి గర్భసంచి తీసివేయు సమయంలో రక్తధార ఆగలేదు. కళ్లు చెదిరిపోయి రక్త సిక్తంగా వున్న అవయవాల మధ్య ఏమి చెయ్యలో తెలియని స్థితిలో మిగిలిన డాక్టరు ఈ కుర్ర డాక్టరు ఏమించేయగలడో చూద్దామని గమనించే వేళలో కన్నులెత్తి దేవుని సహాయమడిగి తలవంచి ఒకే ఒక కుట్టు వేయగల్గాను. నా దీన ప్రార్థన ఆలకించిన నా రక్షకుడు ఆరక్తధారను ఒకక్షణంలో ఆపాడు 12 సంవత్సాలుగా బాధపడిన స్త్రీ రక్తస్రావము ఆపిన క్రీస్తునాపట్ల చేయగలడు అని నమ్మాను. దేవుని రక్తము ద్వారా స్వస్థత రక్షణ సాధ్యమే దేవునికి అద్భుత శక్తి ఉంది అని నమ్మాను. మరొక సారి అకస్మికంగా ఆపరేషన్ చేయవలసి వచ్చినపుడు కత్తి పట్టి ఆరంభించే వేళలో మత్తు మందు యిచ్చే డాక్టరు వెంటనే డాక్టరుగారూ, మీరెపుడూ యేసు నామములో ప్రార్థించి ఆరంభించేయీ ఆపరేషన్ మర్చిపోయారా అని జ్ఞాపకం చేసారు అంతగా ప్రార్థన నా పరిచర్యలో ప్రాధాన్యత వహిస్తుందని ధైర్యంగా చెప్పగలను.

కృప కేంద్రమయిన పౌండేషన్‌లో కోన్ని అంశాలు వుంచాము.

1) సమాజాన్ని కలుపుకొనుట

2) క్రైస్తవ సిద్ధాంతాలు

3) క్రియాత్మక విశ్వాసము సేవ ద్వారానె జరుగుట.

4) మనవ్యక్తిత్వానికి నిజ పరీక్ష

5) బజారులో ప్రేమకనపర్చు క్రియలు చేయుట.

నేను ఒక మారుమూల గ్రామం నుండి పైకి వచ్చినందున ప్రతి గ్రామంలో కాన్సరు గూర్చి ఆరోగ్యం గూర్చి అవగాహన కల్గించు మంచి ఆశయంతో ఒక మొబైల్ బస్సును ఆరంభించి ఖాళి సమయాల్లో ప్రతి ప్రాంతానికి వెళ్లి వివరించుట వల్ల మంచి ఫలితానికి పొందాము. క్రీస్తు సువార్త ప్రకటించుట ప్రముఖ సన్నిధి మేమంతా అనుభవించి ఆనందించేవారము. హైదరాబాద్ సమిపాన ఇండ్యు కాన్సర్ ఆస్పత్రిని నిజామాబాదులో ఆరంభించాను. సమిపగ్రామస్తులకు ఉచిత వైద్య సహాయాన్ని అందిస్తున్నాము. యిది దేవుని చక్కని ప్రణాళికగా నమ్మి సాగిపోతున్నాము. ఆసత్రి ద్వారాలు అనేకులకు తెరిచి ఉంటున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ క్వాలిటీ వైద్యము చేయుట అవసరములో వారికి ఊరట కల్గిస్తూ మనస్సు శాంతినిచ్చే క్రీస్తుసన్నిధి రక్షణను అందించుటలో ఆనందిస్తునె దేవుని మహిమ పర్చుచున్నాను. దీనివల్ల సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి సహాయమందిస్తున్నాము. నా జీవితాశమమే మనగా మనకు సమిపంగానున్న వ్యక్తులను ప్రభువు పేర మన ప్రేమ, చికిత్స, ఆదరణ నందించడం జీవితం జీవిస్తూ క్రీస్తుకు సమిపస్తూలను చేయాలి. మన జీవితంలలో ఒక విలువైన జ్ఞాపకాన్ని ఆదర్శవంతంమైన జీవితంగా మన తర్వాత తరాలన్నీ స్ఫూర్తినిపొంది చిరస్మరణీయంగా లెగసీని మిగిల్చే జీవితాన్ని స్వతంత్రించుకున్న వాక్యము యెహోషువా 1:9 నేను నీకు ఆజ్ఞ యిచ్చియున్నాను కద నిబ్బరము కల్గి ధైర్యముగా నుండుము. దిగులు పడకుము జడియకుము. నీవునడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును ఈ అభయవాక్కులు నిరంతము నాకు అభయాన్ని యిస్తూ ఆనందాన్ని కల్గిస్తున్నాయి. ఒక సందర్భములో నావైద్యము చేయు రోగులలో

ఒకరు అతి ప్రమాద స్థితిలో నుండి వెంటి లేటర్లు పెట్టి మరణపు అంచులను చేరిన స్త్రీని చూచి చాల బాధ పడ్డాను అమ్మ, వైద్యపరంగా నిన్ను బ్రతికించే అవకాశాలు వైద్యులముగా సాధ్యము కాదని తెలుపుటకు చింతిస్తున్నాను. ఒక విషయము చెప్పగలను. నేను నమ్మిన యేసు సర్వశక్తి గలవాడు. మరణించిన వారిని బ్రతికించగలడు. నీవు యింటికి వెళ్లిపోవలసి ఉందమ్మా అని దు:ఖముతో తెల్పాను. ఆమె మరణించి భూస్థాపనకూడ చేసారని తలంచాను. మరి కొంత కాలానికి ప్రత్యేక కూటములో ప్రసంగించు వేళలో ఒక స్త్రీ ఆక్సిజన్ పెట్టుకొని శ్రోతల మద్యగా కూర్చొని ఉంది. నన్ను చూడగనె డాక్టరుగారూ నన్ను గుర్తించారా మరణము తప్పదని క్రీస్తును పరిచయం చేసారు కద ఆ క్రీస్తును నమ్మాను. ఆయన నన్ను బ్రతికించారు. ఆ క్షణం పరమానంద భరితుడనై చాల ఆనందించి దేవుని మహిమ పర్చాను.

ఆయన కృప నిరంతరముండుగాక. కాన్సరు వ్యాధి గురించిన సరియైన అవగాహన లేనివారికి వివరించి తెలుపుటలో ఆనందిస్తూన్నాను. సాదారణంగా మనలో కణాల విభంజనలో కణితులు ఏర్పడతాయి. వీటికి అదుపు ఉండదు. 100 పైగా కాన్సరలో రకాలున్నాయి వెంట్రుకలు గోళ్లు తప్ప అన్న భాగాలలో కాన్సరు రావచ్చు మొదటి రెండు స్టేజీలో కాన్సరును నయముచేయవచ్చు 3,4 స్టేజీలలో క్లిష్టంకాగలదు ఏ పరిస్దితి నైనా గమనించుకోవాలి దేవుని ప్రార్దించుట మరువరాదు చివరగా ఎన్నిక లేని అనామకుడనైననా జీవితంలో భక్తిగల తల్లి ప్రార్థన, పంతులు గారి నమ్మకము గవర్న మెంటు సహకారకు ఉచిత విద్య యివన్నీ నా కొరకు ప్రభువు ఏర్పరచి ఉన్నతస్థానంలో ప్రపంచం లో గుర్తింపు పొందిన డాక్టారుగా నిలిపిన క్రీస్తుకు నా జీవితాన్ని సంపూర్ణంగా సమర్పించుకొనుచున్నాను దేవునికే సదా మహిమ ఘనత కల్గుగాక ఆమెన్

# 30. స్వస్థపర్చు దేవుడు, దర్శనమునిచ్చి స్వరంతో మాట్లాడే రక్షకుడు నా ప్రభువైన యేసు క్రీస్తునే సదా సేవిస్తాను..

డాక్టరు. కృపా సముద్రం
శ్రీకాకుళము, ఆంధ్రప్రదేశ్

**యుగయుగములకు నీవే దేవుడవు నీవు మనుష్యులను మంటికి మార్చుచున్నావు నరురాలా తిరిగి రండిని నీవు సెలవిచ్చుచున్నావు.**

**కీర్తనలు 90 2-3**



పరిచయము – ప్రభుని నామములో మీకు శుభాకాంక్షలు. నేను క్రీస్తును నమ్మిన విశ్వాసిని. వృద్ధాప్యంలో నేను ఎదుర్కొన్న అద్భుత అనుభవాలను ప్రపంచానికి చాటి చెప్పాలని ఆశిస్తూ నా యీసాక్ష్యాన్ని వివరించుటకెంతో ఆనందిస్తున్నాను. నా బిడ్డలు మేము ప్రేమతో క్రీస్తును వెంబడిస్తూ గడుపుచూ నా అను భవాలన్నీ అందిరికీ వివరిస్తూవుంటాను. నా పేరు కృపా సముద్రము. నేనీ మధ్య చాల బలహీనమయిపోగా ఎన్నో వైద్య పరీక్షలపాలయ్యాను. ప్రభువును ఎక్కువగా ప్రేమిస్తూ ప్రార్థిస్తూ అతిసన్నిహితంగా జీవిస్తున్న సమయంలో ప్రభువు నాతో మాట్లాడే అనుభవాన్ని పొందాను. ఆఫీసులో నా పనులన్నీ ముగించుకున్నాను ప్రభువు సూటిగా నాకు నాలుగు రోజుల్లో క్రొత్త అనుభవాలనిస్తానని వాగ్ధానము చేసారు. నేను మరణకరమైన వ్యాధిని ఎదుర్కోనవలసి వచ్చింది ప్రభువా నీ సన్నిధికి వచ్చుటకు సంసిద్ధంగా వున్నానని ప్రార్థనలో చెప్పుకొని ప్రశాంతంగా నాలుగు రోజుల వ్యవధి కోసము ఓర్పుతో కని పెట్ట సాగాను. శ్రీకాకుళంలో వైద్య పరిక్షలతో పాటు హైదరాబాదులో పెద్ద ఆస్పత్రిలో అన్ని పరీక్షలు చేయించారు. చివరకు లింపోమా అని తేల్చారు. కేన్సరు వ్యాధిగా నిర్ధారణ తర్వాత ఆపరేషన్ వద్దనివారే నిర్ణయించారు. వృద్ధాప్యంలోనె బలహీనంగావున్నాను. కీమోథెరఫీ చేయాలన్నారు. దానివల్ల తలవెంట్రులకన్నీ కోల్పోతాను గాని కాస్త ఆరోగ్యంతో బ్రతకగలనని తీర్మానిం

చారు. సమ్మతించి కీమో తీసికొన్నాను. కాని రెండురోజులు గడిచింది. నా ఆరోగ్యము క్షీణించి కోమా స్థితికి దిగజారిపోయాను. ప్రభువు నాకు అద్భుత దర్శనాల నిచ్చి నన్ను ఎంతగానో ఆత్మీయంగా బలపర్చి ధన్యురాల్ని చేసారు. నన్ను డాక్టరు పరీక్షించి చూచినపుడు నాకు తెలివిలేదు. మాట్లాడే స్థితిలేదు. నాకు తెలియక నేను బట్టలన్నీ మార్చి ఆసత్రి బట్టలు తోడిగినపుడు చాల ప్రతిఘటించానని నాయింటివారు చెప్పగా ఆశ్చర్యపడ్డాను. నాకు తెలియలేదు. నేను అపస్మారక స్దితికిరాక ముందుగా నేను నా మేనకోడలితో చెప్పిన మాటలు నాకు గుర్తులేదు అమ్మా, క్రైస్తవునిగా జీవించుట సామాన్యము కాదు సత్రైస్తవునిగా జీవించుటలో 40 లేదా ఎక్కువ సంవత్సరాలుగా శ్రమలు ఎదుర్కోనాలి. అపుడే మన జీవిత యాత్రను ముగించగలము. నిజమే ఎన్నో యిరుకు దారుల గుండా పోవాలి ఈ లోకంలో హింస కల్గుతుంది. ధైర్యంగానె ఉండమని క్రీస్తుతెల్పారు అప్పటికే నా చేతికి చాల రంధ్రాలు చేసి అనేక ట్యూబులు పెట్టి వైద్యం చేయుట నాకు తెలుసు. అప్పటికే నాకు కేన్సరు వ్యాధి లక్షణాలన్నీ వున్నాయి. తెల్లకణాలు తగ్గిపోతున్నాయి. నా ఆరోగ్యస్థితి చాలా ఆంధోళన కరంగా వున్నదని నాకుమారుడు బంధువులంతా ఆందోళనతోనె ఉన్నారు. నేను అపస్మారక స్థితిలోనుండగా మా సంఘు విశ్వాసులు బంధువులంతా ఎలుగెత్తి ప్రార్థనలు చేయుటకారంభించారు.

పరలోక దర్శనం ప్రభువు చూపించారు

నా శరీరము చలనం లేని స్థితిలో పడివుండగా నా ఆత్మ పరలోకం చేరుట నేను ఆత్మలో చూడగల్గాను ఆక్షణంలో పొగమంచులో మరణదూత నన్ను సమిపించిన భావము కల్గింది నాకు విస్తారమైన జ్వర తీవ్రత కల్గి ఆస్పత్రి చేరాను. అది మాత్రమె నాకు గుర్తుంది నా శరీరము శవంగా మారుట అందరూ సమాధి కార్యక్రమానికి గుంపులుగా తరలి వచ్చుట, పాటలు ప్రతి ధ్వతి అంతా చూడగల్గుచున్నాను. రోడంతా ప్రజల సమూహము చేతి లెత్తి ఏడుస్తూ ప్రార్థించుచూ కన్పించారు. ఆతర్యాత నేను నా శరీరముతోనే ఊహాలోకి స్పృహలో పడ్డాను. ఉదయమయింది నేను చూచిన విషయాలన్నీ వివరించి నా కుమారునికి చెప్పగా, కరచాలనం చేసి ఆశ్చర్య పడి ఆనందించి ముద్దు పెట్టుకొన్నాడు. పదేపదే మగత నిద్రలో దర్శనాలు వస్తూనె ఉండేవి మరోక రోజు అందమైన దృశ్యాన్ని చూచి పరవశ మొందాను అతిసుందరమైన పరలోక


వర్ణనను మాటలతో చెప్పలేను. యోహాను ప్రకటన గ్రంథంలో చూచి చెప్పిన వర్ణనతో పోల్చగా అంత శృంగార నగరమది నా ఆత్మ చూచింది. అందాలనగరి నాకున్నది, అంతంకాదు సమాధి అని నమ్మిస్తుతించాను. నాకు అందంగా కన బడిన దృశ్యంలో సింహాసనంపై కూర్చుని యున్న అందమైన యువకుడు మహా తేజస్సుతో ఒక్కరే కూర్చొని యుండుట చూచాను. నన్ను రమ్మని చేతితో సైగ చేసి పిలిచారు నేను సంశయిస్తున్నానని గ్రహించి మెట్లుదిగి నన్ను చేరి చేతులు పట్టుకొని పైకి వేదిక మిదికి తీసికొని వెళ్లారు. ఎంతో ప్రేమ ఆప్యాయతతో నాతో మాట్లాడారు. ఒక సుందరమైన శాలువాను తీసికోని నాకు సన్మానము చేయునట్లు నాకు కప్పారు. నా ప్రార్దనలకు క్రీస్తుపట్ల ప్రేమకు ఆయన సేవ చేయుట కిష్టత చూపిన రీతిని బట్టి ఈ లోకంలో సన్మానము చేయుటకు ప్రతిగా ప్రభువే పరలోకంలో నాకు సన్మానము చేసి నీకు డాక్టరేటు అనే బిరుదును బహుకరిస్తున్నా నమ్మా అని చెప్పి, నీవు ఏ విషయంలో ఎంత మాత్రము భయపడరాదు. నేను నీతో వుంటానని అభయమిచ్చారు. అమ్మా, నీకు నేనే ప్రతి ఫలమిస్తాను. నేను నీకు సదా అండగా ఉంటానన్నారు. ఆక్షణము మెళకువ వచ్చింది. నా కుమారుడు నన్ను చూచి ఆలింగనము చేసికొని ముద్దుపెట్టి అభినందించాడు. నా పరిస్దితి ప్రాణా పాయములో మరణానికి చేరువయిందని గ్రహించిన స్వకీయులు బెంగుళూరు, కృష్ణా జిల్లా నుండి తరలి వచ్చేసారు. నా ప్రియులందరి కన్నీటి ప్రార్థనలన్నీ నన్ను సజీవంగా నిలిపాయి. అసాధ్యాలన్నీ సుసాధ్యమగుటకు కన్నీటి ప్రార్థనలకు మించిన ఆయుధము అతి శక్తి గలది. ఆప్రార్థనలన్నీ మనస్సుతో స్వచ్ఛమైనరీతిగా హృదయ పూర్వకంగా చేయాలి. అలా చేసిన ప్రార్దనలన్నీ వీడియో తీసి నేను బాగయిన తర్వాత నా కొరకు కార్చిన కన్నీళ్లను ప్రార్థనను నాకు చూపించారు. ఆ కన్నీటి ప్రార్దనల ఫలితముగా దేవుడు తన నిర్ణయము మార్చు కున్నారు. ప్రభువు నాతో తరుచుగా మాట్లాడే వారు. క్రీస్తు చేసిన కొండ మిద ప్రసంగంలో హృదయ శుద్ధిగలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు యదార్దవంతులను బలపర్చుటకు దేవునికన్నులు సంచారము చేస్తాయని నేను ధృఢంగా నమ్ముతాను. ఒక రోజు దర్శనంలో నన్ను ప్రభువు ప్రశ్నించారు. అమ్మా నీకేమి కావాలి దేవుని నిర్ణయాలు మారాలంటే విజ్ఞాపన ప్రార్థనలు కావాలని నాకు అర్థమయింది. ప్రభువా తండ్రితో నీవు విజ్ఞాపన చేసినట్లు నాకు కూడా

విజ్ఞాపనాత్మ యివ్వండి. అని అడిగాను నన్ను ఆహ్వానించి వేదిక పై కూర్చుండబెట్టారు. ప్రపంచములో అనేక ప్రాంతాలు ప్రదేశాలు వ్యక్తులన్నీ చూపించారు. వాటిలో వ్యభిచారము, మద్యము త్రాగువారు అక్రమము చేయు వారంతా భయంకర పాపంతో నిండినందున ఆ భారము నా పై ఉంచారు నా ప్రార్ధన విజ్ఞాపన దేవునికి యిష్టమయి అంగీకారంగా వున్నాయని నమ్మాను. యిారీతిగా కొన్ని దినాలు గడిచాయి శ్రీకాకుళం నుండి హైదరాబాద్ వచ్చి పరీక్షలన్నీ తిరిగి చేయించుకున్నాను. గతంలో చూచిన రోగా లేమి నాలో లేవని చూచిన రిపోర్టు గమనించి డాక్టరు నోరు తెరచారు చాల ఆశ్చర్యపడ్డారు. ఆ డాక్టర్లంతా ఈ కృపా సముద్రం గారికి మెంటల్ స్ట్రెంగ్త్ చాల ఎక్కువ మనో నిబ్బరము బలము చాల అధికంగా వున్నందున తీట్టుకున్నారు అంతేకాదు, ఆధ్యాత్మిక బలము కూడా చాల ఎక్కువగా వున్నదని అందరము గ్రహించాము. శ్రీకాకుళం డాక్టరు కుమారుడు కూడా నన్ను చూచినా రిపోర్టులు చూచి యింత మనోబలం గలస్త్రీ నినేనెన్నడూ చూడలేదు. భయంకర వ్యాధి నుండి సంపూర్ణంగా స్వస్థత పొందిన అద్భుతాన్ని చూచాను యిది దేవుని వల్ల మాత్రమె సాధ్యమని ఒపుకున్నారు. నా రిపోర్టులు గతంలో చూచినవారు తర్వాత స్వస్థత పొందాక చూచి దేవుడు స్వయంగా కన్పించి నాతో సంప్రతించిన వివరాలన్నీ తెలుసుకొని అవాక్కయ్యారు. దేవుని స్తుతించారు. వారి విశ్వాసము అధికమయింది. నేను మరణించి తిరిగి సజీవురాల్ని చేసిన దేవునికి సదా సజీవసాక్షిగా నున్నాను. నేను నమ్మిన దేవుడు ఆశ్చర్యకరుడు ఆలోచన కర్తా బలవంతుడైన ప్రభువు నిత్యుడగుతండి, సమాధాన కర్తా, ఆయనే నా ప్రియ రక్షకుడు. సదా నా ప్రభువునే సేవిస్తాను కీర్తిస్తాను, ప్రేమిస్తాను. ఆయన సన్నిధిలో మోకరించి ఆయన నా మాన్ని సదా స్మరిస్తాను అట్టి గొప్ప దీవెన చదవరులందరూ పొందాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్

# 31. క్రీస్తును వెంబడించు గొప్ప భాగ్యమిచ్చి ఘనమైన దైవ పరిచర్య ఇచ్చి ఘనంగా వాడుకుంటున్న క్రీస్తుకే మహిమ కలుగును గాక.

పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంత ముల వరకును నాకు సాక్షులైయుందురు. అపో 1:8

**రూఫస్ భీమనపల్లి,అమెరికా/ వర్జీనియా**



పరిచయము – ప్రభువు నామమములో వందనములు. నా బాల్యం క్రైస్తవ కుటుంబంలో ఇండియాలో జన్మించాను. విద్యాభ్యాసం 10వ తరగతి వరకు మెథడిస్టు ఇంగ్లీష్ మీడియం స్కూలులో చదివాను. వెస్లి కాలేజిలో కామర్స్‌లో చేరాను. 1993లో క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. యవ్వనంలో క్రీస్తును రక్షకునిగా స్వీరించి ఆయన సేవ చేయాలన్న గొప్ప ఆశయంతో మెథడిస్‌ట యూత్ సహవాసానికి ప్రెసిడెంటుగా సేవలందించాను. బైబిలు జ్ఞానం పొందాలనే తపనతో వేదాంత కళాశాలలో చేరాను. బ్యాచిలర్ ఆఫ్ థియోలజి మెన్ననైట్ బ్రదరన్ సెంటినరీ కాలేజిలో పూర్తి చేశాను. దేవుని పిలుపు మేరకు నమ్మకంగా ఇష్టంతో బైబిలు జ్ఞానం పొందాలని కోరి ఆ కోర్సు చేస్తూ చాలా ఆనందించాను. ప్రభువు మార్గాలు తెరిస్తే ఎవరు మూయగలరు. హృదయ వాంఛను బట్టి విదేశాలలో థియోలజీ చదివే అవకాశం లభించింది. బొల్టిమోర్ అమెరికాలో చదివాను. చదువు మొత్తం పునాదిగా చేసుకొని ఆత్మీయ జీవితంలో ఎదుగుటకు విశ్వాసం పెంపొందించుటకు సహాయపడునని నమ్మాను. ప్రభువు నమ్మకమైన విశ్వాసులకు అధిక బాధ్యతలను ఇస్తాడు. నా పాస్టరు జీవితంలో మొదటిగా ఇండియాలో ఫెయిర్‌వ్యూ మెథడిస్ట్ చర్చిలో సేవ చేయు ధన్యనిచ్చారు ఆ తరువాత అమెరికాలో ఔట్‌రిచ్ మినిస్ట్రి, లేహిల్ కమ్యూనిటి చర్చి మరియు

మెక్లిన్ బైబిలు చర్చిలో వ్యక్తులకు సువార్త బోధించు పని సమర్థవంతంగా నిర్వహించు ధన్యతనిచ్చారు. 2001 సం॥లో డికను పదవి స్వీకరించి 2003లో బిషప్ రిచర్ఫ్ స్పైడరుగారు అప్పట్లో ఫ్రీ మెథడిస్ట్ చర్చి నార్త్ అమెరికా గారిచే అభిషేకం పొందాను. ఇండియాలో కూడా ప్రభువు గుర్తింపుట పరిచర్య నిచ్చారు. రామానుజ అవార్డు బాగా ప్రసంగం చెప్పగల బోధకులకు అందించే గుర్తింపు దేవుని ద్వారా పొందాను. గతంలో కీ.శే. వి. కె. రూఫస్ గారు మెన్ననైట్ బ్రదరన్ సెంటినరీ కాలేజి ప్రిన్సిపాల్ గారు ఈ అభినందన జరిగించారు. శంషాబాద్ ఇండియాలో జరిగింది. ప్రముఖ ప్రసంగీకుడు గొప్ప పేరున్న దైవ జనుడు రవి జెకర్య గారు ఆదర్శంగా వారి ప్రసంగాల ద్వారా స్ఫూర్తిని పొందాను. హైదరాబాదులో జరిగిన సదస్సు క్రైస్తవ్యం ప్రత్యేకత గలది అనే అంశంపై జరిగింది. ఆత్మీయంగా గొప్ప మేలులు పొందాను

వర్జీనీయాలో సేవ ఆరంభము :

లోకాశలకతీతంగా దేవుని ప్రేమిస్తూ సేవిస్తూ అంచెలంచెలుగా వివిధ సేవా కార్యక్రమాలలో ఆసక్తితో లీనమగుట వల్ల 2005వ సం॥లో దైవ దర్శనం పొంది ఇండియాలో క్రైస్తవులు క్రైస్తవేతరులు వర్జినీయాలో తెలుగు ఆరాధన సమవాసం ఆరంభించు భాగ్యం కలిగింది. ఆరంభంలో 2 లేదా 3 కుటుంబాలతో ఆరంభమయింది. నేడు 70 కుటుంబాలుగా సమకూడి సత్యారాధనలో పాల్గొనుట గుర్తింపు పొందుట దేవుని కృపయే. దేవుని పరిశు ద్ధాత్మ నడిపింపు ద్వారా క్రైస్తవ విశ్వాసంలో స్థిరులుగా నిలిచి దేవుని ప్రేమించి ఆరాధించి ఆనందించాలనే ఆశయంతో సదా కృషి చేయుటకు సంసిద్ధుడనై యున్నాను. దేవుని సేవ చేయుటకు ప్రార్థనలో సిద్ధపాటు అవసరం దేవుని చిత్తానుసారంగా చేయాలి. వ్యక్తిగత అవసరాలు ప్రార్థనా అవసరాలు తెలిసికొని వారిని ప్రోత్సహిస్తూ వారితో ప్రార్థిస్తూ గృహ దర్శనాల ద్వారా వారిని ఆత్మీయతలో నిలబెట్టుటయే నా పరిచర్య ప్రధాన అంశమైయున్నది. నా సహవాసంలో సమకూడిన క్రైస్తవ విశ్వాసులకు ఆత్మీయ బలాన్ని అందించుట ద్వారా నాలో అంచంచల విశ్వాసం, ఆశయాలు ఆకర్శించుట వల్ల ప్రతి వ్యక్తి

నన్ను ప్రేమిస్తూ గౌరవిస్తూ నా మాటలు యథా ప్రకారంగా నిర్లక్ష్యంగా వినుట గాక శ్రద్ధతో వింటూ వాక్యానుసారంగా జీవిస్తూ అనేకులకు ఆదర్శంగా జీవించుటను బట్టి నా సేవను దేవుడు అంగీకరించుచున్నారన్న నిశ్చయతతో ప్రోత్సాహంతో సేవలో కొనసాగుతున్నాను.

నా వ్యక్తి గత జీవిత వివరాలు:

నా యవ్వన కాలం నుండి జీవితాన్ని యేసుకే అంకితం చేసి సేవిస్తూ నాకు తగిన భార్య కావాలని ప్రభువును ప్రార్థిస్తూ ఉండే రోజులలో నా ప్రార్థన ఆలకించి మమతరాయ్ క్రీస్తును రక్షకునిగా అంగీకరించి దినకరన్ కారుణ్య కాలేజిలో ఐ.టి. ఉద్యోగిగా తర్ఫీదు పొంది, మాస్టర్ డిగ్రి బ్రాడ్లే విశ్వ విద్యాలయంలో చేసిన స్త్రీగా మంచి సేవా దృక్పథము కలిగి తలాంతులు గల విశ్వాసిని నాకు భార్యగా ప్రభువందించారు. స్త్రీల కొరకు ప్రత్యేక కార్యక్రమాలు నేడు నేర్పుగా నిర్వహిస్తుంది. ఇద్దరం కలిసి ప్రార్థన ఆరాధనలలో ఘనంగా వాడబడుచూ దేవుని సేవించుట మా భాగ్యంగా భావిస్తున్నాము. ప్రభువు మాకు ఇద్దరు అమ్మాయిలను సంతానంగా ఇచ్చారు. ఎలియానా, యాషెల్ మేము మా కుటుంబమును నిత్యం సేవిస్తాము. ప్రస్తుతము సేవిస్తున్నామని ధైర్యంగా చెప్పగలను. క్రీస్తు కేంద్రంగా ఉండే సంఘముగా నేను పని చేయు సంఘం తీర్చిద్దిబడాలని కృషి చేయుచున్నాను. 2012వ సం॥లో బైబిలు ఆదారంగా సజీవంగా నిలిచే సాక్ష్యమిచ్చే సభ్యులు కేవలం దేవుని చిత్తం స్పష్టంగా తెలుసుకోవాలని కోరుకుంటున్నాము. ఆ రీతిగా ప్రార్థిస్తునే ఉన్నాము. సంఘస్తులలో ఐక్యత సమాధానం నెలకొల్పేలా కృషి చేస్తున్నాము. పరిశు ద్ధాత్మ ఉనికిలో ఆరాధనలను నిర్వహిస్తున్నాము. ఆది సంఘం వంటి ఆత్మ పూర్ణులుగా జీవించాలనేదే మా తపన. సంఘ కార్యక్రమాల ద్వారా క్రీస్తుకే ప్రాధాన్యతనిచ్చి ఆయనను ఎత్తి చూపిస్తూ మహిమ పర్చుచున్నాము. మా సంఘస్తులంతా నన్ను ప్రేమతో అభినందిస్తారు. మంచి కాపరిగా సేవ చేస్తున్నాను. కౌన్సిలర్‌గా సంప్రదించే నేర్పు దేవుని నుండి పొందాననియు మంచి మిషనరీగా సేవ చేస్తూ సువార్తికునిగా జీవిస్తున్నాను.

అందరికి మాదిరికరమైన కుటంబంగా జీవించగల్గుట ప్రభువు దయగా భావిస్తున్నాము. ప్రతి వ్యక్తిని యోగ్యమైన విశ్వాసిగా తీర్చి దిద్దుటలో దేవుడు సహాయపడుచున్నారు. నా కాలమును వెచ్చిస్తూ కొన్ని ఇబ్బందులను అధిగమిస్తూ సేవలో సాగిపోతున్నాను. వివిధ ప్రాంతాల వారు కొందరు హిందువులు స్నేహితుల ద్వారా సంఘమునకు వచ్చి సహవాసం కోరి క్రీస్తును అంగీకరించి మంచి సాక్షులుగా మారుట ఆనందం కలిగిస్తుంది. ఉపవాస ప్రార్థనలు, బాప్తిస్మ సిద్ధపాటు తరగతులు, ఉదయకాలంలో విజ్ఞాపన ప్రార్థనలు, బహిరంగ సువార్త సేవకై సంఘం మొత్తం 200 మంది ఏక ప్రేమతో క్రీస్తును ఘనపర్చి ఆరాధిస్తున్నాము. చిన్న పిల్లలకు సండేస్కూలు బోధన, యవ్వనస్థుల కూటములు, బైబిలు స్టడీ తరగతులు, సంపూర్ణ రాత్రి ప్రార్థనలు, పెనుయేలు ప్రేయర్ సెల్‌లో వాక్య బోధన, మొదలగు కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నాను.

ప్రతి వ్యక్తి వాక్యములో పరిజ్ఞానం గలవారై యుండుటకు ప్రతి వ్యక్తి సువార్త బోధించి సాక్షులుగా ఉండుటకు సమర్థులు కావాలని ప్రార్థనపూర్వకంగా నడిపించుట ప్రభువు నాకిచ్చిన గొప్ప ధన్యతగా భావించి స్తుతిస్తున్నాను. ప్రతి వ్యక్తిని దేవుని రాజ్యానికి వారసులగుటకు తర్ఫీదునిచ్చుటలో నా సంఘం సహకారంగా నిలుస్తున్నందుకు దేవుని స్తుతిస్తున్నాను.

గతంలో సామాన్య స్థితిలో దేవుని ప్రేమించి ఘనపర్చి సేవా దృక్పథంతో చిన్న సేవగా ఆరంభించిన నన్ను అమెరికాలో విభిన్న ప్రాంతాలలో విభిన్న మతస్తుల మధ్య ఏకమై క్రీస్తే నిజ రక్షకుడని చాటి చెప్పు గొప్ప విశ్వాసులుగా తీర్చి దిద్దే కాపరిగా నన్ను రూపొందించిన క్రీస్తుకు నా వందనాలు. మీ అందరికి దేవుని దీవెనలు నిండుగా లభించును గాక. ఆమెన్

# 32. భక్తి వాతావరణంలో పెరిగిన నేను సమయపాలలో అనేకుల క్షేమము కాంక్షించే ప్రముఖ ఉద్యోగి నా ప్రభువు దీవించారు

విద్యా స్రవంతి, హైదరాబాదు

యెహెూవాయందు భయభక్తులు కలిగియుండుటయే జ్ఞానమునకు మూలము పరిశుద్ధ దేవుని గూర్చిన తెలివియే వివేచనకు ఆధారము సామెతలు 9.10



పరిచయము - క్రీస్తుప్రభువు అద్భుతమైన జ్ఞానం గల దేవుడని నమ్మి ఆయననే సదా స్తుతించి కీర్తించుచు మహిమ పర్చు భాగ్యము పోందాను. క్రీస్తును విశ్వసించిన వారి జీవితాలలో నేడు గోప్పకార్యాలు చేయు సమర్థతనిచ్చు అనేకులకు ఆశీర్వాదకరంగా జీవించు ధన్యత నివ్వగలరని నా కుటుంబమే గోప్పసాక్ష్యముగా నిలిచింది. హైదరాబాదు పట్టణములో ప్రముఖ వ్యక్తిగా ఎన్నికైన నేను క్రైస్తవ సమాజానికి ఉపకారిగా నియమించిన క్రీస్తుకేస్తుతి కల్గుగాక నా బాల్యము మంచి విలువలున్న భక్తిగల తల్లి దండ్రులకు, గోప్ప విద్యావంతు లైన వారి పెంపకములో పెరిగే ధన్యత నా ప్రభువు నాకిచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో శ్రీ.డి. విజయంగారు జియాలజీ ప్రొఫెసరుగా పని చేసి రిటైర్ అయ్యారు. అమ్మగారు చింతామణి విజయంగారు కాలేజీ ప్రిన్సపాలుగా ఉన్నత పదవిని చేపట్టి పదవీ విరమణగావించారు.

నా జీవితమంతా హైదరాబాదులోనె గడిపాను. పి.హెచ్.డి పట్టా అధిక ప్రగతితో సాధించాను. నాకు నలుగురు అమ్మాయిలు ఒక బాబు కల్గారు. నా భర్త విజయ కుమార్ గారు చార్టెడ్ అంకౌంటెంట్‌గా విద్యను పొంది గోప్ప పరిచర్యలను స్వీకరించి అనేక వ్యాపారాలలో లీనమై, ఎన్నో విద్యాసంస్థలను స్థాపించి 6 వేల పనివారికి అధికారిగా సమర్థవంతంగా నడిపిస్తున్న ప్రతిభమేము సదా సేవించే ప్రభువు దయవలనని ధైర్యంగా సాక్ష్యమిస్తాను

గొప్ప ప్రార్థనా జీవిత క్రమములో నా కుటుంబము నడిపించుకోగల్గుచున్నందున, భళా నమ్మకమైన మంచి దాసురాలా అని ప్రభువు అధిక బాధ్యతలనందించారు. కార్పోరేషన్‌లో ప్రతి నిధిగా ఏకగ్రవంగా పోటీలేకుండా ఎన్నుకోబడ్డాను పువ్వుపుట్టగానె పరిమళిస్తుందన్నట్లు బాల్యం నుండి నాయకత్వ లక్షణాలు కల్గియుండుట చేత ఎన్. ఎయస్.ఎయస్. కార్యక్రమాల్లో లీడరుగా ఎన్.సి.సి ప్రోగ్రాములో, యూత్ లీడరుషిప్‌తో పాటు చర్చి కార్యక్రమలో చురుగ్గా పాల్గోనే దాన్ని వృత్తిరిత్యా సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజీలో లెక్చరర్‌గానె స్థిరపడ్డాను. 20వ ఏట వివాహముతో పాటు ఒక బిడ్డకు తల్లినయ్యాను. గృహములో కార్యక్రమాలు చూచుకుంటూ, కాలేజీకి ఒక్క రోజుకూడా ఆలస్యంగా వెళ్లేదాన్నికాదు. చివరిగా నిలిచి యిల్లు చేరేదాన్ని. ఒక్క రోజైనా సెలవు తిసికోనేదాన్ని కాదు. చాల యిష్టంగా, సంతృప్తి కరంగా, అతి చాకచక్యముతో పనులు నిర్వహించిన రీతినిబట్టి అనేక ప్రశంసలను అందుకోగల్గాను. కోందరు అసూయపడేవారు. నా జీవితంలో సమయపాలనను చాల గోప్పగా పాటించగలను.

ఉదయము 5 గంటలకు లేచి రాత్రి 12 గం. వరకు అవిరామంగా అకుంఠిత దీక్షతో నా పనులు నిర్వహించుటలో క్రమము పాటించేదానను. చుట్టుప్రక్కల వారికి సమాజంలో ఏదైనా మంచి చేయగలనా అని సదా ఆలోచన కల్గి ఉండేదాన్ని అన్నిటిని మించి దైవప్రీతి, సంఘనీతి, పాపభీతిలో జీవించేదానను దేవుని కృప నా పట్ల అపారంగా ఉందని తలంచి స్తుతి చేస్తూ వుండేదాన్ని అంత కష్టపడి యిష్టంగా నా పనులు నిర్వహించే నేర్పు ఆదేవుడేనాకిచ్చారు. నాయీ గోప్ప సమర్థతకు పునాది నా బాల్యంలో తల్లి దండ్రులు నేర్పిన ప్రార్థన, వాక్యధ్యానము, కుటుంబ ప్రార్థనా క్రమము గనుక నాకు కుటుంబమేర్పడిన తర్వాత అదే క్రమము నేటికిని పాటించుటలో వెనుదీయలేదు. బాల్యంలో బైబీలు వాక్యాలు కంఠస్థం చేయుటలో పోటీ పడేవారము నా తల్లిదండ్రులు చాల క్రమ శిక్షణగా జీవించుట నేర్పారు మాతాతగారు ప్రముఖ బిషప్ పదవి నిర్వహించారు. వారి భక్తిసేవా ఫలము వల్ల మేము దీవించబడ్డాము. వృద్ధాప్యంలో కళ్ళు కనబడని కాలంలో కరపత్రాలు చేతపట్టుకొని బస్ స్టాపులు, రైల్వేస్టేషనులో జనములు రద్దీగా

నున్న చూట్టు బైబిలు సందేశాలనందించే సేవ నమ్మకంగా చేసేవారు. అంత ప్రేమతో క్రీస్తును వెంబడించుట మాకు స్ఫూర్తినిచ్చేది నా ఉద్యోగరిత్యా వారమంతా చాల బిజీగానున్నను శనివారము సాయంత్రాలు దొరికిన విరామ సమయాలలో పేదలు నివసించే స్లమ్ ఏరియాలో నున్నవారికి స్వచ్ఛంధ సేవలు కొనసాగించేవారము. ఆ పిల్లలకు విద్యపై ఆసక్తి పెంచుటకు చిన్నచిన్న బహుమతులు, బట్టలు, తినుబండాలనందించి బోధించే వారము. వై.యం. సి.ఎ కార్యక్రమాలు ఆంద్రప్రదేశ్ మహిళా సంక్షేమ కార్యక్రామాలలో అభివృద్ధికై పధకాలు సిద్ధంచేస్తూ, ఆరోగ్యము గూర్చి ప్రసంగించేవారము ఆర్థికంగా స్త్రీలు డబ్బు ఎలా ఆదా చేయాలో పొదుపు పధకాలు ప్రవేశ పెట్టేవారము క్రీస్తును ప్రేమించే వాతావరణములోనున్ననూ క్రీస్తును స్వంతరక్షకునిగా స్వీకరించిన రక్షణానుభవంవల్లనే నేను ఎన్నో కార్యక్రమాలు నిర్వహించు భారము కల్గివున్నాను. ప్రతి విశ్వాసికి రక్షణ స్థిరతకావాలి. నేను రక్షణాను భవంకల్గి ఇ.యు.ఇ.జి.ఎఫ్ కార్యక్రమాల్లో ప్రార్థన, ఆరాధనా బైబిలు స్టడీ ప్రోగ్రాములను ఎన్నడూ నిర్లక్షంచేయలేదు. నా బిడ్డలు కూడా రక్షణ స్థిరతకల్గియుండేలా జాగ్రత్త పడ్డాను. వారికి మంచి క్రైస్తవ కుటుంబీకులను వివాహము చేయుటకు శ్రద్ధ తీసికున్నాను.

నాభర్త సంస్థలన్నిటిలో ప్రతి వ్యక్తిని గూర్చి పని గూర్చి వివరాలతో అతి జాగ్రత్తగా శ్రద్ధవహిస్తారు. అంత సమర్థత ఎట్లు లభించిందని ఆలోచిస్తే ఆయన ఆధారపడిన దైవ శక్తి అని నమ్ముతాను. నా కుమారైలు అల్లుళ్లు కూడా ప్రార్థనాత్మతోనె వుంటారు. కుమారైలు. అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించారు. చాల కష్టపడి పనులు నిర్వహిస్తారు. నా భర్త నేను ప్రతి ఉదయం మా కర్తవ్యనిర్వహణ నిమిత్తము దేవునితో సమయం గడుపుటకు 7 నుండి 7.30 వినియోగిస్తాము పిల్లలందరము కలిసి 10 నిమిషాలు ప్రార్థించిన తర్వాత యిల్లు వదిలి పనులకై ఎవరి స్థానాలకు వాళ్ల చేరుకొనే అలవాటుంది రాత్రి సమయం 6 నుండి 6.30 కుటుంబ ప్రార్థనలో అనేక సమస్యలు విశేషాలు పంచుకుంటాము. నా జీవితంలో ఎట్టి సమస్యలు ఎదురైనా ప్రార్థన చూసి వాక్యము ద్వారా దేవుని సంపూర్ణ చిత్తమును గ్రహించి తెలిసికొని సాధించుట నేర్చుకున్నాను నా భర్తతో సంప్రతించి ఆయన సలహాలు పాటించుట

పరిపాటి. ఈ మధ్య మరొక మంచి క్రొత్త క్రొత్త కార్యక్రమాలు చేపట్టాను ప్రపంచ వ్యాప్తంగా బైబీలు స్టడీఫెలోషిప్ చాల ఆసక్తికరంగా ఉంది. సమారిటన్ పర్సనాలిటీలో కూడా చేరి స్వచ్ఛంద సేవలలో పాల్గోన్నాము గిఫ్ట్ ఆఫ్ లైఫ్ అని పిల్లలు ప్రోగ్రామున్ను పోత్సహించాము పిల్లలు వాక్యము ప్రార్ధన ద్వారా దేవునికి సమిపంగా జీవించుట చాల ప్రయోజనకరంగావుందని అందరూ తెల్పారు. వ్యక్తిగతంగా ఆత్మీయస్థితిని గూర్చి కౌన్సిలింగ్ ప్రోగ్రామును ప్రోత్సహించుట చాల మంచిదిగా తోచింది. నన్ను కార్పోరేట్ మెంబరుగా ఎన్నుకొని ప్రముఖ కార్యక్రమాలు చేయుటలో బిజీగా ఉన్నాను. హైదరాబాద్ సమీప ప్రాంతాలలో 150 వార్డులలో ఎలక్షన్ జరగుటకు బాడీ కౌన్సిల్ ద్వారా తెలంగాణా ముఖ్యమంత్రి గారే నా పేరు కనుక్కొని ఎన్నిక చేయుట దేవుని కృపగా భావిస్తున్నాను ఇదే క్రిస్టియన్లమైనారిటీ ప్రతినిధిగా 150 వార్డులలో ప్రజల కొరకు వె..ఫే..ప్రోగ్రాములు చేయవలసి ఉండెను. ఎ..ఎ..సి నానున్న రాజేశ్వర రావుగారు నన్ను ప్రోత్సహించి నాపేరును పంపారట నాకు ఫోను రాగానే ఆశ్చర్య పడ్డాను 5 పేర్లున్నలిస్టులో నన్ను ముందుగా పిలిచి పదవీస్వీకారంగా ఓత్ తేసికోన్నారు. నా భర్తతో వెళ్లి ఆ కార్యక్రమంలో పాల్గోన్నాను. ముందుగా దేవునిని స్తుతించి ఆయనే నా చేయిపట్టు కొని నడిపించాలని చాల కోరుకున్నాను.

దేవుడు ఘనపర్చదలిస్తే ఎవరూ ఆటంకపర్చలేరని నా కర్తవ్యము నాకు తెలియ జేసారు ఆ వార్డులో వారికి ఏదైనా నిర్మాణములు చేయవలసి వచ్చినను రిపేర్లు చేయుటకు సలహాలు రూలు ప్రకారము నిర్వహించుట, సంప్రతించుట ఆయా ప్రాంతాలు శుభ్రపర్చుట, పబ్లిక్ టాయి లెట్స్, మరుగు దోడ్లు ఏర్పరచుట, పేదవారి వాసాలు యోగ్యంగా సదుపాయాలతో వసతి కల్గించుటకు విభిన్న కార్యక్రమాలు నిర్వహించుట క్రైస్తవులకు సమాధి స్థలాలు కేటాయించుట, ఆర్థికంగా ఆటోలు కోనులుకు లోనులు అందించి పేదవారికి సహాయపడుట ఆంధ్ర ప్రదేశ్ అంతా స్టేటులో క్రిస్మస్ ప్రోగ్రాములో నిర్వహణ క్రైస్తవులలో పేదవారి పెండ్లిండ్ల పమయంలో యువతులకు లోన్సు డబ్బులు సమకూర్చుటకు ఒకక్క కుటుంబమునకు 5 వేలు అందించుట పవిత్ర దేశాలు ఇశ్రాయేలు దేశాల టూరుకై డబ్బులు తగ్గించి వెళ్ల సదుపాయాలందించుట,

యీకార్య క్రమాలన్నీ సక్రమంగా జరుగుటకు ఆటంకాలున్నచో సరిచేయటంలో సమాజ సేవలో ముమ్మురంగా పాల్గోను ధన్యత నిచ్చారు. నిన్ను వతి నీ పొరుగు వానిని ప్రేమించాలి అందరూ స్వంతకార్యాలనే చూస్తున్నారు, యితరులకార్యాల పట్ల ఆసక్తి చూపాలన్న బైబిలు ఆజ్ఞలను పాటించుటకు ముందంజవేయు ధన్యత ప్రభువే నాకిచ్చారు. కార్యక్రమాలు క్రమంగా సమర్ధవంతంగా నిర్వహించుటకు నా టెలిఫోను నంబరు అందరికీ అందు బాటులో నుంచుటకు వెబ్‌సైట్ ఏర్పాటు చేసికొన్నాను కుటుంబమంతా యెహోషువ వలె నేను నా యింటివారంత యెహోవానే సేవిస్తామని ధృఢంగా సాక్ష్యమివ్వగలను. ముగింపుగా నా జీవితంలో యింత విజయవంతంగా ప్రజాసేవ చేయగల్గుటకు అవిరామంగా ప్రార్ధన చేయు అనుభవం, లెంటు సమయంలో 100 గంటలు ప్రార్ధన విధిగా ఆచరించుచు యితర సంఘాలను ప్రోత్సహించుటయే పరమ రహస్యమని చెప్పగలను.

1. మనం సాధించే కార్యక్రమాలు సమర్ధవంతంగా చేయుటకు కలిసి ప్రార్థించాలి
2. పొలిటకల్ అధికారులకై ప్రార్థించాలివారు జ్ఞానయుక్తంగా పరిపాలించుటకై భారంతో ప్రార్థించాలి
3. మంచి కార్యాలు తలపెట్టునపుడు వ్యతిరేక శక్తుల ప్రభావాన్ని ఎదుర్కోనుటకు ఉపవాస ప్రార్ధనలు అత్యవసరము
4. అందరూ చిన్న గుంపులులుగా ఏర్పడి ఐక్యతతో, ఏకమనస్సుతో ఎడ తెగక ప్రార్థించాలి
5. రాకడ కోరకు ప్రభుని ఎదుర్కొనుటకు సిద్దపాటుకై ప్రార్థించాలి
6. శ్రమలో నున్నవారికై సేవలో హింస పడుచున్నవారికై ప్రార్థించాలి నేను నా జీవితాన్ని క్రీస్తుతో, క్రీస్తు మహిమ కోరకు అర్థించు ధన్యతకై దేవుని స్తుతిస్తున్నాను. హల్లెలూయ, ఆమెన్

# 33. క్రీస్తే సర్వాధికారి, క్రీస్తే మోక్షాధికారి, క్రీస్తే మహోపకారి, క్రీస్తే నిజమైన రక్షకుడు నన్ను వెదకి రక్షించి సాక్షిగా నిలిపాడు.

తన్నీరు పురుషోత్తం చౌదరి, మాదారం, ఖమ్మం

**నా యొద్ద విచారణ చేయనివారిని నా దర్శనమునకు రానిచ్చితిని నన్ను వెదకని వారికి నేను దొరికితిని. కీర్తనలు 90 2-3**



పరిచయము - ప్రభువు దివ్య నామమునకు సదా స్తుతి కలుగునుగాక. నా పేరు తన్నీరు పురుషోత్తం చౌదరి మారుమూల గ్రామంలో హిందువులు పూజలు చేయు కుటుంబంలో జన్మించాను. చాలా దేవాలయాలను నిర్మించి నిత్యం పూజలు చేస్తూ మా కాలము గడిపేవారము. మాకు క్రైస్తవులతో సంబంధం ఉండేది కాదు. ఆ ఊరిలో ఒకే వ్యక్తి ప్రభువును నమ్ముకున్నారని చెప్పగా విన్నాను. మేము ఆస్తి పరంగా గొప్ప జమీందారులము, గొప్ప పొలాలు సంపదలు ఉండగా బాల్యం నుండి గొప్పగా జీవించాము. 100 ఎకరాల పొలం ఉండగా చివరకు చాలా మంది అకాల మరణాలు సంభవించుట వల్ల ఆస్తి తరిగిపోయి 40 ఎకరాలు మిగిలింది. త్రాగుడుకు బానిసనయ్యాను. 35 సంవత్సరాల వరకు వ్యర్థ సంచారమే, చెడు అలవాట్లతో భయంకరమైన జీవితం జీవించేవాడిని. ఒక రోజు ఒక సాధువు మా ఇంటి దగ్గర కనిపించి బాబు 5 లేక 6 నెలలో మీకు స్వర్ణయుగం ఆరంభమవుతుందని అదృశ్యమయ్యాడు. మరెన్నడు ఆయనను నేను చూడలేదు. ఆయన చెప్పి వెళ్ళిన తరువాత త్రాగుడు వికటించి వాంతులు అయ్యేవి. ఏమి అర్థం కాలేదు. ఒక కుమ్మరివాడు క్రీస్తును నమ్మి అతని ఇంట్లో క్రైస్తవ వ్యక్తిని ఆహ్వానించి ప్రార్థనా సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. నేను ఇంట్లోనే ఉన్నాను గాని నీరసంగా ఉన్నాను. తెలియకుండానే నన్ను అక్కడికి తీసుకెళ్ళారు అన్నట్లుగా వెళ్ళి కూర్చున్నాను. అందరూ క్రీస్తును ఆరాధిస్తూ పాడారు. బైబిలులో కొన్ని మాటలు చదివి వివరించుట గమనించాను. నాకు ఈ అనుభవం చాలా క్రొత్తగా తోచింది.

మౌనంగా ఏకీభవించి ఇల్లు చేరాను. ఇల్లు చేరిన వెంటనే అదృశ్య వ్యక్తులు నన్ను చూచి మనం ఈ ఇంట్లో ఉండలేము అని అంటున్నారు. నాతో క్రీస్తు సన్నిధి ఉందని చీకటి శక్తులు గుర్తించి నా దగ్గర ఉండలేక పోయాయి. రాత్రంతా మాకు నిద్ర పట్టలేదు. నా తల్లి దుష్టశక్తుల వల్ల దేవతలు ఆవరించాయని మాంత్రికులకై చాలా వెదికాము. చివరికి సోది చెప్పే ఒక స్త్రీని ఇంటికి ఆహ్వానించాము. ఆమె ఎంత ప్రయత్నించిన చేతి గర్రున తిరిగి ఆగిపోయింది. యేసు ప్రభువు వచ్చినందువల్లన అని అన్నాను. ఆ మాట వినగానే సోదెమ్మాయి కలవరపడి వెళ్ళిపోయింది. చివరకు క్రీస్తు నమ్మిన వ్యక్తి దగ్గరకు వెళ్ళాను. అక్కడ చిన్న చర్చి ఉంది. ఎదురుగా వెలుగుతున్న సిలువ కనిపించింది. సుందర్ రావు పాస్టర్గారు నన్ను ఆహ్వానించి అయ్యా మీరు చాలా గొప్పవారు క్రీస్తు మీతో ఉన్నాడు. మీరు ఆయనను నమ్ముకొండి అని చెప్పి కన్నీటితో ప్రార్థించి హల్లెలూయ స్తుతి అనే పదాలు నా నోటితో చెప్పసాగాను. నేను ఎన్నడు ఆ పదాలు వినలేదు. అవే మాటలు పదే పదే నా నోటి నుండి వస్తున్నాయి. ఆ మాటలు ఆగిపోవాలంటే ఏమి చేయాలని అడిగాను. క్రీస్తు నీలో నివసించదలిచాడని మా ఇంట్లో ప్రార్థనలు ఆరంభించారు. లేచిన కూర్చున్న ఆ మాటలు ఆలపనగా వస్తున్నందుకు మా ఇంట్లో నెల రోజులుగా ప్రార్థనలు చేయుటకారంభించారు. నేను ఏకీభవిస్తున్నాను గాని నా చేతితో మాటలు ఆగలేదు. వింత భయం ఆవరించింది. ఈ యేసు ఎవరు? ఎందుకు నాలో మాటలు ఉంచారు. నన్ను ఎందుకు కోరుకున్నారని ఆలోచించసాగాను. రోజంతా యేసు యేసు అని పలుకసాగాను. ఆ రాత్రి ప్రభువు తెల్లని వస్త్రములు ధరించిన వ్యక్తిగా కనిపించి నేను యేసును అని చెప్పారు. యేసు కనిపించాడని అందరికి చెప్పాను. గొప్ప దేవుని చూచావని ఆశ్చర్యపడుతున్నారు తప్పా నాలో యేసు స్తోత్రం అనే మాటలను ఆపుటకు ఎవరికి సాధ్యపడలేదు. నాకు ఏమి చేయాలో తెలియక ముస్లీం వాడి దగ్గర తాడు అంత్రం కట్టించుకోవాలని వెళ్లగా ఆయన అంత్రం ప్రభావంతో పాటలు వినిపించాయి. నీవు క్రీస్తును నమ్మని వారి దగ్గరకు వెళ్ళావా? నేను తెలియకుండానే వెళ్ళానని చెప్పాను. నీలో ఉన్న క్రీస్తు అందరికంటె అధికుడు అని వాళ్ళే చెప్పి పిండారు. తంత్రాలు తెంపి పడేశాను. చివరకు 15 కి.మి నడచి తిరిగి వచ్చాను. చిన్న పిల్లలతో కలిసి అందరము ఏడ్చాము. కలవరంతో ఉండగా ఒక క్రైస్తవుడు హిందువు

మతం నుండి క్రీస్తును నమ్మిన ఆఫీసరు దగ్గరకు వెళ్ళాము. నీవు గొప్ప దేవునిని నమ్ముకో ఆయన నిన్ను దర్శించారు ఆయన కారులో వచ్చి మా ఇంట్లో ప్రార్థన పెట్టారు. నాలో పరిశుద్ధాత్మ నింపబడుట ఆయన గుర్తించారు. ప్రార్థనా ప్రభావంతో నన్ను తాకి ఆత్మ నింపుదల పొందేవారు. నన్ను తాకినవారు ఆత్మ తాకిడికి క్రింద పడిపోయేవారు స్వస్థతలు ఆరంభమయ్యాయి. క్రీస్తు నాలో ఉన్నాడని రోగులు, బాధలు ఉన్నవారు మా ఇంటికి రాసాగారు. కొందరు క్రైస్తవులతో కలిసి ప్రార్థన చేయగా జీవితాలు మారిపోతున్నాయి. నాకు ఆత్మ ద్వారా ఎన్నో విషయాలు బోధించుట అందరు గ్రహించగలుగుతున్నారు. చాలా మంది ఆకర్షితులై వచ్చి ప్రభువు మాటలు వినుట ద్వారా రక్షణానుభవం పొంది క్రీస్తును వెంబడించసాగారు. నాలో భయం ఆవరించింది. బీరు తాగలేను, సిగరేట్ తాగలేనని బాధ పడేవాడిని మేము ప్రార్థన చేయగా రోగాలు తగ్గుట, సాతాను వదిలిపోవుట గ్రహించారు. నా సాక్ష్యం చాలా స్థిరపడి బలపడింది. అద్భుతాలు జరిగినందుకు వారం 120 మంది రక్షణ పొందారు. క్రైస్తవులు వచ్చి వాక్యం చెప్పి బలపర్చారు నమ్మి రక్షణ పొందిన వారికి స్వస్థతలు జరిగాయి, 120 విశ్వాసులతో పాటు నేను కూడ బాప్తిస్మం తీసుకున్నాను. ప్రతి ఊరు పిలిచి నాతో ప్రార్థించుకొని అద్భుతాలు జరుగుట ఆత్మలో ప్రభువు మాట్లాడుట వ్యసనాలు మానుకొనుట త్రాగుడు, త్రాగే ఆడ మగవారు క్రీస్తే నిజ దేవుడని ఒప్పుకొనుట ఇంటింటా ప్రార్థనలు నిర్వహించుకొనుట ప్రక్క ఊరు వారి ఆహ్వానం ద్వారా విశ్వాసులతో కలిసి మీటింగులు నిర్వహించుట ఒక మైకు కొని ద్వారా సువార్త వ్యాపించబడుట బాప్తిస్మ సాక్ష్యాలు ఇవన్నీ సంఘంలో సభ్యులుగా చేర్చబడుట జీవితాలు మారుట ప్రభువు మాతో ఉండి జరిగించిన అద్భుతాలు ఆనందాలు ఆశ్చర్యం కల్గించుచున్నాయి. ఈ రీతిగా మా వాళ్ళందరము క్రైస్తవులుగా మారాము. లాజర్ నాయక్ అనే వ్యక్తి మరణ స్థితిలో ఉండగా స్వస్థత పొందాడు. స్వస్థత వల్ల తాండ వారంతా దేవుని నమ్మారు. మా సమీప ప్రాంతంలో లంబాడిల మధ్య దేవుని పని ముమ్మరంగా సాగినందున దేవుని వాక్యం విని రక్షింపబడుట నీటి బాప్తిస్మం ద్వారా సంఘంలో చేర్చబడుట వారిలో కొందరు వాక్య బోధనలో నేర్పుపొంది పాస్టర్లు అయ్యారు. ఈ విధంగా ఇంత త్వరగా హిందువులు క్రైస్తవులుగా మారుటను బట్టి ప్రభువు పరిచర్య ఫలితాలు పత్రికలలో ముద్రించగా

చాలా మంది ఆశర్చపడి చాలా మంది చూడటానికి వచ్చేవారు. ప్రతి రోజు అద్భుతాలు జరిగేవి. 60, 70 గ్రామాలలో సువార్త ఉజ్జీవము అద్భుతంగా ఆరంభమయింది. 20 మంది పాస్టర్లతో సంఘాలు ఏర్పరచబడి నడిపించబడుట ద్వారా దేవుడు మహిమపరచ్చబడుతున్నాడు.
మా సమీపంలో లంబాడిల మధ్య దేవుని పని ముమ్మరంగా జరిగినందున లంబడి వ్యక్తి మరణ శయ్యపై ఉన్నప్పుడు విశ్వాసంతో ప్రార్ధన కోరి వచ్చారు విశ్వాసంతో ప్రార్థించగా స్వస్థత లభించింది. ఖమ్మం దగ్గర లంబడి తాండలో 175 మందికి బాపిస్మం తీసుకున్నారు. ఎందరో మంది కూడుకొని ప్రార్థనలు స్వస్థతలు బాపిస్మము క్రమాలు క్రమంగా జరుగుట మా పరిచర్యలో శు భకరమైన ఆనవాలుగా మిగిలాయి. ఆదిమ సంఘస్థులు ఐక్యత ప్రేమ అనుభవిస్తూ వాక్య పరిచర్యలు ప్రార్థనలు ఆ ప్రాంతమంతా క్రీస్తును వెంబడించువారితో ఉజ్జీవం రగులుకొనుట దేవుని అద్భుత కృపయే. 70 లేదా 80 గ్రామాలలో సంఘాలు క్రీస్తు ప్రేమతో సాగిపోవుట దేవుని దయ. చాలా పెద్ద పరిచర్య లంబాడి తాండలో అభివృద్ధి చెందుతుంది. నా జీవితంలోఓ శోధనలు ఎదురయ్యాయి. మా నాన్న మరణించారు. ఆయన చాలా హిందూ దేవాలయాలు నిర్మించారు. ధర్మకార్యాలు చేశారు 60 ఎకరాల ఆస్తి పేదలకు ఇచ్చారు. ఎందరికో సహాయం చేశారు. నేను ఎన్నో కార్యాలు చేసినా ఏదేవుడు రక్షించలేదు. మా బంధువులంతా కలిసి క్రైస్తవ ఆచారంలోనే భూస్థాపితం చేశారు. నాకు ప్రభువు నిన్ను విడువను ఎడబాయను అని వాగ్ధానం ఇచ్చారు. యిర్మీయా 18 ద్వారా రోమా 8, 6 అధ్యాయాల ద్వారా మాట్లాడారు. నన్ను సేవలో కొనసాగే ధన్యత ఇచ్చారు. నేటికి 32 సంవత్సరాలుగా సేవలో కొనసాగుతున్నాను. దేవుడు పావురం రూపంలో నాపై ఆవరించి కోయ, లంబాడి వారి మధ్య సేవను అందించారు. నేటికి ప్రతి ఆదివారము ఆరాదన అరణ్య ప్రాంతంలో పరిచర్య కొనసాగిస్తున్నాను. 66 సం॥ల వయసులో ఏ చోటికైనా వెళ్ళగలుగుతున్నాను. సేవా ఫలితాలను గూర్చి విని వచ్చి చూచి దీవెనలు పొందుతున్నారు. ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు దేవుడు ఇచ్చారు అందరికి వివాహాలు జరిగాయి. వారంతా సేవలో సహాకరిస్తున్నారు. ప్రతి రోజు అనేకులకు సువార్త బోధించి రక్షణ పొందు అవకాశం కలిగింది. బాప్తిస్టు వారి మధ్య సేవ వాహనాలలో ప్రయాణించి చేయగలుగుతున్నాను.

ఒక మాంత్రికుడు జడలతో ఉండేవాడు నన్ను చూచి ఆత్మ లోబడి క్రింద పడిపోయి ప్రార్థించగా దురాత్మ నుండి విడిపించబడి రక్షించబడి బాప్తిస్మం పొంది. సేవ కొనసాగుతూ బలమైన సాక్షిగా ఉంటున్నాడు. ఎ.యం.డి.కె. ప్రసాద్‌గారు విద్యావంతుడు విద్యా సంస్థల అధినేతగారు అనేక విశ్వాసులను బలపర్చుచు దైవ మార్గము అనే గొప్ప పరిచర్య జరిగిస్తూ అనేక గ్రామాలను దర్శిస్తూ గొప్ప విశ్వాసులుగా సాక్ష్యాలను ప్రోత్సహిస్తూ యూట్యూబ్ ద్వారా అందరు చూడగలుగుతున్నారు. మారుమూల గ్రామాలలో ఉన్న వారికి అవకాశం కలిగించి సోదరునకు నా కృతజ్ఞతలు. నన్ను వెదకి రక్షించి అభిషేకమిచ్చి ఆత్మ వరాలతో స్వస్థతా వరమిచ్చి నడిపిస్తున్న నా ప్రభువుకే వందనాలు. ఆమెన్

# 34. నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించుట అవసరాలలో ఆదుకొనుట నా ఉద్యోగంలో ప్రత్యేక అవకాశం అని నమ్మి దేవుని ప్రేమిస్తున్నాను

**సుశీల్ రావు, హైదరాబాద్**

"అతడు నా నామమును ఎరిగినవాడు గనుక నేనతనిని ఘనపరిచెదను".

కీర్తనలు 91:14

పరిచయము – ప్రభువు నామమునకు సదా మహిమ కలుగును గాక. నా బాల్యంలో జర్నలిస్టుగా ఉద్యోగం చేస్తూ ప్రజలకు అవసరాల్లో సహాయపడాలనే ఆకాంక్షతో జీవించాను. దేవునిలో భక్తి నాకు సహాయపడింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జర్నలిస్టుగా నా జీవితాశయాన్ని నెరవేర్చుకున్నాను. ఎన్నో శోధనలు, పరీక్షలు, సవాళ్ళు నేను ఎదుర్కొంటున్నాను. క్రీస్తునందు భయభక్తులు బహు ధైర్యం కలిగిస్తాయని క్రీస్తు చెప్పిన మాట ఈ లోకంలో మీకు శ్రమ కలుగును. ధైర్యం తెచ్చుకొనుడి అనే మాట నాకు స్ఫూర్తినిచ్చింది. ఎన్నో శ్రమలను ఎదుర్కొనుటకు ధన్యతనిస్తుంది. నా ఉద్యోగ సమయాల్లో కాక వ్యక్తిగతంగా నా స్వంత సమయంలో కొందరి సమస్యలు గమనించాక స్పందించక తప్పించుకోలేక పోయేవాడిని. అవసరాలలో ఆదుకోనివాడి సమస్యలకు పరిష్కారం లభించే వరకు విశ్రమించలనిపించేది కాదు. నా జీవితంలో సాధించగల్గిన విజయాలలో నేను నమ్మిన దేవుని హస్తం నిత్యం పడిపించేది.

మొదటి సమస్య : పరిష్కారం

ఒక రోజు నేను ఉద్యోగానికి వెళ్ళే సమయంలో ఒక స్త్రీ ఒక స్థలంలో నిలిచి యుండుట చూచాను. చాలా దిగులుగా కనిపించింది. సాయంత్రం తిరిగి

వచ్చే వరకు అదే స్థితిలో ఉంది. 3 రోజులుగా కదలక అదే స్థితిలో ఉండుట వల్ల నాకు ఆసక్తి కలిగి నా భార్యను సంప్రదించి ఆమెను ఇంటికి తీసుకొని వెళ్ళి భోజనం పెట్టి వస్త్రములు ఇచ్చి ఆదరించాను. ఆమె పేరు మరియమ్మ కార్య సాధన ఉద్యోగ సమయంలో తప్పదు. ఆమె పేరుముఖము చాలా సుపరిచితంగా కనిపించింది. విజయవాడలో హత్య కేసులో ఒక వ్యక్తి మరణించగా అతని పేరు ఫిలిప్ అని నాకు తెలుసు. సత్యంబాబు అనే ముద్దాయి ఆమె కుమారుడు అనుమాన స్థితిలో జైలు పాలయ్యాడు. 17 రోజులుగా గాలిస్తూ అసహాయ స్థితిలో ఉంది. నా స్నేహితుడు జాన్ క్రిష్టఫర్ గారి సహాయంతో న్యాయం కొరకు సహాయపడగా ఆమె తన కుమారుని చేరుకుంది. ఆ బిడ్డ నిర్దోషిగా బయట పడ్డాడు. మాకు ఇచ్చిన అవకాశంగా భావించి దేవుని స్తుతించాము.

రెండవ సమస్య పరిష్కారం :

చాలా ప్రాంతాలలో స్త్రీలను పని మనిషిగా విదేశాలలో అమ్ముట గమనిస్తాము. ఒక ఇంటి నుండి మరొక ఇల్లు చేరడం జరుగుతుంది. కొన్ని లక్షలకు అమ్మిన వ్యక్తి ఆ స్త్రీని మరొకరు కొన్నారట. ఆ ఇంట్లో తండ్రి కొడుకు ఆమెను మాన భంగం చేయ ప్రయత్నించగా ఎదురు తిరిగిందట పెద్ద బిల్డింగ్ నుండి ఆమెను పడవేయగా మరణము తప్పింది కానీ కాలు విరిగిందట ఆ యజమాని శవాన్ని ఇండియా పంపాలని పంతంగా ఉన్నాడట ఆ రోజుల్లో వార్తల ద్వారా మూర్ఖుల కబంద హస్తాల నుండి తప్పించి మానవత్వంతో చేర్చి ఆనందం కల్గించాను. పని చేయుట ఒక బాధ్యత అని ఆపదలో సహాయపడి సహాయమందించుటలో కొంత రిస్కు తీసుకొని శ్రమించాలి బాధలను ఎదుర్కొవాలి. నేను జర్నలిస్ట్‌గా వార్తల పేపర్లలో ప్రచురించుటకు తగిన ఆధారాలు చూపు విశేషాలు మాత్రమే ప్రచురించుటకు సమాచారము సేకరించి ప్రచురించుట ఉద్యోగ ధర్మం.

మూడవ సమస్య పరిష్కారము

నేను జర్నలిస్టును గనుక వార్తలు ప్రచురించుటకు కొంత సమాచారము విడియోలు నాకు పంపిస్తూనే ఉంటారు. అవి నిజమో కాదో తెలుసుకొని నిర్ణయించుట అవి ప్రచురించుటలో నా బాధ్యత ఉంటుంది. ఒక యజమాని అయిష్టంగా ఒక స్త్రీని రెస్ట్‌రూంలో బంధించి భోజనం ఇచ్చాక శ్రమల పాలు చేయుట చూచాను. ఆమె రోజుకు 20 గంటలు పని చేసేది. ఆమె వ్యాధి గ్రస్తురాలని ప్రచారం చేశాడు. ఆమెను ఎలాగైనా రక్షించాలని నాకు సవాలుగా నిలిచింది. పోలిసు వారి సహాయమర్థించి ఆ స్థలము చేరి ఆమెను రక్షించి తన స్వస్థలానికి పంపించాము. మన జీవితం ద్వారా ఇతరులు ఆనందించాలి. సుఖపడాలి అదే నా ఆశయము. క్రైస్తవునిగా అందరి బాధ్యతగా భావించాలి. క్రీస్తు కొండ మీద ప్రసంగం తరువాత ప్రజలు ఆకలిగొనుట గమనించి జాలి దయతో స్పందించాడు. మనము కూడ అట్టి కనికరముతో ఇతరుల బాధలలో అవసరములలో కలుగజేసుకొని తగిన సహాయమందించాలి.

చాలా సార్లు ప్రముఖులతో మీటింగ్ జరుపు స్థలాలలో డ్రింక్ త్రాగుట పరిపాటి అయితే క్రైస్తవుడు లిక్కర్ వాడరాదు గనుక మన విలువలు నిరూపించుటకది శోధన స్థలంగా భావించి దేవుని వాక్యం ధ్యానించి దానికి దూరంగా ఉండుట అవసరమని గ్రహించి విమర్శలు అవమానాలు ఎదుర్కొన్ననూ నమ్మిన సిద్ధాంతాలకు నిలబడుటయే క్రైస్తవుని కర్తవ్యం. షద్రక్, మెషక్, అబెద్నెగొ దానియేలు వారు శోధనలలో జయించారు. యోసేపు కూడ శోధనలను జయించాడు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని నేను జయించాలనే స్థిర నిర్ణయంతో విజేతగా నిలిచాను. చాలామంది నా ద్వారా తప్పుడు సమాచారాన్ని ప్రచురించాలని తీవ్ర ప్రయత్నాలు, బెదిరింపులు, లంచాలు ఇవన్నీ నాపై ప్రయోగిస్తూ ఉంటారు. వార్తలలో సత్యాన్ని వెలికి తీయుటకు దేవుని వాక్యాన్ని ధ్యానం చేస్తూ ప్రార్థనలో గడుపుతాను. దేవునియందలి ఆత్మ జ్ఞానవగాహము నకు నిలయము. అది తెలివినిస్తుంది నా ప్రభువు నాకిచ్చిన

వివేక అనుభవం ద్వారా ఒకసారి నా కొరకు వచ్చిన వ్యక్తి అవినీతితో ఉ ండునని ప్రభువు తేల్చి చెప్పాడు. నా జ్ఞానంతో కాక దైవ జ్ఞానంతో సంభాషించాలని నిర్ణయించుకున్నాను నా కొరకు వచ్చిన వ్యక్తి కోటీశ్వరుడు పుస్తకాల పబ్లిషింగ్ వ్యాపారిగా చవకబారు పుస్తకాలనమ్మి గవర్నమెంట్ నుండి మంచి లాభాలు పొందుట వల్ల మాకు తెలిసిన సమాచారంతో పేపరులో ముద్రించగలమని భయపడి నాకు లంచ మిచ్చి తన కేసు తప్పించుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేశాడు. నా విశ్వాస్యత నిరూపించుకొనే తరుణము ఎదుర్కొన్నాను. కొన్ని వ్యాపార వివరాలు కాగితాలలోనే ఉంటాయి. నేలపై నిర్మాణాలుండవు ఈ విదంగా నాకు లభించిన వీడియోలు వార్తలను క్షుణ్ణంగా పరిశీలించి సరిగ్గా విశ్లేషించి వాస్తవమైన వార్తను ప్రచురించగల్గాను. ఒక వ్యక్తి గూర్చి 50 రిపోర్టులు వ్రాయగా ఆ వ్యక్తి నన్ను కోర్టుకీడ్చాడు. నేను తప్పుగా ముద్రించాననే నెపంతో 6 నెలలు జైలు శిక్ష విధించారు. నన్ను నేను సమర్థించుటకు మేజిస్ట్రేట్ వారు కొన్ని సలహాలనిచ్చారు. నేను నిర్దోషిగా ఉ న్నంతవరకు ఎట్టి శిక్షనైనా భరించుటకు ధైర్యంతో నిలబడ్డాను. హైకోర్టువారు నా తప్పు ఒప్పుకోవాలన్నారు. నా ఉద్యోగం పోతుందన్నారు. ప్రతి శోధనను ధైర్యంగా ఎదుర్కొన్నాను. దేవుడే హైకొర్టు న్యాయమూర్తులకు ఈ సమస్య న్యాయం కాదని తెలిపి నాకు జైలు శిక్ష పడకుండా చేశారు. నిజం నిలకడగా తెలుస్తుందన్న సత్యం నిజం.

నా విశ్వాసము కాపాడుకొని శ్రమలలో విజేతగా నిలిచాను. ఎన్నికలేని నా జీవితానికి మంచి ఉద్యోగమునిచ్చి శోధనలలో కాపాడు దేవునికి సదా మహిమ కలుగును గాక. మనం నమ్మిన క్రీస్తు గొప్ప విజేత. హల్లెలూయా ఆమెన్.

# 35. సత్యాన్వేషణలో సృష్టికర్తను కనుగొని నిజ విశ్వాసిగా సజీవుడైన క్రీస్తును వెంబడించు భాగ్యమిచ్చి ఆత్మ జాలరిగా దీవించారు.

మీరు నన్ను వెదకిన యెడల పూర్ణ మనస్సుతో నన్ను గూర్చి విచారణ చేసిన యెడల మీరు నన్ను కనుగొందురు నేను మీకు కనబరచుకొందును

యిర్మియా 29:13

**రవి/డేవిడ్, కాకినాడ**

పరిచయము – ప్రభువు నామంలో మీకు శుభములు దీన స్థితిలో నుండి దేవుని సేవకు అంకితమగు స్థాయికి లేవనెత్తిన నా ప్రభువుకు స్తుతి మహిమ కలుగును గాక. నా బాల్యమంతా తూర్పు గోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లో కాకినాడలో గడిపాను. నా తల్లిదండ్రులు విగ్రహారాధికులు. నా తల్లి చాలా భక్తితో విగ్రహాలకు పూజలు చేస్తూ ఉండగా నేను పెద్ద కుమారున్ని నాకు ఇద్దరు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెల్లు, అందరం కలిసి విగ్రహాలకు పూజలు చేసేవారము. మా నాన్న పూజలు చేసేవాడు కాదు నాస్తికుడని చెప్పాలి. నేను పూజలు చేసినపుడు నా రెండు చెంపలు వాయించుకునేవాడిని. చెవులు పట్టుకొని గుంజీలు తీసేవాడిని. చెవిలో పూలు పెట్టుకొనేవాడిని. దేవుని గూర్చిన గాధలు ఎవరైనా చెబితే వినేవాడిని. నిజ దేవుని తెలిసికోవాలనే తపన ఉండేది. ఈ అందమైన సూర్యచంద్రులు సృష్టికి కర్త ఎవరు? ఆయన ఎవరు నాకెలా తెలుస్తాడు? అనే ఆలోచనలు నిత్యము బాధించేవి.

క్రీస్తుతో పరిచయం :

మాకు తెలిసిన వారిలో క్రీస్తును వెంబడించి సువార్త ప్రకటించే బాప్టిస్టు సంఘం సభ్యురాలితో పరిచయం కలిగింది. ఆమె యేసే మార్గం, సత్యం, జీవమని చెప్పిన గొప్ప రక్షకుడు బైబిలు పేరు గల పరిశుద్ధ గ్రంథంలో గొప్ప సత్యాలు దాగి ఉన్నాయి. అవి చదువుకో బాబు అని ఒక బైబిలు ఇచ్చింది.

ఆమె చెప్పిన సత్యాలన్నీ చాలా ఆకర్షణీయంగా ఉండగా చాలా శ్రద్ధగా విని నమ్మాను. అప్పటి వరకు క్రీస్తు గురించి క్రైస్తవుల గురించి హిందువులైన మా

స్వకీయులకు మాకు తక్కువ వారనే దుష్ప్రచారము ఉండగా వారి కులాన్ని బట్టి వారి ప్రాంతం బట్టి వారి గురించి తలంచేవారము కాదు. క్రైస్తవ దేవుడంటే అందరి దేవుడని ఇష్టంతో ఆరాధించబడే దేవుడని రాజేశ్వరి టీచరు తెలిపింది. నా అంచనాలు తారుమారు అయిపోయాయి. యేసును గూర్చి నేను శ్రద్ధగా ఆలోచించసాగాను.

ఆదియందు వాక్యముండెను వాక్యము దేవుడైయుండెను. ఆది 1:1

భూవి ఆకాశములను సృష్టించిన సృష్టికర్త దేవుడని మొదటి అధ్యయంలో సవివరంగా ఉండుటను బట్టి నాకు ఆశ్చర్యం ఆనందం కల్గించింది. నాలో సత్యాన్వేషణ దేవుడెవరో తెలుసువాలన్న వాంఛ తీరింది. సరైన జవాబు లభించింది. ఇక బైబిలును అతి శ్రద్ధగా చదువుటకారంభించాను. నా మాటలు విని మా తల్లి ఏకీభవించింది. ఆమెతో పాటు తమ్ముళ్ళు, చెల్లెళ్ళు అంగీకరించారు ఆరు మందిమి క్రీస్తే నిజ రక్షకుడని ఆదరించే దేవుడని నమ్మాము. రాజేశ్వరి గారి ద్వారా సంఘ ఆరాధనలో తండ్రికి తెలియకుండా పాల్గొనేవారము. ప్రార్థన ఎలా చేయాలో తెలిసికోగలిగాము. క్రమంగా క్రీస్తు ప్రేమకు అంకితమై ప్రార్థన వాక్య పఠనం, విశ్వాసుల సహవాసాన్ని కోరి శాంతితో సంతోషంగా జీవించుటకారంభించాము. సాతాను మా ఆనందం దొంగిలించే ప్రయత్నంలో నేను నమ్మిన విశ్వాసం పట్ల ఆగ్రహం కలిగించే రీతిగా తోటివారు స్వకీయులు మా నాన్నతో చాడీలు చెప్పేవారు. నీ భార్య పిల్లలు క్రీస్తును నమ్ముతున్నారు. నిన్ను కూడ మార్చగలరు జాగ్రత్త మొదటి నుండి క్రైస్తవుల పట్ల అయిష్టతకు తోడుగా ఇరుగు పొరుగు వారి మాటలు బాధించగా నాన్న అమ్మను మమ్ములను బాధించి, కొట్టి హింసించేవారు. రహస్యంగా అమ్మ ప్రార్థించుకునేది. వాక్యం నమ్మి బాప్తిస్మం తీసుకోవాలని రహస్యంగానే నీటి బాప్తిస్మం తీసుకున్నది. మా నాన్నకు కోపం ఎక్కువైంది. చర్చికి వెళ్ళకూడదని శాసించేవారు. మేము చదివే బైబిలును చింపి బురదలో వేసి బైబిలు కాగితం చదువుతామని నీటిలో వేసి నాశనం చేశాడు. విగ్రహారాధన చేయాలని, బొట్టు పెట్టుకోవాలని శాసించేవారు. మా నాన్నకు దురలవాట్లు ఎక్కువే వ్యబిచారి, త్రాగుబోతు, కోపిష్టిగా ఉండేవారు. డబ్బులు ఖర్చు పెట్టుట తెలుసు గాని సంపాదించి దాచుట తెలియదు. మమ్ములను విగ్రహారాధన చేయుటకు గుడికి తీసుకొని వెళ్ళి స్నానాలు చేసి పూజలు చేసి ఫలహారము, ప్రసాదాలుతినేవరకు బలవంత పెట్టేవారు. ఒకసారి

ప్రసాదం నోటిలో పెట్టుకొని ఉమ్మివేశాను నాన్న చూచి తరువాత అడిగారు ప్రసాదం తిన్నావా లేదా నిజం చెప్పు అన్నారు తినలేదు అన్నాను. తాళ్ళతో కట్టి బాధిస్తూ నీటి ట్యాంకులో ముంచేశారు. నేను మునిగిపోసాగాను, అమ్మ భయంతో మరణిస్తానని ఏడుస్తుంది. నీరు త్రాగాను గాని దేవుని సంకల్పం నాపై ఉండుటను బట్టి నన్ను దేవుడు బ్రతికించాడు. ఏదో రీతిగా బయటకు తెచ్చి నీళ్ళు కక్కించారు. బ్రతికి బయట పడ్డాను. మా నాన్నకు ఇంటి బాధ్యతల గురించి తెలియదు. ఆర్థికంగా మా కుటుంబం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాము. మేమంతా దేవునినే ఆశ్రయించి మొఱ్ఱపెట్టేవారము. చివరకు మా నాన్న మాటలను సహించలేక ప్రభువా మేము నిన్ను నమ్ముట నిజమైతే మా నాన్న నుండి మమ్ములను దూరం చేయి బాధల నుండి తప్పించుకోగలము. ఆయనకు దూరమైనను పరలోకం పొంది సుఖపడగలమని దీనంగా పట్టుదలతో ప్రార్థించాము. ఏదో రీతిగా దేవుడే మమ్ములను పోషించి సంరక్షించేవాడు.

తల్లికి ప్రాణ భయం, తండ్రికి దూరమగుట:

నా తల్లి యేసు నామంలో బాప్తిస్మం తీసుకున్నదని ఆమెను చంపాలని ప్రయత్నించారు. కొంత సమయమిచ్చారు. ఈ దిగులుతో అమ్మ ఒకరోజు మా నాన్నతో ఆసుపత్రికి వెళ్ళాలని అనుమతి కోరింది. దేవుని దయవల్ల సమ్మతించాను. నాన్నకు మంచి కారు మెకానిక్‌గా పని చేసేవారు. పనిపై శ్రద్ధ కన్న వ్యసనాలపై ఆసక్తి మిన్నగా ఉండేది. 1980లో అమ్మ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నది. ఆసుపత్రిలో చూపించుకున్న తరువాత తిన్నగా క్రీస్తు ప్రేమకు పరిచయం చేసిన మా టీచరు రాజేశ్వరి గారి ఇంటికి వెళ్ళింది. ఎలాంటి పరిస్థితిలో నైనా భార భరితమైన విశ్వాసుల ప్రార్థన సహకారము విశ్వాసికి ఊరటనిస్తుంది. కలిసి దేవుని సన్నిధిలో గడిపిన సమయంలో కలవరం తగ్గి ప్రశాంతత నెలకొంటుంది. అమ్మ ఆమెతో మాట్లాడగా ఆమె చాలా ధైర్యం చెప్పింది. నీ బిడ్డల గతి ఏమగును? ఆత్మ హత్య వల్ల నరకము తప్పదు నీవు నీ బిడ్డలను తీసుకొని దూరంగా వెళ్ళి బ్రతుకు నీ భర్త నుండి బాధలు తప్పి స్వేచ్ఛగా క్రీస్తును ఆరాధించుకో.
ఆమె సలహాలు పాటిస్తూ నా తల్లి ఆత్మహత్య ప్రయత్నం మానుకున్నది. అమ్మ మేము కలిసి దేవుని చిత్తం కొరకు ప్రార్థించుటకారంభించాము. బైబిలులోని

సత్యాలు మాకు కర్తవ్యాన్ని తెలిపి ఆదరించాయి. అబ్రహాము జీవితంలో దేవుడు తెలియని దేశానికి వెళ్ళమని చెప్పగా బదులు చెప్పకుండా వెళ్ళి దీవెన పొందాడు. మేము ఆరుగురం దేవుని చిత్తం ఎరిగి నాన్నకు దూరంగా వెళ్లాలనుకున్నాము. క్రీస్తు పుట్టినపుడు హేరోదు రాజు భయం చేత యోసేపు దూరంగా వెళ్ళాడు. ఈ విధంగా మేము దేవునికి దగ్గరవాలంటే దూరంగా వెళ్ళి క్రీస్తును ఆరాధిస్తూ, అందరము ప్రార్థన చేస్తూ వాక్యం ధ్యానిస్తూ గడిపే వారము. కొన్ని బట్టలు సర్దుకొని అందరము దూరంగా వెళ్ళి జీవిస్తూ మా విశ్వాసాన్ని నిలుపుకున్నాము. మా జీవితాలు దేవుని కొరకేనని తర్వాత తెలిసికొని నేడు ఆయన సేవలో అందరము కలిసి జీవిస్తూ ప్రభువుకు సాక్షులము గా అనేకుల ఆత్మల భారం కలిగి ఉన్నాము.

నా రక్షణ స్థిరత ఆత్మ నింపుదల:

నా జీవితంలో క్రీస్తుతో జీవించుటకు హెచ్చరించి ఆత్మీయంగా బలపరచిన విశ్వాసి మత్తయి గారు ఆ పాస్టరుగారి మంచి వాక్య బోధ ద్వారా ఆత్మీయ జీవితంలో స్థిరపడ్డాను.

ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. మత్తయి 7:21

ఈ ఆజ్ఞ నా హృదయాన్ని తాకింది దేవుడు చెప్పింది చేయాలని నిర్ణయించు కున్నాను.

పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును ఆజ్ఞాతిక్రమమే పాపము. 1యోహాను 3:4

నేను పాపిని కాదు మా నాన్న గారు వ్యసనాలు, బాధ్యత లేకపోవుట పాపమని భ్రమపడేవాడిని, ఎవరిని పాపం దృష్టితో చూడలేదు, అందరు నన్ను మంచి అబ్బాయి అని పొగిడేవారు. నా మనసులో నేను పాపిననే భావం కలిగి చాలా దు:ఖం కలిగింది. దగ్గరలో ఉన్న తోటలోకి వెల్లి దేవునితో క్షమించమని పశ్చాత్తాప ప్రార్థన చేశాను. ఆ ప్రార్థన ద్వారా నాలో వింతైన శాంతి ఆనందం రక్షణ స్థిరత కలిగింది. ప్రభువు నన్ను క్షమించారని దృఢ నిశ్చయత కలిగింది. విశ్వాసము, ప్రార్థన, వాక్యము, సహవాసము, పూర్తిగా రక్షణ ఇవ్వలేవు. రక్షణ

దేవుడిచ్చే గొప్ప వరము ఉచిత కృప. అది డబ్బు బలగం మరి యే ఇతర శక్తితో సంపాదించలేదు. అది దేవుని ద్వారా లభిస్తుందని స్పష్టంగా గ్రహించాను. చెప్పనశక్యమైన ఆనందం కలిగింది. దేవుని స్తుతించుటకారంభించాను. ఆనాటి నుండి ప్రభువు నాకు మంచి స్నేహితుడిగా ఆయన సన్నిధి అనుభవిస్తూ స్తుతించి ఆరాధించు సమయంలో మత్తయి పాస్టరుగారు నడిపించే సంఘంలో అన్య భాషలు మాట్లాడి పరిశుద్ధాత్మ తాకిడి గమనించాను. మాకు మొదటిగా క్రీస్తును పరిచయం చేసిన రాజేశ్వరి మేడం గారు ఆత్మ విషయం మాకు తెలుప లేదు. ఆమె పెంతెకొస్తు అనుభవంలో లేరు. బాప్టిస్టు సంఘంలో సభ్యురాలు. క్రొత్తగా చేరిన సంఘస్తులు ఆత్మలో ఆనందిస్తున్న రీతి నన్ను చాలా ఆకర్షించింది. నేను కూడ ఆత్మను పొందాలన్న ఆకాంక్ష, ఆసక్తి కలిగింది. పాస్టరు గారు బోధించిన వాక్యంతో పాటు ప్రార్థించి ఆత్మను పొందవచ్చునని నేను వెంటనే ఆత్మానుభవం కలిగేవరకు మోకరించిన స్థితిలోనే కనిపెట్టాలని చాలా పట్టుదలతోనే ప్రార్థించి స్తుతిస్తూ కొంత కాలం గడిపాను.

ప్రార్థన ఆరాధన చేస్తుండగానే నాలుక తడబడింది. నేను మోకరించి యున్నాను, మోకాళ్లపైనే నడువసాగాను, ఉత్సాహంతో అరుస్తున్నాను. విశ్వాసి సమూయేలు గారు నన్ను సమీపించి నన్ను అదుపులో ఉంచడానికి ప్రయత్నించారు. అందరూ చూస్తున్నారు. ఆత్మ నింపుదల వల్ల ఈ అనుభవం సాధ్యమేనన్నారు. నాకు భాషలతో దేవుని స్తుతించుట ఆపాలనిపించలేదు. ఆత్మ నడిపింపు సర్వ సత్యంలోకి నడిపిస్తుంది. ఈ క్రొత్త అనుభవం నాకు కలిగింది. నా స్తుతికి వచ్చు భావాలన్ని పాటల రూపంలో వ్రాయుటకారంభించాను. నేటికి 37 సం॥లుగా దైవపరిచర్యకు నన్ను సంసిద్ధము చేసి నడిపించి నా జీవితంలో మంచి నాయకుడిగా ఆత్మ వాక్యము నేర్పించి విలువైన గూఢ సత్యాలను బోధిస్తూ సేవ కొనసాగించు ధన్యతనిస్తున్నారు.

నా రక్షణానుభవం తరువాత మా కుటుంబం పట్ల దేవుని ఆలోచనలు బహు విస్తారమని తెలియచేసి కనుపాపగా మమ్ములను కాపాడుతూనే ఉన్నారు. మా అవసరాలపై లక్ష్యముంచి అందరిని అద్భుతంగా పోషిస్తున్నారు. శాశ్వత కృప చూపిస్తున్నారు. మేము ఆరు మందిమి అమ్మ నేను ఇద్దరు తమ్ముళ్ళు ఇద్దరు చెల్లెళ్ళు అందరం ఆత్మ నింపుదలతో సేవ చేయుటకు ప్రభువు ఒక గ్రామం పేరు చెప్పి అక్కడ సేవ ఆరంభించాలని స్పష్టంగా

తెలిపారు. ఏకాంగులను సంసారులుగా చేయు దేవుడు నాకు తోడుగా ఉండుటకు దైవజనుని కుమార్తె విశ్వాసిగా ఉండగా వివాహం జరిపించారు. ఇద్దరు బిడ్డలను ఇచ్చారు. చాలా అణకువ గల మంచి ఇల్లాలును దేవుడిచ్చారు నాకు సేవలో చేస్తున్న సహకారం, తోబుట్టువులతో ఐక్యత కల్గియుండుట మా గృహంలో లభించిన శాంతి సమాదానాలను బట్టి నా రక్షకుని సదా ఘనపరుస్తున్నాను. నేడు మేమంతా 6 మందితో ఆరంభించి 27 మందిగా విస్తరించాము. సేవ చేయు భారం మాపై ఉంచారు. వాగ్ధానమిచ్చి నెరవేర్పు నిస్తున్నారు. తూర్పు పడమరగా మా పరిచర్య విస్తరిస్తున్నారు. మా సేవ వ్యాపిస్తుందన్నారు. లేఖనాలు అర్థం చేసుకొని బోధించే పరిజ్ఞానం అవగాహన ఇచ్చారు. గతంలో ఆర్. ఆర్.కె మూర్తి గారి ప్రసంగాలు అందరము శ్రద్ధగా వినేవారము వాక్యోపదేశంలో మెళకువలను. నేర్చుకోగలిగాను. నేడు 13 జిల్లాల్లో సేవ ఉంది. భారత దేశమంతా తిరిగి సేవ చేయాలనే తపన ఉంది 50 మంది వ్యక్తులను సేవకులుగా తీర్చిదిద్దు బాధ్యత వహిస్తూ 24 సం॥లు దైవ సేవకు అంకితమై పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో అద్భుత సేవ చేయు కృపను అందించారు. ఎన్నికలేని నన్ను ఆయన సేవలో వాడుకొనే రీతిని బట్టి సదా స్తుతిస్తున్నాను.

నా బిడ్డలు కూడా నా సేవా భారమును పంచుకొనుచున్నారు. ఇద్దరు బిడ్డలలో ఒకరు నవీన్ అమెరికాలో ఉన్నాడు, సేవ చేస్తూ చదువుకుంటున్నాడు, రెండవ బాబు మాతో ఉన్నాడు. సేవలో సహకారముంది. తోబుట్టువులంతా సవ్యంగా కుటుంబ జీవితంలో ఆత్మీయ జీవితంలో స్థిరపడ్డారు. కృతజ్ఞతతో సంతృప్తిగా జీవించాలని నా బిడ్డలకు బోధించాను. నేను నమ్మిన నా ప్రభువు ఎంతైన నమ్మదగినవాడు. నా నోట పాట ఉంచగా ఆ పాటలు సి.డి.లు, పుస్తక రూపంగా వెలువడగా అనేకులు విని రక్షణ పొందారు. దేవుని దీవెనగా నమ్మి దేవుని ఘనపర్చుచున్నాను. నా సాక్ష్యం చదివిన వారు ఆత్మీయంగా బలపడాలని పరిశుద్ధాత్మ పొందాలని ఎట్టి శ్రమలనైన సహించి ఓర్చుకొని దేవుని హత్తుకొని జీవించి దీవెనలు పొందాలని ప్రార్థిస్తున్నాను. క్రీస్తే నా నాయకుడు, నావికుడు, స్నేహితుడు నా చేయి విడువక తోడుగా ఉన్నాడు, మీతో సదా తోడుగా ఉండాలని నా ప్రార్థన ఆమెన్.

# 36. క్రైస్తవుడిగా జన్మించిననూ క్రీస్తు ప్రేమను గుర్తించలేనపుడు స్నేహితుని ద్వారా క్రీస్తును స్వీకరించాను. పరిచర్యలో గుర్తింపు పొందాను.

విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజ స్వరూపమును అదృశ్యమైనవి ఉన్నవనుటకు ఋజువునై యున్నది. హెబ్రీ 11:1

**ఎడర్డ్ విలియం కుంటం, బెంగళూరు**



పరిచయము – ప్రభువు నామంలో మీకు శుభములు. నా బాల్యమంతా ఆంధ్ర ప్రదేశ్‌లోని ఏలూరులో గడిపాను. మా తల్లిదండ్రులు మంచి క్రైస్తవులుగా మంచి భక్తి వాతావరణంలో పెంచారు. నాన్న గారి పేరు సత్యదాస్, అమ్మ గారి పేరు రాజమ్మ గారు, సియస్ఐ మరియు పెంతెకోస్తు విశ్వాసంలో మంచి విలువలతో నా తల్లిదండ్రులు చూపిన దారిని కొంత కాలము వరకే అవలంబించాను. విద్యాభ్యాసం సెయింట్ జేవియర్స్ ఇంగ్లీషు మీడియంలో 10వ తరగతివరకు, సి.ఆర్. రెడ్డి కాలేజిలో బి.ఎ ఎకనామిక్స్ పూర్తి చేశాను. ఉన్నత విద్య పి.జితో పాటు బిజినెస్ మేనేజ్‌మెంట్ చేశాను. ఇ.జి.ఎఫ్. ఇ.యు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాను. 1990లో కౌన్సిలర్‌గా చేరాను. ఈ రీతిగా 10 సంవత్సరాలుగా యవ్వనస్థుల మధ్య సేవ చేశాను. నేను సేవ చేయుటకు పూర్వం నా జీవితం సాదాగా భక్తిలో సాగిపోలేదు. చేదు అనుభవాల నెదుర్కొని నా స్వఇష్టాలకు ప్రాధాన్యతనిచ్చి పాడైపోయాను.

నా పాప జీవిత జ్ఞాపకాలు :

నా హైస్కూలు జీవితము చాలా తెలివైనదిగా మంచి ప్రవర్తనలో కొనసాగించిననూ యవ్వన దశలో లోకాశలకు గురై తల్లిదండ్రుల ఆశయాలకు వ్యతిరేక దిశలో నా జీవితము కొనసాగించాను. సిగరెట్లు, సినిమాలు, మద్యం,

డ్రగ్స్‌కు బానిసనై ఇంజక్షన్లు తీసుకొనేవాడిని. నాకు ఇచ్చిన పాకెట్‌మనీ చాలనందున నా దురభ్యాసాల కొరకు నాన్న గారి జేబులో నుండి కొంత డబ్బు దొంగతనం చేసేవాడిని. నాన్న నా ప్రవర్తనను గమనించి సరైన మార్గంలో పెట్టదలిచి నిలదీసి నా బలహీనతను బట్టి దు:ఖపడి ప్రశ్నించాడు. నేను ఆరంభంలో ఒప్పుకోక తప్పించుకొనదలచిననూ ఎదురుగా చూచిన తల్లిని తృణీకరించలేక అమ్మా నన్ను క్షమించు అన్నాను. బాబు, నేను క్షమించినంత మాత్రాన నీ అలవాట్లు పోగొట్టుకోగలవా? యేసయ్యను నమ్మి ప్రార్థించుకో నీ మనస్సును మార్చుకో అని క్రీస్తు ప్రేమను గురించి వివరించి తెలిపింది. నాలో మార్పు రాలేదు. ఒకసారి చాలా మంచి పెన్ను దొంగిలించాను. నాన్న పెన్ను ఎంత వెదకినా కనబడలేదు నేను బాధపడ్డాను. మొదటి సారి యేసయ్యను ప్రార్థించాను అయినా పెన్ను దొరకలేదు. అదే రోజు సాయంత్రం మనసు నెమ్మదిలేని సమయంలో సురేష్ అనే స్నేహితుడు బైబిలు స్టడికి నన్ను ఆహ్వానించాడు. తప్పు చేశాను అనే భావంతో చర్చికి వెళ్లాను మనశ్శాంతి లభించలేదు కదా ఇంకా వేదన అధికమయింది. నేను ఆ స్పికరుగారితో ఎదురు ప్రశ్నించి విసిగించాను. ఆయన ఖంగారుపడ్డాడు. యేసయ్య కూడ నా ప్రశ్నలకు జవాబు ఇవ్వలేదు అనుకున్నాను. నేను కాస్త ఆశ్యర్యంలో పడ్డాను. నేర భారం ఆరంభమై నిరాశ కల్గి జీవించుట వ్యర్థమని ఎంచి ఆత్మహత్య ప్రయత్నంలో రైలు పట్టాల దగ్గరకు వెళ్ళాను సురేష్ మరోసారి నన్ను హెచ్చరించి క్రీస్తు ప్రేమ త్యాగం ఆదరణ గురించి బోధించాడు.యేసయ్య పరిశుద్ధుడు నేను పాపిని ఆయన నా దగ్గరకు ఎలా వస్తాడు అని అడిగాను. మన పాపాల శిక్ష క్రీస్తు భరించి మనకు పాప విముక్తి కలిగిస్తాడని, క్రీస్తును నమ్మితే అశాంతి పోయి నెమ్మది పొందగలవు. నా మాట నమ్ము క్రీస్తును రక్షకునిగా స్వీకరించు అని చెప్పగా నేను నమ్మాను. నేను చేసిన పాపాలన్ని ఒప్పుకున్నాను. నా హృదయం ఖాళీ అయింది. గొప్ప స్వేచ్ఛ నెమ్మదిని పొందాను. ఇదే నా రక్షణానుభవం. ఇదే నిజమైన ఆనందం అని అనుభవ పూర్వకంగా తెలుసుకొని పరమానందభరితుడనయ్యాను.

నేను నా గత పాపాల గురించి నాన్న గారికి నోటితో చెప్పలేక సుధీర్ఘ

లేఖ వ్రాసి పెన్ను గురించి కూడా దానిలో రాశాను. నన్ను క్షమించమని కోరాను, క్రీస్తు నన్ను క్షమించి రక్షణానుభమిచ్చారని తెలిపాను. ఆ ఉదయాన్నే నాన్న ముఖం చూడాలంటే భయం కలిగింది. ఎంతో ప్రశాంతంగా నాన్న నాతో మాట్లాడుట చాలా ఆనందం కలిగించింది. బాబు, నేను నీవు వ్రాసిన ఉత్తరం చదివాను. నీలో కలిగిన మార్పును బట్టి ఆనందించాను. పెన్ను లేకపోయినా పర్వాలేదు నీవు నాకు దొరికావు చాలు అన్నారు. మరొక మంచి మాట నాకు సంతోషం కలిగించింది. చేప గాలంలో పడాలి అంటే ఎర కావాలి ఎర వల్లనే చేప లభించినట్లు పెన్ను వల్ల నీవు మంచివాడిగా మారినందుకు చాలు తెలిపారు. ఆ తరువాత 1989వ సం॥లో సేవకు సమర్పించుకున్నాను. 1990లో ఇ.యు.యస్.ఐ సేవలో చేరాను. థియాలజీ కోర్సు చదివి బైబిలు జ్ఞానం పొంది ఆ జ్ఞానంతో విధ్యార్థులను రక్షణార్థం ప్రోత్సహించి క్రీస్తు బిడ్డలుగా తీర్చి దిద్దే పరిచర్యకు ఉపక్రమించాను దేవునికి ఎంతగా సమర్పించుకుంటే అంతగా దీవిస్తారని నమ్మాను.

నేను రక్షణ పొందిన తరువాత సేవ చేయదలిచానని నా తల్లిదండ్రులకు చెప్పగా వారు సమ్మతించలేదు. నిన్ను ఉన్నత విద్య చదివించింది ఎందుకు అన్నారు. ఆ రోజుల్లో బాక్ టుద బైబిలు కార్యక్రమాల్లో స్పికరుగారంటే చాలా ప్రేమ ఉండి పరిచయంగా వ్రాసిన ఉత్తరాల వలన నా ప్రతిభ, పట్టుదలను గుర్తించి అమెరికాలో బైబిలు కోర్సు చేయుటకు సహాయం చేస్తానని ఆహ్వానించ గా మా నాన్నగారు మండి పడ్డారు, నీవు నాకు బరువా? నేను నిన్ను చదివించలేనా అన్నారు. ఆయన మాట గౌరవించి చాలా గొప్ప ఉద్యోగిగా నా జీవితాన్ని కొనసాగించాను. క్రీస్తును ప్రేమిస్తూ ఆయనను సేవించే ఆశయంతో ఉండగా నాకు దైవ నడిపింపు స్పష్టంగా సంపూర్ణ సేవ చేయాలని తెలుపగా నేను నాన్న గారితో సంప్రదించుటకు భయపడి 25వ యేట ఏడు పేజీల ఉత్తరం వ్రాసాను. జవాబు కొరకు ఓర్పుతో కనిపెట్టాను. కంపెనీలో పెద్ద కారులో దర్జాగా జీవించిన నేను సేవలో శ్రమలు ఎదురుకోవాలని తెలిసి ప్రభువు సేవకై ఆశించాను. నాన్నగారు వ్రాసిన జవాబు నన్ను చాలా ఆశ్చర్య పరిచింది. బాబు దేవుడు నిన్ను తన సేవకై పిలిస్తే నేనెవర్ని నిన్ను

ఆటంకపర్చుటకు అని నా పుట్టిన రోజు కార్డులో రెండు మాటలు వ్రాసారు. చాలా సంతోషించి ఉద్యోగంలో సెలవు పెట్టి ఇంటికి వెళ్ళాను. నా జీవితంలో సేవా పిలుపు గతంలో ఉన్ననూ ఆలస్యం చేసింది ఎందుకనగా నాలో ఆత్మీయ పరిపక్వత కొరకేనని నాన్నగారు తెలిపారు. మంచి అనుభవాలు పొంది కష్టాలు నష్టాలు ఓర్పుతో తట్టుకొనుటకై తల్లిదండ్రులు మరియు దేవుడు నా కొరకు కనిపెట్టారని నేను సిద్ధమే అని యవ్వనంలో కాడి మోయుటకు దృఢంగా స్థిరంగా నిర్ణయించు కున్నాను. గతంలో ఇశ్రాయేలీయులకు పగలు మేఘ స్తంభమై, రాత్రి అగ్ని స్తంభమై దారి చూపుటకు వెలుగునిచ్చుటకు దేవుడి నిర్ణయం గురించిం ఎవరు అర్థం చేసుకుంటారు. దేవునితో ఎక్కువ సమయం గడిపిన వానికి దేవుడు సర్వలోకానికి వెళ్ళి శిష్యులనుగా చేయాలని ఆత్మల జాలరిగా పని చేయాలని ఆదేశమిచ్చిన ఆజ్ఞను పాటిస్తూ గొప్ప పరిచర్యకై దర్శనమును స్వీకరించి దేవుని నడిపింపుకై వేచియున్నాను.

నా సేవా వివరములు :

నా మొదటి సేవా భారం వహించిన రోజుల్లో ఎదుర్కొన్న శ్రమలలో దేవుని అద్భుతాలనెదుర్కొన్నాను. పెద్ద జీవితం గొప్ప కారున్న హోదాను ప్రభువు కొరకు తగ్గించుకొని వదులుకొని ఇ.యు. లో పని చేసే రోజుల్లో 400 నుండి 700 రూపాయల జీతముతో ఆరంభించాను. సరిగ్గా సొమ్ము చాలేది కాదు, కొనుక్కొని తినడానికి కూడ డబ్బులు ఉండేవి కాదు, మూడు రోజులు ఒక్కొక్క పూట తిన్నాను, 4వ రోజు తినడానికి ఏమి లేదు. రాత్రి 11 గంటలకు పెట్టె వెదికాను నా దగ్గర పావలా దొరికింది. సికింద్రాబాద్‌లో క్లాక్ టవర్ దగ్గర రూములో ఉన్నాను. అది మా హాస్టలు, అరటిపండునైనా కొనుక్కొందామని రోడ్డు మీదికి వెళ్ళాను బండి వాడితో బేరం ఆడాను ఒక్క పండు అడిగినా 40 పైసలు అన్నాడు పావలాకు ఇవ్వలేదు. పావలా మొఖం మీద వేశాడు. ఆ పావలా పట్టుకొని రూముకి వచ్చి రెండు గ్లాసుల నీళ్ళు తాగాను ఆకలితో ఏడుపు వచ్చింది. మోకాళ్ళపై కడుపును నొక్కిపట్టాను. దేవున్ని తిట్టుకుంటున్నాను నేను అడిగింది అన్నం నేను నీ పరిచర్య చేయడానికి

వస్తే అన్నం ఇయ్యలేదు అని సణిగాను. నా స్నేహితుడు జాన్ పాల్ అకస్మాత్తుగా నా గదికి వచ్చాడు. ఎడ్వర్డ్ నీ దగ్గర తినడానికి ఏమైనా ఉన్నదా అని అడిగాడు ఏమి చెప్పాలో అర్థం కాలేదు. రైలు వెళ్ళిపోయింది ఇక్కడే పడుకొని ఉదయం వెళ్తాను అన్నాడు. నీవేమి తిన్నావు అని అడిగాడు ఏమి తినలేదు, ఉదయం నుండి ఏమి తినలేదు అన్నాను. గబగబ నడుచుకుంటు గార్డెన్ రెస్టారెంటుకు తీసుకెళ్ళాడు. అపుడు దేవుడు నాకు గుర్తు చేశాడు నీవు బిర్యాని తినడం కొరకు జాన్ పాల్ ఆటో ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి ట్రైను మిస్సు అయి నీ దగ్గరకు వచ్చేటట్లు చేశాను, అతనికి ఆకలి కలిగించి నిన్ను అడిగేటట్లు చేశాను నీ దేవుడనైన నేను నిన్ను మరచువాడను కాదు అని జవాబిచ్చాడు. జీవితంలో ఆలస్యం విలువైనది పుట్టించడానికి దేవుడు చేస్తాడని దేవుని స్తుతించి కృతజ్ఞత తెలిపాను. నేను ఆయా సంధర్భాలలో అనేక సందేశాలు ధన్యత ఇచ్చారు. ఎదురు చూచుట అనే అంశంతో ఎదురుచూచే సమయంలో మనస్సులో ఒక నిర్ణయం దేనికి ఎదురుచూస్తున్నామో తెలియాలి. అందరి జీవితాల్లో ఒక జీవితాశయం కలిగియుండుట. ఉద్యోగంలో రాణించాలి. తలాంతులను వాడి ప్రగతిని సాధించాలి. చాలా డబ్బు సంపాదించాలి. ఈ రీతిగా ఆలోచనలు ఉంటాయి. నా జీవితంలో ఉద్యోగానికి రాజీనామా చేసి యవ్వనస్థుల జీవితాన్ని తీర్చి దిద్దాలన్న మొదటి మెట్టుగా సేవలను స్వీకరించి పని చేయ సాగాను. వ్యక్తిగతంగా విధ్యార్థులను సంప్రదించి క్రీస్తు ప్రేమలో స్థిరపరచాలన్న ఆకాంక్షతో ఎన్నో స్థలాలలో ప్రసంగించాలని ఆహ్వానాలు అందేవి. దేవుని చిత్తం తెలిసికొని తృప్తికరంగా సేవ చేయగలిగాను. ఒకసారి క్రిస్మస్ సంధర్భంగా దుబాయికి సందేశం ఇవడానికి ఆహ్వానం అందింది, అదే రోజు సిద్ధార్థ మెడికల్ కాలేజిలో క్రిస్మస్‌కు చిన్న గుంపుకు సందేశం ఇవ్వవలసి వచ్చింది. నాకు అదే ఉత్తమమైన పరిచర్యగా తోచింది. లక్ష రూపాయలు దుబాయి వాళ్ళు ఇస్తామన్నా వెంటనే నిరాకరించి కొంత మంది విధ్యార్థులతో క్రిస్తు ప్రేమను పంచుకొనుటకు ఆసక్తి కలిగి ఉండి స్వల్ప బహుమతితో ఆనందం పొందాను.

1990 నుండి 2006 వరకు మొదటి స్థాయిలో సేవ చేసి మరెక్కువగా వేదాంతపరమైన జ్ఞానం అభ్యసించాలని మూడు సంవత్సరాలు బైబిలు కోర్సులో

చేరాను. పౌలు సాక్ష్యములో ఎన్నో శ్రమలు భరించినట్లుగా ఆకలి బాధలు, ఆర్థిక లేమి ఇవన్నీ అర్థం అయ్యేలా నేర్పించిన అనుభవాలు కోకొల్లలు. ఈ అనుభవాల ద్వారా ఎన్నో దేశాలలో క్రీస్తు కొరకు సేవలో పూర్తిగా లీనమయి ఫలభరితంగా కొనసాగాను. విలువైన అనుభవాలను నేర్పాడు. థియాలజి పూర్తి అయిన తరువాత రెండవ స్థాయిలో మరెక్కువగా ప్రాంతాలలో విదేశాలలో వాక్యం అదించే అవకాశాలు ప్రభువు ఇచ్చి నన్ను తన నోటి బూరగా వాడుకున్నారు.

వివాహము:

నా సేవకు సహకరించే తోడుకై వినయంగా ప్రార్థించాను. విద్యావంతురాలు గొప్ప విశ్వాసి క్రిస్టితో నా వివాహం దేవుడు నిర్ణయించాడు. దేవుని వాక్యానికి విధేయత చూపగా అధిక దీవెనలు చూడగలిగాను. నా సేవలో ఘనంగా సహాకారమునందించే నా భార్యతో కలిసి గొప్ప పరిచర్య చేయుటకు దాచారు నా తల్లిదండ్రుల ఆశ నెరవేర్చు మంచి బిడ్డగా గొప్పగా సేవ చేసి వారికి మంచి పేరు తేగలిగాను. ఊహించని బాధ్యతలు స్వీకరించాను. ఇ.యులో విధ్యార్థుల మధ్య కౌన్సిలర్‌గా పని చేశాక స్టేట్ సెక్రెటరీగా ఆంధ్రాలో వ్యవహరించాను. ఐ.టి విధ్యార్థులకు, పాండిచ్చేరి విద్యార్థులకు సి.యు.సి వెల్లూరు విధ్యార్థులకు సదస్సులు నిర్వహించాను. అనేక సదస్సులు నిర్వహించి ధన్యత పొంది హగ్గయి రీజినల్ సెమినార్‌లో పాల్గొన్నాను. మూడవ స్థాయిగా అంచెలంచెలుగా నన్ను ఎదుగుదలతో నడిపించారు. కొన్ని సంవత్సరాలుగా సి.బి.యన్ సంస్థలో టి.వి. ప్రోగ్రామ్ నిర్వహించే గొప్ప పనిలో నేడు నిమగ్నమై కొనసాగిస్తున్నాను. టి.వి. ప్రసారం వలన అనేకులు మేలు పొందుచున్నారు. నా భార్య క్రిస్టారోస్ యం.ఎ చదివింది. థియోలజిలో పట్టభద్రురాలై సేవా కార్యక్రమము పట్ల దేవుని దర్శనాన్ని పొందింది. ఎవరూ ఊహించని పరిచర్య నపుంసకుల ఆత్మల రక్షణ భారము క్రిస్టికి దేవుడు అందించగా వివిధ ప్రాంతాలలో 8 సంఘాలు స్థాపించాము. ఏలూరు, సర్పవరం, పాలకొల్లు, విజయవాడ, భామవరం, అమలాపురం, కాకినాడ, బెంగళూరులో సంఖ్య పరిమితమైనా రక్షణ బాప్తిస్మం ఇప్పించి పరలోక వారసులగు భాగ్యమందించు

టలో ఆనందిస్తున్నాము. మా జీవితంలో ఇద్దరు జ్ఞానం గల బిడ్డలు షారోన్, రూతులు సమర్థత గల ఉద్యోగానికి ప్రభువు సిద్ధపరిచారు. ఒకరు జర్నలిస్టుగా చిన్న పాప ఇంజనీరింగు కోర్సు పూర్తి చేయనై యున్నది. నేను వివిధ ప్రాంతాలు దర్శిస్తూ దైవ వాక్య బోధన సదస్సులలో నిర్వహణలో నిమగ్నమయ్యాను. నిరీక్షణ ప్రోగ్రాము ద్వారా అనేకులకు నిరీక్షణ కలిగించు విధంగా సేవలో గొప్ప తృప్తిని ఆనందాన్ని పొందుతున్నాను. యవ్వనంలో క్రీస్తును అంగీకరించి క్రీస్తు చిత్తంలో గొప్పగా గుర్తింపు పొందిన సేవ చేయు భాగ్యమిచ్చిన దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. ఆయనకు నా జీవితం ద్వారా మహిమ కలుగును గాక. ఆమెన్.

# 37. అతి బలహీనుడనైన అవమానాలతో గడిపిన నన్ను క్రీస్తు రక్షించిన నాటి నుండి అపరిమితంగా లభించిన జ్ఞానోదయంతో గొప్ప సాక్షినయ్యాను

జ్ఞానం గలవాడు విని పాండిత్యము వృద్ధి చేసుకొనును. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము.

సామెతలు 1:5, 7

**బ్రదర్ పాల్సన్, కొయ్యల గూడెం**



పరిచయము – ప్రభువు నామంలో మీకు వందనములు నా పేరు పాల్సన్ నామకార్థ కుటుంబంలో జన్మించాను. క్రైస్తవునిగా తల్లిదండ్రులు నన్ను మంచి చర్చికి తీసుకొని వెళ్ళేవారు కానీ క్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించలేదు. నేను బాల్యం నుండి భయంకరమైన వ్యాధి బాధితుడనై చాలా శ్రమలకు గురై చాలా నష్టపోయాను. ఎక్కడ పడితే అక్కడ పడిపోయి మూర్ఛ రోగం వలన బాధపడేవాడిని. ఏ సమయంలో అది సంభవిస్తుందో తెలియదు మా తమ్ముడిని నన్ను కొయ్యల గూడెం హాస్టలులో చేర్చారు. నేను తరగతిలో ఉండగానే పడిపోయి కొట్టుకునే స్థితిని బట్టి టీచర్లు, హెడ్ మాస్టరుగారు నన్ను ఇంటికి పంపించేవారు. మా నాన్న గారి పేరు శిఖామణిగారు ఆయన పిల్లలంతా మంచి వారు ఆరోగ్యంగా ఉన్నారు. ఈ రోగిష్టివాడు దేనికి పనికి రాడని తృణీకరించుట నన్ను చాలా బాధకు గురి చేసింది. బాల్యంలో ఎందరో డాక్టర్లను సంప్రదించారు. ఎందరో నాటు వైద్యం, ఆయుర్వేద వైద్యంతో పాటు పావురాల రక్తంతో తోమి కట్టేవారు. ఏ మాత్రం స్వస్థత లభించలేదు.

ఈ పిల్లవాడు ఆయుష్షు లేనివాడు ఏదో రోజు మరణానికి పాత్రుడని నన్ను నిర్ణయించారు. దేవుని దయ ఆయన చల్లని చూపు ఉన్నదని తరువాత గుర్తించగలిగాను. నేను సరిగ్గా పదవ తరగతి చదువుతూ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యాను. రెండు పరీక్షలు రాసాక హింధీ పరీక్ష రోజు పడిపోయాను,

సైన్సు, లెక్కలు పరీక్షలలో కూడ పడిపోయాను ఆ మూడు పరీక్షలు ఫేలయ్యాను. ఆ తరువాత మార్చి సెప్టెంబరు వరుసగా పరీక్షలకు వెళ్ళినను నేను జయం సాధించక ఏడుసార్లు 10వ తరగతి ఫేలయ్యాను. నాకు జీవితంపై నిరాశ కలిగింది. దేవుడున్నాడా? నాపై జాలి లేదా? నాకు ఈ స్థితి కలిగిననూ చూస్తు ఆనందిస్తున్నాడా? అని కసిగా తిట్టుకొని ఏడ్చేవాడిని. ఆ రోజుల్లో అకార్డియన్ నేర్పుగా వాయించుకొని కాస్త ప్రశాంతంగా నిద్రపోతే బాగుండును గాక. నాభావాలన్ని డైరీలో వ్రాసుకొని నెమ్మది పొందేవాడిని. కాని నా జబ్బు బాధ తాళ లేక మరణము కోరుకున్నాను. మాత్రలు గుప్పెడు మ్రింగెశాను. ఎవరో గమనించి నా తల్లిదండ్రులకు తెలియజేయగా ఆసుపత్రిలో చేర్పించారు. అలా బ్రతుకుతుండగా నా చెల్లి నన్ను అధిగమించి డిగ్రీలో చేరింది. అది తట్టుకోలేక మరణించదలిచాను గాని ఆ రోజుల్లో ఉజ్జీవ సభలు నిర్వహించిన స్థలానికి నేను వెళ్ళాను. ఒక కర్ణాటక నుండి విచ్చేసిన దైవజనుడు ఎంతో చక్కని భాషతో చెప్పగా జాన్ సన్ అనే అన్నయ్య స్పష్టంగా తర్జుమా చేశారు. ఆ మాటలన్నీ నన్ను చాలా ఆకర్షించాయి. దేవునికి మాత్రమే రక్షణ తన బిడ్డగా మార్చుకోగల సమయం తెలుసునని నాకు అవగాహన కలిగింది. నా హృదయాన్ని సూటిగా తాకిన మాటలు మరువలేను.

సందేశం చివరలో "సహోదరుడా సహోదరి ప్రభువుతో నీ కష్టాన్ని శ్రమను సూటిగా చెప్పుకొని ఈనాడైనా నాకు సహాయం చేయుము ప్రభువా అని దయచూపించుమని ప్రభువును అడుగు" అని హెచ్చరిస్తున్నాడు. ప్రార్థనలు ఆలకించే దేవుడి సన్నిధిలో నీ హృదయంలో తలుపులు తెరిచావా? దేవుడు కృపగలవాడనే, దయ గలవాడనే నమ్మకం నీకుందా? నీవు రోగివైతే స్వస్థత కావాలని ఏనాడైనా అడిగావా? నీవు ఏమి అడుగకుండానే ఏమి పొందగలవు? అడుగుడి మీకు ఇస్తాను అన్న అభయవాక్కులను నమ్మగలవా? దేవుడు నీ హృదయ వాంఛలను తీర్చి నిన్ను వాడుకొనగలడని నీవు నమ్మగలవా? దైవజనుని మాటలు పూర్తిగా నమ్మి నా హృదయ తలంపులు తెరచి మనస్సులో తపనతో పశ్చాత్తాపంతో ప్రార్థించుటకారంభించాను. కొన్ని గంటలు ఆయన సన్నిధిలో గడిపాను. నా హృదయంలో దాగిన ప్రతి ప్రశ్నకు దేవుని నుండి తగిన సమాధానం స్పష్టంగా లభించింది. ఎందుకిలా చేశావు ప్రభువా అని ఎదురు ప్రశ్న వేయరాదని దేవునితో వాదించరాదని పశ్చాత్తాపపడ్డాను.

యెషయా 26:16 వాక్యం ద్వారా ప్రభువు సూటిగా నాతో మాట్లాడాలి. యెహోవా శ్రమలో వారు నిన్ను తలంచుకొనిరి నీ శిక్ష వారి మీద పడినందున వారు విశేషముగా దీన ప్రార్థనలు చేసిరి. నా దీన ప్రార్థనలు ఆలకించిన నాటి నుండి నాలో అద్భుతమైన జ్ఞానోదయం కలిగింది. ఇంటరులో చేరాను గొప్ప విజయంతో పాసయ్యాను. డిగ్రీలో చేరి చదువుతుండగానే రెండవ సంవత్సరంలో ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు ఫైన్ ఆర్ట్స్ కార్యక్రమాలలో అత్యంత ఘనమైన ప్రతిభను కనబర్చి 16 రాష్ట్రాల నుండి వచ్చిన సాంస్కృతిక పోటీలలో ప్రథమ స్థానం పొందాను. ప్రముఖుల ప్రశంసలు పొంది మెడల్స్ బహుకరించిన కలెక్టర్లు అధికారులతో విందులో పాల్గొని సన్మానాలను అందుకునే స్థాయికి నన్ను నా రక్షకుడు దీవించారని రాజుల యెదుట గౌరవించారని దేవుని స్తుతించాను. క్రీస్తును నా స్వంత రక్షకునిగా స్వీకరించిన నాటి నుండి నేటి వరకు అంచెలంచెలుగా ఎన్నో విద్యారంగాలలో అసాధారణ ప్రజ్ఞను ప్రదర్శిస్తూ 42 విభిన్న మెడల్స్‌ను అందుకున్నాను. క్రీస్తు ఎన్నికలేని నన్ను బాల్యంలో మరణించ వలసిన నన్ను బ్రతికించి, జీవితంలో నిరాశలో ఉన్న ఆత్మహత్యకు గురి కావాలనుకున్న నన్ను రక్షించారు. ఆ దైవజనుని వర్తమానం ద్వారా నా హృదయాన్ని మార్చి తన బిడ్డగా రక్షణానుభవం ద్వారా నీటి బాప్తిస్మం అనుభవం ద్వారా గొప్ప భక్తుల సహవాసం ద్వారా గణనీయమైన వ్యక్తిగా మార్చారు. ఢిగ్రీ చదివే రోజులలో మరోసారి పోటీలలో పాల్గొని 21 రాష్ట్రాల మధ్య ప్రథమ స్థానంలో నిలిచి ఆనాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ద్వారా మెడల్ పొంది సన్మానం స్వీకరించాను. నాలో ఏ మంచి లేని వేళ ఇంతగా ప్రేమ చూపావా దేవా అని తగ్గింపుతో వినయంతో కృతజ్ఞతా స్తుతి అర్పించాను. బి.ఎడ్ నెల్లూరులో చదివాను. మానసిక రోగిగా ఉన్న నేను మానసిక శాస్త్రములో డిగ్రీ పొందాను. యం.ఇడి కూడ పూర్తి చేశాను. రెండు పి.జిజ డిగ్రీలు పూర్తి చేశాను. ప్రతి పరీక్షలో అఖండ విజయం పరంపరలనందు కోగలిగాను. దేవునియందు భయభక్తులే జ్ఞానమునకు ఆధారమని దృఢ నమ్మకంగా మరొక అద్భుతాన్ని నా జీవితంలో ఎదుర్కొన్నాను. ఒక కారు ప్రమాదంలో నా శరీరము ఇరుక్కుపోయింది. 32 రోజులు ఆసుపత్రిలో చికిత్స పొందాను. గాయాలు బాధలు తప్ప శరీరంలో ఒక్క ఎముక కూడ విరుగేదు. దేవుడు అద్భుతంగా కాపాడి రక్షించారు. 92వ సంత్సంలో మదన్ మోహన్

రెడ్డి అవార్డు పొందినప్పటి నుండి 286 రోజులు క్రీస్తు నన్ను రక్షించిన రీతి జ్ఞానంతో నింపి అనేక చోట్ల గుర్తింపు పొందిన వైనం దేవుని అద్భుత కార్యాలు ప్రతి చోట సాక్షిగా వివరించు ధన్యత పొందాను. ఎవరు ఆహ్వానించినా అంగీకరించి క్రీస్తు చేసిన మేళ్ళను వివరించాలని క్రీస్తు స్పష్టంగా చెప్పారు. యం.ఇడి చదివే రోజులలో ఉద్యోగాన్వేషణ కొరకు పరీక్షలు రాసేవాడిని ప్రతిభ చూపగల ఉద్యోగంలో నేడు చేరి దేవునికి సాక్షిగా జీవించు ధన్యత పొందాను. ఎన్ని అవార్డులు పొందిననూ నా రక్షకుడు నా కుమారుడా అని పిలిచి తన బిడ్డగా స్వీకరించిన అనుభవం అతి ఉత్తమమైన అనుభవంగా భావించి దేవునికే సంపూర్ణ ఘనతను ఆపాదిస్తున్నాను. మట్టితో సమానమైన జీవితాన్ని మధురంగా సమాజానికి ఉపయోగపడే రీతిగా మలచిన పరమ శిల్పి ఆజ్ఞలను పాటిస్తూ లవోదేక సంఘములో చెప్పిన మాటలను చూపించారు.

లవొదికయలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఆమేన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని స ృష్టికి ఆదియునైనవాడు చెప్పు సంగతులేవనగా నీ క్రియలను నేనెరుగుదును, నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు.

ప్రకటన 3:14, 15

నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను. ప్రకటన 3:21

క్రీస్తు ఆనాడు ప్రకటనలో సంఘములతో చెప్పిన విధంగా నేడు సూటిగా మనకందరికి తెల్పునది విని పాటించి రక్షణ స్వీకరించి రెండవ రాకడలో ఆయనతో ఎత్తబడి పరలోకానికి వారసులమై సింహాసనంలో కుర్చొనే ధన్యత అర్హత పొందాలని నా ప్రార్థన.

నేను త్వరగా వచ్చుచున్నాను ఎవడును నీ కిరీటము నపహరింపకుండునట్లు నీకు కలిగినదానిని గట్టిగా పట్టుకొనుము. ప్రకటన 3:11

మనకందరికి ఈ సందేశము అత్యవసరమని గుర్తించి మెళకువగా ఉండి ఉజ్జీవంతో ప్రార్థించాలి. ప్రతి చోట క్రీస్తుకు సాక్షులుగా జీవించాలి.

ఈ సాక్ష్యమును చదివిన వారిని రక్షంచి, దీవించి ఆయన రాజ్యంలో చేర్చును గాక. ఆమెన్

# 38. క్రీస్తు నిజమైన దేవుడని నమ్ముటకు సత్యాన్వేషణలో కలవరం చెందిన నన్ను రక్షించి ఇస్లాము ఆచారాల నుండి విడిపించి ఆయనకు సాక్షిగా నిలబెట్టారు.

యేసు క్రీస్తు అందరికి ప్రభువు అపో. కా. 10:36

**హజిమ్ ఫరాజ్, అమెరికా**



పరిచయము – ప్రభువు నామంలో మీకు శుభములు, నేను 1984వ సంవత్సరంలో జన్మించాను. పాలస్తీనియన్ అమెరికన్‌గా అమెరికాలో గడిచింది. ఇస్లాం మతాన్ని ఆచరించేవాడిని. దేవుడు ఎవరు. ఈ సృష్టికి అధిపతి ఎవరు? అనే తపన నాలో ఉండేది. సత్యాన్వేషణలో ఆంతర్యుద్ధం జరిగేది. గొప్ప ధనిక జీవితానికి వారసునిగా జీవించాలా? క్రొత్త దారిలో మార్గమైన యేసును అనుసరించి శ్రమపడాలా? అని రెండు రోడ్డుల మధ్య నిలిచి ఆలోచించ సాగాను. చివరకు క్రీస్తునే ఎన్నుకున్నాను. క్రీస్తే సజీవుడని సాక్ష్యమిస్తూ అమెరికాలో అందరికి తన అనుభవాలను తెలుపుట నా కర్తవ్యం. గతంలో నేను ఇస్లాం విశ్వాసమును అధిగమించి క్రీస్తే నిజ దేవుడని నమ్ముట నాకు చాలా ఆశ్చర్యంగాను అద్భుత అనుభవంగా భావిస్తాను. ముస్లిం ఆచారా పద్ధతులలోనే బాల్యం నుండి పెరిగాను. ధనిక కుటుంబంలో అల్లారు ముద్దుగా పెరిగాను. నా తల్లి మారు తల్లి అయిననూ చాలా క్రమ శిక్షణలో పెంచింది. అమెరికా నుండి ఇశ్రాయేలు దేశంలో నివసించుటకు తరలి వెళ్ళి అక్కడ స్థిరపడ్డాము. మా ఇంటికి పైగా నివసించేవారు. క్రైస్తవ మిషనరీ దంపతులుతో పరిచయమైన 15 నెలల తరువాత నేను క్రీస్తు సజీవుడనని నమ్మి వెంబడించుట కారంభించాను. ఒక్క రోజులో అద్భుతంగా నమ్మిన అనుభవం కాదు. అంచెలంచెలుగా క్రమంలోనే నా విశ్వాసమును దృఢపర్చుకోగలిగాను.

నా జీవితంలో బాల్యం నుండి మంచి ముస్లిం వ్యక్తిగా జీవించాలని

ఆశించేవాడిని. అందుకు అల్లాను సదా ప్రార్థన చేస్తూ శాంతిని కోరేవాడిని. ఇంత గొప్ప సృష్టిని అసాధారణ శక్తితో నేర్పుతో నడిపించే సృష్టికర్త ఎవరు? నేను చూడగలనా తెలిసికొనగలనా? ఊహ తెలిసినప్పటి నుండి నాలో గొప్ప ప్రశ్న మిగిలి యుండేది. ఇస్లాము గురించిన సత్యాలు కూడా సవివరంగా తెలుసుకోవాలనే తపన నాలో ఉండేది. ఆ రోజులలో మా దేవుడే గొప్ప అనే అపరిపక్వ జ్ఞానంతో తలంచేవాడిని. నాకు పరిచయం అయిన క్రైస్తవులు దయ గలవారు. వారి చిరు మందహాసంతో పలుకరించిన రీతిని చాలా ఆహ్లాదాన్ని కలిగించేది. మృదు సంభాషణ నన్ను ఆకర్షించేది. మా ఇంటి పైన నివసించేవారు గనుక సుపరిచితులుగా ఉండేవారు. నేను తరచుగా క్రైస్తవులతో సన్నిహితంగా మాట్లాడుట మారుటి తల్లికి కోపం కలిగించేది. ఆమెకు తెలియకుండా వారితో కలిసి వారి ఆరాధనలో పాల్గొన్నాను. ఆ ప్రార్థనలు, ఆరాధనలు నన్ను ఆకర్షించాయి. అందరూ చేతులు ఎత్తి ఆకాశంవైపు చూచి నిజమైన దేవునిని నమ్మి పరలోకంలో ఉన్న ప్రభువుతో మాట్లాడుట కొనసాగించిన సమయం నాలుగు గంటలు గడిచాయని గ్రహించాను. ముస్లిం సంప్రదాయంలోనే పెరిగాను. ప్రభువును గురించి మిషనరీ దంపతులు నాతో సంప్రదించిన విషయాలు వారు నమ్మిన యేసు స్వస్థపరిచే గొప్ప దేవుడని ఆయన పుట్టుక జీవితం మరణం, పునరుత్థానము, ఆత్మ కుమ్మరింపు ఈ విషయాలు చెప్పుట ద్వారా కొంత గ్రహింపు కలిగింది. ఆ తరువాత ఆరాధనలలో పాల్గోన్న తరువాత మధురమైన మహిమాయుతమైన దైవ సన్నిధి నేను అనుభవించాను. అయితే అసలైన దేవుడు ఎవరు? ఎక్కడ ఉన్నారు నేను గ్రహించగలనా? అనే అంతరంగ పోరాటము ఎక్కువైంది. ఈ ద్వంద్వ భావాలతో అసలైన సత్యమును ఎలాగైనా కనుక్కోవాలనే తపన ఆరాటము ఆరంభమయింది.

నీవు క్రీస్తువని నిజమైన దేవుడని మిషనరీలు చెప్పారు. ఆరాధనలో ప్రత్యేకత చూచాను. నీవే క్రీస్తువని నాకు తెలియాలి ఎట్లు సాధ్యమగును. 40 రోజుల పోరాటము తరువాత మొదటిసారిగా క్రీస్తును ప్రార్థించాను. నా అంతరాత్మలో క్రీస్తు మార్గం, సత్యం, జీవమై యున్నాడని అర్థమయింది. నా క్రొత్త విశ్వాసం నా ఇంటి వారికి అధిక కోపం తెప్పించింది. నన్ను తృణీకరించారు. నేనీనమ్మకంలో స్థిరపడకపోతే ఆత్మహత్యకు గురయ్యేవాడిని

ప్రభువు మరొక సారి వాక్యం ద్వారా మాట్లాడారు.
నా యొద్ద విచారణ చేయని వారికి నా దర్శనము రానిచ్చితిని నన్ను వెదకని వారికి నేను దొరికితిని నేనున్నాని నా పేరు పెట్టబడని జనముతో చెప్పుచున్నాను. ఇంత గొప్పగా వివరించగా ఆశ్చర్యపడ్డాను. నా కృప నీకు చాలును అని అభయమిచ్చారు. హజమ్‌ఫరాజ్.కాం అనే వెబ్‌సైట్ ద్వారా మినిస్ట్రీ ఆరంభించి అనేకులకు క్రీస్తు నిజమైన దేవుడని తెలియ చెప్పు గొప్ప పరిచర్యలో లీనమయ్యాను. క్రీస్తు అందరికి దేవుడని నమ్మాను. జాతి, మత, కులాలకు అతీతంగా సృష్టి కర్త సర్వం సృష్టించి మానవునిని తన చేతితో చేసి తన ఊపిరినిచ్చి జీవింపచేసి చివరకు ప్రాణమిచ్చి రక్షించి నిత్యజీవాన్ని ప్రసాదించి ప్రేమస్వరూపిగా ఉన్న దేవునిని నమ్మి ఆయనను వెంబడిస్తూ ఆనందిస్తూ ప్రియ చదువరీ ప్రభువు నా నమ్మకాన్ని అంగీకరించిన స్త్రీతో వివాహం జరిపించి సంతానం ఇచ్చి నా రక్షకుడు నన్ను దీవించారు.
ఈ సాక్ష్యం చదివిన వారిని దీవించగలరని నమ్మి ప్రార్థిస్తున్నాను. ఆమెన్

# 39. దేవునికి అప్పగించుకొన్న జీవితాలను సమర్థవంతంగా వాడుకుంటాడని నా జీవితంలో నేర్చుకున్నాను

**ఆనంద్ పిళ్ళై, మద్రాస్**

"నన్ను కనుగొనువాడు జీవమును కనుగొనును యెహోవా కటాక్షము వానికి కలుగును".




పరిచయము – ప్రభువు నామములో మీకు వందనములు. నా పేరు ఆనంద్ నేను మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. క్రైస్తవ సంస్థలో విద్యను అభ్యసించాను. బైబిలు స్టడీలలో బైబిలు జ్ఞానము పొంది వాక్యానుసారంగా జీవించగలుగుచున్నాను. నా ప్రగతికి మూలము క్రీస్తే. ఢిల్లీలో మేనేజింగ్ డైరెక్టరుగా ఉండాలని ట్రైనింగుకు వెళ్ళాను. ఉద్యోగాన్వేషణలో అప్లై చేసిన లక్షల అప్లికేషన్లలో 16 వేలకు పైగా నాలుగు సెంటర్లలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఏడు స్టేజిలలో 13 మందిని నిర్ణయించారు. బెంగళూరులో నిర్వహించిన స్థానంలో నేను బాగా ప్రార్థించి హాజరయ్యాను. నేను ఇంటికి పెద్దవాడిని. ఉద్యోగం చాలా అవసరం. నేను ఉద్యోగం చేసిన ప్రాంతం మద్రాసుకు 330 కి.మీ. దూరం అయినా నన్ను మద్రాసీ అని పిలిచేవారు. నన్ను బైబిలులో ఒక సంఘటన ప్రభావితం చేసింది. ఎంతో ఆనందంగా ఆటపాటలతో గడిపిన చిన్నారి చెరగా పట్టబడి నయామాను దగ్గర పనిలో చేరింది. 2 రాజులు 5:1–5లో నయామాను దగ్గర చిన్నది తాను ఇష్టంలేని చోటికి తేబడిననూ పరిస్థితికి సమ్మతించి తన పనిలో శ్రద్ధ నమ్మకత్వం చూపించి యజమానుల హృదయమును గెలుచుకొని ఆ చిన్నది తన దేవుని గూర్చి గొప్పగా సాక్ష్యం చెప్పింది. ఆ ప్రాంతంలో ఉన్న దైవజనుని

గురించి చెప్పి తన యజమాని నయామాను స్వస్థత కొరకు ప్రార్థించింది. మన భక్తి ఆలోచనలు మనం పని చేయు స్థలములలో సమయోచితంగా మాట్లాడి దేవునికి సాక్షులుగా జీవించాలని ఆ చిన్నది నేర్పుచున్నది. ఆ రీతిగా చేస్తే దేవునిని మహిమపర్చ గలము మనం కూడ గౌరవించబడగలము. సామెతలు 22:29

దేవుని పిలుపు మనకు ప్రోత్సాహం ఇవ్వాలి. ఆసక్తిని పెంచాలి. మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మయొక్క నామములోనికి 35 సంవత్సరాలుగా క్రీస్తు కొరకు నమ్మకమైన సాక్షిగా జీవించాను. 1976లో ఆరంభమైన నా సాక్ష జీవితము అనేక దేశాలలో సాక్షిగా ఉండు ధన్యత కలిగించగా నేటికి కోత విస్తారముగా ఉన్నది పనివారు చాలా కొద్ది మంది ఉన్నారు. మాకు సువార్త చెప్పండి అనే ఆహ్వానాలు ఎప్పుడు ఉండవు ప్రతి అవకాశాన్ని వేదికగా భావించి సంసిద్ధంగా క్రీస్తు సువార్త బోధించుటకు వేగిర పడాలి. ఎవరు ఒక క్రైస్తవుని చంపలేరు గానీ భూలోకంలో అడ్రస్‌ను పర లోకానికి మార్చగలరు. అంతే చేయగలరు.

నిన్ను బట్టి మేము సంతోషించి ఉత్సహించెదము. పరమ 1:4
ప్రభువు మిమ్మును క్షమించులాగున మీరును క్షమించుడి. పరిపూర్ణతను అనుబంధమైన ప్రేమను ధరంఇచుకొనుడి. కొలొ 3:14
దేవుని వాక్యం తేనెవలే మధురముగా ఉండెను. ప్రక 10:10
బైబిలులో జీవించిన ప్రముఖ వ్యక్తుల జీవిత గాధలు గమనిస్తే హిజ్కియా, యోసేపు, దానియేలు, నెహెమ్యా, మొర్దెకై వారి జీవితాలలో దేవునిని ఘనపర్చుట పనిలో నమ్మకత్వాన్ని చూపుట దేవుని గౌరవించుట గమనించగలము. ఉద్యోగ ధర్మాన్ని సరిగా నిర్వహించుట మన విధి.

మనము సంపూర్ణ భక్తియు, మాన్యతయు కలిగి నెమ్మదిగాను,

సుఖముగాను బ్రతుకు నిమిత్తము అన్నిటికంటె ముఖ్యముగా మనుష్యులందరి కొరకును రాజుల కొరకును అధికారులందరి కొరకును విజ్ఞాపనలు, యాచనలు, ప్రార్ధనలు, కృతజ్ఞతాస్తుతులు చేయవలెను. మనలను తగిన రీతిగా గౌరవించలేకపోవచ్చు గాని మన ప్రార్ధనలను గౌరవిస్తారు. మనకు దేవుడు అన్ని అవకావాలను ఇవ్వాలని ప్రార్థించుట మన కర్తవ్యం. పని చేయు స్థలాలలో శోధనలెదుర్కొనవలసి వస్తుంది. అందరు మత్తు పానీయాలు సేవించే సమయంలో నన్ను నిర్భందం చేసేవారు. ఆ సమయంలో జ్యూస్ త్రాగేవాడిని అదే ఆశానిగ్రము అని అనవచ్చు. త్రాగుడుకు బానిసలైన వారిని చూస్తే చాలా బాధ కలుగుతుంది. నేనైతే త్రాగను నేను క్రీస్తు బిడ్డను ఆయన నా నుండి మంచి అలవాట్లను కోరుతారు. ఆయనను దు:ఖ పర్చనని ధైర్యంగా జవాబిచ్చేవాడిని. అవమానాలను సహించి క్రీస్తు కొరకు సాక్షిగా నిలబడేవాడిని పది ఆజ్ఞల తరువాత మద్యం త్రాగరాదు, సిగరెట్ త్రాగరాదు అని ఉంటే బాగుండును అని తలంచేవాడిని. మన ఆత్మీయ జీవితంలో అగ్నిలా దహించే ఆసక్తి ప్రభువు కొరకు జీవించుచున్న తపన ప్రతి విశ్వాసికి కావాలి. నా జీవితాన్ని పార్టి సమయాల్లో గమనించిన నా బాస్ భార్య నా కొరకు కబురు చేసింది. ఆనంద్ మీరు పార్టిలో అందరూ త్రాగే సమయంలో నిగ్రహంతో నిలిచి మాట్లాడే తీరు నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. మీరు నమ్మిన క్రీస్తు నాకు కావాలి నా కొరకు యోహాను సువార్తను తెచ్చి ఇవ్వగలరా అని అడిగింది. లోకస్తులు ప్రశ్నించినపుడు మన దేవుని గురించి ఉత్సహించి ప్రకటించాలి. మొర్దెకై తన ప్రజలకు సంభవించే కీడు నుండి తప్పించుటకు ఎస్తేరును పదవిలో దేవుడే ఉంచాడు అని ఆత్మ ద్వారా గ్రహించి ఆమెతో పల్కిన మాట చాలా శ్రేష్టమైనది.

నీవు ఈ సమయమును బట్టి రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించు కొనుము. ఎస్తేరు 4:14

చాలా మంది క్రీస్తు ప్రేమను శక్తిని గ్రహించలేని వారుగా ఉన్నారు. మిర్యాము దేవుని కార్యాలు వివరిస్తూ పాట పాడింది.

నయమాను స్వస్థతకు మూలాధారమైన చిన్నదాని సలహా చరిత్రను సృష్టించి చిరస్మరణీయురాలయింది. మనము సవాళ్లను ఎదుర్కొనుటకు సంసిద్ధంగా ఉన్నామా? సమస్యలను తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నామా? యుద్ధము యెహోవాదే అని ప్రతి అనుభవాన్ని దేవుని చేతులకు సమర్పించగలమా? క్రీస్తును రక్షకునిగా అంగీకరించి మౌనంగా ఉంటున్నామా?

ప్రతిచోట నీసాక్షిగా ప్రభువా నేనుండునట్లు ఆత్మాభిషేకమునిమ్ము ఆత్మీయ రూపుండా అని పాడుతూ జీవించగలుగుచున్నామా.

నా జీవితంలో బాల్యం నుండి క్రీస్తును నమ్ముకొని ఆయన చిత్తానుసారంగా జీవించుటను బట్టి గొప్ప జీవితం, గొప్ప సాక్ష్యము నాకు ఇచ్చి అధికారులు గుర్తించే సామర్థ్యముతో సమర్థవంతమైన జీవితాన్ని జీవించే కృపను పొందాను. సిలువను మోసి సువార్తను ప్రకటించు అనే గురి కల్గి జీవించాలి. అదే మన గమ్యం కావాలని నా దీన ప్రార్థన ఆమెన్.

# 40. దేవుని యందలి భక్తి జ్ఞానవగాహము తెలినిస్తుందని నా జీవితం ద్వారా సాక్ష్యమిస్తున్నాను

**రాజీవ్ చెల్లాదుర్రై, మద్రాస్**

"దేవుని ఆత్మ జ్ఞాన వివేకములకు ఆధారమగు ఆత్మ ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ తెలివిని యెహోవా యందలి భయభక్తులు ఆత్మ అతని మీద నిలచును". యెషయా 11:2



పరిచయము – ప్రభువు దివ్య చరణములకు నమస్కరించి ఆయన మహిమార్థం నా జీవిత సాక్ష్యాన్ని తెలియపరచుటకు ఆనందిస్తున్నాను. నా బాల్యం మద్రాస్‌లో గడిపాను. ముంబయిలో ఉద్యోగ రీత్యా గడిపాను. నా జీవితంలో విజయం సాధించా లంటే అది క్రీస్తు ద్వారానే అని చెప్పగలను. నా సంపద నా ప్రగతి కేవలము క్రీస్తు దానము. ఆయన కృపగా భావించి సదా స్తుతించి కీర్తించగలను. నేను టాటాబిర్లా కంపెనిలో మంచి ఉద్యోగిగా నా జీవితాన్ని గడిపాను. పుస్తక పఠనం, పుస్తక రచన ద్వారా ఎందరినో ప్రభావితం చేయగలిగాను. విస్‌డమ్ కోచ్‌గా ఉన్నాను. బైబిలు వాక్యాలు ధ్యానించేవాడిని.

జెకర్యా 9:8 ఇష్టంగా చదివి ఆచరించేవాడిని. నా తల్లిందండ్రులకు నేను చివరి సంతానం నాకు ఇద్దరు అక్కలు ఉన్నారు. బాల్యం నుండి దేవుని ప్రేమలో జీవిస్తూ నిబ్బరంగా నిజాయితిగా జీవించుటకు అలవాటు పడ్డాను. నేను కన్న కలలు నిజమయ్యాయి నా తల్లి నన్ను చాలా ప్రేమంచేది. నేను స్కూలుకు వెళ్ళి వచ్చి ఇంట్లో చూడగా అమ్మ సీలింగ్ ఫ్యానుకు వ్రేలాడే దృశ్యం చూచి అవాక్కయ్యాను. ఆమెలో బాధలను ఎవరితో చెప్పలేదు. ఎంతగానో

ఏడ్చాను. స్కూల్‌లో మంచి గ్రేడ్ వచ్చేది. మా నాన్న స్కూలుకు వచ్చి నేను చదివే స్థితిని శ్రద్ధగా గమనించేవారు. బస్‌పాస్ తీసుకొని వెళ్ళేవాడిని. తల్లి మరణము నాలో శూన్యమును పెంచింది. నాలో ధైర్యము, నిబ్బరము ఖాళీ అయింది. ఆత్మనూన్యత భావం నిరాశ ఎదురయ్యాయి. 17 సం॥లోనే త్రాగుడుకు బానిస అయ్యాను. ఆటలపై ఆసక్తి ఉండేది. సరిగా చదువకపోయినా కనీసం డ్రిల్లు మాస్టరుగా స్థిరపడగలనని నా స్వకీయులు తలంచేవారు. తీరని అసంతృప్తి నిరాశ నిస్పృహలతో ఆత్మహత్య ప్రయత్నం చేశాను. ఏదో అతీత శక్తి నన్ను ఆదుకొని మరణము చేరనీయక కాపాడుట గమనించాను. నా పట్ల నన్ను సృష్టించిన దేవునికి ముఖ్య ఉద్ధేశ్యం ఉందని తరువాత తెలిసికున్నాను. హైస్కూలు విద్య పూర్తి చేసి లయోలా క్రైస్తవ కళాశాలలో చేరాను. నా ఖర్చులకు డబ్బు సరిపోయేది కాదు. కాలేజి వాచ్‌మెన్ దగ్గర డబ్బు అడిగి తీసుకొని రోల్డ్ గోల్డ్ అమ్మి వచ్చిన డబ్బుతో అవసరాలు తీర్చుకొనేవాడిని. మిగిలిన డబ్బులతో మత్తుపానీయాలు కొని త్రాగేవాడిని. కాస్త మనశ్శాంతి కలుగలదని ఆశించేవాడిని. కానీ ఫలితముండేది కాదు మా తల్లి నాకు బైబిలు చదివే అలవాటు నేర్పింది, అదే అలవాటు నన్ను సరైన మార్గంలోకి నడిపించింది. బైబిలు వాక్యంలో సత్యాలు జీవితాశయా లయ్యాయి.
"యవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచు కొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?" కీర్తనలు 119:9
ఈ వాక్యమే నన్ను బ్రతికించింది. బాధలలో నెమ్మదినిచ్చి ఆదరించింది. నేను చదివిన వాక్యాలలో నన్ను సూటిగా తాకి ప్రభావితం చేసిన వాక్యభాగాలు నేను ఎన్నడు మరువలేను.
"ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆద రించెదను యెరూషలేములోనే మీరు ఆదరింపబడెదరు". యెషయా 66:13
తల్లిదండ్రిగా ఆదరించి లాలించి ఓదార్చే వాక్యాలన్నీ నా హృదయంలో నిరాశను

తొలగించి నెమ్మది కలిగించాలి.

యోవేలు ప్రవచనం ద్వారా దేవుడు నాతో సూటీగా మాట్లాడారు. ఊరట పొందాను. “మీరు కడుపార తిని తృప్తిపొంది మీకొరకు వింత కార్య ములను జరిగించిన మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించునట్లు నేను పంపిన మిడుతలును గొంగళి పురుగు లును పసరు పురుగులును చీడపురుగులును అను నా మహా సైన్యము తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరలనిత్తును”. యోవేలు 2:25

దేవుడు నా స్థితిని గతిని మార్చి ఉద్యోగంలో స్థిరపరిచారు. నా జీవితంలో ఘట్టాలు చదరంగంలో పావులు కదలినట్లు కదిలాయి. త్రాగుడు మానాలని ఆశించిననూ నేను మానలేక పోయాను. కానీ బైబిలు చదువుట ధ్యానించుట మానలేదు. బైబిలులో వాక్య భాగంలో ఫిలిప్పు నపుంసకునికి సువార్త బోదించిన తరువాత అతడు బాపిస్మము పొందుట గురించి

“వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు ఇదిగో నీళ్లు నాకు బాప్తిస్మ మిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను”. అపో.కార్యములు 8:36 వాక్యం నన్ను హెచ్చరించింది. పరిశుద్ధాత్మ దేవుడు బాగా చలనం కలిగించాడు. బాప్తిస్మం తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. నేను డబ్బు కలిగి మంచి హోదాలో జీవించాలని దేవుడు నన్ను ఉన్నత స్థితికి తేలేదు గాని దేవుని చిత్తం గ్రహించి ఆయనను మహిమ పర్చు జీవితం జీవించుటకే. గర్భంలో ఉండగానే దేవుని చిత్తం చేయాలని ప్రతి ఒక్కరు గ్రహించాలి. గమ్యము తెలిసికొని దానివైపు దృష్టిని సారించాలి. నేను ఆదర్శవంతంగా జీవించుటకు ప్రయత్నించే సమయంలో 2016లో నా కుమార్తెకు 5 ఆపరేషన్లు జరిగాయి. ఐ.సి.యు కి వెళ్ళాను నా పాప జీవితం ఏమగునో అని బాధపడ్డాను. దేవుని స్వరం విన్నాను నా ప్రియ బిడ్డా నీ గమ్యము, నీ ప్రగతి డబ్బు, సంపాదన నీ

ఉద్యోగము ఇవన్నీ పుష్కలంగా ఉన్ననూ నీ బిడ్డ మరణావస్థకు చేరింది కదా అని జీవితాశయాలు బోధించారు. నీకు సమీపంలో కనిపిస్తున్న పిల్లలతో సరైన సదుపాయాలు అందుకోలేని అర్హత పొందలేని వారికి చేయూతనివ్వాలని వారిని క్రీస్తు ప్రేమకు ప్రభావితులుగా చేయాలి. అనేకులకు నిరీక్షణగా క్రీస్తే ఆధారమని క్రీస్తు ప్రేమ సువార్త చాటించాలి. నీ సమయోచితమైన మాటల ద్వారా నీవు మాదిరికరమైన జీవితం జీవించుట ద్వారా క్రీస్తు వైపు అనేకులు దృష్టి సారించేలా జీవించాలి. నీ జీవిత శైలి క్రీస్తుకు కేంద్రీకృతం కావాలి. నీవు నమ్మిన సిద్ధాంతాలపై నమ్మకంగా నిలిచి స్థిరంగా జీవించాలి. నీ నిర్ణయాలు సరిగ్గా ఉండాలి. నీ ఉనికి కాదు గాని అతి సమర్థవంతంగా జీవించాలి. నీ నిర్ణయాలు సరిగ్గా ఉండాలి. నీ క్రియల ద్వారా నీ కాంతి లోకం చూడాలి. దేవుని మహిమ పర్చాలి. సమస్యలు సాధించే దిశలో పయనించాలి. విలువలను గౌరవించే జీవితం జీవించాలి. జీవిత విలువను తెలిసికొనే జ్ఞానము కన్న దాన్ని ఆచరించుట మిన్న అని గ్రహించాను. నాకు యోసేపు జీవింతం ఆదర్శ వంతంగా ఓర్పుగా, పట్టుదలగా జీవించాలని తెలుసుకున్నాను. అధికారిగా ఉన్నప్పుడు కూడ తన స్థితికి మించిన జ్ఞానంతో సలహాలిచ్చే స్థాయికి చేరాడు. ఎక్కువ గదులను నిర్మించి గదులలో ధాన్యం నిలువ చేశాడు. కరువు కాలంలో కాపాడే ధన్యత యోసేపు మాత్రమే చేయగలిగాడు. మన ఉద్యోగాలలో కూడా దేవునిని ఘనంగా మహిమపర్చాలి.

దానియేలు కూడ తన జీవితంలో నిజాయితిగా శోధనలను జయించి గొప్ప కార్యాలు దేవుని ఎరుగువారు చేయగలరని నిరూపించి చూశాడు. సామాన్య జీవితం కాదు దానిని మించిన ప్రగతి పథంలో సాగిపోవాలని నేర్చుకున్నాను. మనం ఎదుర్కొనే శ్రమలు ద్వారా ప్రగతి పథంలో విజేతలుగా నిలుస్తామని గ్రహించాను. ప్రతి వ్యక్తి క్రీస్తుకు ప్రతినిధులము కావాలి. ఒక మిషనరీగా మారాలి. అన్ని సమయాల్లో ప్రతి చోట క్రీస్తుకు సాక్షిగా జీవించాలి.

క్రీస్తు ద్రాక్షవలిలో నిలిచి ఆత్మ ఫలాలు ఫలించాలి.

క్రీస్తు స్వారూప్యంలో నిలిచి జీవించాలి. క్రీస్తును వెంబడించి శిష్యులముగా నుండుట ప్రతి వ్యక్తి కర్తవ్యం కావాలి. దేవుడు మనకై నిర్ధేశించిన గమ్యం చేరుటకు వేగిరంగా సిద్ధం కావాలి. క్రీస్తు ప్రేరణ ద్వారా సమస్తము సాధ్యం కాగలదు. పౌలు చెప్పిన విధంగా నేను సమస్తం చేయగలననే ధైర్యంతో జీవించాలి. బాల్యంలో చదువుపై అశ్రద్ధతో తల్లిని కోల్పోయిన నిరాశలో దేవుడు నన్ను కనుగొని బోధించి సమర్థుడిని చేశారు. మనమంతా క్రీస్తులో విజేతలం కావాలని నా ప్రార్థన. ఆమెన్

# 41. లేమి నుండి కలిమిని కలుగజేయు క్రీస్తు అనాధ్యాలను సుసాధ్యం చేసి రక్షించి సేవలో నిలిపారు.

**మహేష్ పాల్, హెప్సిబా జ్యోతి, హైదరాబాదు**

బుద్ధిమంతులైతే ఆకాశమండలములోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు. నీతిమార్గము ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరమును ప్రకాశించెదరు.దాని 12:3



పరిచయము – ప్రభువు పాదములకు నమస్కరించి, నేను చేసిన లక్షల విలువగల ఉద్యోగమును లాభములను తృణీకరించి దేవుని సేవచేయుచూ అనేకులను ఆత్మీయంగా బలపర్చి స్థిరపర్చు పరిచర్యకు నడిపించిన ప్రభువుకే సదా మహిమ కల్గుగాక. గతంలో నాపేరు మహేష్ బాబు గాని ప్రభువును అంగీకరించిన తర్వాత మహేష్ పాల్‌గా మారింది. జ్యోతిగానున్న నా భార్య పేరు హెప్సీబా జ్యోతిగా మారింది. మాది చెన్నయ్ గనుక తమిళము బాగా మాట్లాడగలము నాకు ముగ్గురు అక్కలు, అన్నయ్య వున్నారు. నేను చివరి వాడిగానుండే వాడను తంగవరము నుండి హైదరాబాదుకు తరలి వచ్చాము.

నేను ఇంజనీరుగా పెద్ద ఉద్యోగంలో చేరాను. అక్కయ్య డాక్టరుగా పని చేసేది. నేను వివిధ ప్రాంతాలలో ఉద్యోగము చేసాను నార్వే, లండను, మస్కట్‌లో చాల పెద్ద పదవిని స్వీకరించి ఘనంగా జీవించాను. తమ్ముడు లాయరుగా నుండేవాడు. మా నాన్నగారి మా ముగ్గురి సంతానంలో ఒకరు డాక్టరు, ఒకరు లాయరు, ఒకరు ఇంజనీరు పదవిలో, నుండాలని ఆశించేవారు. వారి ఆశ నెరవేరింది. మేముహిందూ అచారాలన్నీ పాటించేవారము. వినాయకుడంటే నాకు చాల యిష్టంగా ఉండేది గుడికి మడికట్టుకొని కుంకుమ బొట్లుపెట్టు కొని పూజలు చేసేవాడిని. పూజ లేకుండా యింటి నుండి బయట కెన్నడూ రాలేదు. అంతయిష్టంగా పూజలుచేయు అలవాటుండేది నాకు దేవుని పట్ల ఆసక్తితో చాల ఆలోచనలు సందేహాలుండేది. గుడి చుట్టూ మూడుసార్లు

ప్రదర్శనలు చేసి హారతి పట్టేవాడిని. పెండ్లినాటికి హిందూ పద్ధతులనే ఆచరించేవాడిని నేను చేసే వ్యాపారములో డబ్బులు సరిగా అందలేదనే అసహనంతో మేనేజ్‌మేంటు మీద కోపంతో లక్షజీతము సంపాదించగల సమర్దత వున్నందున వ్యాపారము వదిలి మరొక గూగుల్ మ్యాపు డిజైన్ చేయు ఉద్యోగంలో చేరాను. డబ్బుకోసం మోసం చేయుట నచ్చేది కాదు నిజాయితీగా పని చేసూ 10 వేలు సంపాదన చాలని తృప్తి పడదలచాను నా మనస్సు నిజాయితీగా ఆలోచనలోనుండుట వల్ల ముంబాయిలో లక్షన్నర జీతంలో పెద్ద ఉద్యోగము ఆఫర్ లభించింది. నేను ఆకాశం వైపు చూస్తూ నేను నమ్మిన దేవుడే నాకు సహాయము చేయాలని మనస్పూర్తిగా కోరాను. నాకు కాథలిక్ మతస్తురాలైనా అమ్మాయితో పరిచయం కలింది. నాన్న గారి అనుమతిలో వివాహమయింది. నా భార్య క్రీస్తును నమ్మి ప్రార్థించుకొని చర్చికి వెళ్లుచుండగా నేనేమి అభ్యంతరము చెప్పలేదు. నాకు క్రైస్తవులతో సత్సంబంధాలుండేవి. ఎందుకనగా నేను క్రైస్తవ సంస్థలో చదివాను. నేను చదివిన క్రైస్తవ సంస్థలో ఫాదరుగారు నాకు చాలా మంచి విషయాలు బోధించే ప్రజ్ఞ గలవారని యిష్టంగా ఉండేది. ఆయన మంచి మాటలు వినాలని భక్తి బోధలు కొరకై చర్చికి వెళ్ళేవాడిని. పెండ్లయిన తర్వాత నా భార్యతో సూటిగా చెప్పాను. నీవు క్రైస్తవ వనితగానే వుండు, నేను మాత్రము హిందు సాంప్రదాయాలలోనె వుంటాను. మనము ఎటు మారినా పర్వాలేదన్నాను.

**వివాహము నా క్రైస్తవ నమ్మిక**

నా తండ్రి నాకు వివాహము చేయాలనే ప్రయత్నాలు చేసే రోజులలో జ్యోతి మాయింటికి దగ్గరగా నున్న కాలనీలోనె ఉండేది. నేనయితే మంచి వ్యక్తిననే పేరుపొందాను. యవ్వనంలో నున్నవారంతా మహేష్ వలె మంచి ఆశయాలతో వ్యక్తిత్వంలో నాణ్యత గల వానిగానె ఉండాలని కోరేరీతిగా జీవించేవాడిని మందు త్రాగుట, అల్లరిగా ఉండుట చెడు స్నేహా లేమి నాకూ లేవు. మంచి పద్ధతిలో నా తండ్రి నన్ను పెంచారు. నా తండ్రినాకు వివాహము చేయదలచినపుడు నాకు కాబోయే భార్యకు కొన్ని ప్రత్యేక లక్షణాలు నేను గమనించినపుడే నా వివాహము చేసికోనే నిర్ణయం చేసికోగలనని స్పష్టం చేశాను. మొదటిదిగా గొప్ప కుటుంబము కాక పేద స్థితిలోనే ఉండాలి రెండవదిగా కట్నం తీసికోను మూడవదిగా వారింట్లో టి.వి వుండరాదు చివరిగా ఇంగ్లీషు చాల క్షుణ్ణంగా

తెలిసి అనర్గళంగా మాట్లాడలని వుండేది. బాబూ, అన్ని లక్షణాలున్న అమ్మాయిని నేనెట్లు తేగలను నీ దృష్టిలో ఎవరైనా వుంటే చెప్పుకో. నేను పెండ్లి చేస్తానని తెల్పారు. వెంటనె జ్యోతి మా యింటి దగ్గర అమ్మాయితో కాస్త స్నేహముండేది. నేను కోరిన లక్షణాలున్నాయని గమనించి వెంటనే మా నాన్న గారితో చెప్పాను. ఆయన సంతోషంగా ఒప్పుకున్నారు నా భార్య జ్యోతి అభిప్రాయాలు కూడా నేను సమీక్షించాలని ఆశిస్తున్నాను.

జ్యోతి అభిప్రాయము –

నేను మంచి తల్లిదండ్రుల పెంపకంతో శ్రద్దగా చదువుకొనే దాన్ని. కాథలిక్ విశ్వాసంలోనే బాల్యము నుండి గడిపాను. నా తల్లిదండ్రులు ఆంధ్ర తెలంగాణాకు చెందినవారై వ్యవసాయం చేసేవారు. మెదక్ జిల్లాలోని కాన్వెంటులో చదివాను సండే స్కూలు క్రమంలో బైబిలు శ్రద్దగా చదివి నేర్చుకొనే దాన్ని నా తల్లిదండ్రులు చాలా దయగలవారు వారి కున్నదానిలో చాల మందిని పోషించి సహాయ సహకారాలందించే గొప్ప మనస్సు గలవారు. చిన్నయిల్లు అయినా కొందరికి ఆశ్రయమిచ్చి పెంచి పెద్ద చేసి పెండ్లి కూడా చేసి పంపేవారు. నాకు 3000 రూ జీతం ఉందన్నప్పుడు 1500 రూ చందా యిచ్చేదాన్ని. నాకు మహేష్‌గారు పెండ్లి సంబంధంగా వచ్చినపుడు అది దేవుని చిత్తమని నమ్మాను. ప్రతి విషయంలో దేవునిపై ఆధారపడి ప్రార్థించే దాన్ని. ప్రతి వారం చర్చికి వెళ్లి ఆదివార ఆరాధనకు ఆలయం శుభ్రము చేసి అలంకరించే అలవాటుండేది. అక్కడ క్యాథలిక్ సిస్టర్లు చేయు పనులలో సహకరించుటకు ఇష్టపడేదాన్ని వారంతా జీవితాలు త్యాగము చేసిన వారే గనుక దేవుని కొరకు ఏదో మంచి పని చేయాలనే తపన ఉండేది. మదర్ థెరిస్సా ఆదర్శాలన్నీ నాకు నచ్చేవి ఆ స్కూల్లో చాల విషయాలు నేర్చుకోగల్గాను ఆ తర్వాత ఆ స్కూలు మానివేయాల్సి వచ్చింది. ఆ తర్వాత నా భర్త చాల మంచివాడు ఆదర్శాలు గలవాడు. దేవునిని మరింతగా తెలిసికొని యిద్దరము కుటుంబముగా దైవసేవకు అంకితమయ్యాము. ఘనమైన పరిచర్య చేయు ధన్యత నిచ్చారు దేవునికే మహిమ.

యిారీతిగా నా భార్య నాతో నుండగా వివాహ క్రమము నేనే నిర్ణయించాను రెండు పద్దతులలో వివాహము జరిగింది నా భార్యను ఆమె తల్లిదండ్రులు శ్రద్దతో పెంచి చదివించి నాకు సమర్పించి నపుడు కట్నం

కూడా ఎందుకు తీసి కోవాలి. నేను ప్రతిగా ఓలి అని ఎదురు కట్నం యిచ్చాను. అనగా డబ్బులిచ్చి స్వీకరించాను హిందువులు క్రైస్తవుల సమక్షంలో పూజారి పాత్ర పాస్టరు పాత్ర రెండునూ నేనే నిర్వహించాను వింతైన వివాహము జరిగింది. మా వివాహ జీవితం చాల శ్రావ్యంగా కొనసాగింది. నాకిద్దరు అమ్మాయిలు కల్గారు వారికి దేవుడు మంచి తలాంతులనిచ్చారు. శ్యావ్యంగా అనేక భాషలలో పాటలు పాడి దేవుని స్తుతించగలరు. పాపలిద్దరూ ఒకరు క్రిస్మస్ రోజు మరొకరు ఈస్టరు రోజు పుట్టారు ఎంతో గొప్ప ఆశీర్వాదాలు పోందాను గాని క్రీస్తును చాలకాలం నమ్మలేదు ఎవరినీ డబ్బు అడుగుటకిష్ట పడేవాడిని కాదు. గతంలో మంచి జీతంవుండేది. క్రమంగా వ్యాపారములో నష్టాలు రాగా సొమ్మంతా పోయింది ఎందరికో డబ్బులిచ్చి తిరిగి అడగ లేక నష్టపడ్డాను. ఒకవేళ రోడ్డుపై కనిపిస్తే నాకివ్వ వలసిన డబ్బు అడగ లేక తప్పించుకొని మరొక దారిలో వెళ్లేవాడిని. బ్యాంకులో ఎందరికి లోన్లు యిప్పించగా, వారుతిరిగి కట్టనందువల్ల ఆ భారమంతా నాపై పడింది. చాల గంటలు పనిలో శ్రమించేవాడిని దాతృత్వం కల్గియిస్తే తిరిగి ఎప్పటికైనా మంచి రోజులు వస్తాయని నిరీక్షణతో గడిపేవాడిని ఉహించని రీతిగా 60 లక్షలు అప్పులో పడ్డాను. యీ బాధతో కృంగిపోయిన సమయంలో బైబిలు చదవాలన్న ఆశ కల్గింది ఎవరూ చూడని సమయాల్లో చర్చికి వెళ్లి మోకరించి బైబీలు ఒక గంట చదివుకొని వచ్చే వాడిని. ఈ రీతిగా భక్తి శ్రద్దలతో చదువుట ద్వారా క్రీస్తు పట్ల ఆయన బోధల పట్ల చక్కని అవగాహన కల్గి ఆయనను నమ్ముటకు ఆరంభించాను. గతంలో నమ్మిన వినాయకునికి ద్రోహం చేస్తున్నానా అని కొన్నిసార్లు బాధ పడేవాడిని.

బైబిలు గ్రంధం నా జీవితాన్ని మార్చింది –

బైబిలు ఆరంభ వాక్యము నన్ను అతిగా ఆకర్షించింది. ఆది యందు వాక్యముండెను. దేవుడే ఆకాశము భూమిని సృష్టించాడు. మరోక మాటగా నీధనమెక్కడ వుంటే నీ హృదయం అక్కడే వుంటుంది. నేను ఎందరికో డబ్బు సహాయము చేసాను. అవన్నీ లెక్కలు వ్రాయలేదు కనీసం 100 డాలర్లు దేవునికిచ్చినచో నాకు తిరిగి అధికంగా యిస్తాడని నమ్మాను నాడబ్బు విషయా లేమి నా భార్యకు తెలియదు. అప్పుల వారు బాధించుట కూడా తెలియదు. అపుల వారు నన్ను అతి హీనంగా తిట్టసాగారు నా భార్య చాల దు:ఖ పడింది

ఆస్తిని అమ్మి కొంత తీర్చగల్గాను. నేను కన్నీటితో ప్రార్థించుటకారంభించాను. ప్రభువు నాకు వాగ్దానము చేసారు. 40 రోజులలో నా సమస్య పరిష్కరించ బడునన్న నిశ్చయత ప్రభువునందు దైర్యపడు ధన్యతనిచ్చింది. మత్తయి 3.17 ఆధారంగా దేవుడు మనతో మాట్లాడినపుడు అశ్రద్ధ చేయక శ్రద్ధతో విని పాటించాలి. నేర్చుకొని పాటించుటకారంభించాను. నాలో పాపము దాగి వున్నచో దేవుడు నామనవి వినడు. నా పాపాలు భయంకర మైనవి కావు అని తలంచాను నా మనస్సులో ఆలోచనలు పాపమని గ్రహించాను. సరిగ్గా 40 రోజుల తర్వాత గొప్ప అద్భుతము సంభవించింది.

నా బ్రతుకును మార్చిన అద్భుతము -

ఒక రోజు ఒక అనామకుడు నన్ను సమీపించి అయ్యా మి కంపెనీని నేను తీసికొననా అని అడిగాడు. నా అప్పుల గూర్చి నాకంపెనీ అమ్మాలనే తలంపు గూర్చి ఎవరికీ తెలియదు. ఎవరితో సంప్రతించలేదు చాల ఆశ్చర్యపడ్డాను. నేను క్రమంగా భక్తితో బైబిలు చదివి ప్రార్థించేవాడిని. నన్ను చాల బలవంత పెట్టి పదే పదే ప్రాధేయపడ్డాడు. నేను పెద్ద మొత్తముగా డబ్బు కావాలని చెప్పినచో వెళ్లిపోతాడులె అని తలంచాను. 25 లక్షలు గుడ్ వీల్ ఇస్తాను అని తెల్పాడు. నేను మౌనంగా ఆలోచించగానే సరే 50 లక్షలు కావాలా అని అన్నాడు. నా ప్రస్తుత అప్పులు అదే రేంజలోనె ఉన్నాయి అని తలంచగా ఒక్క వారంలో మరలా వస్తానన్నాడు. ఏదో రేటు చెప్పండని అడిగాడు. నేనసలు అమ్ముకొనే ఆలోచనలోనె లేనన్నాను. కానీ అద్భుత రీతిగా అతను చెప్పిన సొమ్ము విలువ 65 లక్షల రూపాయిలు. ఆనిర్ణయము దేవుని ద్వారా ఆవ్యక్తి నా కొరకు యివ్వదలచిన నిర్ణయము సరిగా దేవునికి నా పై అపార దయ కనికరమని నమ్మాను ఆశ్చర్యము, ఆనందముతో ఉక్కిరిబిక్కిరయ్యాను. నేనేమయినా తప్పు చేస్తున్నానా అని ఆలోచించాను. మేమున్న పరిస్థితిలో మేమున్న యిల్లు స్థలము మాకు దక్కింది. మరొక వ్యక్తి వచ్చి ఆలోచన ఉందా అని అడిగారు. ఊహించని రీతిగా సమయోచితంగా అందిన సొమ్ము 70 లక్షలు కాగా, దేవుని ఉచిత కృపకై మనస్సు నిండుగా కృతజ్ఞత స్తుతి దేవునికే సమర్పించాను. నా బైబీలు పఠనము, ప్రార్థన మానుకోలేదు. ప్రతి చిన్న విషయములో దేవుని హస్తాన్ని సన్నిధిని అనుభవించాను. ఆదికాండము 12 నుండి 22 అధ్యాయాలతో సత్యాలన్నీ నాకు విలువైన దీవెనలుగా స్వీకరించాను.

నా కారునకు కూడా బేరము వచ్చింది. నేను నా భార్య యిద్దరు బిడ్డలము అదే కారులో ప్రయాణము చేయుచుండగా అనుకోనిరీతిగా ప్రమాదాన్ని ఎదుర్కొన్నాము కారు పాడయింది. మేము క్షేమంగానే బయట పడ్డాము. కారు అమ్మితే కేవలము 3 వేలు రూపాయిలు లభించింది ఇన్సూరెన్సుకు సరిపోయింది. నన్ను ఒక రోజంతా పోలీసు స్టేషనులోనె ఉంచారు. యిల్లు చేరుటకు నాదగ్గర సొమ్ము లేదు. కేవలము ప్రభువుపై ఆధారపడి ప్రార్థించాను. ప్రభువా ఎందుకిలా చేసావని నేను ప్రశ్నించలేదు నాకు వెనువెంటనే మూడు మంచి ఉద్యోగములు ఆఫర్ లభించాయి. సంతోషించి దేవుడే నన్ను కనికరించాడని నమ్మాను. దానియేలులో తమ దేవునిని ఎరుగు వారుబలము కల్గి గొప్పకార్యాలు చేయగలరు అనే మాటను నమ్మాను. నాలో తెలియని రీతిగా నాకున్న జ్ఞానము బట్టి లోపల గర్వము వచ్చిందని దేవుడు నాకు తెలియజేసాడు నెబుకద్నెజరు జీవితాన్ని నాకు జ్ఞాపకం చేసారు. నాకు లభించిన ఉద్యోగము 2 లక్షలు జీతము లభించేదిగా దీవెన పొందాను. నా అనుభవంతో ఆప్రోజెక్టును సమర్ధ వంతంగా ముగించాను. క్రొత్తగా సాఫ్ట్‌వేర్ ట్రైనింగు ద్వారా 10 కోట్లు విలువగల ప్రోజెక్టు నిర్వహించే జ్ఞానాన్ని నేర్పునిచ్చారు.

క్రమంగా చర్చికి వెళ్తూ భక్తితో ఆరాధించుట మానలేదు. ఫోటో గ్రఫి అంటే యిష్టముగా వుండగా అను కోని రీతిగా అపరిచితమయిన పాప ఫోటోతీసాను. ఆ పాప చర్చి వారు నన్ను ఆహ్వానించారు. అది మంచి జీవంతో నిండి పరిశుద్ధాత్మ నింపుదలతో ఆరాధనలు జరిగే మంచి విశ్వాసులు కలిగి ప్రభువుని ప్రేమించే చర్చిగా గుర్తించాను. నన్ను అంచెలంచెలుగా ఆత్మీయ జీవితంలో ఎదుగుదల స్పష్టంగా అనుభవించాను. 2012 సంవత్సరము విశ్వాసము నుండి క్యాథలిక్ విశ్వాసిగా జీవించిన నేను, ఆ చిన్న పాప ఆహ్వానం ద్వారా క్రీస్తును ఘనపర్చే సంఘంతో పాపము, పాప పశ్చత్తాపము, నమ్మి రక్షింపబడి నీటి బాప్తీస్మ అనుభవము, పరిశద్ధాత్మ ఉనికి, దానిచే క్రమంగా నడిపించబడు రీతిని నేను శ్రద్ధగా గమనించి ఆకర్షించబడ్డాను. అదే సంవత్సరములో నేను నా భార్య నీటి బాప్తిస్మ అనుభవం పొందాము. సంఘ పరిచర్యలో చురుగ్గా పాల్గోనేవాడిని. పాటలు పాడుట మ్యూజిక్ పనులు నిర్వహణతో పాటు అవసరతలో నున్నవారికి సహాయపడుచూ ఉపకారిగా జీవించి ప్రభువు ప్రేమను చూపిస్తూ విశ్వాస యాత్రను ఆనందయాత్రగా

నడిపించాను. నెబుకద్నెజరు గర్వంతో నేనే కట్టించానని తనలో భావించగా గడ్డిమేసే అనుభవం కల్గింది, నాలో దాగిన అహంకారం తీసివేయాలని దేవుని సంకల్పము గనుక నా ప్రార్థనలో పశ్చాత్తాపపడి దేవుని చిత్తానికి లోబడి తగ్గింపు కల్గి ప్రార్థించసాగాను. నాకు అబ్రహామును పేరు పెట్టిపిల్చిన కథ ద్వారా నన్ను కూడా దేవుడు పిలిస్తే బాగుంటుందని ప్రార్థించాను, స్పష్టంగా మెల్లని మృదు స్వరం విన్పించింది. నాకుమారుడా నీవు మస్కట్ వెళ్లు అని వినిపించింది. నా భార్యను సంప్రతించాను. ఉన్నపాటున మస్కట్ వెళ్లాను. అబ్రహామును అట్లా పిలిచాడు అని నమ్మాను. నా భార్య పిల్లలతో వెళ్లాలని ఆశించాను. అట్లే ప్రభువు అనుకూల పర్చగా అంతా మస్కట్ చేరి ఉద్యోగము చేయసాగాను నా రాబడిలో పదవ భాగము దేవునికే యిచ్చి గౌరవించాను నాకు జీతం 2 లక్షలు అవసరమని దేవునిని అడిగాను. మస్కట్‌లో డబ్బు విలువ పెరిగింది. 125 రూపాయిలు 180 రూ వరకు పెరుగుట దేవుని గొప్ప ప్రణాళికగా స్తుతించాను ఆదికా 58.21 యోసేపు జీవితంలో గొర్రెల కాచే కుటుంబంలో నుండి శ్రమల ద్వారా నడిపించి గొప్ప రాజుగా చేసి తన స్వకీయులను అనేకులను రక్షించే జ్ఞానవంతునిగా దేవుడు నిర్ణయించి దీవించినట్లు నన్ను దీవించారు. ఉపవాన ముందుట బైబిలు స్టడీకి నా భార్య బిడ్డలు క్రమము పాటించుట ఆనందంగా ఉండేది. నా భార్య కారు లేనపుడు పిల్లలతో రోడ్డుదాటి వెళ్లేచర్చి ఆరాధనలకు శ్రమను బట్టి ప్రార్థించగా ఆఫీసు నుండి రాగానే అంతా చర్చికి వెళ్లి ఆనందించే వారం ఆ తర్వాత ప్రభువు పిలుపునందుకొని హైదరాబాదు చేరి స్వంతంగా సంఘము కల్గి యుండుట దేవున్ని ఘనపర్చి సాక్షిగా జీవించి ఆత్మల జాలరిగా నిలుపుట దేవుని గొప్ప కృపగా భావించి సదా స్తుతిస్తున్నామునా బిడ్డలు ఆశ్వాల్, తాజల్ 26 భాషలలో పాటలు పాడు సమర్థత తలాంతుల్ని దేవుడిచ్చారు.

నా భార్య నేను క్రీస్తు జతపనివారమై దేవుని స్తుతిస్తున్నాము. ఈ సాక్ష్యం చదివిన వారిని దేవుడు దీవించి రక్షించి కాపాడును గాక. ఆమెన్.

# 42. ఎంత పాపినైననూ యేసుక్షమించి చేర్చుకొనునని తెలిసి కొన్న క్రీస్తుకు సాక్షిగా అభాగ్యుల మద్య సేవ చేయు కృపనిచ్చారు .

**ఆనీలో బర్ట్, ఆమెరికా**

అందుకు యేసు నేనును నీవు వెళ్లి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను యోహాను 8.11

పరిచయము – నన్ను గాఢంగా ప్రేమించి దోంగ ఊబి నుండి లేవనెత్తి నా అడుగులు స్థిరపరిచిన నా రక్షకుడైన క్రీస్తుకే సదా మహిమ కల్గుగాక.



నా పేరు ఆనీలోబర్ట్ 1970లో జన్మించాను నా తల్లి బాల్యంలో మరణించింది. తల్లి ప్రేమకు దూరమై తండ్రి ఆదరణ కావాలని కోరుకోగా బాధ్యత లేని తండ్రి ఆడపిల్లల పట్ల నిర్లక్ష వైఖరి వల్ల నాకు తల్లిదండ్రి ఆలనాపాలనా లేక చాల ఒంటరి జీవితమనుభవించాను ఎంతో ఓర్పుతో తల్లి లేకపోగా తండ్రి ఆదరించగలడని కనిపెట్టి నిరాశతో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయాను. ఎవరో ఒకరి ప్రేమను పొందాలని తపన పడేది హై స్కూలు విద్యాభ్యాసం చివరి దశలో ఉండగా ఈ బలహీనతను ఆసరాగా చేసికొని ఒక స్నేహం కోసం సన్నిహితంగా మెలగడం వల్ల చాల యిష్టపడ్డాను. పెండ్లి ఎలాగూ చేసి కోగలము గనుక మనము సన్నిహితంగా జీవిస్తే తప్పు లేదని భ్రమలో పెట్టి చివరకు తన దారి చూచుకోని వెళ్లి మోసంచేసాడు నన్నే కాదు నా స్నేహితులను కూడ మోసం చేసాడని తెలిసి చాలాకృంగి పోయాను మనోవేదన మిగిలింది తండ్రి నిర్లక్షము, స్నేహితుడి మోసము వల్ల నిరాశలో కూరుకుపోయినపుడు నాకోక ఆలోచన వచ్చింది. కష్టపడి చదువుకొని చాల గొప్పస్థాయికి చేరి గొప్పగా డబ్బులు సంపాదించి అందరికీ బుద్ధి చెప్పాలనే తలంపు కల్గింది. బాధ్యతగా చదివి గ్రాడ్యుయేటునయ్యాను. నాలో ఆశలు ఎక్కువై నాయి అత్యాశతో త్రుల్లి పడ్డాను. దానికై ఆలోచించి ఒక పధకము

వేసాను గొప్పజీవితం, గొప్ప భవనాల్లో జీవితము, మూడు ఉద్యోగాలు చేసి అధికధన సంపాదన యిది ఎలా సాధ్యము కుదరని పని గనుక ఒక డబ్బున్న ధనవంతుడిని వలలో వేసికోని పెండ్లాడితే బాగుండునన్న పేరాశతో తీవ్రే ప్రయత్నాలు కొనసాగించాను. చెడు సలహాల నిచ్చి చెడుమార్గలలో అడ్డత్రో వల్ని చూపి జీవితాన్ని పతనము చేయువారు సంసిద్ధంగానే కనిపిస్తారు. ఒక స్నేహితురాలు వెంటనె వ్యభిచార వృత్తికి కొదువ లేని డబ్బు పొందుచున్నానని ఆశకల్గించి ఆమెతో పాటు నన్ను ఆవ్యాపారానికి నన్ను నడిపించాలని ప్రయత్నించగా ముందుగా కాస్త బాధపడినా చివరికి రాజీపడక తప్పలేదు. డబ్బుతో విలాసవంతమైన జీవితము, మోజులో తెలియనిస్థితి నాకు ఆ స్నేహితురాలు చేసిన పరిచయంతో చైనాయువకుడు నాతో ఒక రాత్రి గడిపితో కొన్ని డాలర్లు యిస్తానని రాజీపడ్డాడు. నా అందముతో పాటు నా చాకచక్యమైన మాటలు గారడీలో ఎందరో విటులను ఆకర్షిచేదాన్ని. ఈ రీతిగా వ్యాపారంగా సాగి రోజుకు 100 డాలర్లు పైగా సంపాదన 2000 డాలర్లకు పెరిగింది ఈ రీతిగా సంపాదన పెరుగుట ఆనందం కల్గించింది. ఎల్లలు లేని వేశ్యా జీవితంలో విలాసవంతంగా గడుపసాగాను.

ఒక రోజు క్లబ్‌లో పరిచయమైన వ్యక్తి బాగా ధనవంతుడే గాని నన్ను కోరి గోప్ప విలాసవంతమైన జీవితాన్ని నాకిస్తానని చాల వెంటబడి వాగ్ధానాలు చేసి వివాహాని కిష్టపడ్డాడు నాకీ స్థితి కుదరదని తృణీకరించినను పదే పదే అడిగి ఒప్పించాడు. నమ్మించి ద్రోహం చేయుటకు రాక్షస ధోరణిలో బాధించే వివాహమునకు ఎందుకు ఒప్పుకున్నానా అని ఎలుగెత్తి ఏడ్చే స్థితిని తెచ్చి బాధించాడు. ఊహించని నా స్థితికై తట్టుకోలేక పోయాను. ప్రతిరోజు రక్తం కారేటట్లు కొట్టడము, చిత్రహింసలకు గురిచేసాడు. దీనిని సహించాలంటే నొప్పి తగ్గించే మాత్రలన్నీ వాడుట కారంభించాను. తన శరీరము పాడయి చివరకు కేన్సరు రోగము ఆవరించింది. 6 నెలలు శ్రమపడి చేసికొన్న వ్యక్తి నుండి విడిపోయి ఒంటరి దాన్నయ్యాను. నిరాశ బాధ, శారీరక శ్రమ తో కృంగి కుమిలిపోయాను. డబ్బు పోయింది. కేన్సరు ట్రీటుమెంటుకు డబ్బు లేక మరలా వేశ్యగా జీవితం కోనసాగించాను. కీమోథెరఫీ వల్ల శరీరము అనారోగ్యంతో క్షీణించుట వల్ల ఆ వృత్తి లోకొనసాగ లేకపోయాను అట్టి విపత్కర

పరిస్థితులలో ఏమి చెయ్యాలో తోచని అయోమయంలోనికి లోనై డ్రగ్స్ బానిసగా మారడంతో తన సంపాదనంతా డ్రగ్స్ సేవించడం కొరకు ఖర్చు పెట్టుట కారంభించాను అందవిహీనంగా మారి ఆరోగ్యం క్షీణించినా ఒక రోజు అధికమోతాదులో మద్యము సేవించగా అపస్మారక స్థితికి చేరి ప్రాణాపాయ స్థితికి చేరాను నన్ను కాపాడేవారే కరువయ్యారు నేనున్న అచేతన స్థితిలో నా ఆత్మ కఠిన చీకటిలోనికి వెళుతున్నట్లు గ్రహించి భయము తీవ్రంగా ఆవరించింది. ఏదో రీతిగా బ్రతకాలన్న కోరిక కల్గింది. ఆ క్షణము బాల్యంలో నేను నమ్మిన యేసయ్య జ్ఞాపకము వచ్చారు అసహాయ స్దితిలో ఆపరిస్థితిలో ఆదుకోగల ఒకే ఒక శక్తి దైవశక్తి కావచ్చునని ఆశ కల్గింది. ఆదైవాన్ని ప్రార్థించాలన్న ఉద్దేశ్యంతో యేసయ్యా, నీవువున్నావో లేదోనాకు సరిగా గుర్తులేదు కాని నాకు చనిపోవాలని లేదు. దయ చేసి నన్ను కాపాడు అని నాలో నేను మౌనంగా ప్రార్దించుకున్నాను. అంతలో అంబులెన్స్ రాగా, కొన్నిగంటల చికిత్స అనంతరము హస్పటల్ బెడ్పై నుండి కళ్లు తెరువగానే డాక్టరు గారు నా బెడ్ సమిపించారు అమ్మా నీవు చాల భయంకర స్థితిలో మా దగ్గరకువచ్చావు. బ్రతంకుతావనుకో లేదు.

ఆ దైవము నిన్ను ఆశ్చర్యంగా బ్రతికించారు ఆయనే లేక పోతే నీవసలు బ్రతికేదానివే కాదు సుమా అన్నారు. వెంటనే గతంలో ఆ పత్కాలంలో యేసును తలంచి మౌనంగా ప్రార్దించిన తీరుని బట్టి నా ప్రార్థన ఆలకించారన్న ధైర్యం కల్గింది. అదే ఆలోచనలో వున్న క్షణం అకస్మాత్తుగా ఆప్రాంతమంతా వెలుగుతో నిండి పోయింది. నా శరీరము ఆత్మలో గొప్ప స్పందన కల్గింది వింతైన సమాధానం ఆవరించింది. ఆ శాంతి గతంలో ఏనాడూ అనుభవించలేదు నా జీవితంలో ఏదో గొప్ప మార్పు జరుగుతుందని నమ్మాను. యిదేక్రీస్తులో నా నూతనాను భవమని నమ్మాను బైబీలు ఏనాడూ తెరవని నేను దానిని తీసికోని క్రీస్తూ ప్రేమను గూర్చి వెదకుట కారంభించి చదివాను. ఎంత మార్పు సంపాదించు కున్ననూ, సమాజములో విలువగా జీవించ లేననే భయంకల్గింది అందరూ హీనంగా చులకనగా చూస్తారనే తలంపు వేధించ సాగింది పరిశు ద్దాత్మ నడిపింపు ద్వారా ఒంటరిగా ప్రార్దన, వాక్యపఠనములో ఒక్క పూర్తి సంవత్సరము గడిపిన తర్వాత నాలో నేను ధైర్యం తెచ్చుకోసాగాను దేవుని

మెల్లని స్వరము వినుట చాల ఆశ్చర్యము ఆనందము కల్గింది. దేవుని ప్రేమగల వాక్కులు నాకు గొప్ప ధైర్యము నిచ్చాయి. నీవు అందవిహీనవుకావు నీవునా చే ఎన్నుకొన బడిన ధానవు నీవు ఏర్పరచబడినదానవు నీవు నా తలంపుతో సంపూర్ణంగా పవిత్ర పరచబడిన దానవు. నీవు నాకోరకు పవిత్రమైన పాత్రగా చేయబడినావు నీలో అపవిత్రతనంతా ప్రక్షాళన చేసికోన్న తర్వాత కన్యకగా మార్చబడిన పవిత్రరాలిగా నా రక్తములో కడుగబడ్డావు నాలో నూతన సృష్టిగా మార్చబడ్డావు నీవు నేను చెప్పినట్లుగా నీలో కల్గిన నూతనానుభవసాక్ష్యాన్ని నీవలె చెడు అలవాట్లు, స్నేహితుల ప్రభావంతో హీన స్థితిగా నున్న వ్యభిచారములో కూరుకు పోయి నలిగి పోయిన జీవితాలను ఉద్ధరించుటకై పాటుపడాల వారిని ఆదుకొని నీవలె క్రొత్త జీవితాన్ని అందించాలని నా ప్రభువు నా నుండి కోరారు. వారంతా అపరాధ భావంతో సిగ్గుతో బ్రతుకుతున్నారు. వారికై నా దగ్గర రక్షణ సిద్ధంగా ఉంది అన్నారు మరణము నుండి జీవము లోనికి నడిపించి నాకు మరో జీవితాన్ని అను గ్రహించిన ఆదేవాది దేవునికి ఈనా జీవితము ఇక నుండి చావైనా ఆయన కొరకే నని నిశ్చయించు కొని దుర్భరమైన వేశ్య బానిసత్వంలో దీనంగా బ్రతుకులీడుస్తున్నా అనేక వేలు లేదా లక్షలలో వ్యక్తులందరినీ సేకరించి వారిని క్రీస్తు ప్రేమను ప్రకటిస్తూ నా అనుభవ సాక్షాన్ని వివరిస్తూ క్రీస్తును రక్షకునిగా స్వీకరించి వెంబడించు మెళు కువలన్నీ అందించుటలో నా కాలమంతా వినియోగించుటకు చాల ఆనందిస్తూనేవున్నాను నాలో కల్గిన నూతన మార్పును నిరాడంబర జీవితాన్ని చూచిన ఎందరో సన్నిహితులు ఆశ్చర్యపడి, ఆమార్పుకు కారణము కనుగొనుటకు నన్ను చేరేవారు వారికి సువార్త ప్రకటిస్తూ, వారిని క్రీస్తు వెలుగు మార్గంలోకి నడిపించడము యిలా ఎందరో వేశ్యలను క్రీస్తులో రక్షణ కొరకైన మారుమనస్సు, పాపక్షమాపణ ప్రకటిస్తూ వారితో క్రీస్తులో పరిశుద్ధమైన కన్యకలుగా మారుస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపగల్గుతున్నాను. నా 36వ యేట 2008 సంవత్సరములో నాకు సన్నిహితులైన సువార్త ఆనందముతో కలిసి వేశ్యలను రక్షణలోనికి తీసికెళ్లే ప్రత్యేక సువార్త మిషన్ స్థాపించాను. లక్షలాది మందికి క్రీస్తును పరిచయం చేయగల్గి క్రీస్తులో ఆనందిస్తున్నాను. 2009వ సంవత్సరంలో వీణ వాయిద్య కళాకరునితో

వివాహమును దేవుడే సిద్ధంచేసారని నమ్మాను. అతని పేరు బి. జోసప్ గారు అది ఆధ్యాత్మిక వైవాహిక జీవితాని కారంభమైంది 2014 వ సంవత్సరంలో ఇంటర్యూలో ఎంతో సూటిగా స్పష్టంగా నిర్భయంగా నా గతాన్ని వివరిస్తూ నేడు క్రీస్తులో ఆధ్యాత్మిక ప్రగతి వరకు అందించిన నా సాక్ష్యం విన్నవారంతా చాల ఆశ్చర్య పడి ఆనందించారు. నాగత జీవితంలో కారు చీకట్లు కమ్ముకొన్న వేళ శరీరం నుండి ఆత్మవేరై అంధకారంలో నుండగా యేసయ్యా అన్న ఆక్రందన విన్న నా ప్రియ యేసు నన్ను రక్షించి వేశ్యగా హీనస్థితిలో నున్న నన్ను లేవనెత్తారు. నేడు క్రీస్తుకు సాక్షిగా నా ప్రాణాత్మ దేహాలను సమర్పిస్తూ క్రీస్తు సేవలో సాగిపోతున్నాను. క్రీస్తే గొప్ప రక్షకు ఎంత పాపినైనా రక్షించగలడనినమ్మి ఆయన ఆశ్రయించి ఆనందించు.ఆమెన్

# 43. ద్వేషము పగతో పాపిగా జీవించిన నన్ను క్రీస్తు ప్రేమ ప్రభావితం చేయగా రక్షణను స్వీకరించి క్రీస్తు సాక్షి నయ్యాను

**సత్యంపాల్, గాజువాక**

శ్రమలో నేనతనికి తోడైయుండెదను. అతనిని విడిపించి గొప్ప చేసెదను.
కీర్తనలు 91:15



పరిచయము – ప్రభువునికే సదా మహిమ కల్గుగాక. నా పేరు సత్యము గాజువాకలో జన్మించాను నా పూర్వీకులకు విజయ నగర రాజులకాలంలో నుండి పేరు పొందిన వంశంలో భూములను సంపాదించింది 72 గ్రామాలలో దేవస్థానాలు నిర్మించిన గొప్పచరిత్రగలది. వేదపాఠశాలలు నిర్మించి హిందూమతోద్ధరణకై తీవ్రంగా కృషి చేసాము ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టు వ్యాపారాలలో చాలడబ్బు గడించాను, కుల వ్యసనము, కుల గర్వంతో నిమ్న జాతీయులను హీనంగా చూచేవారము. అంటరాని వారితో సఖ్యత లేదు. భారత పెట్రోలియమ్ క్వాలిటీకంట్రోలు ఆఫీసరుగా నియమించ బడ్డాను. క్రీస్తే నిజదేవుడని ప్రచారము చేయువారని వారి పట్ల చాల కోపంతో వ్యవహరించేవాడిని. అమెరికా దేవుడిని అనుసరిస్తున్నారనే భ్రమలో ఉండేవాడిని సువార్త ప్రకటించేవారిని ఆటంకపరిచి హింసించేవాడిని. నా హోదాను బట్టి నాకు యిద్దరు గన్ మేన్‌లు వెంట ఉండి రక్షణ కల్గించేవారు. బైబిళ్ల క్రైస్తవుల చేతి నుండి లాక్కొని చింపి వారిని బూటు కాలితో తన్ని బాధించేవాడిని అందరినీ బాధించిన పాప ఫలితంగా మా నాన్న గొంతుకు క్యేన్సరు వ్యాధి కల్గింది. గోంతు నుండి ఆహారము అందు స్థలము గనుక క్యేన్సరు వ్యాపించుటకు అనువుగానున్నదని బ్రతకరని డాక్టరు తెలిపారు. ఆస్పత్రిలో నున్నారు మంచి నీరు కూడా త్రాగలేని స్థితి కల్గింది. డబ్బుంది కద, నాన్నను బాగు చేయించుకోగలనని ధీమాతోనుండేవాడిని. ఒక రోజు ఆస్పత్రిలో నున్న

నాన్నను చూడడానికి వెళ్లాను. బలహీనస్థితిలో నున్న నాన్న లేచి రొట్టె తినుట చూచి చాల ఆశ్చర్యపడ్డాను. నాన్నకు యింత అకస్మాత్తుగా స్వస్థత లభించింది కారణం అర్ధంకాలేదని ప్రశ్నించగా మా నాన్న వెలుగుతున్న కండ్లతో చెప్పిన మాటలు నాకు ఆనందంబదులు కోపం కల్గించాయి. బాబూ తెల్లని వస్త్రాలు గల వ్యక్తి నా మంచం దగ్గరకు వచ్చి నేనే క్రీస్తునని చెప్పి నన్ను ముట్టారు. నాకు ఆరోగ్యం కల్గింది. నా గొంతు ముట్టి స్వస్థత నిచ్చిన దేవుడే ఆక్రీస్తు అని సాక్ష్య మిచ్చాడు. చేయి ఎత్తి గట్టిగా చెంప మీద కోట్టాను. నేను లక్షలకొద్దీ రూపాయిలు తగలేసి నిన్ను బ్రతించుటకు ఆస్పత్రిలో పెట్టింది ఎవరు నేనే కద ఎవరో క్రీస్తు పేరు చెపుచున్నావా మన కులము ప్రతిష్ట మంట కలిపేస్తున్నావా అని అరుస్తూ అస్పత్రి బిల్లు కట్టి, వెంటనే యింటికి తీసికోని వచ్చాను. అంటరానివారితో కలిసి పోయ్యాడని మా నాన్నను కులం నుండి వెలివేస్తాన న్నాను నీకు నాకు ఏ సంబంధమూ లేదన్నాను సువార్త చెప్పే వారిని బాధించుట మానలేదా కలెక్టరు కూడా నా మాట లక్ష్య పెట్టేవారు గాజువాకకు తిరిగి రావద్దని. మా నాన్నను బెదిరించాను మా నాన్న నా రక్షణ కొరకు ప్రార్థించేవాడు. నేను చాల పొగరుతో నున్నందున ఎవరైనా నన్ను బాధించ గలరని భయపడేవాడు.

ప్రతిసారి నా ప్రయాణము కారులోనే కొనసాగేది గాని దురదృష్టానుసారము మోటారు సైకిలుపై ప్రయాణమైన ఒక రోజు చేయుచుండగా ఎదురుగా యిద్దరు కారులో వస్తూ నన్ను గుద్దేసారు. గాజు అద్దాలన్నీ ఎదురు గానున్న నాకు పూర్తిగా గ్రుచ్చుకు పోయాయి నా శరీరమంతా గాజు పెంకులు నిండి పోయాయి. అవిరామంగా రక్తం కారి పోసాగింది. నన్ను గాయపర్చిన వారు నన్ను ఆస్పత్రిలో చేర్చారు వాళ్లే ఖర్చులు భరించారు. నా భార్య పరుగున వచ్చి ఎంత ఖర్చయినా భరిస్తాము  నా భర్త బ్రతకాలని చాల ఏడ్చింది రెండు వందల పైనా బంధువులు స్నేహితులతో ఆస్పత్రి నిండి పోయింది 285 చోట్ల ఆపరేషన్ చేసి గాజు పెంకలు చాల వరకు తీసేసారు చిన్న మెదడులో రెండు కిడ్నీల మధ్య గల గాజు పెంకులు తీస్తే చాల ప్రమాదమని తీయలేదని డాక్టర్లు తెలిపారు. గుండె భాగంలో గుచ్చుకోని

పోయిన గాజు పెలుకులు తీయలేమని డాక్టర్లు చెప్పారు. నరాలన్నీ చాల చోట్ల తెగి పోయాయన్నారు. కాలు బాగా గాయపడింది. రాజస్థాన్ కాలు కృత్రిమమైన కాలు లభిస్తాయి అన్నారు. అందరూ సలహాలిచ్చేవారు. విగ్రహాల పూజలు, దైవకార్యాలు దేవాలయ నిర్మాణాలు చేసాము మాకు మేలుచేయలేరా అనే ధీమా వుండేది. నాన్నను యింటి నుండి పంపివేసాను. నేను గాయాలతో యిల్లు చేరి, యిల్లు ఆస్పత్రి గా మార్చి వేసేసాము. భయంకరమైన బాధలతో నలిగి పోయాను. నాకు యిద్దరు అబ్బాయిలు ఒక అమ్మాయి సంతానంలో పాప పెండ్లి చేసి యిల్లరికము తెచ్చుకున్నాము చిన్న బాబు ఉన్నత విద్యకై న్యూయార్కు అమెరికా వెళ్లి చదువుకుంటున్నాడు. పెద్ద బాబు వ్యాపారంలోనే ఉండేవాడు నా తండ్రి నా పరిస్థితి గూర్చి తెలిసికొని ప్రతి క్రైస్తవదైవ సేవకుని కలిసికొని నా క్షేమము కోసం ప్రార్థనలు జరిపించేవాడు. నా దగ్గర రైఫిల్ ఎపుడూ వుండేది దైవ సేవకులను దూషించి బాధించేనన్ను సమిపించ గల్గితే ఏదైనా హాని చేస్తారని అందరికీ భయంగా ఉండేది. నీవు తండ్రివి క్రీస్తును నమ్మావు. నీ కన్నీటి ప్రార్థనయేనీ బిడ్డను తప్పక రక్షిస్తుంది. భయపడ వద్దని చాల ప్రార్థనలు చేస్తూ క్రీస్తు మాత్రమె రక్షణ యిస్తాడన్నారు.

నా తండ్రి చివరకు బాధలోనే మరణించాడు. నేను తల కొరివి పెట్టాలి గనుక బాధతోనే వెళ్లాను. అప్పటికే మా నాన్న నీటి బాప్తీస్మము తీసికోని క్రైస్తవుడయ్యాడు. సమాధి పెట్టిలో నున్న మా నాన్నను చూచి వెంటనే తీసి శవాన్ని దహనము చేసాను. తిరిగి గాజువాక తిరిగి వచ్చాను అప్పటికే ఎన్నోకుట్లున్న నా శరీరంలో నున్న కొన్నికుట్లు వూడి పోయాయి. వ్యానులో ప్రయాణము ద్వారా కుదుపుల వల్ల ఈ స్థితి సంభవించింది. ఈ సారి మరణం తప్పదని డాక్టరు చెప్పగానే నా భార్య బంధువులంతా ఆస్తి పంపకాలు జరిగించి చిన్నబాబును అమెరికా నుండి పిలిపించదలిచారు. నేను నా భార్య ఆత్మహత్య చేసికొని మరణించదలిచాము. నా భర్య నా బాధ చూడలేక పోయేది. నా బిడ్డలకు పెండ్లి చేయాలని ఆశించాము న్యూయార్కులో కుమారుడికి సెలవు లభించలేదని 10 రోజులలో రాగలనని చెప్పాడు. ఆశతో కనిపెట్టుచున్నాము గతంలో అన్నవరంలో దేవాలయంలో గౌరీ కల్యాణ మండపము నిర్మించినది

మా వంశీయులే, గనుక మా దగ్గర బంధువుల పెండ్లికి అందరూ వెళ్ల వలసి వచ్చింది. నేను ప్రయాణం చేసి బాధకు గురి కారాదని ఒక చిన్న పిల్లనుతోడుగా నుంచి వెళ్లి పోయారు. చిన్న బాబు ప్రమాదంలో మరణించాడన్న వార్త పోను ధ్వారా విని చాలా దు:ఖ భారంతో కృంగిపోయాను నా బాబు స్నేహితులు అసూయతో గోడవలలో చిక్కుకోనగా వారు డ్రింకులో విషము పెట్టారట నా చిన్న బాబు నా దగ్గరకు వస్తాడని ఆశతో నుండగా అమెరికా నుండి శవపేటికలో నా బాబును మా యిల్లు చేరుట ఊహించని రీతిగా అందరినీ శోకంలో ముంచేసింది. నా పలుకు బడితో అధికారము అనుమతితో శవం త్వరలో యిల్లు చేరే ప్రయత్నాలు జరిగాయి. చివరకు నా కుమారుని శవం పెట్టిలో సిలువ గుర్తు వుంచి నా ముందుదించారు. ఆ క్షణం సిలువ చూచి కోపంతో పెట్టి పగుల గొట్టి శవాన్ని మా హిందూ పద్ధతిలో సమాధి చేసాము. నా బాబు మరణం నా భార్యను బాగా కృంగ తీసింది. 3 నెలలు తర్వాత మంచం పట్టి దిగులుతోనే మరణించింది. సరిగ్గా మూడు నెలలకాలంలో ముగ్గురు మరణాలు చూచాను. ముందుగా మా నాన్న, నా కుమారుడు, ఆ తర్వాత నా భార్య మరణం నన్ను మరింత దు:ఖసాగరంలో ముంచేసింది. నా ఉద్యోగంలో నుండగా నాతో పని చేసినవారు, స్నేహితులు నా దగ్గరకు వచ్చి పరామర్శించారు నాగాయాల నుండి వాసన వచ్చేది నా పరిస్థితి సరిలేదని నా పెద్ద కుమారునికి, కుమార్తెకు నా ఆస్తి అందజేయదలచాను. నాకు రోజూ నిద్రరానందున నిద్రమాత్రలు యిచ్చేవారు. అవన్నీ దాచి 16 మాత్రలు ఒక్కసారే మ్రింగి మరణించాలని ప్రయత్నించాను. డాక్టర్లు సహాయము తీసి కోనన్నాను. ఎంతో శ్రద్దతో దేవాలయాలు నిర్మించాను ప్రజా సేవ చేసిన నాకే యిన్ని కష్టాలు రావాలా ఎంతమందికి బిడ్డలు మరణిస్తున్నారు ఎంత మందికి ప్రమాదాలు సంభవిస్తున్నాయి నాకేయీ బాధలన్నీ సంభవించాలా అని చాల బాధలో నిరాశకల్గేది ఏ దేవుడూ నన్ను ఆదుకోలేదా అని ఎలుగెత్తి ఏడ్చాను.

క్రీస్తూ దర్శించుట –

దేవుని కనుదృష్టిలోకమంతా సంచారము చేస్తుంది. క్రీస్తూ అందరికీ ప్రభువు. ప్రతి వ్యక్తి యేసే నిజ దేవుడని ప్రకటించాలి. ప్రతి నాలుక క్రీస్తే రక్షకుడని

ఒపుకోవాలి ఒక రోజు దు.ఖ భారంతో నున్న నన్ను దర్శించుటకు ఆక్రీస్తు సమిపించారు దివ్యవెలుగు ఆగది నిండా ఆవరించింది. కుమారుడా లే నీవు నాకు కావాలి ఆస్వరము ఆదరణ నిండిన ఆప్యాయత కల్గి మృదు మధురంగా వుండగా వెంటనే లేచి నిలబడ్డాను. ఆ క్షణంలో నా కాళ్లు బలపడ్డాయి అడుగులు వేయాగల్గాను. అకస్మాత్తుగా నాలో కల్గిన యీ గొప్ప మార్పును బట్టి నాకే ఆశ్చర్యము కల్గింది. ఆ ఉదయాన్నే ఆరోగ్యవంతుడనై లేచి నడచుట చూచిన నా బిడ్డలిద్దరూ ఆవాక్కయ్యారు నాన్న బ్రతికారు, నాన్న నడుస్తున్నారు అని అరిచారు. తెలిసిన వారంతా వచ్చి చాల ఆశ్చర్యపడి ఆనందించారు. నా స్నేహితులలో ఒకడు క్రైస్తవుడున్నాడు. నేను చూచిన ఆదివ్య వెలుగు ఏమి అని ప్రశ్నించాను. యేసు నేనే వెలుగును అన్నారు. యేసే మార్గం సత్యం జీవమన్నారు ఆయనను నమ్ముకుంటే నిత్య జీవము లభిస్తుంది. మనం యేసన్న అనే దైవజనుని దగ్గరకు వెళ్దాం మరి ఎక్కువ విశేషాలు తెలుసికోగలవని ఆదేవాలయానికి తీసికోని వెళ్లాడు.

ఆయనతో చాల కాలము సంప్రదించి, నా జీవితం ఎంత భయంకర మైనదో, క్రైస్తవులను హించించిన రీతి, వివరించాను. ఆయన చాల ప్రేమతో ఓర్పుతో ఎన్నో సంశయాత్మక ప్రశ్నలకు జవాబిచ్చి, నీవు బాధించిన వారి మధ్య నీ రక్షణానుభవం నీ సాక్ష్యం దేవుడే ఉపయోగించాలని నాకు దర్శనమిచ్చి కుమారుడా అని పిలిచాడు నీవు దేవుని సేవకు కావాలని చెప్పారు. నీవు ఆక్రీస్తును నమ్ము. ఎంతో వింతంగా నీజీవితాన్ని క్రీస్తు బాగు చేసి వాడుకుంటారని అభయమిచ్చారు. నా దుస్వభావాన్ని గుర్తించినవారంతా క్రీస్తే యీమార్పు తెచ్చారని ఆనందించారు. యేసన్నగారి సలహా మేరకు క్రీస్తే నిజదేవుడని వాడ వాడలా మైకు ద్వారా ప్రకటించాల అని కూడా చేప్పారు. ఆత్మీయంగా నీవు బలపడిన తర్వాత నీకు నీటి బాప్తీస్మ మిస్తానని చేప్పారు నేను నా గ్రామంలో నున్న అందరికీ క్రీస్తూ నాతో మాట్లాడారని చెప్పగా, చాల సంతోషంతో అయ్యా, మీ నాన్న గారు ముందుగా క్రీస్తును నమ్మారు. ఆయన కన్నీటి ప్రార్థనలు ఫలించాయి. నీవు కూడా క్రైస్తవుడవయ్యావు. నీ సాక్ష్యం విని అనేకులు రక్షణ పోందగలరని దీవించారు. మనమంతా క్రీస్తు

కుటుంబీకులము క్రీస్తు రక్తంలో కడుగబడిన ఆత్మ బంధుల మని చెప్పాను. నాశేష జీవిత మంతా క్రీస్తూ కొరకే జీవించదలిచాను. నా శరీరంలో గాజుపెంకు ముక్కలున్నాయి. ఈ క్షణం స్కేనింగు చేస్తే చూడగలరు అని సవాలు చేసాను సజీవుడైన క్రీస్తు మాత్రమె కాపాడాడు. ఎవరికీ నాలాటి ప్రమాదము సంభవించరాదు. ఎంత గొప్ప పోరాటాలు శ్రమలుంటాయో అంతా గొప్ప దీవెన అంత గొప్పవిజయము, అంత గొప్ప సాక్ష్యము దేవుడేయిస్తారని దృఢంగా నమ్మాను. ఒక్క రాత్రి నాకు వెలుగైన క్రీస్తు దర్శనం నన్ను పూర్తిగా మార్చింది. నేను నమ్మిన దేవుడే సజీవుడు మాట్లాడే దేవుడు. ఆయననే అందరూ నమ్మాలి. వెంబడించాలి క్రీస్తు గూర్చి సాక్ష్యము చెప్పాలి క్రీస్తును ద్వేషించిన నన్ను వెదకి శ్రమానుభవం ద్వారా ఆయనే రక్షకుడని కనపరచుకోని గొప్ప సాక్షిగా మార్చిన క్రీస్తు అసాధ్యాలు సుసాధ్యాలుగా చేయు గొప్ప దేవుడు మన యేసయ్య ఆయనకే సదా మహిమ కల్గుగాక ఆమెన్.

# 44. విగ్రహారాధన భక్తి నుండి ప్రార్థించే క్రైస్తవ విశ్వాసిగా మార్చి సాక్ష్యమిచ్చి క్రీస్తును సేవించు ధన్యత ఇచ్చారు

**సురేష్ పాల్**



నీవు నా సేవకుడవైయున్నావు నేను నిన్ను మరిచిపోజాలను నేను నిన్ను విమోచించియున్నాను నా యొద్దకు మళ్లుకొనుము. యెషయ 21:22

పరిచయము – క్రీస్తు పవిత్ర నామములో ఆయనను స్తుతించి ఘనపర్చు చున్నాను. సామాన్యుడనైన నన్ను క్రీస్తు వెదకి రక్షించగా నా అను భవసాక్ష్యాన్ని వివరించుధన్యత నిచ్చిన దేవునిని స్తుతిస్తున్నాను. పూజలుచేయు కుటుంబములో నున్న నన్ను ఒక క్రైస్తవ విశ్వాసి వివాహము చేసికొన్నది. నన్ను తన విశ్వాసం లోనికి మార్చుగలనని చాలా ఆశించింది. కాని చర్చికి రమ్మని ప్రాధేయ పడినా సమ్మతించేవాడినికాను. ఆమె విగ్రహ పూజలో నాతో ఏకీభవించేదికాదు. నేనోక విగ్రహాన్నిలోన పెట్టుకోని కొబ్బరికాయకొట్టి పూజించి అగరువత్తులు వెలిగించి ఆరాధించుటలో ఆనందించేవాడిని.

చెడు అలవాట్లలో పేకాట వ్యసనంగా మారింది 2003వ సంవత్సరములో క్లబ్బులలో పేకాట ఆడే రోజుల్లో పోలిసులు రైడ్ చేసి మమ్ములను జైలు పాలు చేసారు. ఒక రాత్రంతా జైలులో పెట్టారు. మాస్వకీయులు నా భార్య ఎంతో బాధతో డబ్బు కట్టి విడిపించి యింటికి తెచ్చింది. నా భార్య ఆమె నమ్మిన క్రీస్తును కన్నీటితో ప్రార్థించింది. నన్ను నా జీవిత పద్దతులు వ్యసనాలు మానుకోమని అడిగేది. నా వ్యసనాల బలహీనత వల్ల రెండు లక్షలసొమ్ము, వెండి, బంగారమంతా పోగొట్టు కున్నాము. డబ్బు దొరికేది కాదు. నిరాశ ఆవరించి వ్యసనాలు మానలేక మరణించాలని ఆశపడ్డాను. చాల సార్లు జైలుపాలగుట, డబ్బులు కట్టి విడిపించుట యీరీతిగా ఒకసారి విడిపించబడి యిల్లు చేరే దారిలో చాల పెద్ద చెరువుంది ఆ చెరువులో పడిపోవాలనిపించింది.

కానీ నా మరణము తర్వాత నా భార్య ఎలా బ్రతుకుతుంది నేను నా భార్య ట్యాంక్ బండ్ దగ్గర నీళ్లలో పడిచనిపోదామని ఆలోచనలతో నన్ను సైతాను చాల వేదనలకు గురి చేసింది. నా భార్యనాతో మీ జీవితమంతా అబద్దాలు మోసము, డబ్బు ఖర్చువల్ల బాధలు యివేనా అని చాల ఏడ్చింది. బంధువుల యింటికి వెళ్దామని చెప్పి మరణించడానికి సిద్ద మయ్యారా అని నిలదీసి ప్రశ్నించింది బస్స్టాపు చేరాము. బస్సు రాలేదు. ప్రక్కనె గ్రౌండువుంది. ఆ ఖాళీప్రాంతంలో క్రైస్తవులు బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. అర్ధవంతమైన పాటలు వాయిధ్యాలతో పాడుట విన్పించింది కాస్త ఆకర్షణ వల్ల సమీపించాను లోపల వ్యక్తులు నన్ను చూచినా ఆకారము వస్త్రధారణ వల్ల నా పరిస్థితి కొంత అర్థము చేసికొన్నారు. అప్పటికే చాల నిరాశలో దిగులుతో ఆందోళనతో నిలిచిన నన్ను లోనికి రమ్మని ఆహ్వానించారు. నేను అప్పటికే ఐదులక్షల సొమ్ము నష్టపడ్డానన్న దిగులు మరణమెట్లు అందుకోగలననే బెంగతో నలిగిన నన్ను ఆ ఆహ్వానము కాస్త ఊరట కల్గించింది. నన్ను పాస్టరు గారి దగ్గరకు చేర్చారు. ఆప్రార్థనలు వాక్యపరిచర్య దైవసన్నిధి నన్ను ప్రభావితం చేయగా క్రింద పడిపోయాను.

పాస్టరు గారి దయగల మాటలు నన్ను ఆకర్షించాయి. క్రైస్తవులకు నాలాటి వారి పట్ల అంత ప్రేమ వుంటుందా క్రీస్తు ప్రేమ వారిలో నిలిచి ఉ ంदా అని ఆలోచించినా గుండెల్లో నున్న బాధను భారాన్ని, అప్పు స్థితి, నావ్యసనాలు, నా మరణ వాంఛ అన్నీ చెపుకున్నాను. ఆయన అర్థం చేసికొని ప్రార్థించి మరలా ఆదివారము క్రమంగా ఆరాధనలలో పాల్గొని మేలుపొంది జీవితం మార్చుకుంటే దేవుడు క్రొత్త జీవితామిస్తారని ఆశకల్గించారు ఆ తర్వాత క్రమంగా ఆదివారాలు చర్చికి నా భార్యతో వెళ్లుట కారంభించాను ఓ స్త్రీ, నీవు నీ భర్తను రక్షించుకొందు వేమో అన్న పౌలు మాట నెరవేరబడునట్లు నా భార్య ప్రార్థనలు ఫలించాయి క్రీస్తు జీవితము, త్యాగము, నా కోరకు శ్రమించి మరణించుట, రక్షణ ఆహ్వానము అన్నీ క్రమంగా నమ్మాను. నమ్మి విశ్వాసముతో సాగిపోవుటకు వినుట వల్ల నేననుభవించాను దైవవాక్యము చదువుట కారంభించి ప్రార్థన చేయుట నేర్చుకున్నాను దేవుడు సూటిగా వాక్యం ద్వారా మాట్లాడారు.

యిర్మియా 1.4 – 10 వచనాలన్నీ స్వతంత్రించుకున్నాను. గర్భములో నేను నిన్ను రూపించకమునుపే నిన్ను ప్రతిష్టించితిని జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని. ఎట్టి పరిస్థితులైన పెళ్లగించి, విరుగగొట్టి నాటి వృద్ధి చేయగలడు. ప్రభువు నాతో మాట్లాడినదేమనగా సురేష్, నేను నిన్ను వాడుకుంటాను బాబూ, నాసేవ నీవు చేయాలి. ఆయన మృదు మధురమైన మెల్లని స్వరం నన్ను తాకింది ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా, క్రీస్తునాకిచ్చిన ఆజ్ఞను పాటించి ఆయన కొరకు నమ్మకమైన సాక్షిగా జీవించాలని దృఢంగా నిర్ణయించుకోన్నాను. 2006వ సంవత్సరము నుండి పరిశుద్ధాత్మాభిషేకముతో నింపబడిన వాడనై నమ్మకమైన సేవను సరిక్రొత్త ప్రాంతములో ఆరంభించాను. మంచి సత్ఫలితాలను పొందాను. ప్రతి పనిలో దేవునిని ఘనపర్చాను. సేవ కొరకు స్థలమును తీసికొని సంఘము నిర్మించాలని సొమ్ము చెల్లించగా మోసము చేసారు. కొన్ని లక్షల సోమ్ము నష్టపడగా అద్దెకు తీసి కొన్న స్థలముతో సేవకోన సాగించాము. శ్రమలలో నా రక్షకుడేనన్ను మరణము తప్పించి రక్షించాడు. పోయిన డబ్బు గూర్చి బాధపడలేదు. గతంలో నా భార్యను వేధించాను. వ్యసనాలకు బానిసనయ్యాను. భార్య మాటలు వినలేదు నాశత్రువుల యెదుట నాకు భోజనము సిద్దపర్చారు. నేడు యేసేనా గమ్యము నష్ట పర్చిన వ్యక్తికి ఎదురుగా సంఘమును నిర్మించుకొనే ధన్యత ప్రభువు నాకిచ్చారు. 120 మంది ఆత్మలను రక్షించుటను యేసే సహాయము చేసారు. క్రీస్తే సజీవుడు రక్షకుడు. ఎవరూ రక్షించలేరు యేసే రక్షించే రక్షకుడు ఆదరించే ఆదరణ భక్తి పరవశుడనై 100 పాటలు వ్రాసాను. తలాంతులిచ్చి దీవించారు బహుగా ఫలించి ఆయనలో నుండి జీవించాలి ప్రభువు సదా మనతో నుండుగాక యోహాను 15.7 ఆమెన్

# 45. క్రీస్తు పేరు ఇష్టపడని నా జీవితంలో స్నేహితురాలి ప్రేమ ద్వారా క్రీస్తు ప్రేమను గ్రహించి క్రీస్తునే వెంబడించి ఆనందిస్తున్నాను

**మిటాలి బోస్ పెర్సిస్,** కాలిఫోర్నియా అమెరికా

నిజమైన వెలుగు ఉండెను అదిలో కములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది. యోహాను 1:9



పరిచయము – నా బాల్యమంతా కలకత్తాలో జన్మించాను. హిందువుగానే పెరిగాను. నా పేరు, మిటాలి దీనికి సరియైన అర్దము స్నేహము గానుండుట. ఆ పేరుకు తగ్గట్టు బ్రతికాలని ఆశించేదాన్ని. చాలా దేశాలు తిరిగాను. ఇండియా, ఘనా, లండను న్యూయార్కు, మెక్సికోసిటీలో తిరిగాను మిడిల్ స్కూలు విద్యంతా సేంట్ ప్రాన్సిస్‌లో చదివాను. పొలిటికల్ స్టడీస్ స్టేన్ ఫోర్టు విశ్వ విద్యాలయంలోను పబ్లిక్ పోలసీలో బర్కిలిలో ముగించాను అన్ని స్థాయిలలో విద్యార్థినులకు ఆధ్యాపకురాలిగా లెక్చరరుగా పని చేసాను. నా జీవితాన్ని దేవుడే నిర్ణయించాడు, అద్భుతంగా నడిపించాడు. నాకు దేవుడు చాల తలాంతులనిచ్చాడు. మంచి రచయితగా అనేక పుస్తకాలు రచించి మంచి పేరు పొందాను దేవుడనేవాడు చాల ప్రేమగలవాడు. ఆ దైవిక ప్రేమతో ఆత్మరూపంలో ఉంటాడని మా నాన్న చెప్పేవారు. నాన్నగారు ఇంజనీరుగా పని చేసేవారు. ఉద్యోగరిత్యా అన్ని ప్రాంతాలలో తిరిగి జ్ఞానంగా జీవించేవారు. క్రైస్తవులు చదివే పుస్తకాన్నిలై బ్రరీ పుస్తకాలలో పాటు తెచ్చుకొని పదిరోజులు చదివి తిరిగియిచ్చేసే దాన్ని మా నాన్న నాకు పుస్తక పఠనము చాల యిష్టంగా ఉండి నాకు కూడా అదే అలవాటు కల్గించారు ప్రతి లైబ్రరీలో మెంబరుగా నుండేదాన్ని. నాకు పుస్తకాలంటే చాల యిష్టత ఉండేది. నేను క్రైస్తవులు వ్రాసిన ప్రముఖ పుస్తకాలు చదివేదాన్ని యాత్రికుని ప్రయాణము, హైడీబేకరు వ్రాసిన లిటిల్ వుమన్, ఆమెరచనలో బైబిలు సంఘటనలుండేవి తప్పిపోయిన కుమారుని కథ వివరించింది చాల నచ్చింది. సీక్రెట్ గార్డెన్ వ్రాసిన ప్రాన్సిస్

హార్టసన్ త్రిత్వము గూర్చి వ్రాసింది చదివాను. దేవుని యెడల ప్రేమ కృతజ్ఞత కల్గి యుండాలని చాల బాగా వ్రాసాడు. దేవుని యెడల భయం, భక్తి ప్రేమ కృతజ్ఞత కల్గియుండాలని పుస్తకాల్లో చదివాను. నా కాలేజీ చదువుచున్న రోజుల్లోని విభిన్న మతాల వారినమ్మకాల గూర్చి చదవాలనే ఆశ వుండేది. నా విద్యా భ్యాసములో హ్యామేనిటేరియ అనే సబ్జక్టు ఉండేది. దానికై పాఠ్య భాగంగా ఆదికాండాన్ని సూచించారు. పరిశుద్ధ గ్రంథంలో మొదటి పుస్తకాన్ని చదివే అవకాశం కల్గింది. నాకు తెలిసిన క్రైస్తవ స్నేహితులందరూ చాల మంచి ప్రవర్తన కల్గి సౌమ్యంగా మాట్లాడేవారు. చాల చురుగ్గా ఉంటూ అందరిపట్ల శ్రద్ధ కల్గి ప్రేమతో వ్యవహరించేవారు. నాకయితే పరిశుద్ధ గ్రంథంలో ఆదికాండంలో అంశాలన్నీ చాల చిరాకు కల్గించాయి. ఆదాము, హవ్వలు వస్త్రహీనులుగా నుండుట అసభ్యంగా అనిపించింది నా స్నేహితులంతా ఈ వివరాలు నమ్ముతున్నారా అనే సందేహము కల్గింది. కథలుగా చదివేను గాని హృదయంతో నమ్మలేదు. ఆసత్యా లేమి గ్రహించలేదు.

విహారయాత్రలో మార్పుజరుగుట –

ఆ రోజుల్లో కొందరి స్నేహితులతో అమెరికా సంస్కృతితోనున్న వారితో కలిసి విహార యాత్రకు బయలు దేరి వెళ్లాను. నేను తప్ప అందరూ తెల్లని వారే. నాది ఇండియన్ల రంగు గతంలో నేను హాస్టలులో నుండగా ఒక క్రైస్తవ స్నేహితురాలు ఒక మంచి పుస్తకము బహుమతిగా యిచ్చింది కేవలము క్రైస్తవత్వం అనే పుస్తకము రచయిత లూయిస్‌గారు. పుస్తకాలు చదివే అలవాటున్నందున నాయిష్టంగా ఉన్నవి తిసికొని నా దగ్గరనే దాచుకొని తీరిగ్గా చదవదలిచాను పుస్తకములు క్రైస్తవ్యం గూర్చి వివరణలున్నాయి దానితో పాటు క్రొత్తని బంధన కూడాయిచ్చింది ఆమె ప్రేమతో యిచ్చింది గనుక చాల శ్రద్ధగా చదవాలనే ఆశ కల్గింది. నాతో వున్నవారి ప్రేమ నన్ను కదిలించింది. నాకు మంచి తినుబండారలనందిచేవారు కొందరు నా స్కార్ఫ్ సర్దుట నన్ను ఆప్యాయంగా ఆలింగనం చేసికొని ప్రేమ చూపులు ద్వారా నాకు ఒంటరితనము పోయింది. నా చిరాకును తట్టుకొని కోపంలేకుండా మాట్లాడుటను బట్టి దగ్గరయ్యాను. కొందరు వినోదాలు సినిమాలకు కలిసివెళ్లే విధానం బట్టి లోకాశలతో నిండి పోయాను ఉదయాన్నే లేచి స్టడీ సమయము చరిత్ర, జర్మన్ నేర్చుకోనుటకు సమయము పయోగించుకొన్ననూ సాయంత్రం కాల

సమయంలో మంచి చర్చీలను దర్శించే వారము ఆ కెథిడ్రల్ అందము నన్ను ఆకర్శించేది. ఎంతో నగిషీ పనితనంతో విభిన్నరంగులతో కిటికీలు తలుపులు చాల అందంతో చూచేవారిని మైమరపించేరీతిగా నిలిచేవి. శిల్పికి జ్ఞానము వర్ధించలేనిదిగానుండగా అందు క్రీస్తు జీవిత ఘట్టాలు వివరించిన పటాలు శిల్పాలు ఇంగ్లీషు, జర్మనీ భాషలలో చూపరులు చదివి గ్రహించేరీతిగా అమర్చు బడుట వల్ల నేను క్రీస్తును గూర్చిన వివరాలన్నీ బాగా గ్రహించగల్గాను. స్నేహితురాలు నాకిచ్చిన పుస్తకము, బైబిలు చదువుట కారంభించాను. రష్యా కూడా స్నేహితులలో కలిసి దర్శించగా ఆ దేశంలో ప్రముఖ సమాధులు వింతైన కట్టడాలు జైళ్లు, చర్చి ప్రాంగణాలు అన్నీ చూచే అవకాశం కల్గింది. హతసాక్షల చరిత్రలు, సత్యముక్తి చిత్రహింసలు పడిన వీరగాధలన్నీ వివరంగా పొందుపర్చారు నా కన్నీ చదువుట ద్వారా గైడుగానున్న వారి వివరణ చాల ఆసక్తి కల్గించేది.

క్రీస్తు మరణము గూర్చిన వివరాలు చదివినపుడు దేవుడు ఎందుకిట్టి శ్రమలను అనుమతించారు అని చాల బాధ కల్గింది ఒక రోజు సెయింట్ పీటర్స్ బర్గ్ ప్రాంతాన్ని దర్శించాను. అది చాల ప్రసిద్ధిగాంచిన స్థలము. సాధారణంగా మాకు వివరాలు చెప్పేగైడ్ రానందున ఒక అధికారి మాకు తెలియజెప్పు అవకాశమిచ్చారు. ఆయన మాకు చెప్పి వివరించిన తీరు చాల బాగుంది. ప్రతిగదిలో వింతలన్నీ వివారించారు. క్రీస్తు పుట్టుక, జీవితం, సిలువ శ్రమలు, పునరుత్థాన చరిత్రను సవివరంగా శిల్పాల రూపంలో పటాల రూపంలో నుండగా చెపుచూ నా వైపు శ్రద్ధగా చూస్తూ నన్ను పలుకరించాడు నాలో చాల ప్రశ్నలు తలెత్తేవి. అన్ని ప్రశ్నలకు తగిన జవాబులను చాల ఓర్పుతో వివరించేవాడు అమ్మా, ఎందుకు నీవు చాల ఆలోచనలు కల్గి వున్నావు అని ప్రశ్నించగా, ఎంత శ్రద్ధగా నాలో భావాల్ని గ్రహించాడని ఆశ్చర్యంతో ఆయనతో మాటలు కలిపాను. గొప్ప ప్రేమగల దేవుడొక ప్రక్కననుండగా మానవులె దుర్కొనే శ్రమలు రెండూ సంభవించుట ఎట్లుసాధ్యము యీ రీతిగా ఆలోచనలను బట్టి రెండు నిర్ణయాల నడుమ నిలిచావు నేను చెప్పగలను. అదేమానగా క్రీస్తు దేవుని కుమారుడని అంగీకరించగలనా లేదా లేదా శాశ్వతంగా క్రీస్తును తృణీకరించుటయా ఇదే అనుకూల సమయము. నీవే ఒక నిర్ణయానికి రావాలి క్రీస్తును స్వీకరించుటా లేదా తృణీకరించుటా

ఎందుకింత సూటిగా నన్ను ప్రశ్నించారు క్రీస్తే నా కొరకు సిద్ధపర్చిన దూత యీయనే అయివుంటారా క్రీస్తు నన్ను తన బిడ్డగా చేర్చుకొనే ప్రణాళిక కల్గియుండుట ద్వారా నా జీవితంలో యీ సంఘటనలన్నీ అనుమతిస్తున్నారా యీరీతిగా ఆలోచిస్తూ సిలువ వేయబడి నా కొరకు నా పాపముల కొరకు శ్రమపడిన క్రీస్తును తృణీకరించ లేక పోయాను క్రీస్తును గూర్చిన మంచి జ్ఞాపకాలలో తిరిగి నా హస్టలు గదిని చేరాను. క్రొత్త నిబంధనలో క్రీస్తును గూర్చి ఆలోచించసాగాను యూదా ప్రాంతపు యువకుడు ఆలివ్ రంగు శరీరకాంతితో నల్లని జుట్టుతో కాంతివంతమైన చూపుతో ఆయన చేసిన గొప్ప స్వస్థతలు, వివరాలన్నీ తెలిసికొని ఆయనకు ఆరాధికురాలి నయ్యాను ఆయనను గూర్చిన వివరాలు లైబ్రరీ పుస్తకాలో చాల చోట్ల వర్ణించుట చాల వింతగా తోచింది. చిన్న పిల్లలారా నా యొద్దకు రండి చెప్పిన ఆహ్వానము నన్ను చాల ఆకర్షించింది ఈయన సువార్తలలో చెప్పబడిన ప్రముఖ వ్యక్తి కేవలము క్రీస్తే మతాన్ని విస్తరింప జేసాడు దైవత్వము మూర్తీ భవించిన ఘనుడు. ఆయన మరణ సమయంలో పలువురు శత్రువులు బాధపెట్టుట, వ్యధ చెడుగు మరణము ఆయనను సిలువ కప్పగించాయా అని బాధ పడ్డాను పశ్చాత్తాపంతో క్రీస్తును గూర్చి వ్యతిరేకత చూపినందుకు క్షమాపణ అడిగి ఆ క్రీస్తునే గురువుగా స్వీకరిస్తూ నా ఆరాధ్య దైవముగా ఎంచి ఆయన అందించే గోప్ప రక్షణ భాగ్యాన్ని స్వీకరించాను గోప్ప శాంతి, వింతైన ఆనందంతో నింపబడ్డాను.

నాకు క్రొత్త నిబంధన బహుమతిగా యిచ్చిన స్నేహితురాల్ని బట్టి కృతజ్ఞతా భావంతో ఆమెకు నా వందనాలు తెల్పాను నేను తిరిగి నా స్నేహితులను కలిసినపుడు నేను మారిన వ్యక్తిగా గుర్తించినందున చాల ఆశ్చర్యపడ్డారు. నా ప్రవర్తనలో గణనీయమైన మార్పును చూచారు నా సమిపంలో నున్న క్రైస్తవ విద్యార్థులకీ వార్త అందింది వారంతా అంతర్జాతీయ క్రైస్తవ సహవాసానికి నన్ను ఆప్యాయతతో ఆహ్వానించారు. సభ్యురాలిగా చేర్చుకున్నారు నేను బాప్తీస్మ అనుభవానికి తగిన భక్తి కల్గివున్నానని నమ్మిన సభ్యులంతా ఆ ప్రాంతంలో నున్న పౌంటెన్ నీటితోనె బాప్తీస్మము యిప్పించారు ముందుగా అంత బహిరంగా అవసరమా అని సంశయించినను క్రీస్తునా గురువు నీటి బాప్తీస్మము తీసి కోగా నాకు అభ్యంతరమెందుకు అని సమ్మతించి ఆనందంగా బాప్తీస్మ అనుభవం ద్వారా క్రొత్త జీవితాన్ని అంగీకరించాను

నేను చదివిన నేర్చుకొన్నక్రీస్తును గూర్చిన సత్యాలన్నీ హృదయంతో స్వీకరించాను మొదటిగా బాప్తీస్మము గూర్చి దాని శక్తిని గూర్చి సరిగా అర్థం కాలేదు గాని అది తీసి కొన్న వెంటనె అపరిమితమైన దైవసన్నిధి, ఆయన మహా శక్తిని అనుభవించాను. ప్రతి వారికి నా సాక్ష్యము చెప్పాలన్న తపన ఆరంభమయింది క్రొత్త అభిరుచితో క్రీస్తును గూర్చిన మరెన్నో సత్యాలు బైబిలులోనే లభిస్తాయని తెలిసాక ఆసక్తితో బైబిలు చదవసాగాను. గతంలో ఆదికాండములో విషయాలు చిరాకు కల్గించినవే నాకు గొప్ప ఆసక్తిని పెంచాయి క్రొత్త అర్థాలు తెలిసికోగల్గాను. ప్రతి పదము కొత్త జీవాన్నదించాయి. దేవుని వాక్యము మధురమైనది. గోప్ప భావాలతో నిండినది ప్రతి వాక్యభాగంలో క్రీస్తు ప్రేమ పోంగి ప్రవహిస్తుందన్న భావం కల్గింది కాంతిలో ప్రకాశిస్తూ నా పాదాలకు దీపముగా త్రోవకు వెలుగుగా నన్ను ఆకర్షించింది. నేను ఒకపుడు విభిన్న సంస్కృతికి చెందిన దానవయిననూ, విభిన్న దేశస్తులు విభిన్న భాషలు మాట్లాడువారు, విభిన్న రంగుల శరీరాకృతిగల వారంతా ఏకకంఠముతో, ఏకమనస్సుతో ప్రార్థించుట ఆరాధించుట నాకు పరలోకానందము పొందిన అనుభవం కల్గింది.

యోహాను 15:6 నేనే ద్రాక్షవల్లిని తీగెలు మీరే నాలో నిలిచి ఉండి ఫలించాలన్న గొప్పసత్యం అర్థమయింది అందరము సిలువలో కార్చిన రక్తం ద్వారా రక్షించబడిన ఒకే ప్రభువును ఆరాధించి ఒకే ప్రేమకు లోబడి జీవించేవారమన్న ఏకభావము నా హృదయాన్ని ఉల్లాసపర్చింది. నేను నమ్మిన క్రీస్తు సజీవుడు. యూదా గురువు. విశ్వాసమునకు కర్త అంటరాని వారికి ఆత్మ బంధువు దీనులకు అండగానున్న వాడు విరిగిన హృదయాలు బాగుచేయువాడు అందరిలో ప్రవహించేది ఎర్రని రక్తమే ఒకే రంగు గలవారము. ఆ రంగు రక్తమే మన కోసం క్రీస్తు కార్చి రక్షించారు. నాకు ప్రత్యేక తలాంతుగా పుస్తక రచన యిచ్చినందున కొన్ని పుస్తకాలు వ్రాయగల్గాను టైగర్ బోయ్, రిక్షాగల్స్ మొదలగు కొన్ని పుస్తకాలు గుర్తింపు పోందాయి నా ప్రతిభ, నాసామర్థ్యము అన్నీ నా జీవిత కాలము క్రీస్తు పాదాలకే అంకితము చేసేసాను. క్రీస్తుకు ఘనమైన సాక్షిగా నిలిచాను. అందరము ప్రభుని ప్రియమైన బిడ్డలముగా ఆయన నిత్యరాజ్యంలో ప్రవేశించుదముగాక. ఆమెన్.

# 46. యేసు క్రీస్తు సువార్త పిలుపు నా జీవితానికి మలుపు

**చెన్నం గాంధీ,** కంకిపాడు

పరిచయము – నా పేరు చెన్నం గాంధీ మా స్వంత ఊరు కంకిపాడు, సత్య నారాయణ, వెంకటనరసింహ గార్లకు ఇద్దరు ఆడ పిల్లలు, ఇద్దరు మగ పిల్లల సంతానంలో నేను ఆఖరివాడను. మాది పూర్తిగా విగ్రహారాధన కుటుంబం. మా తల్లిదండ్రులు వ్యవసాయ కూలిపని చేసుకునేవారు. వారు నన్ను చదివించలేక ఆసామి దగ్గర పాలేరు పనికి పెట్టినారు. నా స్నేహితులు బాగా చదువుకుని ఉద్యోగాలలో స్థిరపడ్డారు. నాకు ఉద్యోగం ఇప్పించమని అడిగితే చదువు లేకుండా ఉద్యోగం రావడం కష్టం ఏదైనా చేతి పని నేర్చుకోమని సలహా ఇచ్చారు. మాకు తెలిసిన బంధువులకు కార్ల షెడ్ ఉంది. అందులో జాయిన్ అయ్యాను. విజయవాడలో ఆర్టిసి జాతీయం చేయబడింది. అపుడు మా షెడ్లలో ఉన్నవారు వెళ్ళి జాయిన్ అయ్యారు. నేను కూడ వస్తానని అడిగితే నాకు వయసు సరిపోదని వాదించారు. నేను ప్రతి రోజు వెళ్ళి అడుగుతూ ఉంటే నా వయసు 6 సం॥లు ఎక్కువగా వేసి ఆర్టిసిలో 1962లో పెట్టుకున్నారు.

1968లో మా మేనమామ కూతురుతో వివాహం తిరుపతిలో జరిగింది నాకు ముగ్గురు సంతానం కలిగారు. నేను చేసే జనరల్ డ్యూటి నైట్ డ్యూటిగా మారింది. కంకిపాడు నుండి విజయవాడకు రావడం కష్టం అనిపించి విజయవాడలో పటమటకు వచ్చాము. మా ముగ్గురు పిల్లలను 4 కోళ్ళు సామాన్లు చూచి ఇళ్లు అద్దెకు ఇవ్వము అన్నారు. చిన్న బాబును ఏలూరులో ఉంచి మేము 14 రూ॥కు అద్దెకు ఉన్నాము. కొన్ని రోజుల తరువాత ఏలూరులో ఉన్న మా బాబు అనారోగ్యంగా ఉందని ఉత్తరం వచ్చింది. ఏమి కాదులే అని పట్టించుకోలేదు. హస్పిటల్‌లో చేర్పించారని ఒక వ్యక్తి ద్వారా తెలిసి వెళ్ళే సరికి మా మామగారు పిల్లాడిని భుజంపై వేసుకుని చనిపోయాడని చెప్పాడు. నాకు ఏమి చేయాలో అర్థం కాలేదు. మా పెద్దమ్మ దేవుని తెలుసుకున్నవారు

వచ్చి బాబు చనిపోలేదని చెప్పి బాబును బ్రతికించమని ప్రార్థన చేస్తూ ఉంటే బాబు లేచి కూర్చున్నాడు. వెంటనే హస్పిటల్‌కు తీసుకొని వెళ్ళాము. నాకు యేసు దేవుడని అద్భుతాలు చేస్తాడని నమ్మకం ఏర్పడింది.

విజయవాడలో ఏ చర్చికి వెళ్ళాలో తెలియక గుణదల మేరి మాత గుడికి వెళ్ళేవారము. గుడికి వెళ్తున్నా నేను చెడు స్నేహాలు, త్రాగుడు, జూదం వంటి వ్యసనాలకు అలవాటు పడ్డాను. కొన్ని రోజులకు మా వీధిలో ఆదమ్మ అనే ఆవిడ అక్కడే ఉన్న దత్తు గారి చర్చి గురించి చెప్పి ఆ రాత్రి క్రిస్మస్ ఆరాధనకు తీసుకొని వెళ్ళింది. ఇంట్లో పిల్లలు ఒక్కటే ఏడుపు ఆమె వచ్చిన తరువాత రాత్రి మీటింగులకు వెళ్లవద్దని చెప్పాను. వారం రోజుల తరువాత క్రొత్త సంవత్సరంలో నేను నా స్నేహితులతో కలిసి పార్టి ఏర్పాటు చేసుకున్నాము నేను ఆమెను పిల్లలను చర్చిలో వదలి వెల్దామని జేబులో ఒక మందు సీసా, సిగరేట్ ప్యాకెట్ పెట్టుకొని చర్చికి వెళ్ళాను. చాలా మంది రావడం వల్ల బయటికి రావడానికి అవకాశం లేక వాక్యం వింటూ అలాగే కూర్చున్నాను. తూమాటి మోజెస్ గారు వాక్యం చెబుతుండగా ఆయనే దత్తుగారు అనుకున్నాను చెడు స్నేహాలు, చెడు స్నేహం గురించి చెబుతూ ఉంటే నా భార్య నా గురించి ఆయనతో చెప్పి ఉండవచ్చు అందుకే ఆయన వాక్యం నా కొరకు చెప్తున్నాడు అనుకున్నాను. ఆ వాక్యం నన్ను బాగా పట్టుకుంది. నాలో ఆలోచన మొదలై మురికి కాలువలో ఆ సీసా, సిగరేట్ ప్యాకెట్‌ను పడేశాను. అప్పటి నుండి దత్తుగారు మా గృహానికి వచ్చి వాక్యం చెప్పి అద్దె కట్టలేకపోతున్నామని స్వంత ఇంటి కొరకు ప్రార్థన చేసేవారు. ఎమరెజన్సీ సమయంలో ఆర్టిసి యజమాన్యం మాకు రావాల్సిన హెచ్ఆర్ఎ, పిఎఫ్‌లను రాకుండ నిలిపివేశారు. 1977లో తుఫాను వచ్చినపుడు వాటిని మంజూరు చేసి మొత్తం లెక్క పెట్టి 10 వేల రూపాయలు ఇచ్చారు. దానితో స్థలం ఇల్లు ఏర్పడింది. మా ఇంటి పెరట్లో అరటి గెలలో పై భాగం ప్రార్థన చేయడానికి వచ్చిన దత్తు ఇవ్వడం మొదలు పెట్టాము. మరొక నెలలో మూడు గెలలు వచ్చాయి. దేవునికి ఇస్తే ఆయన మనకు ఇస్తాడని అర్థం అయింది. దశమ భాగం ఇవ్వడం మొదలు పెట్టాను. నా జీతం అంచెలంచెలుగా పెరుగుతూ వచ్చింది. దేవునియందు విశ్వాసం

బలపడింది.

ప్రతి మంగళవారం మా గృహాలలో దత్తుగారు అనేక మందితో ప్రార్థన కూటములు పెట్టి మమ్మును బలపర్చేవారు. ఆ సమయంలో సాతాను ఓర్వలేక ఒక స్త్రీ సహవాసానికి నన్ను అలవాటు చేసింది. అది మందు ఉన్న వ్యసనం కంటె ఎక్కువ వ్యసనమైంది. ప్రతీ శుక్రవారం నా భార్య స్త్రీలతో చెప్పి ప్రార్థన చేయమని ఇంటికి పిలిచేది. ఒకరోజు చాలా మంది వచ్చి నా కొరకు ప్రార్థన చేయగా నేను వచ్చి ఆ ప్రార్థనలు విన్నాను నాలో పశ్చాత్తాపం కలిగింది. వీరు నాకు ఏమి కాకపోయినా నా కొరకు ప్రార్థన చేస్తున్నారని పాలేరు పని గుర్తుకు వచ్చి పశ్చాత్తాప పడ్డాను. నా తప్పులు ఒప్పుకొని చెడు సహవాసాలు విడిచిపెట్టి దేవునిని వెంబడించడం మొదలు పెట్టాను.

కొన్ని రోజులకు వర్షాల కారణంగా ఇంట్లోకి నీరు వచ్చి ప్రార్థనకు వెళ్ళుటకు వీలు పడలేదు. అపుడు దత్తుగారు దేవుడు మంచి ఇల్లు ఇస్తారని ప్రార్థన చేసి చెప్పినపుడు కొన్ని రోజులకు స్వంత స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవడానికి లోన్ ఇస్తామని ప్రకటించడంతో దానితో ఇక ఇళ్ళు కట్టుకున్నాము. కొన్ని రోజులకు నా భార్య సుగుణమ్మగారు మహిమలో ప్రవేశించారు. తరువాత సుధాకర్ గారు మేరి గ్రేస్‌తో వివాహం జరిపించారు. తరువాత పిల్లల వివాహాలు, రిటైర్మెంటు జరిగినవి. మరలా ఆర్టిసివారు నెలకు 6000 ఇస్తాము రమ్మని పిలిచారు గాని దేవుని సేవకే నా జీవితం అని నిర్ణయించుకొని విరివిగా దేవుని పరిచర్యలో నా భార్య మేరీ గ్రేస్‌తో కలిసి సంఘ కార్యక్రమాలలో పాల్గొంటున్నాను. దేవుని పనిలో ఉన్న నన్ను దేవుడు ఆశీర్వదించి నూజివిడులో 15 ఎకరాల మామిడి తోట 10 లక్షలు పెట్టి కొనడానికి సహాయం చేశారు. చెట్లు ముదిరి పోవడం వలన చెట్లను 7 లోలకు అమ్మడం జరిగింది. మిగిలిన మూడు లక్షలు ప్రభుత్వం ఋణ మాఫీ చేసింది. ఆ కారణంగా 15 ఎకరాల స్థలం మాకు ఉచితంగా లభించినట్లే దీనికి కారణం దేవునికి దశమ భాగాలు ఇవ్వడమే. దేవుని పరిచర్యచేయడం నా వయసు 72 సం॥లు. ఇప్పటికీ దేవుడు మంచి ఆరోగ్యం ఇచ్చాడు. నా భార్యతో కలిసి చర్చిలో పరిచర్య చేయడానికి సహాయం చేస్తున్నాడు. నాతో

పాటు పని చేసినవారు ఎన్నో ఇబ్బందులు పడి చనిపోయినవారు, మంచాన పడినవారు ఉన్నారు. అయితే దేవుని మహా కృపను బట్టి ఆయన పరిచర్యలో బలంగా వాడబడుతున్నాను. ఇటీవల రెండవ అంతస్తు కట్టుకోవడానికి దేవుడు సహాయం చేశాడు. దాదాపు నెలకు 50,000 రూపాయలు ఇంటి అద్దె వస్తుంది. మామిడి తోట మీద సంవత్సరానికి 40,000 ఆదాయం వస్తుంది. నెలకు 14 రూ॥లు అద్దె కట్టలేక ఉన్న మమ్ములను దత్తుగారి ద్వారా నన్ను బలపరచి ఈ స్థితిలో నిలబెట్టినందుకు మరియు దేవుడు సుధాకర్‌గారి ద్వారా నన్ను నడిపిస్తున్నందుకు దేవునికి వందనాలు నా కుమార్తె, పెద్ద కుమారుడు రక్షణ పొందునట్లు ప్రార్థించండి. దేవుడు మిమ్మును దీవించును గాక ఆమెన్


# స్వకీయుల తీపి జ్ఞాపకాలు


గ్రేస్ విజయ గారి తల్లిదండ్రులు


పెద్దన్నయ్య పీటర్ సింగ్ గారు


సుందర్ రావు గారి తల్లిదండ్రులు


డేవిడ్ గారి సతిమణీతో



చెల్లి భర్త శ్యాంభల్లా గారు


సుందర్ రావు సోదరుడు
విజయరావు గారు


సుందర్ రావు సోదరి
శ్రీమతి పెండెం భారతి దేవి




సుందర్ రావు & గ్రేస్ విజయ గారు


సుందర్ రావు సోదరి
శ్రీమతి వర్జినియ సుగుణ & ప్రసాద్ గారు


సుధాకర్ అన్న వదిన వేణిగారితో


గ్రేస్ విజయ గారి అక్కగారితో


సుందర్ రావు సోదరి
హేమలత గారితో






గ్రేస్ విజయ గారి అక్కతో


తల్లి సంతోషమ్మగారు తోబుట్టువులతో


వివాహ స్వర్ణోత్సవ సంధర్భంగా మా కుటుంబ సభ్యులందరూ

# ప్రభువు నామమునకు సదా మహిమ కలుగును గాక!




నా ప్రియ రక్షకుడైన క్రీస్తు ప్రభుని పాదాలకు వినయంగా నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెల్పుకొంటూ  యీ క్రొత్త
సాక్ష్యాల పుస్తకాన్ని అందిస్తున్నాను. క్రీస్తు నామములో చదవరులందరికి నా శుభములు. మనకు జీవమైయున్న
 రక్షకుడు యేసు ప్రభువు కృప, ఆశీర్వాదాలు నిండుగా, మెండుగా పొందిన విశ్వాసుల సాక్ష్యాల సంపద అనేక
౧లకు దీవెనకరంగా, ఆత్మీయ ఎదుగుదలకు తోడ్పడాలని మరియు విలువైన ఆత్మీయ పాఠాలు దేవుని పాదాల
దగ్గర నేర్చుకొని పట్టణాలలో, గ్రామాలలో సుందరమైన పాదాలు గలవారై, డోర్కావలె సత్క్రియలచేత అలంకరి
ంచుకుంటూ, ఘనురాలైన షూనేమియురాలి వలె దైవజనులకు ఆతిథ్యమిస్తూ, దెబోరా వలె అనేక మందికి నా
యకులై  కొనసాగువారున్నారు. అన్నావలె దేవునిని నమ్మకంగా సేవించే వారున్నారు. బైబిలులో విశ్వాసవీరులు
న్నారు. నేటి విశ్వాసవీరులు వారిని అనుకరిస్తూ జీవించిన జీవితాలు భావితరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయని నా
ప్రగాఢ నమ్మకము. నోవహు నీతి, అబ్రహాము విశ్వాసము, యోసేపు విధేయత వంటి పవిత్రత అలవర్చుకొను
ట ప్రతి విశ్వాసి కర్తవ్యము. మోషే వలె నమ్మకంగా జీవిస్తూ సమూయేలు వంటి యదార్థత కనపర్చాలి.
ఏలీయా వలె నేటితరంలో సవాళ్లనెదుర్కోవాలి. దానియేలు వంటి ప్రార్థనాత్మ అత్యవసరము. సొలోమోను
వంటి జ్ఞానావగాహనతో, సమయోచితంగా మాట్లాడి ఆత్మల జాలరులుగా క్రీస్తు ఆదేశించినట్లు జీవించుటకు
త్వరపడాలి, తపించాలి, తరించాలి. తిమోతి వంటి యోగ్యమైన పరిచర్య చాల అవసరము కాగా కొర్నేలి వంటి
 దాతృత్వము కల్గి, కుష్టరోగి చూపిన కృతజ్ఞత కనపర్చుచూ, మంచి సమరయునివలె ప్రేమతో యితరులను
ఆదరిస్తూ విశ్వాసయాత్ర కొనసాగిద్దాం.

నా జీవితం ఎన్నికలేనిదైనను దావీదు వలె నన్నింతగా దీవించుటకు నేనే పాటి దానననని స్తుతులు చెల్లిస్తున్నాను.
 నా భర్త సుందర రావు గారు నేను 50 సంవత్సరాల వివాహ జీవితాన్ని జీవించగా, మా బిడ్డలు అమెరికాలో
ఘనంగా వేడుకలు జరిపారు. మాకు చాలా సంతోషాన్నందించారు. దేవుని దీవెనను బట్టి దర్శన భాగ్యంతో
నా పరిచర్య కొనసాగించే కృపకై స్తుతిస్తున్నాను. నా యీ పుస్తక ముద్రణకై సహాయ పడుచున్న డాక్టరు దండల
గారికి కృతజ్ఞతలు. వెబ్‌సైట్ యు.ఇ.సి.ఎఫ్ ద్వారా ఎందరో పుస్తకాలను ఉపయోగించుకొనుటను  బట్టి యు.
ఇ.సి.ఎఫ్ ప్రెసిడెంట్ జాషువా ఫణిగార్కి వందనాలు. ఈ పుస్తకంలో తప్పులు సరిచేసి ముందు మాట ద్వారా
అభినందించిన సోదరి జోయ్ పీటర్ గారి ప్రేమకై కృతజ్ఞతలు. అవిరామంగా, వినయంతో డి.టి.పి చేసిన
డేవిడ్ మైకెల్‌కు కృతజ్ఞతలు. ప్రతి సాక్ష్యము అందించిన వ్యక్తులందరు నా జీవితంలో మరపురాని అపురూప
ఆప్యాయతలుగల వ్యక్తులుగా నా గుండెల్లో నిలిచి పోగలరు. వారికి నా నిండు వందనాలు. మనమంతా బుద్ధి
గల కన్యకలవలె సిద్దెలలో నూనెతో క్రీస్తు రాకడకై కనిపెట్టి ఆయనను ఎదుర్కొని నిత్యత్వంలో ఆనందించాలని
నా ఆకాంక్ష, నా దీన ప్రార్థన. ఆమెన్.

సదా మీ సేవలో...

**సోదరి గ్రేస్ విజయ.**